# ఆంధ్రదేశ చరిత్ర మరియు సంస్కృతి (1512 – 1956 A.D.)

## బి. ఎ. ద్వితీయ సంవత్సరం

### సెమిష్టర్ –4


**రచయితలు**

**డా॥ వి.కె. మోహన్,**
ఎం.ఏ., పిహెచ్.డి.
రీడర్ అండ్ హెడ్, చరిత్ర శాఖ, (రిటైర్డ్)
యస్.వి.ఆర్.ఎం. కళాశాల, నగరం.

**డా॥ ఒ. సాంబయ్య,**
ఎం.ఏ., పిహెచ్.డి.
చరిత్ర శాఖోపన్యాసకులు (రిటైర్డ్)
జె.కె.సి. కళాశాల, గుంటూరు.

**శ్రీ కె. సూర్య ప్రకాష్ రెడ్డి,** ఎం.ఏ.
హైదరాబాద్.

**శ్రీ ఎం. రంగారెడ్డి,** ఎం.ఏ.
చరిత్ర శాఖాధిపతి, డిగ్రీ కళాశాల, తాడికొండ.

**శ్రీమతి ఎం. విజయ కుమారి,**
ఎం.ఏ., ఎం.ఫిల్.
గుంటూరు.

**శ్రీమతి పి. జయశ్రీ దేవి,** ఎం.ఏ., ఎం.ఫిల్.,
చరిత్ర శాఖ, ప్రభుత్వ మహిళా కళాశాల
గుంటూరు.

**డా॥ వి. దిలీప్ కుమార్,**
ఫాకల్టీ, బౌద్ధ అధ్యయన విభాగం,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.

**ఆచార్య ఎల్. ఉదయ్ కుమార్**
ఆచార్యులు, బౌద్ధ అధ్యయన విభాగం,
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.

**సంపాదకులు**
**ఎం. సోమశేఖరరావు,** ఎం.ఏ., ఎం.ఏ., ఎం.ఫిల్.,
హిందూ కళాశాల, గుంటూరు.

**సంచాలకులు**
**డా. నాగరాజు బట్టు**
*ఎం.బీ.ఏ., ఎం.హెచ్.ఆర్.ఎం.,ఎం.ఎస్.సి.(సైకాలజీ), ఎల్.ఎల్.ఎం., ఎం.ఏ.(సోషియాలజీ), ఎం.ఇ.డి., ఎం.ఫీల్., పిహెచ్.డి.*

దూర విద్యాకేంద్రం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,
నాగార్జున నగర్ – 522 510, గుంటూరు.

**Ph : 0863 - 2346208, 2346222, 2346259 ( Study Material)**
**Website : www.anucde.info**
**e-mail :** anucdedirector@gmail.com

# బి. ఎ. ద్వితీయ సంవత్సరం    సెమిష్టర్ – 4

# ఆంధ్రదేశ చరిత్ర మరియు సంస్కృతి (1512 – 1956 A.D.)

**తొలి ప్రచురణ : 2023**

**కాపీల సంఖ్య :**

© **ఆచార్య నాగార్జున యూనివర్శిటి**

ఈ పాఠ్య పుస్తకం ఆచార్య నాగార్జున యూనివర్శిటిలోని దూర విద్యాకేంద్రం నందు ద్వితీయ సంవత్సరం బి. ఎ. విద్యనభ్యసించున్న విద్యార్థుల కొరకు ప్రత్యేకంగాను మరియు పరిమిత పంపిణికై ఉద్దేశించి ముద్రించబడినది.

**ప్రచురణ కర్త :**
**డా. నాగరాజు బట్టు**
**సంచాలకులు,**
**దూర విద్యాకేంద్రం,**
**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం.**

**ప్రచురించినది :**

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు,పరిశోధనలు అందిస్తూ 2016 నాటికి NAAC చే 'A' గ్రేడ్ ను సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయడానికిసంతోషిస్తున్నాను.ప్రస్తుతం గుంటూరు , ప్రకాశం జిల్లాలోని 447 అనుబంధ కళాశాలలకు డిప్లమో, డిగ్రీ , పీజీ స్థాయి విద్యా బోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో 2003 –2004 లో దూర విద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్లి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక గల గృహిణులకు ఈ దూర విద్యా కేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బీ.కాం., బి. ఎస్ సి. , పీజీ స్థాయిలో ఎం.కామ్., ఎం.ఎస్ సి., ఎం.సి.ఏ., ఎల్.ఎల్.ఎం., ఎం.బీ.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా జీవన నైపుణ్యాలు అని సర్టిఫికెట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూర విద్యా విధానం ద్వారా విద్యను అభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకునేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థినీవిద్యార్థులు, ఉపాధ్యాయులు, నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలు గ్రహించి ముస్ముందు మరింత నిర్దిష్టంగా అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, అభివృద్ధి కోసం, సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది.

దూర విద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవన యాత్ర సుగమం చేసుకోవడమే కాక చక్కటి ఉద్యోగ అవకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వారా దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దినదినాభివృద్ధి చెంది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూర విద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కో–ఆర్డినేటర్లకు, అకాడమిక్ కౌన్సిలర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్ పి. రాజశేఖర్**

**ఉపకులపతి**

**ఆచార్యనాగార్జునవిశ్వవిద్యాలయం.**

**PROGRAMME: THREE-YEAR B.A.**

(With History, Economics and Political Science Disciplines)

**Course Code:**

**Domain Subject: History**

Semester-wise Syllabus under CBCS

II Year B. A. – Semester – IV

403HIS21 - **Course 4: HISTORY & CULTURE OF ANDHRA (FROM 1512 TO 1956 AD)**

**Learning Outcomes:**

After successful completion of this course, the student will be able to:

- Interpret social and political and cultural transformation from medieval to modern Andhra
- Relate key historical developments during medieval period occurring in coastal Andhra and Telangana regions and analyze socio - political and economic changes under QutbShahi rulers
- Understand gradual change, or change in certain aspects of society in Andhra, rather than rapid or fundamental changes
- Explain how the English East India Company became the most dominant power and outline the impact of colonial policies on different aspects in Andhra
- Outline the issues related to caste, women, widow remarriage, child marriage, social reforms and the laws and policies of colonial administration towards these issues
- Take pride in the non-violence struggle for Indian Independence and relate the importance of peace in everyday life
- Apply the knowledge of the regional history to understand the regional, linguistic and other cultural aspirations of the present day society
- Visualize where places are in relation to one another through map pointing

**Syllabus:**

Unit - 1 Andhra through 16th & 19th Centuries AD: Evolution of Composite Culture - The QutbShahis of Golkonda –Administration, Society

&Economy – Literature & Architecture; Advent of European and settlements in Andhra - Occupation of Northern Circars and Ceeded Districts – Early revolts against the British

| | |
|---|---|
| Unit - II | Andhra under British rule: Administration – Land Revenue Settlements – Society – Education - Religion – Impact of Industrial Revolution on Economy – Peasantry & Famines – Contribution of Sir Thomas Munroe & C. P. Brown – Impact of 1857 Revolt in Andhra |
| Unit - III | Social Reform & New Literary Movements: KandukuriVeeresalingam, RaghupathiVenkataRathnam Naidu, GuruzadaApparao, KomarrajuVenkataLaxmana Rao; New Literary Movements: RayaproluSubbarao, ViswanathaSathyanarayana, GurramJashua, BoyiBheemanna, Sri Sri |
| Unit - IV | Freedom Movement in Andhra (1885-1947): Vandemataram Movement– Home Rule Movement in Andhra - Non-Cooperation Movement - AlluriSeetarama Raju &Rampa Revolt (1922-24) - Civil Disobedience Movement – Quit India Movement |
| Unit - V | Movement for separate Andhra State (1953) and AP (1956): Causes – Andhra Maha Sabha –Conflict between Coastal Andhra &Rayalaseema – Sri Bagh Pact – work of various Committees – Martyrdom of PottiSriramulu – Formation of separate Andhra State (1953); Movement for formation of Andhra Pradesh (1956): VisalandhraMahasabha – Role of Communists – States Reorganization Committee – Gentlemen’s Agreement – Formation of Andhra Pradesh |

**References:**


1 H.K.Sherwani, History of the KutubShahi Dynasty

2 K. Sathyanarayana, A Study of the History and Culture of Andhras

3 B. Kesava Narayana, Political and Social Factors in Modern Andhra

4 K.V.Narayana Rao, The Emergence of Andhra Pradesh

5 M. VenkataRangaiah, The Freedom Struggle in Andhra Pradesh

6 P.R.Rao, History of Modern Andhra

7 SarojiniRegani, Highlights of Freedom Movement

8 SarojiniRegani, □□□□□□□□□ □□□□□□□□□ □□□□□□□□□ □□□□□□□

9 V. Ramakrishna, Social Reform Movement in Andhra

10 B. Kesava Narayana, Modern Andhra & Hyderabad – 1858 – 1956 A.D., 2016

11 K. Koti Reddy, History of Modern Andhra, Telugu Academy, Hyderabad


**Mandatory Co-Curricular Activity:**

Map pointing should be a compulsory activity as it helps student to understand vividly and clearly than the text and should be made part of Internal Examination by allotting marks for this skill-based activity.

**Suggested Co-Curricular Activities**

@ Students may be asked to identify families/ institutions/ personalities related to freedom struggle and prepare articles

@ Assign students to write a note on the historical sites or buildings in their respective areas – thus taking teaching out of the classroom and in to the field, and creating opportunities for students to socialize with their own surroundings

@ Student seminars

@ Debates

@ Viva voce interviews

@ Quiz Programmes

@ Photo Album

@ Recording local history

@ Role Play of freedom struggle events

@ Organizing photo exhibition on freedom fighters

@ Celebrations of important events / personalities

@ Conducting Philately

@ Examinations (Scheduled and surprise tests)

@ Encourage students to write their autobiography or biography of their inspiring personalities

## MODEL QUESTION PAPER (403HIS21)

# B. A. Degree Examination

### Second Year – Fourth Semester

### Part – II : History

### Paper – IV : HISTORY AND CULTURE OF ANDHRA (From 1512 to 1956 A.D.)

**Time : Three hours** **Maximum Marks : 70**

### Section – A (15 Marks)

**Answer ALL questions.**

1. Match the following : (5 x 1 = 5)
జతపరుచుము :

| | A | | | B |
|---|---|---|---|---|
| (a) | Establishment of Qutub Sahi<br>కుతుబ్ షాహీల రాజ్య స్థాపన | ( ) | (i) | Father of Andhra Renaissance<br>ఆంధ్ర పునరుజ్జీవనోద్యమ పితామహుడు |
| (b) | Madras Native Association<br>మద్రాసు నేటివ్ అసోసియేషన్ | ( ) | (ii) | 1852<br>1852 |
| (c) | Kandhukuri Veeresalingam<br>కందుకూరి వీరేశలింగం | ( ) | (iii) | 1565<br>1565 |
| (d) | Battle of Talikota<br>తల్లికోట యుద్ధం | ( ) | (iv) | 1512<br>1512 |
| (e) | Tanguturi Prakasham<br>టంగుటూరి ప్రకాశం | ( ) | (v) | Andhra Kesari<br>ఆంధ్ర కేసరి |

2. Multiple choice : (5 x 1 = 5)
సరియైన సమాధానాలు ఎన్నుకొనుము :

(a) Who established social purity association.
సాంఘిక శుద్ధ సంఘము స్థాపించినది ఎవరు?

(i) Kandhukuri Veeresalingam
కందుకూరి వీరేశలింగం

(ii) Gurajada Apparao
గురజాడ అప్పారావు

(ii) Raghupati Venkataratnam Naidu
రఘుపతి వెంకటరత్నం నాయుడు

(iv) Gadicharla Hatisarvothama Rao
గాడిచర్ల హరిసర్వోత్తమరావు

(b) Which Bengali leader spreaded Vandemataram movement in Andhra?
ఆంధ్రాలో వందేమాతరం ఉద్యమమును వ్యాప్తి చేసిన బెంగాలీ నాయకుడు

(i) Surendranadh Benerjee
సురేంద్రనాధ్ బెనర్జీ

(ii) Ramesh Chandra Benerjee
రమేష్ చంద్ర బెనర్జీ

(iii) Bipin Chandrapal
బిపిన్ చంద్ర పాల్

(iv) Subhash Chandra Bose
సుభాష్ చంద్ర బోస్

(c) Who was the greatest king in Qutub Shahi dynasty?
కుతుబ్ షాహీలలో గొప్ప రాజు ఎవరు ?

(i) Ibrahim Qutub shah
ఇబ్రహీం కుతుబ్ షా

(ii) Md. Quli Qutub shah
మహమ్మద్ కులీ కుతుబ్ షా

(iii) Abdul Hassan Tanisha
అబ్దుల్ హాసన్ తానిషా

(iv) Kuli Qutub shah
కులీ కుతుబ్ షా

(d) Bobbili war
బొబ్బిలి యుద్ధం

(i) 1757
(ii) 1758
(iii) 1602
(iv) 1699

(e) Andhra Mahasabha first conference
ఆంధ్ర మహాసభ మొదటి సమావేశం

(ii) 1930
(ii) 1942
(iv) 1922
(iv) 1952

3. Map Pointing (5 x 1 = 5)

మ్యాపును గుర్తించుము.

(a) Amaravathi
అమరావతి

(b) Kolleru
కొల్లేరు

(c) Hyderabad
హైదరాబాద్

(d) Machilipatnam
మచిలీపట్నం

(e) Vishakapatnam
విశాఖపట్నం

**SECTION – B** **(2 x 5 = 10 Marks)**

Answer any **TWO** questions.

4. Explain the architecture of Golconda Qutubshahis.
గోల్కొండ కుతుబ్షాహీల కట్టడాలను వివరించండి .

5. Northern Circars.
ఉత్తర్ సర్కారులు.

6. Sir Thomas Munroe.
సర్ థామస్ మన్రో.

7. Vandemataram Movement.
వందేమాతరం ఉద్యమం.

**SECTION – C** **(3 x 15 = 45 Marks)**

Answer any **THREE** questions.

8. Write about the down fall of Qutub Shahis.
కుతుబ్ షాహీల పతనం గురించి రాయండి .

9. Explain the advent of European and settlements in Andhra.

ఆంధ్రాలో యూరోపియన్ల రాక మరియు స్థావరాలను వివరింపుము.

10. Write about the impact of Industrial Revolution on economy in Andhra.

ఆంధ్రదేశంలో పారిశ్రామిక విప్లవం గురించి మరియు ఆంధ్ర ఆర్థిక వ్యవస్థ పై దాని ప్రభావాన్ని చర్చించండి.

11. Describe the social reform movements in Andhra.

ఆంధ్ర రాష్ట్రంలో సాంఘీక పునరుజ్జీవ ఉద్యమాల గురించి రాయండి.

12. Explain the Home rule movement in Andhra.

ఆంధ్రదేశంలో హోమ్ రూల్ ఉద్యమం వివరింపుము.

13. Explain the conflict between coastal Andhra and Rayalaseema and movement for separate Andhra state.

ఆంధ్ర మరియు రాయలసీమ ప్రాంతాల మధ్య ఘర్షణ మరియు ఆంధ్ర రాష్ట్ర ఉద్యమము గురించి రాయండి.

*****

# విషయసూచిక


| పాఠం సంఖ్య | పాఠం పేరు | పేజి సంఖ్య నుండి | వరకు |
|---|---|---|---|
| 1 | క్రీ.శ. **16**వ మరియు **19**వ శతాబ్దముల మధ్య ఆంధ్రదేశంలోని సమ్మిళిత సంస్కృతి మరియు పరిణామాలు | **1.1** – | **1.16** |
| 2 | కుతుబ్ షాహీల పరిపాలన | **2.1** – | **2.31** |
| 3 | ఆంధ్రదేశానికి ఐరోపావాసుల రాక ఆంగ్లో, ఫ్రెంచ్ సంఘర్షణ | **3.1** – | **3.25** |
| 4 | ఆంధ్రదేశంలో ఆంగ్ల అధికార స్థాపన | **4.1** – | **4.11** |
| 5 | కంపెనీ పాలనలో ఆంధ్రదేశం | **5.1** – | **5.14** |
| 6 | కంపెనీ పాలనలో భూమిశిస్తు విధానం – వ్యవసాయ స్థితిగతులు – క్షామాలు | **6.1** – | **6.22** |
| 7 | ఆసఫ్ జాహీల చరిత్ర | **7.1** – | **7.21** |
| 8 | ఆంధ్రదేశంపై **1857** తిరుగుబాటు ప్రభావం – పారిశ్రామిక విప్లవ ప్రభావం | **8.1** – | **8.21** |

| | | |
|---|---|---|
| 9 | 19వ శతాబ్దంలో ఆంధ్ర, తెలంగాణ ప్రాంతంలో పరిపాలన విధానం | 9.1 – 9.17 |
| 10 | ఆంధ్రదేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం – జాతీయతాభావ ఆవిర్భావం | 10.1 – 10.12 |
| 11 | నూతన సాహిత్య ఉద్యమాలు | 11. 1 – 11.16 |
| 12 | ఆంధ్రదేశంలో జాతీయోద్యమం (1885 – 1919) | 12. 1 – 12.7 |
| 13 | ఆంధ్రదేశంలో జాతీయోద్యమం (1914 – 1947) | 13. 1 – 13.13 |
| 14 | ఆంధ్రోద్యమం – ఆంధ్ర రాష్ట్ర అవతరణ | 14. 1 – 14.17 |
| 15 | ఆంధ్రప్రదేశ్ అవతరణ | 15. 1 – 15.7 |
| 16 | ఆంధ్రప్రదేశ్ లో కమ్యూనిస్ట్ ఉద్యమం | 16. 1 – 16.11 |
| 17 | 1956 అనంతరం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సాంస్కృతిక పురోభివృద్ధి | 17. 1 – 17.11 |

# పాఠం –1

# క్రీ.శ. 16వ మరియు 19వ శతాబ్దముల మధ్య ఆంధ్రదేశంలోని సమ్మిళిత సంస్కృతి మరియు పరిణామాలు

**లక్ష్యాలు :**

- క్రీ.శ. 16వ శతాబ్దం నుండి ఆంధ్రదేశంలో జరిగిన సంస్కృతిక వైభవమును వివరించడం.
- మొగలులు దక్కన్ ఆక్రమణ మరియు కుతుబ్ షాహీల కాలం నాటి ఆంధ్రదేశ పరిపాలన మరియు సంస్కృతిని అంచనావేయటం.
- ఆంధ్రదేశంలో ఆంగ్లేయుల రాకతో ఆర్థిక, రాజకీయ, మత మరియు సాంఘిక రంగాలలో వచ్చిన మార్పు మరియు జరిగిన పరిణామాలను విశదీకరించడం.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**


1.1 ఉపోద్ఘాతం

12 విజయనగర పాలన మరియు సంస్కృతి వైభవం

1.3 మొగలుల దక్కన్ ఆక్రమణ

1.4 కుతుబ్షాహీల కాలం నాటి ఆంధ్రదేశ సంస్కృతి

1.4.1 కులీకుతుబ్ షా

1.4.2 మత పరిస్థితులు

1.4.3 సారస్వత సేవ

1.4.4 వాస్తు, లలితకళలు మరియు చిత్రలేఖనం

1.5 ఆంగ్లేయుల కాలం నాటి ఆర్థిక మరియు మత పరిస్థితులు

1.5.1 ఆర్థిక పరిస్థితులు

1.5.2 మత పరిస్థితులు

15.3 విద్య

1.6 19వ శతాబ్దంలో ఆంధ్రదేశంలో సమ్మిళిత లేక మిశ్రమ సంస్కృతి

1.6.1 విద్య మరియు సాహిత్యం

1.6.2 మత పరిణామాలు

1.6.3 రాజకీయ పరిణామాలు

## 1.1 ఉపోద్ఘాతం :

ఆంధ్రదేశంలో క్రీ.శ.3వ శతాబ్దిలో శాతవాహన సామ్రాజ్యం అంతరించిన తరువాత ఇక్ష్వాకులు, తూర్పు చాళుక్యులు కాకతీయులు వంటి రాజవంశాలు సుమారు 1000 సంవత్సరాల పైన పరిపాలించారు. కాకతీయుల పరిపాలన అనంతరం కృష్ణ నదికి దక్షిణ ప్రాంతాన్ని సమైక్యం చేసిన వారు విజయనగర రాజులు. వీరు సుమారు రెండున్నర శతాబ్దాల కాలం అనగా క్రీ.శ.13వ శతాబ్దం నుండి 16వ శతాబ్దం వరకు తురుష్కుల దండయాత్రల నుండి, సామ్రాజ్య కాంక్ష నుండి ఆంధ్ర ప్రాంతాన్ని పరిరక్షించి హిందూ మత సంస్కృతులకు రక్షణ కల్పించారు.

ఆంధ్రదేశంలో ఐరోపా వారి రాకతో ఆధునిక ఆంధ్రుల చరిత్ర ప్రారంభం అయినదని చరిత్రకారుల అభిప్రాయం. భారత దేశానికి వ్యాపార నిమిత్తం వచ్చిన ఐరోపా వారిలో ఒక్క పోర్చుగీసు వారు మినహా మిగిలిన వారు మొగలుల కాలంలోనే భారత దేశానికి వచ్చారు. అయితే, ప్రాచీన కాలం నుండి భారత దేశానికి మరియు ఐరోపా దేశాలకు మధ్య వర్తక సంబంధాలు ఉన్నాయి.

## 1.2 విజయనగర పాలన మరియు సంస్కృతి :

దక్షిణ భారత దేశ చరిత్రలో విజయనగర సామ్రాజ్యానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. విజయనగర సామ్రాజ్యాన్ని నాలుగు వంశాల వారు క్రీ.శ. 1336 నుండి 1680 వరకు పరిపాలించారు. వీరు సంగమ వంశం, సాళువ వంశం, తుళువ వంశం మరియు అరవీటి వంశంగా పరిగణింపబడ్డారు. బహమనీ సుల్తానులతో నిరంతర యుద్ధాలు చేసి మధ్య యుగ చరిత్రలో కీలక పాత్ర పోషించారు. వీరి కాలంలో ఆంధ్ర భాష, శిల్పరీతి, సంగీతం వంటివి ప్రత్యేకతను సంతరించుకున్నాయి.

### (1) సంగమ వంశం :

సుమారు 156 సం. లు పరిపాలించిన ఈ వంశీయుల కాలంలో విజయనగర సామ్రాజ్యం కర్ణాటక, తమిళనాడు ప్రాంతాలకు విస్తరించి బహమనీ సుల్తానులు దక్షిణ విస్తరణకు అడ్డుకట్ట వేసినారు. సంగమ వంశంలో మొదటి హరిహర క్రీ.శ.1336 నుండి 1356 వరకు, మొదటి బుక్కరాయ క్రీ.శ.1356 నుండి 1377 వరకు, రెండవ హరిహర క్రీ.శ.1377 నుండి 1406 వరకు , మొదటి దేవరాయ క్రీ.శ.1406 నుండి 1422 వరకు, రెండవ దేవరాయ క్రీ.శ.1422 నుండి 1465 వరకు మరియు విరూపాక్ష క్రీ.శ.1465 నుండి 1485 వరకు పరిపాలించారు.

**(2) సాళువ వంశం :**

క్రీ.శ.1485 నుండి 1505 వరకు సాళువ నరసింహరాయలు మరియు ఇమ్మడి నరసింహరాయలు రాజ్యపాలన చేశారు. సాళువ నరసింహ తన పాలనా కాలంలో రాజ్యంలోని అలజడులను అణచి శాంతి భద్రతలను నెలకొల్పి విజనగర ప్రతిష్టను ఇనుమడింపచేశారు.

**(3) తుళువ వంశం :**

తుళువ వంశ స్థాపకుడు తుళువ నరసనాయకుని కుమారుడు తుళువ వీరనరసింహరాయలు. ఇతని కాలంలో బహమనీ రాజ్యం ఐదు భాగాలుగా వీడిపోయింది. వీరనరసింహరాయలు తరువాత అతని సోదరుడు శ్రీ కృష్ణ దేవరాయలు విజయనగర సింహాసనం అధిష్టించారు.

**శ్రీ కృష్ణ దేవరాయలు :**

విజయనగర పాలకులందరిలో శ్రీ కృష్ణ దేవరాయలు ముఖ్యమైన రాజు. శ్రీ కృష్ణ దేవరాయలు బహుముఖ ప్రజ్ఞాశాలి, గొప్ప యోధుడు, రాజనీతిజ్ఞుడు, పరిపాలనాదక్షుడు, గొప్ప సాహిత్య పోషకుడు, కవి పండితుడు మరియు భవన నిర్మాత. ఇతనికి " సంగీత సమరాంగణ సార్వభౌమ " అను బిరుదు కలదు. తన ప్రధాన మంత్రి అయిన తిమ్మరుసు సహాయంతో శాంతి భద్రతలను నెలకొల్పి, ఆర్థిక పరిస్థితిని మెరుగు పరిచి దిగ్విజయ యాత్రలను ప్రారంభించాడు. పోర్చుగీసు వారితో సంబంధాలను నెలకొల్పి వారి నుండి యుద్ధ అశ్వాలను పొందినాడు. బహమనీ రాజ్యాల అంతః కలహాలలో జోక్యం చేసుకొని వారిని ఓడించి తిరిగి వారినే సింహాసనం మీద నిలిపి " యవన రాజ్య స్థాపనాచార్య " బిరుదును పొందారు.

మంత్రి తిమ్మరుసు సహాయంతో శ్రీ కృష్ణదేవరాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను పునర్వ్యవస్తీకరించి పటిష్టం చేసాడు. పోర్చుగీసు ఇంజినీర్ల సహాయంతో కాలువలు, చెరువులు త్రవ్వించి నీటివనరులను కల్పించాడు. శ్రీ కృష్ణ దేవరాయలు గొప్ప సంస్కృతీ ప్రియుడు. అతని దర్బారులో వసంతోత్సవాలు జరిపి సంగీత సాహిత్యాలను పోషించాడు. అతని ఆస్థానంలో అష్టదిగ్గజకవులు ఉండేవారని ప్రసిద్ధి. స్వయంగా " భువన విజయం " అను గ్రంధాన్ని రచించి ప్రసిద్ధి చెందాడు.

శ్రీ కృష్ణ దేవరాయలు క్రీ. శ. 1529 లో మరణించగా అతని అనంతరం విజయనగర సామ్రాజ్యంలో అంతః కలహాలు ప్రారంభమయ్యాయి. శ్రీ కృష్ణ దేవరాయలు అనంతరం ఆతని సోదరుడు అచ్యుతరాయలు పరిపాలించాడు. అతని తదనంతరము అచ్యుతరాయలు కుమారుడు వెంకటపతి రాజ్యానికి వారసుడు అయ్యాడు. కాని వెంకటపతి హత్య చేయబడగా మిగిలి ఉన్న తుళువ వంశానికి చెందిన సదాశివరాయలను సింహాసనం ఎక్కించి అతని పేర శ్రీ కృష్ణ దేవరాయలు అల్లుడు అలియ రామరాయలు రాజ్యాధికారం చేసినాడు. రామరాయలు సమర్ధుడు, గొప్ప యోదుడుడు, రాజనీతి చతురుడు. ముస్లింలను అసంఖ్యాకంగా తన సైన్యంలో చేర్చినాడు. సుల్తానుల పట్ల " విభజించు పాలించు " విధానం అనుసరించి

ఒకొక్కమారు ఒకరితో చేరి మిగిలిన వారినందరిని ఓడించేవాడు. రామరాయలు అనుసరించిన విధానం సుల్తానులలో భయ ద్వేషాలకు కారణమై వారిని ఐక్య పరచడానికి తోడ్పడింది. వారి సంయుక్త సైన్యాలు విజయనగరంపై దాడి చేయగా క్రీ.శ.1565 లో రాక్షసి తంగేడి యుద్ధం జరిగింది. రామరాయలు అతని ముఖ్య బంధువులు వీర మరణం పొందినారు. యుద్ధంలో చావు తప్పించుకొని పారిపోయిన రామరాయలు సోదరుడు తిరుమలరాయలు విజయనగరాన్ని రక్షించడం అసాధ్యమని తలంచి విజయనగర రాజు సదాశివరాయలతో పెనుగొండకు తరలినాడు. సుల్తానులు విజయనగరం విడిచిన అనంతరం తిరుమలరాయలు సదాశివరాయలతో విజయనగరం తిరిగి వచ్చి నగరాన్ని పునర్నిర్మించి పూర్వ ప్రతిష్టను సాధించడానికి పూనుకున్నారు.

## (4) అరవీటి వంశం :

క్రీ.శ.1570 లో తిరుమలరాయలు పెనుగొండలో పట్టాభిషేకం జరుపుకోవడంతో అరవీటి వంశ స్థాపన జరిగింది. తన రాష్ట్రాన్ని మూడు రాష్ట్రాలుగా విభజించి తన కుమారులను రాజ ప్రతినిధులుగా నియమించాడు. తెలుగు ప్రాంతాలకు పెనుగొండ కేంద్రంగా శ్రీరంగరాయలు, కన్నడ ప్రాంతానికి శ్రీరంగ పట్టణ కేంద్రంగా రామరాయలు మరియు తమిళ ప్రాంతానికి చంద్రగిరి కేంద్రంగా వెంకటపతి నియమితులయ్యారు. శ్రీరంగరాయలు, రెండో వెంకటపతి, రెండో శ్రీరంగరాయలు, మూడో వెంకటపతి మరియు మూడో శ్రీరంగరాయలు అరవీటి వంశం లోని పాలకులు.

క్రీ.శ.16వ మరియు 17వ శతాబ్దంలో ఆంధ్రదేశ సంస్కృతిపై విజయనగర రాజుల సామ్రాజ్య ప్రభావం ఉండేది. విజయనగర సామ్రాజ్య చివరి దశలో ఉదయగిరి, చంద్రగిరి ప్రాంతాలలో రాయల అధికారం చెల్లుబాటు అయింది. విజయనగర రాజుల పోషణలో తెలుగు భాషకు, సాహిత్య సంగీతాలకు మంచి ఆదరణ లభించింది. విజయనగర రాజ్యంలో సంప్రదాయబద్ధమైన విధానం అమలు జరిగింది. బహమనీ సుల్తానులతో నిరంతర పోరాటాలు జరుగుతుండటంతో ప్రభుత్వ యంత్రాంగం సైనిక అవసరాల దృష్ట్యా రూపొందించబడింది. నాయంకర విధానమనే సైనిక విధానాన్ని అనుకరించారు.

విజయనగర కాలంలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శుద్రులనే చాతుర్వర్ణ వ్యవస్థ ఉన్నట్లుగా సమకాలీన సాహిత్యం నుండి విశదమౌతుంది. వర్ణ వైషమ్యాలు ఉన్నట్లు కూడా తెలుస్తుంది. సంగంలో స్త్రీలకూ గౌరవ ప్రదమైన స్థానం కలదని ప్రస్ఫుటమవుతుంది. కవిత్వంలో, పరిపాలనా యంత్రాంగంలో, సంగీత, నృత్యాలలో స్త్రీలు ఆరితేరినట్లు తెలుస్తుంది. కానీ నాటి కాలంలో అమలులోఉన్న సతీసహగమనం, బహుభార్యత్వం, దేవదాసి విధానం కొంత విమర్శలకు దారితీశాయి. అంతే కాకుండా విజయనగర సామ్రాజ్యంలో హిందువులలోగల వివిధ శాఖలు, జైనులు, కొంతమంది ముస్లింలు తాము ఏ మతాన్ని అభిమానించినప్పటికీ, విజయనగర రాజులు పరమత సహనం పాటించారు. విజయనగర రాజుల లో సంగమ వంశస్తులు శైవులు. విరుపాక్షుడు వారి ఆరాధ్య దైవం. సంగమ వంశం తరువాత పరిపాలించిన వారిలో చాలామంది వైష్ణవులు. వేదవిద్యాభ్యాసం ఉండేది. వీరి

కాలంలో ఆలయ నిర్మాణాలు విరివిగా సాగాయి. తిరుపతి, సింహాచలం,అహోబిలం మొదలైన వైష్ణవక్షేత్రాలు; శ్రీకాళహస్తి, శ్రీశైలం కంచి వంటి శైవ క్షేత్రాలు ఈ కాలంలో ప్రసిద్ధి చెందాయి. గ్రామదేవతారాధన ఉండేది. మతసంబంధమైన ఐక్యత ఉండేది.

విజయనగర కాలంలో సాహిత్య కృషి గొప్పగా జరిగింది. విజయనగర రాజులూ అనేక మంది కవులను పోషించారు. క్రీ.శ.13వ శతాబ్దం మరియు 14వ శతాబ్దంలో అపారమైన సంస్కృత సాహిత్య సృష్టి జరిగింది. 'గాంగాంబ మధుర విజయం ', 'తిరుమలాంబ ', 'వరదాంబికా పరిణయం ' చెప్పుకోదగ్గ చారిత్రక రచనలు. శైవులు, జైనులు కన్నడ భాషలో అనేక గ్రంధాలు రచించారు. చామరస జక్కనాచార్య మొదలగువారు ప్రసిద్ధ శైవ కవులు. తెలుగు భాషా చరిత్రలో విజయనగర కాలాన్ని స్వర్ణయుగంగా పరిగణిస్తారు. బుక్కరాయల కొలువులో ఉన్న నచన సోముడు ఆనాటి తెలుగు కవులలో ప్రథముడు. రెండవ దేవరాయల కాలంలో శ్రీనాధుడు, పోతన తెలుగు సాహిత్యానికి అపారమైన కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టారు. శ్రీకృష్ణదేవరాయలు తెలుగు కవులను పోషించి ' ఆంధ్ర భోజుడు ' అని కీర్తింపబడాడ్డు. సాహిత్యంతోపాటు సంగీతం, చిత్రలేఖనం, వాస్తు మరియు శిల్ప కళలను విజయనగర్ రాజులు పోషించారు. సంగీత శాస్త్రంలో అనేక గ్రంధాలు వెలువడినాయి. కూచిపూడి భాగవతం, యక్షగానం ఆనాటివే. కర్ణాటక సంగీత మహర్షులు అయిన అన్నమయ, క్షేత్రయ్య కీర్తన లు ఎక్కువగా క్రీ.శ.15 వ మరియు 16 వ శతాబ్దంలో వాడుకలో ఉన్నాయి.

## 1.3 మొగలుల దక్కను ఆక్రమణ :

తల్లికోట యుద్ధం తరువాత (25 జనవరి క్రీ.శ.1565), దక్కను సుల్తానులు పరస్పరం కలహించుకోవటం ప్రారంబించారు. వీరి కలహాలను ఆసరాగా తీసుకొని దక్కనులో తమ ఆధిపత్యం స్థాపించాలని మొగల్ చక్రవర్తి అక్బర్ ప్రయతించాడు. క్రీ. శ. 1595 లో అహ్మద్ నగర్ ను ముట్టడించారు. రాణి చాంద్ బీబీ నగరాన్ని రక్షించడానికి సర్వశక్తులు ప్రయత్నించింది. అయినా లాభం లేకపోయింది. క్రీ. శ. 1636 లో షాజహాన్ బీజపూర్ పై దండెత్తి తమ సైన్యాన్ని దక్కను వైపు నడిపించాడు. గోల్కొండ ప్రభువులైన కుతుబ్ షాహీ వంశస్తులు అక్బర్, షాజహాన్ ల ఆధిపత్యాన్ని అంగీకరించి ప్రతి ఏటా కప్పం కట్టటానికి ఒప్పుకున్నారు. ఔరంగజేబు దక్కను ప్రాంతానికి మొగలుల ప్రతినిధిగా నియమింపబడ్డాడు.

## 1.4 కుతుబ్ షాహీల కాలంనాటి ఆంధ్రదేశ సంస్కృతి :

దక్కనులో బహమనీ సామ్రాజ్యం వివిధ శాఖలుగా విభజించిన తరువాత ఆవిర్భవించిన స్వతంత్ర రాజ్యాలలో గోల్కొండ సామ్రాజ్యము ఒకటి. కుతుబ్ షాహీ వంశస్తులు గోల్కొండ రాజ్యాన్ని సుమారు 175 సం. లు పరిపాలించారు. వీరి కాలం నుండి అనగా క్రీ.శ.16 మరియు 17వ శతాబ్దాలలో ముఖ్యంగా ఆంధ్రదేశంలో తెలుగు, పారశీక మరియు ఉర్దూ సాహిత్యం ఆదరింపబడింది. పారశీక మరియు ఉర్దూ సంస్కృతుల ప్రభావం

ఆంధ్రదేశంలో విస్తరించాయి. అప్పటివరకు ఉన్న హిందువా సంస్కృతికి సమానంగా పారశీక సంస్కృతీ విస్తరించబడినట్లు సాహిత్య ఆధారాల ద్వారా తెలుస్తుంది.

కుతుబ్ షాహీ వంశ స్థాపకుడైన సుల్తాన్ కులీ పర్షియా రాజవంశానికి చెందినవాడు. సుల్తాన్ కులీ క్రీ.శ.1487 లో బహమనీ సుల్తాన్ ల కొలువులో చేరాడు. బహమనీ సుల్తాన్ షిష బుద్దీన్ మహ్మద్ [క్రీ.శ.1482-1518] కాలంలో తెలంగాణ అల్లర్లను అణచి బీదర్ కోటలో దబ్బి ముస్లింల ఏర్పడిన ప్రమాదం నుండి సుల్తానును కాపాడి సుల్తాన్ కులీ బహమనీ సుల్తాన్ అనుగ్రహానికి పాత్రుడయ్యాడు. సుల్తాన్ కులీ కుతుబ్ షా గోల్కొండ సర్వభౌమాధికారాన్ని హస్తగతం చేసుకోవడం భారతదేశ చరిత్రలోని ఒక అద్భుత సంఘటన అని నొషేరా ఎ . మిస్త్రీ పేర్కొన్నారు.

### 1.4.1 కులీ కుతుబ్ షా [క్రీ.శ.1512-1543]:

సుల్తాన్ కులి కుతుబ్ షా షియా జాతికి చెందినవాడు. క్రీ.శ.1514 లోను క్రీ. శ. 1530 లోను బీదరు, బీజాపూర్ ల మధ్య జరిగిన కలహాల్లో బీదరుకు సహాయాన్ని అందించాడు. ఆ తరువాత ఓంషిద [క్రీ.శ.1543 - 1550] , ఇబ్రహీం [క్రీ.శ.1550 - 1580] , మహ్మద్ కులి కుతుబ్ షా [క్రీ.శ.1580 - 1612 ] , అబ్దుల్లా కుతుబ్ షా [క్రీ.శ.1626 - 1672] , అబుల్ హసన్ (తానిషా ) [క్రీ.శ.1672 - 1687 ] వరుసగా పరిపాలించారు. క్రీ.శ.1687 అక్టోబర్ నెలలో గోల్కొండ రాజ్యం పతనం ప్రారంభం అయింది. దీనితో కుతుబ్ షాహీ వంశ పాలన అంతమైంది. గోల్కొండ మొగలుల సామ్రాజ్యంలో విలీనం చేయబడింది.

కుతుబ్ షాహీలు ముస్లిం పాలకులైన మత వైరుధ్యాన్ని అంగీకరించలేదు. తమ పాలనలో ప్రజలందరినీ మతవిచక్షణ చూపకుండా ఏకరీతిగా పరిపాలించారు. హిందువులను ఉన్నత పదవులలో ఉంచారు. కుతుబ్ షాహీ పాలకులందరు ప్రాజ్ఞులు, కవులు, కళాపోషకులు. గోల్కొండ నగరం, హైదరాబాద్ కట్టడాలు వారి సంస్కృతికి చిహ్నాలుగా నిలిచాయి. వీరి పాలనలో ఆంధ్రదేశం మొత్తం సమైక్యంగా ఉండేది. నాటి కాలం సాహిత్య ఆధారాలు మరియు విదేశీ యాత్రికుల రచనలు అయిన టావెర్నియర్, ఫెరిష్టాల కథలు వీరి సమైక్యతకు ఆధారాలుగా ఉన్నాయి.

### 1.4.2 మత పరిస్థితులు :

కుతుబ్ షాహీలు షియా మతస్థులు అయినప్పటికి వీరు హిందూ మత సంప్రదాయాలను గౌరవిస్తూ హిందూ మతస్థులకు ఉన్నత పదవులు ను ఇచ్చారని తెలుస్తుంది. అంతే కాకుండా వీరి పరిపాలన కాలంలో స్మార్త, శైవ, వైష్ణవ శాఖలకు సంబందించిన బేధాలు ఉన్నాయి. ఈ 17వ శతాబ్దంలో జైన,బౌద్ధ మతాలు పూర్తిగా ప్రజాదరణను కోల్పోయినాయి. ఇదే సమయంలో ఆంధ్రదేశంలో క్రైస్తవ మతం ప్రవేశించింది. 1670 లో మచిలీపట్నంలో ఒక చర్చిని నిర్మించినట్లు తెలుస్తుంది. అంతే కాకుండా మధ్య ఆసియా ప్రాంతం నుండి వచ్చిన ముస్లింలు గోల్కొండలో స్థిరపడినారు. షియా, సున్ని తెగలకు చెందిన ముస్లింలు ఉండటంవలన ఆంధ్రదేశంలో

హిందూ, క్రైస్తవ మరియు ముస్లింల సామరస్యం మనం గమనించవచ్చును. కులి కుతుబ్ షా14 పండుగలను జాతీయ దినాలుగా గుర్తించాడు. హిందువుల పండుగలలో సుల్తానులు కూడా పాల్గొనేవారు. ఈ విధంగా ఆంధ్రదేశంలో మిశ్రమ సంస్కృతీ మనం గమనించవచ్చు. హిందువుల వాస్తు, శిల్ప లక్షణాలను మనం ముస్లిం కట్టడలలో చూడవచ్చు. మత మార్పిడులను ఏ మతం వారు ప్రోత్సహించలేదు. కానీ వేమన పద్యాలు మనకు మతాల మధ్య ఉన్న భేదాలను తెలుపుతున్నాయి.

### 1.4.3 సారస్వత సేవ :

గోల్కొండ సుల్తానులు స్వయంగా కవులు, పండితులు. వీరి పరిపాలనా కాలంలో ఉర్దూ, పర్షియన్, తెలుగు భాష సాహిత్యాలు బాగా ఆదరింపబడ్డాయి. ఇబ్రహీం కుతుబ్ షాను ' మల్కిభ రాముడిగా ' అభివర్ణించారు. అంతే కాకుండా ఉర్దూ భాష చరిత్రకు గోల్కొండ ప్రభువులు చేసిన సేవ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించి పెట్టింది. పేరోజ్ అనే కవి ' తేసవనామ ' అనే కావ్యాన్ని, అలిపుర్సి అనే ఉర్దూ కవి " పనాజ్ నామా కుతుబ్ షాహీ " అనే గ్రంధాన్ని రచించారని తెలుసుకోవచ్చు. మహ్మద్ కులీ గొప్ప కవి. ఇతడు మాని అనే కలం పేరుతొ ఉర్దూ, పర్షియన్ బాషలలో అనేక కవితలను రచించారు. అబ్దుల్లా కుతుబ్ షా ఆస్థానంలో ఉర్దూ కవి గవాసి " తూత్ నామా " అనే గ్రంధాన్ని, ఇబ్నె నిషాతి " పూలబున్ " అనే గ్రంధాన్ని రచించారు.

క్రీ.శ.17వ శతాబ్దంలో తెలుగు సాహిత్యం బాగా అభివృద్ధి చెందినది. తెలుగు కవులకు, పండితులకు సుల్తానులు భూదానం చేసి వారి ప్రతిభను వెలుగులోకి తెచ్చారు. ' మల్కిభరామ్ ' గా పేరు పొందిన కుతుబ్ షా ఉర్దూ మదరసాల వలె తెలుగు ముషైయిరాలను ఏర్పాటు చేసి కవులను, పండితులను సత్కరించేవాడు. ' నిరంకుశోపాఖ్యానము ' , ' సుగ్రీవ విజయం ' , ' జనార్దనాష్టకము ' రచించిన రుద్రా కవికి నెల్లూరు జిల్లాలోని చింతల పాలెం గ్రామాన్నిఇబ్రహీం కుతుబ్ షా దానం చేసాడు. అంతే కాకుండా అద్దంకి గంగాధర కవి " తపతి సంవరణోపాఖ్యానం " అనే గ్రంధాన్ని ఇబ్రహీం కుతుబ్ షాకు అంకితం ఇచ్చారు. ఇబ్రహీం కుతుబ్ షా సర్దారు లలో ఒకరైన అహిర ఖాన్ " యాయాతి చరిత్రను " రచించిన పొన్నెగంటి తెలగన్నను ఆదరించాడు. సారంగ తమ్మట ' వైజయంతి విలాసం ' , మల్కిరెడ్డి ' శివదర్మత్తారం ' , ' పద్మపురాణం ' , షట్ చక్రవర్తి చరిత్ర ' ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. రామదాసుగా పేరొందిన కంచర్ల గోపన్న రచించిన ' దాశరధి శతకం ' , మరిగంటి సింగణాచార్యుడు రచించిన ' దశరథ రాజానందన ' చరిత్ర మరియు నేబతి కృష్ణయా మాత్యుడు వ్రాసిన ' రాజనీతి రత్నాకరం ' ముఖ్యమైన రచనలుగా చెప్పవచ్చును.

### 1.4.4 వాస్తు, లలితా కళలు మరియు చిత్ర లేఖనం :

క్రీ.శ.16, 17వ శతాబ్దాలలో వాస్తు కళలు గొప్ప ఖ్యాతిని పెంపొందించాయి. మహమ్మద్ కులీ కుతుబ్ షా హైదరాబాదు నగరాన్ని నిర్మించాడు. హైదరాబాద్ లో నిర్మించిన చార్మినార్, చార్ కమాన్, జామా మసీదు, దారుల్ షిఫా, దాద్ మహల్ వంటి నిర్మాణాలు వాస్తు రీతులను తెలియచేస్తాయి. ఈ కట్టడాలు హిందూ, పర్షియా

నిర్మాణ శైలికి నిదర్శనంగా ఉంటాయి. హైదరాబాద్ నగరం చుట్టూ ఉన్న ఉద్యానవనాలు, పండ్ల తోటలు హైదరాబాద్ కి బాగ్ నగరం, భాగ్యనగరం పేరొందినదని చరిత్రకారులు అభిప్రాయం.

**దక్కన్ చిత్రకళ :**

ఈ దక్కన్ చిత్ర కళలో హిందూ పెర్షియన్ పద్ధతుల సమ్మేళనంతో పాటు పాశ్చాత్య సాంప్రదాయ ప్రభావం కనబడుతుంది. తారీఖ్ హుస్సేన్ షా పాద్ షాహీ అనే గ్రంథంలో రాక్షస తంగిడి యుద్ధవిశేషాలు, గ్రామీణ సౌందర్యం చక్కగా చిత్రించారు. మచిలీపట్నం కలంకారి చిత్రకళ కూడా ప్రసిద్ధి చెందినది. అర్ధముఖాకృతి చిత్రాలు కూడా బయట పడ్డాయి.

**నృత్యం :**

సుల్తానుల కాలంలో నృత్యం మరియు సంగీత కళలకు మంచి పోషణ లభించింది. నృత్య ప్రదర్శనలలో ముఖ్యంగా దండలాస్యం, పేరిణి నృత్యం, కుండలీ నృత్యం, బాండికము, చర్చరి ముఖ్యమైనవిగా చెప్పవచ్చును. కుతుబ్ షాహీల కాలంలో కూచిపూడి భాగవత నాట్య సాంప్రదాయానికి విశేష ఆదరణ లభించింది. ఉషా పరిణయం, భామా కలాపం బాగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. సంగీతంలో త్రిపుట, జంపె, ఏక మొదలైన తాళాలు, భైరవి, మాళవి, హిందు, దేవ గాంధారి, కన్నడ రాగాలు ప్రాచుర్యంలో ఉండేవి.

## 1.5 ఆంగ్లేయుల కాలం నాటి ఆర్థిక మరియు మత పరిస్థితులు :

ప్రాచీన కాలం నుండి భారతదేశానికి మరియు ఐరోపా దేశాలకు మధ్య వ్యాపార సంబంధాలు ఉన్నాయి. అయితే ఐరోపా వారి రాకతో ఆంధ్రదేశంలో ఆధునిక యుగం ప్రారంభం అయింది. భారతదేశంలో ఐరోపా వారు వర్తక స్థావరాలు ఏర్పరుచుకోవడం తత్ఫలితంగా రా జకీయంగా స్థిరపడటం ఆధునిక భారతదేశ చరిత్రలో ముఖ్యమైన ఘట్టాలు.

ఆంధ్రదేశంలో క్రీ.శ.1611 లో ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారు కెప్టెన్ హిప్పన్ నాయకత్వంలో గ్లోబ్ నౌకలో మచలీపట్నం చేరి అక్కడ గోల్కొండ సుల్తాన్ అనుమతి పొంది ఫ్యాక్టరిని స్థాపించడం ముఖ్యమైన అంకంగా పరిగణింపబడింది. క్రీ. శ. 1632 నవంబర్ లో సుల్తాన్ అబ్దుల్లా హుస్సేన్ కుతుబ్ షా ఇంగ్లీషు వారికి "బంగారు ఫర్మానా" జారీ చేశాడు. ఈ బంగారు ఫర్మానా ప్రకారం మచిలీపట్నం, నిజాంపట్నం, భీమునీ పట్నం వద్ద వర్తక స్థావరాలు నెలకొల్పుకుని యదేచ్ఛగా వ్యాపారం చేయడం జరిగింది. కోస్తా ప్రాంతంలోని ఈ మూడు పట్టణాలు ఇంగ్లీషు ఆధీనంలోకి వెళ్ళడం వారి బలాన్ని పెంచింది.

మచిలీపట్నంలో స్థిరపడిన బ్రిటీష్ కంపెనీ ఆర్మగావ్ లోని తమ వర్తక కేంద్రం లాభసాటిగా లేదని దానికి ప్రత్యా మ్నాయంగా పుదుచ్చేరి ప్రాంతంలో అన్వేషణ ప్రారంభించారు. క్రీ.శ.1640 లో మద్రాసు పట్టణం వశం చేసుకొని సెయింట్ జార్జి కోట నిర్మాణం ప్రారంభించారు. అనతి కాలంలోనే మద్రాసు పట్టణం ఒక

మహానగరంగా రూపొందింది. క్రీ.శ. 1641 సెప్టెంబర్ 24 న మద్రాస్ నగరం ఆంగ్లేయుల తూర్పుతీర ప్రాంతాలకు ముఖ్యస్థావరంగా ప్రకటించబడింది.

క్రీ.శ.17వ మరియు 18వ శతాబ్దంలో ఆంధ్రదేశంలోని ప్రాంతాలను కోస్తా ఆంధ్ర లేదా సర్కార్ ప్రాంతం, రాయల సీమ మరియు తెలంగాణ ప్రాంతాలుగా విభజించారు. అంతే కాకుండా ఆంగ్లేయులు ఆంధ్ర దేశంలో స్థావరాలను ఏర్పరుచుకునే నాటికి కుతుబ్ షాహీలు పరిపాలించేవారు. వీరు ఫ్రెంచి వారికి డచ్ వారికి మరియు ఆంగ్లేయులకు వర్తక స్థావరాలు ఏర్పరచుకోవడానికి అనుమతి ఇచ్చారు.

క్రీ.శ.18వ శతాబ్దంలో ఆంధ్రుల సాంఘిక జీవితంలో కొన్ని పరిణామాలు జరిగాయి. అసమానతలు, దురాచారాలు మరియు వర్ణ వివక్షత చోటు చేసుకున్నాయి. కంపెనీ ప్రభుత్వం పూర్తిగా వ్యాపార ధోరణితో ప్రజల స్థితిగతులను మార్చి వేసింది. ఆ నాటి సాంఘిక పరిస్థితిలో జమిందారులు సంపదలతో నిండి ఉండేవారు అంతేకాకుండా వారికి సైనిక బలం కూడా ఉండేది. భూమి శిస్తు అధికారాన్ని కంపెనీ సంపాదించి ఆ అధికారాన్ని జమిందారులకు బదలాయించడం జరిగింది. ఈ కాలంలో క్రైస్తవ మిషనరీల ప్రచారం మరియు పాశ్చాత్య విద్యా విదానం ప్రబలంగా ఉండేది. ఈ సమయంలోనే లార్డ్ బెంటిక్ వంటి విద్యావంతుడు సతీసహగమనం వంటి దురాచారాలను రద్దు చేశాడు. ఆంధ్రదేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ క్రమంగా క్షీణించింది. ఈ విధానం నూతన పునరుజ్జీవనమునకు అవకాశం కలిగించాయి. అంతేకాకుండా వేమన తన కవిత్వం ద్వారా నాటి సామాజిక రుగ్మతలను, కుల వైషమ్యాలను బయట పెట్టారు. జానపద గేయా అయిన బొబ్బిలి కథ, సర్వాయి పాపని కథ, రాజా సోమనాద్రి కథ ప్రజలలో వ్యాప్తి చెందాయి.

### 1.5.1 ఆర్ధిక పరిస్థితులు :

క్రీ.శ.18వ శతాబ్దంలో సంపన్న వంతమైన ఆంధ్ర ప్రాంతము దోపిడీకి గురై ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైనది. ఈ శతాబ్దంలో ఇంగ్లాండులో వచ్చిన పారిశ్రామిక విప్లవం వలన భారతదేశంలో ఉపాధి కోల్పోయిన చేతి పనివారు కూడా వ్యవసాయంపై ఆధారపడ్డారు. పత్తి, పొగాకు, నూనె గింజల ఉత్పత్తి ప్రజాదరణ పొందాయి. కరువు సంభవించినపుడు భూమి శిస్తును కంపెనీ వారు తగ్గించక పోవడం వలన రైతులలో తిరుగుబాటు ప్రబలింది.

### 1.5.2 మత పరిస్థితులు :

కంపెనీ పాలనలో ఆంధ్రదేశంలో వైష్ణవ, శైన మతాలు ప్రజాదరణ పొంది ఉన్నాయి. శ్రీరామనవమి ఉత్సవాలు శివరాత్రి జాగరణలు జరిగేవి. తిరుపతి మరియు సింహాచలం ప్రసిద్ధ వైష్ణవ కేంద్రాలుగా ఉన్నాయి. క్రీ.శ.16వ మరియు 17వ శతాబ్దంలో ఉన్న ఇస్లాం మత ఉదృతి తగ్గింది. క్రైస్తవ మతం ప్రజాదరణ పొందడం ప్రారంభం అయింది. క్రీ.శ.1700 లో స్థాపించిన కర్నాటక మిషన్ [Head office Pondichery]

ఆంధ్రదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి విశేష కృషి చేసింది. క్రైస్తవ మత సందేశాలు ప్రజలలోకి తీసుకువచ్చారు. ఈ సమయంలోనే హిందూ మతం వారు తమ సాంప్రదాయాలను కాపాడటానికి అనేక ఉద్యమాలు చేశారు.

### 1.5.3 విద్య :

లార్డ్ మెకాలే ఆంగ్ల భాషా విద్యకు 1844 లో ఆమోద ముద్ర వేసిన తరువాత భారతీయులకు ఉన్నత విద్యలో మరియు అధికారంలో ప్రాధాన్యత లభించడంతో ఇంగ్లీషు చదువుకు ప్రాధాన్యత పెరిగింది. క్రైస్తవ మిషనరీలు స్థాపించిన పాఠశాలలు కూడా ఆంగ్ల విద్యా వ్యాప్తికి కృషి చేశాయి.

ఈ ఆంగ్లవిద్యా విధానం ధనవంతులకే కాక, సామాన్యులు కూడా అనేక రకములైన మనవతా శాస్త్రాలను అధ్యయనం చేయడానికి తోడ్పడింది. ఇవి క్రమంగా ప్రాచీన కాలం నుండి వస్తున్న మూఢాచారాలను రూపుమాపడానికి దోహద పడ్డాయి. కల్నల్ కాలిన్ మెకంజి భారతదేశంలో వివిధ ప్రాంతాలలో చేసిన సర్వేలు ప్రత్యేకంగా ఆంధ్రదేశంలో సేకరించిన స్థానిక చరిత్రలు [ కైఫియతలు ] ఆంధ్ర చరిత్ర నిర్మాణానికి ఎంతో దోహదం చేశాయి.

క్రీ.శ.17వ మరియు 18 వ శతాబ్దంలో ఆంధ్రదేశంలో ఆర్థిక, సాంఘిక రంగాలలో నూతన పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇవి ప్రజల చైతన్యానికి అవసరమైన ఒరవడులను సృష్టించాయి అని చరిత్రకారుల అభిప్రాయం.

## 1.6 క్రీ.శ.19 వ శతాబ్దంలో ఆంధ్రదేశంలో సమ్మిళిత లేక మిశ్రమ సంస్కృతి :

ముందు పాఠ్యాంశాలలో చెప్పుకున్నట్లు ఆధునిక ఆంధ్రదేశంలో గోల్కొండ సుల్తానులు, మొగలులు మరియు కంపెనీ పరిపాలనల సాంఘిక ఆర్థిక పరిస్థితులలో పెద్దగా మార్పు లేకపోయిన తరువాత 19వ శతాబ్ధం నుండి కొన్ని అనూహ్య మార్పులు సంభవించాయి. కంపెనీ వారు తమ వ్యవహారాలకు, కార్యకలాపాలకు స్థానికుల అవసరాన్ని గుర్తించి సహాయకులుగా నియమించి వారికి సముచిత స్థానం కలిపించారు.

### 1.6.1 విద్య మరియు సాహిత్యం :

కుతుబ్ షాహీల అనంతరం స్థానిక విద్యల ప్రాబల్యం క్షీణించిందని చెప్పవచ్చు. అవి వేద విద్య, జ్యోతిష్యం, పురాణాలు మరియు ఇతిహాసాలు. కానీ కొంతమంది జమిందారులు వేద విద్య, సాహిత్యం లను పోషించారు. తిరుపతి, కాళేశ్వరం మరియు దివి సీమలు వేద విద్యకు ప్రముఖ కేంద్రాలుగా ఉండేవి. గణితానికి, తర్కశాస్త్రానికి, ఖగోళ శాస్త్రానికి కూడా ప్రాముఖ్యత ఇవ్వడం జరిగింది.

క్రీ.శ.17వ శతాబ్దం మధ్యకాలానికి ప్రవేశపెట్టిన పాశ్చాత్య విద్యావిధానం – కంపెనీ వారి వాణిజ్య అవసరాలకు ఎంతగానో ఉపయోగపడింది. కంపెనీ వారు మొదట పాఠశాలలు నెలకొల్పి తమ భాషలో వాణిజ్య

లావాదేవీలు జరపడానికి 'ఫరంగి' అనే మిశ్రమ భాషను ప్రారంభించారు. ఇందులో చాలా భాగం పోర్చుగీసు పదాలు ఉండేవి. స్థానికులకు మరియు పాశ్చాత్యులకు ఈ ఫరంగి యే మాధ్యమంగా ఉండేది. యానం, మచిలీపట్నం, పులికాట్ లలో ఫరంగి పాఠశాలలు ఉండేవి. అంతే కాకుండా డచ్, ఫ్రెంచ్ మరియు ఇంగ్లీషు వారు దేశంలో పలుచట్ల ప్రచార స్థావరాలు నెలకొల్పి వాటికి అనుబంధంగా పాఠశాలలు మరియు చిన్న గ్రంథాలయాలు నెలకొల్పారు. మిషనరీ విద్యావిధానం ద్వారా విద్యా విధానంలో కొత్త పద్ధతులు ప్రవేశించాయి. అవి బడి సమయం, తరగతి గదులు నిర్వహణ, కొత్త పాఠ్యాంశాలు అయిన నీతి బోధ మొ॥ ఏర్పడినాయి. ఈ సమయంలోనే ఆధునిక విద్య మరియు స్థానిక విద్య మధ్య చాలా చర్చలు జరిగాయి. అంతేకాకుండా స్థానిక విద్యా వాదులైన రాజా రామ్ మోహన్ రాయ్ వంటి వారు ఆంగ్ల విద్యా వ్యాప్తికి అడ్డుకట్ట వేయాలి అని భావించారు. అయితే ఆంధ్రాలో వెన్నెల కంటి సుబ్బరావు, ఏనుగుల వీరాస్వామి వంటి కంపెనీ ఉద్యోగస్తులు ఆంగ్ల విద్య అవసరాన్ని గుర్తించి పాఠశాలలు నెలకొల్పే ప్రయత్నం చేశారు. ఈ సమయంలోనే లార్డ్ మెకాలే నివేదికను అనుసరించి గవర్నర్ జనరల్ బెంటిక్ ప్రభువు క్రీ.శ.1835లో స్థానిక పండితులకు, పాఠశాలలకు ధన సహాయం నిలుపు చేసి ఆంగ్ల విద్యా విధానం అమలుకు కృషి చేశాడు.

ఈ శతాబ్దం లో సాహిత్యపరంగా కొన్ని పరిణామాలు చోటు చేసుకున్నాయి. గోల్కొండ రాజ్యం పతనం అయిన తరువాత సంస్థానాలు, జమిందారీ వ్యవస్థ క్రమంగా పెరిగాయి. ఇంతకు ముందు అనగా క్రీ.శ.17వ మరియు 18వ శతాబ్దాలలో విజయనగరం, పిఠాపురం, పెద్దాపురం, అనకాపల్లి, పార్వతీపురం మొ॥ సంస్థానాలలో కవులకు, పండితులకు ఆశ్రయం ఉండేది. అయితే క్రీ.శ.19 వ శతాబ్దంలో క్రమంగా అగ్రహారాల సంఖ్య పెరిగి కవులకు మరియు పండితులకు ఈనాములు, మాన్యాలు ఉదారంగా ఇవ్వడం జరిగింది. దీనివలన ప్రభువుల పోషణతో స్వతంత్ర సాహిత్య రచనకు గొప్ప అవకాశం ఏర్పడింది. నన్నయ్య మరియు తిక్కన యుగంలో కొంతమంది కవుల పేర్లు మాత్రమే వినిపిస్తాయి అలాగే విజయనగర కాలంలో అష్టదిగ్గజాల పేర్లు తెలుస్తాయి, కాని ఈ 19 వ శతాబ్దంలో స్వతంత్ర సాహిత్య రచనకు మాన్యాలు ఇవ్వడం వలన కవుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

సాహిత్యంలో అపారమైన వైవిద్యం కనిపిస్తుంది. పురాణాలను, భగవద్గీతను తెలుగు అనువదించడం వ్యాఖ్యనాలు వ్రాయడం, తర్క సాహిత్యం, అలంకార జ్యోతిష్య మీమాంస శాస్త్రాల గ్రంథాలను రచించడం కూడా జరిగింది. అంతేకాకుండా యక్షగానాలు, దండకాలు, కాలజ్ఞానాలు, కందార్థాలు అసంఖ్యాకంగా రచించారు. పాశ్చాత్య సారస్వత ప్రక్రియ ప్రభావంతో ఏనుగుల వీరాస్వామి “కాశీ యాత్ర చరిత్ర” మరియు చేతపడి సుందరరాయని “నీలగిరి యాత్ర” చరిత్ర ముఖ్యమైనవిగా పరిగణింప బడ్డాయి. శతకాలు చాలావరకు నీతి, శృంగార, వైరాగ్య, భక్తి, వేదాంత భాగాలుగా విభజించారు. ఇవి కొంతకాలం ప్రభువులను ఆనందింపచేయడానికి రాసినప్పటికి, సామజిక పరిస్థితులను అర్ధం చేసుకొని నిర్భయంగా యదార్థ పరిస్థితులను వర్ణింపచేసినట్లుగా తెలుస్తుంది.

కంపెనీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఆంగ్ల ఉద్యోగులకు స్థానిక భాషలను నేర్చుకోవలసిన ఆవశ్యకత ఏర్పడటమే గాక ఆయా భాషల పట్ల అపార గౌరవం పెంపొందినది. మొదట్లో కంపెనీ ఉద్యోగులు స్థానిక కవుల దగ్గర పండితుల దగ్గర అధ్యయనం చేశారు. మరికొందరు ఆంగ్ల ఉద్యగులు స్వయంగా సంకలనాలు చేశారు. మామి వెంకయ్య క్రీ.శ.1806 లో 'ఆంధ్ర దీపిక' అనే నిఘంటువు వ్రాశారు, కాంప్ బెల్ స్థానిక సంస్కృతాంధ్ర పండితుల సహకారంతో వ్యాకరణం రచించాడు. అంతేకాకుండా సి. పి. బ్రౌన్ తెలుగు భాషకు చేసిన సేవ అపారమైనది. భిన్న ప్రతులకు, ప్రచ్ఛందాలకు వ్యాఖ్యానాలు వ్రాయించి ప్రచురించారు. వేమన పద్యాలను సేకరించి అతని ఘనతను ప్రజలలోకి తీసుకు వచ్చారు. తెలుగు – ఇంగ్లీష్ మరియు ఇంగ్లీష్ – తెలుగు నిఘంటువులు తయారు చేశారు. చారిత్రక పద అర్థాలకు ఎనలేని సేవచేసిన బ్రౌన్ పండితుడు ఆంధ్రులకు గొప్ప చిరస్మరణీయుడు. అంతేకాకుండా తెలుగు భాషకు సేవ చేసిన నాటి మత ప్రచారకుడు జర్మన్ దేశస్థుడైన జార్జ్ అగ్రగణ్యుడు. ఇతడు క్రీ.శ.1719 లోనే ఇండియా వచ్చి తెలుగు నేర్చుకొని బైబుల్ను తెలుగులో అనువదించాడు [క్రీ.శ.1727 లో]. క్రీ.శ.1747 సం॥ల హావే నగరంలో నాలుగు తెలుగు క్రైస్తవ గ్రంథాలు ప్రచురించాడు.

ఇంగ్లీషు కంపెనీ వారు క్రీ.శ.1812లో సెయింట్ జార్జ్ కోటలో అచ్చుయంత్రం నెలకొల్పి వ్యాకరణాలు, పదకోశాలు, పాఠ్య పుస్తకాలు అచ్చువేయించడం ప్రారంభించారు. ఈ సమయంలోనే వార్తా పత్రిక ప్రచురణకు ప్రేరణ లభించింది. బెంగాలు, బొంబాయి, అలహాబాద్, మద్రాసు లలో పత్రికలు ప్రారంభం అయినాయి. మద్రాసులో ఏథీయజం, ఈవెనింగ్ మెయిల్, స్పెక్టేటర్, ఎగ్జామిన్ మున్నగు ఇంగ్లీషు పత్రికలుండేవి. క్రీ.శ.1833లో తెలుగు మరియు తమిళ భాషలలో వెలువడిన మద్రాస్ క్రానికల్ ముఖ్యమైనది. ఆంధ్రదేశంలో వెలువడిన మొదటి తెలుగు పత్రిక 'హితవాది'ని బందరులో జాన్ ఎడ్మండ్ షార్కీ అనే ఫాదర్ ప్రారంభించారు.

**1.6.2 మత పరిణామాలు :**

క్రీ.శ.19వ శతాబ్దంలో ముఖ్యంగా ఆంధ్రదేశంలో హిందు మతంలో ఉన్న మూఢ విశ్వాసాలు క్రైస్తవ మత ప్రాప్తికి దోహదపడ్డాయి. ఇందులో ముఖ్యమైనది "అంటరాని తనం" ఇది సమాజన్ని పీడిస్తున్న పెద్ద సమస్య. ఈ సమయంలోనే వేమన పద్యాలు, వీరబ్రహ్మంగారి రచనలు ప్రభలంగా ఉన్న కొన్ని మత సంప్రదాయలు ప్రజలలో భిన్న వాతావరణాన్ని నెలకొల్పాయి.

పారిశ్రామిక వర్గాల ప్రభావం వల్ల ప్రభుత్వ ఆశయం సామ్రాజ్య నిర్మాణంగా సాగింది. మత ప్రచారం సామ్రాజ్య విస్తరణకు ఒక మార్గంగా భావించి క్రీ.శ.1813లో కంపెనీ వారు చార్టర్ చట్టం తీసుకు వచ్చారు. దీని ప్రకారం మత ప్రచారానికి మిషనరీ వారికి ప్రోత్సాహం లభించింది. అమెరికన్ లూథరన్ మిషన్ నాయకుడైన రాబర్ట్సబుల్ మచలీపట్నంలో క్రీ.శ.1841లో ఒక పాఠశాలను ప్రారంభించారు. గుంటూరు లూథరన్ మిషన్, ఒంగోలు కెనడియన్ బాప్టిస్టు కేంద్రాలుగా మారాయి.

ఆంధ్రదేశంలో స్థానికంగా క్రైస్తవ మత ప్రచారాన్ని మొదలు కొంతమంది ప్రతిఘటించారు. ఇదే సమయంలో క్రైస్తవ మరియు ముస్లిం మత సంఘర్షణలు మధ్య ఆసియాలో జరుగుతున్నాయి. నైజం సైన్యాలు రాయల సీమలో కంచాల దిన్నె, మాదిగబ్బ, కృష్ణాపురం మొదలైన చోట్ల చర్చిలను నేలమట్టం చేసి నష్టం కలిగించారు. మిషనరీలు క్రమంగా పాఠశాలలు, వైద్యశాలలు ఏర్పరిచి వానిలో మతం మార్చుకున్న వానికి విద్య, వైద్య ఉపాధి అవకాశాలు కల్పించాయి. దీని వలన కొంతమంది స్థానికుల హోదా పెరగడం కూడా మనం గమనించవచ్చు అనతి కాలంలోనే క్రైస్తవం వృద్ధి చెందింది. ఇలాంటి చర్యలను కొంతమంది స్థానికులు ముఖ్యంగా గాజుల లక్ష్మీనరను సెట్టి వంటి వారు మిషనరీల చర్యలను విమర్శించడం జరిగింది. ఏది ఏమైనప్పటికి ఈ 19వ శతాబ్దంలో ఆంధ్రదేశంలో ప్రాచీన సంప్రదాయాలు కొంత మారి పూజలలో చైత్యం కలగటం. ఆంగ్లవిద్య ద్వారా ప్రజలలో అభ్యుదయ భావాలు పెరగడం మనం గమనించవచ్చు.

### 1.6.3 రాజకీయ పరిణామాలు :

క్రీ.శ.1857 తిరుగుబాటు తరువాత బ్రిటీష్ పార్లమెంట్, కంపెనీని రద్దు చేసి ఇండియా పరిపాలనా భాధ్యతను గవర్నర్ జనరలకు అనగా సార్వభౌములకు ఇచ్చింది. ఇండియా గవర్నర్ జనరల్ కు వైశ్రాయ్ హోదా కల్పించింది. భారతీయులను ఉద్దేశించి విక్టోరియా మహా రాణి చేసిన ప్రకటన వలన ఆంగ్ల ప్రభుత్వం రాజ్యవిస్తరణ విధానానికి స్వస్తి చెప్పి స్వదేశి రాజుల మరియు సంస్థానాదీశుల హక్కులను గౌరవిస్తుంది. అంతే కాకుండా భారతీయుల మత, సాంఘిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోదు. వర్ణ విచక్షణ లేకుండా భారతీయులను ప్రభుత్వ పదవులలో తీసుకొనవచ్చును. దీనిని 'భారతీయుల హక్కు పత్రం' అని అభివర్ణించారు. క్రీ.శ.1857 తిరుగుబాటు వల్ల భారతీయులలో జాతీయ భావం పెరిగింది. ఆంగ్ల ప్రభుత్వం భారతీయులకు కొన్ని సౌకర్యాలు ఇచ్చింది. అవి రైల్వేలు మరియు తపాలా. భారతదేశంలో ఉన్న భిన్న ప్రాంతం వారు ఒకచోట సన్నిహితం కావడానికి ఇవి ఎంతగానో తోడ్పడ్డాయి. ఈ సమయంలో కలకత్తా, బొంబాయి మరియు మద్రాసు లలో విశ్వవిద్యాలయాలు ఏర్పడ్డాయి. స్వయం నిర్ణయాధికారం, జాతీయ సమాఖ్యత, ప్రజాస్వామ్యం వంటి సిద్ధాంతాలకు ప్రజలు ఆకర్షితులయ్యారు. స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతత్వం వంటి విధానాలు ప్రజలలో నూతన ఉత్సాహాన్ని కలిగించాయి. ఆంధ్రదేశంలో ఆంధ్రభాషా సంజీవిని, వృత్తాంతిని, వివేక వర్ధని, లోకరంజని, స్వదేశీ, వార్తాలహరి మొ॥ పత్రికలు ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ప్రజాభిప్రాయాన్ని సేకరించి వారి అభిప్రాయాలను ప్రచురించ సాగాయి. ఈ సమయంలోనే ప్రాచీన సంస్కృతి వారసత్వాన్ని ప్రజలు గుర్తించసాగారు. అంతేకాకుండా సాంఘిక దురాచారాలను మత విద్వేషాలను తొలగించి ఆధునీకరణ సాధిస్తేనే గాని జాతి పురోగతి సాగదని గ్రహించారు.

క్రీ.శ.19 వ శతాబ్దం ప్రారంభంలోనే రాజారామ్ మోహన్ రాయ బ్రహ్మసమాజాన్ని స్థాపించి సతీసహగమనం మరియు విగ్రహారాధన వంటి మూఢ విశ్వాశాలను నిరసించాడు. ఏకేశ్వరోపాసన మరియు నిర్గుణోపాసన వంటి ఉదాత్త సంప్రదాయాలను నెలకొల్పాడు. దయానంద సరస్వతి ఆర్యసమాజాన్ని స్థాపించి, స్త్రీ

జనోద్ధరణ వర్ణనిర్మూలన, అస్పృశ్యత నివారణ వంటి సాంఘిక సంస్కరణలను ప్రోత్సహించాడు. దయానంద సరస్వతి వైదిక మత సంస్కృతిని పునరుద్ధరించాలని పిలుపునిచ్చాడు. 'శుద్ధి' సిద్ధాంతం ద్వారా హిందూ మతంలో చేర్చుకొనే వీలు కల్పించాడు. అంతేకాకుండా రామకృష్ణ పరమహంస శిష్యుడైన వివేకానందుడు రామకృష్ణ మఠాన్ని స్థాపించి పాశ్చాత్యులకు భౌతిక సంస్కృతి [materialistic] అని భారతీయులది ఆధ్యాత్మిక ససంస్కృతీ [spiritualism] అని అందువలన universal religion అనే సిద్ధాంతాన్ని నెలకొల్పి తద్వారా భారతదేశం ప్రపంచాన్ని జయించి మానవ జాతిని ఉద్ధరించే తరుణం వచ్చిందని తన ప్రసంగాల ద్వారా ప్రజలలో చైతన్యం నింపారు. మేడం బ్లావస్కీ అనే రష్యన్ వనిత కృషి ఫలితంగా దివ్యజ్ఞాన సమాజం [Theosophical Society] స్థాపించి భారతీయ ఆధ్యాత్మిక సంస్కృతి వైశిష్ట్యాన్ని ప్రపంచానికి తెలియ చెప్పింది. ఈ మత సాంఘిక సంస్కరణోద్యమాలు ఆంధ్రదేశంలో ప్రతిధ్వనించాయి.

బ్రిటీష్ ఆంధ్ర ప్రాంతంలో సాంఘిక సంస్కరణ ఉద్యమాలు సాగాయి. అవి మద్రాసు, రాజమహేంద్రవరం, కాకినాడ మరియు విశాఖపట్నంలో కేంద్రాలు ఏర్పడ్డాయి. ఏనుగుల వీరాస్వామి, వెన్నెలకంటి సుబ్బారావు మత సాంఘిక దురాచారాలను తొలగించవలసిన ఆవశ్యకతను, దానిని రూపుమాపడానికి విద్యావిధానం తోడ్పడుతుంది అని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం నివాసి అయిన సామినేని ముద్దు నరసింహనేయుడు భూతవైద్యం మొ॥ మూఢ విశ్వాసాలను ఖండించి, హిందు వివాహ విధానాలను సంస్కరించవలసిన అవసరం ఉందని "హిత సూచని" అనే గ్రంథం వ్రాశాడు. కందుకూరి వీరేశలింగం (క్రీ.శ.1848-1919) ఆంధ్రదేశంలో నవయుగ వైతాళికుడిగా కీర్తింపబడ్డాడు. ఇతను సంస్కృతం, ఆంగ్లం మరియు న్యాయశాస్త్రంలో పండితుడు. ఆనాటి సమయంలోని దురాచారాలను చూసి స్త్రీల దుస్థితికి కారణమైన వివిధ ప్రాచీన సంప్రదాయాలను ఖండించాడు. తన సిద్ధాంతాలకు ప్రసహనాలు, నాటకాలు, పత్రికల ద్వారా ప్రజలలోకి తీసుకువెళ్ళారు. వివేకవర్ధని అనే పత్రికను క్రీ.శ.1874 లో స్థాపించి, సతీహితబోధిని (క్రీ.శ.1883) లో ప్రజలలో నైతిక విలువలు పెంచేటట్లు చేశారు. అంతేకాకుండా ఉద్యోగులలో లంచగొండితనాన్ని నిరసిస్తూ ఒకమహాసభ నిర్వహించారు. 'ముషికాసుర విజయం' మొ॥ ప్రసహనాలు రచించారు. వ్యవహార ధర్మబోధిని [ప్లీడరు నాటకం], పెద్దయ్యగారి పెళ్ళి అనే నాటకాలు రచించి ప్రదర్శించారు. కాళిదాసు నాటకాలను, షేక్ స్పియర్ నాటకాలను అనువదించాడు. సాహిత్య, చరిత్రకారుడిగా, పాత్రికేయుడిగా గొప్ప స్థానాన్ని సంపాదించాడు.

అంతేకాకుండా భారత జాతీయ ఉద్యమంలో ఆంధ్రుల పాత్ర శ్లాఘనీయమైనది. ఆంధ్రప్రాంతంలో కాంగ్రెస్ సభ్యుల సంఖ్య పెరగడం క్రీ.శ.1896లో గుడివాడ, రాజమండ్రి, విశాఖపట్నం, నెల్లూరు, గుత్తి మొ॥ నగరాలలో సభలు జరిపి జాతీయోద్యమ ఆవశ్యకతను ప్రజలకు తెలిపారు. క్రీ.శ.1891లో చిత్తూరు నివాసి అయిన పి. ఆనందాచార్యులు నాగపూర్ మహాసభకు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సమయంలోనే అందరూ మత, జాతి, భాషా విభేదాలను విడిచి సమైక్యంగా జాతీయోద్యమం పట్ల శ్రద్ధచూపాలని వివరించారు. ప్రజలలో

ఆంగ్ల పాలన పట్ల నిరసన, స్వాతంత్ర్య కాంక్షను కలిగించడంలో నాటి పత్రికలు విశేష కృషి చేశాయి. కృష్ణా పత్రికను కొండా వెంకటప్పయ్య మచలీపట్నంలో స్థాపించి, ముట్నూరు కృష్ణారావును సంపాదుకుడికి చేర్చారు. ఆనాటి బ్రిటీష్ వారి జాతి వివక్షణ విధానాన్ని, దోపిడీ విధానాన్ని, అవినీతిని నిర్భయంగా ఖండిస్తు ఈ పత్రిక ప్రచురుణలను ఇస్తుండేది. ఈ రాజకీయ సభల కార్యక్రమలు మరియు పత్రికా ప్రచారము ప్రజలలో జాతీయతా చైతన్యము కలిగించాయి అని చరిత్రకారులు చెప్పడం జరిగింది.

## 1.7 సారాంశము:

ఆంధ్రదేశంలో క్రీ.శ.16వ శతాబ్దం నుండి 19వ శతాబ్దం వరకు మిశ్రమ సంస్కృతి అభివృద్ధి చెందినది అని పైన పేరొన్న అంశాలను బట్టి తెలుస్తుంది. క్రీ.శ.16 మరియు 17వ శతాబ్దాలలో ఆంధ్రప్రదేశ్ సంస్కృతిపై విజయ నగర సామ్రాజ్య ప్రభావం అనగా వైష్ణవ, శైవ మత వ్యాప్తి మరియు దేవాలయాల నిర్మాణము సంగీత సాహిత్య రంగాలలో అభివృద్ధి జరిగింది అని తెలుసుకున్నాము. ఆతరువాత పరిపాలించిన కుతుబ్ షాహీలు మత వైవిద్యాన్ని అంగీకరించలేదు. అందరినీ ఏకరీతితో పరిపాలించారు. గోల్కొండ నగరం మరియు హైదరాబాద్ లోని కట్టడాలు వారి సంస్కృతికి నిలయాలుగా పేర్కొనబడ్డాయి. ఈ సమయంలోనే ఆంధ్రదేశంలో క్రైస్తవ మతం ప్రవేశించింది. అయిన మత సామరస్యం మనం గమనించవచ్చు.

ఆంగ్లేయుల రాకతో ఆంధ్రదేశంలో తీరప్రాంతాలలో కొన్ని నూతన పరిణామాలు చోటు చేసుకున్నాయి. క్రీ.శ.18వ శతాబ్దంలో ఆంధ్రదేశంలో కొంత అసమానతలు, దురాచారాలు, వర్ణ వివక్షత ఏర్పడి కంపెనీ ప్రభుత్వం పూర్తిగా వ్యాపార ధోరణిలో ప్రజల స్థితి గతులను మార్చివేయడం జరిగింది. క్రీ.శ.19వ శతాబ్దంలో కొన్ని అనూహ్య మార్పులు జరిగి కంపెనీవారు తమ కార్యకలాపాలకు స్థానికులు అవసరం ఉందని గ్రహించి వారిని తమ సహాయకులుగా నియమించడం జరిగింది. క్రీ.శ.19వ శతాబ్దంలో సాహిత్యంలో వైవిద్యం ఏర్పడి పురాణాలను, భగవద్గీతను తెలుగుల అనువదించడం, వ్యాఖ్యనించడం జరిగింది. అంతేకాకుండా ఈ సమయంలో ప్రజలలో ఉన్న మాఢవిశ్వాసాలు క్రమంగా క్రైస్తవ మత వ్యాప్తికి దోహదపడ్డాయి. అంటరానితనం పెద్ద సమస్యగా ఉండేది. వేమన పద్యాల ద్వారా కూడా ప్రజలలో చైత్యం తీసుకురావడం జరిగింది. ఏదిఏమైనప్పటికి ఆంధ్రదేశంలో క్రీ.శ.17వ శతాబ్దం నుండి 19వ శతాబ్దం వరకు హిందూ, ముస్లిం మరియు క్రైస్తవ సంస్కృతుల ప్రభావం మనం గమనించవచ్చును.

## 1.8 ముఖ్య పదకోశం:

సతీసహగమనం : భర్త చనిపోతే భార్యను కూడా భర్త శవంతో పాటు ఆచితి లోనే దహనం చేసే సంప్రదాయం.

బహు భార్యత్వం : ఒక వ్యక్తి ఏక కాలంలో ఒకరికంటే ఎక్కువ మంది భార్యలను కలిగి ఉండటం.

దేవదాసి : దేవుని గుడిల ఉత్సవాలలో నాట్యం చేస్తూ జీవితాంతం అవివాహితగా ఉండటం.

యక్షగానం : ప్రాచీన నాట్య కళారూపం. ఆంధ్ర, తమిళ, కర్ణాటక రాష్ట్రాలలో వ్యాప్తి చెందినది [ఆంధ్రదేశంలోని కూచిపూడి యక్షగానం కు ప్రసిద్ధి చెందినది].

దండకం : ఇది ఒక సాహిత్య ప్రక్రియ. దేవతల స్తోత్రంగా ప్రస్తుతి చేయబడుతుంది.

కాలజ్ఞానం : భవిష్యతులో జరగబోయే అనేక విషయాలను ముందుగానే దర్శించి గ్రంథం వ్రాయటం.ఉదా : బ్రహ్మంగారి కాలజ్ఞానం.

ఏకేశ్వరోపాసన : దేవుడు ఒకడే అని నమ్మడం.

నిర్గుణోపాసన : భగవంతుని లోని అనేక రూపాల గురించి అధ్యయనం చేయడం.

కందార్థాలు : తెలుగు సాహిత్యంలోని చంధస్సులో ఒక పద్యానికి సంబంధించిన అర్థాలు.

## 1.9 నమూనా ప్రశ్నలు :

1. ఆంధ్రదేశ సంస్కృతిపై విజయనగర కాలం నాటి సాహిత్య మరియు సంస్కృతుల ప్రభావం ఎలా ఉండేది ?
2. కుతుబ్ షాహీల కాలం నాటి సంస్కృతిని క్లుప్తంగా వివరించండి.
3. కంపెనీ పరిపాలనా కాలంలో ఆంధ్రదేశంలో జరిగిన పరిణామాలు మరియు వాటి ప్రభావం ను విశదీకరించండి.
4. 16 నుండి 19వ శతాబ్దం మధ్య ఆంధ్రదేశంలో మిశ్రమ సంస్కృతిని ఎలా వివరించగలరు?

## 1.10 ఉపయుక్త గ్రంథాలు :


1. ఆధునిక ఆంధ్రదేశ చరిత్ర, స్టెర్లింగ్ పబ్లిషింగ్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ : P. రఘునాద రావు.
2. ఆధునిక ఆంధ్రదేశ చరిత్ర, తెలుగు అకాడమి, హైదరాబాద్ : A.V. కోటి రెడ్డి.
3. ఆంధ్రుల చరిత్ర (తెలుగు), విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్ : B.S.L. హనుమంతరావు.
4. స్వాతంత్ర్య ఉద్యమ ముఖ్య ఘట్టాలు. మినిస్ట్రీ ఆఫ్ కల్చర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – 1972 : సరోజినీ రేగాని.


**డా. వి. దిలీప్ కుమార్**

పాఠం - 2

# కుతుబ్ షాహీల పరిపాలన

## 2.0 లక్ష్యం :

గోల్కొండ రాజ్యాన్ని పాలించిన కుతుబ్ షాహ వంశ రాజకీయ చరిత్ర, గోల్కొండ రాజ్యాన్ని మొగలులు ఆక్రమించిన వైనాన్ని తెలియజేసి, కుతుబ్‌షాహీల పాలనా కాలంలో ఆంధ్రదేశ స్థితిగతులను వివరించడమే ఈ పాఠం లక్ష్యం.

## విషయక్రమం :

2.1 పరిచయం

2.2 కుతుబ్ షాహీ రాజ్య స్థాపన

2.3 కుతుబ్ షాహీ వంశ రాజకీయ చరిత్ర

2.4 కుతుబ్ షాహీ వంశ స్థూల కాలక్రమ పట్టిక

2.5 సుల్తాన్ కులీ కుత్బుల్ ముల్క్ (1512-1543)

2.5.1 కులీ విజయాలు

2.5.2 రాజ్య విస్తీర్ణం

2.5.3 ఘనత

2.6 జంషీద్ (1543-1550)

2.7 సుభాన్

2.8 ఇబ్రహీం కుతుబ్‌షా (1550-1580)

2.8.1 ఇబ్రహీం విధానాలు

2.8.2 రాజ్య విస్తరణ

2.8.3 ప్రజాహిత కార్యక్రమాలు, నిర్మాణాలు

2.8.4 ఘనత

2.9 మహమ్మద్ కులీ కుతుబ్‌షా (1580-1612)

2.9.1 యుద్ధాలు

2.9.2 పరిపాలన

2.9.3 వాస్తు నిర్మాణాలు

2.9.4 సాహిత్య పోషణ

2.9.5 ఘనత

2.10 మహమ్మద్ కుతుబ్‌షా (1612-1626)

2.10.1 యుద్ధాలు

2.10.2 పాశ్చాత్యుల రాక

2.10.3 సాహిత్య పోషణ

2.10.4 భవన నిర్మాణం

2.10.5 ఘనత

2.11 అబ్దుల్లా కుతుబ్‌షా (1626-1672)

2.11.1 యుద్ధాలు

2.11.2 ఐరోపా కంపెనీలు

2.11.3 ఘనత

2.12 అబుల్ హసన్ తానీషా (1672-87)

2.12.1 మీర్‌జుమ్లా గా మాదన్న

2.12.2 శివాజీతో సంధి

2.12.3 మొగలుల దండ యాత్రలు

2.13 సమీక్ష

2.14 కుతుబ్‌షాహీలు - మొగలుల సంబంధాలు

2.14.1 పరిచయం

2.14.2 మొగలుల దక్కన్ విధానం

2.14.3 మొగలుల గోల్కొండ ఆక్రమణ - వివిధ ఘట్టాలు

2.15 కుతుబ్‌షాహీల కాలం నాటి ఆంధ్రప్రదేశ్ పరిస్థితులు - పరిచయం

2.15.1 పరిపాలనా విధానం

2.15.2 సాంఘిక పరిస్థితులు

2.15.3 ఆర్థిక పరిస్థితులు

2.15.4 మత పరిస్థితులు

2.15.5 భాషా, సాహిత్యాలకు చేసిన సేవ

2.15.6 వాస్తు, లలిత కళలకు చేసిన సేవ

2.16 ఆంధ్రదేశంలో మొగలుల ప్రత్యక్ష పాలన

2.17 సారాంశము

## 2.1 పరిచయం :

ఆంధ్రదేశంలో క్రీ.శ. 1323లో కాకతీయ సామ్రాజ్యం పతనమై ముస్లిం రాజుల పాలన వచ్చింది. రెడ్డి నాయకులు, ముసునూరి నాయకులు, పద్మనాయకులు సాగించిన స్వాతంత్రోద్యమ ఫలితంగా క్రీ.శ. 1326 నాటికి ముస్లిం అధికారం ఆంధ్రదేశంలో అంతరించింది. కానీ, క్రీ.శ 1347లో బహమనీ రాజ్య స్థాపనలో ఆంధ్రదేశంలోని తెలంగాణా ప్రాంతం క్రమంగా ముస్లిం పాలన క్రిందకు వచి&చంది. బహమనీ సామ్రాజ్యం ఛిన్నాభిన్నమైన సందర్భంగా ఆవిర్భవించిన ఐదు స్వతంత్ర రాజ్యాలలో గోల్కొండ రాజ్యమొకటి. క్రీ.శ 1512లో కుతుబ్‌షాహీ వంశీయులు స్థాపించిన ఈ రాజ్యం సుమారు 170 సంవత్సరాలు కొనసాగింది. ఆంధ్ర శాతవాహనులు, కాకతీయుల తరవాత కుతుబ్‌షాహీల పాలనలో మరొకసారి ఆంధ్రదేశం రాజకీయ సమైక్యాన్ని నెలకొల్పుకొంది. కుతుబ్‌షాహీలు ప్రాజ్ఞులైన పాలకులు. వీరు మహమ్మదీయులైనా, మత సహనానికి మరో పేరుగా నిలిచి, హిందువుల నాదరించి, ఉన్నత పదవులలో నియమించారు. వీరు ఆంధ్రులలో కలిసి పోయినారు. వీరి కాలంలోనే తీరాంధ్రంలో పాశ్చాత్యులు తమతమ వర్తక స్థావరాలను నెలకొల్పుకొని తదనంతర కాలంలో ఆంధ్రదేశ చరిత్రలో ప్రధాన పాత్ర నిర్వహించారు. క్రీ.శ. 1687లో ఔరంగజేబు గోల్కొండ పై దండెత్తి దానిని ఆక్రమించడంతో ఆంధ్రదేశం మొగల్ సామ్రాజ్యంలో విలీనమయింది. కుతుబ్‌షాహీ సామ్రాజ్య అస్తమయంలో ఆంధ్రదేశంలో మధ్యయుగం అంతరించి ఆధునికి యుగం ప్రారంభమైంది. కుతుబ్‌షాహీల గురించి ఖాదిర్ ఖాన్ వివరంగా వ్రాసాడు. వారిని గురించిన వివరాలు విదేశీయాత్రికులైన టవర్నీయర్, థెవనాట్, ఫెరిస్టా రచనలలో కూడా కన్పిస్తాయి.

## 2.2 కుతుబ్‌షాహీ రాజ్య స్థాపన :

కుతుబ్ షాహీ వంశ స్థాపకుడైన సుల్తాన్ కులీ పర్షియా, ట్రాన్సాక్జోనియాలను పాలించిన హందం రాజవంశానికి చెందిన వాడు. ఇతని పూర్వీకులు ప్రఖ్యాతి పొందిన 'కారాకుయున్లూ' అనే తరుష్క తెగవారు. వీరు 'అక్కూయున్లూ' అను తెగకు చెందిన శత్రుపక్షం చేత పరాజయం చెంది తమ అధికారాన్ని, ప్రతిష్ఠను కోల్పోయారు. సుల్తాన్ కూలీ తాత పీర్ కులీ, తండ్రి ఉవైస్ కులీ అనేక కష్టాలకు లోనయ్యారు. అందుచేత సుల్తాన్ కులీ తన బాబాయి అల్లా కులీతో పాటు భారత దేశానికి వచ్చాడు. సుల్తాన్ కులీ, అల్లా కులీ బహమనీ రాజ్య రాజధాని బీదర్‌ను మూడో మహమ్మద్ షా కాలంలో (1463-1482) చేరారు. సుల్తాన్ కులీ 1487లో బహమనీ సుల్తానుల కొలువులో చేరాడు. బహమనీ సుల్తాన్ షిహాబుద్దీన్ మహ్మద్ (1482-1518( కాలంలో తెలంగాణాలో అల్లర్లను అణచి, బీదర్ కోటలో దఖ్నీ ముస్లిముల వల్ల ఏర్పడిన ప్రమాదం నుండి సుల్తానును కాపాడి సుల్తాన్ కులీ బహమనీ సుల్తాన్ అనుగ్రహానికి పాత్రుడయ్యాడు. గోవా ఠాణేదారైన బహదూర్ గిలానీ 1492లో తిరుగుబాటు చేయగా అతనిని అణచడానికి వెళ్లిన తెలంగాణా తరఫ్‌దార్ అయిన కుత్బుల్ ముల్క్ దఖ్నీ యుద్ధంలో మరణించాడు. సుల్తాన్ కులీ దక్షతను, పాలనా సామర్థ్యాన్ని గమనించిన బహమనీ సుల్తాన్ షిహాబుద్దీన్ మహ్మద్, అతనికి కుత్బుల్‌ముల్క్ దఖ్నీ బిరుదును ప్రసాదించి గోల్కొండ దుర్గాధిపతిగా, తెలంగాణా తరఫ్‌దాల్‌గా నియమించాడు. సుల్తాన్ కులీ తెలంగాణా పాలనీధికారం చేపట్టిన నాటి నుంచి పేరుకు తరఫ్‌దారైనా (రాష్ట్ర పాలకుడు) స్వతంత్రంగా వ్యవహరించాడు. బీరార్, అహ్మద్ నగర్, బీజాపూర్ పాలకులు సుల్తాన్ షిహాబుద్దీన్ మహ్మద్ జీవితకాలంలోనే తమ స్వాతంత్ర్యం ప్రకటించినా సుల్తాన్ కులీ 1518లో షిహాబుద్దీన్ మరణం తరవాత తన స్వాతంత్ర్యాన్ని ప్రకటించాడు. అప్పటి వరకు అతని పట్ల కులీ గౌరవాన్ని కనపరచి సహాయం చేశాడు. సుల్తాన్ కులీ కుతుబ్‌షా గోల్కొండ సార్వభౌమాధికారాన్ని హస్తగతం చేసుకోవడం భారతదేశ చరిత్రలోని ఒక అద్భుత సంఘటన అని నోషిరా ఎ. మిస్త్రీ పేర్కొన్నారు.

## 2.3 కుతుబ్ షాహీ శంశ రాజకీయ చరిత్ర :-

క్రీ.శ 1512లో కులీ కుతుబ్‌షా గోల్కొండలో స్వతంత్రించి స్వంత్ర కుతుబ్‌షాహీ వంశ పరిపాలనను ప్రారంభించాడు.

ఈ వంశంలో మొత్తం ఏడుగురు పాలకులు 175 సంవత్సరాలు ఆంధ్రదేశమును పరిపాలించిరి. వీరు ముస్లింలైనా మత సహనం ప్రదర్శించి స్థానికి ప్రజల ప్రేమాభిమానములను పొంది ఆంధ్రదేశ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానమును సంపాదించుకొన్నారు. 1687లో మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ గోల్కొండపై దండెత్తి ఆంధ్రదేశాన్ని తన సామ్రాజ్యంలో విలీనం చేసేవరకు కుతుబ్‌షాహీ వంశస్థులు పరిపాలించారు.

## 2.4 కుతుబ్‌షాహీ వంశస్థుల కాలక్రమ పట్టిక :-

1. సుల్తాన్ కులీ కుత్బుల్ ముల్క్ (118 - 1543)
2. జంషీద్ (1543-1550)
3. సుభాన్ (1550)
4. ఇబ్రహీం కుతుబ్‌షా (1550-1580)
5. మహమ్మద్ కులీ కుతుబ్‌షా (1580-1612)
6. మహమ్మద్ కుతుబ్‌షా (1612-1626)
7. అబ్దుల్లా కుతుబ్‌షా (1626-1672)
8. అబుల్ హసన్ కుతుబ్‌షా (1672-1687)

## 2.5 సుల్తాన్ కులీ కుత్బుల్ ముల్క్ (1512-1543) :-

గోల్కొండ రాజ్య నిర్మాత అయిన సుల్తాన్ కులీ దూర దృష్టి గల పాలకుడు. పరిపాలనా దక్షుడు. ఇతడు అనేక యుద్ధాలు చేసి గోల్కొండ రాజ్యాన్ని విస్తరింపజేసాడు. షియా మతస్థుడైనా సుల్తాన్ కులీ హిందువులను ఉన్నత పదవులలో నిలిపినాడు. ఆంధ్ర ప్రజలను ఆదరించి 'బడేమాలిక్' గా పేరు పొందాడు.

### 2.5.1 కులీ విజయాలు :-

సుల్తాన్ కులీ గోల్కొండ దుర్గాన్ని బలపరచి దానికి మహమ్మద్ నగరమని పేరు పెట్టాడు. తీరాంధ్ర దేశాన్ని ఆక్రమించడానికై కులీ శ్రీ కృష్ణ దేవరాయలలో, ప్రతాపరుద్ర గజపతితో అనేక యుద్ధాలు చేశాడు. కాని వీటిలో కులీకి విజయం లభించలేదు. శ్రీకృష్ణదేవరాయల మరణం (1529) తరవాత విజయనగరంలో ఏర్పడిన అంత:కలహాలు, విజయనగర రాజ్యంపై ప్రతాపరుద్ర గజపతి దండ యాత్రలు అవకాశంగా తీసుకొని, సుల్తాన్ కులీ తన ఆధీనంలో లేని తెలంగాణా దుర్గాలను, తీరాంధ్ర దేశాన్ని జయించదలిచాడు. అందుకుగాను కులీ నాలుగు దండయాత్రలు చేశాడు. మొదటి దండయా-తలో కులీ రాచకొండ, దేవరకొంద, పానగల్లు, ఘనపూర్ దుర్గాలను ఆక్రమించాడు. రెండో దండయాత్రలో కులీ ఎల్లందుల, మలంగూర్ దుర్గాలను వశపరచుకొన్నాడు. మూడో దండయాత్రలో ప్రతాపరుద్ర గజపతి సామంతుడు, వరంగల్ పాలకుడైన షిహబ్ ఖాన్ అనబడే సీతాపతితోను, కొందపల్లిని పాలిస్తున్న ప్రతాప రుద్రుని కుమారునితోను కులీ పోరాడి వరంగల్లు, ఖమ్మం మెట్టు దుర్గాలను జయించి వశపరచుకొన్నాడు. ఈ యుద్ధాలలో కులీకి అపారమైన ధనం లభించింది. నాల్గో దండయాత్రలో కులీ కొండవీడు, కొండపల్లి, బెల్లంకొండ దుర్గాలను ఏలూరు, రాజమహేంద్ర వరాలను వశపరచుకొన్నాడు. కులీలో గజపతి సంధి చేసుకొని గోదావరిని రెండు రాజ్యాలకు సరిహద్దుగా

అంగీకరించాడు. కొండవీడును తిరిగి ఆక్రమించడానికి విజయనగర రాజు అచ్యుత దేవరాయలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అచ్యుత దేవరాయలు కులీతో సంధి చేసుకొని ప్రతి యేటా మూడు లక్షల హోన్నుల కప్పం చట్టటానికి అంగీకరించాడు. అచ్యుత దేవరాయలకు సహాయంగా వచ్చిన బీజాపూర్ సుల్తాన్ ఇస్మాయిల్ ఆదిల్ ఖాన్, బీదర్ సుల్తాన్ ఆలీబరీద్‌లను కులీ ఓడించి కోవిలకొండ, కోహిర్ దుర్గాలను వశపరచుకొన్నాడు. నల్గొండ పాలకుడు రాజాహరిచంద్ తిరుగుబాటు చేయగా, కులీ అతనిని ఓడించి తిరుగుబాటును అణచివేశాడు. సుల్తాన్ కులీ కొండవీడులో ఉన్నప్పుడు కొత్తగా బీజాపూర్ సుల్తానయిన ఇబ్రహీం ఆదిల్‌షా, బీదర్ సుల్తాన్ ఆలీ బరీద్‌లో చేరి గోల్కొండ రాజ్య ప్రాంతం మీద దాడి చేస్తుండేవాడు. కులీ, ఆలీల మధ్య కౌలాస్, మెదక్ దుర్గాలు వివాదాస్పదంగా ఉన్నాయి. ఈ వివాదాన్ని చివరకు షియా షాదువైన షాతాహిర్ పరిష్కరించాడు. షా తాహిర్ సలహా మేరకు ఆలీ మెదక్ దుర్గాన్ని కులీకి స్వాధీనం చేశాడు.

## 2.5.2 రాజ్య విస్తీర్ణం :-

సుల్తాన్ కులీ మరణించే నాటికి నేటి తెలంగాణా, కృష్ణా, గోదావరీ నదుల మధ్య ఉన్న తీర ప్రాంతం, కొన్ని లోతట్టు ప్రాంతాలు గోల్కొండ రాజ్యంలో చేరి ఉన్నాయి. చివరకు దురదృష్ట వశాత్తు మూడో కుమారుడు జంషీద్ వల్ల సుల్తాన్ కులీ నిహతుడయినాడు. (1543).

## 2.5.3 ఘనత :-

గోల్కొండ కుతుబ్ షాహీ వంశ స్థాపకుడయిన సుల్తాన్ కులీ గొప్ప సాహస యోధుడు. సమర తంత్రజ్ఞుడు. సామాన్య వ్యక్తిగా కులీ జీవితం మొదలై సుల్తాన్‌గా అంతమయింది. సైన్యాధికారిగా, రాష్ట్రపాలకుడుగా, స్వతంత్రుడైన సుల్తాన్‌గా సుల్తాన్ కులీ తెలంగాణాను 1512 నుండి 1543 వరకు పాలించాడు. ఇతడు ఆంధ్రదేశంలో అధిక భాగాన్ని తన ఏలుబడి కిందికి తెచ్చి ఆంధ్రుల జాతి ఐక్యానికి దోహదం కల్పించాడు. సుల్తాన్ కులీ షియా మతాన్ని రాజ్య మతంగా ప్రకటించాడు. నాటి నుండి 1687లో గోల్కొండ రాజ్యం పతనమయ్యేవరకు షియా మాత్రమే గోల్కొండ సుల్తానుల రాజ్యమతంగా ఉంది. ఆళియ రామరాయలుగా విజయనగర చరిత్రలో ప్రసిద్ధుడైన ఆర వీటి రామరాజు మొదట సుల్తాన్ కులీ కొలువులో ఉన్నాడు. ఇతడు గోల్కొండ, విజయ నగర రాజ్యాల సరిహద్దు ప్రాంతంలో సైన్యాధికారిగా, దుర్గపాలకుడుగా వ్యవహరించాడు. ఇలా హిందువులను బాధ్యతాయుతమైన ఉన్నత పదవులలో నియమించే సాంప్రదాయానికి కులీ శ్రీకారం చుట్టినాడు. ఇతని రాజకీయ జీవితం దండయాత్రలలో గడిచినా భాషా సాహిత్యాల పట్ల అభిమానం చూపేవాడు. ఇతడు స్థాపించిన పండిత పరిషత్తులు ఇందుకు నిదర్శనము. కులీ తన రాజధానీ నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దినాడు. కోట వెలుపల జామీ మసీదును నిర్మించినాడు. కులీ 'విశిష్ట గుణ సంపన్నుడైన సుల్తాన్' అని షెర్వానీ పండితుడు శ్లాఘించినాడు.

## 2.6 జంషీద్ (1543-1550) :-

సుల్తాన్ కులీ కుమారులలో మూడో వాడైన జంషీద్ క్రూరుడు, స్వార్థపరుడు, పితృ హంతకుడు. రాజ్య కాంక్షాపరుడైన జంషీద్ తండ్రి సుల్తాన్ కులీని హత్య చేసి అధికారంలోకి వచ్చాడు. తనకు అగ్రజుడైన కుత్బుద్దీన్‌ను అంధుని చేశాడు. తన తమ్ముడు ఇబ్రహీంను బందీ చేయడానికి ప్రయత్నించాడు. జంషీద్ క్రూర స్వభావాన్ని గ్రహించిన ఇబ్రహీం బీదర్‌కు పారిపోయి. బీదర్ సుల్తాన్ ఆలీ బరీద్ సహాయం అర్థించాడు. ఆలీబరీర్ పెద్ద సైన్యంతో గోల్కొండ దుర్గాన్ని ముట్టడించాడు. జంషీద్, బుర్హాన్ నిజాంషా సహాయం అర్థించాడు. బుర్హాన్ నిజాంషా సైన్యాలతో గోల్కొండకు బయలుదేరి, దానిలో కోహిర్‌ను ఆక్రమించాడు. ఆలీ

బరీద్ తన రాజ్యాన్ని కాపాడుకోవడానికి బీదర్‌కు తిరిగి వెళ్ళి పోయాడు. ఇటువంటి స్థితిలో ఇబ్రహీం తన అనుచరులతో విజయనగరానికి పారిపోయి అళియ రామరాయలను ఆశ్రయం అర్థించాడు. అళియ రామరాజు ఇబ్రహీంను చేరదీసి ఆదరించాడు. రామరాజు ఆదరణలో ఇబ్రహీం విజయనగరంలో ఏడు సంవత్సరాలు గడిపాడు. బీజపూర్ సుల్తానైన ఇబ్రహీం ఆదిల్‌షాలో జంషీద్ పోరాడి మెదక్ దుర్గాన్ని ఆక్రమించాడు. అంతకుముందే బీదర్ సుల్తాన్ ఆలీ బరీద్‌తో పోరాడి కౌలాసను ఆక్రమించి దానిని జగదేవరామ ఆధీనంలో ఉంచాడు. ఆలీ బరీద్‌ను ఇబ్రహీం ఆదిల్‌షా నిర్బంధం నుంచి కాపాడి, బీజపూర్, అహ్మద్‌నగర్ సుల్తానుల రాజ్య విస్తరణ విధానాన్ని అదుపులో ఉంచాడు.

జంషీద్ తన దౌత్య విధానాల వల్ల దక్కన్‌లో గోల్కొండను ప్రబలమైన రాజ్యంగా రూపొందించినాడు. కవిగా, పండితునిగా, ఆశుకవితా ధురీణునిగా ప్రసిద్ధి పొందాడు. జంషీద్ 1550లో వ్యాధిపీడుతుడై మరణించాడు.

## 2.7 సుభాన్ (1550) :-

జంషీద్ 1550 జనవరిలో మరణించిన తరవాత గోల్కొండ రాజ్యంలోని అమీరులు, సర్దారులు రెండు వర్గాలుగా చీలారు. ఒక వర్గం ముస్తఫా ఖాన్, సలాబత్ ఖాన్‌ల నాయకత్వంలో వితంతురాణి అయిన బిల్‌కేస్ పక్షం వహించి జంషీద్ కుమారుడు, బాలుడు అయిన సుభాన్ కురేని సింహాసనం ఎక్కించింది. కాని ముస్తఫాఖాన్, సలాబల్‌ఖాన్‌లను విశ్వసించని వితంతు రాణి, సైయఫ్‌ఖాన్ అయినుల్‌ముల్క్‌ను పీష్వానా నియమించింది. దానిలో ముస్తఫాఖాన్, సలబత్‌ఖాన్‌లు ఇబ్రహీంను సింహాసనం అధిష్టించడానికి విజయనగరం నుంచి పంపవలసిందిగా అళియరామరాయలకు వర్తమానం పంపారు. ఇబ్రహీం వచ్చే లోపల బువనగిరి దుర్గంలో బందీగా ఉన్న జంషీద్ మరో సోదరుడైన దౌలత్‌ను చెరసాల నుంచి విడిపించి సుల్తాన్‌గా నిలపడానికి జగదేవరామ ప్రయత్నించాడు. కాని దౌలత్ జగదేవరావులో సహకరించలేదు.

గోల్కొండ రాజ్యంలోని రాజకీయ వాతావరణం తనకు అనుకూలంగా ఉండటం గమనించి ఇబ్రహీం విజయనగరం నుంచి గోల్కొండకు బయలుదేరాడు. రామరాయలు అతని వెంట కొంత దూరం వచ్చి వీడ్కోలు పలికాడు. గోల్కొండ రాజ్య సరిహద్దులో ముస్తఫాఖాన్ ఇబ్రహీంకు స్వాగతం పలికాడు. ఇబ్రహీం వెంటనే ముస్తఫాను గోల్కొండ రాజ్యానికి మీర్‌జుమ్లాగా ప్రకటించాడు. దారి పొడుగునా హిందూ, ముస్లిం ప్రజలు ఇబ్రహీంకు స్వాగతం పలికినారు. పానగల్లు, గణపురం, కోవెలకొండ దుర్గాధిపతులు ఇబ్రహీంకు సహాయం చేయడానికి అంగీకరించారు. ఇటువంటి వాతావరణంలో ఇబ్రహీం 1550 జులైలో గోల్కొండ చేరి పట్టాభిషిక్తుడయ్యాడు.

## 2.8 ఇబ్రహీం కుతుబ్‌షా (1550-1580) :-

జంషీద్ మరణానంతరం అతని సోదరుడు విజయనగరం నుంచి వచ్చి రాజ్యాధికారాన్ని స్వీకరించి మూడు దశాబ్దాల పాటు సుభిక్షమైన పాలన చేసినాడు. తెలుగువారు 'మల్కిభరాముడు'గా కీర్తించిన కుతుబ్‌షాహీ ప్రభువు ఇతడే. ఇతడు గోల్కొండ సుల్తానులందరిలో విశిష్టమైన వ్యక్తిత్వం కలవాడు. ఇతడు సమర్ధుడు. పరిపాలనా దక్షుడు. రాజనీతిచతురుడు. పరమత సహనం కలవాడు.

### 2.8.1 ఇబ్రహీం విధానాలు :-

సుభాన్ గోల్కొండ సుల్తానుగా ఉన్న కొద్ది కాలంలో అరాచకం ప్రబలి దేశంలో దోపిడీదారులు విచ్చలవిడిగా ప్రజలను

పీడించసాగారు. ఇబ్రహీం వారిని కఠినంగా అణచివేసి రాజ్యంలో శాంతిభద్రతలను ఏర్పరచాడు. ఇతడు తన రాజ్యాన్ని తెలుగుభాష మాట్లాడే ప్రజలున్న ప్రాంతానికి పరిమితం చేసి రాజ్యంలో పరిపాలనను సువ్యవస్థితం చేయాలని నిశ్చయించాడు. ఇబ్రహీం రాజ్యం నలుమూలల నుంచి వార్తలు సేకరించడానికి కావలసిన యంత్రాంగాన్ని పటిష్టపరచి, పోలీసు శాఖను పునర్వ్యవస్థీకరించాడు. నేరస్థులను కఠినంగా దండించినాడు. రాజ్యమంతటా విశాలమైన రాజమార్గాలు నిర్మింపజేసినాడు. రాజ్య రక్షణకై సైనిక వ్యవస్థను చక్కదిద్దినాడు. రాజ్య ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడానికి తటాకాలను తవ్వించి వ్యవసాయాభివృద్ధి చేసినాడు. హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్ ఇబ్రహీం తవ్వించినదే. గోల్కొండ రాజ్యం ఆనాడు టర్కీ, అరేబియా, పర్షియా మొదలైన రాజ్యాలతో వర్తక వ్యాపారాలు చేసి 'రెండో ఈజిప్టు'గా ఘనత కెక్కింది.

## 2.8.2 రాజ్య విస్తరణ :-

అహ్మద్‌నగర్ పాలకుడు బుర్హాన్ నిజాంషా, గోల్కొండ పాలకుడు ఇబ్రహీం కుతుబ్‌షా కలిసి ఒక ఒప్పందం చేసుకొని, ఆ ప్రకారం బీజపూర్ ఆధీనంలో ఉన్న గుల్బర్గాను, యాదగిరిని ఆక్రమించడానికి ప్రయత్నించారు. కాని విజయనగర పాలకుడు రామరాజు సలహామీద, బీజపూర్ పాలకుడు ఇబ్రహీం ఆదిల్‌షా అభ్యర్థన మీద ఇబ్రహీం కుతుబ్‌షా ముట్టడిని విరమించి వెనుదిరిగి పోయాడు.

బీజపూర్ సుల్తాన్ ఆలీ ఆదిల్‌షా (1558-80) కుతుబ్‌షాహీ రాజ్యం మీదికి దెండెత్తడానికి రామరాజులో ఒప్పందం చేసుకొన్నాడు. ఇది తెలిసి ఇబ్రహీం కుతుబ్‌షా, అహ్మద్ నగర్ పాలకుడు హుసేన్ నిజాంషా (1553-65) ఒక్కటై విజయనగర, బీజపూర్ దాడిని ఎదిరించడానికి నిర్ణయించారు. దీనిలో విజయనగర, బీజపూర్ పాలకులు తమ దండయాత్ర ప్రయత్నాలను విరమించుకొన్నారు.

ఇదే సమయంలో రామరాజు సోదరులు ఖేమ్ రాజ్, గోవిందరాజ్‌లు రామరాజుపై తిరుగుబాటు చేసి ఆదోనిని వశం చేసుకొన్నారు. రామరాజు కోరిక మీద ఇబ్రహీం కుతుబ్‌షా పెద్ద సైన్యాన్ని రామరాజుకు సహాయం పంపాడు. విజయనగర, గోల్కొండ సైన్యాలు కలిసి ఆదోని దుర్గాన్ని ముట్టడించాయి. ఆరు నెలల ముట్టడి తరవాత తిరుగుబాటుదారుల లొంగిపోయారు.

ఎలిగందల దుర్గాధిపతి, జాగీర్‌దారు అయిన జగదేవరావ్ స్వతంత్ర అధికారాలు వహించి ఇబ్రహీం కుతుబ్‌షాను ఎదిరించాడు. ముస్తఫాఖాన్ నాయకత్వంలో గోల్కొండ సైన్యాలు ఎలిగందల వద్ద జరిగిన యుద్ధంలో జగదేవరావ్‌ను ఓడించాయి. జగదేవరావ్ విజయనగరం పారిపోయి రామరాజును ఆశ్రయించాడు.

అహ్మద్ నగర్‌కు చెందిన షోలాపూర్, కళ్యాణిని ఆక్రమించే ఉద్దేశంలో బీజపూర్ సుల్తాన్ ఆలీ రామరాజుతో ఒక ఒప్పందం చేసుకొన్నాడు. ఈ ఒప్పందంలో భాగస్వామి కమ్మని రామరాజు ఇబ్రహీం కుతుబ్‌షాను ఆహ్వానించాడు. ఇబ్రహీం అందుకు సమ్మతించాడు. బీజపూర్, గోల్కొండ, విజయనగర సైన్యాలు అహ్మద్ నగర్ రాజ్యం మీద దండెత్తి అపార నష్టం కల్గించాయి. ఈ దండయాత్ర సందర్భంలో విజయనగర సైన్యాలు ముస్లిం స్త్రీలను అవమానపరిచాయి. మసీదులను ధ్వంసం చేశాయి. కొరాన్‌ను అపవిత్రం చేశాయి. అమ్మద్‌నగర్ రహస్య అభ్యర్థన మీద ఇబ్రహీం రామరాజును ఒప్పించి అహ్మద్ నగర్ మీద దండయాత్రను విరమింప జేసాడు. రామరాజుకు కొండపల్లిని ఇచ్చి వేయడానికి ఇబ్రహీం ఒప్పుకొన్నాడు. కాని కళ్యాణి దుర్గంలో వున్న అహ్మద్‌నగర్ సైన్యాధిపతి భూపాల్ రావ్ ద్రోహం చేసి బీజపూర్‌లో చేరి పోయినందువల్ల కళ్యాణి దుర్గం బీజపూర్ స్వాధీనమయింది.

ఇబ్రహీం కుతుబ్‌షా1563లో అహ్మద్ నగర్ సుల్తాన్ హుసేన్ నిజాం షా కుమార్తె జమాల్ బీబిని వివాహం చేసుకొన్న తరువాత హుసేన్, ఇబ్రహీం కలిసి బీజపూర్ ఆధీనంలోని కళ్యాణి పై దండెత్తారు. వీరిని ఎదిరించడానికి రామరాజు, ఆలీ ఆదిల్‌షా, బీదర్ సుల్తాన్ ఆలీ బరీద్, బీరార్ సుల్తాన్‌కు సరంక్షక మంత్రిగా వున్న తుఫాల్ ఖాన్‌లు పెద్ద సైన్యంలో కళ్యాణి మీదికి దాడి చేశారు. వీరిని ఎదిరించడం అసాధ్యమని భావించి ఇబ్రహీం, హుసేన్ కళ్యాణి ముట్టడిని విరమించుకొని వెనుదిరిగి పోయారు. కాని విజయనగర, బీజపూర్ సైన్యాలు తమ దండయాత్రను కొనసాగించి అమ్మద్ నగర్ దుర్గ ప్రాకార కుడ్యాలను చేరాయి. ఈ సందర్భంలో మరలా విజయనగర సైన్యం ముస్లింల పట్ల క్రూరంగా ప్రవర్తించి పరిసర ప్రాంతాలనంతా ధ్వంసం చేసినట్లు ముస్లిం చరిత్రకారులు పేర్కొంటున్నారు. అహ్మద్‌నగర్ నుంచి విజయనగర, బీజపూర్ సైన్యాలు గోల్కొండ పైకి దండెత్తి వచ్చాయి. గోల్కొండ దగ్గర కుతుబ్ షాహీ సైన్యం ప్రతిఘటించటంతో విజయనగర, బీజపూర్ సైన్యాలు ముందుకు సాగలేక పోయాయి. ఇబ్రహీం కుతుబ్‌షాను ఎదిరించి రామరాజును ఆశ్రయించిన జగదేవరావ్ పానగల్లు, కోవెలకొండ, ఘనాపూర్ దుర్గాలలో తిరుగుబాట్లు లేవదీశాడు. అట్లాగే విజయనగర సామంతులైన షితాబ్‌ఖాన్, విద్యాధరుడు రాజమండ్రి, ఏలూరులపై దండెత్తడానికి సిద్ధంగా ఉన్నారు. రామరాజు ప్రయత్నాల వల్ల ఈ విధంగా గోల్కొండ రాజ్యంలో అల్లకల్లోల పరిస్థితి ఏర్పడింది. ఈ క్లిష్ట పరిస్థితి నుంచి బయట పడటానికై ఇబ్రహీం తన మంత్రి మండలితో చర్చించాడు. మంత్రి మండలి సలహా మేరకు, ముస్తఫాఖాన్ ద్వారా రామరాజుతో మంతనాలు జరిపి అతనితో సంధి చేసుకొన్నాడు. ఈ సంధి షరతుల మేరకు ఇబ్రహీం పానగల్లు, ఘనాపూర్ దుర్గాలను విజయ నగరానికి ఇచ్చి వేయడానికి అంగీకరించాడు. దండయాత్ర సందర్భంలో తాను ఆక్రమించిన దుర్గాలన్నింటినీ ఇబ్రహీంకు తిరిగి ఇచ్చి వేయడానికి ఆమరాజు అంగీకరించాడు. ఈ సంధిలో దక్కన్ రాజకీయాలలో రామరాజు తిరుగులేని ప్రాబల్యాన్ని సంతరించుకొన్నాడు. కుతుబ్‌షాహీ దుర్గాలైన కొండపల్లి, పానగల్లు, ఘనాపూర్‌లు రామరాజు ఆధీనంలోకి వచ్చాయి. ఈ సంధి తరవాత కూడా రామరాజు ఇబ్రహీంకు వ్యతిరేకంగా కుట్రలు పన్నసాగాడు. అంతేగాక ఇబ్రహీంను చంపించడానికి కుట్ర పన్నాడు. కాని ఇబ్రహీం రాజనీతిలో రాజరాజు కుట్రలను వమ్ము చేశాడు. తీరాంధ్రంలో గోల్కొండ సైన్యాలు షితాబ్‌ఖాన్, విద్యాధరులను ఓడించి ఏలురు, రాజమండ్రిలను వశం చేసుకొన్నాయి.

1565లో బీరార్ మినహా గోల్కొండ, బీజపూర్, అహ్మద్ నగర్, బీదర్ సుల్తానులు ఒక కూటమిగా ఏర్పడి విజయనగర సామ్రాజ్యం మీద దండెత్తి రామరాయలను రక్షస-తంగడి యుద్ధంలో చంపివేశారు. ఈ యుద్ధంలో విజయ నగర సామ్రాజ్య పతనావస్థ ప్రారంభమయింది. ఈ నలుగురు సుల్తానుల కూటమిని ఏర్పరచటానికి మొదటగా సారధ్యం వహించినవాడు ఇబ్రహీం. ఈ సంఘటన ఇబ్రహీం వ్యక్తిత్వానికి కొంత కళంకం చేకూర్చింది.

రక్షస తంగడి యుద్ధం తరవాత నల్గురు సుల్తానుల కూటమి విడిపోయింది. అహ్మద్‌నగర్ సుల్తాన్ ముర్తజా బీజపూర్‌పై దండయాత్రకు పూనుకోగా, ఆలీ ఆదిల్‌షా కోరిక మేరకు ఇబ్రహీం బీజపూర్‌పై ముర్తజా దండయాత్రను విరమింపచేశాడు. 1569లో ఇబ్రహీం, ముర్తజా కలిసి బీజపూర్ మీద దండయాత్ర చేశారు. ఆలీ ఆదిల్‌షా తన రాజనీతి జ్జల్‌ను ఉపయోగించి, ఒకవైపు ముర్తజాతో శాంతి ప్రయత్నాలు కొనసాగిస్తూ, మరొక వైపు ముర్తజాకు సహాయం చేయవద్దని ఇబ్రహీంకు లేఖ రాశాడు. ఇబ్రహీం తన అంగీకారాన్ని తెలియజేస్తూ ఆలీకి రాసిన లేఖ ముర్తజా మనుషుల చేతికి చిక్కింది. ఫలితంగా ముర్తజా ఆగ్రహానికి ఇబ్రహీం గురి అయిన గోల్కొండకు పారి పోయాడు. దీనిలో నలుగురు సుల్తానుల కూటమి అంతమయి పోయింది.

గోల్కొండ సైన్యాలు రాజమండ్రిని ఆక్రమించడంలో షితాబ్‌కాన్ పెనుగొండకు చేరుకోగా, విద్యాధరుడు కాసిం కోటలో తలదాచుకొన్నాడు. గోల్కొండ సైన్యాధిపతి మలిక నాయబ్ కాసిం కోటను, దాని చుట్టుపక్కల కోటలను వశం చేసుకొని, దక్షిణ కళింగలోని చంద్రబార్ మీదికి దాడిచేసి దానిని ఆక్రమించాడు. తరవాత పొట్నూరును, మరికొన్ని కోటలను ఆక్రమించాడు.

ఒరిస్సా పాలకుడు ముప్పై వేల హొన్నులు సుల్తాన్‌కు కప్పంగా పంపించి, అతనికి విధేయ సామంతుడుగా ఉండటానికి ఒప్పుకొని, తన రాజ్యాన్ని తాను తిరిగి పొందాడు. ఈ దండయాత్ర వలన కుతుబ్‌షాహీ రాజ్యం ఈశాన్యంలో పొట్నూరు వరకు విస్తరించింది.

ముర్తజా, ఆలీల సైన్యాలు గోల్కొండ మీద దాడి చేయగా, ఇబ్రహీం జంకక, వాటిని దీర్ఘకాలం ఎదుర్కోటానికి వీలుగా సైన్య సన్నాహాలు చేశాడు. ఈ సైన్య సన్నాహాలు చూసి భయపడి, శత్రు సైన్యాలు తమతమ రాజ్యాలకు వెనుదిరిగి పోయాయి. 1573లో ముర్తజా బీరార్ మీద దాడి చేసి దానిని ఆక్రమించాడు. బీరార్‌కు సహాయం చేయడానికి వచ్చిన ఇబ్రహీం సైన్యాలు పరాజయం చెందాయి. బీరార్ నిజాంషాహీ రాజ్యంలో ఒక రాష్ట్రమయిపోయింది.

బీజపూర్ సుల్తాన్ ఆలీ ఆదిల్‌షా 1573లో విజయనగర సామ్రాజ్యం మీద దండయాత్ర చేసి తొరగల్లు, ఆదోనిలను ఆక్రమించినాడు. తరవాత 1576లో ఆలీ పెనుగొండను ముట్టడించడంలో విజయనగర పాలకుడు శ్రీరంగరాయలు, ఇబ్రహీం కుతుబ్‌షా సహాయం కోరాడు. ఆలీ దృష్టి మళ్ళించడానికి ఇబ్రహీం బీజపూర్ సరిహద్దు మీదికి దండయాత్ర పంపినాడు. దీనిలో ఆలీ పెనుగొండ ముట్టడి విరమించుకొన్నాడు. ఆలీ విజయనగర రాజ్య భాగాలు ఆక్రమించి తన బలాన్ని పెంచుకొని, రాజ్యాన్ని విస్తరింపజేస్తూ ఉంటే ఇబ్రహీం కూడా వీలైనంతవరకు ఆ రాజ్య భాగాలు ఆక్రమించదలిచాడు. ఇబ్రహీం 1578లో హండే మల కప్పనాయుడు సహాయంగా అహోబిలం మీద దాడిచేసి అచటి దుర్గాన్ని జయించి మలకప్ప ఆధీనంలో ఉంచాడు. కాని శ్రీరంగరాయలు తన సేనలను పంపి తిరిగి అహోబిలాన్ని ఆక్రమించాడు. ఇబ్రహీం 1579లో శ్రీరంగరాయల సోదరుడైన వెంకటపతిని ఓడించి ఉదయగిరిని ఆక్రమించాడు. తర్వాత గోల్కొండ సైన్యాలు కృష్ణానదిని దాటి వరుసగా వినుకొండ, కొచ్చెర్లకోట, కంబం, కొండవీడు దుర్గాలను ఆక్రమించాయి.

బీజపూర్ ఆధీనంలోని షోలాపూర్‌ను ఆక్రమించడానికి అహ్మద్‌నగర్ సుల్తాన్ ముర్తజా, ఇబ్రహీం సహాయం అర్థించాడు. ఫలితంగా అహ్మద్‌నగర్, గోల్కొండ సైన్యాలు ఏకమై బలిష్ఠమైన నలదుర్గం మీదికి దండెత్తినాయి. అంతేగాక ఇబ్రహీం ఒక పెద్ద సైన్యాన్ని కాక్ని, నవల్కి దుర్గాల మీదికి పంపాడు. గోల్కొండ సైన్యాలు సాగర్, యాదగిరి, మరికొన్ని కోటలు ఆక్రమించాయి. గోల్కొండ, అహ్మద్‌నగర్ సైన్యాలు కలిసి బీజపూర్‌ను ముట్టడించాయి. ఈ ముట్టడిని ఎదుర్కొనడానికి బీజపూర్ సుల్తాన్ గెరిల్లా యుద్ధానికి పూనుకొన్నాడు. గెరిల్లా ధాటికి తట్టుకోలేక గోల్కొండ, అహ్మద్‌నగర్ సైన్యాలు బీజపూర్ ముట్టడిని విరమించి, బీజపూర్ రాజ్య ప్రవేశం పై పడి ధ్వంసం చేయటం ప్రారంభించాయి. ఈ సైన్యాలు మిరాజ్, రాయభాగ్, సలూరా, గుల్బర్గా మొదలగు స్థలాలను దోచుకొని తిరిగి నల దుర్గాన్ని ముట్టడించినాయి. ఇదే సమయంలో 1580లో ఇబ్రహీం మరణించాడు.

## 2.8.3 ప్రజాహిత కార్యక్రమాలు, నిర్మాణాలు :-

ఇబ్రహీం యోధుడేగాక ప్రజారంజకుడైన పాలకుడు. ఇతడు తెలంగాణా ప్రాంతంలో అనేక చెరువులను త్రవ్వించాడు. ఇబ్రహీం పట్టణ చెరువు, హుస్సేన్‌సాగర్‌లు, ఇబ్రహీం బాగ్, పూల్ బాగ్ ఉద్యానవనాలు ఇతడు నిర్మించినవే. ఇతడు గోల్కొండ దుర్గ ప్రాకారం తిరిగి నిర్మింపజేసినాడు. గోల్కొండను అందమైన నగరంగా రూపొందింపజేసినాడు. రాజ్యమంతటా మసీదులు, చక్కని ప్రాసాదాలు, వైద్యాలయాలు, విద్యాలయాలు, భిక్షాగృహాలు నిర్మించినాడు. సుందర సరోవరాలు, ఆహ్లాదకరమైన ఉద్యానవనాలలో రాజ్యం సుశోభితమై అలరారింది. మూసీనదిపై వంతెన నిర్మించాడు. ఇబ్రహీం కాలంలో రాజ్యంలో శాంతిభద్రతలు నెలకొన్నాయి. బంగారాన్ని నెత్తిన పెట్టుకొని వృద్ధురాలు కూడా గోల్కొండ రాజ్యంలో నిర్భయంగా ప్రయాణం చేయగలదని ఫెరిష్టా వ్రాశాడు.

ఇబ్రహీం కుతుబ్‌షా గొప్ప సారస్వతాభిమాని. తెలుగు సాహిత్యంపై అభిరుచి కలవాడు. ఇబ్రహీం విజయనగరంలో ప్రవాసిగా ఉన్న కాలంలో భట్టమూర్తి మొదలైన ఆంధ్ర కవులలో పరిచయం సంపాదించుకొన్నారు. సుల్తానైన తరవాత తన ఆస్థానంలో అరబ్బీ, పారశీక కవులతో బాటు ఆంధ్ర కవులను కూడా ఆదరాభిమానాలతో గౌరవించినాడు. వారిలో కందుకూరి రుద్రకవి, అద్దంకి గంగాధర కవి, మరింగంటి సింగరాచార్యులు ముఖ్యులు. తెలుగులోని మొదటి యక్షగానం 'సుగ్రీవ విజయం' ఈ కాలంలోనే రచించడం జరిగింది. పొన్నెగంటి తెలగకార్యుడు వ్రాసిన 'యయాతి చరిత్ర' ప్రథమ అచ్చు తెలుగు కావ్యంగా కీర్తింపబడింది. 'తపతీ సంవరణోపాఖ్యానము' కు అద్దంకి గంగాధరుడు వ్రాసాడు. ఆంధ్ర కవులు తమ కావ్యాలతో బాటు పద్యాలలో ఇబ్రహీంను 'మల్కిభరామని'గా కీర్తించినారు. తెలుగువారి అభిమానానికి పాత్రుడైన గోల్కొండ ప్రభువులలో ఇతడు ప్రథముడు. ఇతడు స్వయంగా కవి పండితుడు. 'దక్కనీ ఉర్దూ' అనే మాండలిక ఉర్దూ భాషాభివృద్ధికి తోడ్పడినాడు.

### 2.8.4 ఘనత :-

కుతుబ్‌షాహీ రాజ్య వాస్తవ నిర్మాత ఇబ్రహీం కుతుబ్‌షా. ఇతనిలోనే గోల్కొండ సుల్తానులు 'షా' బిరుదాన్ని ధరించారు. ఇతడు కుతుబ్‌షాహీల అధికారాన్ని ఆంధ్రదేశానికంతా విస్తరింపజేశాడు. ఇతడు ముప్పై ఏండ్ల రాజ్యమేలి పరిపాలనా వ్యవస్థను పటిష్ఠం చేశాడు. ఇతడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసి వాటి మధ్య సన్నిహిత సంబంధాలు కల్పించాడు. పటిష్ఠమైన గూఢచారి వ్యవస్థను రూపొందించి, రాజ్యంలోని విషయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొనేవాడు. రాజ్యంలో ప్రబలంగా ఉండిన దొంగలను మట్టుబెట్టి, రాజ్యంలో రాకపోకలు నిర్భయంగా సాగేటట్లు చేశాడు. దీనివల్ల వర్తకం, పరిశ్రమలు అభివృద్ధి చెందాయి. ఇతడు ప్రజోపయోగకరమైన అనేక కార్యాలు చేశాడు. తెలుగు కవులను, పండితులను ఆదరించి, తెలుగు కావ్యాలలో వారిచే 'మల్కిభరాముడు' అని కీర్తింపబడ్డాడు. కుతుబ్‌షాహీ పాలకులలో మొదటగా ఇతడే నాణేలను ముద్రించాడు.

## 2.9 ముహమ్మద్ కులీ కుతుబ్‌షా (1580 - 1612) :-

ఇబ్రహీం కుతుబ్‌షా మరణం తరవాత అతని మూడో కుమారుడు మహమ్మద్ కులీ కుతుబ్‌షా సింహాసనాన్ని అధిష్ఠించి ప్రజారంజకంగా పరిపాలన చేసినాడు. తండ్రివలె ఇతడు కూడా రాజనీతి కుశలుడు, రసికుడు. రాకుమారుడుగా ఉన్నప్పుడు భాగ్యమతి అనే సుందరిని ప్రేమించి పరిణయమాడినాడు. ఇతడు గొప్ప విద్వాంసుడు. దక్కనీ ఉర్దూలో మంచి గ్రంథకర్త - తెలుగులో కవిత్వం కూడా చెప్పేవాడని ప్రతీతి.

### 2.9.1 ఘనత :-

బీజపూర్‌లో గోల్కొండ చేస్తున్న పోరాటంలో నలదుర్గం ముట్టడి చాలా కాలం నుంచి సాగుతూ వచ్చింది. గోల్కొండ సైన్యాధిపతి మీర్-షా-మీర్ సైనికులను ఉత్సాహపరచడానికి ఇబ్రహీంను స్వయంగా వచ్చి ముట్టడి నడపమని చెప్పి పంపాడు. కాని ఇంతలో ఇబ్రహీం మరణించాడు. ఇబ్రహీం తరవాత గోల్కొండ సంహాసనం అధిష్ఠించిన మహమ్మద్ కులీకి కూడా మీర్-షా-మీర్ అదే విన్నపం చేసినాడు. 1581లో మహమ్మద్ కులీ ముట్టడిలో వున్న నలదుర్గాన్ని చేరాడు. ఆలీ ఆదిల్‌షా వితంతువు చాంద్ బీబీ నేర్పులో దుర్గాన్ని శత్రు సేనల నుంచి రక్షించగలిగింది. ఇంతలో అక్కడ కరువు పరిస్థితి ఏర్పడడంతో తెలంగాణా సేనా నాయకులు పరిస్థితి విషమించక ముందే తమ రాజ్యానికి వెనుతిరిగి పోవటం శ్రేయస్కరమని భావించారు. తన సైన్యం పరిస్థితి ఇట్లా మారడం మహ్మద్ కులీకి నిర్వేదం కలిగించింది. గోల్కొండకు సైన్యంలో తిరిగి వచ్చిన సైన్యాధిపతి మీర్-షా-మీర్‌ను ఆ పదవి నుంచి తొలగించి పర్షియాకు పంపించి వేశాడు.

నిజాంషాహి రాజ్య ప్రధాన మంత్రి మాలిక్ అంబర్ మొగలులలో పోరాటం సాగిస్తున్నప్పుడు, మహమ్మద్ కులీ 16 లక్షల హొన్నుల ద్రవ్యాన్ని అంబర్‌కు సహాయంగా అందచేశాడు.

కొండవీడు దుర్గాధిపతిగా నియమించబడ్డ అలీ కాన్ లూర్ తిరుగుబాటు చేసి రెండో వెంకటపతి రాయలలో చేరాడు. వెంకటపతి కృష్ణకు దక్షిణంగా ఉన్న కుతుబ్‌షాహీ దుర్గాలు కొన్నిటిని వశపరచుకొన్నాడు. చివరకు అలీఖాన్ లూర్ ఒక యుద్ధంలో చనిపోయాడు. ఈ లోపల మహమ్మద్ కులీ సోదరి చాంద్ సుల్తానాను ఇబ్రహీం ఆదిల్‌షా పెండ్లాడడంలో వారి రెండు రాజ్యాల మధ్య సంబంధాలు మెరుగయినాయి. తిరుగుబాటుదారయిన ఆలీఖాన్ లూర్‌కు ఆశ్రయ మిచ్చినందుకు రెండో వెంకటపతి రాయలకు గుణపాఠం నేర్పటానికి పెద్ద సైన్యాన్ని దక్షిణ దండయాత్రకు పంపినాడు. తరవాత మహమ్మద్ కులీ ఆ సైన్యాన్ని కలిసి దానికి నాయకత్వం వహించాడు. గోల్కొండ సైన్యం కృష్ణా నదిని దాటి మొసలి మడుగును ఆక్రమించింది. ఆ ప్రాంతంలో మిగిలిన కోటలను పాలిస్తున్న నరసింహరాజు తన ప్రాణానికి, తన ఆస్తులకు అభయమిస్తే ఆ కోటలను సుల్తాన్ వశం చేస్తానని సుల్తాన్‌కు చెప్పి పంపాడు. సుల్తాన్ దానికి అంగీకరించాడు. ఈ ఒప్పందం మేరకు నంద్యాల దుర్గాన్ని అక&కడి దుర్గాధిపతి బసవంతరాజ్ సుల్తానుకు అప్పగించాడు. తరవాత గుత్తి, కర్నూలు, గండికోట దుర్గాలను గోల్కొండ సైన్యాలు వశం చేసుకొన్నాయి. తరవాత ముహమ్మద్ కులీ వెంకటపతి రాయల రాజధాని పెనుగొండను ముట్టడించాడు. వెంకటపతి ముహమ్మద్ కులీతో మంతనాలు ప్రారంభించి, శాశ్వత సంధి చేసుకోవడానికి తగిన ప్రయత్నానికై శాంతిని కోరాడు. దీనికి సుల్తాన్ అంగీకరించాడు. కాని ఈ లోగా వెంకటపతి రాయలు విస్తారమైన సైన్యాన్ని సమాయత్తం చేసి కుతుబ్‌షాహీ సైన్యం మీద దాడి చేశాడు. ఈ ఆకస్మిక దాడి వల్ల ముహమ్మద్ కులీ తన సైన్యంతో వెనుదిరిగి పోయాడు. వెనుదిరిగి పోయే ముందు ముహమ్మద్ కులీ మొసలి మడుగుకు అశ్వారావును, నంద్యాలకు జగత్‌రామను, గండికోటకు సంజర్ ఖాన్‌ను దుర్గాధిపతులుగా నియమించాడు. కాని వెంకటపతిరాయలు గండికోటను త్వరలోనే మరలా వశం చేసుకొన్నాడు.

### 2.9.2 పరిపాలన :-

మహమ్మద్ కులీ కాలంలో నంద్యాల, గండికోట, కడప, కర్నూలు ప్రాంతాలలో అధిక భాగం గోల్కొండ రాజ్యంలో చేరిపోయింది. విజయనగర పతనం తరవాత వివిధ మండలాలలో అక్కడక్కడ కొంత అలజడి, తిరుగుబాట్లు జరుగుతుండేవి. గోల్కొండ రాజ్యంలోని దుర్గాధిపతులు సహాయం చేసుకొని విజృంభించేవారు. మహమ్మద్ కులీ తిరుగుబాట్లను అణచివేసి శాంతిని నెలకొల్పాడు.

మహమ్మద్ కులీ కాలంలో మొగల్ చక్రవర్తి అక్బర్ ఒక రాయబార సంఘాన్ని గోల్కొండకు పంపించాడు. మహమ్మద్ కులీ దానిని సత్కరించి అక్బర్‌కు కానుకలిచ్చి పంపాడు. సుల్తాన్ అనుమతితో 1611లో ఇంగ్లీష్ తూర్పు ఇండియా వర్తక సంఘం మచిలీపట్నంలో ఒక వర్తక స్థావరం నెలకొల్పారు. మహమ్మద్ కులీ వర్తక వ్యాపారాలను ప్రోత్సహించాడు. దేశ విదేశ వర్తకులను, అనేకులను మచిలీపట్టణంలో, హైదరాబాద్‌లో స్థిరపరచి వారికి నివాస సౌకర్యాలు, వసతులు కల్పించాడు.

### 2.9.3 ఘనత :-

మహమ్మద్ కులీ గొప్ప వాస్తు నిర్మాత. మూసీ నదికి దక్షిణంలో హైదరాబాద్ నగరాన్ని నిర్మించాడు. దీనికి మహమ్మద్ కులీ తన ప్రియురాలైన భాగ్యమతి పేరుమీదుగా భాగ్యనగరమని పేరు పెట్టాడు. తరవాత ఆ నగరాన్ని సుల్తాన్ కుమారుని పేర హైదరాబాద్ అని వ్యవహరించారు. భాగ్యనగరమనే పేరు ప్రియురాలు భాగ్యమతి పేరున ఏర్పడ లేదని, బాగ్ నగర్ అంటే

ఉద్యానాల నగరమనీ, బాగ్ నగర్ నుంచే భాగ్యనగరము అనే పేరు వచ్చిందని షేర్వాణీ పండితుని అభిప్రాయం. భాగ్యనగర నిర్మాణం 'డబుల్ క్రాస్' రూపంలో చేశారు. నగర నిర్మాణం 1591లో ప్రారంభించారు. మహమ్మద్ కులీ హైదరాబాద్ నగరాన్ని ఎన్నో అందమైన నిర్మాణాలతో, భవనాలతో, ఉద్యాన వనాలతో అలంకరించాడు. వీటిలో చార్‌మినార్ చాలా ప్రసిద్ధి వహించింది. దీని నిర్మాణం 1591-92లో పూర్తి అయింది. దీనికి సమీపంలోనే చార్ కమాన్ అనే నాల్గు తోరణ ద్వారాలు, చార్ సుకా హౌజ్ అనే జలయంత్రం నిర్మితమయినాయి. ఇవిగాక అనేక రాజప్రసాదాలు, ఉద్యానాలు నిర్మించాడు. మహమ్మద్ కులీ ఇతర నిర్మాణాలలో ప్రసిద్ధమయినవి జామీ మసీద్, వైద్యశాల, చికిత్సాలయం, సైదాబాద్ మసీద్, మీర్‌పేట మసీదు, మహమ్మద్ కులీ సమాధి.

### 2.9.4 సాహిత్య పోషణ :-

మహమ్మద్‌కులీ పారశీక విద్యాంసుడు. ఆ భాషలో ఎన్నో పద్య రచనలు చేసినాడు. 'దక్కనీ ఉర్దూ' భాషను ప్రోత్సహించాడు. సంస్కృతాంధ్ర భాషలను పోషించినాడు. సంస్కృత సండితులలో బతిక్రిష్ణయామాత్యుడు, ఆంధ్ర కవులలో వైజయంతీ విలాసకర్త సారంగ తమ్మయ ప్రముఖులు. మహమ్మద్ కులీ ఉర్దూలో చక్కని గీతాలు రచించినాడు. 'కులియాత్ కులీ' అనే పేరుతో ఈ గీతాలు సంకలనంగా రూపొందినాయి. వీటిలో తెలుగు పద ప్రయోగాలు కనిపిస్తాయి. ఈ కాలంలో జీవించిన ఉర్దూ కవులలో వజా మహమ్మద్ ముఖ్యులు. హైందవ, ముస్లిం సంస్కృతులు సమ్మేళనం పొంది దక్కన్ సంస్కృతిగా రూపొందినది ఈ కాలంలోనే.

### 2.9.5 ఘనత :-

మహమ్మద్ కులీ జాతిమత విచక్షణ లేకుండా ప్రజలను ప్రేమించేవాడు. అధికారులలో హిందువులెందరో పెద్ద పదవులలో ఉండేవారు. ఇతడు ప్రజాహిత కార్యాలెన్నో చేసినాడు. నూతనంగా నిర్మించబడిన నగరంలో నీటి సౌకర్యానికి బృహత్ప్రణాళికను రచించాడు. విశాలమైన ఆరోగ్య కేంద్రాలను స్థాపించాడు. ఇతడెన్నో దానాలు చేసిన ఉదార హృదయుడు. రాజ్యములో సంభవించిన తిరుగుబాట్లను అణిచి తన పాలనా కాలములో పూర్తి శాంతి భద్రతలను నెలకొల్పుట వలన పలువురి అభిప్రాయంలో ఇతని కాలము స్వర్ణయుగం. ఇతని కాలంలో వజ్రాల వ్యాపారములో గోల్కొండ అత్యున్నత దశకు చేరెను. పరిటాల, కొల్లూరు, వజ్రకరూర్‌లు వజ్రాల వ్యాపారానికి ప్రసిద్ధి చెందినవని టావెర్నియర్ అను ఫ్రెంచి యాత్రికుడు వర్ణించాడు. రాజనీతి కుశలత, రసికత, పాండిత్యం, ప్రజ్ఞ మూర్తిభవించిన ఘనుడు మహమ్మద్ కులీ.

## 2.10 మహమ్మద్ కుతుబ్‌షా (1612-1626) :-

మహమ్మద్ కులీ కుతుబ్‌షా మరణం తరువాత అతని తమ్ముని కొడుకైన మహమ్మద్ కుతుబ్‌షా రాజ్యానికి వచ్చాడు. మహమ్మద్ కుతుబ్‌షా శాంతి కాముకుడు. ఇతని కాలంలో ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని చరిత్రకారుల అభిప్రాయం. ఇతడు మొగలులతో సత్సంబంధాలను నెలకొల్పినాడు. ఈతని ఆస్థానంలో పారశీక, దక్కనీ భాషలకు మంచి ఆదరణ లభించింది. ఈతని కాలంలో హైదరాబాద్ సుందర నగరంగా రూపొందినది. ఈతని కాలంలోనే డచ్చివారు, ఆంగ్లేయులు తూర్పుతీరం వెంట వర్తక స్థావరాలను ఏర్పాటు చేసుకొన్నారు.

### 2.10.1 యుద్ధాలు :-

మహమ్మద్ కుతుబ్‌షా రాజ్యానికి వచ్చిన వెంటనే బస్తర్ పాలకుడయిన ప్రతాప్‌షా తిరుగుబాటు చేశాడు. ఈ

తిరుగుబాటును అణచడానికి అశ్వారావు నాయకత్వంలో అక్కడికి పోయిన సైన్యం అక్కడ చిక్కుబడి పోయింది. 1612లో ఒక పెద్ద పౌన్యం అక్కడికి పోయి ప్రతాప్‌షాను లొంగదీసింది. ప్రతాప్‌షా గోల్కొండ సామంతుడుగా ఉండటానికి అంగీకరించాడు. సుల్తాన్ అతనిని క్షమించి అతని రాజ్యాన్ని తిరిగి అతనికి ఇచ్చి వేశాడు.

అహ్మద్ నగర్ ప్రధాన మంత్రి మాలిక్ అంబర్‌ను ఎదుర్కొని అహ్మద్ నగర్‌ను స్వాధీనం చేసుకోవడానికి మొగల్ చక్రవర్తి జహంగీర్ 1617లో షాజహాన్‌ను దక్కన్‌కు పంపినాడు. అంబర్‌కు ఎటువంటి సహాయం అందకుండా చేయడానికై షాజహాన్ బీజపూర్. గోల్కొండ స్లుత్తనుల వద్దకు దూతలను పంపాడు. బీజపూర్ సుల్తాన్ ఆదిల్‌సా మొగలులతో సంధి చేసుకొని మొగల్ చక్రవర్తికి కప్పం చెలి&ంచడానికి ఒప్పుకొన్నాడు. గోల్కొండ సుల్తాన్ మహమ్మద్ కుతుబ్‌షా కూడా కప్పం చెల్లించడానికి అంగీకరించి, మొగల్ రాయబారిని విలువైన కానుకలతో సత్కరించి పంపాడు. బీజపూర్, గోల్కొండ ల నుంచి ఎట్టి సహాయం రానందువల్ల అంబర్ మొగలులకు లొంగిపోయి షాజహాన్‌లో ఒక సంధి చేసుకొన్నాడు. ఈ సంధి ప్రకారం అహ్మద్ నగర్ రాజ్యం 12 లక్షలు, బీజపూర్ రాజ్యం 18 లక్షలు, గోల్కొండ రాజ్యం 12 లక్షలు మొగల్ చక్రవర్తికి నష్ట పరిహారం చెల్లించాలి.

మొగల్ చక్రవర్తి జహంగీర్ పై తిరుగుబాటు చేసి షాజహాన్ దక్కన్‌లో కాందిశీకుడై, అక్కడి నుంచి ఒరిస్సాకు, బెంగాల్‌కు పారిపోవడానికి గోల్కొండ రాజ్యం ద్వారా పోవడానికి మహమ్మద్ కుతుబ్‌షా అనుమతి అడిగినాడు. మహమ్మద్ కుతుబ్‌షా అనుమతిని ఇచ్చాడు. 1623లో షాజహాన్ మచిలీపట్నం చేరి అక్కడ నుంచి ఒరిస్సాకు, బెంగాల్‌కు పోయాడు. మరలా అక్కడ నుంచి కుతుబ్‌షాహి రాజ్యం ద్వారానే దక్కన్‌కు తిరిగి వచ్చి మాలిక్ అంబర్‌ను ఆశ్రయించాడు. తరవాత షాజహాన్ జహంగీర్‌కు లొంగిపోయాడు.

### 2.10.2 పాశ్చాత్యుల రాక :-

డచ్చి తూర్పు ఇండియా వర్తక సంఘం కుతుబ్‌షాహీ అధికారులలతో ఒప్పందం కుదుర్చుకొని 1606లో మచిలీపట్నంలో, నిజాంపట్నంలో 'ఫ్యాక్టరీ' లు స్థాపించింది. ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ 1611లో మచిలీపట్నంలో, నాగపట్నంలో, 1621లో పులాకాట్‌లో ఫ్యాక్టరీలు స్థాపించింది. డచ్చివారు వారు చేసే వ్యాపారంలో నిమిత్తం లేకుండా, ఒక నిర్ణీత మొత్తాన్ని సుంకంగా గోల్కొండ ప్రభుత్వానికి చెల్లించేవారు. ఇంగ్లీష్ వారు మచిలీపట్నం రేవు ద్వారా చేసే ఎగుమతి, దిగుమతి మొత్తాలను బట్టి కొంత శాతం సుంకంగా చెల్లించేవారు. మహమ్మద్ కుతుబ్‌షా కాలంలో మచిలీపట్నంలో 'షా బందర్' అనే ప్రధాన రేవు అధికారి ఉండేవాడు. ఇతనిని లోబడి సుంకాలను వసూలు చేసే హవల్‌దార్లు ఉండేవారు. సామాన్యంగా బ్రాహ్మణులో, వైశ్యులో హవల్‌దార్లుగా ఉండేవారు.

### 2.10.3 సాహిత్య పోషణ :-

మహమ్మద్ కుతుబ్‌షా మంచి కవి. కవి పండిత పోషకుడు. ఈతని ఆస్థానంలో పారశీక, దక్కనీ భాషలకు మంచి ఆదరణ లభించింది. మీర్ మహమ్మద్ ముమీన్ తూనికలు కొలతల మీద 'రిసాలా మిక్దరీయ' అనే గ్రంథాన్ని హకీం తకీయుద్దీన్ వైద్య శాస్త్రంపై 'మిజానుత్ తబాయీ కుతుబ్‌షాహీ' అనే గ్రంథాన్ని రచించాడు.

### 2.10.4 భవన నిర్మాణం :-

మహమ్మద్ కుతుబ్‌షా గొప్ప భవన నిర్మాత. ఈతని కాలంలో అనేక భవనాలలో, తటాకాలలో, ఉద్యాన వనాలలో

హైదరాబాద్ సుందర నగరంగా రూపొందినది. ఇతడు ఖైరతాబాద్ మసీదు నిర్మించటమే కాక సుప్రసిద్ధమైన మక్కా మసీదుకు పునాది వేశాడు.

### 2.10.5 ఘనత :-

మహమ్మద్ కుతుబ్‌షా విద్యావంతుడు, సారస్వత పోషకుడు, భవన నిర్మాత. అనేక మంది కవులను, గాయకులను ఆదరించినాడు. ఇతడు నియపరునిగాను, భక్తిపరునిగాను జీవితం గడిపినాడు. మక్కా మసీదు నమూనాను ఏర్పరచినాడు. ఇతడు భక్తులకు, ఫకీర్లకు ఉదారంగా ధన సహాయం చేసేవాడు. మరణ శయ్యపైన కూడా ఖురాన్ పఠనం వింటూ శాశ్వతంగా కన్ను మూసినాడు.

## 2.11 అబ్దుల్లా కుతుబ్‌షా (1626-1672) :-

మహమ్మద్ కుతుబ్‌షా మరణం తరవాత అతని పెద్ద కుమారుడు అబ్దుల్లా కుతుబ్‌షా గోల్కొండ సుల్తాన్‌గా ప్రకటించబడినాడు. అబ్దుల్లా శైశవ దశలో సామ్రాజ్యానికి వచ్చి అర్ధ శతాబ్దం పాటు గోల్కొండ సుల్తానుగా రాజ్య పాలన చేసినాడు. ఇతని బాల్యం, పరిపాలనలోని లోపాలు స్వార్థపరులైన అధికారులకు మంచి అవకాశం కల్పించినాయి. ఈతని కాలంలోనే గోల్కొండ పతనానికి నాంది పలికింది. రాజకీయంగా వెనుకంజ వేసిన అబ్దుల్లా పరిపాలన భాష, సాహిత్యం, సంగీతాది రంగాలలో విఖ్యాతి నార్జించింది. ఇతని పాలనా కాలంలో ఉర్దూ సాహిత్యం స్వర్ణ యుగంగా కీర్తి గడించింది.

### 2.11.1 యుద్ధాలు :-

అబ్దుల్లా బాలుడు కావడం వల్ల తల్లి హయత్‌బక్షీ బేగం సంరక్షకురాలుగా పరిపాలన నిర్వహించింది. మహమ్మద్ కుతుబ్‌షా కాలం నుండి హయత్ బక్షీ బేగంకు ప్రభుత్వ వ్యవహారాలు నిర్వహించటంలో మంచి అనుభవం ఉన్నది.అయితే స్వార్థపరులైన ఉద్యోగుల వల్ల రాజ్యంలో అల్లర్లు చెలరేగినవి. దీనికి తోడు మొగలుల ఆక్రమణ ప్రమాదం ఉన్నది. వీటికి అబ్దుల్లా నిర్లక్ష్యం, విలాస ప్రియత్వం తోడైనవి.

మొగల్ చక్రవర్తి షాజహాన్ 1636లో గోల్కొండ పై దండెత్తినాడు. అబ్దుల్లా అతనితో సంధి చేసుకొని అతనికి సామంతుడై ప్రతి సంవత్సరం రెండున్నర లక్షల హొన్నుల కప్పం చెల్లించడానికి, శుక్రవారం ప్రార్థనలలో పారశీక చక్రవర్తికి బదులు మొగల్ చక్రవర్తి పేరును చెప్పటానికి అంగీకరించాడు. దీనితో గోల్కొండ రాజ్యం మొగల్ సామంత రాజ్యమైంది.

షాజహాన్‌తో సంధి తరువాత అతని ఆదేశం మీద అబ్దుల్లా కర్నాటక రాజ్యాన్ని జయించటానికి మీర్ జుమ్లా అయిన మహమ్మద్ సయ్యద్ నాయకత్వంలో సైన్యాన్ని పంపాడు. మహమ్మద్ సయ్యద్ విశ్వాస ఘాతకుడై కర్ణాటక రాజ్యంలో తాను ఆక్రమంచుకొన్న ప్రాంతాలను సుల్తాన్ పరం చేయకపోగా దక్కన్ రాజప్రతినిధియైన ఔరంగజేబ్‌తో చేతులు కలిపి గోల్కొండపై దండయాత్రకు అతనిని ఆహ్వానించాడు. 1656లో మొగల్ సైన్యాలు గోల్&కండ రాజ్యంపై దండెత్తి హైదరాబాద్‌ను ఆక్రమించినాయి. అబ్దుల్లా గోల్కొండలో తలదాచుకొని ఔరంగజేబ్‌తో జరిపిన సంధి సంప్రదింపులు ఫలించలేదు. దాంతో అబ్దుల్లా మొగల్ చక్రవర్తియైన షాజహాన్‌కు విన్నవించాడు. షాజహాన్ జోక్యంతో ఔరంగజేబు సంధికి అంగీకరించాడు. మొగలులకు కోటి హొన్నులు కప్పం చెల్లించడానికి, తన కుమార్తెను ఔరంగజేబ్ కుమారుడైన మహమ్మద్‌కిచ్చి పెండ్లి చేసి అతనిని తన వారసునిగా ప్రకటించడానికి

అబ్దుల్లా అంగీకరించాడు. ఈ సంధితో గోల్కొండ గౌరవ ప్రతిష్టలు అడుగంటినవి.

### 2.11.2 ఐరోపా కంపెనీలు :-

అబ్దుల్లా 1636లో ఆంగ్లేయులకు 'బంగారు ఫర్మానాలు' జారీ చేసి అనేక సౌకర్యాలను కల్పించాడు. ఇతడు ఇతర ఐరోపా కంపెనీల పట్ల కూడా ఉదారంగా ప్రవర్తించాడు. అయితే మొగల్ దండయాత్రల వల్ల రాజ&యంలో ఏర్పడిన అల్లకల్లోల పరిస్థితులను ఆసరాగా చేసుకొని ఐరోపా కంపెనీలు అవిధేయంగా ప్రవర్తించసాగాయి. డచ్చివారు శాన్‌థోంను ఆక్రమించారు. ఆంగ్లేయులు మచిలీపట్నం, చెన్న పట్టణంలో సుంకాలను చెల్లించడం మానివేశారు. ఈ పరిస్థితులను చక్కదిద్దటానికి అబ్దుల్లా కర్ణాటక రాష్ట్ర పాలకునిగా ఉన్న రజాక్ కులీ నెక్నం ఖాన్‌ను నియమించాడు. నెక్నంఖాన్ ఈ తిరుగుబాటును అణచాడు. డచ్చివారు ఆక్రమించిన శాన్‌థోంను తిరిగి స్వాధీనం చేసుకొన్నాడు. ఆంగ్లేయుల నుండి కప్పం వసూలు చేశాడు. అబ్దుల్లా 1672లో మరణించాడు.

### 2.11.3 ఘనత :-

అబ్దుల్లా కాలం నుండి గోల్కొండ రాజ్యమునకు దుర్దినాలు ప్రారంభమయ్యేను. ఇతడు వయస్సులో చిన్నవాడు. అంతేగాక విలాస పురుషుడు. పరిపాలనను నిర్లక్ష్యము చేయుట వలన రాజ్యములో సంక్షోభ పరిస్థితులు ఏర్పడెను. ఈతని కాలంలోనే గోల్కొండ మొగలులకు సామంత రాజ్యమయింది. రాజకీయంగా వెనుకంజ వేసిన అబ్దుల్లా పరిపాలన భాష, సాహిత్యం, సంగీతాధి రంగాలలో విఖా&యతి నార్జించింది. అబ్దుల్లా ఆ స్థానాన్ని దర్శించిన క్షేత్రయ్య ఆదర గౌరవాలు పొందినాడు. ఇతని కాలంలో అనేక పాఠశాలలు నెలకొల్పడం జరిగింది. ఇతని కాలంలోనే ప్రపంచ ప్రఖ్యాతి గడించిన గోల్కొండ వజ్రం దొరికింది. దీనిని మహమ్మద్ సయీద్ అనే అధికారి షాజహాన్‌కు సమర్పించినాడు.

## 2.12 అబుల్ హాసన్ తానీషా (1672 - 1687) :-

అబ్దుల్లా కుతుబ్‌షా అనంతరం అతని అల్లుడు అబుల్‌హసన్ తానీషా రాజ్యానికి వచ్చినాడు. ఇతడు గోల్కొండను పాలించిన కుతుబ్‌షాహీలలో చివరివాడు. ఇతడు ఆధ్యాత్మిక చింతన, దయ, పరమత సహనం, విజ్ఞత మొదలగు విశిష్ట లక్షణాలు కలవాడు. ఇతనికి అక్కన్న, మాదన్న అను ఇరువురు సమర్ధులైన హిందువులు పని చేసిరి . ఈతని మంచితనం వల్లనే ఇతనిని ప్రజలు 'తానీషా' (మంచిరాజు) అని పిలిచిరి.

### 2.12.1 మీర్ జుమ్లాగా మాదన్న :-

అబుల్ హసన్ సుల్తాన్ కావడానికి సైయద్ ముజఫర్ సమాయపడినాడు. అందువల్ల ముజఫర్‌ను అబుల్‌హసన్ మీర్ జుమ్లాగా నియమించాడు. మీర్‌జుమ్లాకు కార్యదర్శి మాదన్న. ముజఫర్‌కు అబుల్‌హసన్‌కు ఆర్థిక వ్యయం విషయంలో కలతలు ఏర్పడ్డాయి. ఈ సందర్భంగా మాదన్న సుల్తాన్‌కు చేరువై అతని విశ్వాసాన్ని చూరగొన్నాడు. చివరకు సుల్తాన్ ముజఫర్‌ను పదవి నుంచి తొలగించి అతని స్థానంలో మాదన్నను మీర్‌జుమ్లాగా నియమించాడు.

మాదన్న ప్రభు భక్తి పరాయణుడు. పరిపాలనా దక్షుడు. గోల్కొండ సామ్రాజ్య రక్షణకు, ఆర్థిక పటిష్టతకు ఎన్నో చర్యలు తీసుకొన్నాడు. ఔరంగజేబ్‌కు చెల్లించవలసిన కప్పం చెల్లించటంతో మాదన్న మీర్‌జుమ్లాగా తన పాలనను ప్రారంభించాడు.

అబుల్‌హసన్‌ను గోల్కొండ సుల్తానుగా గుర్తించే ఒక ఫర్మానాను ఔరంగజేబ్ పంపాడు. ఔరంగజేబ్‌ను సమాధాన పరచినప్పటికీ మాదన్న రాజ్య రక్షణను గురించి ముందు జాగ్రత్త వహించాడు. కొండపల్లి దుర్గాన్ని బలపరచి, అవసరమయితే కోశాగారాన్ని అక్కడికి మార్చదలచాడు. మాదన్న తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రభుత్వంతో కొన్ని ఉన్నతోద్యోగాలలో తన బంధువులను నియమించాడు. తన తమ్ముడైన అక్కన్నను సైన్యాధిపతిని చేశాడు. మాదన్న తన మేనల్లుడైన లింగన్నను కర్ణాటక రాష్ట్ర పాలకునిగా నియమించాడు. రామదాసుగా ప్రసిద్ధి చెందిన మూడో మేనల్లుడు గోపన్నను భద్రాచలానికి శిస్తు వసూలు అధికారిగా నియమించాడు. ఇంకా కొంత మందికి డబ్బు తీసుకొని బిరుదాలు, ఉన్నతోద్యోగాలు ఇచ్చాడు.

## 2.12.2 శివాజీతో సంధి (1677) :-

అబుల్ హసన్ పాలనా కాలంలో దక్కన్ రాజకీయాలు క్లిష్ట రూపం ధరించాయి. మొగల్ చక్రవర్తి ఔరంజేబ్ దక్కన్ రాజ్యాలను నిర్మూలించడానికి బద్ధ కంకణుడైనాడు. ఈ పరిస్థితులలో మొగల్ దండయాత్రల నుండి గోల్కొండ రాజ్యాన్ని రక్షించుకోవడానికి మహారాష్ట్ర నాయకుడైన శివాజీతో అబుల్ హసన్ 1677లో సంధి చేసుకొన్నాడు. ఈ సంధి చేసుకోవడానికి అక్కన్న, మాదన్నలు కృషి చేశారు. ఈ సంధి ప్రకారం కర్ణాటకలో శివాజీ దండయాత్ర కొనసాగేంత వరకు అబుల్‌హసన్ ఆర్థిక సహాయం చేయడానికి అంగీకరించాడు. దండయాత్ర పూర్తి అయిన తరవాత జయించిన ప్రాంతాలలో పూర్వం శివాజీ తండ్రి షాజీ వశంలో లేని రాజ్య భాగాలను అబుల్‌హసన్‌కు ఇవ్వడానికి శివాజీ అంగీకరించాడు. శివాజీ తన దండయాత్రలో సులభంగా జింజీ, ఆరణి, కోలార్, సిర, బళ్ళారి, కొప్పల్ లను స్వాధీనం చేసుకొన్నాడు. అయితే శివాజీ సంధి ప్రకారం అబుల్‌హసన్‌కు ఒక్క అంగుళం కూడా ఇవ్వలేదు.

## 2.12.3 మొగలుల దండయాత్రలు :-

ఔరంజేబ్ 1682లో బీజపూర్, గోలొ&కండ రాజ్యాలను తుదముట్టించాలనే ధృధ సంకల్పంతో ఔరంగాబాద్ చేరాడు. 1685లో మొగల్ రాకుమారుడు అజం బీజపూర్‌ను ముట్టడించాడు. అబుల్ హసన్ ఔరంజేబ్‌కు జంకక బీజపూర్ సుల్తాన్ సికందర్‌కు సైన్య సహాయం చేయగలనని బీజపూర్‌లోని తన రాయబారికి లేఖ రాశాడు. ఈ లేఖ ఔరంజేబ్ మనుషుల చేతిలో పడింది. దాంతో బీజపూర్ పతనం దాకా ఆగక, జీబపూర్. గోల్కొండలను ఒక్కసారిగానే అంతం చేయాలని ఔరంగజేబ్ నిశ్చయించుకొన్నాడు.

## మాల్‌ఖేడ్ యుద్ధాలు :-

ఔరంగజేబ్ ఆదేశానుసారం రాకుమారుడు మవుజాం గోల్కొండ రాజ్యంపై దండయాత్ర చేశాడు. మాల్‌ఖేడ్ వద్ద రెండు యుద్ధాలు జరిగాయి. మొదటి యుద్ధంలో గోల్కొండ సైన్యాలే పై చేయిగా ఉన్నాయి. 1686లో జరిగిన రెండో యుద్ధంలో గోల్కొండ సేనా నాయకులు, అధికారులు, ఒక్కక్కరే శత్రు పక్షంలో చేరడం ప్రారంభించి, సుల్తాన్ అబ్ల్ హసన్‌ను దాదాపు ఒంటరి వాడిని చేసి పోయారు. 1686 అక్టోబర్ నాటికి మొగల్ సైన్యాలు గోల్కొండ దగ్గరకా చేరాయి. అబుల్ హసన్ భీతి చెంది తన అమీర్లలో, అనుచరులతో, నగరంలోని ప్రముఖ వ్యాపారులతో నగరాన్ని వదలి వెళ్ళాడు. మవుజాం అబుల్‌హసన్‌కు చివరి సందేశం పంపాడు. ఈ సందేశంలో అబుల్‌హసన్ బకాయిల క్రింద కోటి హొన్నులు చెల్లించాలని, ఏటా రెండు లక్షల హొన్నులు కప్పం చెల్లించాలని, మాళ్ఖేడు ప్రాంతాన్ని మొగలులు అప్పగించాలని, అక్కన్న, మాదన్నలను ఉద్యోగాల నుండి తొలగించాలని కోరాడు. కాని అప్పటికే 1686 మార్చి 16న గోల్కొండ నగర వీధులలో మాదన్న, అక్కన్నలను ముస్లిం అమీరులు హత్య ఏశారు. వీరి హత్యల వెనుక

అబుల్‌హసన్ అదృశ్య హస్తం కూడా ఉందని కొందరి అభిప్రాయం.

## గోల్కొండ ముట్టడి :-

అక్కన్న, మాదన్నల మధ్యతో ఔరంగజేబ్ తృప్తి చెందలేదు. గోల్కొండ ఆక్రమణే అతని ప్రధాన ఆశయం. అక్కన్న, మాదన్నలు కేవలం ఒకసాకు మాత్రమే. అక్కన్న, మాదన్నల హత్యతో గోల్కొండ బలహీనమయింది. బీజపూర్ ఆక్రమణ పూర్తి అయిన తరవాత 1687లో ఔరంగజేబ్ స్వయంగా గోల్కొండపై దండెత్తినాడు. ముట్టడి పూర్తిగా ఎనిమిది నెలలు సాగింది. ఈ ఎనిమిది నెలలో అబుల్ హసన్ సామర్థ్యం, పట్టుదల వ్యక్తమయ్యాయి. దుర్గ రక్షణ షేక్ మిన్హాజ్‌కు, షార్జాఖాన్‌కు, అబ్దుల్ రాజ్జాక్ లారీకి అప్పగించాడు. కోటలో సమృద్ధిగా ఆహార పదార్థాలు, మందుగుండు సామాగ్రిని చేర్చారు. కోట బురుజుల మీద ఫిరంగులు నిలాపారు. గోల్కొండ ముట్టడి దీర్ఘకాలం జరగటంతో మొగల్ సేనా శిబిరంలో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. కోట గోడలను తుపాకి మందుతో పేల్చే ప్రయత్నాలు కుతుబ్‌షాహీ సైన్యం అప్రమత్తత వల్ల విఫలమయ్యాయి. కాని ఔరంజేబ్ చూపిన ధన ప్రలోభాలకు, పదవీ ప్రలోభాలకు లోనయి, కుతుబ్ షాహీ సేనా నాయకులు, అమీరులు ఒక్కొక్కరే మొగల్ పక్షానికి వెడలి పోసాగారు. అయినప్పటికీ కుతుబ్‌షాహీ సైన్యాలు ధైర్య సాహసాలతో కొటను రక్షించ సాగాయి.కాని చివరకు ఒక విశ్వాస ఘాతకుని మోసపు చర్యల వల్ల గోల్కొండ పతనమైంది. అబ్దుల్లా ఖాన్ పన్నా లనే అఫ్ఘన్ సేనాని 1687 సెప్టెంబర్ 21న అర్ధరాత్రి కోటకు గల పెరటి వాకిలి తలుపు తెరచి మొగల్ సైన్యాలను కోటలోకి ప్రవేశపెట్టి, ప్రధాన ద్వారమైన ఫత్ దర్వాజా తలుపులు తెరిపించాడు. అబుల్ హసన్ పట్టల తన తుది శ్వాస వరకు విశ&ఆవస పాత్రుడై నిలిచిన మహా సేనాపతి అబ్దుల్ రజ్జాక్ లారీ ఆపాద మస్తకం గాయాలు తగిలి నేలకొరిగే వరకు, లోనికి చొచ్చుకొని వస్తున్న మొగల్ సేనావాహినితో ఏకాంగవీరుడై పోరాడారు. అలాగే రుహుల్లాఖాన్ అనే మొగల్ సేనానికి చిక్కి, ఔరంగజేబ్ సమక్షానికి తెచ్చిన సుల్తాన్ అబుల్ హసన్ చూపిన చిత్త స్థైర్యం కూడా చాలా ప్రశంసా పాత్రమయింది. గోల్కొండ దుర్గం మొగలుల వశమైంది. అబుల్ హసన్ బందీయై దౌలతాబాద్ కోటలోని కౌలామహల్‌లో నిర్బంధింపబడినాడు. పదమూడు సంవత్సరాల కారాగార వాసం తరవాత 1700లో అబుల్ హసన్ మరణించాడు.

## 2.13 సమీక్ష :-

క్రీ.శ. 17 వ శతాబ్దంలో ఆంధ్రదేశంలోని ప్రముఖ సామ్రాజ్యం కుతుబ్‌షాహీ సుల్తానుల గోల్కొండ సామ్రాజ్యం. బహమానీ సామ్రాజ్య విథాలాలపై స్థాపించబడిన కుతుబ్‌షాహీ సామ్రాజ్యం క్రీ.శ. 1512 నుండి 175 సంవత్సరాలు పాలించి శాతవాహన, కాకతీయ వంశాల తరవాత ఆంధ్రదేశాన్ని ఏకచ్ఛత్రాధిపత్యం కిందికి తెచ్చింది. కుతుబ్‌షాహీ సుల్తానులలో అధిక సాంఖ్యాకులు హిందూ మత సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను, భాషా సాహిత్యాలను గౌరవించి ఆంధ్ర సుల్తానులుగా పేరు పొందారు. 1687లో గోల్కొండ రాజ్యం మొగల్ సామ్రాజ్యంలో అంతర్భాగమయింది.

## 2.14 కుతుబ్‌షాహీలు - మొగలుల సంబంధాలు :-

### 2.14.1 పరిచయం :-

క్రీ.శ 1687లో గోల్కొండ కుతుబ్‌షాహీల సామ్రాజ్యం పతనమైన తరవాత ఆంధ్రదేశం మొగల్ సామ్రాజ్యంలో అంతర్భాగమై సుమారు 37 సంవత్సరాల కాలం (1687-1724) మొగలుల ప్రత్యక్ష పాలన కింద ఉన్నది. మొగల్ సామ్రాజ్య పతనం ప్రారంభమైన తరవాత మొగల్ చక్రవర్తి అనుమతితో 1724లో నిజాం ఉల్‌ముల్క్ 'అసఫ్ జా' అనే బిరుదుతో ఆంధ్రదేశంలో అసఫ్‌జాహీల

పాలనను స్థాపించాడు. వీరిపాలన 1948 వరకు కొనసాగింది.

## 2.14.2 మొగలులు దక్కన్ విధానము :-

క్రీ.శ 1526 నుంచి 1707 వరకు సామ్రాజ్య స్థాపన కోసం, విస్తరణ కొరకు ఎన్నో యుద్ధాలు చేసిన మొగల్ చక్రవర్తులు రాజ్యాధికారాన్ని సుస్థిరం చేసుకోవడనికి ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఒక్క రణ రంగంలోనే కాకుండా రాజకీయ, దౌత్య రంగాలలో కూడా వీరు చాలా సమర్ధులు. స్వదేశీ, విదేశీ రాజులలో రాజకీయ, దౌత్య సంబంధాలను నెలకొల్పినారు. స్వదేశీ రాజులతో రాజపుత్రులు, శిక్కులు, దక్కన్ సుల్తానులు, మహారాష్ట్రులు, విదేశీ రాజ్యాలతో పర్షియా, మధ్య ఆశియా రాజ్యాల వారు ముఖ్యులు. వర్తకం కోసం వచ్చిన ఐరోపా వారు కూడా సమాన స్థానాన్ని వహించినారు. స్నేహ సంబంధాలను, వివాహ సంబంధాలను, సామ, దాన, భేద, దండోపాయాలను, మత సహనాన్ని, తుల్య ప్రాబల్య సిద్ధాంతాన్ని మొగలులు తమ రాజకీయ దౌత్య సిద్ధాంతాలలో ప్రధాన సూత్రాలుగా పరిగణించినారు.

మొగల్ దక్షిణ సామ్రాజ్య స్థాపన, దక్షిణ ప్రాంతంలో వారనుసరించిన విధానం వారి చరిత్రలో ప్రధాన ఘట్టాలు. భారతదేశం ఒకటే కాబట్టి దక్షిణ ప్రాంతం కూడా తమకు పాదాక్రాంతం కావలెనని వారు విశ్వసించి దాని కోసం ప్రయత్నించారు. ఉత్తర హిందూ దేశంలో మొగల్ సామ్రాజ్య స్థాపన జరిగి స్థిరపడే నాటికి, అప్పటి వరకు దక్షిణంలో ప్రసిద్ధి కెక్కిన బహమనీ, విజయనగర సామ్రాజ్యాలు క్రమంగా క్షీణించినాయి. వీటికి బదులుగా దక్షిణంలో ఖాందేష్, బీరార్, అహ్మద్‌నగర్, బీదర్, బీజపూర్, గోల్కొండ రాజ్యాలు, దూర దక్షిణంలో విజయనగర పాళే గార్ల రాజ్యలు ప్రసిద్ధిలోకి వచ్చినాయి. 17వ శతాబ్దంలో మొగల్ దక్షిణ దండయాత్రల ఫలితంగా ఏర్పడ్డ అసంతృప్తి ఫలితంగా మహారాష్ట్రులు నూతన రాజకీయ శక్తిగా ఆవిర్భవించి విజృంభించినారు.

మొగల్ దక్కన్ విధానాన్ని ప్రవేశ పెట్టిన మొగల్ చక్రవర్తి అక్బర్. దీనికి రాజకీయ, ఆర్థిక కారణాలు గలవు. చక్రవర్తి అనేవాడు యుద్ధం లేకుండా ఉండరాదని అక్బర్ అనేవాడు. ఒకప్పుడు ఢిల్లీ సుల్తనత్‌లో భాగంగా ఉన్న దక్కన్ తనకు సంక్రమించవలెనని అక్బర్ తలచాడు. మొగలులకు శత్రుత్వం వహించిన ప్రతి వారికీ దక్షిణాధిపతులు సహాయం చేసినాడు. అందువల్ల పొరుగుల బలవంతమయిన సామ్రాజ్యం ఉండటం మంచిది కాదని అక్బర్ తలపోసినాడు. మక్కాకు పోయే మాత్రికులకు అవరోధాలు కల్పించే పోర్చుగీసు వారిని అణచివేయాలని అక్బర్ నిశ్చయించాడు. పై రాజకీయ కారణాలకు తోడు ఆర్థిక కారణాలు కూడా అక్బర్‌ను దక్షిన దండయాత్రలకు పురికొల్పినాయి. మొదటి నుంచి దక్కన్ సిరిసంపదలతో తులతూగింది. తూర్పు, పశ్చిమ తీరాలలోని ఓడరేవులలో విరివిగా విదేశీ వ్యాపారం జరిగేది. దక్షిణ దేశ వర్తకానికి తానే సర్వాధికారిగా ఉండవలెనని అక్బర్ తలచాడు. అక్బర్ కాలంలో రాజకీయ, ఆర్థిక కారణాల వల్ల అవతరించిన మొగల్ దక్కన్ విధానం, షాజహాన్ కాలంలో మత కారణాల వల్ల విస్తరించింది. మొదటి నుంచి దక్కన్ సుల్తానులు ఖలీఫా పతనంలో పర్షియన్ అధిపుతుల పేర్లను పేర్కొనేవారు. మొగలాయిలు పర్షియా నాగరికతను అనుసరించి పారశీక భాషను రాజభాషగా చేసినారు. దక్కన్ సుల్తానులు షియాశాఖీయులు కాగా, మొగలులు సున్నీ శాఖీయులు. మత ద్వేష కారణాలతో షాజహాన్ కాలంలో విస్తరించిన మొగల్ దక్కన్ విధానం ఔరంజేబ్ మతాంధత్వ సిద్ధాంతాలతో వెర్రి తలలు వేసి చివరకు కుప్ప కూలినట్లు కూలిపోయింది. దక్కన్ సుల్తానులను, మహారాష్ట్రులను నిర్మూలించవలెనని ఔరంగజేబ్ ఎంతో ప్రయత్నించినా, మహారాష్ట్రులు బలపడడమేగాక అసఫ్‌జాహీ వంశం వారి అధికారంతో కొత్త రాజ్యం అవతరించింది.

## 2.14.3 మొగలుల గోల్కొండ ఆక్రమణ - వివిధ ఘట్టాలు :-

### అక్బర్ పరిపాలనా కాలం :-

1526లో ఉత్తర భారతదేశంలో మొగల్ సామ్రాజ్యధికారం ఏర్పడింది. అక్బర్ పరిపాలనా కాలంలో ఉత్తర భారతదేశం యావత్తు మొగల్ సార్వభౌమాధికారాన్ని అంగీకరించింది. సామ్రాజ్యవాది అయిన అక్బర్ తన అధికారాన్ని దక్షిణ భారతదేశంలో కూడా విస్తృత పరచవలెనని భావించినాడు. కొన్ని దండయాత్రలు కూడా చేశాడు. తన సార్వభౌమాధికారాన్ని అంగీకరించమని సూచిస్తూ దక్కన్ రాజ్యాలకు రాయబార సంఘాలను పంపినాడు. అటువంటి రాయబార సంఘమొకటి మహమ్మద్ కులీ కుతుబ్‌షా పాలనాకాలంలో గోల్కొండను సందర్శించింది. గోల్కొండ సుల్తాన్ తెలివితేటలతో వ్యవహరించి ఆదౌత్స సంఘం ద్వారా అక్బర్‌కు కానుకలిచ్చి పంపినాడు.

### జహంగీర్ పాలనా కాలం :-

జహంగీర్ పాలనా కాలంలో మొగలుల దక్కన్ విధానంలో మార్పు ఏమీ లేదు. మొగలులు అడిగినప్పుడల్లా గోల్కొండ సుల్తానులు డబ్బిచ్చి వారితో స్నేహం సంపాదించినారు. 1616లో 16 లక్షలను, 1621లో 30 లక్షలను మొగలులకు సమర్పించారు.

### షాజహాన్ పరిపాలనా కాలం :-

షాజహాన్ పరిపాలనా కాలంలో దక్కన్ రాజ్యాలలో ఒక్కటైన అహమ్మద్‌నగర్ పూర్తిగా మొగలుల స్వాధీనమయింది. 1639లో దౌలతాబాద్ ఆక్రమణతో నిజాంషా వంశం అంతరించింది. గోల్కొండ రాజ్య సరిహద్దులపై మొగలుల ఒత్తిడి ఎక్కువైంది. గోల్కొండ సుల్తాన్ అమ్మద్ నగర్ సుల్తాన్‌కు సహాయం చేసినాడనే నింద ఆరోపించడం జరిగింది. మొగల్ సార్వభౌమాధికారాన్ని అంగీకరించవలసిందిగా అబ్దుల్లా కుతుబ్‌షాను షాజహాన్ బెదిరించినాడు. నాటికి గోల్కొండ పరిస్థితి బలహీనంగా ఉంది. మొగలుల సామంతులుగా ఉండి ఏటేటా కప్పం చెల్లించడానికి అబ్దుల్లా అంగీకరించినాడు. గోలొ&కండ రాజ్యం సర్వసత్తాక ప్రతిపత్తిని కోల్పోయింది. దక్కన్‌కు రాజప్రతినిధిగా ఔరంగజేబ్ పంపబడినాడు. దక్కన్‌లో మొగల్ సామ్రాజ్య విస్తరనతక్ష ఇది ముఖ్య ఘట్టము. ఔరంగజేబ్ సామ్రాజ్యవాది. ఏ రీతిగానైనా దక్కన్ రాజ్యాలన్నింటినీ కబళించాలని ఇతడు భావించాడు. గోల్కొండ రాజ్యం బలహీనపడటం గమనించాడు. దానికి తోడు గోల్కొండ రాజ్యం చెల్లించవలసిన కప్పం బకాయిపడింది. గోల్కొండ సుల్తాన్ నెల్లూరు, కడప, చెంగల్పట్టు ప్రాంతాలను ఆక్రమించినాడు. షాజహాన్ అనుమతి లేకుండా ఈ ప్రాంతాలను ఆక్రమించడం నేరమని ఆరోపించినాడు. అంతేగాక గోల్కొండ సుల్తాన్ వద్ద ప్రధాన మంత్రిగా ఉన్న మీర్ జుమ్లా ప్రవర్తన సరిగా లేనందువల్ల, సుల్తాన్ అతనిని శిక్షించడానికి ప్రయత్నించగా అతడు ఔరంగజేబ్‌తో రహస్య మంతనాలాడి గోల్కొండపై దండెత్తి రమ్మని ఆహ్వానించాడు. ఆ ఆహ్వానాన్ని అవకాశంగా తీసుకొని ఔరంగజేబ్ దండెత్తి హైదరాబాద్ నగరాన్ని ధ్వంసం చేసినాడు. గోల్కొండ సుల్తాన్ సంధికి వేడుకొన్నా ఔరంగజేబ్ అంగీకరించలేదు. చివరకు షాజహాన్ జోక్యంతో 1650లో సంధి కుదిరింది. ఈ సంధి ప్రకారం యుద్ధ వ్యయము 15 లక్షలు, కప్పాల పాత బాకీలు గోల్కొండ సుల్తాన్ చెల్లించడమే గాక, తన కుమార్తెను యువరాజు మహమ్మద్‌కు ఇచ్చి వివాహం జరిపినాడు. దీనితో గోల్కొండ సుల్తాన్ పూర్తిగా మొగలుల సామంతుడైనాడు.

### ఔరంగజేబ్ పాలనా కాలం - గోల్కొండ పతనం :-

ఔరంగజేబ్ చక్రవర్తి అయిన తరవాత గోల్కొండ రాజ్యాన్ని ఆక్రమించవలెనని 1685-87లో దండయాత్ర చేసినాడు.

మొగల్ వారసత్వ యుద్ధకాలంలో గోల్కొండ సుల్తాన్ కప్పం మానివేయడం, శివాజీతో ఆత్మ రక్షణ ఒప్పందం చేసుకోవడం ఔరంగజేబ్ ఆగ్రహానికి కారణమైంది. పైగా ఔరంగజేబ్ మత రురంహంకారి. తాను సున్నీ మతస్థుడు. గోల్కొండ నవాబులు షియాలు. గోల్కొండ కొలువులో ఎందరో హిందువులు ఉన్నత స్థానం అలంకరించారు. వారిలో అక్కన్న, మాదన్న ప్రముఖులు. మొగల్ సైన్యాలు బీజపూర్‌పై దండయాత్రలు జరిపినపుడు గోల్కొండ నవాబులు బీజపూర్‌కు సహాయం చేసినారు. ఇవన్నీ ఔరంగజేబ్ కక్షకు కారాణాలైనాయి. సామ్రాజ్య వాది అయిన ఔరంగజేబ్ 1685లో గోల్కొండపై దండెత్తినాడు. ఈ దండయాత్రకు నాయకుడు ఔరంగజేబ్ కుమారుడైన షా ఆలం. ఇతడు గోల్కొండ సర్వసేనానికి లంచం ఇచ్చి హైదరాబాద్‌ను ఆక్రమించాడు. తానీషా గోల్కొండకు పారిపోయి షా ఆలంతో సంధి చేసుకొన్నాడు. షా ఆలం, తానీషాల మధ్య రహస్య సంభాషణలు జరిగిన విషయం గ్రహించిన ఔరంగజేబ్ షా ఆలంని నిర్బంధించి స్వయంగా 1687లో గోల్కొండ కోటను ముట్టడించినాడు. ఎనిమిది నెలలు గడిచినా గోల్కొండ వశం కాలేదు. చివరకు కోటలోని ఒక అధికారికి లంచమిచ్చి ఔరంగజేబ్ రాత్రిపూట గోల్కొండ కోటలో ప్రవేశించాడు. వీరోచితంగా పోరాడినా గోల్కొండ సైన్యం ఓడిపోయింది. తానీషా బందీ అయి దౌలతాబాద్‌కు పంపబడినాడు. గోల్కొండ సామ్రాజ్యం అస్తమించి మొగల్ సామ్రాజ్య విభాగమయింది. కుతుబ్‌షాహీలు బలహీనులయినందువల్ల మొగల్ విజయం సాధ్యమయింది. కాని కడపటి మొగులులలోని బలహీనత కారణంగా వారి దక్కన్ విధానం వీడిపోయింది. దక్కన్ అనే రాచపుండు మొగల్ సామ్రాజ్య పతనానికి కారణమని, దక్కన్‌లోకి మొగల్ సామ్రాజ్య విస్తరణ ఆ సామ్రాజ్య పతనానికి కారణమని చరిత్రకారుల అభిప్రాయం.

## 2.15 కుతుబ్‌షాహీల కాలంనాటి ఆంధ్రదేవ పరిస్థితులు - పరిచయం :-

దక్కన్‌లో బహమనీ సామ్రాజ&యం ఛిన్నాభిన్నమైన సందర్భంగా ఆవిర్భవించిన స్వతంత్ర రాజ్యాలలో గోల్కొండ సామ్రాజ్య మొకటి. కుతుబ్‌షాహీ వంశీయులు గోల్కొండ రాజ్యాన్ని 175 సంవత్సరాలు (1512-1687) పాలించారు. కుతుబ్‌షాహీలు ముస్లిం పాలకులైనా ప్రజలవలెన వారూ ఆంధ్రులే అని నేలటూరి వెంకట రమణయ్య ప్రశంసించాడు. ప్రాజ్ఞులైన కుతుబ్‌షాహీలు ఇతర ముస్లిం పాలకులవలె మత మౌఢ్యాన్ని అంగీకరించలేదు. తమ పాలనలోని ప్రజలందరినీ మత విచక్షణ చూపకుండా ఏకదీతిగా పాలించినాడు. హిందువులకు ఉన్నత పదవులిచ్చినారు. ప్రజానురంజకంగా పరిపాలన సాగించారు. కుతుబ్‌షాహీ పాలకులందరూ ప్రాజ్ఞుల, కవులు, కళాపోషకులు, ఉదారులు, గోల్కొండ నగరం, హైదరాబాద్ నిర్మాణం, అచటి కట్టడాలు వారి స్మృతికి చిహ్నాలుగా నిలిచి పోయినాయి. వారి పాలనలో ఆంధ్ర జాతి మొత్తం సమైక్యమైంది. ఈ ఘనత ఆంధ్ర శాతవాహనులకు, కాకతీయులకు మాత్రమే దక్కింది. కుతుబ్‌షాహీల కాలంనాటి పరిస్థితులను గురించి ఖాదిర్‌ఖాన్ వివరంగా వ్రాసినాడు. విదేశీ యాత్రికులు థెవనాట్, టవర్నియర్, ఫెరిస్టాల కథనాలు, సమకాలీన సాహిత్య ఆధారాలు నాటి పరిస్థితులను సమగ్రంగా తెలుసుకోవడానికి దోహదపడుతున్నాయి.

### 2.15.1 పరిపాలనా విధానం :-

బహమనీ రాజ్యాలోల ఒక్కటిగా ఆవిర్భవించిన గోల్కొండ రాజ్యంలో బహమనీ రాజ్య పాలనా విధానం కొద్ది మార్పులతో యథాతథంగానే కొనసాగింది.

### కేంద్రపాలన :-

సమకాలీన రాజ్యాలన్నింటిలో వలె గోల్కొండలో కూడా నిరంకుశ రాచరిక వ్యవస్థ ఉండేది. దేవుని ప్రతినిధిగా ప్రకటించుకొన్న

సుల్తాన్ రాజ్యాధిపతి. అతడే సర్వాధికారి. శాసన కర్తగా, న్యాయాధికారిగా, సైనికాధికారిగా సర్వహక్కులు సుల్తానే చెలాయించేవాడు. సుల్తాన్ నిరంకుశుడు. శాసనాలను సుల్తానే రూపొందించి, ఫర్మానాలను జారీ చేసేవాడు. సుల్తానే ఉన్నతోద్యోగులను, రాయబారులను నియమించేవాడు. కుతుబ్‌షాహీ పాలకులు విద్యావంతులు. ఉన్నత సంస్కార వంతులు. ప్రజా క్షేమాన్ని గుర్తించి పాలించేవారు. తరచు రాజ్యంలో పర్యటించి ప్రజల కష్ట సుఖాలను విచారించేవారు. ప్రజలలో అధిక సంఖ్యాకులైన ఆంధ్రుల మత సంప్రదాయాలను, ఆచారవ్యవహారాలను, భాసా సాహిత్యాలను గౌరవించి ఆంధ్ర సుల్తానులుగా ప్రసిద్ధులయ్యారు. సుల్తానులు పారశీక భాషలో జారీ చేసే ఫర్మానాలు తెలుగులోకి అనువదించటానికి ప్రత్యేకంగా ఒక హిందూ ఉద్యోగి ఉండేవాడు. సుల్తానుకు సలహాలు ఇవ్వటానికి ఒక సలహా సంఘం ఉండేది. దీనిలో మంత్రులు, అమీరులు, మతాచార్యులు, ఉన్నతోద్యోగులు సభ్యులుగా ఉండేవారు. వీరిని సుల్తాన్ నియమించేవాడు. వీరు రాజధానిలోనే ఉంటూ తరచుగా సమావేశమై రజ్య వ్యవహారాలను చర్చించి విధాన నిర్ణయంలో సుల్తానుకు సహాయపడేవారు.

సిద్ధాంతరిత్యా రాజ్యాధికారాలు పూర్తిగా సుల్తానుకే చెందినా, ముఖ్య విషయాలలో అతడు మంత్రుల సలహాలను స్వీకరించేవాడు. వారిలో ముఖ్యుడైన 'పీష్వా' అన్ని ముఖ్య విషయాలలో సుల్తానుకు సలహాదారు. సుల్తాన్ తర్వాత ఇతడు ప్రధానాధికారి. పీష్వా క్రింద 'వజీర్లు' అనే 12 మంది మంత్రులుండేవారు. వీరికి జాగీర్లుండేవి. 'మీర్ జుమ్లా' ఆర్థిక శాఖా మంత్రి. ఇతడు రాజ్యానికి సంబంధించిన ఆదాయ వ్యయాలను తనిఖీ చేసేవాడు. ఇతనిది పీష్వా తరవాతి స్థానం ఈ పదవిలో ఉన్నవారు తరచూ పీష్వా కేంటే ఎక్కువ అధికారాలను చెలాయించేవారు. 'ఐనుల్ ముల్క్' యుద్ధ మంత్రి. 'మజుందార్' రాజ్యానికి సంబంధించిన ఆదాయ వ్యయ పట్టికలను తయారు చేస్తారు. 'నాజిర్' పరిపాలనా విషయాలను తనిఖీ చేసి కేంద్ర ప్రభుత్వానికి అందజేసే అధికారి. 'కొత్వాల్' రాజ్యంలోని శాంతి భద్రతలను సంరక్షించేవాడు. పీష్వా క్రింద 'దబీర్'లు అనే ఇద్దరు కార్యదర్శులు ఉండేవారు. ఫర్మానాలు తయారు చేయటం, అవి అమలు జరిగేటట్లు చూడటం వీరి విధి. వీరిలో ఒకరు తప్పనిసరిగా హిందువై ఉండేవారు. పారశీక భాషలో జారీ చేయబడిన ఫర్మానాలను తెలుగులోకి మార్చటం ఇతని విధి. 'ప్రహ్నవీసు' ఉత్తరాలు, ఫర్మానాలు మొదలైన వాటికి ముసాయిదాలను, వివరాలను తయారు చేసేవాడు. 'ముష్రిఫ్' రాజ్యాంగ మర్యాదలకు సంబంధించిన విషయాలు సక్రమంగా నిర్వహింపబడేటట్లు చూచే అధికారి.

## స్థానిక పాలన :-

పరిపాలనా సౌలభ్యం కోసం కుతుబ్‌సాహీలు తమ రాజ్యాన్ని 'తరఫ్'లు (రాష్ట్రాలు)గా, 'తరఫ్' ను 'సర్కార్లు' (జిల్లాలు)గా, 'సర్కారు' 'పరగణా'లు (తాలూకాలు) గా విభజించారు. పాలనలో చివరి విభాగం గ్రామం. గోల్కొండ రాజ్యంలో అతరఫ్‌లు, 38 సర్కార్లు, 517 పరగణాలుండేవి. రాష్ట్ర పాలకుడు 'తరఫ్‌దారు'. జిల్లా పాలకుడు 'ఫౌజుదారు'. పరగణా పాలకుడు 'తాహసిల్‌దారు'. కొన్ని సందర్భాలలో జిల్లా, తాలూకా అధికార్లు ఇద్దరినీ ఫౌజుదార్లు అని వ్యవహరించేవారు. వారికి సహాయకులుగా 'హవల్‌దార్లు' నియమింపబడేవారు. 'ఖతీల్' అనే స్థానిక ఉద్యోగి ఫర్మానాలను ప్రజలకు తెలియజేసి అవి అమలు జరిగేటట్లు చూచేవాడు. గోల్కొండ రాజ్యంలోని రేవు పట్టణాలు సమర్థులైన హవల్‌దార్ల ఆధీనంలో ఉండేవి. ప్రధాన రేవు అధికారిని 'షాబందర్' లనేవారు. రేవులలో సుంకాలను వసూలు చేయడం ఇతని విధి. ఆనాటి రెవెన్యూ పాలనలో 'మకద్దమ్' (గ్రామాధికారి), 'కుల్‌కర్ణి' (గ్రామకరణం), దేశముఖ్ (పరగణా గణకుడు) మొదలైన చిన్న ఉద్యోగులు ఉండేవారు. జస్తు వసూలుకు సర్కారు ప్రమాణంగా ఉండేది. శిస్తు వసూలు అధికారాన్ని వేలం పాటలో అమ్మేవారు.-ఈ అధికారాన్ని కొన్న వారిని 'ముస్తజీర్లు' అని పిలిచేవారు. వీరు సర్కార్ కుంద్రంలో నివసిస్తూ సర్కారును కొన్ని ప్రాంతాలుగా విభజించి తమకు ఇష్టమైన వారిని శిస్తు వసూలు చేసే బాధ్యత అప్పగించేవారు. ఈ విధంగా రైతుకు ప్రభుత్వానికి మధ్య మధ్యవర్తులు ఏర్పడటంతో రైతుపై పన్ను భారం అధికమైంది. ముస్తజీర్లలో అధిక సంక్యాకులు

హిందువులు. ఆఖరి కుతుబ్‌షాహీ పాలకులు ఈ కాంట్రాక్టు పద్ధతికి స్వస్తి చెప్పి ప్రభుత్వ ఉద్యోగులచే నిర్ణీత పద్ధతిలో శిస్తు వసూలు చేయించేవారు. దీనివల్ల రైతుల స్థితి మెరుగైంది. గ్రామపాలనా వ్యవహారాలలో పంచాయితీలకు కొంత ప్రాముఖ్యం ఉండేది. ప్రభుత్వ అధికారులైన పతకదారులూ, భూమిపై వంశపారం పర్యపు హక్కు కలిగిన మిరాశీదారులూ, గ్రామపు కౌలుదారులూ కలిసి గ్రామ వ్యవహారాలను చూచేందుకు ఒక కూటమిగా (గోత్సభ) ఏర్పడేవారు. గోల్కొండ రాజ్యంలోని గ్రామాలలో మిరీశీ హక్కులు కలిగిన 12 మంది ఆయగార్లు ఉండేవారు. వారు పటేలు (మునసబు), కుల్‌కర్ణి (కరణం), చౌద్రి (వర్తకుల పెద్ద), పోతేరాద్ (నాణేల మారకం దారు), దేశ పాడ్య (జిల్లా గణకుడు), సహని (మంగలి), పారిత్ (చాకలి), గురువు (పూజారి), సుతార్ (బఢ్రంగి), కుంభార్ (కుమ్మరి), వేశహార (ద్వారపాలకుడు), జోషి (జ్యోతిష్కుడు).

## న్యాయపాలన :-

బహమనీ కాలపు న్యాయ విధానాన్నే చాలా వరకు కుతుబ్‌షాహీలు అనుసరించినారు. న్యాయపాలనా వ్యవస్థను ఇబ్రహీం కుతుబ్‌సా కట్టుదిట్టం చేశాడు. తరవాతి సుల్తానులందరూ ఆ వ్యవస్థనే కొనసాగించారు. ఖురాన్, రజ ఫర్మానాలు, స్థానిక ఆచార వ్యవహారాలు ఆధారంగా కుతుబ్‌సాహీలు న్యాయ నిర్ణయం చేసేవారు. న్యాయవ్యవస్థలో సుల్తాన్ సర్వ స్వతంత్రుడు, సర్వోన్నతుడు అయిన న్యాయాధికారి. సుల్తాన్ తరవాత న్యాయ వ్యవస్థ పర్యవేక్షణాధికారి 'షరియత్ పంచ్'. ప్రతి పరగణాలో కాజీ, హవల్దార్, మష్లిస్, ఠాణేదారు న్యాయ వ్యవహారాలను నిర్వహించేవారు. వీరందరూ 'షరియత్ పంచ్'కి లోబడి పనిచేసేవారు. ముస్లిం న్యాయ సూత్రాలను పరిశీలించేందుకు, ప్రజలలో నైతిక విలువలను పెంపొందించేందుకు 'మహత్ సిబ్' లనే అధికారి ప్రత్యేకంగా నియమితుడయ్యేవాడు. కుతుబ్‌షాహీ పాలకులు హిందువుల సంప్రదాయక ధర్మ విషయాలలో జోక్యం చేసుకొనేవారు కాదు. ఆయా తగవుల స్వభావాన్ని బట్టి వాటిని స్థానిక పండితులకు గానీ, కుల సంఘాలకు గానీ అప్పగించేవారు. ప్రాచీన కాలం నుండి న్యాయపాలనలో ముఖ్య పాత్రను వహించిన పంచాయితీలు కూడా కుతుబ్‌షాహీల కాలంలో ఉండేవి. న్యాయ స్థానంలో ఇచ్చిన తీర్పులపై సుల్తానుకు అప్పీలు చేసుకొనేందుకు అవకాశం ఉండేది. వారంలో ఒక రోజు సుల్తాన్ న్యాయార్థులకు దర్శనమిచ్చి, న్యాయ నిర్ణయం చేసేవాడని టావెర్నియర్ వ్రాశాడు. మహమ్మద్ కులీ 'దాద్ మహల్', అబ్దుల్లా కుతుబ్‌షా 'ఆమన్ మహల్' అనే న్యాయస్థానాలను నిర్మించారు. కుతుబ్‌షాహీల కాలంలో శిక్షలు కఠినంగా ఉండేవి. విద్రోహులకు, తిరుగుబాట్లుకు పాల్పడిన వారికి మరణ శిక్ష విధింపబడేది. దొంగతనం చేసిన వారికి చేతులు నరికి వేసేవారు. కుతుబ్‌షాహీల పతనానంతరం ఈ న్యాయవ్యవస్థ విచ్ఛిన్నమై పోయింది. ఆంధ్రదేశంలో కుంఫిణీ వారి పాలన స్థిరీకరింపబడేటంత వరకు సివిల్, క్రిమినల్ న్యాయ వ్యవహారాలను పన్ను గుత్తదార్లే నిర్వహించేవారు.

## సైనిక పాలన :-

తమ రాజ్యానికి ఉత్తరాన అహ్మద్ నగర్, పశ్చిమంగా బీజపూర్, దక్షిణంగా విజయనగరం వంటి బలమైన రాజ్యాలు ఉండటం వల్ల కుతుబ్‌షాహీలు తొలి నుండి పటిష్టమైన సైన్యాన్ని రూపొందించటానికి శ్రద్ధ వహించారు. గోల్కొండ రాజ్యంలో సుల్తాన్ సర్వసైన్యాధిపతి. సుల్తానుకు సైనిక వ్యవహారాలలో సమకరించడానికి 'ఐనుల్ ముల్క్' అనే సైనిక అధికారి ఉండేవాడు. సైనికుల ఎంపిక, శిక్షణ, ఆయుధాల తయారీ, యుద్ధానికి సైన్యాన్ని సిద్ధం చేయటం వంటి పనులన్నీ అతని అజమాయిషీలో జరిగేవి. కుతుబ్ షాహీ సైన్యలో సిద్ధ సైన్యం, జాగీర్దార్ సైన్యం అను రెండు విభాగాలుండేవి. సిద్ధ సైన్యం సుల్తానుల పోషణలో ఉండేది. గోల్కొండ రాజ్యంలో సుమారు ఐదు లక్షల సైనిక బలాలుండేవి. సైన్యంలో ప్రధానంగా కాల్బలం, అశ్వికదళం, శతఘ్ని దళం ఉండేవి. కాల్బంలో తెలంగాణా ప్రాంత హిందువులు అధిక సంఖ్యలో ఉండేవారు. అశ్వికులలో అధిక భాగం పారశీకులు ఉండేవారు. శతఘ్ని దళంలో ఎక్కువగా ఐరోపా వారు ఉండేవారు. దళాలను నడిపే వారిని 'నాయక్ వారీలు' అనేవారు. సైనికులకు

అవసరమైన ఆయుధాలను, బటట్లను సుల్తానులు సమకూర్చేవారు. గోల్కొండ రాజ్య రక్షణలో దుర్గాలు కీలకమైన పాత్రను నిర్వహించేవి. గోల్కొండ రాజ&యంలో మొత్తం 66 దుర్గాలు ఉండేవి. అవి సైన్యాలతో, ఆయుధా గారాలతో, సర్వ సన్నద్ధంగా వుండేవి. గోల్కొండ, కొండవీడు, కొండపల్లి, ఓరుగల్లు వంటి దుర్గాలలో 12 వేల సాయుధ దళాలు సర్వ సన్నద్ధంగా వుండేవి.

**ఆదాయ వ్యయాలు :-**

గోల్కొండ ప్రభుత్వ ఆదాయం ఐదు కోట్ల హొన్నులనీ, అందులో సాలుకు 19 లక్షలు నికరంగా ఖజానాలో చేరేదని మెథోల్డ్ అను చరిత్రకారుడు పేర్కొన్నాడు. గోల్కొండ సుల్తానులు మొగలులకు చెల్లించిన యుద్ధ నష్ట పరిహారాలు, నజరానాలు, కప్పాలు గోల్కొండ రాజ్య సిరి సంపదలను తెల్పుతున్నాయి. వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం ప్రభుత్వ ప్రధాన ఆదాయ మార్గాలు. భూమి శిస్తు ద్వారా ప్రభుత్వానికి రెండు కోట్ల ఆదాయం వచ్చేది. రైతులపై పన్నుల భారం ఎక్కువ. భూమిశిస్తును వసూలు చేయటానికి కుతుబ్‌షాహీలు గుత్త పద్ధతిని అనుసరించేవారు. ఈ పద్ధతి వల్ల రైతుకు ప్రభుత్వానికి మధ్య జమీందార్లు, దేశ్‌ముఖ్‌లు, పాలెగార్లు అనే దళారీ వర్గం ఏర్పడింది. ఈ విధానం వల్ల రైతులు చాలా వరకు కౌలుదారులుగా మారిపోయారు. స్థానిక ఆచారాలను బట్టి గుత్తదారులు శిస్తును నగదు లేదా వస్తు రూపంలో వసూలు చేసేవారు. రైతులు పన్నులు చెల్లించ లేక గ్రామాలను వదలి పోయేవారు. దుర్భిక్ష పరి&స్థితుల వల్ల గ్రామాలు నిర్మానుష్యములయ్యేవి. అలాంటి పరిస్థితులలో సుల్తానులు శిస్తును రద్దు చేసి గ్రామస్తులను తిరిగి గ్రామాలకు రప్పించేవారని మంగళగిరి వద్ద లభించిన కుతుబ్‌షాహీల శాసనాల వల్ల తెలుస్తున్నది. కుతుబ్‌షాహీలు పరిశ్రమల మీద, వర్తక వాణిజ్యాల మీద సుంకాలు విధించేవారు. గోల్కొండ రాజ్యంలోని ప్రధాన రేవులలో సుత్తానులచే నియమింపబడిన హవల్దారులు ఎగుమతి, దిగుమతి సుంకాలను వసూలు చేసేవారు. ఈ కాలంలో ఉప్పు, రాత్నా, తమలపాకులు, పొగాకు వంటి వాటి ఉత్పత్తి ప్రభుత్వపు గుత్తగా ఉండేది.

కుతుబ్‌షాహీలు తమ విశేషమైన సంపదను వ్యవసాయాభివృద్ధికి, ప్రజాహిత కార్యక్రమాలకు, నగర నిర్మాణాలకు, సాహిత్య పోషణకు ఖర్చు చేసేవారు.

**2.15.2 సాంఘిక పరిస్థితులు :-**

గోల్కొండ రాజ్యంలో అధిక సంఖ్యాకులు హిందువుల. హిందువులు, ముస్లింలు సామరస్యంగా జీవించారు. హిందువులలో సాంప్రదాయబద్ధమైన వర్ణ వ్యవస్థ కొనసాగింది. కాని ముస్లింలు పాలకులైనందువల్ల వర్ణ వ్యవస్థ సుస్థిరతను కోల్పోయింది. సుల్తానులు పరమత సహనం పాటించినా కొందరు ముస్లిం అధికారులు మాత్రం నిరంకుశంగా, మత మౌఢ్యతతో ప్రవర్తించేవారు. ముస్లిం వేషధారణలో షేర్వాని, తుర్కీ టోపి ముఖ్యమైనవి. ముస్లిం స్త్రీలు 'పర్దా' ఆచారం పాటించేవారు. సుల్తానుల, ముఖ్య అధికారుల గృహాలు ఆడంబరంగా, విలాస జీవితానికి అనుగుణంగా ఉండేవి. వెండి, బంగారు పాత్రలు, గాజు గిన్నెలు, తివాచీలు, పట్టె మంచాలు నాటి సుఖజీవనానికి నిదర్శనాలు.

విద్యలలో, కళలలో, విజ్ఞానంలో నిష్ణాతులైన బ్రాహ్మణులకు ఆనాడు సమాజంలో గౌరవస్థానం ఉండేది. వారు గోల్కొండ కొలువులో ఉన్నతోద్యోగాలను నిర్వహించేవారు. వారిలో కొందరు పన్ను గుత్తదారులుగా ఉండేవారు. వారిలో కొందరు వ్యవసాయాన్ని కూడా చేసేవారు. క్షత్రియులు కొందరు సామంతులుగా, జాగీర్‌దారులుగా, మిరాశీదార్లుగా ఉండేవారు. కొందరు వ్యవసాయాన్ని కూడా చేపట్టారు. వైశ్యుల ప్రధాన వృత్తి వ్యాపారం. వారు దేశం నలుమూలలా తిరుగుతూ వస్త్రాలు, బంగారం, వజ్రాలు మొదలైన వాటిని కొనుగోలు చేసి విదేశీయులకు అమ్మేవారు. వారిలో కొందరు పన్ను గుత్తదారులుగా పనిచేసేవారు. వ్యవసాయాన్ని కూడా

నిర్వహించేవారు. శూద్రులు ప్రధానంగా వ్యవసాయం చేసేవారు. రాజుల కొలువులలో ఉన్నతోద్యోగాలను కూడా నిర్వహించేవారు. రెడ్డి, కమ్మ, వెలమ కులాలకు చెందిన వారు జాగీర్దారులుగా, మిరాశీదారులుగా, దేశ్ముఖ్లుగా, దేశ్ పాండేలుగా ఉండేవారు. శూద్రులలో వృత్తిని బట్టి అనేక కులాలు, ఉపకులాలు ఏర్పడినవి. కుల కట్టుబాట్లు అధికమైనవి. కుల కట్టుబాట్లను అనుసరించి వారిని కుల పెద్దలు శిక్షించేవారు. ఆనాడు అస్పృశ్యత పాటించబడింది. వీరు గ్రామాలకు వెలుపల నివసించేవారు. వీరు ఎక్కువగా చర్మకార వృత్తి అవలంబించేవారు.

### కుటుంబ వ్యవస్థ :-

గోల్కొండ సుల్తానుల కాలంలో కూడా పితృ స్వామిక కుటుంబ వ్యవస్థ అమలులో ఉండేది. కుటుంబానికి తండ్రి పెద్ద. సంఘంలో, కుటుంబంలో స్త్రీలకు సముచిత స్థానం ఉండేది. సాధారణంగా పురుషులు ఏకపత్నీ వ్రతం చేపట్టేవారు. బహు భార్యాత్వం అమలులో ఉంది. సంఘంలో వేశ్యా లోలత ఎక్కువగా ఉండేది. వేశ్యలకు సంఘంలో, ప్రభుత్వంలో మంచి ఆదరణ లభించేది. సంఘంలో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగేవి. బాల వితంతువుల పరిస్థితి దయనీయంగా ఉండేది. సతీసహగమనం అమలులో ఉండేది. గోల్కొండ సుల్తానులు ఈ దురాచారాన్ని రూపుమాపటానికి ఎంతో ప్రయత్న చేశారు.

### సంఘ సంస్కారం :-

గోల్కొండ రాజ్యంలో సూఫీ ఉద్యమం నైతిక శకి&త పెంపొందింపజేయడానికి తోడ్పడింది. సమాజంలోని భో లాలసతను, సాంఘిక అసమానతలను అదుపు చేయటానికి పాటు పడింది. దక్కన్లోని వివిధ సాంస్కృతిక ధోరణుల సమన్వయానికి తోడ్పడింది. ఈ కాలంలో సూఫీ మఠాలలో జరిగే మత సభలకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు హాజరయ్యేవారు. సుప్రసిద్ధ సూఫీ యోగి కబీరు భద్రాచల రామదాసుకు రామనామ మహాత్మ్యాన్ని బోధించాడనే నమ్మకం ప్రలోల& ఉండేది. ఈ కాలంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి తన కాలజ్ఞాన తత్వాల ద్వారా, గోవింద గేయాల ద్వారా మత సామరాస్యానికి పునాది వేసినాడు. ఇతడు తన బోధనల ద్వారా వేదాంతాన్న యోగతత్వాన్ని ప్రచారం చేసి గుణ కర్మలను బట్టి ఎవరైన తత్వ విద్యను సంపాదించవచ్చునని చెప్పి అస్పృశ్యతా నివారణకు కృషి ఏశాడు. కడప జిల్లాలోని కందిమల్లయ పల్లెలో ఉన్న బ్రహ్మంగారి సమాధి దగ్గర ఉన్న బ్రహ్మంగారి మఠం నేటికి పలువురుని ఆకర్షిస్తున్నది.

### 2.15.3 ఆర్థిక పరిస్థితులు :-

గోల్కొండ రాజ్యము ప్రకృతి ప్రసాదించిన వనరులతో సుభిక్షమైనది. వ్యవసాయం, పరిశ్రమలు, వాణిజ్యం ప్రజల ప్రధాన ఆదాయ మార్గాలు.

### వ్యవసాయము :-

సారవంతమైన తీర భూములతో కూడిన గోల్కొండ రాజ్యంలో ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. గోల్కొండ సుల్తానులు, వారి అధికారులు చెరువులు, కాలువలు, బావులు త్రవ్వించి నీటి పారుదల వసతులు కల్పించి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడినారు. నీటి వనరుల మరమ్మత్తు చేయటానికి, ఆయకట్టు భూములకు నీరు పెట్టడానికి వడ్డెరలను నియమించి వారిని మేరలు ఏర్పాటు చేసేవారు. వ్యవసాయం పట్ల కుతుబ్షాహీలు కనపర్చిన శ్రద్ధ వల్ల ఆనాడు ఎక్కువ భూములు సాగులోకి వచ్చాయి. రైతులు, వరి,

జొన్న, రాగి, పప్పు దినుసులు, ప్రత్తి, పొగాకు వంటి పంటలను పండించేవారు. నాటికి పోర్చుగీసువారు భారతదేశంలో పొగాకును ప్రవేశపెట్టారు. ప్రత్తి, పొగాకు వల్ల ప్రభుత్వ ఖజానాకు ఆదాయం బాగా లభించేది. గోల్కొండ రాజ్యంలో చాలా ప్రాంతాలలో ఒకే పంట పండినను రెండు లేక మూడు పంటలు పండే భూములు కూడా కలవని, గ్రామాలలో వస్తువులన్నీ చాలా చౌకగా లభించేవని బ్రిటీష్ కంపెనీ ఉద్యోగి మెత్‌వోల్డు తెలియజేసాడు. ఈ రాజ్యంలో ధాన్యము, బియ్యం, పశువులు, గొర్రెలు, కోళ్ళు ఇతర జీవిత అవసర వస్తువులన్నియు సమృద్ధిగా కలవని ఫ్రెంచి యాత్రికుడు టావెర్నియర్ పేర్కొన్నాడు.

## పరిశ్రమలు :-

ఆనాటి కొన్ని యూరప్ దేశాల కన్నా గోల్కొండ రాజ్యం పారిశ్రామికంగా చాలా పురోగమించింది. 17వ శతాబ్దంలో గోల్కొండ రాజ్యాన్ని సందర్శించిన కొందరు పాశ్చాత్య యాత్రికులు గోల్కొండ రాజ్యాన్ని రెండు ఈజిప్టుగా వర్ణించారు. సుందర నిర్మాణాలతో కూడిన గోల్కొండ, హైదరాబాద్ నగరాలను యూరప్‌లోని ఆర్లియన్స్‌తో పోల్చారు. గోల్కొండ రాజ్యంలో చేనేత ప్రధాన పరిశ్రమ. తీరాంధ్ర దేశంలో పండే శ్రేష్ఠమైన ప్రత్తి వల్ల, నిపుణులైన పనివారి వల్ల చేనేత పరిశ్రమ ఎంతో అభివృద్ధి చెంది తూర్పు తీర దీవులకు, యూరప్ దేశాలకు వస్త్రాలను ఎగుమతి చేసే స్థాయికి చేరింది. దీని వల్ల తూర్పు కోస్తా వెంబడి ఉండే యూరోపియన్ వర్తక స్థావరాలకు దగ్గరగా నేత పనివారి నివాసాలు వెలసినవి. విశాఖపట్టణం ప్రాంతంలో తయారయ్యే డోరియాలకు, మల్లు సెల్లాలకు, తూర్పు గోదావరి ప్రాంతంలో తయారయ్యే తెల్లబట్టలకు, బందరు కలంకారీ వస్త్రాలకు, నెల్లూరు రుమాళ్ళకు, ఏలూరు తివాచీలకు యూరప్ మార్కెట్లలో మంచి గిరాకీ ఉండేవి. రాజమండ్రి నుండి భద్రాచలం వరకు ఉన్న గోదావరి తీరంలో లభ్యమయ్యే శ్రేష్టమైన కలప ఓడల నిర్మాణానికి మిక్కిలి అనువుగా ఉండేది. నరసాపురంలో ఓడల నిర్మాణానికి అవసరమైన ఇనుప పనిముట్లను, సామానులను తయారు చేసే నిపుణులైన కార్మికులుండేవారు. ఇచట నిర్మించబడిన పెద్ద ఓడలు ఎర్ర సముద్రంలోని మోచా, హిందూ మహాసముద్రంలోని జావా, సుమిత్రా దీవులకు ప్రయాణించేవి. గోల్కొండ రాజ్యంలో మేలి రకం ఇనుము, ఉక్కు తయారయ్యేవి. వీటితో కత్తులు, బాకులు మొదలైన యుద్ధ పరికరాలు తయారయ్యేవి. ప్రపంచ ప్రసిద్ధమైన డమాస్కస్ కత్తుల తయారీలో గోల్కొండ ఉక్కు ఉపయోగించబడింది. నిర్మల్, ఇందూరు ఆయుధ పరిశ్రమకు కేంద్రాలుగా ఉండేవి. తుపాకీ మందు తయారీలో ఉపయోగించే సూరేకారం మచిలీపట్నం, నర్సాపురం, పులికాట్ మొదలైన ప్రాంతాలలో లభించేవి. అనాదిగా ఆంధ్రదేశం వజ్ర పరిశ్రమకు పేరు పొందినది. గోల్కొండ వజ్రాలు ప్రపంచ ప్రఖ్యాతిని ఆర్జించాయి. గుంటూరు జిల్లాలోని కొల్లూరు, కృష్ణాజిల్లా పరిటాల, అనంతపురం జిల్లా వజ్ర కరూరు వజ్రాల గనులకు ప్రసిద్ధి చెందినవి. ఈ గనులను ప్రభుత్వం కైలుకు ఇచ్చేది. కొల్లూరు గనిని మూడు లక్షల ఫణాలకు కైలుకు ఇచ్చినట్లు అందులో 30 వేల మంది పని చేస్తున్నట్లు మెథోల్డ్ అనే చరిత్రకారుడు వ్రాశాడు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన కోహినూర్ వజ్రం కొల్లూరు గనిలోనే లభించింది.

## వర్తక వాణిజ్యాలు :-

వ్యవసాయాభివృద్ధి, పరిశ్రమల ప్రగతి దేశీయ, విదేశీయ వాణిజ్యానికి దోహదం చేసినాయి. అనేక రేవు పట్టణాలు సంపదతో తులతూగేవి. మచిలీ పట్నం విదేశీ వాణిజ్యానికి కేంద్రంగా ఉండేది. టర్కీ, అరేబియా, సింహళం, మలయా మొదలైన దేశాలతోనే గాక ఐరోపా ఖండంతో కూడా వాణిజ్యం సాగేది. గోల్కొండ సుల్తానులు దేశంలోని దొంగలను, దారిదోపిడి గాళ్లను అదుపులో పెట్టి ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి సరకుల రావాణా నిరాటంకంగా సాగేటట్లు చేశారు. నాటి ఎగుమతులలో ప్రధానంగా ధాన్యం, వస్త్రాలు, వజ్రాలు, ఉక్కు, ఇనుము సామగ్రి ఉండేవి. దిగుమతులలో పింగాణి, గాజు, పట్టు, అగరుచెక్క, తగరం, రక్త చందనం వంటివి ఉండేవి. నరసాపురం, మచిలీపట్నం, నిజాంపట్నం, పులికాట్, చెన్నపట్టణాలు నాటి ప్రధాన రేవు పట్టణాలు.

కుతుబ్‌షాహీల కాలంలో ఆంధ్రదేశం సిరిసంపదలతో తులతూగింది. అయితే ఈ సంపద కేవలం ఉన్నత వర్గాలకు, అధికారులకు మాత్రం పరిమితమైంది. సామాన్య ప్రజల జీవనం కష్టాలలోనే గడిచేది. ప్రజలపై పన్నుల భారము క్కువ. పన్నులు చెల్లించని వారిని తీవ్రముగా శిక్షించెడివారు. ఎంతగా పంటలు పండినా, దేశములో సంపద ఎంతగా వున్నా, రాజ్యములోని రైతు పరిస్థితి భారద దేశ చరిత్రలో మిగిలిన కాలములలో వలె అత&యంత హీనస్థితిలో నుండెను. సైనికుల దారుణ హింసలకు వీరు గురి అయ్యెడివారు. రైతులను పీల్చి సంపాదించిన సంపదతో ఈ ప్రభువుల భవంతులు మెరిసిపోతున్నాయని సమకాలిక ఆంగ్ల ఉదో&యగి పెల్సార్ట్ పేర్కొన్నాడు.

కుతులబ్‌షాహీలు వ్యాపారమునకు అనుగుణంగా దేశంలోని ముఖ్య నగరాలను కలుపుతూ రహదార్లను నిర్మించిరి. హైదరాబాద్ నుండి కొల్లూరుకు, విజయవాడ - చెన్నపట్నం, మచిలీపట్నం -పులికాట్ మొదలగు నగరాలకు రహదార్లను నిర్మించారు. నాడు ఎగుమతి దిగుమతులపై 3 1/4 శాతం సుంకము విధించారు. నాటి బంగారు నాణెమును 'హోన్ను' అని పిలిచెడివారు.

## 2.15.4 మత పరిస్థితులు :-

కుతుబ్‌షాహీలు షియా మతస్థులు. వీరు తమ రాజ్యంలోని అధిక సంఖ్యాకులైన హిందువుల మత విశ్వాసాలనూ, సంప్రదాయాలనూ, ఆచార వ్యవహారాలను గౌరవించేవారు. వీరు దేవాలయాలకు, బ్రాహ్మణులకు ఉదారంగా భూములను దానం చేసేవారు. ప్రభుత్వోద్యోగుల నియామకంలో ప్రతిబను, అర్హతను బట్టి అన్ని మతాల వారికి ఉద్యోగాలిచ్చారు. గోల్కొండ రాజ్యంలో అధిక సంఖ్యాకులు హిందువులు. వీరిలో స్మార్త, శైవ, వైష్ణవ భేదాలు ప్రబలంగా ఉండేవి. ఆయా శాఖలకు చెందిన వారు పరస్పర విమర్శలకు పూనుకొనేవారు. వీరిలో శైవులు శివుని, వైష్ణవులు విష్ణువుని, స్మార్తులు శివకేశవులను పూజించేవారు. హిందూ మతంలోని భిన్న సాంప్రదాయాల మధ్య సమన్వయమును సాధించడానికి ఏర్పడిన మతం స్మార్త మతం. ఆనాటి ఆరాధ్య దైవము శ్రీరామ చంద్రుడు. తిరుపతి, అహోబిలం ఆనాటి ప్రసిద్ధి క్షేత్రాలు. ఈ కాలం నాటికి జైన, బౌద్ధ మతాలు పూర్తిగా ప్రజాదరణను కోల్పోయాయి. జైనులు చాలా తక్కువ సంఖ్యలో ఉండేవారు. కొలనుపాక వారి ప్రధాన కేంద్రం. ఈ కాలంలో క్రైస్తవ మతం ఆంధ్రదేశంలో ప్రవేశించింది. 1670లో గోవా క్రైస్తవుల కోసం మచిలీపట్నంలో ఒక చర్చి నిర్మించబడినట్లు తెలుస్తున్నది.

బహమనీల కాలంలో చాలా వరకు తెలంగాణాకు మాత్రమే పరిమితమైన ముస్లిం జనాభా కుతుబ్‌షాహీల కాలంలో ఆంధ్రదేశం అంతటా విస్తరించింది. పర్షియా, మధ్య ఆసియా ప్రాంతాల నుండి ఉద్యోగార్థం, వ్యాపార నిమిత్తం వచ్చిన ముస్లింలు అనేక మంది గోల్కొండలో స్థిరపడినారు. వీరిలో షియా, సున్నీ తెగల వారున్నారు. కుతుబ్‌షాహీలు ప్రదర్శించిన మత సహనం, విశాల దృక్పథం ప్రజలలో మతసామరస్యాన్ని, పరస్పర అవగాహనను పెంపొందించి హిందూ ముస్లిం సంస్కృతీ సమ్మేళనానికి దారి తీసింది. పండుగలు, ఉత్సవాలు, వివాహం మొదలైన సాంఘికాచారాలలో హిందూ ముస్లిం ఆచారాల పరస్పర సంక్రమణం స్పష్టంగా గోచరిస్తున్నది. కులీ కుతుబ్‌షా 14 పండుగలను జాతీయ పర్వ దినాలుగా గుర్తించినాడు. హిందువుల పండుగల్లో సుల్తానులు పాల్గొనేవారు. కులీ రాచ నగరులో వసంతోత్సవమును ఏర్పాటు చేసి, స్వయంగా పాల్గొనేవాడు. ఈ కాలంలో హిందువుల పండుగలలోని కొన్ని వేడుకలు ముస్లింల పండుగలలోకి ప్రవేశించాయి. ముస్లింల పండుగలలో హిందువుల కూడా పాల్గొనేవారు. ముస్లింల దర్గాలకు హిందువుల కూడా పోయేవారు. తిరుపతి కొండకు ముస్లింలు కూడా పోయేవారని అలివేలు మంగను బీబీ నాంచారమ్మ అని పిలిచేవారని సమకాలీన సాహిత్యం వల్ల తెలుస్తున్నది. హిందువుల వివాహ వేడుకలూ, ఆచారాలూ ఎన్నో ముస్లిం వివాహాలలో ప్రవేశించాయి.

ఆనాటిముస్లిం నిర్మాణాలలో హిందూ వాస్తు లక్షణాలు స్పష్టంగా గోచరిస్తుంది. పూనమల్లి మసీదు శాసనంలో ఇలా

వుంది. 'ఈ మసీదును అందరూ కాపాడాలి. అలా చేసిన వారికి షోడశ దానాలు చేసినంత పుణ్యము. నష్టము కలిగించిన వారికి కాశీలో గోవును చంపినంత పాపము'. ముస్లిం కట్టడాల్లో పూర్ణ కుంభము, లతా పద్మాలు, హంసలు, ఏనుగులు వంటి హిందూ శిల్ప సంప్రదాయాలు ప్రవేశించినవి.

గోల్కొండ రాజ్యంలో అన్ని మతాల వారు వారి వారి మతాలను స్వేచ్ఛగా అనుసరించెడివారు. గోల్కొండ సుల్తానులు హిందువులను ఉన్నత పదవుల్లో నియమించి గౌరవించారు. అబుల్‌హసన్ తానీషా మంత్రులైన అక్కన్న, మాదన్నలే అందుకు దృష్టాంతాలు. మత మార్పిడిలను సుల్తానులు ప్రోత్సహించలేదు. కాని హిందువులలో సనాతనంగా వస్తున్న మత సాంప్రదాయాలు యథాతథముగా కొనసాగినవి. మతం పేరుతో ప్రజలను మోసగించుచుండిడి వారని వేమన పద్యముల వలన తెలియుచున్నది. మతం పేరుతో నాటి బ్రాహ్మణ పురోహితులు స్త్రీలను మోసం చేసిడివారని సమకాలిక ఫ్రెంచి యాత్రికుడు బెర్నియర్ పేర్కొన్నాడు. పూరీలో జగన్నాధ రథ చక్రాల క్రింద అమాయక ప్రజలు ఆత్మార్పణం చేసుకొనెడివారని, పూజారులు వీటిని ప్రోత్సహిస్తున్నారని బెర్నియర్ పేర్కొన్నాడు.

### 2.15.5 భాషా, సాహిత్యాలకు చేసిన సేవ :-

గోల్కొండ సుల్తానులు స్వయంగా కవులు, పండితులు. కవి, పండిత పోషకులు, వీరి కాలంలో పారశీక, ఉర్దూ, తెలుగు భాషా సాహిత్యాలు ఆదరింపబడినవి. రాజాజ్ఞలను పారశీక భాషో జారీ చేసినా వాటి తెలుగు అనువాదాలు కూడా తయారు చేయించేవారు. ఇబ్రహీం కుతుబ్‌షాకు తెలుగు భాషా సాహిత్యాలలో మంచి పరిచయం ఉన్నది. ఇతడు అనేక మంది తెలుగు కవులను పోషించి, వారి చేత 'మల్కిభరాముడు' గా పేరు పొందాడు. మహమ్మద్ కులీ కుతుబ్‌షా కూడా తెలుగులో చక్కని పరిచయం ఉన్నవాడు. ఇతని మాతృ భాష తెలుగేమో అన్నంతగా దక్కనీ ఉర్దూలో కవితలు అల్లుతూ అనేక తెలుగు పదాలను ఉపయోగించాడు.

### ఉర్దూ భాషా వికాసము :-

ఉర్దూ భాషా చరిత్రలో కుతుబ్‌షాహీల కాలానికి ఒక ప్రత్యేకత ఉంది. ఉర్దూ భాషకు పుట్టినిల్లు ఉత్తర భారతదేశం అయినప్పటికీ దక్కన్ ప్రాంతంలోనే అభివృద్ధి పొందినది. దక్కన్‌ను పాలించిన ఆదిల్‌షాహీలు, కుతుబ్‌షాహీలు ఉర్దూ భాషా వికాసానికి ఎనలేని సేవ చేశారు. దక్కన్ ప్రాంతంలోని ఉర్దూ దక్కనీ ఉర్దూగా పేరు పొందినది.

ఇబ్రహీం కుతుబ్‌షా కాలంలో పెక్కు మంది ఉర్దూ కవులుండేవారు. వారిలో ఫెరోజ్ 'తేసల్‌నామా' లను కావ్యాన్ని, ఆలీపుర్సీ అనే కవి ఉర్దూలో 'సనబ్‌నామా కుతుబ్‌షాహీ' అనే గ్రంథాన్ని రచించారు. మహమ్మద్ కులీ కుతుబ్‌సా కాలంలో ఉర్దూ సాహిత్యం ఉచ్ఛ స్థితికి చేరుకున్నది. మహమ్మద్ కులీ స్వయంగా గొప్ప కవి. ఇతడు 'మాని' అనే కలం పేరుతో ఉర్దూ, పారశీక భాసలలో అనేక కవితలను రచించాడు. ఇతని ఆస్థానంలోని వజీహి అనే కవి 'కుతుబ్-ఎ-ముస్తరి', 'లైలా మజ్నూ' అనే కావ్యాలను రచించాడు. ఉర్దూ భాషకు సుల్తాన్ కులీ 'భాసర్' వంటి వాడని షేర్వానీ అభిప్రాయం. అబ్దుల్లా కుతుబ్‌సా స్వయంఆ గొప్పకవి, ఇతని ఆస్థానంలోని సుప్రసిద్ధ ఉర్దూ కవులైన గవాసీ 'తూత్‌నామా' అనే గ్రంథాన్ని, ఇబ్నె నిషాతి' 'ఫూల్ బన్' అనే గ్రంథాన్ని రచించారు. ఇందులో 'తూత్ నామా' సంస్కృత శుక సప్తశతికి ఉర్దూ అనువాదం. ఈ కాలంలో వెలువడిన కావ్యాల్లో 'ఫూల్ బన్' విశిష్టమైనది. అబుల్ హసన్ ఉర్దూ, పారశీక భాషలలో గొపప కవి. ఇతని ఆస్థానంలోని ఉర్దూ కవులలో షాకులీఖాన్, గులాం ఆలీ ముఖ్యులు. జాయేసే రచయైన పద్మావతీ కావ్యాన్ని గులాం ఆలీ ఉర్దూ భాషలోకి అనువదించాడు. ఈ కాలంలో పారశీక భాషకు

కూడా మంచి ఆదరణ లభించింది. ఈ కాలంలో వెలువడిన పారశీక సాహిత్యంలో ఖుర్షా వ్రాసిన 'తారీఖ్ ఎల్చి నిజాంషా', అలీచిన్ తైపూర్ రచించిన 'హద్దై ఖుల్ సలాతిన్' అనే గ్రంథాలు ప్రధానమైనవి.

## తెలుగు సాహిత్యం :-

కుతుబ్ షాహీ సుల్తాన్‌లు తెలుగు కవులను, పండితులను ఆదరించి, వారికి భూములను దానం చేసి ఆంధ్ర సుల్తానులుగా పేరు గాంచారు. 'మల్కి భరాం' గా పేరు పొందిన ఇబ్రహీం కుతుబ్‌షా ఉర్దూ ముషైరాల వలె తెలుగు ముషైరాలను ఏర్పాటు చేసి కవులను, పండితులను సత్కరించేవాడు. 'నిరంకుశోపాఖ్యానము', 'సుగ్రీవ విజయం', 'జనార్ధనాష్టకము' లను రచించిన కందుకూరి రుద్ర కవికి ఇబ్రహీం కుతుబ్‌సా నెల్లూరు జిల్లాలోని చింతల పాలెం గ్రామాన్ని దానం చేశాడు. అద్దంకి 'గంగాధర కవి' 'తపతీ సంవరణోపాఖ్యానం' అనే గ్రంథాన్ని ఇబ్రహీం కుతుబ్‌షాకు అంకితం ఇచ్చాడు. ఇబ్రహీ కుతుబ్‌షా సర్దారులలో ఒకడైన అమీర్‌ఖాన్ 'యయాతి చరిత్ర'ను రచించిన పొన్నెగంటి తెలగన్నను ఆదరించాడు. యయాతి చరిత్ర తెలుగులో మొదటి అచ్చ తెనుగు కావ్యం. మహమ్మద్ కుతుబ్‌షా కాలానికి చెందిన సారంగు తమ్మయ 'వైజయంతీ విలాసం' అనే శృంగార కావ్యాన్ని రచించాడు. మహమ్మద్ షా రాజ్యంలోని జాగీర్దారైన మల్లారెడ్డి 'శివధర్మోత్తరం', 'పద్మ పురాణం', 'షట్చక్రవర్తి చరిత్ర' అను గ్రంథాలు వ్రాసాడు. 'దశరథ రాజనందన చరిత్ర' రచించిన మరిగంటి సింగనార్యుడు, 'రాజనీతి రత్నాకరం' వ్రాసిన నేబతి కృష్ణయా మాత్యుడు ఈ కాలపు సుప్రసిద్ధ కవులు. పద కవితా పితామహుడైన క్షేత్రయ్య అబ్దుల్లా కుతుబ్‌షా చే సత్కరింపబడినాడు. భద్రాచల రామదాసుగా ప్రసిద్ధి చెందిన కంచర్ల గోపన్న రచించిన 'దాశరథీ శతకం', భద్రాద్రి రామదాసు కీర్తనలు నేటికీ తెలుగువారికి సుపరిచితములు. ఈ కాలంలో తెలుగుపై పారశీక, ఉర్దూ భాషల ప్రభావం అధికమైంది. పాలవేకరి కదిరీపతి రచించిన 'శుక సప్తతి'లో పారశీక, ఉర్దూ పదాలేగాక వాక్యాలు కూడా సందరోభచితంగా వాడబడినవి.

## 2.15.6 వాస్తు, లలిత కళలకు చేసిన సేవ :-

గోల్కొండ కుతుబ్‌షాహీలు గొప్ప భవణ నిర్మాతలు. మహమ్మద్ కులీ కుతుబ్‌షా హైదరాబాద్ నగరాన్ని నిర్మించినాడు. ఇచట గల చార్మినార్, చార్ కమాన్, జామా మసీదు, దారుల్ షిఫా, దాద్ మహల్ వంటి నిర్మాణాలు నాటి వాస్తు నిర్మాణ రీతిని, కళా సౌందర్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ కట్టడాలలో పర్షియా, పఠాను, హిందూ వాస్తు నిర్మాణ శైలులలోని విశిష్ట లక్షణాలు మిళితమైనవి. గోల్కొండ, హైదరాబాద్‌లలో కుతుబ్‌షాహీలు నిర్మించిన రాజ ప్రాసాదాలు, ప్రభుత్వ కార్యాలయాలు చాలా వరకు శిథిలమైనవి. అబ్దుల్లా కుతుబ్‌సా తన తల్లి పేర హయత్‌నగర్‌ను నిర్మించి, అందులో ఒక రాజ ప్రాసాదాన్ని నిర్మించాడు. ఈ రాజ ప్రాసాదం ఫ్రెంచి రాజ ప్రాసాదమంత మనోహరంగా ఉండేదని టవర్నియర్ వ్రాశాడు. కుతుబ్ షాహీలకు శాశ్వత కీర్తి తెచ్చినది హైదరాబాద్ నగర నిర్మాణం. నగరంలోను, నగరం చుట్టు ప్రక్కల ఉన్న ఉద్యానవనాలు, పండ్ల తోటల వల్ల హైదరాబాద్‌కు 'బాగ్ నగరం' (ఉద్యానవనం) అనే పేరు వచ్చిందని థెమనట్ పేర్కొన్నాడు. 'బాగ్ నగరం' భాగ్య నగరమైందని కొందరు చరిత్రకారుల అభిప్రాయం. మహమ్మద్ కులీ కుతుబ్‌సా తన ప్రియురాలు 'భాగమతి' అనే హిందూ నాట్యకత్తె పేరు మీద భాగ్య నగరాన్ని నిర్మించాడని సంప్రదాయం. హైదరాబాద్‌లోని చార్మినార్, చార్ కమాన్, మక్కా మసీదులు కుతుబ్‌షాహీలు వాస్తుకళకు సుందరమైన ప్రతీకలు. ఈ కాలంలో హిందూ దేవాలయ నిర్మాణాలు ఎక్కువగా జరగలేదు. అబుల్ హసన్ కొలువులో ఉన్నత పదవులను అలంకరించిన అక్కన్న, మాదన్నలు కొన్ని జీర్ణ దేవాలయాలను పునర్నిర్మించారు. భద్రాచలం దేవాలయాన్ని అక్కన్న, మాదన్నల మేనల్లుడు కంచర్ల గోపన్న పునర్నిర్మించాడు.

## చిత్ర లేఖనం :-

కుతుబ్‌షాహీల చిత్ర లేఖనంలో హిందూ పారశీక పద్దతుల సమ్మేళనంతో బాటు పాశ్చాత్య సంప్రదాయ ప్రభావం కూడా కన్పిస్తున్నది. దీనినే 'దక్కనీ చిత్ర కళ' అని అంటారు. ఈ కాలంలో గ్రంధాలను సూక్ష్మ చిత్రాలలో అంకరించే పద్ధతి కూడా దక్షిణ దేశంలో ప్రారంభమైంది. 'తారిఖ్ హుస్సేన్‌షా పాద్ షాహీ దక్కన్' అనే గ్రంథంలో 14 సూక్ష్మ చిత్రాలున్నాయి. ఈ గ్రంథంలో రాక్షస - తంగడి యుద్ధ విశేషాలు, సుల్తానుల దర్బారు జీవితం, గ్రామీణ సౌదర్యం చక్కగా చిత్రీకరించబడింది. ఇవి దక్కనీ శైలికి ప్రతీకలని షేర్వాణి అంటాడు. బందర్ కలంకారీ అద్దకం కూడా చక్కని చిత్రకళకు నిదర్శనం. గోల్కొండ ఆస్థానంలోని 'మీర్ హాషీం' అనే చిత్రకారుని చిత్రకళా ప్రావీణ్యమును మెచ్చుకొని మొగల్ పాదుషా అతనిని తన ఆస్థానానికి రప్పించుకొన్నాడు. ఇతడే దక్కనీ శైలికి సృష్టికర్త. ఈ శైలి అబ్దుల్లా, తానీషాల కాలంలో ఎంతో వృద్ధి పొందినది. అబ్దుల్లా కాలంనాటి ఊరేగింపు చిత్రంలో అక్కన్న మాదన్నల ముఖాకృతులు ఎంతో సహజంగా ఉన్నాయి. ఈ చిత్రంలో అజంతా చిత్ర ఛాయలున్నాయని విమర్శకుల అభిప్రాయం. తానీషా కాలంలో ఆర్ధ ముఖాకృతితో చిత్రించిన సుల్తానుల చిత్ర పటాలు ఇటీవల బయల్పడినవి.

## సంగీత నృత్య కళలు :-

గోల్కొండ సుల్తానుల కాలంలో సంగీత, నృత్య కళలకు గొప్ప ఆదరణ లభించింది. సుల్తానుల దర్బారులోను, సామంతుల ఆస్థానాలలో తరచూ సంగీత కచేరీలు, నృత్య ప్రదర్శనలు జరిగేవి. దండలాస్యం, పేరిణి నృత్యం, కుండలీ నృత్యము, భాండికము, చర్చరి మొదలైన నాట్య విశేషాలు నాడు ప్రయోగంలో ఉండేవి. త్రిపుట, జంపె, ఏక మొదలైన తాళాలు, భైరవి, మాళవి, హిందోళ, దేవ గాంధారి, కన్నడ మొదలైన రాగాలు, కిన్నెర, తంబుర, వీణ, మృదంగం, వీరణం, పిల్లనగ్రోవి మొదలైన వాద్య విశేసాలు ప్రచారంలో ఉండేవి. కుతుబ్‌షాహీల కాలంలో కూచిపూడి భాగవత నాట్య సం-పదాయానికి విశేష ఆదరణ లభించింది. సిద్దేంద్రయోగి ద్వారా ప్రయుక్తమైన ఈ నాట్య కళను, కూచిపూడి భాగవతులు నేటికీ దేశం నలుమూలలా ప్రదర్శిస్తూనే ఉన్నారు. కూచిపూడి నాట్య సంప్రదాయంలో ప్రదర్శింపబడే 'ఉషా పరిణయం', 'భామా కలాపం' లకు నేటికీ బహుళ ప్రజాదరణ ఉన్నది. ఈ నాట్య కళను మెచ్చి గోల్కొండ సుల్తానైన అబుల్ హసన్ కూచిపూడి భాగవతులను కూచిపూడి గ్రామాన్ని అగ్రహారంగా ఇచ్చాడు.

## 2.16 ఆంధ్రదేశంలో మొగలుల ప్రత్యక్ష పాలన (1687-1724) :-

1687లో ఔరంగజేబ్ గోల్కొండ రాజ్యాన్ని జయించి మొగల్ సామ్రాజ్యంలో విలీనం చేసినాడు. నాటి నుండి ఆంధ్ర దేశం మొగల్ సామ్రాజ్యంలో అంతర్భాగమై 37 సం॥లు మొగలుల ప్రత్యక్ష పాలనలో ఉన్నది. గోల్కొండ విజయం తరువాత ఔరంగజేబ్ సుమారు 20 సంవత్సరాలు జీవించి 1707లో మరణించినాడు. ఔరంగజేబ్ మరణం నాటికి దక్కను ఆరు సుభాగాలుగా విభక్తమై ఉన్నది. అవి: ఖాందేష్, బీరార్, బీదర్, బీజపూర్, హైదరాబాద్, ఔరంగాబాద్. ఈ సుభాలకు చాల వరకు సైనికోద్యోగులే పాలకులుగా ఉన్నారు. హైదరాబాద్, బీజపూర్ సుభాలు మాత్రం కొంతకాలం రాకుమారుడైన కాంబక్ష్ పాలనలో ఉన్నవి.

ఔరంగజేబ్ మరణానంతరం అధికారంలోకి వచ్చిన మొగల్ చక్రవర్తులు అసమర్థులు. 1708-1712 సంవత్సరాల మధ్య కాలంలో దక్కన్‌లో అరాచకం ప్రభలింది. ఈ పరిస్థితులలో 1713 లో ఫరూక్ సియార్ మొగల్ చక్రవర్తి అయినాడు. ఇతడు మీర్ ఖమ్రుద్దీన్ ఖాన్ "నిజాం ఉల్ ముల్క్" అను బిరుదుతో దక్కన్ రాజ ప్రతినిధిగా పంపినాడు. కాని పరిస్థితుల ప్రభావం వలన 1717లో ఇతనిని తిరిగి ఢిల్లీకి రప్పించినారు. 1719లో ఫరూక్ సియార్ మరణించాడు. ఆ తరువాత ఢిల్లీ రాజకీయాలతో విసుగు చెంది నిజాం ఉల్ ముల్క్ దక్కన్‌కు తిరిగి రావడానికి నిర్ణయించాడు. 1724లో తన ప్రత్యర్థి అయిన ముబారిక్ ఖాన్‌తో పోరాడి

విజయం సాధించాడు. ఈ విజయం తరువాత నిజాంఉల్ ముల్క్ హైదరాబాద్‌ను తన రాజధానిగా చేసుకొని "ఆసఫ్‌జా" బిరుదుతో దక్కన్ పాలకునిగా ఉండటానికి మొగల్ చక్రవర్తి మహమ్మద్ షా నుండి అనుమతి పొందాడు. నాటి నుండి దక్కన్‌లో ఆసఫ్ జాహీల పాలన ప్రారంభమయినది.

## 2.17 సారాంశము :-

కుతుబ్ షాహీలకు ఆంధ్రదేశ చరిత్రలో ఒక విశిష్టమైన స్థానం ఉన్నది. ఆంధ్ర ప్రాంతాలను జయించి సమైక్యం చేసి ఆర్థిక సాంస్కృతికాభివృద్ధికి కృషి చేసినారు. ఆంధ్ర సంస్కృతిని పోషించి తెలుగు ప్రజల ఆదరాభిమానాలను పొందినారు. తెలుగు కవులను పోషించడమే గాక స్వయంగా తెలుగు భాషను అభ్యసించినారు. వీరి పాలనలో హిందువులకు పూర్తి మత స్వాతంత్ర్యం ఉండేది. లలిత కళల్లోనూ సాహిత్యంలోనూ మంచి అభిరుచి కనపరచినారు. క్రీ.శ. 1687లో కుతుబ్‌షాహీ రాజ్యాన్ని మొగలులు ఆక్రమించడంతో దక్కను సుభాలో అంతర్భాగమయింది.

## 2.18 మాదిరి ప్రశ్నలు :-

1. క్రీ.శ. 1512 నుండి 1687 వరకు గోల్కొండను పరిపాలించిన కుతుబ్ షాహీ వంశ రాజకీయ చరిత్రను క్లుప్తముగా వ్రాయండి.
2. ఆంధ్రదేశంలో కుతుబ్ షాహీ వంశ పాలనపై ఒక వ్యాసాన్ని వ్రాయండి.
3. గోల్కొండ కుతుబ్‌షాహీ చరిత్రలో ఇబ్రహీం కుతుబ్‌షా స్థానం వివరించండి.
4. మహమ్మద్ కులి కుతుబ్‌షా గొప్ప తనాన్ని అంచనా వేయండి.
5. కుతుబ్‌షాహీల పరిపాలనా విధానాన్ని వివరింపుము.
6. కుతుబ్‌షాహీల కాలం నాటి ఆంధ్రదేశ పరిస్థితులను వివరించండి.
7. క్రీ.శ. 17వ శతాబ్ది నాటి ఆంధ్ర దేశ స్థితి గతులను తెలపండి.
8. కుతుబ్‌షాహీలు వాస్తు నిర్మాణాలకు, భాషా సాహిత్యాలకు, లలిత కళలకు చేసిన సేవలను వివరించండి.
9. మొగలులు గోల్కొండను ఆక్రమించిన విధానాన్ని వివరించండి.
10. కుతుబ్‌సాహీల - మొగలుల సంబంధాలను గూర్చి ఒక వ్యాసం వ్రాయండి.

## ఉపయుక్త గ్రంథాలుః

1) H.K. Sherwani - 1) History of the Qutb Shani Dynasty

2) Mahammad Quli Qutb Shah

2) Siddiqui - History of Golkonda

3) S. Krishnaswamy Alyangar - 1. South India and her Muhammadan Invaders

2. Abul Hassan Qutb Shah and his Times

4) H.K. Sherwani and P. Joshi (Eds)- History of Medieval Deccan

5) K.A.N. Sastry - History of South India

6) K. Satyanarayana - A study of the History and Culture of Andhra

7) P.R. Rao - Historyof Modern Andhra

8) S.R. Sharma - Mughal Empire in South India

9) Chaudhuri Tapan Roy (Ed) - The Cambridge Economic History of India

10) R.C. Majumdar (Ed) - History and Culture of the Indian People

11) K.S. Mathew - Maritime Trade of the STates in the Deccan

12) R.S. Sharma - The Diamond Mines of the Deccan (IHC, 1983)

13) B.S.L. Hanumantha Rao - Andhrula Charitra (Tel)

14) C.V. Rama Chandra Rao - Dakshina Bharatadesa Charitra (Tel)

**Dr. V.K. MOHAN**

పాఠం - 3

# ఆంధ్రదేశానికి ఐరోపా వాసుల రాక - ఆంగ్లో-ఫ్రెంచి సంఘర్షణ

## 3.0 లక్ష్యం :

ఆంధ్రదేశంలో వివిధ ఐరోపా దేశాల వారు వర్తక స్థావరాలు ఎలా నెలకొల్పుకున్నారో వివరించి, వర్తక వ్యాపార గుత్తాధిపత్యం కొరకు ఆంగ్లేయులకు, ఫ్రెంచి వారికి దక్కనులో జరిగిన కర్ణాటక యుద్ధాలు, ఈ యుద్ధాలతో ఫ్రెంచి వారు ఎలా పతనం చెందారో తెలియజేయడమే ఈ పాఠం లక్ష్యం.

## విషయక్రమం :


3.1 పరిచయం

3.2 పోర్చుగీసు వారి స్థావరాలు

3.3 డచ్చి వారి స్థావరాలు

3.4 డేనుల స్థావరాలు

3.5 ఆంగ్లేయుల స్థావరాలు

3.6 ఫ్రెంచి వారి స్థావరాలు

3.7 ఆంగ్లో -ఫ్రెంచి సంఘర్షణ - పరిచయం

3.7.1 ఫ్రెంచి వారు - దక్కన్‌లో అధికార విస్తరణ

3.7.2 ఆంగ్లేయులు

3.7.3 కర్ణాటక యుద్ధాలు

3.7.4 మొదటి కార్ణటక యుద్ధము

3.7.5 రెండో కర్ణాటక యుద్ధము

3.7.6 మూడో కర్ణాటక యుద్ధము

3.7.7 ఫ్రెంచి వారి పతనానికి కారణాలు

3.8 సారాంశము


## 3.1 పరిచయం :

ఐరోపా వారి రాకతో ఆంధ్రదేశంం ఆధునిక యుగంలో ప్రవేశించింది. వర్తక, వ్యాపారాల కోసం భారతదేశానికి వచ్చిన యూరోపియన్లు అనతికాలంలో దేశరాజకీయ దుస్థితిని గమనించి రాజకీయ వ్యవహారాలలో చురుకుగా జోక్యం చేసుకొన్నారు. ఆ

తదుపరి వారు భారతదేశ రాజకీయ స్థితినే నిర్దేశించినారు. ఐరోపా వారు భారతదేశానికి వచ్చి వర్తక స్థావరాలు ఏర్పరచుకోవటం, ఆ తరవాత రాజకీయంగా స్థిరపడడంతో భారతదేశంలో అతి ముఖ్యమైన పరిణామాలు జరిగినాయి. భారతదేశ చరిత్ర ప్రధానమైన మలుపు తిరిగింది.

అత్యంత ప్రాచీన కాలం నుంచి భారతదేశానికి, ఐరోపా దేశాలకు మధ్య వర్తక వ్యాపార సంబంధాలున్నాయి. ఆంధ్ర శాతవాహనులు రోమ్, తదితర దేశాలతో వ్యాపారం చేసేవారు. శాతవాహనుల కాలంలో రోమన్ బంగారమంతా భారతదేశం చేరుతుండేదని ప్రసిద్ధ చరిత్రకారుడు వాపోయాడు. కొంతకాలం పాటు అరబ్బులు ఈ వ్యాపారాన్ని హస్తగతం చేసుకొని భారతీయ వస్తువులను ఐరోపాకు సరఫరా చేసేవారు. ముఖ్యంగా భారత దేశంలో తయారైన వివిధ రకాలైన వస్త్రాలకు ఐరోపా దేశాలలో మంచి గిరాకీ ఉండేది. నిరాటంకంగా సాగుతున్న ఈ వర్తక వ్యాపారాలకు 15వ శతాబ్దంలో కొంత అవరోధం ఏర్పడింది. తరుష్కులు **1453**లో కాన్‌స్టాంట్ నోపిల్ నగరాన్ని స్వాధీనం చేసుకొని ఐరోపా, ఆసియా ఖండాల మధ్య గల వ్యాపార రహదారిని మూసివేసినారు. ఈ దిగ్బంధనం వల్ల భారతీయ వస్తువుల మీద ఆధారపడిన ఐరోపా వారికి జీవిత విధానంలో పెద్ద అంతరాయం ఏర్పడింది. నిత్యం తినే భోజనానికి అవసరమయిన ఉప్పు, మిరియం కోసం ఐరోపా వారు భారతదేశానికి వర్తక మార్గాన్ని కనుక్కోవలసిన అవసరం ఏర&పడింది. ఐరోపాలోని పాలకులుల ఈ విషయంలో శ్రద్ధాసక్తులు కనబరిచినారు. భూమార్గం ద్వారా భారతదేశాన్ని చేరటం సాధ్యం కాదు. కాబట్టి వీరంతా సముద్రమార్గాలు అన్వేషించటం మొదలు పెట్టినారు. వీరిలో పోర్చుగీసు వారు ముందంజ వేసినారు. 'హెన్రీ ది నావిగేటర్' అనే బిరుదుతో ఖ్యాతి పొందిన పోర్చుగల్ రాజు సముద్రయానానికి నావికా శిక్షణా కేంద్రాన్ని స్థాపించి, ఇటలీ నుంచి నావికులను రప్పించి, ఆసియాకు పూర్తిగా సముద్ర మార్గాన్ని కనుక్కోవడానికి కృషి చేశాడు. ఆనాటి రాజకీయ, మత పరిస్థితులు, సాంకేతిక విజ్ఞానాభివృద్ధి, నావికులలో వుత్సాహం, పటుట్దల, మార్కోపోలో సోదరుల నావికా విశేష కథనాలు నూతన సముద్ర మార్గాన్వేషణకు తోడ్పడినాయి. బార్తలోమియో డయాజ్ అనే పోర్చుగీసు నావికుడు ఆఫ్రికా దక్షిణ అగ్రం వరకు ప్రయాణించాడు. దానికే 'కేప్ ఆఫ్ గుడ్ హోప్' అని పేరు పెట్టాడు.ఈ మార్గాన్ని అనుసరించి వాస్కోడగామా ఆఫ్రికా ఖండాన్ని చుట్టి భారతదేశ పశ్చిమ సరిహద్దున గల కాలికట్‌ను **1498**లో చేరినాడు. దీనితో భారతదేశ, పశ్చిమ దేశాల మధ్య సంబంధాలలో నూతన శకం ప్రారంభమైంది. పోర్చుగల్‌ను అనుసరించి డచ్‌వారు, డేన్‌లు, ఆంగ్లేయులు, ఫ్రెంచివారు భారతదేశంలో తమ వర్తక స్థావరాలను ఏర్పరచుకొన్నారు. క్రైస్తవ మిషనరాలుకు కూడా మత ప్రచారానికి కొత్త అవకాశం ఏర్పడింది. భారతదేశంలో సుదీర్ఘమైన సముద్రతీరం గల రాష్ట్రాలలో రెండో స్థానంలో ఉన్న ఆంధ్రదేశం పాశ్చాత్య దేశాల ప్రభావానికి లోనయ్యెను.

భారతదేశంతో వ్యాపారం చేసిన ఐరోపా వారిలో ఒక్క పోర్చుగీస్ వారిని మినహాయిస్తే మిగిలిన వారంతా మొగలుల కాలంలోనే మొదటిసారిగా భారతదేశానికి వచ్చినారు. మొదట్లో ఐరోపా వారి వర్తక రాకలు వర్తక సంఘాల అధిపతుల నాయకత్వంలో వ్యాపారం కోసమే వచ్చినా క్రమంగా తమ వ్యాపారాభివృద్ధి కోసం, స్థానిక ప్రతినిధులను, రాయబారులనుపంపినారు. తూర్పు, పశ్చిమ తీరాలలో భారతదేశ ఓడరేవులు వ్యాపారం కోసం వచ్చిన విదేశీయులతో కిటకిట లాడినాయి. ప్రపంచదేశాలలో భారతదేశం అత్యంత ఉన్నతస్థాయిలో ఉండేది. భారతదేశం ధనధాన్యాలతో, సిరిసంపదలతో ముందంజ వేసింది. మొగలుల కాలంలో ఐరోపా బంగారమంతా ఇండియా చేరిందని బెర్నియర్ వ్రాశాడు. మొగల్ సామ్రాజ&యంలోని ప్రజలు కంబళ్లను, పువ్వులు కుట్టిన గుడ్డలను, కలంకారీ అద్దకం గుడ్డలను, సిల్క్, నూలు, బంగారం, వెండి జరీ గుడ్డలను తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేసేవారని, రాగి, లవంగాలు, ఏలకులు, జాజికాయ, ఏనుగులు, గుర్రాలు, రైనాస్ కొమ్ములు, ఏనుగు దంతాలు, ముత్యాలు, పింగాణి సామాను, కర్బూజా, ద్రాక్ష, ఆపిల్, బాదం, వక్క, రైసిన్ దిగుమతి చేసుకొనేవారని ఇతడు వ్రాశాడు. అయినప్పటికీ భారతదేశం దిగుమతి సరుకుల విలువకు తిరిగి సరుకులను ఇచ్చేదని, ఎగుమతి చేసిన సరకులకు బంగారాన్ని రొక&కంగా

స్వీకరించేదని పేర్కొన్నాడు. పోర్చుగీస్, డచ్చి, ఇంగ్లీష్, ఫ్రెంచ్ నైకలు భారతదేశపు సరుకులతో పెగు, టెనాసెరి, సయారి, సిలోన్, అషీమ్, మెకాసర్, మల్‌దీవియా, మొజాంబిక్ దేశాలు సందర్శించి తిరిగి వచ్చేటపుడు రత్నాలను, ముత్యాలను తెచ్చేవని, డచ్‌వారు జపాన్ నుంచి ఇతర ఐరోపా వారు అమెరికా నుంచి తెచ్చుకొన్న బంగారమంతా భారతదేశం చేరేదని బెర్నియర్ వ్రాశాడు.

మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ కాలం వరకు (1707) వర్తక వ్యాపారాలకు పరిమితమైన ఐరోపావారు ఔరంగజేబ్ మరణానంతరం భారతదేశంలో నెలకొనిన రాజకీయ అస్థిరతను అవకాశంగా తీసుకొని క్రమక్రమంగా రాజకీయాలలో జోక్యం కలుగచేసుకొని స్థానిక రాజుల యుద్ధాలలో జోక్యం కలిగించుకొనిరి. ఈ ఘర్షణలలో ఆంగ్లేయులు, ఫ్రెంచివారు ప్రధాన పోటీదార్లుగా నిలిచి తుదకు అన్ని యుద్ధాలలోను ఫ్రెంచివారు ఆంగ్లేయుల చేతిలో పరాజయం చెందారు. అనతికాలంలోనే ఆంగ్లేయుల స్థానిక రాజులను తమ కీలు బొమ్మలుగా చేసుకొని భారతదేశానికి స్వార్వభౌములై 1947 వరకు రాజ్యపాలన చేసిరి. ఈ పాఠంలో ఐరోపావారు ఆంధ్ర తీరంలో నెలకొల్పిన వర్తక స్థావరాల గూర్చి తెల్సుకొందాము.

## 3.2 పోర్చుగీసు వారి రాక - స్థావరాలు :

ఐరోపా వారిలో ప్రథమంగా పోర్చుగీసువారు భారతదేశంతో తమ స్థావరాలు స్థాపించినారు. వర్తక వాణిజ్యాలతో పాటు, క్రైస్తవ మత వ్యాప్తి కూడా పోర్చుగీసువారి వలస స్థాపనా లక్ష్యాలలో ఒకటి. భారతదేశంలో సరి అయిన ముహూర్తంలో సరి అయిన చోట పోర్చుగీసులు అడుగిడినారు. ఆనాడు మలబార్ తీరంలో అనేక మంది చిన్న చిన్న రాజులు పాలిస్తున్నారు. వారందరూ బలహీనులు, నిరంతరం పరస్పర కలహాలతో సతమతమవుతూ పోర్చుగీసులను ప్రతిఘటించలేని స్థితిలో ఉన్నారు.

భారతదేశానికి పూర్తి సముద్రమార్గాన్ని కనుగొన్న ఘనత పోర్చుగల్ దేశానికి చెందుతుంది. వాస్కోడిగామా 1497 వేసవిలో పోర్చుగల్‌లో బయలుదేరి దక్షిణ ఆఫ్రికా అగ్రం కేప్ ఆఫ్ గుడ్ హోపును చుట్టి 1498 మేలో దక్షిణ భారతదేశ పశ్చిమ తీరంలోని కాలికట్ చేరాడు. కాలికట్ పాలకుడైన జమోరిన్‌ను కలుసుకొని, వాస్కోడిగామా తాను తెచ్చిన వస్తువులు వారికి ఇచ్చి తిరిగి ఇండియా సరకులతో 1498 ఆగస్టల& స్వదేశానికి వెళ్ళినాడు. వాస్కోడిగామా మలబార్ తీరానికి రావడం అంతకుముందే అక్కడ నుంచి వ్యాపారం చేస్తున్న మోప్లా, అరబ్ వర్తకులకు అసూయ కలిగించింది. కాలికట్‌లో అతను ప్రవేశించినపుడు, వారు అతనిని తీవ్రంగా ఎదిరించారు. అయితే జమోరిన్ భటులు వాస్కోడిగామాను రక్షించారు.

క్రీ.శ. 1500లో అల్వారెజ్ కేబ్రాల్ నాయకత్వంలో కొంతమంది పోర్చుగీసు వర్తకులు కాలికట్ చేరారు. వీరికి అరబ్బులకు మధ్య అనేక సంఘర్షణలు జరిగాయి. కాలికట్‌ను లొంగదీసి, అక్కడ అరబ్బుల వ్యాపారాన్ని సమూలంగా నాశనం చేస్తే తప్ప పోర్చుగీస్ వ్యాపారినికి భద్రత లేదని కేబ్రాల్ నిర్ణయించుకొన్నాడు.

వాస్కోడిగామా 1502లో రెండోసారి కాలికట్‌కు వచ్చాడు. కాలికట్ నుంచి మహమ్మదీయులందరినీ బహిష్కరించమని, అరేబియా సముద్రంలో, భారతదేశ తీరం మీద పోర్చుగీసుల ఆధిపత్యం గుర్తించమని జమోరిన్‌ను వాస్కోడిగామా కోరినాడు. జమోరిన్ దీనికి అంగీకరించలేదు. అందువల్ల వాస్కోడిగామా కాలికట్‌పై కాల్పులు జరిపి జమోరిన్‌ను అంగీకారానికి లొంగదీసి అక్కడ కోట నిర్మించినాడు. తరవాత లోపో సోర్స్ నాయకత్వంలో భారతదేశానికి వచ్చిన పోర్చుగీసు ముఠా అరబ్బుల పలుకుబడి చెల్లే రేవులనంతా ధ్వంసం చేశాడు. కొచ్చిన పాలకుడి సహాయంతో కొచ్చిన్ రేవులో పోర్చుగీసు నౌకలు తప్ప మరెవ్వరి నౌకలకు రాకపోకలు లేకుండా చేశారు.

## 3.3 ఫ్రాన్సిస్ కో డా ఆల్మెయిడా :-

భారతదేశంలో పోర్చు-ఈసుల అధికారం, సంవత్సరానికి ఒకసారి వచ్చిపోయే నౌకాదళంతో, తీరంలో అక్కడక్కడా ఉన్న కొన్ని ఫ్యాక్టరీలు ఆధారంగా, నిర్వహించగల దశను దాటి పోయింది. దీనిని గుర్తించిన పోర్చుగీస్ ప్రభుత్వం, పోర్చుగీసు స్థావరాలు కాపాడటానికి, వర్తకాన్ని క్రమబద్ధం చేయడానికి ఫ్రాన్సిస్ కో డా ఆల్మెయిడాను 1500 మంది సైనికులతో, 1505లో వైస్రాయ్‌గా నియమించింది. యుద్ధాలు చేయడానికి, సందులు చేసుకోవడానిక, వర్తకాన్ని క్రమబద్ధం చేయడానికి అతనికి సంపూర్ణ అధికారాలు ఇచ్చింది. అరబ్బులు ఇంకా వ్యాపారం కొనసాగస్తున్న మంబార్ తీర రేవులన్నిటిని ఆల్మెయిడా ఆక్రమించడం ప్రారంభించాడు. పశ్చిమ తీరంలో సముద్రపు దొంగల నాయకుడైన 'తిమోజా'తో స్నేహం చేసి, అతని సలహా మీద విజయనగర సామ్రాజ&యంలో సత్సంబంధాలు ఏర్పరచుకొన్నాడు. కన్ననూర్ వద్ద ఒక కోటను కటట్టాడు. కొచ్చిన్‌ను తన పాలనా కేంద్రంగా చేసుకొని, కొచ్చిన్ రాజ్యంలో ఏర్పడిన ఒక వారసత్వపు తగాదాను పరిష్కరించాడు. కొత్త స్థావరాలను నెలకొల్పడానికన్నా, ఉన్న స్థావరాలను సుస్థిరపరచుకోవటమే సరిఅయిన సద్దతి అని ఆల్మెయిడా భావించాడు. అంతేగాక సముద్రాధిపత్యం లేనిదే భూమిపై తమ అధికారం మనజాలదని గ్రహించి ఆల్మెయిడా, బలమైన నైకాదళాన్ని నిర్మించాడు. ఆల్మెయిడా అనుసరించిన ఈ విధానాన్ని "బ్లూ వాటర్ పాలసి" అని పిలిచారు. 1506లో ఆల్మెయిడా జమోరిన్ నౌకా దళాన్ని నిర్మూలించి, అతనిని నిర్వీర్యం చేశాడు. ఆఫాన్సోడ ఆల్బూరక్క్ నాయకత్వంలో పోర్చుగీసు నైకాదళం 1509లో దయ్యు వద్ద జరిగిన ఒక నౌకాదళ యుద్ధంలో గుజరాత్ పాలకుని, ఈజిప్టు పాలకుని, జమోరిన్ యొక్క సమిష్టి నైకాదళాన్ని ఓడించింది.

## అఫాన్సోడ్ ఆల్బూకర్క్ :-

ఫ్రాన్సిస్ కో డా ఆల్మెయిడా తరవాత ఆల్బూకర్క్ 1509లో వైశ్రాయ్ అయినాడు. బారతదేశంలో పోర్చుగీస్ రాజ్య నిర్మాత అయిన ఆల్బూకర్క్ 'బ్లూ వాటర్ పాలసీ' తో ఏకీభవించలేదు. అత్యయిక పరిస్థితులలో ఐరోపా నుంచి వచ్చే వసు&త సామాగ్రి మీద మాత్రమే ఆధారపడడమేనని, అందుచేత సముద్రాధిపత్యం, భూమి మీద నిర్మించిన కొన్ని కోటలు, పోర్చుగీసు అధికారాన్ని స్థిరపరచుకోవటానికి చాలవని ఆల్బూ కర్క్ అభిప్రాయం.

## ఆల్బూకర్క్ ఆశయాలు :-

ఆల్బూకర్క్ ఆశయాలు (1) గొప్ప వర్తక కేంద్రాలయిన నగరాలను, దీవులను జయించడం (2) పశ్చిమ తీరంలో కేంద్ర స్థానంలో ఉన్న రేవు పట్టణంలో పోర్చుగీసు అధికార కేంద్రాన్ని స్థాపించటం (3) ప్రత్యేకంగా ఎంచుకొన్న కొన్ని స్థలాలలో వలసలు స్థాపించి, అక్కడ పోర్చుగీసుల, భారతీయు మధ్య వివాహ సంబంధాలు ప్రోత్సహించి, భారతదేశంతో శాశ్వత సంబంధం కల పోర్చుగీస్ ప్రజలను రూపొందించటం (4) పోర్చుగీస్ రాజుకు భారతదేశ పాలకులకు మధ్య సమాన స్థాయిలో మైత్రి సంబంధాలు ఏర్పరచడం (5) విజయనగర సామ్రాజ్యంతో సత్సంబంధాలు పెంపొందించటం.

## విజయనగర సామ్రాజ్యంతో సంబంధాలు :-

ఆల్బూకర్క్ వైశ్రాయ్‌గా వచ్చిన సంవత్సరమే శ్రీకృష్ణదేవరాయలు విజయనగర సింహాసనాన్ని అదిష్టించాడు. పోర్చుగీసులు కాలికట్ మీద 1509లో దాడి చేసి ఓడిపోయారు. పోర్చుగీసు రాయబారిగా 1510లో ఫ్రెయిర్ లూయీ విజయనగరానికి వచ్చాడు. కాలికట్ జమోరిన్‌నూ, బీజపూర్ సుల్తాన్‌నూ ఎదుర్కోనటానికైపోర్చుగీసులు, విజయనగరం పరస్పర రక్షణ సంధిని చేసుకోవాలని

ఫ్రెయిర్ లూయీ సూచించాడు. పోర్చుగీసులు దిగుమతి చేసే పర్షియా, అరేబియా గుర్రాలనన్నిటినీ కొనే హక్కు ఒక్క విజయనగర రాయలకు మాత్రమే ఉంటుందని కూడా చెప్పాడు. కాని తనకెట్టి హాని చేయని హిందూ రాజైన జమోరిన్‌పై వైరం వహించటం ఇష్టంలేని కృష్ణదేవరాయలు ఫ్రెయిర్ లూయీకి ఏ సమాధానం చెప్పక మౌనం వహించాడు. ఆల్బూకర్క్ 1510లో బీజపూర్ సుల్తాన్‌ను ఓడించి గోవాను స్వాధీనం చేసుకొన్నాడు. ఈ విజయం తరవాత ఆల్బూకర్క్ భట్‌కల్‌లో కోట నిర్మించడానికి కృష్ణదేవరాయల అనుమతి కోరాడు. అప్పుడు కూడా కృష్ణదేవరాయలు తాను బీజపూర్‌కు ఎదురుగా పోర్చుగీసులకు సహాయం చేస్తానని మాత్రం చెప్పి, భట్‌కల్‌లో కోట నిర్మించుకొనే విషయంలో మాత్రం ఎట్టి సమాధానం ఇవ్వలేదు. బీజపూర్ సుల్తాన్ గోవాను తిరిగి వశం చేసుకొన్నందువల్ల ఆల్బూకర్క్ రెండోసారి దానిమీద దండెత్తి స్వాధీనం చేసుకొన్నాడు. అంతేగాక ఏ శత్రు దాడినూనా ఎదుర్కొటానికి సంసిద్ధంగా దానిలో దుర్గాన్ని నిర్మించాడు. మలబార్, గుజరాత్ తీరాలకు మధ్య స్థానంలో ఉన్న గోవా స్వాధీన కావటంతో, భారతదేశపు నైరుతీ తీరంలో పోర్చుగీసుల నైకాదళ ఆధిక్యం రుజువయింది. దానిలో వారి రాజ్యపాలనా ప్రారంభమయింది. పోర్చుగీసులు గోవాలో స్థిరపడిన తరవాత విజయనగరం అక్కడికి రాయబారాలు పంపింది. పోర్చుగీసులు భట్‌కల్‌లో కోట కట్టడానికి విజయనగరం 1511లో విజయనగరంలో ఫ్రెయిర్ లూయిని మధ్య చేశాడు. 1512లో బీజపూర్ సుల్తాన్ గోవాకు మరొకసారి ముట్టడించగా, దానిని ఆల్బూకర్క్ తిప్పిగొట్టాడు. పోర్చుగీసుల నుంచి 1000 గుర్రాలను కొనే ఏకైక హక్కుకై కృష్ణదేవరాయలు పోర్చుగీసులకు ఏటా 2000 పౌండ్లు చెల్లిస్తానన్నాడు. ఆల్బూకర్క్ దీనికి అంగీకరించలేదు. అయినా ఇద్దరి మధ్యా సత్సంబంధాలు కొనసాగాయి. కృష్ణదేవరాయల కాలంలో పోర్చుగీసులు విజయనగరంలో వ్యాపారం చేయటానికి పూరి&త స్వేచ్ఛ కలిగి ఉండినారు. విజయనగర సామ్రాజ్య సంపద వారి వ్యాపారాన్ని పెంపొందించింది. కృష్ణదేవరాయలు 1520లో రాయచూర్ ముట్టడించినపుడు, ఆ యుద్ధంలో పోర్చుగీస్ రాయబారి క్రిస్టవోడ ఫిగరిడో కింద పోర్చుగీసు సైనికులు వారి ఫిరంగులతో దుర్గాన్ని లొంగదీసుకోవడానికి కృష్ణదేవరాయలకు ఎక్కువ సహాయం చేశారు. కృష్ణదేవరాయలు తన కృతజ్ఞతను తెలుపుకోవడానికి, తర్వాత జరిగిన మహానవమి ఉత్సవంలో క్రిస్టవోడ ఫిగరిడోను ప్రత్యేకంగా సన్మానించాడు.

## పరిపాలనా వ్యవస్థ :-

ఆల్బూకర్క్ ధైర్య సాహసాలతో, కార్యదీక్షలో, యుద్ధతంత్ర నిపుణతలో క్లైవ్‌కు దీటైనవాడు. ఇతడు తన కృషి ఫలితంగా ఆల్మేయిడా ఆశయాలను సఫలంగావించి, గోవా సంపాదించటం ద్వారా భారతదేశంలో పోర్చుగీసు రాజ్యాధికారానికి ఆధారమేర్పరచినాడు. గోవాలో ఇతడు పరిపాలనా వ్యవస్థను రూపొందించాడు. న్యాయాధికారాలు, రెవెన్యూ అధికారాలు కలిగిన డిస్ట్రిక్ట్ కలెక్టర్‌ల వంటి అధికారులను నియమించాడు. ఫ్యాక్టరీలను నడపటానికి, రెవెన్యూ వసూలుకు హిందువులను నియమించాడు. పాశ్చాత్య పద్ధతులలో ప్రజల విద్యకు ఏర్పాట్లు చేశాడు. ముస్లింలను హింసించి హిందువులను ఆదరించాడు. క్రైస్తవ మత ప్రచారం చేశాడు. గోవాలోని 30 గ్రామాలలో అంతకుముందున్న స్థానిక పాలనను కొనసాగించాడు. భారతీయ సైనికులలో, క్రమశిక్షణతో కూడిన సైన్యాన్ని రూపొందించాడు. సతీసహగమనాన్ని నిషేదించాడు. ఆల్బూకర్క్ పాలించిన రాజ్యం అత్యంత స్వల్పమైనప్పటికీ, అతనిని భారతదేశ పాలకులలో ఒకనిగా పరిగణించారు. కొన్ని సమయాలలో అతను తన ఆశయ సాధనకై ఎలాంటి దయా దాక్షిణ్యాలు లేక, మూక ఉమ్మడి హత్యలు, క్రూర కర్మలు చేయించాడు.

## ఆల్బూకర్క్ తరవాత గవర్నర్లు :-

1529 నుంచి 1538 వరకు పోర్చుగీసు గవర్నరుగా ఉన్న నూనాడో కునావా భారతదేశంలో పోర్చుగీసు రాజ్య రాజధానిని కొచ్చిన్ నుంచి గోవాకు మార్చాడు. గజరాల్ సుల్తానయిన బహదూర్‌షాలో సంబంధాలు పెట్టుకొని అతని నుంచి బ్యాసెయినీ సంపాదించాడు. హుమయూన్‌కు వ్యతిరేకంగా పోర్చుగీసులు బహదూర్‌షాకు సహాయం చేసినందుకు ప్రతిఫలంగా పోర్చుగీసులు

డయ్యులో ఫ్యాక్టరీ కట్టుకోవడానికి బహుదూర్‌షా అనుమతి ఇచ్చాడు. కాని వారక్కడ కోట కట్టి దానిని బలపరచటానికి ప్రయత్నాలు చేసినందున బహదూర్ షా వారిని అచట నుంచి తరిమి వేయటానికి ప్రయత్నించాడు. గుజరాత్ సుల్తాన్ మరలా డయ్యుపై దాడి చేయగా నూనోడా కునావా సమర్థవంతంగా ఆ దాడిని ప్రతిఘటించాడు. పోర్చుగీసు రాజు ఆదేశాల మేరకు పోర్చుగీసులు గోవాలోని హిందూ దేవాలయాలను ధ్వంసం చేశారు.

పోప్ ప్రతినిధిగా ఫ్రాన్సిస్ క్జేవియర్ 154లో గోవాకు వచ్చి 1552లో అతని మరణం వరకు కాథలిక్ క్రైస్తవ మత వ్యాప్తికి కృషి చేశాడు. తిరువాన్కూర్ రాజనిలో నెలకొన్న రాజకీయ అస్థిరతకు అవకాశంగా తీసుకొని ఫ్రాన్సిస్ క్జేవియర్ నాయకత్వంలో రోమన్ క్యాథలిక్ మత ప్రచారకులు మన్నార్ సింధు శాఖ ప్రాంతంలో నివసించే 'పరవ' లనే బెస్తవారిని అధిక సంఖ్యలో క్రైస్తవులుగా మార్చారు. ఆ బెస్తవారు ముస్లిం వ్యాపారుల, హిందూ పాలకుల పీడన నుంచి తప్పించుకోవాలంటే వారు క్రైస్తవ మతాన్ని స్వీకరించి పోర్చుగల్ రాజు ప్రజలుగా ప్రకటించుకోవటమొకటే మార్గమని వారికి క్రైస్తవ మిషనరీలు ప్రబోధించారు. ఈ మిషనరీలు తీరనగరాలలోని దేవాలయాలను కూలదోసి వాటి స్థానంలో చర్చీలు నిర్మించటానికి పూనుకొన్నారు. గోవాలోని పోర్చుగీస్ గవర్నర్ కంచిలోని సంపన్న దేవాలయాలను దోచుకోవటానికి సమాయత్తమవుతున్నాడనే వదంతి వ్యాపించింది. ఈ పరిస్థితులు తమనించి విజయనగర సామ్రాజ్యధినేత అళియ రామరాయలు తన బంధువైన చినతిమ్మరాజును తిరువాన్కూర్ మీతికి దండయాత్ర పంపాడు. ఫ్రాన్సిస్ క్జేవియర్ 1546లో తిరువాన్కూర్‌కు, విజయనగరానికి మధ్య ఒక సంధి ఏర్పరచాడు. దీనితో పోర్చుగీసుల చర్యలు అదుపులోనికి వచ్చాయి.

మార్టిన్ అఫాన్సో డా సూసా 1542లో గోవాలో పోరు&చగీస్ గవర్నర్‌గా నియమితుడయినాడు. నాటి నుంచి విజయనగరానికి, పోర్చుగీసులకు మధ్య సత్సంబంధాలు లేకుండా పోయాయి. 1542లో సూసా భట్‌కల్ రేవును దోచుకున్నాడు.

డక్యాస్ట్రో 1545 నుంచి 1548 వరకు గోవా గవర్నరుగా పనిచేశాడు. ఇతడు విజయనగరంలో ఒక సంధి చేసుకొన్నాడు. దీని ప్రకారం పోర్చుగీసులు తమ గుర్రాలను విజయనగరానికి మాత్రమే అమ్మేటట్లు, విజయనగరం వస్త్రాలను పోర్చుగీసులకు మాత్రమే అమ్మేటట్లు ఒప్పందం కుదిరింది. కొంతకాలం రెండు రాజ్యాల మధ్య స్నేహం కొనసాగింది. పోర్చుగీసులు 1544లో ఇరుపతిలోని దేవాలయాలను దోచాలని ప్రయత్నించినది. కాని విజయనగరం జాగ్రత్త వహించటంతో ఆ ప్రయత్నం మానుకొన్నారు. మద్రాస్, నాగపట్నం మధ్యగల చోల మండల తీరంలో పోర్చుగీసులు అనేక దేవాలయాలను ధ్వంసం చేశారు. ఇది తెలిసి అళియ రామరాయలు 1588లో మద్రాస్ సమీపంలో పోర్చుగీసు వారి స్థావరమైన శాంథమ్‌పై దండెత్తినాడు. హిందూ మతాన్ని రక్షించటానికే గాక, అక్కడ విస్తారమైన సంపద దోచుకోవచ్చని రామరాయలు ఈ దండయాత్ర చేశాడు. రామరాజుకు 10వేల పగోడాలు కప్పం చెల్లిండానికి పోర్చుగీసులు ఒప్పుకొన్నారు. రామరాయలు శాంథమ్ మీద దాడి చేసిన సమయంలోనే గోవా నుంచి అక్కడికి సహాయం అందకుండా చేయటానికై, విజయనగర సామ్రాజ్య దక్షిణ దేశ రాజ ప్రతినిధి అయిన విఠలరాయలు, ఇక్కేరి నాయకుడైన సంకణ్ణ నాయకుని సహాయంతో గోవా మీద దాడి చేశాడు.

డబ్రగాజ 1558 నుంచి 1561 వరకు గోవాలో పోర్చుగీస్ గవర్నర్‌గా ఉన్నాడు. ఇతడు డయ్యూను సంపాదించాడు. 1568 నుంచి 1571 వరకు గోవా గవర్నర్‌గా ఉన్న లూయిా దా అతయిడ్ తన మీదికి అహ్మద్ నగర్, బీజపూర్ కాలికట్ పాలకులు కలిసి చేసిన దాడిని విజయవంతంగా ప్రతిఘటించి, గోవాను, ఛేల్‌ను కాపాడాడు.

పోర్చుగీస్ రాజప్రతినిధుల కృషి వల్ల క్రీ.శ. 16వ శతాబ్దం మధ్య కాలం నాటికి పశ్చిమ తీరంలో గోవా, డయ్యూ, డమన్, సాల్‌సెట్టి, బేసిన్ పట్టణాలు, తూర్పుతీరంలో నాగపట్టణం, హుగ్లీ, చిట్టగాంగ్ పట్టణాలు పోర్చుగీస్ వారా ఆధీనంలోకి వచ్చాయి.

ఆంధ్రదేశంలోపోర్చుగీసు వారు 1670లో మచిలీపట్నంలో ఒక వర్తక స్థావరం ఏర్పరచుకొన్నారు. కాని తరవాత వచ్చిన ఐరోపా వారి పోటీని తట్టుకోలేక అచిరకాలంలోనే భారతదేశంలో పోర్చుగీసువారు తమ ప్రాబల్యాన్ని కోల్పోయారు. గోవా, డయ్యు, డమన్‌లు క్రీ.శ. 1962 వరకు పోర్చుగీస్ వారి ఆధీనంలోనే ఉన్నాయి. వీటిని 1862లో స్వతంత్ర భారతదేశ ప్రభుత్వం సైనిక చర్య జరిపి భారతదేశంలో విలీనం చేసింది. ఈ విధంగా ప్రథమంగా భారతదేశానికి వచ్చి చివరగా వెళ్ళిన ఐరోపావారు పోర్చుగీస్ వారే గోవా పోర్చుగీస్ వారి స్థావరాలకు ప్రధాన కేంద్రంగా ఉండేది.

## పోర్చుగీస్ వారి అభ్యుదయానికి కారణాలు :-

1595 వరకు భారతదేశ సముద్ర ప్రాంతాలపై పోర్చుగీసు వారి ఆధిపత్యం ఎటువంటి భంగం వాటిల్లకుండా కొనసాగింది. అంతేగాక 1600 వరకు భారతదేశంలో మరే పాశ్చాత్య దేశంలో పోటీ లేకుండా పోర్చుగీసు వారు వ్యాపారాన్ని, రాజ్య సంపాదనను చేసుకోగలిగారు. వారు భారతదేశంలో అడుగిడినపుడు అక్కడి రాజకీయ పరిస్థితులు వారికి అనుకూలంగా ఉన్నాయి. ఆనాడు బహమనీ రాజ్యం పతనావస్థలో ఉండెను. దక్కన్ సుల్తానుల రాజ్యాలు ఇంకా పూర్తిగా నిలదొక్కుకోలేదు. మలబార్ తీరంలో చిన్నచిన్న రాజ్యాలు పరస్పరం కలహించుకుంటూ ఉండినాయి. పోర్చుగీసువారు తిమోజిలో చేరి సముద్ర దొంగతనాలు కూడా చేశారు. గోవా ఆక్రమణలో వారికి అతని సహాయం ఉంది. వ్యాపారంలో మస్లింల ఆధిక్యతను హిందూ రాజుల ప్రతిఘటించడం పోర్చుగీసుల వ్యాపారానికి వీలు కల్పించింది. భారతదేశంలో పోర్చుగీసుల అభ్యున్నతి చాలా వరకు విజయనగర సామ్రాజ్య అబ్యున్నతితో పెనవేసుకుపోయింది.

## పోర్చుగీసు వారి పతనానికి కారణాలు :-

స్పెయిన్ రాజయిని రెండో ఫిలిప్ పోర్చుగల్‌ను నాశనకరమైన యూరప్ యుద్ధాలలో దింపి, భారతదేశంలోని పోర్చుగీస్ రాజ్యాన్ని అలక్ష్యం చేశాడు. దక్షిణ అమెరికాలో బ్రెజిల్ రాజ్యాన్ని స్థాపించిన తరవాత చాలామంది పోర్చుగీసువారు అక్కడికి వెళ్ళినారు. భారతదేశం కంటే పోర్చుగల్ చాలా చిన్నది. అదిగాక ఇండియా, పర్షియా, ఈజిప్టు దేశాలలో మొగల్, సఫవి, మావులుకే వంశాలు స్థాపితమయిన తరవాత పూర్వపు ఆరాజక పరిస్థితులు అంతరించినాయి. దీనివల్ల పోర్చుగీసు వారికి పెద్ద అవరోధం ఏర్పడింది. క్రమంగా వీరి ఉద్యోగులు అవినీతి పరులు, అసమర్థులు అయినారు. డచ్, ఇంగ్లీష్, ఫ్రెంచి వారి రాకవల్ల వర్తకం బాగా దెబ్బతిన్నది. మొదట వారి ధైర్య సాహసాలు ఎంత మంచిపేరు తెచ్చినాయో రానురాను అవినీతి, అక్రమ చర్యలు వీరికి అంత అప్రతిష్ట తెచ్చినాయి. స్వార్థం వల్ల, సంకుచితత్వం వల్ల వీరు పతనమయినారు. రక్షష-తంగడి యుద్ధంలో విజయనగర నాశనం, పోర్చుగీసుల వ్యాపారం మీద పెద్ద దెబ్బ తీసింది. తుళువ వంశ ఉన్నతి, సతనాలతో బాటు, గోవా ఉన్నతి పతనం కూడా సంభవించినాయి.

## 3.3 డచ్చి వారి స్థావరాలు :-

భారతదేశంలోనూ, తూర్పు ఇండియా దీవులలోనూ పోర్చుగీసు వారి ఆధిపత్యాన్ని ప్రథమంగా సవాలు చేసిన వారు డచ్చివారు. వీరు హాలెండ్ దేశీయులు. వీరు భారతదేశంలో క్విలన్, క్రాంగనూర్, కొచ్చిన్, చిన్సూరా, పాట్నా, నాగపట్టణాలలోవర్తక స్థావరాలు ఏర్పరచుకొన్నారు. ఆంధ్రలో ప్రప్రథమముగా వర్తక స్థావరము నెలకొల్పిన ఘనత డచ్ వారికే చెందినది. ఆంధ్రదేశంలోని వీరి స్థావరాలు మచిలీపట్నం, నిజాంపట్నం, నర్సాపురం, భీమునిపట్టణం, యానమ్, పులికాట్‌లు. భారతదేశంలోని డచ్చివారి స్థావరాలన్నింటికీ 1689 వరకు పులికాట్ ప్రధాన కేంద్రంగా ఉండేది. తరవాత మద్రాస్ సమీపంలోని నాగపట్టణం ప్రధాన

కేంద్రమయింది.

డచ్చివారు సాహసికులైన నావికులు. సుగంధ ద్రావ్యాల వర్తక వ్యాపారాల కోసం పోర్చుగల్ పైన ఆధారపడకుండా తూర్పు ద్వీపాలలో సంబంధాలు ఏర్పరచుకోవలెనని వారు భావించినారు. తొమ్మిదేళ్ళపాటు ఆగ్నేయాసియాలో గడిపిన డచ్చి యాత్రికుడు వాన్ లిన్‌షోటెన్ వ్రాసిన విషయాలు వారిలో తూర్పు దేశాల వ్యాపారం పట్ల ఆసక్తి కల్పించినాయి. హాలెండ్ దేశం నుంచి ఎందరో నావికులు, నావికా సంఘాలు తూర్పు దేశంలో స్థావరాల అన్వేషణకై -పయత్నాలు ప్రారంభించారు. డచ్చి కంపెనీలు అనేకం ఏర్పడినాయి. తదితర ఐరోపా కంపెనీలలో ఇవి పోటీ పడవలసిన అగత్యం ఏర్పడింది. ఫలితంగా హాలెండ్ ప్రభుత్వ మద్దతుతో 1602లో 'నెదర్లాండ్స్ యూనైటెడ్ ఈస్ట్ ఇండియా కంపెనీ' స్థాపితమైంది. ఈ కంపెనీ భారతదేశంలోను, తూర్పు ఇండియా దీవులలోను వర్తకం ప్రారంభించింది. ఈ కంపెనీకి డచ్చి ప్రభుత్వం శాసన నిర్మాణ, పరిపాలన, న్యాయ అధికారాలను ఇచ్చింది.

## ఆగ్నేయ ఆసియా :-

ఆగ్నేయ ఆసియా దీవులలోని మిరియాలు, లవంగ పట్ట, లవంగాలు, జ్యాపత్రి, జాజి కాయ మొదలైన సుగంధ ద్రవ్యాలతో వ్యాపారం డచ్చి వారిని బాగా ఆకర్షించింది. అందుచేత వీరు తూర్పు ఇండియా దీవులలో వున్న పోర్చుగీసు వారిని పారద్రోలి అచట స్థావరాలు ఏర్పరచుకొన్నారు. 1605లో అంబోయనా, 1646లో మలక్కా, 1690లో బటేవియాను ఆక్రమించుకొన్నారు. సింహళంలో కూడా వీరు వర్తక స్థావరాలు ఏర్పరచుకొన్నారు. డచ్ వారికి ఇంగ్లీషు వారికి మధ్య మొదట్లో స్నేహ సహకారాలు ఉన్నాయి. కాని రానురాను ఇంగ్లీష్ వారు తూర్పు ఇండియా దీవులలో వ్యాపారం చేయటాన్ని డచ్చి వారు సహించలేకపోయారు. ఇంగ్లండ్ పాలకులు స్పెయిన్‌ను సమర్ధించే విధానాన్ని అనుసరించటంలో ఇంగ్లీష్ వారికి, డచ్చి వారికి మధ్య మనస్పర్ధలు ఏర్పడినాయి. ఈ మనస్పర్ధలు పెరిగిన ఫలితంగా 1623లో తూర్పు ఇండియా దీవులలో డచ్ గవర్నర్‌గా ఉన్న వాన్‌స్పెల్ట్ అంబోయనాలోని ఇంగ్లీష్ ఏజంట్ అయిన టెవర్‌సన్‌ను, అతనితో మరి తొమ్మిది మంది ఇంగ్లీష్ వారిని, డచ్ కోటను పట్టుకోవడానికి ప్రయత్నించారనే నెపంతో, చిత్రహింసల పాలుచేసి చంపించాడు. ఆంబోయనా హత్యల తర్వాత ఇంగ్లీష్ వారు, డచ్చివారు ఒకరికొకరు పూర్తిగా దూరమైనారు. ఇది ఒక విధంగా ఇంగ్లీష్ వారికి వరప్రసాదమయింది. వారు తూర్పుదీవులలోని వర్తకానికి ఆశపడక, తమ శ్రద్ధనంతా భారతదేశం మీద కేంద్రీకరించినారు. డచ్చివారు తమ దృష్టిని తూర్పుదీవులపై నిలిపారు.

## భారతదేశము :-

డచ్చివారు తమ దృష్టిని తూర్పు ఇండియా దీవులపై లగ్నం చేసినప్పటికీ, భారతదేశ వాణిజ్యాన్ని పూర్తిగా అలక్ష్యం చేయలేదు. దీనికి ప్రధాన కారణం మలయా, తూర్పు ఇండియా దీవులలోభారతీయ వస్త్రాలకు ఎనలేని గిరాకీ ఉండడమే. అందువల్ల డచ్చివారు భారతదేశంలో కూడా అనేక వర్తక ఆ్థవరాలు ఏర్పరచుకొన్నారు. దక్షిణ భారతదేశంలో, మలబార్ తీరంలో పోర్చుగీస్ వారికి విరోధి అయిన జమోరిన్ ప్రాపు సంపాదించి, అనేక స్థావరాలు ఏర్పరచుకొన్నారు. 1661లో క్వైలన్, 1662లో క్రాంగనూర్, 1663లో కొచ్చిన్‌లో వర్తక కేంద్రాలు నెలకొల్పారు. తూర్పు తీరంలో డచ్చివారు 1605లో మచిలీపట్నంలో, 1610లో పులికాట్‌లో ఫ్యాకటర్ఈలు స్థాపించారు. తరవాత డచ్చివారు నిజాంపట్నం, భీమునిపట్నం, నరసాపురంలలో కూడా వర్తక స్థావరాలను స్థాపించిరి. భారతదేశ వర్తకానికి పులికాట్ డచ్చి కేంద్రంగా విలసిల్లింది. 1689 నుంచి వీరి కేంద్రం నాటి పట్టణానికి మారింది. పన్ను చెల్లింపులోనే గాక, వారు తమ స్వంత నాణేలను ముద్రించుకోవడానికి రాయితీలు పొంఆరు. వీరి వర్తకం ప్రముఖంగా ముతక వస్త్రాలు, పటుట&, పింగాణీ, సీసం మొదలైన వస్తువులకు పరిమితమైంది. గోల్కొండ నవాబు మహమ్మద్ కుతుబ్‌షా

రాజ్యాధికారం స్వీకరించేవరకు, రత్నాల గనులు కూడా డచ్చివారి ఆధీనంలోనే ఉండేవి.

శాంధోమ్‌లోని పోర్చుగీసువారు 1612లో పులికాట్‌లోని డచ్చి ఫ్యాకటర్ఈ మీద దాడి చేసి దానిని ధ్వంసం చేశారు. అందుచేత అక్కడ వారు 1613లో గెల్డ్రియా అనే పురుతో ఒక కోట నిర్మించారు. 1617లో సూరత్ వద్ద ఒక ఫ్యాక్టరీ నిర్మించారు. 1638-58 మధ్యకాలంలో సింహళంలోని పోర్చుగీస్ స్థావరాలను ఆక్రమించారు. 1658లో ట్యుటికోరిన్‌లో, 1659లో నాగపట్నంలో స్థావరాలు ఏర్పరచారు. 1637లో పశ్చిమ తీరంలోని వెండల్లిలో కోట కట్టారు. మలబార్ తీరంలోని వర్తక స్థావరాల కంతా కొచ్చిన్‌ను కేంద్రంగా చేశారు.

## డచ్ పాలనా విధానము :-

డచ్ కంపెనీ వాటాదారులంగా కలిసి ఆరు విభాలుగా ఏర్పడి ఆరు ప్రధాన పట్టణాలలో వర్త కేంద్రాలను ఏర&ఆపటు చేసుకొన్నారు. వీటిని 'ఛాంబర్స్' అంటారు. ఒక్కొక్క చాంబర్‌కు పాలన కోసం ప్రత్యేకంగా ఒక కౌన్సిల్ ఉంది. ఆరు కౌన్సిల్స్ కలసి 'డచ్ ఈస్ట్ ఇండియా కంపెనీ' అనే ప్రధాన పాలకవర్గంగా ఏర్పడినాయి. వారు 17 మంది సభ్యులున్న సభను ఎన్నుకొంటారు. వారిని డైరెక్టర్స్ అంటారు. డైరెక్టర్లు వర్తక విధానాలను రూపొందిస్తే ఆరు ఛాంబర్స్ వ్యక్తిగలమైన స్వేచ్ఛలో ఈ విధానాలను అమలు పరుస్తారు. ఆసియాలో తమ స్థావరాల రక్షణ కోసం బటేవియాలో పెద&ద కోట నిర్మించి దానిని ప్రధాన పాలనా కేంద్రంగా చేసినారు. దీనిమీద పాలన కోసం ఏడుగురు సభ్యులతో ఒక గవర్నర్ జనరల్‌ను నియమించినారు. ఇతనికి సర్వాధికారాలున్నాయి. ఉద్యోగస్థులందరినీ గవర్నర్ జనరల్‌తో పని లేకుండా డైరెక్టర్లు నియమించేవారు.

## డచ్ వర్తక పతన కారణాలు :-

పోర్చుగీస్ వారి కంటే డచ్ వారు బలవంతులే అయినా ఇంగ్లీష్, ఫ్రెంచి వారికేంటే బలహీనులే. మొదటి నుంచి వీరి ఆసకి&త ఆగ్నేయాసియా మీదనే ఉండటం వల్ల భారతదేశ వ్యాపారాన్ని గురించి తగిన శ్రద్ధ చూపలేదు. హాలెండ్‌లో అధికారంలో ఉన్న స్టాడోహోల్డర్‌కు డచ్ వ్యాపారంమీ ఏవిధమైన అధికారం లేని కారణాన కంపెనీ ఉద్యోగులలో రాజభీతి లేకపోయింది. అవినీతి ప్రబలింది. సుశిక్షితులైన ఫ్రెంచ్, ఇంగ్లీష్ సేనల ముందు వీరి సేవలు తీసికట్టు అయినాయి. రాబర్ట్ క్లైవ్ 1759లో బెంగాల్ నందలి డచ్చి స్థావరమైన చిన్సురాను ద్వంసం చేయటం, 17వ శత్బాంలో యూరప్‌లో జరిగిన యుద్ధాలలో హాలెండ్ తలదూర్చడం కూడా భారతదేశంలో డచ్చి వారి ప్రాబల్యం క్షీణించడానికి కారణాలయినాయి.

## 3.4 డేనులు స్థావరాలు :-

డెన్మార్క్ ప్రజలకు డేనులని పేరు. డేనులు 1616లో తూర్పు ఇండియా వర్తక సంఘాన్ని స్థాపించారు. దోలండ్ క్రేప్ 1620లో తంజావూరు రఘునాధ నాయకుని ప్రాపు సంపాదించి గ్రాన్క్యెబార్‌లో వర్తక స్థావరాన్ని నెలకొల్పటానికి అనుమతి సంపాదించాడు. ఆ తరవాత కెప్టెన్ ఓర్ గెడ్డె రఘునాధ నాయకునితో సంధి చేసుకొని అక్కడ దేన్స్‌బర్గ్ దుర్గానికి పునాదులు వేశాడు. భారతదేశం నుంచి వర్తక సామాగ్రిని, దినుసులను మలయాదీవులకు తీసుకొనిపోయి, అక్కడ నుంచి సుగంధ ద్రవ్యాలు భారతదేశానికి తీసుకొని రావటం డేనుల ప్రధాన వర్తకం. ఒరిస్సాలోని బాలసోర్‌లో డేనులు నిర్మించిన ఫ్యాక్టరీని స్థానిక పాలకుడు 1642లో ధ్వంసం చేశాడు. 1676లో డేనులు సెరాంపూర్‌లో ఒక స్థావరం నెలకొల్పారు. డేనులు తమ స్థావరాలన్నిటినీ 1845లో ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి పన్నెండున్నర లక్షల రూపాయలకు అమ్మివేశారు.

**ఆంగ్లేయుల స్థావరాలు :-**

క్రీ.శ 15,16 శతాబ్దాలలో ఫ్రాన్స్, స్పెయిన్ రాజ్యాలతో పోల్చి చూస్తే ఇంగ్లండ్ ఐరోపాలో అంత బలమైన రాజ్యం కాదు. సుగంధ ద్రవ్యాలను, తదితర తూర్పు దేశాల సామగ్రిని ఆంగ్లేయులు ఇటలీ నావలలో దిగుమతి చేసుకొనేవారు. ఆంగ్లేయులు ఊలు దుస్తులను తయారు చేసి వాటిని ఆసియాలో విక్రమించడానికి ప్రయత్నాలు చేసేవారు. భౌగోళిక ఉనికి వల్లగాని, సుదర ప్రయాణాలు చేసే నావలు లేనందువల్ల గాని ఈ కాలంలో ఇంగ్లండ్ తక్కిన ఐరోపా రాజ్యాలతో పోటీ చేసే పరిస్థితి ఏర్పడలేదు.

**ఆంగ్లేయ కంపెనీ స్థాపన :-**

16వ శతాబ్ది అంతానికి ఇంగ్లండ్ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. స్పెయిన్‌తో వైరం వల్ల ఇంగ్లండ్ స్వతంత్ర వలస విధానాన్ని రూపొందించుకోవలసి వచ్చింది. నూతన మార్గాల అన్వేషణకు, తూర్పు దేశాలతో వలసల స్థాపనకు ఆంగ్లేయులు తీవ్ర ప్రయత్నాలు చేసినారు. ఫ్రాన్సిస్ డ్రేక్ అనే ఆంగ్ల నావికుడు తొలిసారిగా 1579లో మొలాకస్‌ను సందర్శించాడు. ఆంగ్లేయ నౌకలు కూడా సుదీర్ఘ సముద్రయానం చేలవని ఇతడు నిరూపించాడు. రాల్ఫ్ పిచ్ అనే ఆంగ్లయు నావికుడు 1583లో పర్షియా జల సంధిని చేరగా, అచట గల పోర్చుగీసువారు అతనిని నిర్బంధించినారు. రాల్ఫ్ ఫిచ్ తప్పించుకొని పారిపోయి మలాకా సందర్శించి ఇంగ్లాండ్ చేరినాడు. ఇతడు భారతదేశ సంపదను గురించి ఆంగ్ల ప్రజలకు తెలియజేసినాడు. ఆంగ్లేయులు భారతదేశంలో వర్తక సంబంధాలు ఏర్పరచుకోవడానికి ఉవ్విళ్ళూరుతుండేవారు. 1585లో 'స్పానిష్ ఆర్మడా'ను విధ్వంసం చేయడంలో ఇంగ్లండ్ సముద్రాధిపత్యం గుర్తింపుకు వచ్చింది. ఆంగ్లేయ వర్తకులు తూర్పు దేశాలతో వర్తక వ్యాపారాలు జరపడానికి ఒక సంఘంగా ఏర్పడగా, ఇంగ్లండ్ రాణి వారికి అధికార అనుమతిని మంజూరు చేసింది. ఈ విధంగా 1600 సంవత్సరంలో 'ది గవర్నర్ అండ్ కంపెనీ ఆఫ్ మర్చంట్స్ ఆఫ్ లండన్ ట్రేడింగ్ ఇన్‌టుది ఈస్ట్ ఇండీస్' అనే ప్రథమ ఆంగ్లేయ వర్తక వ్యాపార కంపెనీ ప్రారంభమయింది. ఈ కంపెనీ వ్యవహారాలను గవర్నర్, డైరెక్టర్ల సంఘం పర్యవేక్షించగలవు.

**ఆంగ్లేయుల సముద్రయానాలు :-**

1600 సంవత్సరంలో ఆంగ్లేయులు లండన్‌లో స్థాపించిన కంపెనీ ఆధ్వర్యంలో తూర్పు దేశాలకు అనేక నౌకాయానాలు జరిగినాయి. (1) జాన్ లాంకెస్టర్ నాయకత్వంలో మొట్టమొదటి బ్రిటీష్ నౌక 1602లో ఇండోనేషియాలోని 'ఏకిన్' రేవు పట్టణం చేరింది. 'బాంటమ్'లో వారు స్థాపించిన ఫ్యాక్టరీ కొద్ది కాంలోనే వారి తూర్పు దేశాల వ్యాపారానికి ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చెందింది. (2) హెన్రీ మిడిల్‌టన్ నాయకత్వంలో బయలు దేరిన రెండో నౌకా బృందము సుగంధ ద్రవ్యాలు పండించే అంబియానా బందా ద్వీపాలతో ప్రత్యక్ష వ్యాపార సంబంధాలను నెలకొల్పడానికి తోడ్పడింది. ఆంగ్లేయుల నౌకాయానం పట్ల ఆదిలో నిర్లక్ష్యం ప్రదర్శించినా స్పెయిన్ వారు క్రమేపి వారి వర్తక వ్యాపారాలు అభివృద్ధి తమ సుగంధ ద్రవ్యం వర్తకానికి హానికరమని గుర్తించినారు. ఆంగ్లేయుల నౌకాయాన కార్యక్రమాలను ప్రతిఘటించడానికి తీవ్ర ప్రయత్నాలు చేసినారు. (3) బ్రిటీష్ కంపెనీ వారు 1608లో కెప్టెన్ హాకిన్స్ నాయకత్వంలో నెరపిన మూడో నైకాయానం చారిత్రాత్మకమయినది. హాకిన్స్ భారతదేశంలోని సూరత్ రేవుపట్టణం చేరి మొగల్ దర్బారును సందర్శించినాడు. ఆనాటి మొగల్ చక్రవర్తి జహంగీర్ హాకిన్స్‌కు దర్శనమివ్వడమే గాక, ఆంగ్లేయులు సూరత్‌లో స్థావరమేర్పరచుకోవడానికి అనుమతి ఇచ్చినాడు. కాని పోర్చుగీసువారి ప్రాబల్యం, కుతంత్రం వల్ల ఈ అనుమతి రద్దు అయింది.

భారతదేశంలో వర్తక వ్యాపారాలు లాభసాటి కాగలవని, భారతదేశ వస్త్రాలకు ఆగ్నేయాసియాలో మంచి గిరాకి ఉందని

బ్రిటీష్ కంపెనీ భావించి తన కార్యక్రమాలను తదనుగుణంగా రూపొందించుకొన్నది.

## సూరత్‌లో వర్తక స్థావరం ఏర్పాటు :-

1612లో ఇంగ్లీష్ సేనాని కెప్టెన్ థామస్ బెస్ట్ సూరత్ సమీపాన తపతీ ముఖద్వారం దగ్గర ఉన్న స్వ్యారీ దీపం వద్ద పోర్చుగీసు వారిని నౌకా యుద్ధంలో ఓడించి ఇంగ్లీష్ వారి నౌకా ఇటాధిక్యతను నిరూపించాడు. ఈ విజయ ఫలితంగా మొగల్ ఆస్థానంలో ఇంగ్లీష్ వారి నౌకా బలాధిక్యతను నిరూపించాడు. ఈ విజయ ఫలితంగా మొగల్ ఆస్థానంలో ఇంగ్లీష్ వారి పలుకుబడి పెరిగింది. ఫలితంగా 1613లో సూరత్ వద్ద ఒక శాశ్వత వర్తక కేంద్రం నెలకొల్పుకోవడానికి జహంగీర్ ఇంగ్లీష్ వారికి అనుమతి ఇచ్చాడు. ఇంగ్లండ్ రాజైన మొదటి జేమ్స్ తరపున 1615లో జహంగీర్ వద్దకు రాయబారిగా వచ్చిన సర్‌థామస్‌లో విజ్ఞుడు, కార్యదక్షుడు. ఇతడు జహంగీర్ మనన్నను పాత్రుడై, సూరత్‌లో మాత్రమే గాక ఆగ్రా, అహ్మదాబాద్, బుర్హాన్‌పూర్‌లలో కూడా ఇంగ్లీష్ వారు ఫ్యాక్టరీలు నిర్మించుకోడానికి అనుమతి సంపాదించాడు. సూరత్‌లోని ఇంగ్లీష్ ఫ్యాక్టరీ విస్తారమైన వ్యాపారం చేసి చాలా సంపన్నం అయింది. 1657లో దానిని ఇండియాలోని ఇంగ్లీష్ వర్తక స్థావరాల కంటే ప్రెసిడెన్సీగా (అధ్యక్ష స్థానం) గుర్తించారు.

## బొంబాయిని పొందడం :-

ఇంగ్లాండ్ రాజైన రెండో ఛార్లెస్ 1661లో పోర్చుగీస్ రాకుమారె&త కేథరిన్‌ను వివాహమాడి బొంబాయి ద్వీపాన్ని కట్నంగా పొందాడు. ఆనాడు ఇంగ్లీష్‌వారు కాని, పోర్చుగీస్‌వారు కాని బొంబాయికి గల ప్రాముఖ్యాన్ని గుర్తించలేదు. 1668లో ఛార్లెస్ బొంబాయిని ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి సంవత్సరానికి 10 పౌనులకు అద్దెకు ఇచ్చాడు. దానిని సూరత్‌లో అధ్యక్షుడుగా ఉన్న ఆక్సెన్‌డెన్ స్వాధీనం చేసుకొన్నాడు. భారతదేశంలో బొంబాయి ఇంగ్లీష్ వారి ప్రాబల్యానికి ఆధారం కాగలదని, దానికి గొప్ప భవిష్యత్ కలదనీ ఆక్సెన్ డెన్ ఊహించాడు. అతను దాని అభివృద్ధికి పాటుపడ్డాడు. దానిలో ఒక కోట కట్టి దానిని సైన్యంతో నింపాడు. 1669 నుంచి 1677 వరకు సూరత్ ప్రెసిడెంట్‌గా, బొంబాయి గవర్నర్‌గా ఉన్న గెరాల్డ్ ఆంగియర్ బొంబాయి ప్రసిద్ధికి కారకుడు. అతను దేవును బలపరచి, నౌకానిర్మాణ స్థలాన్ని నిర్మించి, న్యాయస్థానాన్ని ఏర్పరచి, భద్రతా దళాన్ని రూపొందించి, అన్ని మతాల, అన్ని వర్గాల వర్తకులకు దక్షణ కల్పించి, బంబాయి అభివృద్ధికి కారకుడయ్యాడు. అతని హయాంలో బొంబాయి జనాభా మూడింతలయి 60 వేలకు పెరిగింది. శివాజీ మొదటిసారి సూరత్ దోచినపుడు, ఆక్సెన్‌డెన్, రెండోసారి శివాజీ దానిని దోచినపుడు ఆంగియర్ ధైర్యంగా శివాజీని ఎదుర్కొనడానికి సిద్ధమై, అచటి ఇంగ్లీష్ వారి ప్రాణాలను, ఆస్తులను కాపాడారు. 1687లో పశ్చిమ భారతంలోని ఇంగ్లీష్ కంపెనీలకు బొంబాయిని 'ప్రెసిడెన్సీ' చేశారు.

## ఆంధ్రదేశంలో ఆంగ్లేయుల వర్తక స్థావరాలు : మచిలీపట్నం :-

1608 నాటికి ఆంధ్ర కోస్తా ప్రాంతంలో వర్తక స్థావరాలు ఏర్పరచుకోవలెనని ఇంగ్లీష్ కంపెనీ ప్రయత్నాలు ప్రారంభించింది. పులికాట్ రేవుపట్టణం వారి దృష్టి నాకర్షించింది. 1611లో ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ వారు కెప్టెన్ హిప్పన్ నాయకత్వంలో 'గ్లోబ్' నైకలో మచిలీపట్నం చేరి, అక్కడ గోల్కొండ సుల్తాన్ అనుమతితో ఫ్యాక్టరీని స్థాపించారు. తరవాత సుల్తాన్ అనుమతితోనే తమ ఫ్యాక్టరీ చుట్టూ ఒక కోట నిర్మించారు. మచిలీపట్నం చక్కటి నౌకాశ్రయం మాత్రమేగాక, నేత పరిశ్రమకు, కలంకారీ వస్త్రాలకు, పెట్లుప్పుకు, వజ్రాలకు, కెంపులకు వ్యాపార కేంద్రం. అందుచేత వారు తమ తూర్పు తీర వర్తక స్థావరాలకు మచిలీపట్నాన్ని కేంద్రం చేసుకొన్నారు. విదేశా వాణిజ్య విషయంలో నేడు బొంబాయికి గల స్థానం నాడు మచిలీపట్నానికి ఉండెను, కాని అప్పటికే అక్కడ ఉన్న డచ్ వారి పోటీ వల్ల, పోర్చుగీసు వారి అసూయ ద్వేషాల వల్ల, స్థానికాధికారుల పేడన వల్ల ఇంగ్లీష్ వర్తకాలు చాలా

ఇబ్బందులకు గురి అయ్యారు. తమ ఇబ్బందులను గోల్కొండ సుల్తానుతో మొద పెట్టుకొన్నారు. కాని వారి విన్నపాలు అరణ్యరోదనలయ్యాయి. కానీ నూలు బట్టల వ్యాపారంలో వచ్చే అధిక లాభాల వల్ల వారు ఆ ఇబ్బందులన్నిటినీ పదేండ్ల పాటు సహించి ఉన్నారు. చివరకు వారచట నిలువలేక 1621లో పులికాట్ వద్ద ఒక వర్తక కేంద్రాన్ని స్థాపించుకొన్నారు. కాని ఇక్కడ కూడా వారు డచ్చి వారి పోటీని ఎదుర్కోలేక, 1626లో పులికాట్‌కు 60 కిమీ. ఉత్తరంగా నెల్లూరు జిల్లాలోని దుగరాజ పట్నానికి సమీపంలో ఉన్న ఆర్మగాన్ వద్ద ఒక ఫ్యాక్టరీని నిర్మించుకొన్నారు. ఆర్మగాన్ మంచి నౌకాశ్రయం కాదు. దానికి తోడు పరిసర ప్రాంతాలలో నాణ్యత గల బట్టలు నేసేవారు, తయారు చేసేవారు లేక పోవడంతో ఇంగ్లీష్ వారు ఒకత&త స్థావరాలకై మళ్ళీ అన్వేషణ ప్రారంభించారు. ఈలోగా 1632 నవంబర్‌లో సుల్తాన్ అబ్దుల్లా హుసేన్ కుతుబ్‌షా ఇంగ్లీష్ వారికి 'బంగారు ఫర్మానా' జారీ చేశాడు. దీని ప్రకారం మచిలీపట్నం, నిజాంపట్నం, భీమునిపట్నం వద్ద వర్తక స్థావరాలు నెలకొల్పుకొని యదేచ్ఛగా వ్యాపారం చేయటానికి ఇంగ్లీష్ వారికి హక్కు లభించింది. ఇంగ్లీష్ వారు మళ్ళీ తమ వ్యాపార కేంద్రాన్ని మచిలీపట్నానికి మార్చుకొన్నారు. 1682లో విశాఖపట్నంలో ఇంగ్లీష్ వారు ఒక ఫ్యాక్టరీని నెలకొల్పారు. ఈ ఫ్యాక్టరీ 1691 తర్వాత క్రమంగా వృద్ధి చెంది తూర్పు సముద్రతీరంలో ప్రముఖ వ్యాపార కేంద్రంగా రూపొందింది. తూర్పు గోదావరా జిల్లాఓలని తీర -పాంతంలో ఇజర్‌లో 1708లో ఇంగ్లీష్ వారు మరి ఒక వ్యాపార కేంద్రాన్ని నెలకొల్పారు.

## మద్రాస్ వర్తక స్థావరం ఏర్పాటు :-

మచిలీపట్నంలో స్థిరపడిన బ్రిటీస్ కంపెనీ ఆర్మగాన్‌లోని తమ వర్తక కేంద్రము లాభసాటిగా లేనందువల్ల దానిని మూసివేయమని అక&కడి అధికారులను ఆదేశించింది. అంతేగాక 1638-39లో కంపెనీ డైరెక్టర్ల ఆదేశం మీద ఆర్మగాన్ ఫ్యాక్టరీకి ప్రెసిడెంట్‌గా ఉన్న ఫ్రాన్సిస్‌డే ఆర్మగాన్‌కు ప్రత్యామ్నాయ స్థలానికై పుదుచ్చేరి ప్రాంతంలో అన్వేషణ ప్రారంభించాడు. ఈ విషయం చంద్రగిరి రాజైన మూడో వెంకటపతి రాయల స్థానిక ప్రతినిధి దామెర్ల వెంకటాద్రికి తెలియ వచి&చంది. చంద్రగిరి రాజ్య భూభాగంలో తమ స్థావరం ఏర్పరచుకోమని ఫ్రాన్సిస్‌డేకు కబురు పంపినాడు. మద్రాసుకు పశ్చిమాన సాన్నామలై వద్ద నున్న వెంకటాద్రి సోదరుడు అయ్యప్ప ఈ ప్రతిపానను సమర్థించినాడు. వారి ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఫ్రాన్సిస్‌డే ఫ్యాక్టరీ నిర్మాణాన్ని అనువైన ప్రదేశం కోసం మద్రాస్ పట్నం వద్ద బ్రిటీష్ ఫ్యాక్టరీని, కోటను నిర్మించడానికి దామెర్ల సోదరులతో సంప్రదింపులు ప్రారంభించాడు. 1639లో చంద్రగిరి రాజు దీనికి అనుమతి మంజూరు చేసినాడు. దామెర్ల సోదరుల తండ్రి అయిన చెన్నప్ప పేరుతో ఈ నూతన నగరం చెన్నప్ప పట్నం లేదా చెన్నపట్నంగా వ్యవహారంలోకి వచ్చింది. ఎందరో నేత పనివారు ఈ ప్రదేశానికి తరలి వచ్చి స్థిరపడినారు. ఆంగ్లేయులు కోటను నిర్మించుకోవడానకి, టంకసాలను నిర్మించుకోవడానకి ఈ నూతన రేవు ప్టణం ఎగుమతి, దిగుమతి సుంకాల ఆదాయంలో సగభాగం పొందేటట్లు అంగీకారం కుదిరింది. ఫ్రాన్సిస్‌డే చేసుకొన్న ఈ ఒప్పందాన్ని కంపెనీ అధికారులు అంగీకరించి ధీవీకరించినారు. 1640లో మద్రాస్ పట్నం వశం చేసుకొని 'సెయింట్ జార్జి కోట' నిర్మాణం ప్రారంభించారు. నేతపనివారు స్థిరపడిన చెన్నపట్నం, ఆంగ్లేయులు కోట నిర్మించుకొన్న మద్రాస్ పట్నం ప్రాంతాలు కొద్ది కాలంలోనే కలసిపోయి ఒకే నగరంగా రూపొందినాయి. ఆంగ్లేయులు ఈ నగరాన్ని మద్రాస్ అని, స్థానికులు చెన్నపట్నం అని వ్యవహరించేవారు. 1641 సెప్టెంబర్ 24న మద్రాస్ నగరం ఆంగ్లేయుల తూర్పు తీర స్థావరాలకు ముఖ్య కేంద్రంగా ప్రకటించబడింది. 1684లో మద్రాస్ ఒక ప్రెసిడెన్సీగా గుర్తింపు పొందింది. 1688లో నగర స్థానిక ప్రభుత్వం ఏర్పాటు అయింది.

ఆంగ్ల కంపెనీ భారతదేశ తూర్పు కోస్తాలో మచిలీపట్నం, మద్రాస్ నగరాలను కేంద్రంగా చేసుకొని త్వరిత గతిన అభివృద్ధి సాధించినా, తమ దేశంలో కొన్ని ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చింది. 1635లో ఇంగ్లండ్ రాజు మొదటి చార్లెస్, భారతదేశంలో వర్తకం చేసుకోవడానికి మరొక కంపెనీకి అనుమతి ఇవ్వడంతో రెండు ఆంగ్ల కంపెనీల మధ్య పోటీ ఏర్పడింది.

రెండు కంపెనీలు ఆర్థికంగా దెబ్బ తిని, చివరకు ఒకే కంపెనీగా మారడానికి అంగీకరించినాయి. ఈ నూతన కంపెనీకి నాణేల ముద్రణ హక్కు ఇవ్వబడింది. అంతేగాక భారతదేశంలోని ఆంగ్లేయులపై శాసన అధికారం, స్థానిక ప్రభువులతో శాంతి, యుద్ధ ఒడంబడికలు చేసుకోవడానికి అధికారం ఇవ్వబడ్డాయి.

## బ్రిటీష్ కంపెనీ పాలన :-

కంపెనీ వ్యవహారాలు చూడటానికి వాటాదారులంతా కలసి 'కోర్టు ఆఫ్ డైరెక్టర్సు'గా ఏర్పడినారు. వీరు కార్యకలాపాలను చూడడానికి 'బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్' ను ఎన్నుకొనేవారు. ఒకవైపు ప్రభుత్వంతోను, మరోవైపు వాటాదారులతోను, ఇంకొక వైపు కంపెనీ ఉద్యోగులతోను దానికి సంబంధం ఉండేది. కంపెనీకి సంబంధించిన అన్ని విషయాలలో ఇది ప్రాధాన్యం వహించేది. సూరత్‌లో ఫ్యాక్టరీని నిర్మించిన తరవాత దాని మీద ప్రెసిడెంట్‌ను మాత్రమే నియమించినారు. 1661 వరకు కంపెనీ వ్యవహారాలను సూరత్ ప్రెసిడెంట్ నడిపినాడు. ఇతర చోట్ల ఉన్న అధికారులకు ప్రత్యేక అధికార నామం లేదు. కాని బొంబాయి, హుగ్లీ, చెన్న పట్టణాలు మూడింటినీ మూడు ప్రాంతాలకు పాలనా కేంద్రాలుగా చేసినారు. వాటిని ప్రెసిడెన్సీలు అన్నారు. వీటిపై గవర్నర్‌లను నియమించినారు. కంపెనీకి వస్తున్న లాభాలకు ఈర్ష్య చెంది అనేక మంది ఆంగ్లేయులు కంపెనీకి గుత్తాధికారం కూడదని వాదించినారు. 1600 నుంచి 1715 లోపల ఇంగ్లండ్‌లో ఎన్నో రాజకీయ మార్పులు జరిగినాయి. రెండు ప్రత్యర్థి కంపెనీలు పుట్టి గిట్టినాయి. చివరకు అన్నింటినీ కలిపి 1700లో సమైక్య ఆంగ్లేయ వర్తక ప్రాగ్దేశ వ్యాపార సంఘము అనే కొత్త పేరుతో కంపెనీ కార్యకలాపాలు జరిపింది. మొగలులు బలహీనపడడం కారణంగా, దేశంలో చెలరేగుతున్న అలజడి పరిస్థితుల కారణంగా కంపెనీ వారు తమ ప్రభుత్వం నుంచి క్రమంగా ఎక్కువ అధికారాలను పొందినారు. బొంబాయి, మద్రాస్, కలకత్తా ప్రెసిడెన్సీలలో గవర్నర్‌లు సొంత సేనలను సమకూర్చుకోవటానికి, బలిష్టమయిన కోటలు కట్టుకోవడానికి, ఆత్మ రక్షణ కోసం యుద్ధం ప్రకటించటానికి హక్కులు సంపాదించారు. ప్రతి ప్రెసిడెన్సీలో గవర్నర్, అతని కౌన్సిల్ సర్వాధికారులు. న్యాయాన్ని కూడా వీరే పరిపాలించినారు. ప్రతి ఫ్యాక్టరీలో ఫ్యాక్టరీ అకౌంటెంట్, అప్రంటీస్, రైటర్, మర్చంట్, సీనియర్ మర్చంట్ అని అనేక రకాల హోదాల వారు ఉండేవారు. వీరంతా ఫ్యాక్టరీ లేక కోట ప్రెసిడెంట్ అధికారం కింద ఉండేవారు. మొదట ఉదోయ&గులు కుటుంబాలతో ఉండటానికి అనుమతించలేదు. దాని కారణంగా అందరికీ వంటశాల, భోజనశాల ఒక్కటే ఉండేది. జెండాలో, జాబాలతో, పిరంగి మోతలతో బయలుదేరే హక్కు ఒక్క గవర్నర్‌కు మాత్రమే ఉండేది.

## 3.6 ఫ్రెంచి వారి స్థావరాలు :-

భారతదేశానికి వర్తకం కోసం వచ్చిన ఐరోపా వారిలో ఫ్రెంచి వారు కడపటివారు. ఆధునిక యుగం ఆరంభమయిన తరవాత బూర్బన్ వంశ స్థాపన జరిగేటంతవరకు ఫ్రాన్స్ అంతఃకలహాలలోను, ఐరోపా ఖండ వ్యవహారాలోను మునిగి ఉంది. తొలి బూర్బన్ వంశ రాజులు స్వదేశ వ్యాపారాన్ని, పరిశ్రమలను వృద్ధి పరచినారు. వీరు 1656లో బెర్నియర్‌ను భారతదేశ స్థితిగతులను పరిశీలించడానికి, మొగల్ చక్రవర్తి నుంచి వర్తకానికి అనుమతి పొందడానికి పంపినారు. బెర్నియర్ సూరత్‌లో దిగినప్పుడే మొగల్ సింహాసనం కోసం వారసత్వ యుద్ధం మొదలయింది. ఇతడు రాజధాని చేరి ఔరంగజేబ్‌ను దర్శించాడు. ఢిల్లీలో కొంతకాలం గడిపినాడు. చక్రవర్తి ఆదరాభిమానాలతో తిరిగి వెళ్ళినాడు.

ఫ్రాన్స్ రాజు 14వ లూయీ యొక్క ఆర్థికమంత్రి కోల్బర్ట్ ప్రోత్సాహంతో 1664లో ఫ్రెంచి 'ఈస్టిండియా కంపెనీ' ఏర్పడి భారతదేశంలో వాణిజ్యం ప్రారంభించింది. ఇది ప్రభుత్వ పరమైన కంపెనీ. ఈ కంపెనీ ఆఫ్రికా తూర్పు తీరంలో ఉన్న మెడగాస్కర్, మారిషస్ దీవులను కేంద్రాలుగా చేసుకొని భారతదేశంపై తన దృష్టిని కేంద్రీకరించింది. కారన్ అనే ఫ్రెంచి నౌకాదళాధిపతి

1668లో సూరత్‌లో మొట్టమొదటి ఫ్రెంచి వర్తక కేంద్రం స్థాపించాడు. మెర్కారీ అనే పారశీక మిత్రుని సహాయంతో కారన్ గోల్కొండ సుల్తాన్ అబ్దుల్లా కుతుబ్‌షా అనుగ్రహం పొంది 1669లో మచిలీపట్నంలో ఫ్యాక్టరీని స్థాపించాడు. ఫ్రెంచివారి ఎగుమతుల, దిగుమతులపై పన్ను మినహాయింపును కూడా గోల్కొండ సుల్తాన్ నుంచి కారన్ పొందగలిగాడు. ఫ్రెంచివారు 1672లో శాంథోమ్‌లో స్థాపించిన స్థావరం డచ్ వారి ప్రతిఘటన వలన ఫలించలేదు. కారణ& స్థానంలో ఫ్రెంచి స్థావరాలకు డైరెక్టర్ జనరల్‌గా వచ్చిన ఫ్రాన్సిస్ మార్టిన్ వాలి కొండా పురాన్ని పొంది అచట పుదుచ్చేరి నిర్మించినాడు. ఇతడు పుదుచ్చేరిని చక్కని రేవు పట్టణంగా అభివృద్ధి చేసినాడు. ఫ్రెంచి వారి వర్తకాభివృద్ధికి ఇతడు చాలా కృషి చేశాడు. పాండిచ్చేరిలో సెయింట్ లూయీ కోట నిర్మించాడు. అనేక ఆర్థిక, రాజకీయ ఇబ్బందులను ఎదుర్కొన్నప్పటీ మార్టన్ పాండిచ్చేరిని గొప్ప ఫ్రెంచి స్థావరంగా తీర్చిదిద్దాడు. సూరత్, బొంబాయి, కాలికట్, బాలసోర్, మచిలీపట్నాలలో కూడా ఫ్రెంచివారు తమ ఫ్యాక్టరీలు స్థాపించారు. 1710లో మార్టిన్‌ను ఫ్రెంచి ప్రభుత్వం ఫ్రెంచి స్థావరాలకంతా గవర్నర్‌గా నియమించింది. మార్టిన్ పాలనలో ఫ్రెంచి వాణిజ్యం విరివిగా సాగి, ఫ్రాన్స్‌కు అనేక లాభాలు చేకూరాయి. మార్టిన్ గొప్ప ఊహాశక్తి, రాజకీయంగా ముందు చూపు కలవాడు. మార్టిన్ మరణం తరవాత లెనాయర్ రాక వరకు ఫ్రెంచి ప్రాబల్యం క్షీణావస్థలో ఉంది. ఇట్టి స్థితిలో లెనాయర్, డ్యూమా, డూప్లే మొదలైన వారు ఫ్రెంచి గవర్నర్‌లుగా వచ్చి ఫ్రెంచి వారి ప్రాబల్యం పెంచినారు. లెనాయర్ కాలంలో ఫ్రెంచి వారు మచిలీపట్నం, కాలికట్, మాహె, యానంలలోస్థావరాలు స్థాపించారు. డ్యూమా మొగల్ చక్రవర్తి నుంచి నాదేలు ముద్రించే హక్కును పొందాడు. తంజావూరు పాలకుడైన సాహూకి సాయంచేసి అతని నుంచి కారైకాల్‌ను డ్యూమా పొందాడు. డ్యూమా తదవాత ఫ్రెంచి గవర్నర్‌గా వచ్చిన డూప్లే ఇంగ్లీష్ వారిని తరిమి వేసి భారతదేశంలో ఫ్రెంచి సామ్రాజ్యం స్థాపించటానికి ప్రయత్నించాడు.

### పాలనా విధానము :-

ఫ్రెంచి వారి ప్రధాన కేంద్రం పుదుచ్చేరి (పాండిచ్చేరి). దానిపైన గవర్నర్ అధికారి. అన్ని ఫ్యాక్టరీల డెరెక్టర్‌లు ఇతని అధికారంలో ఉండవలె. ఫ్రాన్స్‌లో ప్రభుత్వమే వీర పై సర్వాధికారి. ఫ్రెంచి ప్రభుత్వమే గవర్నర్‌ను, ఇతర ఉద్యోగస్థులను నియమించింది.

### సమీక్ష :-

18వ శతాబ్దంలో ఐరోపా వారు ఎక్కడికక్కడ స్థావరాలను ఏర్పరచుకొని స్థిరపడే నాటికి మొగల్ సామ్రాజ్యం క్షీణించి అనేక కొత్త రాజ్యాలు ఉద్భవించినాయి. దూర దక్షిణ ప్రాంతంలోపాళెయగార్లు పోయి కర్ణాటక నవాబు, మైసూర్ సుల్తానులు వచ్చినారు. దక్కన్‌లో దక్కన్ సుల్తానులు పోయి పశ్చిమాన మహారాష్ట్రుల రాజ్యం, తూర్పున అసఫ్‌జా రాజ్యం స్థాపితమయినాయి. విదేశీ వర్తకులు అంతా బెంగాల్‌లో నామమాత్రంగా మొగల్ అధికారంలో ఉండి పడమటి, తూర్పుతీరాలలో ఆయా రాజుల ఆధీనంలో వర్తకాన్ని సాగిస్తూ వారిలో తగాదాలకు దిగినారు. ఈ విషయంలో ఆంగ్లేయులు, ఫ్రెంచివారు ప్రధాన పాత్ర వహించినారు.

## 3.7 ఆంగ్లో - ఫ్రెంచి సంఘర్షణ - పరిచయం :-

భారతదేశానికి వర్తకం కోసం వచ్చిన ఐరోపా వారి వర్తక స్థావరాల బలాబలాలలో 18వ శతాబ్ది ప్రారంభం నాటికి అనేక మార్పు వచ్చాయి. పోర్చుగీసు వారికి డయ్యూ, గోవా, డచ్ వారికి కొచ్చిన్, నాగపట్టణం, చిన్ సూరా, శాంథోమ్‌లు, డేన్‌లకు ట్రాంక్విబార్ మాత్రమే మిగిలితే ఫ్రెంచివారు చందర్‌నగర్, పాండిచేరి, మాహే, కరైకాల్, మచిలీపట్నం, కాలికట్, సూరత్‌లలో ఆంగ్లేయులు బొంబాయి, మద్రాస్, సెయింట్ డేవిడ్ కోట, హుగ్లీ, కలకత్తా మొదలగు చోట్ల స్థిరంగా నిలిచిపోయారు. కడపటి మొగలుల కాలంలో ఉత్తర భారతదేశంలో మహారాష్ట్రులకు, మొగలులకు జరిగిన యుద్ధాలు, అయోధ్య, బెంగాల్ నవాబ్‌ల వైషమ్యాలు,

నాదర్‌షా, అహమ్మద్‌షాల దండయాత్రలు దక్షిణాదిలో, దూరదక్షిణంలో మహారాష్ట్రులకు, అసఫ్‌జాహి వంశీయులకు, ఆర్కాట్ నవాబ్‌లకు మధ్య ఏర్పడిన తగాదాలు స్వదేశీ రాజులను బలహీనపరచినాయి. మొగలుల నుంచి వర్తకానికి అనుమతిని పొందిన ఐరోపా వారు మొగల్ సార్వభౌమాధికారం క్షీణించటం గమనించి ఆత్మ రక్షణకు అవసరమైన చర్యలను తీసుకోవటం ప్రారంభించటమేగాక మహారాష్ట్రుల ఆధిక్యాన్ని ఎదుర్కోవటానికి కూడా ప్రయత్నించారు. తరచుగా స్వదేశీ వ్యవహారాలలో జోక్యం చేసుకొన్నారు. ఫ్రెంచివారు, ఆంగ్లేయులు ఈ విషయంలో ప్రధాన పాత్ర వహించినారు.

### 3.7.1 ఫ్రెంచి వారు (దక్కన్‌లో ఫ్రెంచి అధికార విస్తరణ) :-

భారతదేశానికి వర్తకం కోసం వచ్చిన ఐరోపా వారిలో ఫ్రెంచి వారు చివరివారు. కరన్ 1667లో సూరత్‌లో ఫ్రెంచి ఫ్యాక్టరీ స్థాపించినాడు. ఇతడు ఆ తరవాత మచిలీపట్నంలో ఫ్యాక్టరీని నిర్మించాడు. మార్టిన్ 1673లో పాండిచేరికి శంఖుస్థాపన చేసినాడు. ఇతడు 1674లో బాలాసార్, కాశింబజార్, చంద్రనగర్ దగ్గర ఫ్యాక్టరీలు నిర్మించాడు. మార్టిన్ ఆధిపత్యంలో పాండిచేరి బాగా వృద్ధి పొందింది. మార్టిన్ తరవాత లెనాయర్, డ్యూమాస్, డూప్లేల కాలంలో ఫ్రెంచి స్థావరాల సంఖ్య పెరిగింది. లెనాయర్ మచిలీపట్నం, కాలికట్, మహే, యానంలలో ఫ్రెంచి స్థావరాలు నిర్మించాడు. డ్యూమాస్ కరైకాల్ సంపాదించినాడు.

పాండిచేరిలో 1741 నుంచి 1754 వరకు డైరెక్టర్ జనరల్‌గా పనిచేసిన జోసఫ్ ఫ్రాంకాయిస్ డూప్లే 1697లో లాండ్రీసిస్‌లో జన్మించాడు. ఇతని తండ్రి చాలా కాలం ఫ్రెంచి ఇండియా వర్తక కంపెనీకి డైరెక్టర్ జనరల్‌గా పనిచేసినాడు. డూప్లేకు వ్యాపార ప్రవీణుని చేయవలెనని తండ్రి సంకల్పించినా ఇతడు మాత్రం గణితాన్ని పఠించి వర్తక వాణిజ్యాలను విసర్జించినాడు. కొంతకాలం అమెరికా, ఇండియా దేశాలను పర్యటించి వచ్చిన డూప్లే గణితాన్ని వదిలి వాణిజ్యాన్ని స్వీకరించినాడు. 1720లో పాండిచేరి కౌన్సిల్‌లో ఉన్నత సభ్యుడుగా నియమితుడయినాడు. తరవాత బెంగాల్‌లో చందర్‌నగర్‌కు అధిపతిగా నియమితుడయినాడు. చందర్‌నగర్‌ను 1731-41 మధ్య కాలంలో కీలక వ్యాపార కేంద్రంగా మార్చి అశేష లాభాలను ఆర్జించి పెట్టినాడు. ఫలితంగా ఫ్రెంచి ప్రభుత్వం ఇతనిని 1742లో పాండిచేరిలో డైరెక్టర్ జనరల్‌గా నియమించింది. డూప్లే పాలనా విధానాన్ని మెరుగుపరిచి, అవినీతిని అరికట్టి ఆర్థిక బలాన్ని పెంపొందించినాడు. ఒకవైపు భారతదేశంలో, దక్కన్‌లో, ఇతర ప్రాంతాలలో జరుగుతున్న సంఘటనలను, మరో వైపు ఐరోపాలో జరుగుతున్న సంఘటనలను గమనించి రాబోయే యుద్ధాలకు తగిన సన్నాహాలను చేయడం ఆరంభించాడు. లెనాయర్, డ్యూమాస్‌లు కేవలం వర్తక సౌకర్యం కోసం, ఆత్మ రక్షణ కోసం సైనిక బలాన్ని వృద్ధిపరిస్తే డూప్లే భారతదేశంలో ఫ్రెంచి రాజకీయ అధికారాన్ని స్థాపించవలెననే తలంపుతో సైనిక సమీకరణ చేసినాడు. డూప్లే 1741లో జీన్ డి ఆల్బర్ట్ అనే వితంతువును వివాహం చేసుకొన్నాడు. జీన్ డి ఆల్బర్ట్ ఫ్రెంచి, పోర్చుగీస్ తల్లిదండ్రులకు జన్మించింది. భారత దేశంలోనే పుట్టి పెరిగిన ఆమె అనేక భారతీయ భాషలలో పరిచయం కలిగి వుంది. భారతదేశపు రాజుల ప్రయోజనాలు, మనస్తత్వాలు ఆమె బాగా అర్థం చేసుకొంది. డూప్లే సామర్థ్యానికి ఆమె సామర్థ్యం తోడయింది. విదేశ వ్యవహారాలలో ఆమె డూప్లేకి సలహాదారయింది. పాండిచ్చేరిలోని భారతీయులు ఆమెకు బేగం జానా అని పిలిచేవారు.

### 3.7.2 ఆంగ్లేయులు :-

ఫ్రెంచి ఆధిపత్యం పెరుగుతున్న రోజులలో ఆంగ్లేయులు కూడా తమ స్థావరాలలో స్థిరపడి పోయినారు. మొగల్ చక్రవర్తి నుంచి 1713-21లలో పొందిన ఫర్మానాల వల్ల ఆంగ్లేయులు ఎన్నో సౌకర్యాలను పొంది వర్తకాన్ని విరివిగా పెంపొందించినారు. మద్రాస్, బొంబాయి, కలకత్తాలలో జనాభా 1744 నాటికి బాగా పెరిగింది. ఫోర్ట్ విలియమ్, సెంట్ జార్జికోట, సెంట్ డేవిడ్ కోట, బొంబాయిలను సైనిక పరంగా బలిష్టం చేసినారు. మహారాష్ట్రులలో ముఖాముఖి యుద్ధానికి దిగకపోయినా వారి శత్రువులయిన

ఆంగ్లేయులకు, జంజీర సిద్దీలకు సహాయం చేసినారు.

1740 వరకు ఆంగ్లేయులు, ఫ్రెంచి వారు తమ తమ స్థావరాలను బలపరచుకొన్నప్పటికీ వారిలో ఏ ఒక్కరికీ భారతదేశంలో వలస రాజ్య స్థాపన చేయవలెననే తలంపు లేదు. కాని ఆ తరవాత దక్షిణంలో, దూర దక్షిణంలో జరిగిన సంఘటనలు, అదే సమయంలో ఐరోపాలో వలస రాజ్యస్థాపన కోసం సముద్ర వ్యాపారంలో ఆధిక్యాన్ని సంపాదించటంలో ఐరోపా వారిలో ఆరంభమయిన తగాదాలు భారతదేశ చరిత్ర గతినే మార్చినాయి. ఐరోపాలో ప్రారంభమయిన పోరాటం భారతదేశానికి కూడా విస్తరించింది. తరాల తరబడి వైషమ్యాలు పెంచుకొన్న ఫ్రెంచి ఆంగ్ల జాతుల వారు ఈ యుద్ధాలలో శత్రు పక్షాలను చేరి పోరాడినారు. వీటినే భారతదేశ చరిత్రలో కర్ణాటక యుద్ధాలు అని అంటారు.

## 3.7.3 కర్ణాటక యుద్ధాలు :-

దూర దక్షిణ ప్రాంతానికే కర్ణాటకమని పేరు. ఈ ప్రాంతంలో అధికారం కోసం జరిగిన యుద్ధాల కావటం వల్ల ఈ యుద్ధాలను కర్ణాటక యుద్ధాలు అన్నారు. ఔరంగజేబ్ కాలంలో బీజపూర్, గోల్కొండ రాజ్యాల పతనంతో వారి ఆధీనంలో ఉన్న కర్ణాటక ప్రాంతాలు కూడా మొగల్ ప్రాంతాలయినాయి. దీనికి తోడు జువషికర్‌ఖాన్ నాయకత్వంలో మొగల్ సేనలు కార్ణటకంలో కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకొన్నాయి. ఇట్లా సంక్రమించిన ప్రాంతాలన్నింటిని ఒకటిగా చేర్చి దానికి కర్ణాటక ప్రాంతమనే పేరు ఇచ్చినారు. మొగల్ చక్రవర్తి ఆర్కాట్‌ను పాలనా కేంద్రంగా చేసి కర్ణాటకంపై ప్రత్యేకంగా నవాబ్‌ను నియమించినాడు. 1710-32లో కర్ణాటకంపై అధిపతిగా ఉన్న సాదతుల్లా ఖాన్ ఒక రకంగా స్వాతంత్ర్యం ప్రకటించినాడు. ఇతని మరణం తరవాత దోస్త్ ఆలీ కర్ణాటకానికి అధిపతి అయినాడు. ఇతని కాలంలో ఒక వైపు పీష్వా బాజీరామ మరో వైపు నిజాం ఉల్ ముల్క్ కర్ణాటకంపై తమతమ అధికారాన్ని స్థాపించవలెనని యత్నించినారు. తంజావూర్ రాజు నుంచి కరైకాల్‌ను పొందటంలో విఫలుడయిన డ్యూమాస్ దోస్త్ ఆలీ అల్లుడయిన చందా సాహెబ్ సహాయంతో కరైకాల్‌ను సంపాదించాడు. తంజావూరు రాజు అభ్యర్థనపై ఛత్రపతి షాహూ తన సేనలను కర్ణాటకం పైకి పంపినాడు. దామల చెరువు యుద్ధంలో దోస్త్ ఆలీ మరణించాడు. చందాసాహెబ్‌ను మహారాష్ట్రులు బందీని చేసి మొదట బీరార్‌కు, తరవాత సతారాకు తీసుకొని పోయినారు. దోస్త్ ఆలీ మరణం తరవాత అనతి కుమారుడు సఫదర్ ఆలీ కర్ణాటక నవాబ్ అయినాడు. ఇతని కాలంలో నిజాం ఉల్ ముల్క్ కర్ణాటకాన్ని జయించి అన్వరుద్దీన్‌ను కార్ణటక నవాబుగా చేసినాడు. ఇదే సమయంలో ఐరోపాలో ఆరంభమయిన ఆస్ట్రియా వారసత్వ యుద్ధం ఇండియాకు కూడా విస్తరించింది.

## 3.7.4 మొదటి కర్ణాటక యుద్ధం (1744 - 48) :-

1740లో ఐరోపాలో ఆస్ట్రియా వారసత్వం యుద్ధం ప్రారంభమయింది. ఈ యుద్ధంలో ఆస్ట్రియాకు రాణి కానున్న మేరియా థెరిసాపై ప్రష్యా పాలకుడు ఫ్రెడరిక్ ది గ్రేట్ దాడి చేశాడు. ప్రష్యా వైపు ఫ్రాన్స్ చేరింది. ఆస్ట్రియా వైపు బ్రిటన్ పోరాడింది. కాని భారతదేశానికి సంబంధించినంత వరకు రెండు దేశాలు ఉదాసీన విధానాన్ని అవలంబించాలని 1742లో ఫ్రెంచి వారు ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీకి చేసిన ప్రతిపాదన ఫలించలేదు. 1745లో బార్నెట్ నాయకత్వంలో ఆంగ్ల యుద్ధ నౌకలు తూర్పుతీరం చేరినాయి. పాండిచ్చేరిలో వున్న డూప్లే, ఆంగ్లేయులు ఫ్రెంచి స్థావరాలను ముట్టడించ కూడదని వారిని ఆజ్ఞాపించవలెనని అన్వరుద్దీన్‌ను కోరుతూ, మారిషస్ దీవులలో అధిపతిగా వున్న లాబార్‌నేస్‌కు సైనిక నౌకా యానాన్ని పంపవలసిందని లేఖ వ్రాసినాడు. 1746లో తూర్పు తీరంలో నాగపట్టణం తీరాన బార్నెట్ ఫ్రెంచి నౌకలను పట్టుకోవడంలో ఇరుపక్షాలకు యుద్ధం ప్రారంభమయింది.

యుద్ధం మొదట్లో బార్నెట్ విజయం సాధించినా ఎనిమిది సైనిక నౌకలతో వచ్చిన లాబార్‌నీస్ యుద్ధగతిని మార్చివేశాడు. ఇతని చేతిలో ఓడి బార్నెట్ బెంగాల్ పారిపోయినాడు. బార్నెట్‌ను పరాభవించి లాబార్‌నీస్ సెయింట్ డేవిడ్ కోటను ముట్టడించినాడు.

## మద్రాస్ ముట్టడి (1746) :-

లాబార్‌నీస్ సెయింట్ డేవిడ్ కోటను మట్టడించగానే అక్కడున్న ఆంగ్ల అధికారి పైటన్ పట్టణం విడిచి పారిపోయాడు. ఫలితంగా తూర్పు కోస్తా అంతా శత్రువు లేకుండా పోయినాడు. వెంటనే డూప్లే మద్రాస్ ముట్టడికి తొందరపడినాడు. లాబార్‌నీస్ సముద్రం వైపు నుంచి డూప్లే భూమిపైన మద్రాస్‌ను ముట్టడించినారు. ఫ్రెంచివారు మద్రాస్‌ను ముట్టడించగానే మద్రాస్ గవర్నర్ మోర్స్ అభ్యర్థనను మన్నించి అన్వరుద్దీన్ ఫ్రెంచి సేనలను ఉపసంహరించవలెనని ఆజ్ఞ ఇచ్చినా డూప్లే తిరస్కరించినాడు. నవాబును శాంతపరచడం కోసం మద్రాస్ తనకు వశం కాగానే నవాబుకే స్వాధీనం చేస్తానని వాగ్దానం చేసినాడు.

## శాంథోమ్ యుద్ధం (1746) :-

డూప్లే వాగ్దానాలను విశ్వసించని అన్వరుద్దీన్ మద్రాస్‌ను తనకు స్వాధీనం చేయమని ఆజ్ఞలు పంపినాడు. కాని ఫ్రెంచి వారు వీటిని మన్నించని కారణంగా మద్రాస్ పైకి తన సేనలను పంపినాడు. ఫ్రెంచి వారిని నవాబు సేనలు నాల్గు వైపులా బంధించినాయి. కాని శాంథోమ్ దగ్గర విడిది చేసి ఉన్న ఆర్కాట్ సేనలను ఏమరుపాటున ఫ్రెంచి సైనికులు ముట్టడించి పరాజితులను చేసి తరిమి వేసినారు. శాంథోమ్ యుద్ధ విజయం ఐరోపా వారి సేనల ముందు భారత సేనలు ఎంత బలహీనమైనవో స్పష్టంగా రుజువు చేసింది. సుశిక్షిత ఫిరంగి దళం ప్రాధాన్యాన్ని తెలియబరిచింది. ఫ్రెంచి వారి గొప్పతనాన్ని ఇనుమడించింది. వారికి ఎన్నో లాభాలను చేకూర్చటమే కాక వారి ఆశలను రెచ్చగొటి&ంది. మద్రాస్‌లో బందీలయిన ఆంగ్లేయులందరినీ డూప్లే పాండిచ్చేరికి చేర్పించినాడు. వీరిలో క్లైవ్ ఒకడు. అయితే తరవాత డూప్లేకు, లాబార్‌నీస్‌కు తగాదాలు ఏర్పడినాయి. డూప్లేకి తెలియకుండా 11 లక్షల గోడాలు ఇస్తే తన సేనలను ఉపసంహరించుకొని సంధి చేసుకొంటానని లాబార్‌నీస్ మోర్త్‌ఓ సంప్రదింపులు జరిపి డబ్బు పుచ్చుకొని తిరుగు ముఖం పట్టినాడు. తన అనుమతి లేకుండా జరిగిన సంధికి తాను బాధ్యుడు కాడని డూప్లే మద్రాస్‌ను ముట్టడించి వశపరచుకొన్నాడు. ఈలోగా తుపాన్ చెలరేగి ఫ్రెంచి నౌకలను సాంతం విధ్వంసం చేసింది. లాబార్‌నీస్ మారిషస్ చేరగానే ఫ్రెంచి ప్రభుత్వం అతనిని పిలిపించి బాస్టల్ బురుజులో బంధించి దేశద్రోహిగా తీర్మానించింది. కొద్ది కాలానికే ఇతనిని విడిచినా 1753లో లాబార్‌నీస్ మరణించినాడు. లాబార్‌నీస్ తన సేనలను ఉపసంహరించుకోవటంలో సముద్రమీద ఫ్రెంచి అధికారం తగ్గటంతో బాటు ఆంగ్లేయుల అధికారం హెచ్చింది. దీనితో సెయింట్ డేవిడ్ కోటను పట్టుకోవలెననే యత్నంలో డూప్లే విఫలుడయినాడు. ఇదే సమయంలో 1748లో ఇంగ్లండ్ నుంచి రేర్ అడ్మిరల్ బోస్ కావెన్ పెద&ద నౌకా దళంలో తూర్పు తీరం చేరి పాండిచ్చేరిని ముట్టడించినాడు. బోస్ కావెన్‌కు యుద్ధ నైపుణ్యం లేక పోవడం వల్ల, ఫ్రెంచి సేనల ధైర్య సాహసాల వల్ల పాండిచ్చేరి ముట్టడిలో ఆంగ్లేయులు పరాజయం పాలయినారు.

ఆస్ట్రియా వారసత్వ యుద్ధం 1748లో అంతంకాగానే డూప్లే తన దండయాత్రలను ఆపుచేయవలసి వచ్చింది. ఐరోపాలో పరిగిన ఎక్స్-లా-ఛాపెలీ సంధిని అనుసరించి ఫ్రెంచి వారు మద్రాస్‌ను తిరిగి ఆంగ్లేయులకు ఇచ్చి దీనికి ప్రతిఫలంగా అమెరికాలో లూయిస్ బర్గ్‌ను పొందినారు. దీనితో ఈ యుద్ధం సమాప్తమయింది.

### 3.7.5 రెండో కర్ణాటక యుద్ధం (1748-56) :-

ఎక్స్-లా-ఛాపెలీ సంధి (1748) ఫ్రెంచి, ఆంగ్ల వర్తక సంఘాల మధ్య సామరాస్యాన్ని స్థాపించలేక పోయింది. దీనికి భారతదేశంలో సంఘటనలు ప్రధాన కారణాలు. 1748|49లో మొగల్ చక్రవర్తి మహమ్మద్‌షా, ఛత్రపతి షాహూ, నిజాం ముల్క్ అసఫ్‌జాహి ముగ్గురూ మరణించగా మూడు చోట్ల వారసత్వ యుద్ధాలు, అంతర్యుద్ధాలు బయలు దేరినాయి. ఇదే సమయంలో మహారాష్ట్రులు చందా సాహెబ్‌ను విడుదల చేసినారు. ఎక్స్-లా-ఛాపెలీ సంధి ఫ్రెంచి వారికి భారతదేశంలో ఎట్లాంటి లాభాన్నీ చేకూర్చలేదు. అందువల్ల డూప్లేకు అసంతృప్తి మిగిలింది. ఎట్లాగయినా ఫ్రెంచి అధికారాన్ని భారతదేశంలో స్థాపించవలెనని నిశ్చయించినాడు. ఇంతకు ముందు జరిగిన యుద్ధంలో నౌకాబల ప్రాధాన్యం స్పష్టమయింది. నౌకా బలంలో ఆంగ్లేయులను అధిగమించనిదే ఫ్రెంచి అధికరా స్థాపనకు అవకాశం కుదరదు. కాని నౌకా దళంతో శత్రువును అధిగమించడం అసంభవం. పశ్చిమంలో బొంబాయి, తూర్పున మద్రాస్, కలకత్తా మూడు వైపులా మూడు బలిష్టమైన స్థావరాలు ఆంగ్లేయులకున్నాయి. అంతేగాక ఫ్రెంచి వారికి తమ ప్రభుత్వం నుంచి వచ్చే సహాయం కేంటే ఆంగ్లేయులకు తమ ప్రభుత్వం నుంచి వచ్చే సహాయం సంపత్తులు ఎక్కువ. ఎన్ని విధాన చూసినా డూప్లేకు ఆంగ్లేయులదే పై చేయిగా కనిపించింది. అయినా డూప్లే ధైర్యాన్ని, పటుట్దలను వీడలేదు. తన ఆశమాలను నెరవేర్చుకోవటానికి డూప్లే స్వదేశ రాజుల యుద్ధాలలో పాల్గొని సుశిక్షుతులయిన తన ఫిరంగి సైనికులతో స్వదేశ సైనికులను ఓడించవచ్చని భావించాడు. అతని ఆలోచనకు తగినట్లుగానే దక్కన్‌లోను, కర్ణాటకంలో రాజకీయంగా అస్తవ్యస్తత ఏర్పడింది. ఈ పరిస్థితులను అదునుగా తీసుకొని తన అదృష్టాన్ని వెతికి పట్టుకోవలెనని డూప్లే భావించాడు. అన్వరుద్దీన్‌ను ఎదిరించడానికి సైన్యంలో వచ్చిన చందా సాహెబ్‌కు డూప్లే స్వాగతం పలికాడు.

నిజాం ఉల్‌ముల్క్ మరణానంతరం అనతి రెండో కుమారుడు నాసిర్ జంగ్ సింహాసనం ఎక్కినాడు. కాని పెద&ద కుమారె&త కొడుకైన ముజఫర్ జంగ్ సింహాసనం తనకు వస్తుందని తగాదాకు దిగాడు. డూప్లే ఒకవైపు చందా సాహెబ్‌తో మరోవైపు ముజిఫర్ జంగ్‌తో రహస్య మంతనాలు జరిపి సంధులు చేసుకొన్నాడు. ఇరువురికీ సైన్యం సహాయం చేయడానికి అంగీకరించినాడు. తనను కర్ణాటకకు నవాబును చేస్తే దక్కన్ సుబా డూప్లేకు వచ్చేటట్లు చేస్తానని చందా సాహెబ్ వాగ్దానం చేశాడు. కొద్ది కాంలోనే ముజిఫర్ జంగ్‌ను నిజామ్‌కు వారసుడుగా, చందా సాహెబ్‌ను కర్ణాటకం నవాబుగా గుర్తిస్తూ ఢిల్లీ నుంచి ఫర్మానా వచ్చింది. ఇది ఇట్లా ఉండగా ఫ్రెంచి వారి ఉనికిని తిలకిస్తున్న ఆంగ్లేయులు ఆర్కాట్ నవాబ్ అన్వరుద్దీన్‌కు ఒక లేఖను పంపి అందులో శాంథోమ్, పాండిచ్చేరీలు తమకు ఇచ్చినట్లయితే రెండు వేల మంది సైనికులతో సహాయం చేస్తామని వాగ్దానం చేసినాడు. కాని డూప్లే దీనిని అన్వరుద్దీన్‌కు అందకుండా చేశాడు.

### అంబూర్ యుద్ధము :-

డూప్లే, ముజఫర్ జంగ్, చందా సాహెబ్‌ల సేనలు 1746లో అన్వరుద్దీన్ పై దండెత్తినాయి. డూప్లే తన సేనలను డి అత్లీ నాయకత్వంలో పంపినాడు. ఆర్కాటుకు సమీపాన ఉన్న అంబూరు దగ్గర జరిగిన యుద్ధంలో అన్వరుద్దీన్ మరణించాడు. అతని కుమారుడు మహమ్మదాలీ ఆర్కాట్‌ను వదలి తిరుచినాపల్లి కోటలో తలదాచుకొన్నాడు. ఫ్రెంచి సేనలు ఆర్కాట్‌ను స్వాధీనం చేసుకొని అక్కడ ముజఫర్ జంగ్‌ను దక్కన్ సుబేదార్‌గా, చందాను కర్ణాటక నవాబుగా ప్రకటించినారు. దీనితో మహమ్మ దాలీ ఆధీనంలో ఉన్న తిరుచినాపల్లి, జింజీలు తప్ప మొత్తం కర్ణాటకమంతా వీరి ఆధీనమయింది. అన్న మాట ప్రకారం ముజఫర్ ఫ్రెంచి వారికి మచిలీపట్నం, దివి ఓడరేవులను స్వాధీనపరచినాడు.

ఫ్రెంచివారు విజయోత్సవాలలో ఉండగా ఆంగ్లేయులు నాసిర్‌జంగ్‌కు తక్షణమే బయలుదేరి రావలసిందిగా వర్తమానం పంపినారు. నాసిర్‌జంగ్ 1750లో పదివేల మహా రాష్ట్ర సైనికులతో, 600 మంది ఆంగ్ల సైనికులతో ఆర్కాట్‌ను ముట్టడించినాడు. జింజి, ఒడ్డున జరిగిన భయంకర పోరాటంలో భీతుడై ముజఫర్ మేనమామకు లొంగాపోయినాడు. చందాసాహెబ్ పాండిచ్చేరికి పారిపోయాడు. అయినా డూప్లే ధైర్యాన్ని వదలలేదు. బుస్సీ నాయకత్వంలో ఒక ఫ్రెంచి సేనను జింజాకి, మరి రెండు విభాగాలను మచిలీపట్నం, త్రివాడేలను పట్టుకోవడానికి పంపి నాసిర్ జంగ్ శిబిరంలో తలదాచుకొన్న ముజఫర్‌తో సంధికి దిగాడు. ఫ్రెంచి సేనల పురోగతిని అరికట్టవలెనని నాసిర్‌జంగ్ తిరుగుముఖం పట్టినాడు. కాని దారిలో లాటాషే అనే ఫ్రెంచి సేనాని నాసిర్ శిబిరాన్ని హఠాత్తుగా ముట్టడించి అతనిని చంపినాడు. నాసిర్ జంగ్ మరణంలో ముజఫర్ దక్కన్‌కు సుబేదార్ అయినాడు. పాండిచ్చేరిలో డూప్లే సమక్షంలో ముజఫర్ జంగ్ పట్టాభిషేకం చేసుకొని డూప్లేకు కృష్ణాకు దక్షిణ మందున్న ప్రాంతానికంతటికి గవర్నర్‌గా నియమించి అతనికి వాల్టిపూర్ జాగీర్‌ను బహుమానంగా ఇచ్చినాడు.

## ఫ్రెంచి వారు ఉత్తర సర్కారులను పొందడం (బుస్సీ సలాబత్‌ను నిజాం చేయుట) :-

కొత్తగా దక్కన్ సుబేదార్‌గా ప్రకటించబడిన ముజఫర్ జంగ్ ఫ్రెంచి సైన్య రక్షణలో పాండిచ్చేరి నుంచి హైదరాబాద్‌కు బయలు దేరినాడు. అతని వెంట ఫ్రెంచి సైనికాధికారి బుస్సీ ఉన్నాడు. కాని దారిలో రాయచోటి వద్ద కర్నూలు, కడప, సారనూర్ నవాబులు కుట్ర పన్ని ముజఫర్ జంగ్‌ను హత్య చేసినారు. వెంటనే బుస్సీ పరిస్థితిని అదుపులోకి తీసుకొని నసిర్‌జర్ సోదరుడైన సలబత్ జంగ్‌ను కొత్త దక్కన్ సుబేదార్‌గా ప్రకటించినాడు. అతనిని తన రక్షణలో హైదరాబాద్ తీసుకొని వెళ్ళి దక్కన్ నిజాంగా ప్రకటించినాడు. ఐదేండ్ల పాటు సలబత్ జంగ్‌ను స్థానిక ప్రభువుల తిరుగుబాట్ల నుంచి, మహారాష్ట్రుల దాడుల నుంచి రక్షించినాడు. ఫ్రెంచి సైన్యం ఖర్చు నిమిత్తం, తనకు చేసిన విశేష సహాయానికి ప్రతిఫలంగా సలబత్ జంగ్ ఫ్రెంచి వారికి ఉత్తర సర్కారులను దానం చేసినాడు. కొండపల్లి (ముస్తఫానగర్), ఏలూరు, రాజమండ్రి, చికాకోల్ జిల్లాలు గల ఉత్తర సర్కారులు పూర్తిగా ఫ్రెంచి వారి ఆధీనమైనాయి. గంజాం నుంచి గుంటూరు వరకు గల ఆంధ్ర కోస్తా ప్రాంతం యావత్తూ ఫ్రెంచి ప్రాబల్యంలోకి వచ్చింది. దక్కన్‌లో ఫ్రెంచి వారు సాధించిన ప్రాబల్యానికి ప్రధాన కారకుడు ఫ్రెంచి సేనానియైన బుస్సీయే.

బుస్సీ మహాయోధుడు, జన్మత: రాజనీతి చతురుడు. భారతీయ భాషలనేకం తెలిసినవాడు. హైదరాబాద్‌లో ఫ్రెంచివారి ఏజెంట్‌గా నిజాంలో తనకు గల సంబంధాలలో ఎంతో నేర్పు చూపించి, హైదరాబాద్‌లో ఫ్రెంచి వారి అధికారాన్ని, పలుకుబడిని దృఢంగా నెలకొల్పాడు. కర్ణాటకంలో డూప్లే నిలకడలేని రాజనీతి విధానాన్ని అనుసరించగా హైదరాబాద్‌లో బుస్సీ దృఢమైన విధానాన్ని అనుసరించినాడు. డూప్లేలో బుస్సీ మైత్రిని పాటిస్తూనే గుడ్డిగా డూప్లే విధానాలు అనుసరించక తనదైన ఒక రాజనీతిని రూపొందించినాడు. బుస్సీ సలాబత్‌జంగ్‌ను లోపలి, వెలుపలి శత్రువుల నుంచి సమర్థవంతంగా కాపాడినాడు.

## ఉత్తర సర్కారులలో ఫ్రెంచి వారి కార్యకలాపాలు :-

ఉత్తర సర్కారులు, ఆ ప్రాంతపు విశేష వర్తక వ్యాపారాలు ఫ్రెంచి వారికి పూర్తిగా దత్తమయినా, అనేక కారణాల వల్ల పెద్దగా ప్రయోజనం పొందలేకపోయినారు. స్థానిక ప్రభువులు, జమీందారులు, జాగీర్‌దారులు ఫ్రెంచివారి రాజకీయ అధికారాన్ని గుర్తించలేరు. పర్యవసానంగా అనేక తిరుగుబాట్లు జరిగినాయి. బికాకోల్ ఫౌజ్‌దార్ జఫర్ ఆలీ ఫ్రెంచి వారి అధికారాన్ని సవాలు చేసి తిరుగుబాటు చేసినాడు. విజయనగరం రాజు జఫర్ ఆలీని సమర్ధించినాడు. ఫ్రెంచి వారు తెలివిగా విజయనగర రాజుకు లంచమిచ్చి, ప్రలోభ పెట్టి చికాకోల్ ఫౌజ్‌దార్‌ను ఓడించినారు. ఇంతలో హైదరాబాద్ నిజాం పలబత్ జంగ్ బుస్సీని పదవి నుంచి తొలగించాడు. ఈ తొలగింపు మూలంగా కోస్తా ఆంధ్ర ప్రాంతంలో ఫ్రెంచి వారికి వ&యతిరేకంగా అనేక తిరుగుబాట్లు జరిగినాయి.

అనతికాలం లోనే బుస్సీ హైదరాబాద్‌లో తన అధికారాన్ని పున: స్థాపితం చేసుకొని, తిరుగుబాట్లను అణచిడానికి ఉత్తర సర్కారులకు పెద్ద సైన్య బలగంతో బయలు దేరినాడు.

## బొబ్బిలి యుద్ధము :-

ఈ తిరుగుబాట్లను అణచి వేసే కార్యక్రమంలో ఒక భాగంగా బొబ్బిలి యుద్ధం జరిగింది. విజయనగరం ప్రభువైన విజయ రామరాజు బుస్సీ చేత ప్రేరేపితుడై 1757లో బొబ్బిలిపై యుద్ధం ప్రకటించినాడు. ఫ్రెంచి సైన్యం విజయనగరం రాజుకు అండగా నిలిచింది. ఈ అకస్మాత్తు దాడికి బొబ్బిలి ప్రజలు నివ్వెరపోయినారు. విదేశీయుల సాయంతో విజయ రామరాజు తమపై యుద్ధం ప్రకటించడం వారిలో దేశభక్తిని ప్రేరేపించింది. వారు సర్వ శక్తులను సమీకరించుకొని ఈ దాడిని ప్రతిఘటించినారు. కాని ఫ్రెంచి వారి ఫిరంగి బలం ముందు నిలవలేక పరాజితులైనారు. బొబ్బిలి కోట ఫ్రెంచి వారి వశమైంది. కోట నుంచి తప్పించుకొని తాండ్ర పాపారాయుడు విజయ రామరాజు యుద్ధ శిబిరం ప్రవేశించి అతనిని చంపి 'బొబ్బిలి బెబ్బులి'గా కీర్తి వహించినాడు. బొబ్బిలి యుద్ధం ఈ నాటికి ఊడా విదేశీ శక్తుల ప్రతిఘటనలో ఒక ముఖ్య ఘట్టంగా కీర్తించబడుతుంది. బొబ్బిలి యుద్ధ గాధలు ఆంధ్రదేశంలో విస్తృత ప్రచారం పొందినాయి. ఐరోపా వారు స్థానిక ప్రభువులను విభజించి ఒకరిపై మరొకరిని ప్రయోగించి, వారిని సర్వనాశనం చేసి తమ రాజకీయ ప్రయోజనాలను సాధించుకోగలరని మరొకసారి విదితమైంది.

## తిరుచునాపల్లి ముట్టడి :-

దక్కన్‌లో డూప్లే ప్రతిభ అప్రతిహతంగా నడిచినా కర్ణాటకంలో మాత్రం ఎదురుదెబ్బ తిన్నది. తిరుచినాపల్లి కోటలో తలదాచుకొన్న మహమ్మదాలీని ముట్టడించడానికి ఏర్పాటయిన సేనలు తమ విధి నిర్వహణను చక్కగా నెరవేర్చలేకపోయినాయి. శత్రువును దౌత్యంతోవశపరచుకొందామని డూప్లే తలచిన వేళకు ఆంగ్లేయుల మద్దతు వల్ల మహమ్మదాలీ రాయబారినికి అంగీకరించలేదు. సెయింట్‌డేవిడ్ కోటలో వున్న ఆంగ్లేయ అధికారి సాండర్స్ మహమ్మదాలీకి కావలసిన అన్ని సౌకర్యాలను చేకూర్చినాడు. అదే కాలంలో మహమ్మదాలీమహారాష్ట్ర, మైసూర్, తంజావూర్ రాజుల సహకారాన్ని, సానుభూతిని సంపాదించినాడు. ఆంగ్లేయుల సలహాపైఆంగ్ల సైన్యం తిరుచినాపల్లి చేరే వరకు మహమ్మదాలీ డూప్లేతో మంతనాలు జరుపుతున్నట్లుగా నటించినాడు. 1751లో ఆంగ్ల సైనికులు తిరుచినాపల్లి చేరే వరకు డూప్లే ఈవిషయం గ్రహించలేకపోయాడు. ఈ విషయం తెలుసుకొన్న వెంటనే జాక్వీస్‌లాను తిరుచినాపల్లికి పంపినాడు.

## ఆర్కాట్ ముట్టడి :-

తిరుచినాపల్లి ఫ్రెంచి వారికి, చందాసాహెబ్‌కు వశం కాబోయేటప్పుడు తిరుచినాపల్లి నుంచి శత్రువు దృష్టిని మళ్ళించవలెనని మద్రాస్‌కు గవర్నర్‌గా వున్న సాండర్స్, రాబర్ట్ క్లైవ్ సలహాపై ఆర్కాట్‌ను ముట్టడించడానికి 200 మంది ఐరోపా సైనికులను, 300 మంది సిపాయిలను అతని నాయకత్వంలోనే పంపినాడు. ఆంగ్లేయులు ఆర్కాట్‌ను వశపరచుకొని తమ ఆధీనంలో ఉంచుకోగా దానిని పునరాక్రమించవలెనని చందాసాహెబ్ తిరుచినాపల్లి విడిచి ఆర్కాట్ చేరినాడు. క్లైవ్ తన దగ్గర వున్న కొద్దిపాటి సేనలో ఆర్కాట్‌ను 52 రోజులు ధైర్యంగా రక్షించటమేగాక శత్రువును తరిమికొట్టి ఆరణి, కావేరిపాక్‌ల దగ్గర వారిని పరాజితులను చేసి, ఆర్కాట్‌లో డూప్లే నిర్మించిన విజయ స్తంభాన్ని పడగొట్టించినాడు. వాలి కొండాపురం దగ్గర ఫ్రెంచి సేనాని డి అతుల్ ఆంగ్లేయులకు లొంగిపోయినాడు. లారెన్స్, క్లైవ్‌లు తిరుచినాపల్లి చేరేటప్పటికి ఫ్రెంచి సేనాని 'లా' శ్రీరంగ ద్వీపంలో తలదాచుకొన్నాడు. ఇరువైపులా ఆంగ్లేయులు ముట్టడించగా అసహాయస్థితిలో లా లొంగిపోయినాడు. లా ను బంధించి 1752లో ఉరి తీసినారు.

ఆర్కాట్ ముట్టడిలో ఫ్రెంచి వారు పొందిన పరాభవంతో, చందాసాహెబ్ మరణంతో మహమ్మదాలీ కర్ణాటక నవాబు అయినాయి. ఫ్రెంచి ప్రభుత్వం నుంచి పునరామానము చేసేటంత వరకు డూప్లే మాత్రం తన ప్రయత్నాలను వీడలేదు. మహారాష్ట్రులలో, మైసూర్, తంజావూరు రాజులలో మంతనాలు జరిపి వారిని మహమ్మదాలీ నుంచి వేరు చేసినాడు. నిజాం పీష్వాల సహాయంపై ఆశలు పెట్టుకొని సాండర్స్ విధించిన సంధి షరతులకు సమ్మతించలేదు. 1754లో పాండిచ్చేరి చేరిన గాడెహ్యూ డూప్లేను తొలగించి సంధికి ఉపక్రమించినాడు. దీని ప్రకారం ఇంతకు ముందు వలె ఎవరి ప్రాంతాలను వారికి కేటాయించి స్వదేశ వ్యవహారాలలో ఇరువులు జోక్యం కలిగించుకోకుండా ఉండడానికి అంగీకరించినాడు.

## డూప్లే ఓటమికి కారణాలు :-

ఫ్రెంచి ఆధిపత్యాన్ని నెలకొల్పవలెనని డూప్లే వ్యయపరచిన ధనమంతా వృధా అయింది. ఫ్రెంచి వారికి ఎట్లాంటి లాభం చేకూరకపోగా వారి కీర్తి ప్రతిష్ఠలకు భంగం వాటిల్లింది. కార్ణటకంలో డూప్లే పథకాలు ఫలించకపోయినా దక్కన్‌లో మాత్రం ఫలించినాయి. డూప్లే ఓటమికి కారణాలు ఇథమిత్థంగా చెప్పటం కష్టం. ఈ విషయంలో చరిత్రకారులలోఎన్నో అభిప్రాయ భేదాలు ఉన్నాయి. ఫ్రాన్స్ నుంచి సరియైన సైనిక బలం చేకూరక పోవటం ప్రధాన కారణమని చాలా మంది అభిప్రాయం. డూప్లే ఓటమికి అతడే కారణమని, పై అధికారుల సలహాలను అలక్ష్యం చేసినాడని తన ఆలోచనలను వారికి విశదంగా వివరించలేదని మరికొందరి అభిప్రాయం. ఇంగ్లీష్ కంపెనీ వర్తకంపై ఆంగ్లేయులు ఆధారపడి ఉన్నంతగా ఫ్రెంచి కంపెనీపై ఫ్రాన్స్ ఆధారపడి ఉండనందువల్ల ఈ యుద్ధాలలో ఆంగ్లేయులు ఆర్థిక దృష్ట్యా ఎక్కువ ఆసకి&త చూపితే రాజకీయ కారణాల చేత ఫ్రాన్స్ నిర్లక్ష్యం చేసింది. బుస్సీని దక్కన్‌కు పంపకుండా కర్ణాటకంలోనే ఉంచినట్లయితే డూప్లే తన ఆశయాలను సాధించగలిగి ఉండేవాడు డూప్లే ఆంగ్లేయుల యుక్తిని, శక్తిని తక్కువగా అంచనా వేసినాడు. మహమ్మదాలీతో సంధి చేసుకొన్నట్లయితే అపజయం తప్పేది. అంతేగాక డూప్లే సేనానులు అతనికి సరితూగ గలవారు కారు.

## డూప్లే ఘనత :-

స్వదేశం తిరిగి వెళ్ళిన తరవాత కంపెనీ కోసం తాను వ్యయపరచిన సొంత డబ్బు తిరిగి రానందువల్ల ప్రభుత్వం, ప్రజలు నిరాదరణ చేయటం వల్ల, అప్పుల బాధ వల్ల చాలా పేదవాడుగా 1763లో మరణించాడు. ఇండియాకు వచ్చిన ఫ్రెంచి వారిలో ఇతడు గొప్పవాడు. సమర్థుడు. శక్తి సామర్థ్యాలు కలవాడు. దౌత్యంలో నేర్పరితనం ఉన్నా క్లైవ్‌కు సాటిరాలేకపోయినాడు. స్వభావ సిద్ధంగా దురుసుతనము, డాబు దర్పాలు కలవాడు. భారతదేశ చరిత్రలో ప్రఖ్యాత పురుషులలో ఒకడని, ఆంగ్లేయులను భయోత్పాతాలను కలిగించగలిగిన వాడని, భారతీయులకు శిక్షణనిచ్చి సముద్రం వదలి భూమి మీద యుద్ధం చేసిన వారిలో మొదటివాడని, ఇంతకు ముందువలె ఆసియా వారి చేతిలో కాక ఐరోపా వారి చేతిలో హిందువుల ఓటమి ఉన్నదని గ్రహించిన వారిలో ప్రథముడని రకరకాలుగా ఇతని గురించి చరిత్రకారులు వ్రాసినారు. భారతదేశానికి వచ్చినప్పటి నుంచీ డూప్లేకు రాజకీయ పథకాలున్నాయని కొందరు, కేవలం సరిస్థితులే అతని ఆశలకు కారణమని మరి కొందరు అభిప్రాయపడినారు. అతని జీవితంలో విషాదం ఎట్లా ఉన్నా అతని జయాపజయాలు ఎట్లా ఉన&ఆన భారతదేశ చరిత్రలో అతనికి ఒక గౌరవస్థానం ఉందని చాలా మంది అభిప్రాయం.

## 3.7.6 మూడో కర్ణాటక యుద్ధం :-

గాడ్ హ్యూ చేసుకొన్న సంధి ఎంతో కాలం నడవలేదు. 1756లో ఐరోపాలో సప్తవర్ష సంగ్రామము ప్రారంభం కాగానే

మరోసారి ఫ్రెంచివారు, ఆంగ్లేయులు భారతదేశంలో తగాదాలు ఆరంభించినారు. యుద్ధం ప్రారంభమయిందని తెలియగానే అంతకుముందే మద్రాస్ నుంచి వచ్చిన క్లైవ్, వాట్సన్‌లు ఫ్రెంచి స్థావరమైన చందర్ నగర్‌ను ముట్టడించి వశపరచుకొన్నారు.

## పాండిచ్చేరి పతనం :-

పాండిచ్చేరి నుంచి గాడ్‌హ్యూ మరలిపోయిన తరవాత డిలిరిట్ కొద్ది నెలలో గవర్నర్‌గా ఉన్నా సప్త వర్ష సంగ్రామం మొదలుకాగానే ఫ్రెంచివారు 1758లో కౌంట్ డిలాలీని పాండిచ్చేరికి గవర్నర్‌గా పంపినారు. ఇతడు యుద్ధాలలో ఆరితేరిన యోధుడు. ప్రసిద్ధ సైనికుడు. కాని ఇతనికి భారతదేశాన్ని గురించి పూర్తిగా తెలియదు. దీనికి తోడు విపరీతమైన అసహనము, నోటి దురుసుతనము, తలచి రుసుతనము కలవాడు. ఇతని కరుపుల కంటే అరుపులు భయంకరంగా ఉండేవని ప్రతీతి ఉన్నది. 1758లో అమిత కష్టంలో దారిలో అడ్డం తగిలిన ఆంగ్లేయులను ఎదుర్కొంటూ డిలాలీ పాండిచ్చేరి చేరినాడు. అధికారం చేపట్టగానే సెయింట్ డేవిడ్ కోటను ముట్టడించి వశం చేసుకొన్నాడు. వెంటనే మద్రాస్‌ను ముట్టడించి దానిని స్వాధీనం చేసుకోవటానికి అవసరమైన డబ్బును సంపాదించటానికి, డూప్లేకు ఇవ్వవలసిన బకాయిని వసూలు చేయటానికి, తంజావూర్ రాజుపై దండెత్తినాడు. దారి పొడవునా నగోర్, తిరువల్లూరు ప్రాంతాలలో విధ్వంసన చర్యలు చేస్తూ తంజావూరు చేరి పట్టణాన్ని ముట్టడించవలెనని ప్రయత్నించి విఫలుడై తిరిగి తీరానికి చేరినాడు. డిలాలీ తంజావూరు దండ యాత్రలో ఉండగా అడ్మిరల్ డి అషే నాయకత్వంలో ఉన్న ఫ్రెంచ్ నౌకాబలం పోకాక్ అనే అధికారి కింద ఉన్న ఆంగ్ల నౌకా బలాన్ని రెండు సార్లు ఎదుర్కొని ప్రయోజనం పొందలేక మారిషస్ మరలిపోయినాడు. డి అషే మరలిపోవడంలో ఫ్రెంచి వారికి చిన్న నౌకా బలం కూడా లేకుండా పోయింది. అదే సమయంలో సర్ ఐయర్ కూట్ నాయకత్వంలో ఆంగ్లేయులకు మరికొంత నౌకా బలం వచ్చింది. చేసేదిలేక డిలాలీ హైదరాబాద్ నుంచి బుస్సీని పిలిపించినాడు. బుస్సీ హైదరాబాద్ వదలగానే బెంగాల్‌లో నున్న క్లైవ్, ఫోర్డ్ అనే సేనానిని హైదరాబాద్‌కు పంపి బుస్సీ తరవాత వచ్చిన ఫ్రెంచి అధికారిని ఓడించి పరాజితుని చేసి కోస్తా ప్రాంతమంతటిలో ఆంగ్ల అధికారాన్ని స్థాపించినాడు. దీనితో పాండిచ్చేరిలో ఉన్న డిలాలీ పని చిక్కుల్లో పడింది. పాండిచ్చేరి ఉత్తర, దక్షిణాలలో ఆంగ్లేయ నౌకలు పహారా చేస్తున్నాయి. బెంగాల్ నుంచి మద్రాస్ వరకు వారికి సరాసరి మార్గం ఏర్పడింది.

## వందవాసి యుద్ధం :-

1760లో వందవాసి వద్ద జరిగిన యుద్ధంలో ఇంగ్లీష్ సేనాని సర్ ఐర్ కూట్ ల్యాలీని ఓడించి బుస్సీని ఖైదీగా పట్టుకొన్నాడు. ల్యాలీ పాండిచ్చేరికి వెను తిరిగి పోయాడు. ఇంగ్లీష్ వారు వెంటనే పాండిచ్చేరిని ముట్టడించినారు. మైసూర్ సుల్తాన్ హైదరాలీలో డిలాలీ మంతనాలు పరిజినా ప్రయోజనం లేకపోయింది. 1761లో డిలాలీ, ఐర్‌కూట్‌కు లొంగిపోయినాడు. డిలాలీని బంధించి పాండిచ్చేరిని సర్వనాశనం చేసి మాహే, జింజాలను కూడా ఐర్‌కూట్ పాదాక్రాంతం చేసుకొన్నాడు. బందీగి డిలాలీ మొదట ఇంగ్లాండ్ వెళ్ళినాడు. ఆంగ్లేయులు వదలగానే ఫ్రెంచివారు ఇతనిని బంధించి దోషిగా తీర్పు చెప్పి ఉరి తీసినారు.

మూడో కర్ణాటక యుద్ధం సప్తవర్ష సంగ్రామానంతరం 1763లో జరిగిన పారిస్ సంధితో అంతమయింది. ఈ సంధి మేరకు ఇంగ్లీష్ వారు పాండిచ్చేరిని తిరిగి ఫ్రెంచి వారికి ఇచ్చివేశారు. కాని దాని కోట గోడలు భగ్నం చేసి ఇచ్చారు. దక్షణ భారతదేశంలో ఫ్రెంచివారు ఒక రాజకీయ శక్తిగా అంతరించిపోయారు. ఉత్తర సర్కారులు పూర్తిగా ఇంగ్లీష్ వారి అధికారంలోకి వచ్చియి. ఉత్తర సర్కార్‌ల మీద ఇంగ్లీష్ వారి అధికారాన్ని గుర్తిస్తూ 1765లో మొగల్ పాదుషా ఫర్మానా జారీ చేశాడు. బెంగాల్‌లో కేవలం వర్తకం చేయటానికి మాత్రమే ఫ్రెంచి వారిని అనుమతించారు. మహమ్మదాలీ ఆర్కాట్ నవాబుగా స్థిరపడినాడు. దక్కన్‌లో సలబత్ జంగ్ ఆంగ్లేయ సంరక్షకుడుగా నిలబడినాడు.

### 3.7.7 ఫ్రెంచి వారి పతనానికి కారణాలు :-

ఫ్రెంచి వారి పతనానికి, ఆంగ్లేయుల విజయానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిని ఆర్థిక, నౌకా, సైనిక, పరిపాలనా, వ్యక్తిగతాలు అని ఐదు రకాలుగా విభజించవచ్చు.

#### ఆర్థిక సమస్యలు :-

బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆఇర్థక స్థితి కంటే ఫ్రెంచి ఈస్ట్ ఇండియా కంపెనీ ఆర్థిక స్థితి తక్కువగానే ఉన్నది. ఒక్క ఔరంగజేబ్ కాలంలో జరిగిన యుద్ధాన్ని మినహాయిస్తే రాజకీయ కారణాలకు వారు ఎన్నడూ యుద్ధానికి దిగలేదు. వర్తకాభివృద్ధినే వారు ప్రధానంగా ఉంచుకొన్నారు. ఆంగ్లేయులు బొంబాయి, మద్రాస్, కలకత్తాలను వృద్ధి పరచుకొంటుంటే ఫ్రెంచివారు ఒక్క పాండిచ్చేరిని మాత్రమే వృద్ధి చేసినారు. 1731లో డూప్లే వచ్చేవరకు చందర్‌నగర్ అంతగా వృద్ధి పొందలేదు. ఆంగ్ల వర్తకులు వ్యాపారంలో నిమగ్నులయితే ఫ్రెంచి వర్తకులు ఎప్పుడూ చర్చిలో, ప్రార్థనా సమావేశాలలో నిమగ్నులయి ఉండేవారని ప్రతీతి. డూప్లేలో యుద్ధం నడుస్తుండగా ఆంగ్లేయుల వ్యాపారం మూమూలు కంటే ఎక్కువగా జరిగింది. డబ్బు లేకపోవడం వల్ల ఆంగ్ల ప్రభుత్వం వలె ఫ్రెంచి ప్రభుత్వం అవసరానికి ఆదుకొనే పరిస్థితిలో లేకపోవడం వల్ల ఫ్రెంచివారు అపజయం పాలయినారు.

#### నైకాబలము :-

ఐరోపా వారు తూర్పు దిశకు వ్యాపారార్థం వచ్చిన నాటి నుంచి నౌకా బలంలో ఎవరికి ఆధిక్యం ండటే వర్తకంలో వారి ఆధిక&యం నిలిచింది. ఫ్రెంచి నౌకాబలాలు, నౌకాధిపతులు లాబార్‌నేస్, డి ఆషేల కంటే ఆంగ్ల నౌకా బలాలు, నౌకాధిపతులు గ్రిఫిన్, పోకాక్, ఐర్‌కూట్‌లు సమర్థులు. ఫ్రెంచి నౌకాధిపతుల వలె ఆంగ్ల అధికారులు తాత్కాలికంగా తీరాన్ని విడిచినా బాధ్యతలను విడవలేదు. ఫ్రెంచి నౌకాధిపతులు ఆంగ్ల నౌకాధిపతుల వలెన సుశిక్షితులైన సైనికోద్యోగులు కాక జీవనోపాధి కోసం పొంత నైకా బలాలను నిర్మించుకొన్న సాహసికులు. ఆంగ్లేయులు తమ నౌకా బలాన్ని అన్ని చోట్ల సమంగా ఉంచితే ఫ్రెంచి వారు మారిషస్ దీవులలో తమ నౌకా బలాన్ని కేంద్రీకరించినారు. బెంగాల్‌లోజరిగిన ఆంగ్లేయ అధికార స్థాపన కర్ణాటకంలో వారి విజయానికి బాట వేసింది. పాందిచ్చేరిని కేంద్రంగా పెట్టుకొని డూప్లే, డిలాలీలు మాత్రమే కాదు అలెగ్జాండర్, నెపోలియన్ వంటి యోధులు కూడా ఇండియాను జయించడం దుర్లభం అని చరిత్రకారుల అభిప్రాయం.

#### సైనిక కారణాలు :-

సైనిక దృష్ట్యా ఫ్రెంచి వారి కంటే ఆంగ్లేయులు సమర్థులు. లారెన్స్, క్లైవ్ వంటి సేనానులు ఫ్రెంచి వారికి లోపించినారు. ప్రసిద్ధుడైన బుస్సీ వంటి యోధుడు వృధాగా చాలాకాలం దక్కన్‌లో ఉండి చివరకు కర్ణాటకం వచ్చి అపజయాన్ని పొందాడు. బుస్సీ మొదటి నుంచి కర్ణాటకంలోనే ఉన్నట్లయితే కర్ణాటకంలో ఫ్రెంచి అధికార స్థాపన ఏనాడో జరిగి ఉండేది. కర్ణాటకం తిరిగి వచ్చిన తరవాత కూడా బుస్సీకి నాయకత్వం దొరకలేదు. డూప్లేకు నైకాధిపతులకు, డిలాలీకి నైకాధిపతులకు సరియైన అంగీకారం కుదరకపోవటం ఫ్రెంచి సైనిక బలానికి గొడ్డలి పెట్టు అయింది.

**పాలనా వ్యవహారాలు :-**

ఆంగ్ల వర్తక సంఘము ప్రైవేట్ సభ్యుల మీద ఆధారపడి ఉండగా, ఫ్రెంచి వర్తక సంఘము ప్రభుత్వం మీద ఆధారపడి ఉన్నది. ఆంగ్ల సంఘంలో సాధక బాధకాలన్నీ సభ్యులివి. అందువల్ల వారు ప్రతి విషయంలో శ్రద్ధ కనబరిచినారు. ఫ్రెంచి సంఘము ప్రభుత్వానికి చెందింది. కాబట్టి ప్రభుత్వం కాని, సభ్యులు కాని, దాని వ్యవహారాలను గురించి పట్టించుకొనలేదు. అందులో ఆనాటి ఫ్రెంచి చక్రవర్తి 16వ లూయీ చాలా అసమర్ధుడు. ఫ్రెంచి ప్రజలు తమ వర్తక సంఘాన్ని గురించి పట్టించకోలేదు. ప్రభుత్వం భారతదేశంలోని వర్తక విధానాన్ని తన విదేశ వ్యవహారాలలో జోడించి అశ్రద్ధ చేసింది. వాల్టేర్, రూసోల వ్రాతలు వలస రాజ్య స్థాపనను దూషించినాయి.

**వ్యక్తిగత కారణాలు :-**

డూప్లే, డిలాలీల వ్యక్తిగత స్వభావాలు వారి సొంత పతనానికి ఎంత కారణమో, ఫ్రెంచి వారి అధికార పతనానికి కూడా అంతగా కారణమయినాయి. వీరిద్దరిలో ఏ మాత్రం సరళ, సమభావాలున్నా ఫ్రెంచి వారు అంతగా అప్రతిష్టపాలు అయ్యేవారు కాదు.

## 3.7.8 సారాంశము :-

ఆంధ్రదేశంలో ఐరోపా దేశాలైన పోర్చుగీసు, డచ్, డేన్‌లు, ఇంగ్లాండ్, ఫ్రెంచి వారు వర్తక స్థావరాలను నెలకొల్పుకొన్నారు. వీరి మధ్య సంభవించిన వర్తకపోటీలో క్రమక్రమంగా పోర్చుగీసు, డచ్, డేన్‌లు భారతదేశం వదలిపోగా ఆంగ్లేయులు, ఫ్రెంచి వారి మధ్య వర్తక పోటీ ప్రారంభమై ఇరువురి మధ్య దక్కనులో 3 కర్ణాటక యుద్ధాలు జరిగినాయి. ఈ యుద్ధాలలో ఆంగ్లేయులు క్రమంగా విజయాన్ని సాధించినారు. భారతదేశంలో ఫ్రెంచి వారి పతనం జరిగింది. భారతదేశంలో ఆంగ్ల అధికార స్థాపనలో కర్ణాటక యుద్ధాలు దోహదం చేసాయి.

**మాదిరి ప్రశ్నలు :-**

1. ఆంధ్రదేశంలో ఐరోపా దేశాల వారు వర్తక స్థావరాలను ఎలా నెలకొల్పుకున్నారో తెలియజేయండి.
2. ఆంగ్లేయులకు, ఫ్రెంచి వారికి దక్కనులో జరిగిన కర్ణాటక యుద్ధాలను వివరించండి.
3. డూప్లే వృద్ధి క్షక్ష్మీఆలను వివరించచండి.
4. కర్ణాటక యుద్ధాలలో బుస్సీ పాత్రను తెలియజేయండి.
5. కర్ణాటక యుద్ధాలలో ఫ్రెంచి వారి పతనానికి గల కారణాలను వివరించండి.

### ఉపయుక్త గ్రంథాలుః


1) C.R. Boxwar - Portuguese Seaborne Empire

2) K.N. Chaudhuri - The English East India Company

3) F.C. Danvera - The Portuguese in India (2 Vols).

4) C. Fawcett - The English Factories in idnia (4 Vols)

5) W. Foster (Ed.) - The English factories in India (13 Vols)

6) Chauduri Tapan Roy (Ed.) - The Cambridge Economic History of India

7) K.S. Mathew - Maritime Trade of the States in the Deccan

8) K. Satyanarayana - A study of the History and Culture of Andhra

9) H.M. Dod Well - Cambridge History of India

10) P.E. Roberts - History of British India

11) Ram Gopal - British Rule in India

12) C.V. Rama Chandra Rao and P. Krishna Murthy - Dakshina Bharatadesa Charitra (Te)

13) B.S.L. Hanumantha Rao - History of Andhras (Tel)


**Dr. V.K. MOHAN**

పాఠం - 4

# ఆంధ్రదేశంలో ఆంగ్ల అధికార స్థాపన

## 4.0 లక్ష్యం :

ఆంగ్లేయులు ఉత్తర సర్కారులు, దత్త మండలాలు, నెల్లూరు, చిత్తూరు మండలాలు సంపాదించిన తమ అధికారాన్ని ఆంధ్రదేశంలో ఎలా స్థాపించారో వివరించటమే ఈ పాఠం లక్ష్యం.

**ముఖ్యాంశములు :**

4.1 పరిచయం

4.2 ఆంగ్లేయులు ఉత్తర సర్కారులు సంపాదించిన విధానము

4.2.1 బొబ్బిలి యుద్ధం (1757)

4.2.2 చందుర్తి యుద్ధం (1758)

4.2.3 మచిలీపట్నం ఆక్రమణ

4.2.4 నిజాం ఆలీఖాన్ ఉత్తర సర్కారులలో తమ పూర్వాధికారాన్ని నెలకొల్పడం

4.2.5 నిజాంలో ఆంగ్లేయులు రాజీ సంప్రదింపులు - కాంద్రేగుల జోగి పంతుల పాత్ర

4.2.6 నిజాంకు ఆంగ్లేయులకు మధ్య ఒడంబడిక

4.3 గుంటూరు సర్కారు ఆంగ్ల కంపెనీ వశమగుట

4.4 ఆంగ్లేయులు దత్త మండలాలను సంపాదించిన విధానము

4.4.1 మొగలుల పాలన

4.4.2 నిజాం పాలన

4.4.3 మైసూర్ సుల్తానుల పాలన

4.4.4 ఆంగ్లేయుల ఆక్రమణ

4.5 ఆంగ్లేయులు నెల్లూరు, చిత్తూరు జిల్లాలను ఆక్రమించుట

4.6 సారాంశము

## 4.1 పరిచయం :

అత్యంత ప్రాచీన కాలం నుంచి భారతదేశానికి ఐరోపా దేశాలతో వర్తక వ్యాపార సంబంధాలున్నాయి. ఆంధ్రశాతవాహనులు రోమ్, తదితర దేశాలతో వ్యాపారం చేసేవారు. చరిత్రలో సుదీర్ఘ కాలం ఈ ఖండాంతర వ్యాపారమును అరబ్బులు నిర్వహించిరి.

భారతదేశంలో తయారైన వివిధ రకాలైన వస్త్రాలకు ఐరోపా దేశాలలో మంచి గిరాకీ ఉండేది. కాని మధ్య యుగంలో క్రైస్తవ, మహమ్మదీయ రాజ్యాలకు మత యుద్ధాలు జరిగి ఈ వ్యాపారమునకు అవరోధము కలిగినది. తురుష్కులు 1453లో కాన్‌స్టాంట్ నోపుల్ నగరమును ఆక్రమించి ఐరోపాకు, ఆసియాకు గల మార్గాన్ని మూసివేసిరి. దీనిలో అనేక నిత్యావసర వస్తువులు కొరకు ఆసియా రాజ్యాలపై ఆధారపడిన ఐరోపా వారికి భారతదేశానికి, ఇతర తూర్పు ఆసియా దేశాలకు నూతన సముద్ర మార్గాన్ని కనుగొనవలసిన ఆవశ్యకత కలిగెను. ఈ విషయంలో పోర్చుగల్ ముందుకు వచ్చి తమ దేశ నావికులను ప్రోత్సహించెను. చివరకు వీరి ప్రయత్నాలు ఫలిచి 1498లో వాస్కోడిగామా భారతదేశ పశ్చిమ తీరము నందలి కాలికట్ చేరెను. భారతదేశానికి సముద్ర మార్గము కనుగొనిన తరవాత పోర్చుగీస్ వారు, డచ్ వారు, ఫ్రెంచి వారు, ఆంగ్లేయులు భారతదేశ పాలకుల అనుమతితో తూర్పు పశ్చిమ తీరాల వెంబడి తమతమ వర్తక స్థావరాలను నెలకొల్పారు.

భారతదేశంలో సుదీర్ఘమైన సముద్రతీరం గల రాష్ట్రాలలో రెండో స్థానంలో ఉన్న ఆంధ్రదేశం పాశ్చాత్య దేశాల ప్రభావానికి లోనయ్యెను, కుతుబ్‌షాహీల కాలంలో ఐరోపా వర్తక సంఘాలు తమతమ స్థావరాలను తీరాంధ్రంలో నెలకొల్పిరి. తరవాత వీరి మధ్య ఆధిపత్యం కోసం స్పర్థ ఏర్పడింది. ఈ పోటీలో పోర్చుగల్, డచ్చి, డేన్ కంపెనీల వారు నిలువలేక భారతదేశం నుండి వైదొలగగా ఆంగ్లండ్, ఫ్రెంచి కంపెనీలు మాత్రమే నిలబడగలిగినవి. ఈ రెండు దేశాల మధ్య జరిగిన కార్ణాటక యుద్ధాల ఫలితంగా ఫ్రెంచి వారు బలహీన పడి క్రమముగా భారతదేశాన్ని వదలిపోగా ఆంగ్లేయులు స్థిరపడిరి. హైదరాబాద్‌లో నిజాంల మధ్య జరిగిన వారసత్వ యుద్ధాలలో ఆంగ్లేయులు తరదూర్చి వారి ఆధీనంలో గల ఉత్తర సర్కార్‌లను 1788 నాటికి, రాయలసీమ ప్రాంతాన్ని 1800 నాటికి, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు 1802 నాటికి తమ ఆధీనంలోనికి తెచ్చుకొన్నారు ఈ విధంగా 19వ శతాబ్ది ప్రారంభం నాటికి ఆంధ్ర దేశములోని ఉత్తర సర్కారులు, రాయలసీమ ప్రాంతాలు మద్రాస్ ప్రెసిడెన్సీలో భాగముగా ఆంగ్ల కంపెనీ పాలనలో, తెలంగాణం నైజాం పాలనలోను ఉన్నవి.

## 4.2 ఆంగ్లేయులు ఉత్తర సర్కారులను సంపాదించిన విధానము :

ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతాలను సామాన్యంగా మూడు భాగాలుగా వర్గీకరిస్తారు. అవి (1) కోస్తా ఆంధ్ర ప్రాంతము లేదా సర్కార్ జిల్లాలు (2) రాయల సీమ (3) తెలంగాణా ప్రాంతము. నేటి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం జిల్లాలను ఆనాడు ఉత్తర సర్కారుతుగా వ్యవహరించేవారు. ఆంగ్లేయులు ఆంధ్రతీర ప్రాంతానికి వచ్చేనాటికి ఈ ప్రాంతం కుతుబ్‌షాహీల పరిపాలనలో ఉండేది. కుతుబ్‌షాహీ పాలకులు ప్రాజ్ఞులు, ఉదారులు వీరు తీరాంధ్ర ప్రాంతంలో డచ్చివారు, ఫ్రెంచి వారు, ఆంగ్లేయులు వర్తక స్థావరాలు ఏర్పరచుకోవడానికి అనుమతించినారు. నిజాంపట్నం, విశాఖపట్నం, మచిలీపట్నం, యానం మొదలైన చోట్ల ఐరోపా వారు వర్తక స్థావరాలు ఏర్పరచుకొన్నారు. కుతుబ్‌షాహీల రాజ్యం క్షీణించి, మొగలులు దండయాత్రలకు గురి అయి మొగల్ రాజ్యంలో అంతర్భాగమైంది. మొగల్ చక్రవర్తులు కూడా ఐరోపా వర్తక స్థావరాలకు అనుమతి ఇచ్చినారు. జహంగీర్ కొలువుకు వచ్చిన హాకిన్స్, సర్‌థామస్‌రో లు ఆంగ్లేయ వర్తకులకు అనేక రాయితీలను ఇమ్మని అభ్యర్థించినారు. ఔరంగజేబ్ మరణానంతరం మొగల్ సామ్రాజ్యం క్షీణదశ ప్రారంభమైంది. మొగల్ చక్రవర్తి మహమ్మద్‌సా పరిపాలనా కాలంలో దక్కన్ సుబేదార్ నిజాం ఉల్ ముల్క్ స్వతంత్రుడయినాడు. స్థానిక ప్రభువులు, నవాబులు, జమిందారులు, శిస్తు వసూలు చేసే అధికారులు కేంద్ర ప్రభుత్వం అధికారాన్ని ఎదిరించి స్వతంత్రులైనారు. అటువంటి వారిలో విజయనగరం, బొబ్బిలి, పిఠాపురం జమిందారులు ప్రముఖులు. నిజాముల్ ముల్క్ దక్కన్‌లో తన అధికారాన్ని పటిష్టం చేసుకొని, దక్కన్ సుభాను సర్కారులుగా విభజించి పాలించాడు. నిజాముల్ ముల్క్ మరణం తరవాత వారసత్వానికి అతని కుమారుడు నజీర్ జంగ్, మనమడు ముజఫర్ జంగ్‌పోటీ పడినారు. ఇటువంటి వారసత్వ సమస్య కర్ణాటకలో కూడా వచి&చంది. కర్ణాటక నవాబు పదవికి చందాసాహెబ్, అన్వరుద్దీన్‌లు పోటీ పడినారు. ఆంగ్లేయులు నజీర్ జంగ్‌ను, అన్వరుద్దీన్‌ను సమర్థించారు.

ఫ్రెంచి వారు ముజఫర్ జంగ్, చందాసాహెబ్‌లను సమర్ధించారు. ఈ విషయంలో ఆంగ్లేయులకు, ఫ్రెంచి వారికి జరిగిన ఘర్షణలో ఫ్రెంచివారు విజయం సాధించారు. ముజఫర్ జంగ్ తరవాత సంబత్ జంగ్ ఫ్రెంచి వారి సహాయంతో హైదరాబాద్ నిజాంలు కాగా,చందా సాహెబ్ కర్ణాటక నవాబు అయ్యాడు. -ఫెంచి వారు చేసిన సహాయానికి ప్రతిఫలంగా కోరమాండల్, కోస్తా ప్రాంతంలోని వల్లపూరు, విల్లనూర్, బహర్, ఆంధ్రా కోస్తా -పాంతంలోని దివి, మచిలీపట్నం వారికి హస్తగతం అయినాయి. ప్రథమంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడినా ఈ ఉత్తర సర్కార్ జిల్లాలపై ఫ్రెంచి వారు తమ అధికారాన్ని నెలకొల్పినారు.

## 4.2.1 **బొబ్బిలి యుద్ధం (1757) :-**

హైదరాబాద్ .ఇజాం సంబత్‌జంగ్ తనపై ఫ్రెంచి సైన్యాధికారి బుస్సీ చెలాయిస్తున్న అధికారాన్ని, అహంభావాన్ని ఈసడించుకొని అతనిని పదవి నుంచి తొలగించినాడు. ఫలితంగా కోస్త ఆంధ్ర ప్రాంతంలో ఫ్రెంచి వారికి వ&యతిరేకంగా అనేక తిరుగుబాట్లు జరిగినాయి. బుస్సీ అనతికాలంలోనే హైదరాబాద్‌లో తన అధికారాన్ని పున: స్థాపితం చేసుకొని తిరుగుబాట్లను అణచడానికి ఉత్తర సర్కారులకు పెద&ద పౌన్యంతో బయలు దేరినాడు. దీనిలో భాగంగా బొబ్బిలి యుద్ధం జరిగింది. విజయనగరం ప్రభువైన విజయరామరాజు బుస్సీచే ప్రేరేపితుడై 1757లో బొబ్బిలిపై యుద్ధం ప్రకటించాడు. ఫ్రెంచి సైన్య విజయనగరం రాజుకు అండగా నిలిచింది. బొబ్బిలి ప్రజలు వీరోచితంగా పోరాడినా ఓడిపోయినారు. బొబ్లిఇ రాజ్యం విజయనగరం రాజ్య పాలన కిందికి వచ్చింది. విజయరామరాజు తరవాత ఆనందగజపతి విజయనగరం ప్రభువైనాడు. అతనికి ఫ్రెంచి వారికి మధ్య భుదాలు ఏర్పడినాయి. ఇతనికి ఫ్రెంచి వారి సాయంపై నమ్మకం సడలింది. ఆంగ్లేయులు బెంగాల్‌ను జయించి బలపడినారు. ఆనంద గజపతి ఆంగ్లేయుల సాయంతో ఫ్రెంచి వారిని ఉత్తర సర్కారుల నుంచి తరిమి వేయవచ్చని భావించి, ఉత్తర సర్కారుల ఆక్రమణకు రావలసిందిగా క్లైవ్‌కు ఆహ్వానం పంపినాడు. క్లైవ్, ఫోర్డ్ నాయవత్వంలో బలమైన సైనిక విభాగాన్ని పంపినాడు. ఫోర్డు విజయనగరం రాజు ఆనంద గజపతితో ఒడంబడిక చేసుకొన్నాడు. ఈ ఒడంబడిక ప్రకారం (1) జయించిన రాజ్యాలలో భూమిశిస్తు అధికారం విజయనగరం జమిందార్‌కు హస్తగత మవుతుంది. (2) ముఖ్య రేవు పట్టణాలు, వ్యాపార కేంద్రాలు ఆంగ్లేయుల ఆధీనమయినాయి. ఆంగ్ల సైనిక ఖర్చు నిమిత్తం 50 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. (3) ఆంగ్ల సైన్యం, విజయమనగరం రాజు సంయుక్తంగా ఫ్రెంచి వారిని ఉత్తర సర్కారుల నుంచి తరిమి వేయవలె.

## 4.2.2. చందుర్తి యుద్ధం (1758) **:-**

పై ఒడంబడిక షరతులను రెండు పక్షాల వారు ఆమోదించిన తరవాత ఆంగ్ల, విజయ నగరం రాజ్య సైన్యాలు సంయుక్తంగా రాజమంద్రి వైపు పురోగమించాయి. అప్పటికే మూడో కర్ణాటక యుద్ధం ప్రారంభమయింది. ఫ్రెంచివారి స్థితి ఆందోళనకరంగా ఉంది. ఫ్రెంచి సైన్యాధికారి లాలీ బుస్సీని హైదరాబాద్ నుంచి సైనికబలగంతో రమ్మని ఆదేశించాడు. బుస్సీ దక్కన్ వదలి రావడానికి అంగీకరించలేదు. అక్కడా పరిస్థితి కూడా క్లిష్టంగానే ఉంది. లాలీ బలవంతంపై బుస్సీ హైదరాబాద్ వదలి కర్ణాటక ప్రాంతానికి వెళ్ళవలసి వచ్చింది. కాన్‌ఫ్లాన్ అనే ఫ్రెంచి సైనికాధికారిని కొంత సైన&యంతో ఉత్తర సర్కారుకు పంపినాడు. ఫ్రెంచి సైన్యం ఆంగ్ల, విజయనగరం సైన్యాలను రాజమంద్రి వద్ద గల చందుర్ది వద్ద ఎదుర్కొంది. 1758లో జరిగిన ఈ యుద్ధంలో ఫ్రెంచి సైన్యం పూర్తిగా నాశనమయింది. ఫ్రెంచి వారిని ఉత్తర సర్కారుల నుంచి తరిమి వేయడం జరిగింది. ఇంతలో ఆనంద గజపతికి, ఆంగ్ల కంపెనీకి మధ్య విబురాలు తలెత్తినాయి. ఆనంద గజపతి స్వయంగా పురోగమించి పెద్దాపురం, ఫిఠాపురం జమీందారులను ఓడించాడు. వారు విజయనగరం అధికారాన్ని అంగీకరించినారు. అచట నుంచి రాజమంద్రి చేరిన ఆనంద జగపతి ఆ నగర అధికారాన్ని తనకు బదలాయించమని ఆంగ్ల అధికారులను కోరాడు. అందుకు వారు నిరాకరించడంతో తాను ఆంగ్లేయులతో చేసుకొన్న ఒడంబడికను ఉద్దు చేయగలనని ఆనంద గజపతి చెదిరించినాడు. ఫోర్డు ఆగ్రహం చెంది ఆనంద జగపతిపై యుద్ధం

ప్రకటించి అతనిని ఓడించినాడు. ఇంతలో మద్రాస్ ప్రభుత్వం జోక్యం చేసుకొని ఫోడుడ్డుకు, ఆనందగజపతికి రాజీ కుదుర్చి వారు మరొక అంగీకారం చేసుకోవడానికి అనుమతించింది.

## 4.2.3 మచిలీ పట్నం ఆక్రమణ :-

మచిలీపట్నం చిరకాలంగా ప్రసిద్ధమైన రేవు పట్టణంగా వృద్ధి చెందింది. అచట ఫ్రెంచి వారు ఒక కోటను నిర్మించుకొని ఉత్తర సర్కారులతో దానిని ప్రముఖ కేంద్రంగా రూపొందించుకొన్నారు. మచిలీపట్నం తమ హస్తగతమైతేనే తప్ప ఉత్తర సర్కారులతో ఫ్రెంచి అధికారం తుదముట్టించడానికి వీలు కాదని ఆంగ్లేయులు భావించారు. ఆంగ్లేయుల ఆలోచన తెలిసిన ఫ్రెంచి అధికారులు నిజాం సలబత్ జంగ్ సహాయం అర్ధించినారు. నిజాం సైన్యాలు ఫ్రెంచి వారికి మద్దతుగా మచిలీపట్నం చేరుకొన్నాయనే సమాచారం తెలిసిన ఫోర్డు హైదరాబాద్ నుంచి సైన్యాలు తరలి రాకముందే మచిలీపట్నం ముట్టడి ప్రారంభించాడు. ఆనందగజపతి ఇందుకు తోడ్పడినాడు. ఫ్రెంచి సైన్యాలు వీరోచితంగా పోరాడినాయి. కాని చివరకు మచిలీపట్నం కోట 1759లో ఆంగ్లేయుల హస్తగతమయింది. అప్పటికి సలబత్ జంగ్ మచిలీపట్నం చేరలేదు. సలబత్‌జంగ్ తమ్ముడు నిజాం ఆలీ హైదరాబాద్‌లో తిరుగుబాటు చేసినట్లు దారిలో వర్తమానం అందింది. ఈ పరిస్థితిలో ఫ్రెంచి వారికి సాయపడడం ఆత్మహత్య సదృశ్యం కాగలదని భావించి సలబత్ జంగ్ గత్యంతరం లేక ఆంగ్లేయులలో 1759లో సంధి చేసుకొన్నాడు. ఈ సంధి ప్రకారం మచిలీపట్నం, నిజాం పట్నం, ముస్తఫానగర్ సర్కారులో కొంత భాగం బ్రిటీష్ వారి ఆధీనమయింది. దక్కన్‌లో ఉన్న ఫ్రెంచి సైన్యాన్ని 15 రోజులలో పంపి వేయగలనని వాగ్దాన మిచ్చినాడు. తక్కిన ఉత్తర సర్కారులలోను, దక్కన్‌లోను సలబత్‌జంగ్ అధికారాన్ని ఆంగ్లేయులు గుర్తిస్తారు. ఈ రీతిగా గుంటూరు సర్కారు మినహా తదితర ఉత్తర సర్కారులతో ఫ్రెంచి వారి అధికారం అంతరించింది. ఆనంద గజపతి తన తిరుగు ప్రయాణంలో కొండార యుద్ధంలో పెద్దాపురం జమిందారులను ఓడించి సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం ఆక్రమించుకొన్నాడు. 1760లో ఆనందగజపతి మరణించాడు.

## 4.2.5 నిజాం ఆలీకాన్ ఉత్తర సర్కారులో తమ పూర్వాధికారాన్ని నెలకొల్పడం :-

ఫ్రెంచి వారిని ఉత్తర సర్కారుల నుంచి తరిమి వేసినా ఆంగ్లేయాధికార సుస్థిరత్వం అంత సులభంగా రాలేదు. ఈ ప్రాంతంలో ఆంగ్లేయాధికార స్థాపనలో జాప్యం జరిగింది. అంతేగాక అనేక సమస్యలు కూడా ఎదర్కొనవలసి వచ్చింది. సలబత్ జంగ్ సోదరుడు నిజాం ఆలీఖాన్ తిరుగుబాటు చేసి సలబత్ జంగ్‌ను తొలగించి నిజాం అయినాడు. నిజాం ఆలీఖాన్ ఒక పెద్ద సైన్యాన్ని సమీకరించుకొని గోదావరి ప్రాంతం చేరి పెద్దాపురం, పిఠాపురం, విజయనగరం జమీదారులను ఓడించి లొంగదీసుకొనినాడు. వారు కప్పం చెల్లించడానికి అంగీకరించినారు. ఈ ప్రాంతంలో నిజాం తమ పూర్విధికారాన్ని నెలకొల్పడంలో ఆంగ్ల కంపెనీ నూతన పరిస్థితిని గమనించి ఆందోళన చెందింది. 1759లో నిజాం ఆలీఖాన్ మహారాష్ట్రులలో పోరాడటానికి ఆంగ్లేయ సైనిక సహాయాన్ని అర్థించినాడు. సైనిక సహాయం చేస్తే ఉత్తర సర్కారులపై కంపెనీ అధికారాన్ని గుర్తించగలనని వాగ్దానం చేసినాడు. కాని మూడో కర్ణాటక యుద్ధంలో మునిగి ఉన్న ఆంగ్ల కంపెనీ నిజాం అభ్యర్థనను అంగీకరించలేదు. ఆ తరవాత ఉత్తర సర్కారులను ఆక్రమించడానికై కంపెనీ ప్రయత్నం చేసింది. ఉత్తర సర్కారులపై ఆంగ్ల కంపెనీకి అధికారం మిచ్చినట్లు మొగల్ చక్రవర్తి నుంచి వారు ఫర్మానా సంపాదించినారు. కాని వీటిని నిజాం ఆలీ ఖాన్ లక్ష్యం చేయలేదు. దీనిలో నిజాంలో రాజా ప్రయత్నాలు చేయడం మినహా గత్యంతరం లేకపోయింది.

### 4.2.5 నిజాంలో ఆంగ్లేయులు రాజీ సంప్రదింపులు - కాంద్రేగుల జోగి పంతుల పాత్ర :-

నిజాం ఆలీ ఖాన్‌లో రాజీ సంప్రదింపులు జరపడానికి ఆమగ్ల కంపెనీ కాంద్రేగుల జోగి పంతులు అను ప్రసిద్ధ దుబాసిని హైదరాబాద్ పంపింది. జోగి పంతలంటే నిజాం దివాన్ అయిన రుకున్ ఉద్ దౌలాకు ఎనలేని గౌరవం ఉండేది. అంతేగాక జోగి పంతులుకు హైదరాబాద్‌లోని ప్రముఖులలో పరిచయం ఉండేది. సంప్రదింపులు సరిగా ప్రారంభం కాక ముందే నిజాం ఆలీఖాన్ హైదరాబాద్ వదలి వెళ్ళవలసి వచ్చింది. అతని భూభాగంలో అనేక చోట్ల అల్లర్లు, తిరుగుబాటులు జరిగాయి. వాటిని అణచే కార్యక్రమంలో నిజాం ఆలీఖాన్, అతని దివాన్ రాజమండ్రి వెళ్ళినారు. జోగి పంతులు కూడా వారిని అనుసరించి రాజమండ్రి చేరినాడు. ఇంతలో గొల్లపూడిలోని నిజాం సైన్యం జీతం బకాయిలను చెల్లించమని తిరుగుబాటు చేసింది. నిజాం ఆర్థిక స్థితి సవ్యంగా లేదు. జోగి పంతులు దీనిని అవకాశంగా తీసుకొని విజ్ఞతతో వ్యవహరించాడు. ఉత్తర సర్కారులను ఆంగ్ల కంపెనీకి కౌలుకు ఇమ్మని అందుకు ఏడాదికి 15 లక్షల రూపాయలు చెల్లించడం జరుగుతుందని తెలియజేశాడు. ఇందుకు నిజాం ఆలీఖాన్ అంగీకరించినాడు. గుంటూరు నిజాం ఆలీ సోదరుడు బసలత్ జంగ్ ఆధీనంలో ఉన్నా ఈ కౌలులో భాగంగాఆంగ్లేయులకు ఇవ్వబడింది. ఇరు పక్షాల వారు జోగి పంతులను అభినందించారు. నిజాం ఆలీఖాన్ అతనిని రాజమండ్రి 'మజుమ్‌దార్' 'సూర్ షెరిస్తార్' గా నియమించగా, ఆంగ్లేయులు అతనిని 'రావు బహదూర్' బిరుదునిచ్చి సత్కరించారు.

### 4.2.6 నిజాంకు, ఆంగ్లేయులకు మధ్య ఒడంబడిక :-

నిజాం నుంచి ఇక ముందు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆంగ్ల కంపెనీ జాగ్రత్తలు తీసుకొంది. అంతేగాక మరొకసారి నిజాంలో సంప్రదింపులు జరిపి 1705లో ఉభయులకూ ఆమోదయోగ్యమైన నూతన ఒడంబడికను కుదుర్చుకొంది. ఈ ఒడంబడిక ననుసరించి (1) నిజాం కోరినప్పుడు ఆంగ్లేయులు అతనికి సైనిక సహాయం చేయగలరు. (2) వాంతి కాలంలో నిజాంకు వార్షికంగా తొమ్మిది లక్షల రూపాయలు చెల్లించబడుతుంది. (3) శ్రీకాకుళం, రాజమండ్రి, ఏలూరు, ముస్తఫా నగర్, ముర్తజా నగర్ సర్కారులు ఆంగ్లేయుల ఆధీనం చేయబడుతుంది.

ఈవిధంగా నిజాం ఉల్‌ముల్క్ మరణం తరవాత నిజాం పదవి కొరకు ముజఫర్, నాసర్‌జంగ్‌ల మధ్య జరిగిన వారసత్వ యుద్ధాలలో ఫ్రెంచివారు, ఆంగ్లేయులు జోక్యం కల్పించుకొనిరి. ఈ ఘర్షణలో చివరకు ఆంగ్లేయులు విజయం సాధించి ఫ్రెంచి వారి ప్రాబల&యంలో వున్న ఉత్తర సర్కారులను (గుంటూరు మినహా) సంపాదించారు.

### 4.3 గుంటూరు సర్కారు ఆంగ్ల కంపెనీ వశమగుట :-

ఆంగ్లేయులతో నిజాం ఆలీఖాన్ సంధి చేసుకోక పూర్వమే గుంటూరు సర్కార్ అధికారాన్ని సోదరుడైన బసాలత్ జంగ్‌కు దత్తం చేసినాడు. అందువల్ల అతని మరణానంతరం మాత్రమే గుంటూరు సర్కార్ ఆంగ్ల కంపెనీకి చెందగలదని నిజాం స్పష్టం చేసినాడు. బసాలత్ జంగ్ ఫ్రెంచి అధికారులతో సంప్రదింపులు ప్రారంభించాడు. ఒక ఫ్రెంచి సైనిక విభాగం గుంటూరు సర్కారు చేరింది. దీనికి ఆంగ్ల కంపెనీ తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఇంతలో మైసూర్ పాలకుడు హైదర్ ఆలీ గుంటూరు పైదండయాత్ర చేయగలడని తెలియ వచి&చంది. భయపడి పోయిన బసాలత్ జంగ్ ఆంగ్లేయులతో రక్షణ సంధి చేసుకొని తన సైన్యం నుంచి ఫ్రెంచి వారిని తొలగించగలనని వాగ్దానం చేసినాడు. ఆంగ్ల కంపెనీ నుంచి సైనిక సహాయం కోరుతూ గుంటూరు సర్కారును కర్ణాటక నవాబుకు పదేళ్ళ పాటు కౌలు కిచ్చినాడు. 1782లో బసాలత్ జంగ్ మరణించగ నిజాం ఆలీఖాన్ గుంటూరు సర్కారును ఆక్రమించుకొని దీనిని 1788లో ఆంగ్ల కంపెనీకి బదాలాయించినాడు. ఈ రీతిగాఉత్తర సర్కారులుగా పేర్కొనబడిన ఐదు

సర్కారులు (శ్రీకాకుళం, రాజమండ్రి, ఏలూరు, ముస్తఫానగర్, ముర్తజానగర్) పూర్తిగా ఆంగ్లేయుల ఆధీనమయినాయి. ఆంధ్రదేశ తీర ప్రాంతంలో వారి అధికారం సుస్థిరమయింది.

## 4.4 ఆంగ్లేయుల దత్త మండలాలను సంపాదించిన విధానము :-

హైదాబాద్ నవాబ్ నిజాం ఆలీఖాన్ బ్రిటీష్ వారికి దత్తం చేసిన కడప, కర్నూలు, అనంతపురం, బళ్ళారి జిల్లాలను 'దత్త మండలాలని' వ్యవహరిస్తారు. గాడిచర్ల హరి సర్వోత్తమరావు ఈ ప్రాంతానికి 'రాయలసీమ' అని పేరు పెట్టినాడు. ఈ పేరే నేడు వాడుకలో ఉన్నది. ఈ ప్రాంతం విజయనగర సామ్రాజ&యంలో ముఖ్య భాగంగా ఉండేది. విజయనగర సామ్రాజ్య పతనం తరవాత గోలొ&కండ కుతుబ్‌షాహీలు ఈ ప్రాంతాన్ని పరిపాలించినారు. అయితే వారి రాజ్యాధికారం పటిష్టమైనది కాదు. స్థానిక ప్రభువులు తరచూ స్వేచ్ఛగా ప్రవర్తించేవారు. మహారాష్ట్ర నుంచి శివాజీ సేనలు అనేకసార్లు ఈ ప్రాంతంపై దాడులు జరిపినాయి.

### 4.4.1 మొగలుల పాలన :-

ఔరంగజేబ్ పాలనా కాలంలో గోల్కొండ మొగల్ సామ్రాజ్యంలో అంతర్భాగమైంది. అనగా ఈ ప్రాంతం కూడా మొగల్ పాలన కిందికి వచి&చంది. రాయల సీమను హైదరాబాద్ సుబాలో భాగంగా చేర్చినారు. మహారాష్ట్రులు ఈ ప్రాంతం పై దాడులు కొనసాగించి 'చౌత్' అనే పన్నును వసూలు చేసినారు. ఈ ప్రాంతంలో మొగలుల పాలన చాలా వరకు నామమాత్రంగానే ఉండిపోయింది. కడప, కర్నూల్, ఆదోని నవాబులు స్వతంత్రంగా వ్యవహరించేవారు. నవాబుల అధికారానికి లోబడి స్థానికంగా పన్నులు వసూలు చేసి, పెత్తనం చెలాయించే అధికారులను 'పాలిగారులు' అని పిలిచేవారు. పాలిగారులు ఆర్థికంగా, రాజకీయంగా బలపడి నవాబుల అధికారాన్ని కూడా నిర్లక్ష్యం చేసి స్వతంత్రంగా ప్రజల నుంచి పన్నులు వసూలు చేసేవారు. వీరిని అణచి వేయడం కష్ట సాధ్యంగా ఉండేది. మొత్తం మీద ఈ రాయలసీ ప్రాంతంలో బలమైన కేంద్రాధికారం కాని, సమర్ధవంతమైన పరిపాలనా విధానం గాని లేదు.

### 4.4.2 నిజాం పాలన :-

ఔరంగజేబ్ మరణం తరవాత 1724లో నిజాం ఉల్ ముల్క్ హైదరాబాద్‌లో స్వతంత్ర అసఫ్‌జాహీ వంశ పాలనను ప్రారంభించాడు. ఇతడు కుతుబ్‌షాహీల వలె తెలుగు ప్రాంతాలన్నిటినీ ఏకం చేసి తన ఏలుబడిలోనికి తెచ్చాడు. సఫ్‌జాహీ పాలన ప్రారంభమయిన నాటి నుంచి హైదరాబాద్ రాజ్యానికి నలువైపులా శత్రువులుండిరి. ముఖ&యంగా మహారాష్ట్రులు, ఆర్కాట్ నవాబ్, మైసూర్‌లో స్వతంత్రించిన హైదరాలిలలో నైజాంకి శతృత్వం ఉండెను. తన స్వతంత్ర మనుగడను నిలుపుకొనుటకు నిజాం నిరంతరం యుద్ధాలు చేయవలసి వచ్చెను ముఖ&యంగా మహారాష్ట్రులబారి నుండి తన రాజ్యమును కాపాడుకొనుట హైదరాబాద్‌ను పాలించిన నైజాంలకు శక్తికి మించిన పని అయ్యెను. నిజాం ఉల్ ముల్క్ 1748లో మరణించిన పిమ్మట హైదరాబాద్‌లో ఐరోపా వారి జోక్యం ప్రారంభమయ్యెను. 1761 నాటికి అప్పటి నిజాం ఆలీఖాన్ ఆంగ్లేయుల శరణు వేడిసలబత్ జంగ్ ఇచ్చిన ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు ఇచ్చివేశాడు. 1788లో బసాలంత్ మరణానంతరం నిజాం ఆలీఖాన్ గుంటూరు సర్కారును కూడా ఆంగ్లేయులకు దత్తత చేసాడు. ఈ విధంగా కోస్తా ప్రాంతం పూర్తిగా ఆంగ్లేయులకు వశపరచినను నైజాం భద్రతకు రక్షణ లేకపోయెను. ముఖ్యంగా కారక వాలిస్ తటస్థ విధానమును అనుసరించుట వలన నైజాం తన రాజ్య పరిరక్షణను తానే చూచుకొన వలసి వచ్చెను. ఆంగ్లేయుల తటస్థ విధానం తాత్కాలికంగా నైజాంకు ఆంగ్లేయులకు మధ్య స్నేహ సంబంధాలకు అవరోధము కలిగించినది. మహారాష్ట్రుల దండయాత్రలకు గురియైనా నైజాం వారికి పెద్ద మొత్తంలో 'చౌత్' అను పన్ను చెల్లించ వలసి వచ్చెను.

తన రాజ్యములో అత్యంత సారవంతమైన కోస్తా ప్రాంతాలు ఆంగ్లేయుల వశమై మిగిలిన ఆదాయంలో మహారాష్ట్రులు అధిక మొత్తం చెల్లించుట వలన నైజాం ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయమైన స్థితిలో ఉండెను. మరోవైపు పాలెగాళ్ళ రాయలసీమ ప్రాంతంలో నిజాం అధికారాన్ని దిక్కరిస్తూ స్వతంత్రంగా వ్యవహరించేవారు. వీరిని అదుపులో పెట్టడానికి నిజాం చేసిన ప్రయత్నాలు విఫలమైనవి.

### 4.4.3 మైసూర్ సుల్తానుల పాలన :-

రాయలసీమ ప్రాంతంపై తమ అధికారాన్ని నెలకొల్పటానికి మహారాష్ట్రులు, నవాబులు, నిజాం పెనుగులాడే సమయంలో 1763లో మైసూర్ సుల్తాన్ హైదరాలీ ఈ ప్రాంతంపై దాడి చేసి రాయదుర్గం, బళ్ళారి, గుర్రంకొండ, సిద్ధవటం మొదలైన దుర్గాలను వశపర్చుకొన్నాడు. 1782లో హైదరాలీ మరణించిన తరవాత మైసూర్ సుల్తానైన టిప్పు సుల్తాన్ ఆదోని మొదలైన కోటలను ఆక్రమించి రాయలసీమను పూర్తిగా ఆక్రమించాడు. హైదరాలీ, టిప్పు సుల్తాన& తాము జయించిన ప్రాంతాలలో పాలెగాళ్ళను అణచివేసి శాంతి భద్రతలను నెలకొల్పారు. భారతదేశంలో ఆంగ్ల సామ్రాజ్య విస్తరణను అరికట్టి, ఆంగ్లేయులను భారతదేశం నుండి పారద్రోలవలెననే దృఢ సంకల్పంతో ఆంగ్లేయులను ప్రతిఘటించిన వారిలో మైసూరు సుల్తానులైన హైదరాలీ, అతని కుమారుడు టిప్పు సుల్తాన్ సుప్రసిద్ధులు. వీరు ఆంగ్లేయులతో చేసిన యుద్ధాలే ఆంగ్లో-మైసూరు యుద్ధంగాప్రసిద్ధి కెక్కినవి. ఈ యుద్ధాఉ నాల్గు జరిగినవి. 1767-69 మధ్య మొదటి ఆంగ్ల మైసూర్ యుద్ధం, 1780-84 మద్య కాలంలో రెండో ఆంగ్ల-మైసూర్ యుద్ధం, 1790-92 మద్య కాలంలోమూడో ఆంగ్ల-మైసూర్ యుద్ధం, 1799లో నాల్గో ఆంగ్ల-మైసూర్ యుద్ధం జరిగినవి. మూడో ఆంగ్ల-మైసూర్ యుద్ధం, 1799లో నాల్గో ఆంగ్ల-మైసూర్ యుద్ధం జరిగినవి. మూడో ఆంగ్ల-మైసూర్ యుద్ధ ఫలితంగా గుర్రం కొండ, గండికోట, కంభం, బళ్ళారి ప్రాంతాలు నిజాం ఆధీనమయినాయి. నాల్గో ఆంగ్ల-మైసూర్ యుద్ధంలోటిప్పు ప్రాణాలు కోల్పోయాడు. ఈసారి నిజాం గుత్తి, చితల్‌దుర్గ్, నందిదుర్గ్, కోలార్ ప్రాంతాలను సంగ్రహించినాడు. మూడో, నాల్గో ఆంగ్ల-మైసూర్ యుద్ధాల ఫలితంగా రాయలసీమలోని అత్యధిక భూభాగం నిజాం పాలన కిందికి వచ్చింది.

### 4.4.4 ఆంగ్లేయుల ఆక్రమణ :-

తటస్థ విధానమును అనుసరించుట ద్వారా బ్రిటీష్ కంపెనీ పరువు ప్రతిష్టలు దిగజారుచున్న సమయంలో గొప్ప సామ్రాజ్య కాంక్షాపరుడైన వెల్లస్లీ 1798లో బెంగాల్ గవర్నర్ జనరల్‌గా వచ్చాడు. ఇతడు భారతదేశంలో బ్రిటీష్ రాజ్యమును సామ్రాజ్యముగా మార్చుటకు నిశ్చయించెను. అందువల్ల ఇతడు కారన్ వాలిస్ అనుసరించిన తటస్థ విధానానికి స్వస్తి చెప్పాడు. స్వదేశ సంస్థానాలను లొంగదీసి, ఫ్రెంచి వారిని దేశం నుంచి నిర్మూలిస్తే గాని బ్రిటీష్ సామ్రాజ్యానికి క్షేమం ఉండదని ఇతడు భావించాడు. తన ఆశయాన్ని నెరవేర్చుకోవడంకోసం ఇతడు అవలంబించిన పద్ధతులలో ముఖ్యమైనది 'సహాయక సంధి' విధానము.

### వెల్లస్లీ సహాయక సంధి షరతులు :-

యుద్ధము చేయకుండా స్థానిక పాలకుల భూభాగాలను కబళించుటకు వెల్లస్లీ పన్నిన పన్నాగమే సహాయక సంధి విధానము. నాడు హైదరాబాద్ నైజాం వంటి స్థానిక పాలకులు తమ తమ రాజ్యాలను నిలుపుకొనుటకు చేయుచున్న ప్రయత్నాలను, వారి బలహీనతలను గమనించి వెల్లస్లీ అత్యంత పటిష్టంగా సహాయక సంధి విధానానికి రూపకల్పన చేశాడు. సహాయక సంధి షరతులు ముఖ&యంగా నాలుగు. అవి:

1. ఈ సంధికి ఒప్పుకొనిన సంస్థానాదీశుడు ఆంగ్ల సైన్యాలను తన రాజ&యంలో పెట్టుకొని, వాటికయ్యే ఖర్చులు భరించవలె. లేదా అందుకు తగిన ఆదాయం వచ్చే ప్రాంతాలను ఆంగ్లేయులకు ఇవ్వవలె. ఈ సైన్యం సంస్థానంలోని అంత: కలహాలను అణచడానికి, ఆ సంస్థానంపై ఇతరులు దాడి చేసినపుడు దానిని తిప్పి కొట్టడానికి ఉపయోగించడమవుతుంది.

2. ఇతర సంస్థానాలలో వారికి గల వాద ప్రతివాదాలన్నిటికీ ఆంగ్లేయుల మధ్య వర్తిత్వంలో వారి సలహాలననుసరించి పరిష్కరించుకోవలె.

3. సంస్థానాదీశులు తమ కొలువులందు ఆంగ్లేయులను తప్ప ఇతర యూరోపియకలను చేర్చుకోవడం కాని, వారితో సంబంధం పెట్టుకోవడం కాని కూడదు. ఆంగ్లేయుల మిత్రులను తమ మిత్రులుగాను, వారి శత్రువులను తమ శత్రువులు గాను పరిగణించవలె.

4. రక్షణ పొందిన సంస్థానాలలో ఆంగ్ల అధికారిని ఒకరిని ఉంచుకొనవలె. సంస్థానాదీశులు సంధి షరతులన్నిటినీ పాటిస్తున్నారో లేదో చూడటం అతని కర్తవ్యము.

ఈ షరతులకు అంగీకరించిన సంస్థానాదీశులను సర్వకాల సర్వావస్థల యందు శత్రు భయం లేకుండా రక్షించడానికి ఆంగ్లేయులు ఒప్పుకొన్నారు.

## సహాయక సంధిలో గుణదోషాలు :-

సహాయక సంధిలో గుణదోసాలు అనేకం ఉన్నాయి. ఈ సంధి అమలులోకి రాగానే (1) ఆ సంస్థానాలలో అంత: కలహాలు అంతమైనాయి. (2) సంస్థానాల మధ్య యుద్ధాలు కూడా చాలా వరకు తగ్గిపోయాయి. (3) ఆంగ్లేయులకు అనేక సైనిక స్థావరాలు లభించాయి. (4) ఇకపై ఎవరిలోనైనా యుద్ధం చేయవలసి వస్తే తమ రాజ్యాలలో కాక సహాయక సంధికి ఒప్పుకొనిన సంస్థానాలలోనే యుద్ధం చేస్తూ తమ రాజ్యాలను కాపాడుకోవడానికి వీలైంది. (5) తమ సైన్యాల ఖర్చు సంస్థానాలు భరిస్తూ ఉన్నందు వల్ల ఆంగ్లేయులకు ఆర్థికంగా కూడా ఎంతో లాభకరమైంది. (6) నామక: ఆ సంస&యూతనాలు స్వతంత్రాలుగా ఉన్న, ఆంగ్లేయులు వారి స్వంత విషయాలలో తరచు జోక్యం పెట్టుకొంటూ తమ అధికారాన్ని చాటేవారు. బాధ్యత లేని అధికారం ఆంగ్లేయులకు ఈ సంధి ద్వారా లభించడం వెల్లిస్లీ చతురతకు తార్కాణము. (7) ఆంగ్లేయుల వ్యాపారం కూడా చాలా వృద్ధి పొందింది. ఇంతకు పూర్వం సులభంగా ప్రవేశంలేని సంస్థానాలోల& వారు స్వేచ్ఛగా వ్యాపారం చేయసాగారు. వీరిని ఎదిరించే ధైర్య, సామర్థ్యం ప్రజలకు గాని రాజులకు కాని లేకపోయింది. (8) పైగా ఆంగ్లేయులకు ఫ్రెంచి వారి బాధ పూర్తిగా తొలగిపోయింది.

సహాయక సంధి ఆంగ్లేయులకు లాభదాయకంగా పరిణమించినా, సంస్థానాదీశులకు ఎటువంటి లాభం చేకూరలేదు. (1) ఆంగ్ల సైన్యాలకు అయ్యే ఖర్చులు భరించడానికి సంస్థానాదీవులు ఎన్ని ప్రాంతాలు ఇచ్చినా ఆంగ్లేయులకు తృప్తి కలగలేదు. (2) సంస్థానాదీశులు చివరకు తమ స్వాధీనంలో ఉన్న ఎక్కువ సారవంతమైన భూములను కోల్పోవలసి వచి&చంది. (3) ఖర్చులు పెరిగి పోవడం మూలంగా పన్నుల బాధ అధికమై ప్రజలు చాలా కష్టపడినారు. (4) రాజులకు ఎటువంటి బాధ&యతలు లేనందువల్ల వారు తమ కాలమంతా విలాసాలతో వెళ్ళబుచ్చేవారు. (5) స్వదేశ సైనికులకు ఉద్యోగాలు పోయినాయి. నిరుద్యోగ సమస్య ప్రబలింది. చివరికి ఈ పరిస్థితి ఆరాజకానికి దారితీసి 1857 విప్లవానికి కారణమైంది.

## సహాయ సంధిని మొదట నైజాం సంస్థానం ఆమోదించడం :-

వెల్లస్లీ సహాయ సంధిని మొదట నైజాం సంస్థానం ఆమోదించింది. కర్ణాటక యుద్ధాల కాలం నుంచి నైజాంకు ఆంగ్లేయులకు దగ్గర సంబంధాలు ఏర్పడినా, ఎప్పటికప్పుడు ఇరుపక్షాల వారు స్వార్ధంలో ప్రవర్తించి, మంచి సమయంలో ఒకరికొకరు సహాయం చేసుకోకుండా ఏదో ఒక శత్రు పక్షంలో చేరడమో, తటస్థంగా ఉండడమో జరిగేది. ఆంగ్లేయుల సహాయం తనకు అవసరానికి రాదని తెలుసుకొకిన 1795లో నైజాం ఫ్రెంచి ఉద్యోగుల సహాయంతో 14వేల మంది సైనికులకు శిక్షణ ఇప్పించినాడు. ఫ్రెంచి కమాండర్ ప్రాంకో రేమండుకు ఆంగ్లేయులంటే అసలు గిట్టదు. అందువల్లనే నైజాం కోరిన వెంటనే అతనికి సహాయం చేసినాడు. దురదృష్టవశాత్తు అతడు 1798లో మరణించాడు. అతని తరవాత పైరన్ ఫ్రెంచి కమాండర్‌గా నియమితుడైనాడు. నైజాం ఫ్రెంచి వారికి ఎక్కువ జీతాలు ఇచ్చేవాడు. కాని క్రమేపి పెద్ద జీతాలు ఇవ్వలేక వారికి జీతాల బదులు కొన్ని ప్రాంతాలు ఇచ్చి వేయసాగినాడు. అంటే ఫ్రెంచి వారికి తిరిగి రాజ్యాలు వచే&చయ సూచనలు కనిపించాయి. ఆంగ్లేయులకు ఫ్రెంచి వారి బాధ తొలగి పోవాలంటే వారు నైజాంను నయాన, భయాన తమ పక్కకు చేర్చుకొని ఫ్రెంచి వారిని వెళ్లగొట్టవలె. అతని సైన్యాన్ని ఏదో విధంగా తగ్గించి వేయవలెనంటే అతనిని సహాయసంధి అనే ఉచ్చులో చిక్కుకొనేటట్లు చేయాలి. ఆంగ్ల ఉద్యోగస్తులు తమ పనులు నిర్విఘ్నంగా జరుపుకోవలెనంటే సంస్థానాదీశుల మంత్రులకు లంచాలిచ్చి వారిని తమ వైపుకు తిప్పుకొని సాధించుకొనేవారు. ఇదే పద్ధతిని వారు హైదరాబాద్‌లో ఆచరించారు. కాప్టెన్ కిర్క్ పాట్రిక్ అనేవాడు ఆంగ్ల అధివాసిగా నైజాం సంస్థానంలో ఉండేవాడు. అతని సోదరుడైన మేజర్ కిర్క పాట్రిక్ వెల్లస్లీని గుడ్ హోప్ కేప్ వద్ద కలుసుకొని, భారత పరిస్థితుల గురించి అతడు ఏవిధంగా ప్రవర్తించవలసిందో ఏర్పాడు. అతని వద్ద తర్ఫీదైన కాప్టెన్ కిర్క్ పాట్రిక్ సంస్థానాదీశుల మధ్య కలహాఉల రేపడం లో డిట్ట. అతడు భారతదేశపు అలవాట్లను పాటించి, భారతదేశ దుస్తులను ధరించేవాడు హైదరాబాద్ ఉద్యోగస్తుడైన ఒక మహమ్మదీయుని కుమార్తను వివాహం చేసుకొని, మస్మల్ జంగ్ అని పేరు కూడా మార్చుకొన్నాడు. నైజాం వజీర్ అయిన అజీముల్ ఒమ్రాను, అతని సహచరులకు లంచం ఇచ్చి, వారిని తన వారిగా చేసుకొన్నాడు. నైజాంకు తెలియకుండా అతని సైనికులందరినీ ఉద్యోగాల నుంచి తొలగించమన్నాడు. సరిగా ఆ పని పూర్తి అయ్యే సరికి కంపెనీ సైన్యం నైజాం సైన్య స్థానాన్ని ఆక్రమించేలాగ పథకం వేసినాడు. ఇది అమలులోకి రావలెనంటే కంపెనీ సైన్యం సమయానికి హైదరాబాద్ రావలె. అందుకోసం వెల్లస్లీ మద్రాస్ గవర్నరయిన జనరల్ హారన్‌ను నిర్ణీత సమయానికి సైన్యాన్ని హైదరాబాద్ పంపమని ఆదేశించాడు. ఆంగ్ల సైన్యం హైదరాబాద్ బయలుదేరింది. కాని అజీముల్ చెప్పిన ప్రకారం తన సైన్యాన్ని పూర్తిగా తొలగించక తాత్సారం చేయసాగినాడు. అంతలో నైజాం సైన్యం తిరుగుబాటు చేసింది. ఫ్రెంచి కమాండర్‌ను ఖైదు చేసింది. అదే సమయానికి ఆంగ్ల సైన్యం నిజాం సైన్యాన్ని చుట్టిముట్టింది. నైజాం నిస్సహాయుడయినాడు. కొంతసేపటి వరకు ఏమీ జరుగుచున్నదీ కూడా అతనికి అర్థం కాలేదు. తేరుకొనేటప్పటికి అతడు ఆంగ్లేయుల పద్మవ్యూహంలో చిక్కుకొనినాడని, అతని ఉద్యోగస్థులు అతనిని మోసం చేశారని తెలుసుకొన్నాడు. అతనికి వేరే దిక్కులేక ఆంగ్లేయులతో సహాయక సంధికి ఒప్పుకొన్నాడు.

1798 నవంబర్ 1న ఆంగ్లేయులకు, నైజాం ఆలీఖాన్‌కు మధ్య జరిగిన సహాయ సంధి ప్రకారం (1) నిజాం వెంటనే ఫ్రెంచి సైన్యాలను హైదరాబాద్ నుంచి వెళ్లగొట్టవలె. (2) ఆరు బెటాలియన్ల ఆంగ్ల సైన్యాన్ని తన సంస్థానంలో భరించవలె. దానికి అయ్యే ఖర్చు 2,41,710 పౌనులు నిజాం భరించవలె. (3) ఫ్రెంచి వారి సహకారాన్ని ఏ విషయంలోను నిజాం అంగీకరించకూడదు. (4) నిజాం పాలనలో గల ప్రాంతాలలో ఫ్రెంచి వారి వర్తక స్థావరాలను అనుమతించరాదు. (5) నిజాం రాజ్యమందలి ఆంగ్ల స్థావరాలను పటిష్టపరచుటకు, మరింత సైన్యం కలిగి యుండుటకు నైజాం అంగీకరించాలి. (6) నిజాం మహా రాష్ట్రులలో కాని ఇతరులలో గాని ఆంగ్లేయులకు తెలియకుండా రహస్య సంప్రదింపులు, రాయబారాలు జరపరాదు. (7) నిజాం దౌత్య వ్యవహారాలను పర్యవేక్షించుటకు గాను ఒక ఆంగ్ల రెసిడెంట్‌ను నిజాం తన రాజధానిలో అనుమతించవలెను.

ఈ సంధి నిజాం దిగజారుడు తనానికి, అతని బలహీనతకు నిదర్శనమని పలువురు విమర్శించిరి.

నిజాం ఆలీఖాన్‌తో చేసుకొన్న సహాయక సంధి వెల్లస్లీకి పూర్తిగా తృప్తి కలిగించలేదు. నాల్గవ ఆంగ్ల-మైసూర్ యుద్ధంలో నిజాం సహాయంలో టిప్పు సుల్తాన్‌ను జయించి తని రాజ్యాన్ని ఆక్రమించి ఆంగ్లేయులు, నైజాం పంచుకొన్నారు. ఈ పరిణామం మహారాష్ట్రులకు తీవ్ర ఆందోళన కలుగచేసింది. దక్కన్‌లో ఆంగ్లేయుల ప్రాబల్యం పూర్తిగా విస్తరించుటను మహారాష్ట్రులు ఎంత మాత్రం సహింపలేకపోయిరి. దీని ఫలితంగా మహారాష్ట్రుల నుండి యుద్ధ ప్రమాదం ఏక్షణమైనా వాటిల్లునని దానిని సమర్ధవంతముగా ఎదుక్కొనవలెనన్న నిజాంతో మరింత పటిష్టమైన సహాయక సంధి చేసుకొనవలసిన అవసరం వలదని వెల్లస్లీ భావించాడు. అందువల్ల 1800 అక్టోబర్ 12న నిజాం ఆలీ ఖాన్‌కు వెల్లస్లీ కి రెండో సహాయక సంధి కుదిరెను. దీని ప్రకారం (1) హైదరాబాద్ రాజ్యంలో 6 పటాలములకు బదులు 8 పటాలముల ఆంగ్ల సైన్యమును నైజాం పోషించవలెను. (2) ఈ సైన్యాలకు అగు ఖర్చుల నిమిత్తం నిజాం తన రాజ్యంలో కల కడప, కర్నూల్, అనంతపూర్, బళ్ళారిలను కంపెనీకి దత్త చేయవలెను. ఈ నాల్గు ప్రాంతాలకే 'దత్త మండలాల'ని పేరు. (3) నిజాం ఆధీనంలో గల ఆంగ్ల సైన్యాన్ని నిజాం ఏ యుద్ధం అవసరాలకైనా వినియోగించవచ్చును. (4) ఇతర దేశాలలో నైజాం చేయు దౌత్య విషయాలలో ఆంగ్లేయుల మధ్యవర్తిత్వమును అంగీకరించవలెను. అంతేగాక కంపెనీ ఆమోదం లేకుండా నైజాం ఇతర రాజ్యలపై యుద్ధాలు ప్రకటించరాదు.

ఈ విధంగా వెల్లస్లీ ప్రవేశ పెట్టిన సహాయక సంధి విధానములో గల అనేక అవమానకరమైన షరతులకు నిజాం ఆలీఖాన్ అంగీకరించి కేవలం తన అధికారాన్ని నిలుపుకొనుట కొరకు, ఆంగ్లేయుల చేతిలో కీలు బొమ్మగా నుండుటకు అంగీకరించెను. నిజాం సహాయక సంధి విధానాన్ని అంగీకరించుట వలన తన పదవికి భద్రత కలిగి నిరంతర యుద్ధాల నుండి తన దృష్టిని ప్రజా పాలనవైపు మరల్చుటకు పావకాశం కలిగెను. సహాయక సంధి విధానం నిరంతర యుద్ధాల నుండి హైదరాబాద్‌ను కాపాడుట వలన ప్రజల జీవన విధానంలో శాతి భద్రతలు చేకూరెను. ఈ సంధి ద్వారా నైజాం - ఆంగ్ల సంబంధ బాంధవ్యాలు పటిష్టమై ఆంగ్లేయులకు భారతదేశంలో ఒక నమ్మకస్తుడైన మిత్రుడు లభించెను. సహాయక సంధిని అంగీకరించుట వలన నైజాం తన స్వతంత్రలను, వ్యక్తిత్వాన్ని కోల్పోయి ఒక నామమాత్రపు పాలకునిగా కొనసాగాడు. కడప, కర్నూలు, అనంతపురం, బళ్ళారిలను నైజాం శాశ్వతంగా ఆంగ్లేయులకు కోల్పోయెను. ఈ విధానం ద్వారా ఆంగ్లేయులకు ఎటువంటి యుద్ధాలు చేయవలసిన అవసరం లేకుండానే నాల్గు జిల్లాలు లభించినవి. నిజాం తన సైన్యాన్ని తొలగించుటలో వేలాది మంది సైనికులకు జీవనోపాధి కోల్పోయి వారు గత్యంతరం లేక హేస్టింగ్స్ కాలం నాటికి 'పిండారీ'లు అనెడి దారిదోపిడీ దొంలుగా మారి ప్రజల ఆస్థిపాస్తులను కొల్లగొట్టుచూ తీవ్ర ఆందోళనను సృష్టించారు. ఈ సంధి వల్ల ఫ్రెంచి వారి సమస్య తిరిగి తలెత్తకుండా పరిష్కరించుకోవటం జరిగింది. బ్రిటీష్ వారి సామ్రాజ్యం మైసూర్ నాలుగువైపులా వ్యాపించింది. వెల్లస్లీ హైదరాబాద్‌లో సాధించిన ఘన విజయానికి బహుమతిగా అతనికి 20 సంవత్సరాల కాలం ఏటా 5 వేల పౌనుల ఉపకార వేతనం ఇచ్చేవారు. కాప్టెన్ కిర్క్ పాట్రిక్, అతని అనుచరులకు పై ఉద్యోగాలు లభించినాయి. భారతదేశానికి స్వాతంత్రం వచ్చేవరకూ హైదరాబాద్ ఆంగ్లేయులకు విధేయతలో ఉంది.

## 4.5 ఆంగ్లేయులు నెల్లూరు, చిత్తూరు జిల్లాలను ఆక్రమించుట :-

ఆంగ్ల కంపెనీ అధికారం కిందకు ఉత్తర సర్కారులు, దత్త మండలాలు రావడంతో ఆంధ్రదేశంలో నెల్లూరు, చిత్తూరు జిల్లాలు మాత్రం మిగిలినాయి. ఈ రెండు ప్రాంతాలు రెండో కర్ణాటక యుద్ధం తరవాత మహమ్మద్ ఆలీ పాలన కిందకు వచ్చినాయి. మహమ్మద్ ఆలీ ఆంగ్లేయుల మైత్రిని వాంభించినాడు. మహమ్మద్ ఆలీ, తరవాత అతని కుమారుడు రజ్యాపాలన

సరిగా చేయలేదు. భోగలాలసులైన వారి పాలనలో ప్రజలు అనేక ఇక్కట్లకు లోనైనారు. వెల్లస్లీ గవర్నర్ జనరల్‌గా వచ్చిన తరవాత ఆంగ్లేయ సామ్రాజ్యాధికారం బలపడింది. నాల్గో ఆంగ్ల-మైసూర్ యుద్ధంలో టిప్పు సుల్తాన్ మరణించాడు. కర్ణాటక నవాబు ఈ యుద్ధంలో టిప్పు సుల్తానుకు సహాయపడినాడని, కంపెనీ వ్యతిరేక చర్యలకు పాల్పడినాడనే అభియోగం చేయబడింది. కంపెనీ సైన్యాలు నెల్లూరు, చిత్తూరు ప్రాంతాలలో ప్రవేశించి కర్ణాటక నవాబును ఓడించినాయి. ఈ ప్రాంతాలు కూడా కంపెనీ పాలనలోకి వచ్చాయి.

## 4.6 సారాంశము :-

ఈ విధంగా ఫ్రెంచి వారి ప్రాబల్యంలో నున్న ఉత్తర సర్కారులను (గుంటూరు మినహా) 1761లో, తరవాత 1788లో బసాలిత్ జంగ్ మరణానంతరం గుంటూరు సర్కార్‌ను, 1800లో దత్త మండలాలను, 1802లో నెల్లూరు, చిత్తూరు మండలాలను ఆంగ్లేయులు తమ ఆధీనంలోకి తెచ్చుకొన్నారు. 19వ శతాబ్ది ప్రథమ శతాబ్దం నాటికి ఆంధ్రదేశం లోని ఉత్తర సర్కారులు, రాయలసీమ ప్రాంతాలు మద్రాస్ ప్రెసిడెన్సీలో భాగంలో ఆంగ్ల కంపెనీ పాలనలోను, తెలంగాణము నైజం పాలనలోను ఉన్నవి. తెలంగాణా నవాబు బ్రిటీష్ వారి సార్వభౌమాధికారాన్ని అంగీకరించడం వల్ల అక్కడ కూడా బ్రిటీష్ ప్రభుత్వం పరోక్షంగా ఆధిపత్యం వహించగల్గింది.

## మాదిరి ప్రశ్నలు :-

1. బ్రిటీష్ తూర్పు ఇండియా వర్తక సంఘం ఉత్తర సర్కారులను, దత్త మండలాలను సంపాదించిన విధానమును వివరింపుము.
2. విల్లస్లీ సహాయక సంధి విధానం హైదరాబాద్ నైజాంపై ఎటువంటి ప్రభావం చూపింది.
3. ఆంధ్రలో బ్రిఒటీష్ తూర్పు ఇండియా కంపెనీ పరిపాలనకు దారి తీసిన పరిస్థితులను వివరింపుము.
4. ఆంధ్రదేశంలో ఆంగ్ల అధికార స్థాపనలో గల వివిధ ఘట్టాలను వివరించండి.

## చదువదగిన గ్రంథాలుః


| | | |
|---|---|---|
| 1) K.A.N. Sastry | - | A History of South India |
| 2) K. Satyanarayana | - | A Study of the History and Culture of Andhras |
| 3) P.R. Rao | - | History of Modern Andhra |
| 4) Iswari Prasad | - | India in the Eighteenth Century |
| 5) P.E. Roberty | - | History of British India |
| 6) Ramsay Muir | - | Making of British India |
| 7) V.B. Kulkarni | - | British Dominion in India and After |


**Dr. V.K. MOHAN**

పాఠం - 5

# కంపెనీ పాలనలో ఆంధ్రదేశం

## 5.0 లక్ష్యం :

ఆంధ్రదేశంలో కంపెనీ పాలనకు వ&యతిరేకంగా జరిగిన తిరుగుబాట్లు, కంపెనీ పాలనలో 18 వ శతాబ్ది నాటి ఆంధ్రదేశ పరిస్థితులను వివరించడమే ఈ పాఠం లక్ష్యం.

## విషయక్రమం :

5.1 పరిచయం

5.2 కంపెనీ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాట్లు

5.3 తిరుగుబాట్లకు కారణాలు

5.4 తిరుగుబాట్లు

5.4.1 సర్కారు జిల్లాలలో తిరుగుబాట్లు

5.4.2 రాయలసీమలో తిరుబాట్లు

5.4.3 ముగింపు

5.5 కంపెనీ పాలనలో ఆంధ్రదేశ పరిస్థితులు

5.5.1 పరిపాలనా విధానం

5.5.2 సైనిక యంత్రాంగం

5.5.3 భూమి శిస్తు విధానం

5.5.4 న్యాయపాలన

5.5.5 సాంఘిక స్థితి

5.5.6 ఆర్థిక పరిస్థితులు

5.5.7 పరిశ్రమలు

5.5.8 మత పరిస్థితులు

5.5.9 విద్యా, సాహిత్యాలు

5.5.10 చిత్రకళ, సంగీతం

5.5.11 సారాంశము

## 5.1 పరిచయం :

ఔరంగజేబ్ మరణం తరవాతాసఫ్‌జా నిజాం ఉల్‌ముల్క్ తెలుగు భాషా ప్రాంతాలను ఏకం చేసి రాజకీయ సుస్థిరతను కలిగించాడు. ఇతడు 1724లో హైదరాబాద్‌లో స్వతంత్రించి ఆసఫ్‌జాహీ పాలనను ప్రారంభించాడు. ఇతని సమర్ధ పాలనలో ఫ్రెంచి వారికి, ఆంగ్లేయులకు ఆంధ్రదేశ వ్యవహారాలలో జోక్యం కలిగించుకొనుటకు అవకాశం దొరకలేదు. 1748లో నిజాం ఉల్ ముల్క్ మరణం తరవాత నైజాం పదవి కొరకు ముజఫర్, నాసర్ జంగ్‌ల మధ్య జరిగిన వారసత్వ యుద్ధంలో ఫ్రెంచివారు, ఆంగ్లేయులు జోక్యం కలి&పంచుకొన్నారు. ఈ ఘర్షణలో చివరకు ఆంగ్లేయులు విజయం సాధించి ఫ్రెంచి వారి ప్రాబల్యంలో నున్న ఉత్తర సర్కారులకు (గుంటూరు జిల్లా మినహా) 1761లో సంపాదించారు. తరవాత 1788లో గుంటూరు సర్కారును, 1800లో కడప, కర్నూల్, అనంతపురం, బళ్ళారి జిల్లాలను, 1802లో నెల్లూరు, చిత్తూరు జిల్లాలను ఆంగ్లేయులు వశం చేసుకొన్నారు. ఈ విధంగా 19వ శతాబ్దం ప్రారంభం నాటికి తెలుగు మాట్లాడు ప్రజలు రెండు భిన్నమైన ప్రభుత్వాల మధ్య విభజింపబడినారు. శ్రీకాకుళం మొదలు నెల్లూరు వరకు గల సర్కార్ జిల్లాలు మరియు రాయలసీమ జిల్లాలు మద్రాస్ నందలి ఆంగ్ల కంపెనీ పాలనలోను, తెలంగాణ ప్రాంతం నైజాం పాలనలో ఉండెను.

## 5.2 కంపెనీ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాట్లు :

1802 నాటికి ఆంగ్ల కంపెనీ ఆంధ్రదేశంపై రాజకీయాధికారాన్ని సంపాదించింది. అయితే వారి రాజకీయాధికారాన్ని స్థానిక ప్రభువులు పూర్తిగా అంగీకరించలేదు. తాము సంపాదించిన రాజ్యంలోతమ అధికారాన్ని పటిష్టపరచుకొనేందుకు ఆంగ్లేయులకు మరో అర్ధ శతాబ్దం పట్టింది. తీర ప్రాంతంలోను, రాయలసీమ ప్రాంతంలోను ఆంగ్లేయులు అనేక తిరుగుబాట్లను ఎదుర్కోవలసి వచి&చంది. ఈ తిరుగుబాట్లు అంత తీవ్రమైనవి కాకపోయినా కంపెనీ అధికారులను కలవరపరచినాయి.

### 5.2.3 తిరుగుబాట్లకు కారణాలు :-

ఆంగ్ల కంపెనీ పాలన సుస్థిరం కావడానిక ముందు సర్కార్, రాయలసీమ జిల్లాలలో ఆంగ్ల పాలనకు వ&యతిరేకంగా జరిగిన తిరుగుబాట్లకు కొన్ని ముఖ్య కారణాలున్నాయి. అవిః (1) ఉత్తర సర్కారులు, రాయలసీమ ప్రాంతాలను వశం చేసుకొన్న ఆంగ్ల కంపెనీ లచట తన పరిపాలనను ప్రవేశ పెట్టడానికి ప్రయత్నించింది. కంపెనీ అధికారులు దురుసుగా ప్రవర్తించేవారు. కంపెనీ అధికారుల అధికారాన్ని స్థానిక జమిందారులు, ప్రభువులు నిరసించారు. ఈ నిరసన తీవ్ర రూపం దాల్చి అనేక తిరుగుబాట్లకు దారి తీసింది. (2) ఆంగ్ల కంపెనీ పాలనా పద్ధతి విదేశీయమైంది. కంపెనీ అధికారులు వర్తక వ్యాపారాలలో సిద్ధహస్తులేగాని పాలనలోఅంత నేర్పరులు కారు. అందువల్ల పాలనలో అనేక అవకతవకలు జరిగినాయి. (3) ఔరంగజేబ్‌మరణం తరవాత భారతదేశంలో బలమైన కేంద్రప్రభుత్వం లేనందువల్ల అనేక మంది స్వతంత్ర నాయకులు ఆవిర్భవించినారు.ఈ నాయకులను సర్కార్ జిల్లాలలో జమిందారులుగా, రాయలసీమలో పాలెగారులుగా, మన్నెదొరలుగా వ్యవహరించేవారు. వీరికి ప్రత్యేకమైన దుర్గాలు, సైన్య బలగాలుండేవి. మొగల్ సామ్రాజ్య పతనం, దక్కన్‌లో నిజాం ఉల్ ముల్క్ మరణంతో వారు బలపడి సర్వస్వతంత్రులుగా వ్యవహరించినారు. ఇటువంటి స్థితిలో కంపెనీ అధికారుల పాలన వారికి కంటిగింపుగా తయారయింది. వారు ఆంగ్ల పాలనను ఆగ్రహావేశాలతో ఈసడించు కొన్నారు. ఆంగ్ల కంపెనీ తన పాలనను సమర్ధవంతంగా కొనసాగించవలెనన్నా లేదా తమ అధికారాన్ని పటిష్టం చేసుకొవాలన్నా ఈ స్థానిక ప్రభువులతో సంఘర్షన తప్పనిసరి. (4) జమిందారులు ఆంగ్ల కంపెనీకి చెల్లించవలసిన డబ్బును 'పేష్ కుష్' అని అంటారు. ఈ 'పేష్ కుష్' మొత్తాన్ని కంపెనీ పెంచడం జమిందారులకు ఆగ్రహా కారణమైంది. (5) అంతేగాక కంపెనీ అధికారుల శిస్తు వసూలు పద్ధతులు కూడా కఠినమైనవి. (6) దీనికి తోడు కంపెనీ అధికారులు తరచు

జమిందారుల వారసత్వపు విషయాలలో అనవసర జోక్యం చేసుకొనేవారు.

## 5.4 తిరుగుబాట్లు :-

పైన వివరించిన కారణాల వల్ల 1768-1838 మధ్య కాలంలో సర్కారులలో, 1800-1805 మధ్య కాలంలోల రాయలసీమలో కొన్ని తిరుగుబాట్లు జరిగినాయి. ఆంగ్ల కంపెనీ ఈ తిరుగుబాట్ల నన్నింటినీ అణచివేసి 19వ శతాబ్దపు ప్రథమ భాగంలో ఆంధ్రదేశంలో తమ అధికారాన్ని సుస్థిరం చేసుకొని శాంతి భద్రతలను నెలకొల్పింది.

### 5.4.1 సర్కారు జిల్లాలలో తిరుగుబాట్లు :-

సర్కారు ప్రాంతంలో పెద్ద జమిందారయిన విజయనగరం ప్రభువు తిరుగుబాటు అన్నింటిలో ముఖ్యమైనవి. ఈ తిరుగుబాటు కంపెనీ అధికారులను తీవ్ర ఆందోళనకు గురి చేసింది.

### గంజాం సర్కారులో తిరుగుబాట్లు :-

గంజాం సర్కారులో 1768 నాటికి సుమారు 20 మంది జమిందారులు ఉండేవారు. వారి ఆధీనంలో 35 కోటలు, 30 వేల సైన్యం ఉండేవి. కొండలతో, గుట్టలతో నిండిన ఈ ప్రాంతం స్థానిక ప్రభువులకు సహజ రక్షణ కల్పించింది. ఈ ప్రాంతాలలో పెద&ద ఎత్తున సైన్యాలు ప్రవేశించడం చాలా కష్టము. అందువల్ల గంజాం జమిందారులు ఎటువంటి భయం లేకుండా కంపెనీ పాలనను ఎదిరించినారు.

పర్లాకిమిడి, మొహిరి, గుంసూరు, ప్రతాపగిరి జమిందారులు అనేక పర్యాయములు తిరుగుబాటు చేశారు. వీరిలో కొందరికి కొండలకు ఎగువగా నున్న మన్య ప్రాంతంలో కోటలు ఏండేవి. ఈ ప్రాంతానికి వెళ్ళటానికి బ్రిటీష్ సైన్యం వెనుదీసేది. అందువల్ల ఓడిపోయిన జమిందారులు మన్నె ప్రాంతంలోని కోటలలో తలదాచుకొని తిరుగుబాటును కొనసాగించేవారు.

### విజయనగరం తిరుగుబాటు - పద్మనాభ యుద్ధం :-

విశిఖపట్టణం మండలంలో విజయనగరం జమిందారుల వల్ల ఆంగ్లేయులకు కొన్ని సమస్యలు ఎదురైనవి. విజయనగరం జమిందారు ఐన ఆనంద గజపతి ఆంగ్లేయుతో కలసి ఫ్రెంచి వారిని విశాఖపట్నం, రాజమండ్రి, మచిలీపట్నం నుంచి పారద్రోలినాడు. ఆనంద జగపతి తరవాత జమిందారయిన విజయ రామరాజు బాడైనందువల్ల అతని పినతల్లి కుమారుడు సీతారామరాజు దివాన్ఆ వ్యవహరించినాడు. సీతారామరాజు దుర్మార్గుడు, అల్ప బుద్ధి. ఇతడు అధికారాన్ని తన స్వార్థం కోసం వినియోగించుకొన్నాడు. ఇతనిని ప్రజలు అసహ్యించుకొన్నారు. విజయ రామరాజు ముక్త వయస్కుడు కాగానే సీతారామరాజును దివాన్ పదవి నుంచి తొలగించాడు. ఆగ్రహం చెందిన సీతారామరాజు మద్రాస్ వెళ్ళి అక్కడ ఆంగ్ల గవర్నర్‌కు అంచమిచ్చి, కౌన్సిల్ సభ్యులను ప్రలోభ పెట్టి తిరిగి దివాన్ పదవిని సంపాదించాడు.

1759-1768 మధ్య కాలంలో ఏర్పడిన అరాచక పరిస్థితులను ఆధారంగా చేసుకొని విజయనగరం జమిందార్ గంజాం, విశాఖపట్నం మండలాలోని అనేక మంది జమిందారులను ఓడించి వారిని కారాగారంలో బంధించి వారా జమీలను ఆక్రమించి నిరంకుశంగా పాలించ సాగాడు. 1768 తరవాత ఆంగ్లేయులకు విజయనగరం జమిందారును కాదని పరిపాలించడం కష్టమైంది.

విజయనగరం జమిందార్ చెల్లించవలసిన 'పేష్ కుష్' పెంచడానికి అని సైనిక బలాన్ని తగ్గించటానికి, అతని నుండి 8 1/2లక్షల పేష్కుష్ బకాయిలను వసూలు చేయడానికి కంపెనీ ప్రయత్నించింది. తాను కంపెనీకి రుణపడలేదని విజయనగరం జామిందారు రుజువు చేసినప్పటికీ కంపెనీ లెక్క చేయక 1793 ఆగష్టు 25 విజయనగరం ఆక్రమించింది. విజయ రామరాజు పట్ల ప్రగాఢమైన అభిమానం గల రైతులు కంపెనీ చర్యలను నిరసించి భూమిశిస్తు చెల్లించడానికి నిరాకరించారు. అందువల్ల కంపెనీ అధికారులు విజయనగరంలో ఉన్న విజయరామరాజును నెలకు 1200 రూపాయల పిఛనుతో మచిలీపట్నానికి వెళ్లవలసిందిగా ఆదేశించారు. ఈ ఆదేశాన్ని లెక్క చేయక విజయరామరాజు విజయనగరం, భీముని పట్టణం మధ్యనున్న పద్మనాభ గ్రామానికి చేరాడు. ఆంగ్ల సేనలు విజయరామరాజును ముట్టడించి పద్మనాభ గ్రామ సమీపంలో 1794 జులై 10న జరిగిన యుద్ధంలో అతనిని ఓడించి వధించాయి.

పద్మనాభ యుద్ధంలో విజయరామరాజు ప్రాణాలను కోల్పోయిన తరవాత అతని కుమారుడైన నారాయణ బాబు విశాఖపట్నం మండలంలోని మక్కు అనే కొండ ప్రాంతంలో తలదాచుకొన్నాడు. విశ్వాస పాత్రులైన కొండదొరలు, సర్దారులు అతనికి అండగా నిల్చారు. చివరికి అతడు ఆంగ్లేయులకు 5 లక్షల పేష్కుష్ బకాయిని చెల్లించడానికి అంగీకరించాడు. 1802లో ప్రవేశపెట్టబడిన శాశ్వత శిస్తు నిర్ణయ విధానం వల్ల విజయనగర జమిందారు చెల్లించవలసిన పేష్కుష్ 6 లక్షలుగా నిర్ణయించబడింది. ఈ విధంగా విజయనగరం జమిందారులో ఆంగ్ల కంపెనీకి రాజీ కుదిరింది.

ఆంగ్ల కంపెనీ విజయనగరాన్ని ఆక్రమించిన తరవాత విజయనగరం కారాగారంలో బంధింపబడిన జమిందారులకు బంధవిముక్తి కలిగించారు. వారి జమీనులను వారి ఆధీనం చేసి వారిలో ప్రత్యేకంగా పేష్కుష్ విషయంలోబొడంబడికలు చేసుకొన్నారు. 1802లో వారి జమీనులకు శాశ్వత శిస్తు నిర్ణయ విధానం అమలు జరుపబడింది.

ఆంగ్ల కంపెనీ వారు శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతిని ప్రవేశపెట్టిన తరవాత కూడా జమిందారులు తిరుగుబాటు చేయటం మానలేదు. పేష్కుష్ భారం ఎక్కువ కావటం, దాయాదుల వివాదాలు, దోపిడీ దొంగల వల్ల గంజాం, విశాఖపట్నం మండలాలలో అరాచక పరిస్థితులు తొలగిపోలేదు. పిరస్థితులను అదుపులో ఉంచటానికి మద్రాస్ ప్రభుత్వం జార్జి రసెల్ను స్పెషల్ కమీషనర్గా పంపింది. రసెల్ తెలివితేటలతో వ్యవహరించి తిరుగుబాటు చేసిన జమిందారులను తొలగించి సుస్థిర పాలనను ప్రవేశ పెట్టినాడు. కీలక ప్రాంతాలను ఆధీనం చేసుకొన్నాడు. శాంతి భద్రతలు మెరుగైనాయి. కంపెనీ పాలన సుస్థిరమయింది.

## విశాఖ మండలంలో తిరుగుబాటు :-

విశాఖ మండలంలోని గులుకొండ ప్రాంతపు గిరిజనులు 1845-1848 సంవత్సరాల మధ్య కాలంలో తిరుగుబాటు చేసి ప్రభుత్వాన్ని ముప్పతిప్పలు పెట్టారు. ప్రభుత్వం తీసుకొన్న కఠిన చర్యల వల్ల వారు చివరకు లొంగిపోయినారు.

## గోదావరి మండలంలో తిరుగుబాటు :-

గోదావరి మండలంలో పిఠాపురం, పెద్దాపురం, పోలవరం, మొగలితుర్రు జమిందారుల తిరుగుబాటు చేసినారు. వారి తిరుగుబాట్లు అంత ప్రమాద కరమైనవి కావు. అవి సులభంగానే అణచి వేయబడినాయి.

## కృష్ణా మండలంలో తిరుగుబాటు :-

కృష్ణా మండలంలో ఒంగోలు, నిజాంపట్నం జమిందారులు కంపెనీ పాలనను ఎదిరించినారు. బందిపోటుల ప్రమాదం కూడా ఏర్పడింది. కాని కంపెనీ అధికారులు కఠిన చర్యలు తీసుకొని అనతికాలంలోనే తిరుగుబాట్లను అణచివేసినారు.

నెల్లూరు, చిత్తూరు మండలాలలో చెప్పుకోదగిన జమిందార్ల తిరుగుబాట్లు జరగలేదు.

## 5.1.2 రాయలసీమలో తిరుగుబాట్లు :-

దత్త మండలాలలో ఆంగ్ల కంపెనీ అధికారాన్ని స్థానిక 'పాలెగారు' లు అంగీకరించలేదు. కంపెనీ పాలన తమ అధికారాలకు, పదవులకు గొడ్డలి పెట్టని పాలెగారులు భావించినారు. వారికి స్వతంత్ర దుర్గాలు, సైన్యాలు ఉన్నాయి. 1800లో ఆంగ్లేయుల వశమైన రాయలసీమ ప్రాంతంలో దాదాపు 80 మంది పాలెగారులున్నారు. వీరు కంపెనీ పాలనను ఎదిరించడానికి సంసిద్ధులైనారు. కాని ఆ తరుణంలో రాయలసీమ ప్రాంతానికి సర్‌థామస్ మన్రో ప్రధాన కలెక్టర్‌గా నియమితుడైనాడు. ఇతడు విజ్ఞుడు, సమర్థుడు. కంపెనీ పాలనను గుర్తించి వెంటనే 'పేష్ కుష్' చెల్లించవలసిందిగా అతడు పాలెగార్లను ఆదేశించినాడు. ఎదురు తిరిగిన పాలెగార్లను నిర్దాక్షిణ&యంగా శిక్షించినాడు. వారి కోటలు ఆక్రమించుకొని, వారి సైనిక పాటవాన్ని ధ్వంసం చేసినాడు. ఈ అణచివేత కార్యక్రమం రెండేళ్ళపాటు నిర్విరామంగా జరిగింది. చివరకు పాలెగార్లు కంపెనీ అధికారానికి లోబడినారు.

## నరసింహారెడ్డి తిరుగుబాటు :-

ఆంగ్ల కంపెనీ వారు రాయలసీమలో ఎదుర్కొన్న తిరుగుబాటులలో కర్నూలు పాలెగారైన నరసింహారెడ్డి తిరుగుబాటు పేర్కొనదగినది. ఇతడు 1846లో కంపెనీపై తిరుగుబాటు చేసి కోయిలకుంట్లలోఇన బ్రిటీష్‌వారి ఖజానాను కొల్లగొట్టినాడు. అక్కడి నుంచి కంభం ముట్టడికై బయలుదేరినాడు. దారిలో ముండ్లపాడు వద్ద ఆంగ్లేయ సైనికాధికారి నోల్ట్ నరసింహారెడ్డని ఎదుర్కొని ఓడించినాడు. నరసింహారెడ్డి నిజాం సంస్థానంలోనికి పారిపోయాడు. కొన్ని రోజుల తరవాత అతడు అకస్మాత్తుగా కర్నూలులో ప్రవేశించి తిరిగి అధికార స్థాపనకై ప్రయత్నించినాడు. కంపెనీ సైన్యాలు కర్నూలును ముట్టడించి నరసింహారెడ్డని నిర్బంధించినాయి. కోయిలకుంట్ల వద్ద నరసింహారెడ్డి బహిరంగంగా ఉరితీయబడినాడు. ఇది తదితర పాలెగార్లకు హెచ్చరికగా ఉండగలదని కంపెనీ భావించింది.

ఆదోని ప్రాంతంలో అంతప్ప ఆంగ్లేయులపై తిరుగుబాటుకు విఫల ప్రయత్నం చేసినాడు. 1808లో మన్రో ఉద్యోగం నుండి విరమించే నాటికి రాయలసీమలో పాలెగార్ల ప్రమాదం తొలగి ఆంగ్లేయుల అధికారం స్థిరపడింది. థామస్ మన్రో రైతుల పట్ల ఎంతో ఉదారంగా ప్రవర్తించాడు. రైత్వారీ విధానం ప్రవేశపెట్టి తరతరాల నుండి పాలెగారుల దోపిడీకి గురై అనేక ఇక్కట్లు పాలైన రైతులను అతడు ఆదుకొన్నాడు.

## 5.4.3 ముగింపు :-

ఈ విధంగా ఆంగ్ల కంపెనీ సర్కారు, రాయలసీమ ప్రాంతాలలోని తిరుగుబాట్లనన్నిటినీ అణచివేసి 19వ శతాబ్దపు ప్రథమ భాగంలో ఆంధ్రదేశంపై తమ అధికారాన్ని సుస్థిరం చేసుకొన్నది. శాంతిభద్రతలను నెలకొల్పింది. 1857లో సిపాయిల తిరుగుబాటు జరిగేవరకు ఆంధ్రదేశం కంపెనీ పాలనలో ఉన్నది. తరవాత బ్రిటీష్ రాణి ప్రత్యక్ష పాలనలోకి వెళ్లింది.

## 5.5 కంపెనీ పాలనలో ఆంధ్రదేశ పరిస్థితులు :-

ఐరోపా వారి రాకతో ఆంధ్రదేశ చరిత్ర ఒక నూతన మలుపు తిరిగినది. ఐరోపా వారి రాక ముందు భారతదేశ చరిత్రలో అనేక మార్లు విదేశీయులైన పారశీకులు, గ్రీకులు, సిధియన్లు, పార్థియన్లు, కుషాణులు, హూణులు, అరబ్బులు, టర్కీలు భారతదేశంపై దండయాత్ర చేసి అనేక ప్రాంతాలను ఆక్రమించి పాలించినారు. భిన్న మతాలకు, భిన్న సాంప్రదాయాలకు చెందిన ఈ విదేశాయులు భారతదేశంపై దండయాత్ర చేసి రాజ్యాన్ని సముపార్జించుకొనిన పిమ్మట వీరు క్రమక్రమంగా భారతీయ సంస్కృతిని అలవరచుకొని భారతీయులైరి. అందువల్ల ఐరోపా వారికి పూర్వం భారతదేశంలో పలుప్రాంతాలను పాలించిన విదేశీయుల పాలనలో భారతీయ సమాజము యొక్క మౌలిక స్వరూపము మారలేదు. కాని వ్యాపార నిమిత్తమై భారతదేశానికి వచ్చి కాలక్రమముగా స్థానిక రాజకీయాలలో జోక్యం కల్పించుకొని 1761లో ఉత్తర సర్కారులను, 1788లో గుంటూరు సర్కారును, 1800లో ఉత్త మండలాలను, 1802లో నెల్లూరు, చిత్తూరు, జిల్లాలను తమ ఏలుబడిలోనికి తెచ్చుకొన్న ఆంగ్లపాలన పూర్తి విరుద్ధమైనది. ఎందువల్ల నంటే భారతదేశంలో మొదటి రాజ్యమును సంపాదించిన ఆంగ్ల కంపెనీ దృష్టి లాబార్జనమే గాని ప్రజల సంక్షేమము కాదు. అంతేగాక వీరు భారతదేశంలో రాజ్యము సంపాదించినను అంతకు ముందు భారతదేశాన్ని పాలించిన విదేశీయుల వలే వీరు భారతదేశాన్ని మాతృదేశంగా పరిగణించలేదు. ఆంగ్లేయులు తమ ప్రయోజనాలకు ఉపయోగపడు ఒక సాధనముగా మాత్రమే భారతదేశాన్ని పరిగణించారు. దీనివలన తరతరాలుగా ఎన్ని రాజవంశాలు పరిపాలించినను చెక్కు చెదరని భారత సమాజ మైలిక రూపం కంపెనీ పాలనలో పూర్తి ఛిన్నా భిన్నమై 18వ శతాబ్దిలో ఆంధ్రదేశం ఒక నూతన పరిణామ దశను సంతరించుకొనెను.

### 5.5.1 పరిపాలనా విధానము :-

1802 నాటికి తెలంగాణా తప్ప తక్కిన ఆంధ్రదేశమంతా ఆంగ్ల కంపెనీ పాలనలోకి వచ్చింది. ఉత్తర సర్కారులు, దత్త మండలాలు స్వాధీనం చేసుకొన్న ఆంగ్ల కంపెనీ పాలనా పరమైన అనేక మార్పులు చేసింది. ఫలితంగా ఆంధ్రదేశ పరిస్థితులలో గణనీయమైన మార్పులు జరిగినాయి.

ఉత్తర సర్కారులను సంపాదించక మునుపు ఆంగ్ల కంపెనీ మచిలీపట్నం, విశాఖపట్నాలలో ఫ్యాక్టరీలను స్థాపించింది. ఈ ఫ్యాక్టరీలను, గోదాములను చూసేందుకు అధికారుల కార్యకలాపాలను పర్యవేక్షించడానికి 'బోర్డు ఆఫ్ రెవెన్యూ' ఏర్పడింది. కాని స్థానిక సమస్యల మెడల ప్రజల జీవన విధానము యెడల సక్రమమైన అవగాహనలేని ఆంగ్లేయుల ఆధ్వర&యంలో గల 'బోర్డు ఆఫ్ రెవెన్యూ' సక్రమముగా వ్యవహరించలేకపోయింది. దీని ఫలితంగా 1794లో కంపెనీ ప్రభుత్వం 'బోర్డు ఆఫ్ రెబెన్యూ' ను రద్దు చేసింది.

కంపెనీ అధికారం 19వ శతాబ్దం మొదటి బాగంలో బలపడింది. కంపెనీవారు పరిపాలనా యంత్రాంగాన్ని పునర్ వ్యవస్థీకరించినారు. ఆంధ్రదేశమంతా జిల్లాలుగా విభజన అయింది. ప్రతి జిల్లాకు కలెక్టర్ ముఖ్య అధికారిగా నియమితుడైనాడు. సర్కార్ ప్రాంతం గంజాం, విశాఖపట్నం, గోదావరి, కృష్ణా, నెల్లూరు అను ఐదు జిల్లాలుగా విభజితమయింది. దత్త మండలాలన్నీ ఒకే జిల్లాగా అనంతపురం కేంద్రంగా నిర్ణయమయింది. 1800లో థామస్ మన్రో దత్త మండలాల ప్రధాన కలెక్టరుగా నియమితుడైనాడు. అతనికి పరిపాలనలో సహాయపడడానికి హర్పనహల్లి, ఆదోని, కడప, కంభంలలో సబ్ కలెక్టర్లు నియమితులైనారు. 1808లో దత్త మండలాలు బళ్ళారి, కడప జిల్లాలుగా పునర్వ్యవస్థీకృతమైనాయి. కర్నూల్, అనంతపురం జిల్లాలు తరవాత ఏర్పడినాయి. 1911లో చిత్తూరు జిల్లా ఏర్పడింది.

కలెక్టర్ ప్రతి జిల్లాకు ప్రధానాధికారిగా వ్యవహరించేవాడు. ఇతడు జిల్లా పాలనా యంత్రాంగానికి ఇరుసు వంటివాడు. ఇతడు అనేక అధికారాలు చెలాయించినా, భూమి శిస్తు వసూలు ప్రథమ కర్తవ్యం, విధి. అందువల్లనే అతనిని కలెక్టర్ అనేవారు. కలెక్టర్లలలో, ఉన్నతోద్యోగులలో అత్యధికులకు తెలుగు భాషరాదు. వారు 'దుబాసీ' లపై ఆధారపడి పాలనా యంత్రాంగాన్ని నడిపే వారు. వారికి సామాన్య ప్రజల జీవనస్థితి గురించి సరైన అవగాహన లేదు. శాంతిభద్రతల పరిరక్షణ కూడా కలెక్టర్ విధే. జిల్లా న్యాయాధికారిగా కూడా ఇతడు వ్యవహరించేవాడు. ఈ న్యాయాధికారాలు 1816లో రద్దు అయి, న్యాయ నిర్వహణకు ప్రత్యేక అధికారులు నియమితులైనారు.

కంపెనీ పాలనా కాలంలో ఆంగ్ల అధికారులుగా వ్యవహరించిన వారిలో స్థానిక ప్రజల సాంప్రదాయాల యెడల అవగాహన సంపాదించి, తెలుగు వారి అభిమానమును పొందిన వారిలో రాయలసీమ కలెక్టర్ సర్‌థామస్ మన్రో, సి.పి. బ్రౌన్ దొరలు ముఖ్యులు. మిగిలిన అధికారులంతా జాత్యహంకారమును ప్రదర్శించి స్థానికుల ప్రేమాభిమానాలను పొందలేకపోయినారు.

అలజడులు, తిరుగుబాట్లు జరిగిన సందర్భాలలో ఆయా ప్రాంతాలలో శాంతిభద్రతలను పునరుద్దరించడానికి ప్రత్యేక కమీషనర్లు నియమింపబడేవారు. వీరికి కలెక్టర్ల కంటే విశేషాధికారాలు ఉండేవి. ఉత్తర సర్కారలోని కొండ ప్రాంతాలలో ఏర్పడిన అసాధారణ పరిస్థితులను చక్కదిద్దడానికి జార్జి రసెల్ స్పెషల్ కమీషనర్‌గా నియమింపబడ్డాడు. తరువాత కాలంలో కూడా ఏజన్సీ ప్రాంతాలకు పాలకులుగా నియమింపబడిన కలెక్టర్లకుప్రత్యేకాధికారాలు ఇవ్వబడినవి.

## 5.5.2 సైనిక యంత్రాంగము :-

వ్యాపారం కోసం వచ్చిన ఆంగ్ల కంపెనీకి 18వశతాబ్ది చివరి నాటికి రాజ్యాధికారం లభించింది. దీనికి అనుగుణంగానే కంపెనీ వారి గిడ్డంగుల చుట్టూ బలిష్టమైన కోటలు నిర్మించబడినవి. అందులోనే వారి కార్యాలయాలు, సిబ్బంది నివాస గృహాలు ఏర్పాటు చేయబడినవి. తూర్పు తీరంలో మద్రాస్, మచిలీపట్నం, కలకత్తాలలోను, పశ్చిమతీరంలో సూరత్, బొంబాయిలలోను వారు నిర్మించుకొన్న కోటలు ప్రారంభ కాలంలో వారి వర్తక వాణిజ్యాలకు, తరవాత కాలంలో వారి రాజకీయ కార్యకలాపాలకు కేంద్రాలుగా మారినవి. కంపెనీ వారు భారతీయులకు ఆధునిక పద్ధతులలో సైనిక శిక్షణ ఇచ్చి సిపాయిలుగా సైన్యంలో చేర్చుకొన్నారు. ఈ శిక్షణ వల్ల, కంపెనీ సైన్యంలోని భారతీయ సైనికులు కంటే యుద్ధ విద్యలో నైపుణ్యం సంపాదించారు. అంతేగాక బ్రిటీష్ వారు సిపాయిలకు సకాలంలో జీతభత్యాలకు చెల్లించి వారిని సంతృప్తి పరిచారు. తుపాకులు, ఫిరంగులు వంటి ఆధునిక యుద్ధం సామాగ్రిని సమకూర్చుకొని స్వదేశీ రాజుల సైన్యల కంటే తమ సైన్యాన్ని పటిష్టవంతమైనదిగా, సమర్ధవంతమైనదిగా రూపొందిచుకొన్నారు.

ఆంగ్ల కంపెనీ అనుసరించిన సైన్య సహకార పద్ధతి గణనీయమైన ఫలితాలను ఇచ్చింది. ఈ పద్ధతి వల్ల తాము స్వయంగా ధనం ఖర్చుపెట్టకుండా ఎక్కువ సైన్యానికి ఆధిపత్యం వహించే అవకాశం కంపెనీ వారికి లభించింది.

## 5.5.3 భూమి శిస్తు విధానము :-

కోస్తా ఆంధ్రా ప్రాంతము దక్షిణ భారతదేశపు ధాన్యాగారముగా ప్రసిద్ధి చెందినది. కృష్ణా, గోదావరి, వాటి ఉపనదులలో ఈ ప్రాంతము సారవంతమైన నేలలను కలిగియుండి వ్యవసాయం ప్రధాన వృత్తిగా ఉండెను, అటువంటి కోస్తా ప్రాంతం కంపెనీ వశమైన పిమ్మట భూమి శిస్తు వసూలులో గొప్ప మార్పులు సంభవించెను. భారతదేశములో అనేక ప్రాంతాలలో రాజ్యాధికారము

హస్తగతం చేసుకొన్న ఆంగ్లేయులు అన్ని ప్రాంతాలలో ఒకే విధమైన భూమిశిస్తు విధానమును అమలు పరుపలేదు. స్థానిక సాంప్రదాయములు దీనికి అవరోధముగా నిలిచినవి. నాడు కోస్తా ప్రాంతములో సాగుబడిలో వున్న భూములు హవేళా భూములని, జమిందారీ భూములనీ రెండు రకాలుగా ఉండెను. హవేళా భూములనగా నేరుగా కంపెనీ ప్రభుత్వ ఆధీనంలో గల భూములు. ఇవి చాలా తక్కువ. జమిందారీ భూములు ఎక్కువ. జమిందార్లు సహజంగానే దురాశపరులై రైతుల నుండి ఎక్కువ మొత్తంలో పన్నులను వసూలు చేయుచుండిరి.

ఆంగ్ల కంపెనీ అధికారులు మొదట భూమిశిస్తు వసూలు చేయుటలో అనేక సమస్యలను ఎదర్కోవలసి వచ్చెను. శిస్తులో మధ్యవర్తులకు, దళారులకు ఎక్కువ మొత్తంలో కమీషన్‌లు ఇవ్వవలసి వచ్చెను. ఈ విధానము కంపెనీకి ఎంత మాత్రం లాభసాటిగాలేదు. జమిందారీ భూములు కల ధనవంతులు ఆయా ప్రాంతాలల ఇతర వాణిజ్య పన్నులను కూడా వసూలు చేసి ధనవంతులు కాసాగిరి. చేనేత మగ్గములపై 'మొహతుర్ఫా' అనెడి సుంకమును విధించిరి. ఈ సమస్యలన్నింటి పరిష్కారం కొరకు కంపెనీ ప్రభుత్వం బూమి శిస్తు వసూలు విషయంలో సరియైన, లాభదాయకమైన విధానమును సూచించుటకు 'సర్క్యూట్ కమిటీ'ని నియమించెను. మధ్యవర్తులతో కూడిన వేలము వేయు విధానమును వెంటనే తొలగించవలసిందిగా ఈ కమిటీ సూచించింది.

ఇంతలో బెంగాల్ గవర్నర్ జనరల్‌గా వచ్చిన కారన్‌వాలిస్ బీహార్, బెంగాల్, ఒరిస్సాలలో 'శాశ్వత భూమి శిస్తు నిర్ణయ విధానము' ను ప్రవేశ పెట్టి భూమిశిస్తు వసూలు చేయు హక్కును శాశ్వతముగా కొంత మంది జమిందారులకు ఇచ్చి వేసెను. ఇందులో కంపెనీ ప్రభుత్వమునకు అనేక ప్రయోజనాలు ఉండుట వలన కోస్తా ఆంధ్రాలో ఈ విధానాన్ని 1802లో ప్రవేశపెట్టబడెను. దీనివలన కోస్తా ఆంధ్రలో సాగుబడిలో గల సేద్యపు భూములను వేలం వేసి అత్యధిక మొత్తంలో శిస్తు చెల్లించుటకు సిద్ధపడిన జమిందార్లకు శిస్తు వసూలు చేయు హక్కు వంశపారం పర్యముగా ఇచ్చివేసిరి. శిస్తు ప్రతి సంవత్సరము క్రమము తప్పక చెల్లించునంతవరకు వారు కొనసాగెదరు. కాని అతివృష్టి, అనావృష్టిలలో అనిశ్చితముగా నుండు వ్యవసాయం వలన పలువురు జమిందార్లు క్రమముగా శిస్తు చెల్లించలేక పోయారు. శిసు&త బకాయి పడిన జమిందార్ల ఆస్తులను, భూములను కంపెనీ ప్రభుత్వం జప్తు చేయుటతో అనేక మంది జమిందార్లు కంపెనీ పాలనా కాలంలో దివాళా తీసిరి.

ఉత్తర సర్కారులలో ప్రవేశ పెట్టిన శాశ్వత భూమి శిస్తు నిర్ణాయ విధానంలో జమిందార్లు కంపెనీ ప్రభుత్వానికి చెల్లించవలసిన శిస్తు (పేష్‌కుష్) క్రమబద్ధమైనను, ఈ విధానము రైతుల సంక్షేమమునకు అనుకూలంగా లేదు. ఈ విధానములో రైతుకు ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధము ఉండదు. రైతు జమిందారుకు చెల్లించవలసిన శిస్తు నిర్ణయం కాలేదు. అందువల్ల జమిందారులు రైతుల నుండి ఎక్కువ మొత్తంలోశిస్తు వసూలు చేసేవారు. రైతు సంక్షేమమును కాంక్షించిన రాయలసీమ కలెక్టర్ మన్రో రాయలసీమ జిల్లాలలో శాశ్వత శిస్తు నిర్ణయ విధానమునకు మారుగా రైత్వారీ విధానమును ప్రవేశ పెట్టెను. ఈ విధానములో మధ్యవర్తి ఉండడు. రైతు ప్రభుత్వానికి నేరుగా శిస్తు చెల్లించవలెను. ఈ విధానంలో కూడా రైతుల కష్టాలు పూర్తిగా తొలగలేదు. ప్రభుత్వానికి రైతే నేరుగా చెల్లించు శిస్తు అధికముగా నుండుట వలన, వ్యవసాయ భూమిని సక్రమముగా సర్వే చేయకుండా పన్నును నిర్ణయించుట వలన రాయలసీమ రైతులు సైతము కంపెనీ పాలనలో అనేక ఇక్కట్లకు గురియైరి.

ఈ విధముగా ఆంధ్రలో అత్యధికులకు జీవనాధారమైన వ్యవసాయ రంగము కంపెనీ పాలనలో పూర్తిగా దెబ్బతిన ఆర్థికంగా అనేక దుష్ఫలితాలను, ఆహారా ధాన్యాల కొరతను ఆంధ్రులు అనుభవించవలసి వచ్చెను.

## 5.5.4 న్యాయపాలన :-

సమాజంలో న్యాయము సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండెను. న్యాయశాఖలో అసమర్ధత, అవినీతి ఎక్కువగా ఉండేవి. నాటి న్యాయవ్యవస్థ జమిందార్లు, ఆంగ్లేయుల మద్దతు దారులకు అనుకూలముగా నుండెను. జిల్లాకు సంబంధించిన న్యాయపాలనాధిపతిగా జిల్లా జడ్జి వ్యవహరించేవాడు. జిల్లాల నుండి అప్పీలు చేసుకోవడానికి రాష్ట్ర న్యాయస్థానాలుండేవి. సివిల్ న్యాయ స్థానాన్ని 'సదర్ అదాలత్' అని, క్రిమినల్ న్యాయస్ధానాన్ని 'సదర్ పౌజుదారి అదాలత్' అని వ్యవహరించేవారు. ఈ రెండు రకాల న్యాయస్థానాలు ప్రతి జిల్లాలో ఉన్నను అవి స్థానిక ప్రజల ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలకు భిన్నముగా నుండెడివి. రెవిన్యూ శాఖలో అసమర్ధులైన వారిని సామాన్యంగా న్యాయశాఖకు బదిలీ చేస్తుండేవారు. కారన్‌వాలిస్ రూపొందించిన శిక్షాస్మృతిలో న్యాయము పూర్తిగా సామాన్య మానవులకు అందుబాటులో లేకుండా పోయి న్యాయస్థానాలలో అర్హతలేనివారు పదవులను ఆక్రమించేవారు. అందుచేత న్యాయశాఖ నిష్ప్రయోజనమై యుండెను.

## 5.5.5 సాంఘిక స్థితి :-

18వ శతాబ్దంలో ఆంధ్రుల సాంఘిక జీవితంలో స్తబ్దత ఏర్పడింది. గత విలువలను పట్టుకొని ప్రాకులాడటమే ఇందుకు కారణం అయితే తరువాత కాలంలో మార్పు ప్రారంభమైంది. సమాజంలో అసమానత, దురాచారాలు, నిరక్షరాస్యత, వర్ణవివక్షత, మత దురాచారములు యధావిధిగానే కొనసాగినవి. మొదటి స్థానిక పాలకులను ఓడించి ఆంగ్లేయులు రాజ్యాలను కబళించుచున్నను, సామాన్య ప్రజానీకము వ్యతిరేకించలేదు. దీనికి కారణము బలహీనులు, దుర్బలులు అయిన స్థానిక ప్రజల సంక్షేమమును విస్మరించి నిరంతరము అనవసర యుద్ధాలలో మునిగి ఉండేవారు. అత్యంత సమర్ధవంతులు, మేధావంతులైన ఆంగ్లేయుల పాలనలో తమ జీవనవిధానము మరింత మెరుగు పడునని వీరు ఆశించిరి. కాని వీరి ఆశలు అడియాసలై కంపెనీ ప్రభుత్వం పూర్తిగా వ్యాపార ధోరణితో ప్రజల స్థితిగతులను అధోగతి పాలు చేసినది. మరోవైపు జమిందారులు సంపదలతో తులతూగేవారు. వారికి సైనిక బలం కూడా ఉండేది. ఈ సైనికులకు జీతాలు రొక&కంగా కాని లేదా వారి సేవలకు అనుగుణంగా భూములు ఇవ్వడం గాని జరిగేది. కంపెనీ పరిపాలనలో జమిందారులు బాగా దెబ్బతిన్నారు. భూమి శిస్తు అధికారాన్ని కంపెనీ సంపాదించి, ఆ అధికారాన్ని జమిందారులకు బదలాయించింది. వారు కంపెనీకి పేష్‌కుష్ చెల్లించవలసి వచ్చింది. ఈ మొత్తాఉ అధికంగా ఉండేవి. ఆ కారణంగా వారు పేష్‌కుష్ చెల్లించలేక భూములను వదులుకొనే పరిస్థితి ఏర్పడింది.

కంపెనీ పరిపాలన వల్ల హిందూ సంప్రదాయబద్ధమైన వర్ణ వ్యవస్థలో అనేక మార్పులు జరిగినాయి. క్రైస్తవ మిషనరీల ప్రచారం, పాశ్చాత్య విద్యా విధానం కుల వ్యవస్థను దెబ్బ తీసినాయి. కంపెనీ పాలనలో ఉద్యోగాలు కుల వ్యవస్థ ప్రాతిపదికపైన గాక అర్హతపై ఇవ్వడం జరిగేది. కులవ్యవస్థ ఖండించబడింది. ముఖ&యంగా తక్కువ కులాల వారిలో వ్యక్తిత్వం, స్వేచ్ఛ, సమానత్వ భావాలు ప్రేరేపించబడినాయి. బెంటింక్ సతీసహగమనం వంటి దురాచారాలను రద్దు చేసినాడు. రవాణా, వార్తా సౌకర్యాలు వచ్చుట వలన ప్రజలందరు దగ్గరై వారిలో గొప్ప జాతీయతా భావము చిగురించుటకు కంపెనీ పాలన చాలా వరకు దోహదపడెను. పెరిగిన విద్యావకాశాల వలన, అభివృద్ధి చెందిన రవాణా సౌకర్యాల వలన సుదూర ప్రాంతాలకు వెళ్ళుటకు, ఉద్యోగము చేయుటకు అవకాశాలు లభించుట వలన ఆంధ్రలో తరతరాలుగా వస్తున్న ఉమ్మడి కుటుంబ విధానం క్రమముగా క్షీణించసాగెను. క్రైస్తవ మత మార్పిడులు హెచ్చు కావడం వలన హిందూ మతములో నూతన పునరుజ్జీవనమునకు అవకాశం కలిగెను.

సాంఘిక వ్యవపస్థలో వచ్చిన పరిణామాలలో ఒక భాగంగా మహిళాభ్యుదయం జరిగింది. వితంతు వివాహాలు, స్త్రీ విద్య, సతీసహగమన నిషేదం ఈ అభ్యుదయంలోని కొన్ని అంశాలు. వర్ణాంతర వివాహాలు కూడా అక్కడక్కడా జరిగాయి.

ఈ కాలంలో సంఘసంస్కర్తలలో వేమన ముఖ్యుడు. ఇతడు తన కాలం నాటి సామాజిక రుగ్మతలను, కుల వైషమ్యాలను తన కవిత్వం ద్వారా తూర్పార బట్టాడు. కేవలం కర్మ కాండలకే ప్రాధాన్యత ఇవ్వక, జీవితంలో ఉత్తమ విలువలను పాటించడం ద్వారా మనిషి సిద్ధి పొందగలడనేది వేమన సిద్ధాంతం. ఇతడు 18వ శతాబ్దం ప్రారంభంలో కాపు కులంలో జన్మించి సన్యాసం స్వీకరించి దేశంలో విస్తృతంగా పర్యటించి చివరకు కడప మండలంలోని పామూరు గుహలలో సిద్ధి పొందినాడు.

ఈ కాలంలో జానపద గేయాలు ఆంధ్రదేశంలో ప్రచారంలో ఉండేవి. బొబ్బిలి కథ, సర్వాయి పాపని కథ, రాజా సోమనాద్రి కథ, దేసింగురాజు కథ ప్రజలలో వ్యాప్తి చెందాయి. ఈ కాలంలో కూడా పులిజూదం, ఎడ్ల పందేలు, కోడి పందేలు వంటివి ఉండేవి. ఈ కాలంలోనే వివాహాలు, విందులు సందర్భాలలో మేజువాణీలు, భోగం మేళాలు ఆనవాయితీ అయినవి.

## 5.5.6 ఆర్థిక పరిస్థితులు :-

ఆంగ్ల కంపెనీ పాలన వలన 18వ శతాబ్దంలో ఆర్థిక రంంలో అతి ముఖ్యమైన మార్పులు జరిగినాయి. ఆర్థికంగా ఆంధ్రదేశము కొల్లగొట్టబడింది. సుసంపన్నమైన ఆంధ్ర ప్రాంతము త్వరితగతిలో దోచుకొనబడడం వల్ల ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమయింది.

ఆంగ్లేయుల రాకపూర్వం, వచ్చిన తరవాత కూడ భారతదేశంలో వ్యవసాయం ప్రజల ప్రధాన వృత్తిగా ఉండేది. 18వ శతాబ్దంలో ఇంగ్లాండులో వచ్చిన పారిశ్రామిక విప్లవం వల్ల భారతదేశంలో ఉపాధి కోల్పోయిన చేతివృత్తి పనివారు ఊడా వ్యవసాయంపై ఆధారపడ సాగినారు. దీనివల్ల భూమిపై వత్తిడి అధికమైంది. క్రొత్త భూములు వ్యవసాయం క్రిందకు తీసుకొని రాబడింది. రైతులు పండించే పంటలలో కూడా కొన్ని మార్పులు వచ్చినవి. ఆహారధాన్యాల కంటే ప్రత్తి, పొగాకు, నూనె గింజలు వంటి పంటలకు ప్రాధాన్యత పెరిగింది. కంపెనీ నీటి పారుదల పథకాలను గురించి ఏ మాత్రం ఆలోచించలేదు. కంపెనీ వారు తటాకాలను, కాలువలను పూర్తిగా విస్మరించినారు. వాటి నిర్మాణం గురించి గాని, నిర్వహణ గురించి గాని కంపెనీ ఆలోచించలేదు. 1847లో గోదావరి మీద, 1853లో కృష్ణానది మీద ఆనకట్టలు నిర్మితమైనాయి. 18వ శతాబ్దంలో, 19వ శాతాబ్దపు ప్రథమార్థంలోను ఆంధ్రదేశము ఎన్నో కరవు కాటకాలకు గురి అయింది. కంపెనీ అధికారులు కరువు నివారణ చర్యలను తలపెట్టక పోగా, ఆ గడ్డు రోజులలో కూడా భూమి శిస్తు వసూలుకై రైతులను పీడించేవారు. ఎందరో రైతులు భూములు వదలి కూలీలుగా మారినారు. జమిందారులు కూడా రైతుల కడగండ్లను పట్టించుకోలేదు. వ్యవసాయం పూర్తిగా దెబ్బ తిన్నది.

## 5.5.7 పరిశ్రములు :-

18వ శతాబ్దంలో ఆంధ్రదేశంలో స్థిరమైన రాజకీయ అధికారం లేక పోయినప్పటికి నేత పరిశ్రమ ఎంతో ఉచ్ఛ స్థితిలో ఉండేది. భారతదేశానికి వచ్చిన పోర్చుగీసు, డచ్, ఫ్రెంచి, ఆంగ్ల వర్తకులు నేత పనివారికి ముందుగానే పెద్ద మొత్తాఉ చెల్లించి, తమకు కావలసిన వస్త్రాలను నేయించుకొనేవారు. ఆ నాటికి మచిలీపట్నంలో డచ్చివారి చెల&ఇలంపులలో సుమారు ఐదువేల మంది చేనేత పనివారు ఉండేవారు. వారికి రోజుకు ఐదువేల పగోడాలు చెల్లించడమేగాక, నిత్య జీవితావసర వస్తువులను చౌకగా సరఫరా చేసేవారు. ఇంజరాం వద్ద రెండు వేల మంది చేనేత పనివారు డచ్చి వారికి పనిచేసేవారు. కాని ఇంగ్లీష/ వారు తమకు నాణ్యమైన బట్టలు కావలెనని కోరినారు. వారికింద ఇంజరం వద్ద 700 మంది చేనేత పనివారు ఉండేవారు. వారి చేనేత కేంద్రాలు మద్దిపాలెం, విశాఖపట్టనంలలో ఉండేవి. డచ్చివారు ఎక్కువ డబ్బు చెల్లించడమేగాక నాణ్యతను గురించి పట్టించుకోకపోవడంతో వారి పోటీని తట్టుకోవడం ఆంగ్లేయులకు కష్టమైంది. ఆంధ్రదేశంలో చేనేత పరిశ్రమ విస్తృతంగా ఉన్నా బరంపురం పట్టు, శ్రీకాకుళం

సన్నని బట్టలు, మచిలీపట్నం అద్దకపు వస్త్రాలు ప్రసిద్ధమైనవి. వీటిని ఆగ్నేయాసియా దేశాలలోను, ఐరోపాలోను మంచి గిరాకి ఉండేది. కాబట్టి వస్త్రాల ఎగుమతిలో గుత్తాధిపత్యం సంపాదించవలెనని ఆంగ్లేయులు ప్రయత్నించారు.

ఆంధ్రదేశంలో కంపెనీ పాలన ప్రారంభమవడంతో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇంగ్లండ్‌లో పారిశ్రామిక విప్లవం ఫలితంగా బట్టల మిల్లులు స్థాపితమైనాయి. భారతదేశంలో అతిచౌకగా పత్తి కొని మిల్లులో బట్టలు తయారు చేసేవారు. ఈ మిల్లు బట్టలలో ఆంధ్రదేశపు చేనేత పరిశ్రమ పోటీపడలేక పోయింది. మిల్లు బట్టలు చైకగా లభ్యమయ్యేవి. దీనితో ఆంధ్రదేశపు చేనేత పరిశ్రమ హీనస్థితికి దిగజారిపోయింది. సామాన్యంగా కుటుంబం మావత్తు బట్టలు నేయడంలో నిమగ్నమయ్యేది. చేనేత పరిశ్రమ దెబ్బ తినడంతో వారంతా నిరుద్యోగులైనారు. కుటుంబాలకే కుటుంబాలే నాశనమయినాయి. ఏడాదికి విశాఖపట&ం నుంచి 7 లక్షల రూపాయల బట్టలు ఎగుమతి అయ్యేవి. ఇది 1830లో ఒక లక్ష రూపాయలకు పడిపోయింది. అదేవిధంగా మచిలీపట్నం నుంచి ఏడాది 30 లక్షల ఎగుమతులు జరిగేవి. కాని 1843లో అవి కేవలం మూడు వేల రూపాయలకు పడిపోయినాయి. భారతీయ వస్త్రాలకు స్వదేశీ, విదేశీ మార్కెట్టులు అంతరించినాయి. కంపెనీ అధికారులు తమ దేశం నుంచి వస్త్రాల దిగుమతిని ప్రోత్సహిస్తూ, ఆంధ్రదేశంలోని స్థానికి చేనేత పరిశ్రమను దుబ్బతీయడానికి మగ్గాలపై 'మొతుర్బా' అనే పన్ను విధించినారు. వస్త్రాల రవాణాపైన కూడా సుంకాలు పెంచారు. ఈ విధానం వల్ల ఆంధ్రదేశ చేనేత పరిశ్రమ క్షీణించి నశించింది. వేలాది మంది చేనేత పనివారు దుర్భర జీవితం గడిపినారు. కొందరు శ్రీలంక, బర్మా, మారిషస్, ద్వీపాలకు ప్రవాసం వెళ్లినారు. ఈ ప్రాంతాలలో నేటికీ పెద్ద సంఖ్యలో ప్రవాసాంధ్రులు ఉండడానికి కారణం నాటి కంపెనీ పాలనే అని చెప్పవచ్చు.

ఆంధ్రదేశంలో బరంపురం, పెద్దాపురం, ధర్మవరం పట్టు వస్త్రాలకు ప్రసిద్ధి. ఈ వస్త్రాలను కులీనులు కొనుగోలు చేసేవారు. పోర్చుగీసు వారు, ఆంగ్లేయులు వీటిని పెద్ద ఎత్తున విదేశాలకు ఎగుమతి చేసి విశేష లాభాలు ఆర్జించేవారు. కాని కాలక్రమేణా పట్టు పరిశ్రమ కూడా దెబ్బతిన్నది. విదేశీ మార్కెట్‌లో జపాన్, చైనా పట్టు పరిశ్రమలో భారత పట్టు పరిశ్రమ పోటీకి నిలువలేకపోయింది. జమిందారీ వర్గం పతనం చెందడంలో స్వదేశ గిరాకీ కూడా తగ్గిపోయింది. ఈ పట్టు పరిశ్రమలో నియుక్తులైన దేవాంగ, పద్మశాలి కుటుంబాలు తమ జీవన భృతిని కోల్పోయి, నిరుద్యోగుల సంఖ్యను మరింతగా పెంచినాయి.

ఆంధ్రదేశంలోని ఏలూరు తివాచీ పరిశ్రమకు ప్రసిద్ధి. కర్నూలు రంగురంగుల దుప్పట్లు, కంబళ్ళ తయారీకి ప్రసిద్ధి. ముస్లింలు ఆంధ్రదేశాన్ని పాలించే రోజులలో పర్షియా నుంచి వచ్చిన ముస్లిం కుటుంబాల వారు ఈ తివాచీలు నేయడంలోను, కంబళ్ళు తయారు చేయడంలోను సిద్ధహస్తులు. వీటికి విదేశాలలో నుంచి గిరాకి ఉండేది. కృష్ణా, గోదావరి జిల్లాలలోని గొర్రెల బొచ్చులో ఈ తివాచీలు తయారయ్యేవి. రాయలసీమలో కర్నూలేగాక ఆదోని, బళ్ళారి కూడా ఈ కుటీర పరిశ్రమలకు ప్రసిద్ధి చెందినాయి. కాని కంపెనీ పాలనలో ఈ స్వదేశీ పరిశ్రమలన్నీ మూతపడినాయి.

1800కు ముందు వ్యవసాయ పనిముట్లకు, సైనికుల ఆయుధాలకు కావలసిన ఇనుము దేశంలోనే లభించింది. వడ్రంగులు, కమ్మరులు వ్యవసాయానికి, యుద్ధానికి, ఇతర గృహోపమోగానికి కావలసిన పరికరాలను తయారు చేసేవారు. కానీ పారిశ్రామిక విప్లవం తరవాత ఆంగ్లేయులు యంత్ర సహాయంతో తయారై చౌకగా లభించే వస్తువులను దిగుమతి చేయడం వల్ల భారతదేశంలో ఇనుము పరిశ్రమ కూడా నశించింది.

ఆంగ్లేయుల పాలన వల్ల భారతదేశంలో జరిగిన ప్రధాన దుష్ఫలితం చేతి వృత్తు వారు ఉపాధి కోల్పోయి వ్యవసాయ కూలీలుగా మారటమే. అంతేగాక ప్రజల అభిరుచులలో కూడా గొప్ప మార్పు వచ్చింది. విదేశీ వస్తువుల మోజు హెచ్చింది. దీనికి తోడు బ్రిటీష్ కంపెనీ వారు అనుసరించిన వాణిజ్య విధానం వల్ల ఆంధ్రదేశంలోని పరిశ్రమలు క్షీణించినవి.

ఈ విధంగా ఆంగ్ల కంపెనీ పాలనలో ఆంధ్రదేశము ఆర్థికంగా అపార నష్టానికి గురి అయింది. సుసంపన్నమైన దేశంలో కరువు కాలకాలు, నిరుద్యోగం, నిరాశ ప్రబలినాయి.

### 5.5.8 మత పరిస్థితులు :-

ఆంగ్ల కంపెనీ పాలనారంభం నాటికి ఆంధ్రదేశంలో వైష్ణవ, శైవ మతాలు బహుళ ప్రజాదరణ పొందినాయి. శైవ సాంప్రదాయాన్ని అనుసరించి శివరాత్రి జాగరణలు, కార్తీక స్నానాలు, మంగళ గౌరీ వ్రతాలు చేసేవారు. వైష్ణవ సంప్రదాయాన్ని అనుసరించి తిరుపతి వెంకన్నకు మొక్కుబడులు, సింహాద్రి అప్పన్న పూజలు, అన్నవరం సత్యనారాయణస్వామి వ్రతాలు చేసేవారు. ఆంధ్రులలో అధిక సంఖ్యాకులకు ఆరాధ్య దైవం శ్రీరాముడే. భద్రాచలం శ్రీరామ నవమి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుపుకుంటారు.

ఈ కాలంలో ఇస్లాం మత ఉధృతి తగ్గింది. మత సహనానికి పేరుగాంచిన ఆంధ్రదేశంలో కూడా అప్పుడప్పుడు ముస్లింలు హిందూ దేవాలయాలను నాశనం చేసేవారు. ఆసఫ్‌జాహీ పాలకుల ప్రాపకంలో తెలంగాణాలో ఇస్లాం మతం ఉచ్ఛస్థితిలో ఉండేది.

కంపెనీ పాలనతో క్రైస్తవ మతం చాలా వరకు అధికార మతం ఆదరణ, ప్రాభవం సంపాదించింది. స్థానికులను క్రైస్తవ మతంలోకి మార్చడానికి స్వచ్ఛంద పద్ధతులేగాక, నిర్బంద విధానం కూడా అక్కడక్కడ అనుసరించబడింది. 1700లో పుదుచ్చేరిలో స్థాపించబడిన కర్ణాటక మిషన్ ఆంధ్రదేశంలో క్రైస్తవ మత ప్రచారానికి కృషి చేసింది. కార్ణటక మిషన్ వారు 1733 నాటికి 16 కేంద్రాలను నెలకొల్పి వాటి ద్వారా క్రైస్తవ మత వ్యాప్తికి కృషి చేశారు. ఈ కాలంలో జరిగిన క్రైస్తవ మత ప్రచారం వల్ల ప్రజల సాంఘిక వ్యవహారాలలో ఎటువంటి మార్పు రాలేదు. ఈ కాలంలో క్రైస్తవ మిషనరీలు హిందూ సమాజంలోని కుల మర్యాదల జోలికి పోలేదు. దేశీయ భాషలను ఆదరించటం, వాటి ద్వారా క్రైస్తవ మత సందేశాలను దేశీయులకు అందించడం అనే పద్ధతిని ఆనాడు క్రైస్తవ మిషనరీలు అనుసరించాయి. తరవాత విద్యాబోధనను మత వ్యాప్తికి ఉపయోగించుకొన్నాయి. ఫలితంగా హిందువులు తమ ధర్మ రక్షణకై గట్టి ప్రయత్నాలు చేసినారు. క్రైస్తవ మత ప్రచారం నుంచి హిందూ మతాన్ని పరిరక్షించడానికి అనేక ఉద్యమాలు చబలు దేరినాయి. పాశ్చాత్య విద్యా ప్రభావంలో హిందూ మతంలో కూడా హేతువాదం చోటుచేసుకొంది.

### 5.5.9 విద్యా సాహిత్యాలు :-

కంపెనీ పాలనలో ఆంధ్రదేశంలో పాశ్చాత్య విద్యా వ్యవస్థ నిర్మాణం కానీ, ప్రాచ్య విద్యా వ్యవస్థ అభివృద్ధి కాని జరుగలేదు. భారతదేశంలో విద్యా వ్యాప్తిని సాలీనా లక్ష రూపాయలకు తక్కువ కాని మొత్తాన్ని ఖర్చు చేయాలని 1813లో కంపెనీ చట్టంలో చేర్చబడింది. ప్రభుత్వాదాయంలో కొంత మొత్తం విద్యకు కేటాయించడం నాటి నుండే ప్రారంభమైంది. కాని ఆంధ్రప్రాంతంలో విద్యాభివృద్ధికి కంపెనీ వారు ఎటువంటి శ్రద్ధ తీసుకోలేదు. మన్రో మద్రాస్ గవర్నరైన తరవాత 1820లో మద్రాస& ప్రెసిడెన్సీ 10 వలెక్టరేట్ పాఠశాలలు, 300 తహసిల్‌దారీ పాఠశాలలూ నెలకొల్పడానికి రూపొందించిన పథకం కర్యారూపం ధరించలేదు. 1841లో మద్రాస్‌లో తెలుగు వారందరినీ ఒక కళాశాల స్థాపించబడింది. ప్రజల నుండి లభించిన విరాళాల ద్వారా, విద్యార్థుల నుండి వసూలు చేయబడే ఫీజుల ద్వారా ఈ కళాశాల నిర్వహింపబడేది. ఈ కళాశాలలో సగటున సంవత్సరానికి 160 మంది విద్యార్థులు విద్యనభ్యసించేవారు.

ఆంగ్ల భాషలో విద్యా బోధనకు మెకాలే ఆమోదముద్ర వేసిన తరవాత 1844 నాటికి ప్రభుత్వంలోని ఉన్నతోద్యోగాలలో

భారతీయులకు ప్రవేశం కల్పించడం వల్ల ఇంగ్లీష్ చదువుకు మంచి ప్రోత్సాహం లభించింది. దేశీయులకు క్రైస్తవులుగా మార్చే ప్రధాన ఉద్దేశములో క్రైస్తవ మిషనరీలు స్థాపించిన పాఠశాలలు కూడా ఆంగ్ల విద్యా వ్యాప్తికి ఇతోధికంగా సహకరించాయి. దీనితో బాటు దేశీయ విద్యలకు ప్రభుత్వ ఆదరణ కరువై క్షీణించసాగినవి.

కంపెనీ ప్రభుత్వ విధానం వల్ల, పాశ్చాత్య నాగరికతా ప్రభావం వల్ల ఆంధ్రులలో నూతన చైతన్యము కలిగి అభ్యుదయ వాదము చిగురించెను. విద్యావకాశాలు సమాజంలో ధనవంతులలో బాటు సామాన్యులకు అందుబాటులోకి వచ్చాయి. సాంప్రదాయ రీతిలో ఉన్న విద్యా విధానంలో లౌకిక భావాలు చోటు చేసుకొన్నాయి. కేవలం మతమునకు పరిమితమైన విద్యా విధానము కాక మానవుని ఆలోచనా పరుని చేయు మానవతా శాస్త్రములను అధ్యయనం చేయుటకు అవకాశం కలిగెను. వాటి ఫలితంగా తరవాత కాలంలో అనేక మంది సంఘసంస్కర్తలు అవతరించి సమాజంలో గల మూఢాచారాలను రూపి మాపి ఆంధ్రులను చైతన్య వంతులను చేయగలిగిరి.

కంపెనీ కాలంలో సమాజంలోని సంక్షోభం ఆనాటి సాహిత&యంలో కూడా ప్రతిఫలించింది. 1775 తరవాత ఒక శతాబ్ది కాలాన్ని తెలుగు సాహిత్యంలో క్షణయుగంగా కొందరు సాహిత్య వేత్తలు భావిస్తారు. ఈ కాలంలో అనుకరుణశీలురైన కవులు ప్రబంధాలకు నకళ్ళ వంటి కావ్యాలను, రెండు మూడు అర్థాల కావ్యాలను వ్రాశారు. కంకటి పాపరాజు రచించిన 'ఉత్తర రామాయణం', కూచిమంచి తిమ్మకవి వ్రాసిన 'అచ్చ తెలుగు రామాయణం', నీలా సుందరీ పరిణయం, పిండిప్రోలు లక్ష్మణ కవి వ్రాసిన 'రవణదమ్మీయం' వంటి కావ్యాలు ఈ కోవకు చెందుతాయి. ఈ కాలంలోనే శతక వాఙ్మయం విశేష వ్యాప్తిలోనికి వచ్చినది. శతకాలాలో ఆనాటి ప్రజల బాధలు కళ్ళకు కట్టినట్లు వర్ణించబడినవి. గోగులపాటి కూర్మనాథకవి వ్రాసిన 'నృసింహ శతకం', భల్లాల పేరయ్య వ్రాసిన 'భద్రగిరి శతకం', నిమ్మన లక్ష్మణ వ్రాసిన 'ఏకామ్ర లింగ శతకం', సూరకవి వ్రాసిన 'రామలింగేశ శతకం', తిమ్మ కవి వ్రాసిన 'కుక్కుటేశ్వర శతకం' మొదలైనవి సమకాలీన ప్రజల కష్టాలను, ఆశలను, ఆశయాలను వివరిస్తున్నాయి.

17,18 శాతాబ్దాలలో ఆంధ్రదేశంలో పాశ్చాత్య కంపెనీలు నిర్వహించిన కార్యకలాపాల వల్ల, క్రైస్తవ మత బోధకుల ప్రచారం వల్ల తెలుగువారికి పాశ్చాత్య భాషలలో పరిచయం ఏర్పడింది. ఫలితంగా పోర్చుగీస్, డచ్చి, ఫ్రెంచి, ఇంగ్లీష్ భాషలలోని అనేక పదాలు తెలుగులో చేరినవి. భాషాభిమానంలో తెలుగు నేర్చుకొని దాని అభివృద్ధికై విశేష కృషి చేసిన కంపెనీ ఉద్యోగుల వల్ల ఆంధ్రభాషా సాహిత్యాలకు ఎంతో మేలు జరిగింది. బారతదేశాలలో సర్వేయర్ జనరల్‌గా పనిచేసిన కల్నల్ కాలిన్ మెకంజీ సేకరించిన స్థానిక చరిత్రలు (కైఫీయతులు) ఆంధ్ర చరిత్ర నిర్మాణానికి ఎంతో దోహదం చేశాయి. ఇతనికి వావలి బొర్రయ్య, కావలి వెంకటస్వామి సహకరించారు. ఇండియన్ సివిల్ సర్వీసు ఉద్యోగి ఏ.డి. కాంబెల్ తెలుగు భాషకు ఒక నిఘంటువును, వ్యాకరణాన్ని రచించాడు. తన జీవితంలో, జీతంలో ఎక్కువ భాగాన్ని వెచ్చించి తెలుగు భాషా సాహిత్యాలకు సేవ చేసిన వారిలో మరో ఆంగ్లేయుడు సి.పి. బ్రౌన్. ఇతడు తెలుగు భాష నుర్చుకొనేవారికి వాచకాలు, వ్యాకరణం, నిఘంటువులు రచించాడు. సి.పి. బ్రౌన్ సంకలనం చేసిన ఇంగ్లీష్-తెలుగు, తెలుగు-ఇంగ్లీష్ నిఘంటువులు నేటికీ ప్రామాణిక గ్రంథాలుగా పరిగణింపబడుతున్నాయి.

## 5.5.10 చిత్రకళ, సంగీతం :-

ఆంధ్రప్రాంతంలో పెద్దాపురం, విజయనగరం సంస్థానాలు, తెలంగానాలో నిజాం దర్బార్, గద్వాల సంస్థానం, రాయలసీమలో కర్నూలు నవాబు ఆస్థానాలు చిత్రకళకు ఆశ్రయమైనవి. కర్నూలు నవాబు ఆస్థానంలోని కొందరు ఆంధ్ర చిత్రకారులు ప్రత్యేక చిత్రకళా శైలిని ప్రదర్శించారు. దీనినే 'కర్నూల్ చిత్రకళాశైలిగా పేర్కొనాఁడ. ఈ కాలంలో చిత్రకళ చేతి వృత్తిగా మారి కొంతమంది కళాకారులకు ఉపాధి కల్పించింది. బందరు కలంకారీ అద్దకం పనిలోను, కొండపల్లి బొమ్మల్లోనూ తెలుగు చిత్రకళా వైభవం నేటికీ దర్శించవచ్చు.

దక్షిణ దేశంలోని తంజావూరు, మధుర, పుదుక్కోటల వంటి రాజాస్థానాలలో తెలుగువాగ్యేవారులు చూపిన ప్రతిభ కర్ణాటక సంగీతంలో తెలుగు భాషకు ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించి పెట్టఇంది. ఈ కాలంనాటా వాగ్గేయ కారులలో త్యాగరాజు (1767-1847) సుప్రసిద్ధుడు. ఇతడు కార్ణటక సంగీతానికి స్ఫూర్తినీ, కీర్తినీ కల్గించాడు. ఇతని జన్మస్థలం తమిళనాడులోని తిరువాయూరు అయినప్పటికీ ఇతడు నూటికి నూరుపాళ్ళు తెలుగు బ్రాహ్మణుడు. నేటికీ త్యాగరాజ కృతులు సంగీతారాధకులకు అత్యంత ప్రియమైనవి.

### 5.5.11 సారాంశము :-

ఈ విధంగా కంపెనీ పాలనా కాలంలో ఆంధ్రదేశము 18వ శతాబ్దిలో రాజకీయంగా, ఆర్థికంగా, సాంఘికంగా అనేక నూతన పరిణామాలకు లోనై తరవాత కాలంలో ఈ పరిణామాల ఫలితంగా చిగురించిన నూతన చైతన్యంతో ఆధునిక భారతదేశ చరిత్రలో జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో ఆంధ్రులు గణనీయమైన పాత్రను నిర్వహించిరి.

### మాదిరి ప్రశ్నలు :-

1) ఆంధ్రదేశములో కంపెనీ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాట్లను గురించి వివరింపుము.

2) కంపెనీ పాలనలో 18వ శతాబ్దినాటి ఆంధ్రదేశ పరిస్థితులను గురించి వివరింపుము.

3) ఆంగ్లేయులు ఆంధ్రదేశంలో తమ అధికారాన్ని ఎలా స్థిరీకరించుకున్నారు?

### ఉపయుక్త గ్రంథాలుః

1) P.E. Roberts - History of British India

2) P.R. Rao - History of Modern Andhra

3) Triveni - History of Modern Andhra

4) G. Thomson - India and the Colories

5) Sir Arthur Cotton - Public Works in India

6) Ramsay Mair - Making of British India

7) Ram Gopal - British Rule in India

8) A.Vaidehi - History of Modern India (1757-1947)

9) W.H. Moreland - The American system of Medieval India

10) Nilamani Mukherjee - Ryotwari System in Madras

11) B.D. Basu - Ruin of Indian Trade and Industries

**K. SURYA PRAKASH REDDY**

పాఠం - 6

# కంపెనీ పాలనలో భూమిశిస్తు విధానం - వ్యవసాయ స్థితిగతులు - క్షామాలు

## 6.0 లక్ష్యం :

కంపెనీ పాలనా కాలంలో ఆంధ్రదేశంలో అనుసరించిన భూమిశిస్తు విధానాలు, సర్‌థామస్ మన్రో ఆంధ్రులకు చేసిన సేవలను వివరించి రైతుల స్థితిగతులు, వ్యవసాయ అభివృద్ధి, ఈ కాలంలో సంభవించిన క్షామాలను గురించి తెలియజేయడమే ఈ పాఠం లక్ష్యం.

## విషయక్రమం :

6.1 పరిచయం

6.2 కంపెనీ పాలనా కాలంనాటి శిస్తు విధానం

6.2.1 జమిందారీ పద్ధతి

6.2.2 రైతువారీ పద్ధతి

6.2.3 గ్రామవారీ పద్ధతి

6.3 శాశ్వత భూమి శిస్తు విధానం

6.4 రైతువారీ పద్ధతి

6.5 గ్రామవారీ పద్ధతి

6.6 సర్‌థామస్ మన్రో

6.7 వ్యవసాయం - రైతుల పరిస్థితి

6.7.1 కంపెనీ పాలనకు ముందు వ్యవసాయ రంగం

6.7.2 కంపెనీ పాలనలో వ్యవసాయ రంగం

6.7.3 బ్రిటీష్ రాణి పాలనలో వ్యవసాయ రంగం

6.8 ఆంధ్రదేశంలో క్షామాలు

6.8.1 కంపెనీ పాలనా కాలంలో క్షామాలు

6.8.2 బ్రిటీష్ సామ్రాజ్య పాలనా కాలంలో క్షామాలు

6.8.3 కరువుకాటకాల ప్రభావం

6.9 సారాంశము

## 6.1 పరిచయం :

దక్షిణ భారతదేశములో వ్యవసాయ రంగమునందు అగ్రస్థానములో నున్న ప్రాంతము ఆంధ్రదేశము. ముఖ్యముగా కోస్తా తీర ప్రాంతము నదీ పరివాహిక మైదానాలలో సారవంతమైన సేద్యపు భూములను కలిగి యుండి దక్షిణ దేశపు ధాన్యాగారముగా ప్రసిద్ధి చెందినది. సముద్రయానమునకు, గణనీయమైన ఆర్థిక పురోగతికి అనుకూలంగా ఈ ప్రాంతాన్ని కంపెనీ ప్రభుత్వం హైదరాబాద్ నిజాం నుండి కబళించినది. మొదట కంపెనీ ప్రభుత్వం ఉత్తర సర్కారులను, తరవాత దత్త మండలాలను, నెల్లూరు, చిత్తూరు జిల్లాలను ఆక్రమించింది. ఈ ప్రాంతాలు కంపెనీ పాలన క్రిందికి రాక పూర్వము భూమిశిస్తు విధానము ఒకే రీతిన లేదు. సర్కార్ జిల్లాలలో వ్యవసాయ భూమిపై అధికారము స్థానిక జమీందార్లకు చెందియుండెను. వారు వారి ఇష్టము ప్రకారము భూమిశిస్తు నిర్ణయించుచుండిరి. రాయలసీమ ప్రాంతంలో భూమిశిస్తు అధికారము పాలెగారుల ఆధీనంలో నుండెను. మొత్తంమీద ఆంధ్రలో రైతు జమీందార్ల, పాలెగార్ల దురాగతాలకు గురియగుచునే ఉండెను. ఇటువంటి పరిస్థితులలో కంపెనీ ప్రభుత్వము ఈ ప్రాంతాలను వశపరచుకొనిన పిమ్మట తమ పరిస్థితులలో మార్పులు కలగవచ్చునని రైతులు ఆశించిరి.

## 6.2 కంపెనీ పాలన కాలం నాటికి శిస్తు విధానం :

ఆంధ్రదేశంలో ఆంగ్ల కంపెనీ పాలనా కాలం నాటికి మూడు రకాలైన శిస్తు విధానాలు ఉండేవి.

### 6.2.1. జమిందారీ పద్ధతి :-

ఈ విధానంలో ప్రభుత్వానికి, రైతుకు మధ్య ఎటువంటి ప్రత్యక్ష సంబంధమూ ఉండదు. ప్రభుత్వము భూమిశిస్తు వసూలుకై విశాలమైన భూభాగాలను జమిందారుకు కేటాయిస్తుంది. అతడు నిర్ణీతమైన ధనాన్ని ఒకే మొత్తంగా కంపెనీకి చెల్లిస్తాడు. జమిందారు భూమిని సాగు చేయడానికి రైతులకు విభజించి ఇస్తాడు. ఇతడు భూమిశిస్తు రైతుల నుంచి వసూలు చేసి, ప్రభుత్వానికి చెల్లించవలసిన మొత్తం పోను మిగిలినది తన వాటాగ స్వీకరి&స్తాడు. అతడు రైతుల నుంచి ఎంత శిస్తు వసూలు చేసేది, ఎంత మిగుల్చుకొనేది కంపెనీకి సంబంధం లేదు.

### 6.2.2. రైతువారీ పద్ధతి :-

ఈ విధానంలో భూమిశిస్తు రేట్లు ప్రభుత్వం నిర్ణయిస్తుంది. నిర్ణయించిన రేట్ల ప్రకారం రైతు నేరుగా ప్రభుత్వం నియమించిన అధికారులకు శిస్తు చెల్లిస్తాడు. శిస్తు రేట్లు అవసరమని తలచినపుడు మార్చవచ్చు.

### 6.2.3. గ్రామవారీ పద్ధతి :-

ఈ విధానంలో భూమి శిస్తు వసూలు చేసే అధికారం గ్రామాధికారులకు ఉంటుంది. వారు శిస్తు మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లిస్తారు. ప్రభుత్వానికి, రైతుకు ఎటువంటి ప్రత్యక్ష సంబంధం ఉండదు.

ఈ మూడు విధాలైన భూమిశిస్తు పద్దతులను కంపెనీ ప్రభుత్వం ఆంధ్రదేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రవేశపెట్టింది. ఉత్తర సర్కారులలో జమిందారీ పద్ధతి, దత్త మండలాలలో రైతువారి సద్ధతి, నెల్లూరు జిల్లాలో గ్రామవారీ పద్ధతిని ప్రయోగాత్మకముగా ప్రవేశపెట్టడం జరిగింది.

## 6.3 శాశ్వత భూమిశిస్తు విధానము :-

ప్రభుత్వానికి ముఖ్యమైన రాబడి భూమిశిస్తు. 17వ శతాబ్దం నుంచి భూమిశిస్తు వసూలు చేసే అధికారం జమింఆరులనే ప్రముఖులకు ఉండేది. వారు రైతుల నుంచి శిస్తు వసూలు చేసి అందులో కొంత భాగం తాము ఉంచుకొని మిగతాది ప్రభుత్వానికి చెల్లించేవారు. ప్రభుత్వానికి, జమిందారుకు మధ్య లిఖిక పూర్వకమైన ఒప్పందం ఉంటుంది. దీనిని 'కౌలు' అంటారు. సందర్భాన్ని బట్టి ఈ 'కౌలు' ఏడాది కొకసారి గాని, మూడేండ్ల కొకసారిగాని, ఐదేండ్ల కొకసారి చేసుకోబడతాయి. జమిందారీ హక్కు వంశపారంపర్యంగా వస్తూ ఉండేది. క్లైవ్ బెంగాల్ గవర్నరయిన తరవాత జమిందార్ల వద్ద నుంచి శిస్తు వసూలు చేయడం కోసం ఇద్దలు 'నయబు' లను నియమించినాడు. కాని వారు అంచగొండ్లు గాను, చేతగాని వారుగాను ఉండటం మూలంగా జమిందార్లు, ప్రజలు నానాహింసల పాలైనారు.

వారన్ హేస్టింగ్స్ గవర్నర్ కాగానే 'నాయబు'ల ఉద్యోగాలను రద్దు చేసినాడు. ఆర్థిక విషయాలను పరిశీలించడానికి గవర్నర్‌తో కూడిన ఒక చిన్న సంఘాన్ని నియమించాడు. దానికే 'బోర్డ్ ఆఫ్ కంట్రోలు' అని పేరు. ఈ బోర్డు శిస్తు వసూలు చేసె విధానంలో ఒక నూతన పద్ధతిని ప్రవేశపెట్టింది. దానినే 'వేలం' పద్ధతి అంటారు. ఈ వేలం పద్ధతి మొగల్ సామ్రాజ్యం ఆఖరి రోజులలో ఉండేది. కాని క్రమేపి జమిందార్లు దానిని వంశపారంపర్యంగా చేసుకొన్నారు. దాని మూలంగా జమిందార్లు భూములకు మక్కుదార్లై వారికి తోచినట్లు ప్రజలను పీడించి వసూలు చేసేవారు. వారన్ హేస్టింగ్స్ ప్రవేశపెట్టిన వేలం పద్ధతి 5పకారం వేలంపాటలో ఎవరయితే ఎక్కువ పాడతారో వారికి భూమి శిస్తు వసూలు చేసే అధికారం ఐదు సంవత్సరాలకు ఇవ్వడ జరుగుతుంది. ఐదు సంవత్సరాల తరవాత తిరిగి వేలం జరుగుతుంది. వేలం శిస్తు వసూలు హక్కు పొందిన వారికి 'ఇజారాదార్లు' అని పేరు. చాలా వరకు జమిందార్లే వేలం పాడి ఇజారాదార్లుగా హక్కు పొందినారు. అందువల్ల ఈ కొత్త విధానం హేస్టింగ్స్ ఆశించినట్లుగా పెద్ద మార్పేమీ తేలేదు. ఇజారాదార్లు తమ ఉద్యోగ కాలంలోనే ప్రజల వద్ద నుండి ధనం ఎంతవరకు రాబట్టడానికి వీలవుతుందో అంతా రాబట్టేవారు. ఇంత కష్టపడినా శక్తికి మించి వేలం పాట పాడటం మూలంగా ప్రభుత్వానికి అన్నమాట ప్రకారం డబ్బు చెల్లించలేక పోయేవారు. ఒక్కొక్క సారి భూస్వాములు లెక్క మేరకు శిస్తు కట్టనందువల్ల ఇజారా దార్లు వారి భూములను కూడా స్వాధీనం చేసుకొనేవారు. ఆ స్వాధీనం చేసుకొనిన భూములను సాగుబడి చేయడానికి వారికి సామర్థ్యం, శ్రద్ధ లేక ఆ భూములు అధ్వాన్నం అయ్యేవి. ఒక్కొక్కసారి కలెక్టర్‌లు కూడా ఇజారా దార్లతో చేరి, లంచాలు తీసుకొని, కంపెనీని మోసం చేసేవారు. కొంత వరకు ఇటువంటి అన్యయాలు జరగవచ్చునని ఊహించి హేస్టింగ్స్ శిస్తు వసూలు చేసే హక్కును ఇజారాదార్లకు ఇస్తూ కొన్ని నిబంధనలను పెట్టినాడు. వారు రైతుల నుంచి అన్యాయంగా శిస్తు వసూలు చేయకూడదు. ఆ విధంగా చేసినట్లు ప్రభుత్వానికి తెలిస్తే అన్యాయంగా వసూలు చేసిన మొత్తం రైతులకు తిరిగి ఇచ్చి వేయవలె. ఇదే తప్పు రెండోసారి చేసినట్లయితే వారు శిస్తు వసూలు మక్కు పోగొట్టుకోవడమే గాక ప్రభుత్వానికి జరిమానా కట్టవలసి ఉంటుంది. అందువల్ల రైతులకు రక్షణ కల్పించడం అవుతుందని హేస్టింగ్స్ భావించాడు. ఇజారాదార్లు తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడం వల్ల ప్రభుత్వం, జమిందార్లు, రైతులు ఒక్కొక్కప్పుడు ఇజారాదార్లు కూడా బాగా నష్టపోయినారు. హేస్టింగ్స్ 1774లో వేలం పద్ధతిని రద్దు చేసినాడు. అధికారుల ఆజ్ఞానుసారం అతడు 'రెవిన్యూ నియంత్రణ సమితి'ని ఒక దానిని నియమించినాడు. ఈ సమితికి భూమి శిస్తు అధికారం ఇచ్చినాడు. అంతేగాక కలెక్టర్‌కు బదులుగా భూమిశిస్తు విషయాలను గమనించడానికి స్వదేశీ దివానులను నియమించాడు. కాని, ఈ మార్పులు కూడా లాభదాయకం కాలేదు. 1777లో హేస్టింగ్స్ అధికారుల అనుమతిలో మధ్యవర్తులను తొలగించి జమిందార్లు ఏటా కొంత మొత్తం ప్రభుత్వానికి కట్టేటట్లు ఏర్పాటు చేసినాడు. ఈ విధానమే కొంచెం మార్పు చేసి, కారన్‌వాలీస్ శాశ్వత శిస్తు విధానాన్ని ప్రవేశపెట్టినాడు.

బెంగాల్ గవర్నర్ జనరల్‌గా వచ్చిన కారన్‌వాలీస్ భూమిశిస్తు విధానాన్ని గురించి అధ్యయనం చేసి, సర్‌జాన్‌షోర్ సలహాలను

స్వీకరించి 'శాశ్వత శిస్తు పద్ధతి'ని 1789లతో బెంగాల్ ప్రెసిడెన్సీలో ప్రవేశ పెట్టినాడు. ఇది 'వేలం' పద్ధతి కన్నా మెరుగైనది. ఈ పద్ధతిని మద్రాస్ ప్రెసిడెన్సీలో కూడా ప్రవేశపెట్టవలెనని కంపెనీ నిశ్చయించింది. 1802లో సర్కార్ జిల్లాలలో ఈ పద్ధతి ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ పద్ధతి వల్ల జమిందారులు స్థిరపడి ఆర్థికంగా బలపడినారు. వారు చివరకు బ్రిటీష్ పాలనకు మద్దతుదారులుగా నిలిచిపోయారు.

## శాశ్వత శిస్తు విధాన ముఖ్యాంశములు :-

శాశ్వత శిస్తు విధానములోని కొన్ని ముఖ్యాంశములుః

1) జమిందార్లకు భూమి స్వంతదార్లుగా పరిగణన ఉంటుంది. కాని ఏ సందర్భములోనైనా వారు తమ విధానాలను సక్రమంగా నిర్వర్తించక పోతే వారికి భూమిపై హక్కులు రద్దు అవుతాయి.

2) జమిందార్లు కట్టే భూమిశిస్తు తప్పించి, బూమిపై ఇతర పన్నుల ద్వారా వసూలు అయిన ధనం ప్రభుత్వానికి దక్కదు.

3) కొత్తగా నిర్ణయమైన శాశ్వతపు పన్ను 1765నాటికి అమలులో ఉన్న పన్నుకు రెండింతలు ఈ మొత్తాన్ని జమిందారులు ప్రభుత్వానికి జమ చేయవలెను.

4) జమిందార్లకు న్యాయవిచారణ హక్కులుండవు.

5) జమిందార్లు రైతులతో తమకు ఇష్టం వచ్చిన నిబంధనలు ఏర్పాటు చేసుకోవచ్చు. కాని ఆ నిబంధనలన్నీ పట్టాల రూపంలో ఉండవలె. ఒకవేళ జమిందారు ఆ నిబంధనలను అతిక్రమిస్తే రైతు అతనిపై కోర్టులో ఫిర్యాదు చేయవచ్చు.

## శాశ్వత శిస్తు విధానం అమలు :-

శాశ్వత శిస్తు నిర్ణయ విధానమునకు ముందు 1769లోనే సర్కార్ జిల్లాల రెవిన్యూ పాలనను 'రాష్ట్ర రెవిన్యూ కౌన్సిల్'ను ఒక దానిని నెలకొల్పి దానికి అప్పగించిరి. ఈ కౌన్సిల్ స్థానిక రెవిన్యూ పాలనను సమర్థవంతంగా నిర్వహించుటలో విఫలము చెందెను. చివరి ప్రయత్నంగా సర్కార్ జిల్లాలో రెవిన్యూ పాలనను చక్కబరచుటకు 1775లో ఒక 'సర్క్యూట్ కమిటీ' ని నియమించిరి. ఈ కమిటీ రెవిన్యూ సంస్కరణలకు సంబంధించి ఈ క్రింది అంశములను ప్రభుత్వమునకు విశదపరచినది.

1) కోస్తా ఆంధ్ర ప్రాంతమునందలి ఏజన్సీ ప్రాంత జమిందార్లు ఇంచుమించు స్వతంత్రులు. వారు పూర్వపు పాలకుల వారసులు వీరు రెవిన్యూ పాలనతో సహా సర్వాధికారులు. కాని ఇతర ప్రాంతాలలోని జమిందార్లు కేవలము భూమి శిస్తుకే పరిమితమై యున్నారు. ఇటువంటి వైరుధ్యమును తొలగించి ఒకే రీతిలో నుండు విధానమును అనుసరించవలెను.

2) జమిందార్లు తమకు గల అధికారిక హోదాలను, హక్కులకే గాక అక్రమముగా స్థానికులపై అన్ని అధికారాలను చలాయించు చున్నారు. వాటిని నియంత్రణ చేయవలసి యున్నది.

3) భూమి శిస్తు వసూలులో జమిందార్ల ప్రమేయమును పూర్తిగా తొలగించిన కంపెనీకి అదనముగా ఒక కోటి రూపాయలు ఆదాయము ఉండును. కాని ఇది చాలా సమస్యలతో కూడి యున్నది.

4) వీలైనంత వరకు ఈ ప్రాంతాలలో అత్యంత స్థానిక పలుకుబడి కలిగిన జమిందార్లకు అసంతృప్తి కలుగని రీతిలోనే కంపెనీ ప్రభుత్వం భూమి శిస్తు విధానమును రూపొందించి జమిందార్లను మంచి చేసుకొనవలెను.

సర్క్యూట్ కమిటి నివేదికను పరిశీలించిన కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు 1795లో ముందుగా ఉత్తర సర్కారులలో శాశ్వత భూమి శిస్తు నిర్ణయ విధానమును ప్రవేశపెట్టవలసిందిగా ఆదేశించారు. తరవాత 1802లో ఒక ప్రత్యేక కమీషన్ సూచన మేరకు కోస్తా, నెల్లూరు, చిత్తూరు ప్రాంతాలలో గల జమిందార్ల అధికారాలను పునరుద్ధరిస్తూ అంతవరకు 'హవేళా' (ప్రభుత్వ) భూములుగా నున్న ప్రాంతాలను కూడా కలిపి వేలము వేసి ఎక్కువ మొత్తం శిస్తు చెల్లించుటకు సిద్ధపడిన వారికి భూమి శిస్కుత వసూలు చేయు హక్కును శాశ్వతముగా ఇచ్చి వేసిరి. ఈ విధానంలో ప్రతి జమిందారు దాదాపు పండిన పంటలో మూడింట రెండు వంతులు శిస్తుగా చెల్లించవలసి వచ్చెను. అనేక ప్రాంతాలలో జమిందార్లు చెల్లించవలసిన 'పేష్ కుష్' అధిక మొత్తంలో నుండి, వాటిని బకాయిలు కల పలువురు జమిందార్లు తమ జమలను కోల్పోయిరి. ఈ విధముగా బకాయిలు పడి తిరిగి కంపెనీ వశమైన భూములలో కొన్ని ప్రదేశములందు శాశ్వత శిస్తు విధానమునకు మారుగా రైత్వారీ విధానమును హేస్టింగ్స్ ప్రభువు కాలంలో ప్రవేశ పెట్టుట జరిగెను.

**లాభాలు :-**

శాశ్వత శిస్తు విధానాన్ని గురించి పలువురు తమ అభిప్రాయాలు వెలిబుచ్చినారు. ఇందులో లాభాలూ, నష్టాలూ కూడా ఉన్నాయి.

1) శాశ్వత శిస్తు విధానం వల్ల ప్రభుత్వానికి సకాలానికి తమకు కావలసిన మొత్తం అందుతుండేది.

2) సకాలంలో తమకు రావలసిన శిస్తు అందడం వల్ల తాము తలపెట్టిన కార్యాలు నిర్విఘ్నంగా జరగడానికి వీలయ్యేది.

3) పూర్వం కన్నా కంపెనీ రాబడి రెట్టింపైంది.

4) జమిందార్లకు పూర్తిగా పన్ను వసూలు చేసే పని అప్పగించడం వల్ల కంపెనీ వారు వేరే ఉద్యోగస్థులను నియమించడం, వారి ఖర్చులను భరించనవసరం లేనందువల్ల కంపెనీ ఖర్చు చాలా వరకు తగ్గిపోయింది.

5) రైతులు, సామాన్య ప్రజలు సాధారణంగా జమిందార్ల మాటకు కట్టుబడి ఉండేవారు. అందువల్ల జమిందార్లకు శిస్తు వసూలు పనికి నియమించడం కంపెనీకి లాభదాయకమైంది.

6) జమిందారులకు భూములపై శాశ్వత హక్కులు కలగడంలో వారు కంపెనీపై తిరుగుబాటు చేసే అవకాశం చాలా తక్కువ. కంపెనీకి విదేశీయులుగా ఉండే ఒక మధ్య తరగతి వారు ఏర్పడటం కంపెనీకి చాలా లాభదాయకమైంది.

7) ఈ విధానం కంపెనీకే కాక, జమిందార్లకు, రైతులకు కూడా లాభదాయకమని చెప్పవచ్చు. జమిందారులు, రైతులు ఎక్కువ శ్రద్ధ తీసుకొని పంటలు రెట్టింపు కాని, ఇంకా ఎక్కువగాని పండించినా, ఆ లాభమంతా వారిదే. ఇందులో కంపెనీకి ఏమీ వాటా ఇవ్వనక్కరలేదు. అందుచేత ఎక్కువ భూమిని సాగుచేయడానికి ఉత్సాహం వారికి లభించింది.

8) జమిందార్లకు మరే బాధ&యతా లేనందున పూర్తిగా వ్యవసాయం మీదనే వారు తమ దృష్టిని కేంద్రీకరించడానికి

వీలయింది.

9) రైతులకు పట్టాలు ఇచ్చే పద్ధతి ప్రవేశపెట్టినందువల్ల రైతులకు అన్యాయం జరగకపోవచ్చు.

10) శాశ్వతముగా భూమి హక్కు భద్రత కలుగుట వలన పలువురు జమిందార్లు పూర్వపు హోదాను తిరిగి పొంది కవులను, పండితులను, కళలను పోషించి, విద్యా సంస్థలను నెలకొల్పిరి.

శాశ్వత భూమి శిస్తు విధానాన్ని విలియం బెంటింక్ ప్రశంసిస్తూ, ఇందులో లోపాలు అనేకం ఉండవచ్చు కాని దాని వల్ల ఆంగ్లేయుల రాజ్యాధికారం చిరస్థాయిగా ఉండిపోవలెనని కోరుకొనే ఒక భూస్వామ్య వర్గం ఏర్పడటం, ఆ భూస్వాములకు ప్రజలపై అధికారం కలగడం ఆంగ్లేయులకు ఎంతో లాభకరమైందని పేర్కొన్నాడు.

## నష్టాలు :-

శాశ్వత భూమి శిస్తు విధానంలో కూడా లోపాలు అనేకం ఉన్నాయి.

1) జమిదార్లను భూస్వాములుగా చేసి, వారు చెల్లించవలసిన శిస్తు ప్రభుత్వం నిర్ణయించినా, మొదట్లో జమిందార్లకు అంత ధనం కట్టడానికి వీలు లేకపోయింది.

2) భూమి మీద పెట్టబడి పెట్టి పంటలను వృద్ధి చేయడానికి వ్యవధి కావలె. అటువంటి వ్యవధి వారికి లభించలేదు.

3) అనేక సందర్భాలలో వారు నిర్ణయించిన శిస్తు మేరకు కట్టవలసినంత రొక్కం కట్టనందుకు తమ పదవులు కోల్పోవలసి వచి&చంది. అంతేకాక అంతకు పూర్వం వారు అనుభవిస్తున్న స్థానం కూడా పోగొట్టుకొనిని వారైనారు.

4) కొన్ని సందర్భాలలో జమిందార్లు అధిక లాభాలు పొంది, ధనం ఎక్కువ చేరగానే పట్నాలలో నివసిస్తూ తమ స్వంత భూములను కౌలుకు ఇచ్చేవారు. భూముల మీద ఎక్కువ శ్రద్ధ చూపడానికి బదులుగా విలాసాలలో కాలం గడిపేవారు. వారికి ఇంకా ఇంకా లాభాలు పొందవలెననే ఇచ్ఛ లేకుండా పోయింది.

5) పన్నులు వసూలు చేయడానికి జమిందారులు మధ్యవర్తులను నియమించేవారు. ఈ మధ్యవర్తులు ఎటువంటి బాధ్యత వహించక రైతులను పీడించి ఎక్కువ పన్నులు వసూలు చేసేవారు. రైతులు ఈ అన్యాయాన్ని అరికట్టడానికి కోర్టులకు వెళ్ళవలసి వస్తే అది ఖర్చుతో కూడుకొన్న పని పైగా ఈ న్యాయస్థానాలు తీర్పుచెప్పడానికి చాలా కాలం తీసుకొనేవి. కోర్టులకు వెళ్ళినందువల్ల జమిందార్లు ఆ రైతులన పనిలో నుంచి తొలగించేవారు. కాబట్టి ఎటువంటి కష్టాలు వచ్చినా రైతులు జమిందార్లకు లోబడి ఉండేవారు.

6) ఈ విధానం వల్ల రైతులు జమిందార్లకు బానిసలైపోయినారు.

7) ప్రభుత్వము నిర్ణయించిన శిస్తులో జమిందార్లు కంపెనీకి చెల్లించవలసినదే నిర్ణయమయ్యెను. కాని జమిందార్లు రైతుల వద్ద నుండి వసూలు చేయవలసిన శిస్తును జమిందార్ల ఇష్టమునకు వదిలి వేసిరి. దీని వలన జమిందార్ల యొక్క దోపిడికి రైతులు గురి అయినారు.

8) ఈ విధానము ద్వారా భూమి సాగు చేయు రైతుకు ప్రభుత్వమునకు సంబంధము లేకుండా పోయెను.

9) ఈ విధానము ద్వారా కంపెనీకి నికర ఆదాయం లభించినా, ఇందులో ఏ మాత్రం పెరుగుదల లేక నిలకగా ఉండుల వలన దీర్ఘకాలములో కంపెనీకి సైతము ఇది లాభకరము కాలేదు.

ఈ శాశ్వత శిస్తు విధానంలోని లోపానికి కారణం భారతదేశంలోని పరిస్థితులను తెలుసుకొనక, జమిందారులు ఇంగ్లండ్‌లోని భూస్వాముల వంటి వారని కారన్‌వాలీస్ భ్రమపడి ఈ పద్ధతిని అవలంబించడమే.

శాశ్వత భూమి శిస్తు విధానంలో రైతుకు జరుగుతున్న అన్యాయాలను సవరించుటకు కంపెనీ ప్రభుత్వం 'పట్టా రెగ్యులేషన్'ను జారీ చేసినను అది చెప్పుకొనదగిన ఫలితమును ఇవ్వలేదు. అంతట రైతుల భద్రతకు, రక్షణకు కొంతవరకు న్యాయబద్ధత చేకూర్చుటకు 1865లో 'రెంట్ రికవరి చట్టము'ను ప్రవేశ పెట్టినది. దీని ప్రకారం శిస్తు బకాయి పడిన రైతుల ఆస్తులను జమిందార్లు జపు&త చేయుటకు వీలు లేదు. అటువంటి రైతులను జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ అధికారములో విచారణ చేసి తగిన రీతిలో పరిష్కారము చేయును.

## 6.4 రైతువారి విధానం :-

భూమిశిస్తు వసూలు చేయుటలో గల సమస్యలను అధిగమించుటకు కోస్తా ఆంధ్రా ప్రాంతములో శాశ్వత శిస్తు విధానమును ప్రవేశపెట్టినను సమస్యలు పరిష్కారము కాకపోగా మరికొన్ని కొత్త సమస్యలు తలఎత్తి రైతుల పరిస్థితి మరింత దిగజారెను. దత్త మండలాలుగా వ్యహరించే కడప, కర్నూలు, అనంతపురం, బళ్ళారి జిల్లాలు 1800 సంవత్సరంలో కంపెనీ ఆధీనంలోనికి వచ్చెను. వీటికి అనంతపురం ప్రధాన కేంద్రంగా సర్ థామస్ మన్రోను ప్రథమ కలెక్టర్‌గా కంపెనీ ప్రభుత్వం నియమించింది. రాయలసీమ ప్రాంత ప్రజల స్థితి గతులను మానవతా దృష్టితో అవగాహన చేసుకొని రైతుల సమస్యలకు పరిష్కారముగా ఉదార భావాలు కలిగిన మన్రో రైత్వారీ విధానాన్ని ప్రవేశ పెట్టుటకు నిశ్చయించాడు.

## పాలెగాండ్ర వ్యతిరేకత :-

దత్త మండలాలలో రైత్వారీ విధానమును ప్రవేశపెట్టవలెనని మన్రో నిశ్చయించినను అతనికి స్థానిక పాలెగారుల నుండి వ్యతిరేకత వచ్చెను. కోస్తా ప్రాంతమునందలి జమిదారులవలె రాయలసీమ గ్రామీణ ప్రాంతాలలో సర్వాధికారాలు చెలాయించుచున్న పాలెగారులు ఈ విధానము ద్వారా తమ హక్కులను, అధికారాలను కోల్పోవుదురు. అయినా వీరి వ&యతిరేకత లెక్కచేయక ఎదురు తిరిగిన పాలెగారులను అణచివేసి దృఢ నిశ్చయముతో రాయలసీమలో మన్రో రైత్వారీ విధానమును ప్రవేశపెట్టాడు.

దత్త మండలాలలో రైత్వారీ విధానమును ప్రవేశ పెట్టుటకు ముందు అచట సాగుబడిలో గల భూమినంతటినీ సర్వే జరిపించి మాగాణి, మొట్ట అని రెండు రకాలుగా విభజించెను. దత్త మండలాల్లో అంతకు పూర్వం ఉత్పత్తిని దృష్టిలో నుంచుకొని ప్రతి జిల్లా శిస్తుకు ముందుగా నిర్ణయించి ఆ తదుపరి అదే రీతిలో గ్రామాలకు శిస్తు నిర్ణయము చేయబడెను. ఈ విధానవంలో కొంత సడలింపు కూడా కలదు. పంట తగ్గిన సందర్భములో శిస్తును తగ్గించెడివారు. మాగాణి భూములలో 50 శాతము, మెట్ట భూములలో 30 శాతము శిస్తుగా నిర్ణయించిరి.

## రైత్వారీ విధానంలోని ముఖ్యాంశములు :-

రైత్వారీ పద్ధతిని మన్రో 1802-1805 మధ్య దత్త మండలాలలో ప్రవేశ పెట్టినాడు. ఆ తరువాత మద్రస్ గవర్నర్‌గా ఉన్నప్పుడు అనేక ప్రాంతాలలో ఈ రైత్వారీ పద్ధతిని కొన్ని మార్పులతో అమలులో పెట్టినాడు. వాస్తవానికి మన్రో ఈ పద్ధతిని బారామహల్‌లో పనిచేయునప్పుడే తొలిసారిగా అమలులో పెట్టినాడు.

సర్‌థామస్ మన్రో ప్రవేశపెట్టిన రైత్వారీ విధానమునందలి ముఖ్య అంశములుః

1) ఈ పద్ధతి ప్రకారం రైతే తాను సాగు చేస్తున్న భూమికి ఆస్తిదారుడుగా ఉంటాడు.

2) రైతుకు, ప్రభుత్వానికి మధ్య జమిందార్లు వంటి మధ్యవర్తులుండరు.

3) ప్రభుత్వోద్యోగులయిన కలెక్టర్, తహసీల్దారు మొదలైన వారు రైతుల వద్ద నుండి ప్రత్యక్షంగా పన్నులు వసూలు చేస్తారు.

4) రైతులు దున్నే భూమిని కొలిచి అందులో ఎంత పంట పండుతుందో అంచనా వేసి, దాని ఆధారంతో రైతు ప్రభుత్వానికి ఎంత శిస్తు కట్టవలెనో నిర్ణయించడం జరుగుతుంది.

5) ప్రతి 30 సంవత్సరాలకు ఒక పర్యాయం రైతు చెల్లించవలసిన శిస్తు మారుతూ ఉంటుంది.

6) రైతు ఎక్కువ పండించి ఎక్కువ లాభాలు పొందినప్పుడు ప్రభుత్వానికి కూడా అందులోవాటా ఉండవలెననే అంశం చేర్చడం జరిగింది.

7) ఈ మధ్యకాలంలో రైతును భూమి నుంచి తొలగించడం కాని, అతన్విద్ద నుంచి ఎక్కువ శిస్తు వసూలు చేయడం కాని జరగదు.

8) పంటలో ఖర్చులు పోగా సగానికి మించకుండా అతడు శిస్తు రూపంలో ప్రభుత్వానికి చెల్లించవలె.

9) రైతులు తాము చెల్లించు శిస్తును ధాన్యరూపంలో కాక ధన రూపంలోనే చెల్లించవలెను.

10) రైతు తన ఆధీనంలో గల భూమిని కైలుకు ఇచ్చుటకు, తాకట్టు పెట్టకొనుటకు, విక్రయించుటకు హక్కును కలిగి యుండును.

11) తమ ఆధీనంలో గల భూములకు బావులు, కాలువల ద్వారా స్వంత నీటి పారుదల వసతులను కల్పించిన యెడల శిస్తులో నిర్ణయించబడిన మొత్తంలో 25% తగ్గించబడును.

12) ప్రకృతి కారణాల వలన పంట దెబ్బ తినిన సందర్భాలలో 10% శిస్తు మినహాయింపు లభించును.

13) ప్రతి రైతు శిస్తు ఏటేట సక్రమంగా కట్టినంత కాలం తన భూమికి తానే హక్కుదారు.

14) రైతుల ఆధీనంలో లేని భూములన్నీ ప్రభుత్వ భూములుగా పరిగణించడం జరుగుతుంది. ఎప్పుడైనా ఆభూములను

ఎవరైనా ఉపయోగిస్తే దానికి రుసుములు ప్రభుత్వానికి చెల్లించవలె.

**సుగుణాలుః**

ఉత్తర సర్కారు ప్రాంతాలలో ప్రవేశ పెట్టిన శాశ్వత శిస్తు విధానముతో పోల్చి చూచిన యెడల సర్‌థామస్ మన్రో ప్రవేశపెట్టిన రైత్వారీ విధానం అత్యంత విశిష్టమైనదని చెప్పవచ్చును. కంపెనీ యాజమాన&యం కూడా ఈ విధానం పట్ల తమ సంతృప్తిని తెలియజేసెను. అందువల్లనే నెల్లూరు, చిత్తూరు జిల్లాలో కూడా జమిందారీ విధానమునకు బదులుగా రైత్వారీ విధానము అమలులోకి వచ్చెను. రైత్వారీ విధానంలోని కొన్ని సుగుణాలుః

1) ఈ విధానములో జమిందారుల వంటి మధ్యవర్తులుండరు. రైతులు శిస్తు చెల్లించేటప్పుడు ఆదాయంలో ఒక భాగం జమిందార్ల వంటి మధ్యవర్తులకు పోకుండా పూర్తిగా ప్రభుత్వానికే సంక్రమిస్తుంది.

2) పంటలు ఎకు&కవగా పండి రైతులు అధికలాభాలు పొందితే వారు ప్రభుత్వానికి చెల్లించవలసిన ఆ అదనపు శిస్తు ధనం అంతా ప్రభుత్వానికే దక్కేది. కాబట్టి ఈ విధానం ప్రబుత్వానికి లాభదాయకము.

3) ప్రజలకు, ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధం ఏర్పడటం వల్ల ప్రజల స్థితిగతులు ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి ప్రభుత్వానికి వీలవుతుంది. పరిస్థితులు సరిగా లేనట్లయితే వాటిని సకాలంలో సరిదిద్దడానికి ప్రభుత్వానికి అవకాశం లభిస్తుంది.

4) కలెక్టర్లు, ఇతర ఉద్యోగులు తరచు గ్రామాలలో పర్యటించడం వల్ల ప్రభుత్వం పట్ల ప్రజల వైఖరి ఎట్లుందో కూడా తెలుసుకోవడానిక ఈ విధానం ఎంతో అనుకూలపడుతుంది. 5పభుత్వం సుస్థిరంగా ఉండడానికి ఇది ఒక అమూల్యమైన సాధనము.

5) పది మంది జమిందార్ల వద్ద నుంచి శిస్తు వసూలు చేయడం కన్న 60 వేల మది రైతుల వద్ద నుంచి శిసు&త వసూలు చేయడం సులభమేకాక, బకాయి పడకుండా శిస్తు అంతా వసూలు అయ్యే అవకాశం ఉంది. ఈ పద్ధతి అమలులోకి రాగానే ప్రభుత్వ ఆదాయం పెరిగింది.

## లోపాలు :-

రైత్వారీ పద్ధతి వల్ల వ్యవసాయదారునికి తాను సాగుచేస్తున్న భూమిపై మమకారం ఏర్పడగలదని, పర్యవసానంగా వ్యవసాయాభివృద్ధి జరగగలదని మన్రో విశ్వసించాడు. కాని అతని ఆశయం నెరవేరలేదు. 'నేను సందర్శించిన ప్రతి స్థలంలోను నిరాశ, నిస్పృహలు తప్ప మరేమి కనిపించలేదు' అని మన్రో విచారం వ్యక్తం చేసినాడు. రైత్వారీ విధానంలో అనేక లోపాలున్నాయి. వాటిలో ముఖ్యమైనవి.

1) ఈ పద్ధతి వల్ల మొదట రైతులు నష్టపడినారు. రైతులకు ఆస్తి హక్కు ఒక లాభం కాక ఒక బంధంగా ఏర్పడి దారిద్ర్యానికి దారి తీసింది.

2) అనాదిగా భారతదేశంలో రైతులే భూములకు స్వంతదారులు. కాని మన్రో ప్రవేశపెట్టినవిధానం కనిపించినంత సులభమూంది కాదు. ప్రజలు ఎన్నో కట్టుబాట్లకు లోబడి ఉండవలసి వచ్చింది.

3) మొదట్లో భూముల సర్వే సమంగా జరగలేదు. అందువల్ల భూములపై విధించిన శిస్తు అనేక సందర్భాలలో ఎక్కువగా ఉండేది. అందుచేత చాలా మంది రైతులు శిస్తు కట్టలేకపోయేవారు.

4) ఒక్కొక్కసారి వానలు లేక, వరదల వల్ల, పంటలు నష్టపడినపుడు కూడా వారు శిస్తు కట్టడానిక ఇబ్బంది పడేవారు. అటువంటి పరిస్థితులలో వారు కట్టవలసిన శిస్తురద్దు కాకపోవడం వారిని చాలా బాధ పెట్టింది. ఇటువంటి పరిస్థితుల్లో పూర్వం రాజులు ఎంతో సహాయం చేసేవారు. పన్నులు రద్దు చేసేవారు.అప్పులిచ్చేవారు. విత్తనాలు సరఫరా చేసేవారు. కాని కంపెనీ కాలంలో శిస్తు కట్టకపోతే రైతుల భూములను వేలం వేయడం జరిగేది. ఫలితంగా రైతులు తమ వ్యవసాయ వృత్తినే కోల్పోవలసి వచ్చింది.

5) కొంతమంది రూతులు, తమ భూములను తాకట్టుపెట్టి, అప్పులు తెచ్చి, శిస్తు కట్టేవారు. కాని రైతులు చెల్లించవలసిన వడ్డీ ఎక్కువగా ఉండేది. అందువల్ల రైతులు వడ్డీ, అసలూ చెల్లించలేక భూములు పోగొట్టుకొనేవారు.

6) పూర్వం పన్నులు పంటల రూపంలో చెల్లించేవారు. వారికి పంటల ధరలో సంబంధం ఉండేది కాదు. పంటలో మూడో వంతో, నాలుగోవంతో ప్రభుత్వం విధించిన రూటు ప్రకారం శిస్తు కట్టేవారు. ఇంగ్లండ్‌లో ఇటువంటి పద్ధతి లేదు. పంటలు అమ్మి ధన రూపంలో శిస్తు చెల్లించడం ఆ దేశంలో అలవాటు అదే పద్ధతిని భారతదేశంలో -పవేశ పెట్టడం జరిగింది. పంటల ధరలు ఒక సంవత్సరం బాగా పడిపోతే వారు శిస్తు కోసం చాలా పంట అమ్ముకోవలసి వచ్చేది. అటువంటప్పుడు కుటుంబ పోషణ దుర్భరమై రుణ బాధ ఎక్కువయ్యేది. రైత్వారీ పద్ధతి మంచి పద్ధతి అయినా, అమలు పరచడంలో పరిస్థితులకు అనుగుణంగా మార్చుకోవడానికి వీలు కలగడం లేదు.

7) ఈ విధానంలో శిస్తు నిర్ణయించునపుడు అంతకు పూర్వం పండిన ఉత్పత్తులను అంచనా వేసి భూమి శిస్తు నిర్ణయించిరి. ఇది చాలా అశాస్త్రీయమైన అంశము. దీని వలన కొన్ని ప్రాంతాలలో మేలు రకమైన మూములు కలవారిపై తక్కువ పన్నులు విధాంచగా మరికొన్ని ప్రాంతాలలో తక్కువ సారము గల భూములు సాగుచేయు రైతులపై అధిక పన్నులు విధించిరి.

8) రైతులు శిస్తు చెల్లించని పక్షంలో వాటిని వసూలు చేసేటప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు ఎటువంటి అమానుష చర్యలకు ఒడిగట్టేవారో అనేక మంది కలెక్టర్లు తమ నివేదికలో తెలిపినారు. మన్రో అధికారంలో ఉన్నంత వరకు స్వయంగా అతడు అన్ని విషయాలూ తెలుసుకోవడం వల్ల పరిస్థితులు అంత అన్యాయంగా లేకపోయినా, అతడు వెళ్లిపోయిన తరవాత 30 సంవత్సరాల పర్యంతం ప్రజలు పడిన దువస్థలు ఇంతింతకాదు. ఒక నివేదికలో ఇట్లా ఉంది.

ఏ రైతు అయినా శిస్తు బకాయి ఉంటే, అతనికి గనక పెళ్ళి కావలసిన కూతురు ఉన్న పక్షంలో, ఎక్కువ కన్యాశుల్కం ఇవ్వడానికి తయారుగా ఉన్న ఒక తక్కువ కులం వాడికి ఆమెను ఇచ్చి వివాహం చేయమంటూ అధికారులు అతనిని బలవంతం చేసి, ఆ శుల్కం ద్వారా తమ శిస్తు వసూలు చేసుకొనేవారు. ఒక్కొక్కప్పుడు వారు రైతుల ఇళ్ళలో చొరబడి వంట పాత్రలను, రాట్నాలను తీసుకొని పోయేవారు. బకాయిదారుని గంటల కొలది ఎండలో నిలబెట్టేవారు. అన్నం తిన నివ్వక, మలమూత్రాదుల విసర్జన కయినా బయటికి పోకుండా నిర్భందించేవారు. పశువులకు మేత వేసుకొనిచ్చేవారు కాదు. మనిషి నడుము నుంచి తాడులో వేలాడదీసేవారు. కొరడాలతో కొట్టేవారు. చేతి వేళ్ళు వంచి మెలివేసేవారు. అతని జుత్తుకు గాడిదతోకతో కట్టి ఊరేగించేవారు. ఇటువంటి క్రూరమైన చర్యలు ఎన్ని తీసుకొనేవారో చెప్పడానికి వీలులేదు.

ప్రజాక్షేమం కోరి మన్రో రైత్వారీ పద్ధతి అమలులోకి తెచ్చినా, అందులో అనేక లోపాలు ఉన్నందువల్ల ఈ పద్ధతి కూడా ప్రజలకు ఉపయోగపడలేదు.

## 6.5 గ్రామ వారీ పద్ధతి :-

1804 నుంచి 15 సంవత్సరాల పాటు ఉత్తర సర్కారులు, నెల్లూరు, రాయలసీమ ప్రాంతాలలో గ్రామ పద్ధతి అమలు జరిగింది. 'పేష్ కుష్' చెల్లించని జమిందారుల నుంచి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనిన అక్కడ గ్రామపద్ధతిని ప్రవేశపెట్టింది. ఈ పద్ధతిలో గ్రామం మొత్తానికి కలిపి భూమి శిస్తు నిర్ణయమైంది. గ్రామాధికారి గ్రామంలోని వ్యవసాయదారులు ఎవరెవరు ఎంత చెల్లించవలసిందీ నిర్ణయిస్తాడు. శిస్తు గ్రామాధికారులు వసూలు చేస్తారు. ఈ పద్ధతి సక్రమంగా పని చేయలేదు. కొద్దికాలంలోనే దానికి స్వసి&త చెప్పి శాశ్వత శిస్తు పద్ధతి లేదా రైత్వారీ పద్ధతి ప్రవేశ పెట్టింది.

ఈ విధముగా ఆంగ్ల కంపెనీ పాలనా కాలములో ప్రభుత్వము ప్రధానముగా తన లాభాలను దృష్టిలో పెట్టుకొని పలు విధములైన భూమిశిస్తు విధానములను, వ్యవసాయ విధానాలను అనుసరించుట వలప తరతరాలుగా చెక్కుచెదరక యున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమై రైతు కూలీల సంఖ్య అధికమై గ్రామీణ అసమానతలు అధికమై సమాజం అశాంతికి గరి అయ్యెను. 1857-58 సంవత్సరాలలో జరిగిన గొప్ప తిరుగుబాటుకు ఇది కూడా ఒక కారణము.

## 6.6 సర్ థామస్ మన్రో :-

ఆంగ్ల కంపెనీ పాలనా కాలములో ఆంధ్రదేశ ప్రజల స్థితిగతులను మెరుగుపరచటానికి, వారి సంక్షేమాన్ని మనసా, వాచా కాంక్షించిన ఆంగ్ల ఉదారవాద పాలకులలో సర్‌థామస్ మన్రో అగ్రగణ్యుడు. 1800 సంవత్సరంలో అవతరించిన దత్త మండలాల ప్రథమ కలెక్టర్‌గా, తరవాత మద్రాస్ గవర్నర్ న్యాయ సలహాదారునిగా, చివరగా మద్రాస్ గవర్నర్‌గా దత్త మండలాల ప్రజలకు మన్రో చేసిన సేవ నిరపమానమైనది. ప్రజా సంక్షేమానికి కారన్‌వాలీస్ బెంగాల్ ప్రాంతంలోను, ఎలిఫిన్‌సోట్న్ బొంబాయి ప్రెసిడెన్సీలోను పాటుపడిన దానికన్నా దత్త మండలాలలో మన్రో ఎక్కువ పాటుపడినాడు. స్థానిక ప్రజలలో విశ్వాసము నిలిపి, వారి ఆదరాభిమానాలు చూరగొన్న అసాధారణ పాలనా దక్షుడు మన్రో. రమేశ్ దత్ మాటల్లో "ప్రజా సంక్షేమానికి తమ జీవితాన్ని ధారపోసిన కంపెనీ అధికారులలో మన్రో ప్రముఖులు".

బ్రిటీష్ తూర్పు ఇండియా వర్తక సంఘములోఒక సాధారణ సైనికునిగా మన్రో తన 19వ ఏట 1780లో ప్రవేశించాడు. మూడు, నాల్గు ఆంగ్ల-మైసూర్ యుద్ధాలలో పాల్గొన్నాడు. మహారాష్ట్ర యుద్ధాలలో కూడా వీరోచింగా పోరాడి ఆంగ్ల ప్రభుత్వ ప్రశంసలందుకొన్నాడు. మూడో మైసూర్ యుద్ధంలో టిప్పు సుల్తాన్ ఓడిపోయి, శ్రీరంగ పట్నం వద్ద ఆంగ్లేయులతో సంధి చేసుకొన్నాడు. ఆ సందర్భంలో వారికి లభించిన ప్రాంతాలలో బారామహల్ జిల్లా ఒకటి. దీనిని కెప్టెన్ దీడ్ కాక ముగ్గురు సైనికోద్యోగులు పరిపాలించేటట్లు కారన్‌వారిస్ ఏర్పాటు చేసినాడు. వారికి అక్కడి ప్రజల అలవాట్లు, భషలు తెలుసు, మన్రోను కూడా రీడ్ ఆధ్వర్యంలో బారా మహల్‌లో పనిచేయడానికి కారన్‌వాలీస్ పంపినాడు. ఇక్కడ ఏడేళ్ళపాటు పరిపాలనలో సమర్థుడైన కెప్టెన్ దీడ్ సహాయకునిగా పాలనాదక్షతను, ముఖ్యంగా భూమిశిస్తు విధానాలను నేర్చుకొనినాడు. ప్రథమంగా 'రైతువారీ' సిద్ధాంతాలను రూపొందించిన వాడు రీడ్. మన్రో వాటిని తన మేధా సంపత్తితో అవసరమైన రీతిలో మలచుకొనినాడు. 1793లో రీడ్‌నాటి గవర్నర్ జనరల్ అయిన కారన్‌వాలీస్‌కు ఐదవ రెవెన్యూ నివేదికను సమర్పించినాడు. ఆనాటికి దీడ్‌కు సహాయకునిగా ఉన్న మన్రో, దీడ్ నివేదికపై తన స్వంత అభిప్రాయాలను వ్యక్తం చేసినాడు. నివేదికలోని కొన్ని లోపాలు తెలియజేస్తూ మన్రో ఈ విధంగా

వ్యాఖ్యానించాడు. 'భూమిశిస్తు రైతు ఎంత చెలిల&ంచగలడనే ప్రాతిపదిక మీదకాక, పాలనావసరాలకు ఎంత ధనం కావలెనన్న విషయంపైన నిర్ణయం కావలె. అంతకుమించి ఎక్కువ వసూలు చేయడం న్యాయం కాదు, విజ్ఞత కాదు. ఎందుకంటే ఈ మిగులు ఆదాయం ప్రభుత్వ ఖజానాలో ఉండేదానికంటే వ&యవసాయదారుల చేతిలో ఉంటే దేశానికి లాభదాయకం కాగలదు''.

## కలెక్టర్‌గా మన్రో :-

హైదరాబాద్ నైజాం నిజాం ఆలీఖాన్ 1800లో ఆంగ్ల కంపెనీలో సైనిక సహాయ ఒడంబడికను చేసుకొని కడప, కర్నూలు, అనంతపురం, బళ్ళారి జిల్లాలను ప్రతిఫలంగా ఇచ్చాడు. వాటికి అనంతపురం కేంద్రంగా చేసి కంపెనీ ప్రభుత్వం మన్రోను కలెక్టర్‌గా నియమించింది. 1800 నుండి 1807 వరకు దత్త మండలాల కలెక్టర్‌గా మన్రో పని చేశాడు.

## పాలెగాళ్ళ అణచివేత :-

సర్‌థామస్ మన్రో ఏడేళ్ళపాటు ఎంతో ప్రతిభతో కలెక్టర్ పదవిని నిర్వహించినాడు. ప్రథమంగా అక్కడ శాంతి భద్రతలను కాపాడడంలోను, కంపెనీ ప్రభుత్వం వ్యవస్థను పటిష్టం చేయడంలోను కృషి చేసినాడు.

రాయలసీమ ప్రాంతంలో విజయనగర రాజుల కాలం నుండి గ్రామాధికారులుగా పాలెగాండ్రు అతి ప్రధాన పాత్ర పోషించిరి. వీరు భూమిశిస్తు వసూలు చేయు హక్కుతోబాటు సైన్యాన్ని కూడా పోషించెడివారు. వీరు దాదాపు స్థానిక ప్రభువుల వలె చెలామణి అగుచుండిరి. ఇటువంటి పాలెగాళ్ళు ఇంచుమించు 80 మంది రాయలసీమ అధికారాన్ని వంశ పారంపర్యముగా చెలాయించ సాగిరి. వీరిలో కొంతమంది 30 వేల వరకు సైన్యాన్ని కూడా కలిగి యుండిరి. కంపెనీ పాలనలో వీరు భూమిశిస్తు అధికారమును కలిగి యుండిరి. కాని మన్రో కలెక్టర్‌గా వచ్చి అస్తవ్యస్తంగా ఉన్న భూమిశిస్తు విధానాన్ని సంస్కరించి రైత్వారీ విధానాన్ని ప్రవేశపెట్టవలెనని నిర్ణయించాడు. దీనివలన తరతరాలుగా తాము అనుభవిస్తున్న హక్కులకు, హోదాలకు భంగము వాటిల్లునని ఇట్టి ఉదారవాద సంస్కరణల అమలునకు వ్యతిరేకంగా పలువురు పాలెగాళ్ళు కంపెనీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేయసాగిరి. కాని దృఢ నిశ్చయంతో మన్రో మద్రాస్ నుండి జనరల్ కాంప్‌బెల్ అను ప్రత్యే అధికారి నాయకత్వాన సైన్యాన్ని పిలిపించి తిరుగుబాటు చేయుచున్న పాలెగాళ్ళందరినీ అణచి వేశాడు. రాయలసీమ జిల్లాలలో శాంతి పరిస్థితులను నెలకొల్పినాడు. మన్రో అనుసరించిన కఠిన వైఖరి వలన చిరకాలం నుండి రాయలసీమ గ్రామలకు పట్టిన పీడ విరగడయ్యెను.

## రైత్వారీ విధానం :-

సర్‌థామస్ మన్రో గొప్ప యోధుడే కాక పరిపాలనాదక్షుడు. కారన్‌వాలీస్ పేరు ఎట్లైతే శాశ్వత శిస్తు విధానంలో ముడిపడి ఈ నాటికి చరిత్రలో మరువరాని పేరుగా నిలిచి పోయిందో అట్లే మన్రో పేరు కూడా రైత్వారీ సిద్ధాంతంతో ముడిపడి, చరిత్రలో ప్రసిద్ధికెక్కింది. ముఖ్యంగా మద్రాస& అతనికెంతో రుణపడి ఉంది. ప్రజల క్షేమం కోసం పాటుపడి తన జీవితాన్నంతా అందుకై ధారపోసిన కొద్దిమంది కంపెనీ ఉద్యోగస్తులలో మన్రో ఒకడు. మన్రోకు వ్యవసాయదారులంటే అభిమానము. వారికి కష్ట సమయాలలో కావలసిన సహాయాన్ని అందించినాడు. అతడు తెలుగుభాష చక్కగా నేర్చుకొనినాడు. రైతుల కష్ట సుఖాలను స్వయంగా పరిశీలించేవాడు. ఎటువంటి బందోబస్తూ లేకుండా నిర్భయంగా ప్రజల మధ్య సంచరించేవాడు.

ప్రథమంలో మన్రో దత్త మండలాలలో గల గ్రామాలన్నింటిని సర్వే చేయించి, ఆ గ్రామశిస్తును నిర్ణయించి దానిని

వసూలు చేయు బాధ్యతను ఆ గ్రామాధికారులకు అప్పగించెను. కాని ఈ విధానంలో గ్రామాధికారులుఅధికార దుర్వినియోగం చేసి అధిక మొత్తంలో శిస్తును వసూలు చేసి ప్రభుత్వానికి కొంత చెల్లించి అధిక మొత్తమును తమ స్వంతమును వినయోగించసాగిరి. ఇటువంటి దుష్ఫలితాలను తొలగించి రైతు శ్రేయస్సు దృష్ట్యా దత్త మండలాలలో 'రైత్వారీ విధానము' ఒక్కటే మార్గమని మన్రో నిశ్చయించి 1802లో శాస్త్రీయంగా అమలు చేశాడు.

రైత్వారీ విధానంలో భాగంగా గ్రామ భూములను సర్వే చేయించి పండే పంటను అనుసరించి భూములను మాగాణి, మెట్ట అని రెండు రకాలుగా విభజించాడు. సర్వే చేసిన భూములన్నింటికీ వరుసక్రమములో క్రమసంఖ్యను ఇచ్చాడు. ఈ క్రమ సంఖ్య ప్రకారం పట్టాలను రూపొందిచి వాటిని రైతులకు ఇచ్చాడు. ఈ పట్టాలలో భూమి క్రమసంఖ్య, రైతుపేరు, భూమి స్వభావం, పంటల తీరు, నిర్ణయించిన శిస్తు మొదలగు వివరాలన్ని నమోదు చేయబడెను. శిస్తును నిర్ణయించుటలో ఆ జిల్లాలో పూర్వము నుండి వ్యవసాయ ఉత్పత్తుల విలువను పరిగణనలోనికి తీసుకొనెను. ఈ విధానం ద్వారా వ్యవసాయం చేయు రైతు భూమి హక్కును కలిగి యుండి ఎటువంటి మధ్యవర్తులు లేక తాను చెల్లించు శిస్తును నేరుగా ప్రభుత్వానికి ధన రూపంలో చెల్లించు అవకాశం లభించెను.

రైత్వారీ విధానాన్ని మన్రో విజయవంతంగా అమలు చేసి తాను కలెక్టర్‌గా నున్న 7 సంవత్సరాల కాలంలో కంపెనీకి రెండు లక్షల పౌన్లకు పై అదనపు ఆదాయాన్ని భూమి శిస్తు ద్వారా సముపార్జించాడు.

దత్త మండలాలలో రైత్వారీ విధానాన్ని ప్రవేశ పెట్టడమే గాక ఆ ప్రాంతంలో నిరంతరం సంభవించు కరువు కాటకాలకు గురి అయిన ప్రాంతాలను సంర్శించి, అచటి రైతుల కష్ట సుఖాలను విచారించి అనేక నివారణ చర్యలను మన్రో గైకొన్నాడు. రాయలసీమ రైతులు మన్రోను కృషీవలుల బాంధవ్యునిగా కీర్తించిరి. రాయలసీమలో అనేక గ్రామాలలో రైతులు తమ పిల్లలకు మన్రోలప్ప, మన్రోలయ్య అని పేరు పెట్టుకొని మన్రోను శాశ్వతంగా గుర్తించుకొన్నారు.

దత్త మండలాల ప్రధాన కలెక్టర్‌గా 1800 నుండి 1807 వరకు పనిచేసి విశ్రాంతి కోసం స్వదేశం వెళ్ళినాడు. వెళ్ళే ముందు కంపెనీ అధికారులకు ఒక నివేదిక తయారు చేసి ఇచ్చినాడు. దీనినే 'మన్రో నివేదిక' అంటారు. ఈ నివేదికలో రైతులకు అనేక రాయితీలు సిఫారసు చేసినాడు. శిస్తు నిర్ణయం సర్వే రేటులో నాల్గవ వంతు తగ్గించవలెనని, శిస్తు సమంగా చెల్లించినంత కాలం వ్యవసాయదారునికి అతని భూమిపై స్వామ్యం కల్పించవలెనని, దిగుబడి తగ్గినప్పుడు శిస్తు మినహాయింపులు ఇవ్వవలెనని, చెరువులను ప్రభుత్వమే మరమ్మత్తు చేయించవలెనని, రైతుకు భూమిని కైలుకు ఇవ్వడానికి , అమ్మటానికి హక్కు కల్పించవలెనని, రైతుకు భూమిని కౌలుకు ఇవ్వడానికి, అమ్మటానికి హక్కు కల్పించవలెనని కోరినాడు. ఈ నివేదిక మన్రోకు రైతుల పట్ల గల అపారమైన అభిమానాన్ని వ్యక్తం చేస్తుంది.

## మద్రాస్ గవర్నర్‌గా మన్రో :-

స్వదేశానికి వెళ్ళిన మన్రో తిరిగి 1814లో 'న్యాయసంఘం' అధ్యక్షునిగా మద్రాస్‌కు వచ్చాడు. ఈ పదవిలో 1814 నుండి 1820 వరకు కొనసాగి మద్రాస్ నందు న్యాయపాలనా నిర్వహణలో గల అనేక లోపాలు సవరించెను. సుదీర్ఘ కాలం కంపెనీ ప్రభుత్వానికి మన్రో చేసిన సేవకు గుర్తింపుగా అతనిని 1820లో మద్రాస్ గవర్నర్‌గా నియమించుట జరిగెను.

మద్రాస్ గవర్నర్‌గా మన్రో 7 సంవత్సరాలు (180-27) పదవీ బాధ్యతలను నిర్వహించెను. ఈ కాలంలో తాను కలెక్టర్‌గా దత్తమండలాలలో విజయవంతంగా ప్రవేశపెట్టిన రైత్వారీ విధానాన్ని మద్రాస్ ప్రెసిడెన్సీలో పలు ప్రాంతాలలో ప్రవేశపెట్టినాడు.

కేవలము వ్యవసాయ రంగంలోనే గాక విద్యారంగంలోకూడా మన్రో అనేక అభివృద్ధి చర్యలు గైకొన్నాడు.

పదవీ విరమణకు ముందు తాను గాఢంగా ప్రేమించిన దత్త మండలాలను దర్శించడానికి వెళ్ళినాడు. కాని దురదృష్ట వశాత్తు పత్తికొండ వద్ద కలరా వ్యాధికి గురై మరణించినాడు. తాను ప్రేమించిన ప్రజల మధ్య అసువులు వీడిన సర్‌థామస్ మన్రో ధన్యజీవి.

### ఘనత :-

సర్‌థామస్ మన్రో ఇంగ్లండ్ లో జన్మించినా, భారతదేశమంటే అభిమానం గౌరవం ఉన్న వ్యక్తి. పాలనాదక్షునిగా, ప్రజారంజక పాలకునిగా మన్రో ఆంధ్రుల స్మృతిలో మిగిలిపోయినాడు. తాను క్రైస్తవుడైనా హిందూ మతం పట్ల, హిందూ సాంప్రదాయాల పట్ల ఎనలేని గౌరవం ఉన్న వ్యక్తి. రాయలసీమలోని అనేక దేవాలయాల మరమ్మత్తులకు, దైనిక పూజలకు, వేడుకలకు మాన్యాలు ఏర్పాటు చేసినాడు. పెద్ద చెప్పలి వద్ద ఉన్న అగస్త్యేశ్వరాలయం, జమ్మల మడుగులోని రామేశ్వర దేవాలయాల అభివృద్ధికి మన్రో పెద్ద మొత్తాలు ఇచ్చినాడు. హిందువుల పండుగలలో, వేడుకలలో మన్రో సరదాగా పాల్గొనేవాడు. 1813లో మన్రో బ్రిటీష్ పార్లమంఎటులో మాట్లాడుతూ భారతీయులు తెలివిగలవారు, కష్టజీవులు అని ప్రశంసించినాడు. నాగరికతా, సంస్కృతులలో భారతీయ స్త్రీలు ఆంగ్ల మహిళలకు ఏ మాత్రం తీసిపోరని చెప్పి వారిని విభ్రాంతులను చేసినాడు. 'నాగరికత దిగుమతి చేసుకొనే వస్తువు అయినట్లయితే దానిని మనం భారతదేశం నుంచి దిగుమతి చేసుకోవలె' నని నిర్భయంగా చెప్పినాడు. మన్రో ఆంధ్రులకు స్నేహితుడు, హితుడు, సన్నిహితుడు.

## 6.7 వ్యవసాయం - రైతుల పరిస్థితి :-

ఆంధ్రదేశంలో అత్యధిక ప్రజలకు జీవనోపాధి వ్యవసాయ రంగము. వీరిలో ఎక్కువ మంది వ్యవసాయదారులు పేదవారు. ఆంధ్రలో వరి ప్రధానమైన పంట. కంపెనీ వ్యవసాయాభివృద్ధికి ఎటువంటి శ్రద్ధ తీసుకొనలేదు. కంపెనీ పాలన చివరి కాలంలోనే కృష్ణా, గోదావరి నదులపై ఆనకట్టలు నిర్మించిరి. దీని వలన ఉత్తర సర్కారుల వ్యవసాయము రాయలసీమ కన్నా మెరుగైనది. నీటిపారుదల వసతులు కల్పించుటకు, చెరువులు మరమ్మత్తులు చేయించుట కాని, కాలువలు త్రవ్వించుటకు కాని కంపెనీ సుముఖత చూపలేదు. శిస్తు విధానాలు తరచు మారడం, భూమిశిస్తు వసూళ్ళలో ప్రదర్శించిన కాఠిన్యం రైతులను కడగండ్ల పాలు చేసినాయి. మనో వంటి పాలకులను వేళ్ళమీద లెక్కించవచ్చు. కంపెనీ అధికారులలో ఎక్కువ మంది రైతులను నిర్లక్ష్యం చేసినారు. అవినీతి నిండిపోయి శిస్తు వసూలులో కూడా అనేక దారుణాలు జరిగేవి. రైతులలో అనేక మందికి సేద్యం చేసే వకి&త లేదు. సామాన&యంగా అప్పులు తీసుకిన సేద్యం చేస్తే, వర్షాభావం వల్లకాని, వరదల వల్లకాని పంటలు నాశనమైతే రుణబాధ మిగిలేది. రాయలసీమ ప్రాంతంలోఎక్కువ మంది రైతులు ఒక ఏడాది వ్యవసాయదారులైతే మరుసటి ఏడాది రైతు కూలీలుగా మారేవారు. రైతులను రెవిన్యూ అధికారులు తినివేస్తున్నారని టకర్ 1824లో అభిప్రాయబడినాడు. రైతులు దోపిడీకి, అలక్ష్యానికి గురైనారని జాన్‌బ్రూస్ నోర్టన్ పేర్కొన్నాడు. అంతేగాక ఆహారపంట కన్నా వాణిజ్య పంటకు ప్రాధాన్యత ఇచ్చుట వలన ప్రజలు ఆహాధాన్యాల సమస్యను ఎదుర్కొనవలసి వచ్చెను. కంపెనీ ప్రభుత్వము అనుసరించిన విధానాల వలన వ్యవసాయరంగం అధోగతి పాలయ్యెను.

### 6.7.1 కంపెనీ పాలనకు ముందు వ్యవసాయ రంగం :-

ఆంధ్ర ప్రాంతం బ్రిటీష్ తూర్పు ఇండియా వర్తక సంఘము పాలనలోకి రాక పూర్వము ఈప్రాంతపు రైతు రెండు

విధాలుగా బాధలకు గురి అగుచుండెను. అవి 91) భూమి హక్కులు లేక జమిందార్లు, భూస్వాములు లేక పాలెగాళ్ళ ఆధీనంలో ఇంచుమించు వ్యవసాయ కూలీలుగా పలు బాదలు అనుభవించిరి. (2) కోస్తా ప్రాంతాలలోఅతివృష్టి, రాయలసీమ ప్రాంతంలో అనావృష్టి ఫలితంగా పంటలకు నష్టము వాటిల్లి ఆర్థికంగా దెబ్బతినెడివాడు. ఎవరైతే భారతీయ సమాజానికి వెన్నెముక వంటివారో వారే చరిత్రలో నిర్లక్ష్యము చేయబడిరి. రైతుల స్థితిగతులను పట్టంచుకొన్నవాడు లేదు. స్వర్ణయుగమని కొంతమంది చరిత్రకారులు భ్రమపడిన శ్రీకృష్ణదేవరాయల కాలంలోనే రాయలసీమ ప్రాంతంలో రైతులు అధిక శిస్తులను చెల్లించలేక తమ పిల్లలను సైతం అమ్ముకొను దుస్థితికి దిగజారినారని పోర్చుగీస్ యాత్రికుడు బార్బోసా తెలియచేసాడు. ఇటువంటి హీనస్థితిలో నున్న రైతు కంపెనీ పాలనలో తమ జీవన విధానము మెరుగుపడునని ఆశించాడు.

## 6.7.2 కంపెనీ పాలనలో వ్యవసాయరంగం :-

18వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌లో వచ్చిన పారిశ్రామిక విప్లవం ఆంధ్రదేశ వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా ప్రభావితమొనర్చినది. ఈ విప్లవ ఫలితంగా ఆంధ్రదేశంలో చేతివృత్తులు, గ్రామీణ పరిశ్రమలు క్షీణించగా ఉపాధి కోల్పోయిన వేలాది మంది కార్మికులు, చేతి వృత్తులవారు బ్రతుకు తెరువుకై వ్యవసాయ కూలీలుగా మారినారు. ఫలితంగా వ్యవసాయ రంగంపై ఒత్తిడిఅధికమయింది. ఆంధ్రదేశంలో అత్యధిక ప్రజానీకం వ్యవసాయ రంగంపై ఆధారపడవలసి వచ్చెను. ఆంగ్లేయులు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యము చేయుట వల్ల ప్రజలు అనేక బాధలు అనుభవించవలసి వచ్చెను. ఆంగ్ల పాలనలో ఆంధ్రదేశంలో సంభవించిన కరువు కాలకాలకు అత్యధిక ప్రజానీకం వ్యవసాయరంగంపై ఆధారపడుట ఒక ముఖ్య కారణమని చెప్పవచ్చు. పారిశ్రామిక విప్లవ ఫలితంగా ఆంగ్లేయులు తమ పరిశ్రమలకు కావలసిన ముడిసరుకుల కొరకు తన వలస రాజ్యాలపై ఆధారపడవలసి వచ్చెను. దాని ఫలితంగా వారు భారతదేశంలో వాణిజ్య పంటలను ప్రోత్సహించిరి. అనగా వారు రైతులు పండించు పంటలలో కూడా మార్పులు చేసిరి. ఆహార ధాన్యాలను పండించుటను నిరుత్సాహ పరిచిరి. వాణిజ్య పంటలైన ప్రత్తి, పొగాకు, నూనెగింజలు, నీలిమందు మొదలగు పంటలను ప్రోత్సహించిరి. దీనివల్ల ఆంధ్రదేశంలో ఎన్నడూ లేనంత ఆహార ధాన్యల కొరత ఏర్పడి ధరలు పెరిగి సామాన్య ప్రజానీకపు జీవితం దుర్భరమయ్యెను. పారిశ్రామిక విప్లవ ఫలితంగా ఆంధ్రలోని గ్రామాలలోవ్యవసాయం దెబ్బ తిని, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించక, వ్యవసాయ పరికరాలకు అత్యంత ధరలు చెల్లించలేక రైతు అనేక బాధలకు గురై దుర్భర దారిద్ర్యాన్ని అనుభవించవలసి వచ్చింది. దేశానికి వెన్నెముక అయిన వ్యవసాయ రంగం దెబ్బతినుట వలన గ్రామాలు ఆర్థిక దుస్థితి పాలయినవి.

పూర్వం చెరువులు, బావుల వల్ల నీటి పారుదల సౌకర్యం కల్పింపబడేది. ఆంగ్లేయులు గోదావరి, కృష్ణా నదులకు ఆనకట్టలు కట్టి డెల్టా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారు. కాని ఆంధ్రదేశంలోని ఇతర ప్రాంతాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించుటలో వారు శ్రద్ధ వహించలేదు. ఫలితంగా 1805, 1811, 1833, 1839 సంవత్సరాలలోఆంధ్రదేశంలోని వివిధప్రాంతాలలో క్షామం ఏర్పడి ప్రజలు పలు ఇక్కట్లు పాలైనారు.

కంపెనీ పాలన ప్రారంభమైన తరవాత ఉత్తర సర్కారులలో శాశ్వత శిస్తు నిర్ణయ విధానం క్రింద వ&యవసాయాన్ని జమిందార్లకు అప్పగించుట జరిగెను. దత్త మండలాలలో సర్‌థామస్ మన్రో కలెక్టర్‌గా వచ్చి రైత్వారీ విధానాన్ని ప్రవేశపెట్టాడు. కొన్ని ప్రాంతాలలో గ్రామవారీ పద్ధతి అమలులో మంది రైత్వారీ విధానంలో కొంత వరకు రైతు క్షేమం కొరకు కృషి జరిగినా మొత్తం మీద రైతులు ఈక్రింది సమస్యలలో అనేక బాదలు అనుభవించారు.

**అధిక శిస్తు :-**

ఉత్తర సర్కారులలో అమలులో నున్న శాశ్వత శిస్తు నిర్ణయ విధానము రైతులపై పన్నుల భారాన్ని అత్యధికం చేసింది. దీనికి కారణం ఈ విధానంలో కంపెనీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జమిందారు ప్రభుత్వానికి చెల్లించవలసిన మొత్తం నిర్ణయించిందే గాని, జమిందారులు రైతుల వద్ద నుండి ఎంత వసూలు చేయవలెననే విషయాన్ని జమిందారుల ఇష్టానికి వదిలి వేసింది. దీని వల్ల దురాశపరులైన జమిందార్లు పంటలు పండినా పండక పోయినా రైతులను పీడించి, వారి ఆస్తులను జప్తు చేసి పన్నులు వసూలు చేయసాగారు. ఇటువంటి విధానంలో రైతు వ్యవసాయం చేయుట అనునది కత్తిమీద సాము వంటిది.

దత్త మండలలలో ప్రవేశపెట్టిన రైత్వారీ విధానంలో కూడా అనేక లోపాలు ఉండుట వలన రైతులపై పన్నుల భారము అధికమయ్యెను. రెవిన్యూ అధికారుల లంచగొండి తనమునకు రైతులు గురైరి. శిస్తును నిర్ణయించునపుడు జిల్లాలను ప్రాతిపదికగా తీసుకొని ఆ జిల్లాలో పూర్వపు ఉత్పత్తులను అంచనా వేసి శిస్తును నిర్ణయించిరి. దీని వలన కొన్ని నాసిరకపు భూములపై అధిక పన్నులు, కొన్ని మేలు రకపు భూములపై తక్కువ పన్నులు విధించుట జరిగెను. రైత్వారీ విధానంలో కూడా దాదాపు రైతు పండించిన పంటలో 50% శిస్తుగా చెల్లించవలసి వచ్చెను. దత్త మండలాలలోని రైతులు శిస్తును చెల్లించుటకు తమ భూములను కుదువ పెట్టుట లేక విక్రయించవలసి వచ్చెడిది. నాటి రైతుల దుస్థితిని సర్‌థామస్ మన్రో స్వయంగా అంగీకరించాడు.

## సరి లయిన రుణ సౌకర్యం లేకపోవడం :-

కంపెనీ పాలనకు ముందువలె కంపెనీ పాలనా కాలంలో అతివృష్టి, అనావృష్టిలకు గురై ఆర్థికంగా చితికి పోయిన రైతును ఆదుకొనుటకు సరైన రుణసౌకర్యం లభించెడిది కాదు. రైతులు దురాశపరులైన వడ్డీ వ్యాపారస్తుల కబంధ హస్తాలలో చిక్కుకొని పోయిరి. రైతు పండించిన పంటలో సగం పన్ను రూపంలో ప్రభుత్వానికి పోగా మిగిలిన సగం వడ్డీలు, రుణాల రూపంలో వడ్డీ వ్యాపారుల దోపిడీకి సరిపోయేది. కంపెనీ ప్రభుత్వం తక్కువ వడ్డీలో రైతుకు రుణ సహాయం చేయుటకు ఎటువంటి ప్రయత్నాలు చేయలేదు.

## నీటి వనరులు లేకపోవడం :-

దత్త మండలాలలో వ్యవసాయం ప్రధనంగా వర్షాలపై ఆధారపడింది. ఉత్తర సర్కారులలో కృష్ణా, గోదావరి నదులకు వచ్చు వరదల వల్ల రైతులు నష్టపోయెడివారు. 1847లో సర్ ఆర్థర్ కాటన్ కృషి వల్ల గోదావరి నదిపై ధవళేశ్వరం వద్ద, 1853లో విజయవాడ వద్ద కృష&ఆణనదిపై ఆనకట్టలు నిర్మించుట మినహాయించి పంట పొలాలకు నీటి పారుదల సౌకర్యం కల్పించుటకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదు. అందువల్లనే కంపెనీ పాలనాకాలంలో ఆంధ్రదేశము అనేక కరువు కాటకాలకు గురి అయ్యెను.

## శిస్తు చెల్లింపులో ఆంక్షలు :-

దత్త మండలాలలో మన్రో రైత్వారీ విధానం ప్రవేశ పెట్టిన తరవాత శిస్తును, ధాన్య రూపంలో కాక ధన రూపంలోనే రైతు చెలిల&ంచ వలసి వచ్చెను. శిస్తు చెల్లించుటకు రైతు పంటలు పండిన వెంటనే విక్రయించవలసి వచ్చెను. వీరి బలహీనతను గమనించిన వ్యాపారులు అతి తక్కువ ధరలకు రైతుల నుండి ధాన్యమును కొనుగోలు చేసిరి. దీని వల్ల రైతులు దారుణంగా

నష్టపోయిరి.

## 6.7.3 బ్రిటీష్ రాణి పాలనలో వ్యవసాయ రంగం :-

బ్రిటీష్ రాణి పాలనాకాలంలో (1858-1947) ఆంధ్రదేశంలోని వ్యవసాయ రంగంలో చెప్పుకోదగిన మార్పులు జరుగలేదు. కృష్ణా, గోదావరి నదులపై నిర్మించిన ఆనకట్టల వల్ల కోస్తా ప్రాంతంలో కొంతవరకు నీటి పారుదల సౌకర్యం ఏర&పడింది. 1872లో పూర్తి చేయబడిన కర్నూలు-కడప కాలువ వల్ల రాయలసీమలో నీటిపారుదల సైకర్యం ఏర్పడింది. కాలువలు, చెరువులు నిర్వహణలోని లోపాల వల్ల వ్యవసాయ ఉత్పత్తి కొంత వరకు తగ్గింది.కంపెనీ కాలంలో రైతుల సాధారణ జీవితం అధ్వాన్నముగా ఉండేది. సార్వభౌముని కాలంలో కూడా ఈ పరిస్థితులే కొనసాగినవి. భూమిశిస్తు వసూలులో ఆంగ్లేయులు అనుసరించిన పద్ధతుల వల్ల రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. ఆనాడు ఆంధ్రదేశంలో సాగులో ఉన్న భూములలో మూడో వంతు భూమి జమీందారుల ఆధీనంలో ఉండేది. జమిందారులు రకరకాల పన్నులతో రైతులను పీడించేవారు. రైత్వారీ విధానం అమలులో వున్న చోట్ల కూడా రైతుల పరిస్థితి ఏమంత మెరుగుగా లేదు. పన్ను భారం అధికంగా ఉండేది. పన్ను చెల్లించని రైతులను నానావిధాలుగా హింసించేవారు. నిజాం పాలనలో ఉన్న తెలంగానా రైతుల పరిస్థితి ఎంతో దయనీయంగా ఉండేది. వారు పన్ను గుత్తదారుల చేత అనేక విధాలుగా పీడింపబడేవారు.

బ్రిటీష్ ప్రభుత్వం వ్యవసాయ రంగం పట్ల చిన్నచూపు చూసినందు వల్ల ఆంధ్రదేశం తరచుగా దుర్భిక్ష పరిస్థితులకు గురి అయ్యేది. 19వ శతాబ్దం ఉత్తరార్ధంలో రాయలసీమ ప్రాంతంలో దాదాపు 11 కరువులు సంభవించినాయి. కర్నూలు-కడప జిల్లాలలో వేలాది ప్రజలు రోడ్లప్రక్కనే మరణించారు. ఈ కరువులలోధాన్యపు దొంగతనాలు ఎక్కువైనవి. అంతేగాక క్రైస్తవ మతంలోకి మర్చి వేసినవి. 20వ శతాబ్దం ప్రారంభం నాఇకి వ్యవసాయ రంగంలో కొంత అభివృద్ధి పాధించబడింది.రాష్ట్రంలోప్రత్యేక వ్యవసాయ శాఖ ఏర్పాటు చేయబడింది. ఈ శాఖ ఆధ్వర్యంలో కొత్త రకం వంగడాలు, పనిముట్లు మొదలైన వ్యవసాయ సంబంధ విషయాలలో అనేక పరిశోధనలు జరిగినవి. ఈ కాలంలోనే రైతులకు పరపతి సౌకర్యాన్ని కల్పించడానికి సహకార సంస్థలు స్థాపించబడినవి.కాని అరకొరగా ఉన్న ఈ పథకాల వల్ల రైతుల పరిస్థితి ఏ మాత్రం బాగుపడలేదు.

## 6.8 ఆంధ్రదేశంలో క్షామాలు :-

వ్యాపారం కోసం భారతదేశం వచ్చిన ఆంగ్లేయులు క్రమక్రమంగా భారత భూహాగాలను ఆక్రమించి పరిపాలన ప్రారంభించారు. 1788 నాటికి ఉత్తర సర్కారులు, 1800లో దత్త మండలాలు, 1802లో నెల్లూరు, చిత్తూరు జిల్లాలు ఆంగ్లేయుల పాలనలోకి వచ్చినవి. 19వశతాబ్ది ఆరంభము నాటికి తెలంగాణ మినహా మిగిలిన ఆంధ్రదేశమంతా బ్రిటీష్ తూర్పు ఇండియా వర్తక సంఘం ఏలుబడిలోనికి వచ్చినవి. కంపెనీ వారు వ్యాపారం నిమిత్తం ఏర్పరచిన పాలనా విధానాన్ని రద్దు చేసి దాని స్థానంలో ఉత్తర సర్కారులు పొందిన తరవాత పరిపాలనా విధానంలో మార్పులు చేసి నూతన పాలనా విధానాన్ని ప్రవేశపెట్టిరి. ఫలితంగా ఆంధ్రదేశ ఆర్థిక, సాంఠిక పరిస్థితులలో గణనీయమైన మార్పులొచ్చాయి.

భారతదేశంలోని ప్రజలు అనాదిగా వ్యవసాయం చేసుకొంటూ జీవనం చేసేవారు. భూమి సాగుబడికి, పంటలు సండటానికి, నీటి సైకర్యాలు అవసరము. వరదలు, వర్షాలు విపరీతంగా వచ్చి నీరెక్కువయినా, అసలే నీరు లేక పోయినా పంటలకు ప్రమాదము. వర్షాలపైన భారత దేశ వ్యవసాయం ఆధారపడింది. నేటికి కూడా తరచూ వర్షాలు లేక క్షామానికి గురి కావడం, సర్వసాధారణమయిపోయింది. అట్లాగే కొన్ని సందర్భాలలో అకాల వర్షాలు కురవటం మూలాన పంటలు నాశనమయిపోయి,

ప్రజలు క్షమ బాధితులు కావడం కూడా కొత్తకాదు. ఈ విధంగా ప్రకృతి మీద ఆధారపడటం వల్ల లక్షలాది 5పజలు ప్రాణాలు కోల్పోబటం న్యాయం కాదని ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనవలసిన అవసరం ఉందని ముఖ&యంగా 19వ శతాబ్దం నుంచి ఆంగ్ల ప్రభుత్వం భావించింది. అంతేగాక ఒక్కొక్కసారి దేశంలో ఒక్కొక్క ప్రాంతంలో మాత్రం కరువు సంభవించగా మిగతా ప్రాంతాలలో పంటలు బాగా పండేవి. కనుక ఆంగ్ల ప్రభుత్వానికి క్షామ నివారణ ఒక సమస్యగా పరిణమించింది.

## 6.8.1 కంపెనీ పాలనా కాలంలో క్షామాలు :-

కంపెనీ పాలనా కాలంలో ఆంధ్రదేశంలో అనేక క్షామాలు సంభవించినాయి. నీటి పారుదల సౌకర్యాలు లేకపోవడం, పన్నుల బాద, జనాభా పెరుగుదల, ప్రభుత్వ అలక్ష్య వైఖరి, కుటీర పరిశ్రమలు నశించి ప్రజలందరూ భూమిపై ఆధారపడవలసి రావడం మొదలైన మానవ నిర్మిత కారణాలతో బాటు ప్రకృతి వైపరిత్యాలు తోడై అనేక చోట్ల అనేక సమయాలలో కరువు కాలకాలు ఏర్పడినాయి. ఈ సందర్భంలో మరో విషయం తెలుసుకోవలె. ఓఆమాలు వచ్చినపుడు ఆంగ్లేయ సామ్రాజ్యంలో ప్రజలు కష్టాలు పడినట్లే వారు రాక పూర్వం కూడా అంత కష్టపడేవారా అను విషయం గురించి చరిత్రలో ఎక్కువ ప్రస్తావన రాలేదు. ఒకవేళ ప్రజలు అంత బాధకు గురి కాకపోవచ్చు. పరిస్థితులు ఆంగ్లేయులు వచ్చిన తరవాత మారి ఉండవచ్చు. దీనిలో కొంతవరకు నిజము ఉన్నది. ఎందుకంటే (1) ఆంగ్లేయులు రాకపూర్వం భారతదేశ ధాన్యాలు విదేశాలకు ఎగుమతి అయ్యేవి కావు. (2) ప్రభుత్వము, జమిందార్లు అప్పులిచ్చేవారు, పన్నులు వసూలు చేసేవారు. ఆంగ్లేయుల కాలంలో ప్రజల మీద కొంతయినా కనికరించక వారి మీద రోజురోజుకి ఒత్తిఇ తీసుకువచ్చి వారిపై కఠినంగా ప్రవర్తించి వారిని హింసించేవారు. (3) ఆంగ్లేయులు కలగచేసిన సౌకర్యం వల్లనో, విదేశీయులు ఎక్కువ సంఖ్యలో దేశంలోస్థావరం ఏర్పరచుకోవడం వల్లనో, విదేశీయులు ఎక్కువ సంఖ్యలో దేశంలో స్థావరం ఏర్పరచుకోవడం వల్లనో నానాటికి జనసంఖ్య ఎక్కువయింది. అందుకు తగ్గట్లు ఎక్కువ భూమి సేద్యంలోనికి రాలేదు. సండిన పంటలు ప్రజలకు సరిపోయేవి కావు. (4) అందుచేత ఆస్తి విలువ తగ్గి అవసరానికి 75 నుంచి 135 శాతం వరకు వడ్డీ ఇచ్చుకోవడానికి కూడా ప్రజలు తయారుగా ఉండవలసి వచ్చింది. (5) పూర్వ కాలంలో అడవులలోకి పవువులను తోలేవారు. అవి అక్కడ పొద్దస్తమానం మేసి ఇండ్లకు తిరిగి వచ్చేవి. కాబట్టి వాటి మేత వ్యవసాయదారులకు కష్టమనిపించలేదు. కాని ఆంగ్లేయులు అడవులనన్నీ స్వాధీనం చేసుకొని రైతులు తమ పశువులను అడవులకు తోలనిచ్చేవారు కాదు. ముఖ&యంగా కరువు కాటకాలతో మనుష్యులకే తిండి దొరకని కాలంలో ఈ పశువులకు ఆహారం లభించక ఆకలితో అలమటించి మరణించేవి. అవే అడవులలో మేయగలిగి వుంటే ఈ పశు నష్టం ఉండేది కాదు. (6) విత్తనాల కోసం అవి కొంత ధాన్యం వ్యవసాయదారులు నిలవ చేసుకొనేవారు. కాని ఈ కొత్త ప్రభుత్వం వారికి కొత్త పరిస్థితులలో ఆఖరి గింజ వరకు అమ్ముకొంటేనే గాని గడిచేది కాదు. అందుకని విత్తనాలు కావలసినప్పుడు ఎక్కువ ధర పెట్టి కొనవలస వచ్చేది. (7) గ్రామాలలో పరిశ్రమలన్నీ ధ్వంసం కావడం, ప్రజలంతా వ్యవసాయం మీద ఆధారపడటం వల్ల సాగుబడిలో ఉండే ఆ భూమే ఇపుడు ఎక్కువ మందికి తిండి పెట్టవలసి వచ్చింది. (8) ఆంగ్లేయులు భూభాగాలను జయించి సామ్రాజ్యం స్థాపించుకోవడంలో వహించిన శ్రద్ధ ప్రజలపై చూపలేదు. కనుక క్షామాలు వసే&త పూర్వం ప్రజలు తట్టుకొన్నట్లు కంపెనీ కాలంలో తట్టుకోలేక మరణ బాధకు విపరీతంగా గురి అయ్యేవారు. ప్రభుత్వం తీసుకొనే చర్యలు చాలా తక్కువగా ఉండటం చేత ప్రజలకు ఎటువంటి ఉపయోగం కలిగించేవి కావు.

## ఉత్తర సర్కారులు :-

కంపెనీ పాలనా కాలంలో ఉత్తర సర్కారులలో కరువు కాటకాలు సర్వసామాన్యమయ్యెను. అట్టి కరువు కాటకాలలో ప్రముఖమైనవిః

1. 1791లో ఉత్తర జిల్లాలైన గంజాంలోను, విశాఖపట్నంలోను తీవ్రమైన తిండిగింజల కొరత, పశుగ్రాసం కొరత ఏర్పడటం వల్ల వేలాది మంది చనిపోయినారు.

2. 1802లో ఉత్తర సర్కారులలో తీవ్ర కరువు వాటిల్లి రైతులు అష్టకష్టాలు పడిరి.

3. 1823-24లో మచిలీపట్నం ప్రాంతంలో క్షామ పరిస్థితులు ఏర్పడినాయి. తొలిసారిగా కంపెనీ ప్రభుత్వం కొంతవరకు క్షామ పీడిత ప్రజలకు సహాయ కార్యక్రమాలు ప్రారంభించింది. బియ్యం బెంగాల్ నుంచి దిగుమతి చేసుకోవడానికి ప్రత్నించింది. అయినా ఆకలి చావులు తప్పలేదు. కన్న పిల్లలకు సైతం రైతులు తిండి పెట్టలేని పేదరికం అనుభవించిరి.

4. 1833లో గుంటూరు ప్రాంతంలో సంభవించిన క్షామము అన్నిటికన్నా ఘోరమైంది. సుమారు 38వేల చదరపు మైళ్ళ విస్తర్ణంలో 50 లక్షల మంది కరువుతో విలవిలలాడినారు. ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు చాలా ఆలస్యంగా ప్రారంభమైనాయి. అవి కూడా చాలా స్వల్పం. ఈ కరువు వల్ల సుమారు ఒక లక్ష మంది చనిపోయి ఉంటారని అంచనా. పశునష్టం లెక్కవేయడానికి వీలు లేదు.

5. ఇదే సమయంలో నెల్లూరు, రాజమండ్రి ప్రాంతాలలో కూడా క్షామ పరిస్థితులు ఏర్పడినాయి. కాని అవి గుంటూరు క్షామంలో పోలిస్తే అంత తీవ్రమైనవి కావు. దుర్భిక్ష పరిస్థితులతో పాటు, రోగాలు, దోపిడీలు సర్వసామాన్యము.

## దత్త మండలాలు :-

దత్త మండలాలలో కంపెనీ పాలన 1800లో మాత్రమే ఏర్పడింది. 1803లో ఉత్త మండలాలలో వర్షాభావం వల్ల క్షామ పరిస్థితులు ఏర్పడినాయి. క్షమ కాలంలో 25వేల మంది చనిపోయినారు. ప్రభుత్వము ఎటువంటి సహాయ చర్యలు తీసుకోలేదు. కంపెనీ పాలనలో కరువు నివారణ చర్యలను గురించి అధికారులు ఆలోచించలేదు. ఫలితంగా ప్రజలు అనేక ఇక్కట్లకు గురి అయినారు.

## నివారణ చర్యలు చేపట్టకపోవడం :-

ఉత్తరసర్కారులలో, దత్త మండలాలలో కంపెనీ ప్రభుత్వము కరువు కాటకాల సమయంలో చెప్పుకోదగిన నివారణ చర్యలు చేపట్టలేదు. అందువల్ల 18వ శతాబ్దంలో ఆంధ్రదేశంలో రైతుల పరిస్థితి అత్యంత దారుణముగా ఉండెను. కంపెనీ ప్రబుత్వము తన వ్యాపార సరళిని కొంతవరకు మార్చుకొని యున్న యెడల ఈ క్షామముల వల్ల వాటిల్లిన నష్టం నుండి రైతును కొంత వరకు ఆదుకొని ఉండుటకు అవకాశము కలిగెడిది. ఇన్ని విధాలుగా ప్రభుత్వం చేతిలోను, జమిందార్లు, వడ్డీ వ్యాపారస్థుల దోపిగీలకు గురియైన రైతులో అసంతృప్తి రగిలి తదనంతర కాలంలో అనేక ప్రాంతాలలో రైతాంగ పోరాటములు సంభవించినాయి.

జి.థామ్సన్ అనే చరిత్రకారుడు 1838లో తన పుస్తకం 'ఇండియా అండ్ ది కాలనీస్' లో ఈ రీతిగా వ్యాఖ్యానించాడు. హిందూ, మహమ్మదీయపాలకులు నీటి వసతి కోసం అనేక బావులు, కాలువలు తవ్వించి, మంచి రోడ్లు వేసి ప్రజల అవసరాలను తీర్చినారు. కాని వారి తరవాత వచ్చిన ఆంగ్లేయులు ఎప&పటికప్పుడు ఆ కాలవలను, బావులను బాగుచేయించనందువల్ల అవి నిరుపయోగమయినాయి. కొత్తవైనా తవ్వించలేదు. అందుకే దేశంలో క్షామాలు తరచు రావడం, ప్రజలు బాధపడటం జరుగుతుండేవి. ఇదే అభిప్రాయాన్ని 1854లో సర్ ఆర్థర్‌కాటన్ తన పుస్తకం 'పబ్లిక్ వర్క్స్ ఇన్ ఇండియా' లో వెల్లడించినాడు. మరో చరిత్ర కారుడు

మాంట్ గోమేరీ మార్టిన్ తన పుస్తకం 'ది ఇండియన్ ఎమ్పైర్, 1858'లో ఈ అభిపాయంలో ఏకీభవించాడు.

ఈ సందర్భాలలో ఏ ప్రదేశంలోనైనా కాటకం సంభవిస్తే లక్షలాది ప్రజలు మరణించేవారు. వ్యాపారస్థులు మాత్రం ఉన్న కొద్ది ధాన్యం ప్రజలకందుబాటులోకి రానివ్వకుండా నిలవ చేసేవారు. భూములు బీడుపడిపోయినందువల్ల వాటిని కొనుగోలు చేసేవారు లేకపోయినారు. కాబట్టి భూముల నమ్మి ఎక్కువ ధరకైనా తిండి గింజలు కొనడానికి ప్రజలకు వీటుపడేది కాదు. పశువులేమైన జీవించి ఉంటే వాటిని ఇంట్లో సామానులను అమ్మేసేవారు. నగలు కుదువ పెట్టేవారు. ఇవన్నీ అయిపోయిన తరవాత ఆహారం కోసం దేశాల వెంబడి పోయేవారు. కొన్ని సందర్భాలలో తల్లులు ఆకలి భరించలేక తమ బిడ్డలను అమ్మివేసి కొన్ని రోజులకు సరిపడే ఆహారం సంపాదించుకొనేవారు. మరికొంత మంది ఆత్మహత్య కూడా చేసుకొనేవారని రాయల్ కమీషన్ తన అభిప్రాయాన్ని వెల్లడించింది.

## 6.82. బ్రిటీష్ సామ్రాజ్య పాలనా కాలంలో క్షామాలు :-

కంపెనీ ప్రభుత్వం రద్దయి చక్రవరి&త ప్రభుత్వం భారతదేశంలో స్థాపితమైన తరవాతనే క్షామ నివారణకు మార్గాలు పరిశోధించడానికి ప్రభుత్వం నిశ్చయించింది. 1869లో వాయవ్య రాష్ట్రంలో కరువు సంభవిచంనపుడు క్షామ బాధితుల విముక్తి కోసం ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది. 1866లో ఒరిస్సాలో క్షామం సంభవించగా ప్రభుత్వం ఒక సలహా సంఘాన్ని నియమించింది. కాని సహాయం ఆలస్యం కావడం వల్ల లాభం లేకపోయింది. 1876-78 మధ్య మైసూర్, హైదరాబాద్, బొంబాయి, మద్రాస్, ఉత్తరప్రదేశ్‌లలోక్షామం వచ్చింది. ప్రభుత్వము క్షామ బాధితులకు అనేక సౌకర్యాలు కల్పించింది. కాని ఇవి అందరి అందుబాటులో లేనందువల్ల సుమారు 8 లక్షల మంది మరణించారు. 1880లో లిట్టక గవర్నర్ జనరల్‌గా వున్న కాలంలోసర్‌రిచర్డ్ స్ట్రాచీ అధ్యక్షతన మరొక క్షామ నివారణ సంఘం ఏర్పాటయింది. ఈ సంఘం అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి అనేక అంవాలతో ఒక నివేదికను సమర్పించింది. నాటి నుండి ఎక్కడ క్షామం వచ్చినా ప్రభుత్వం పై నివేదికను అనుసరించేది. 1896-97, 1899-1900లో సంయుక్త రాష్ట్రాలలో, బీహార్ మధ్య ప్రాంతంలో, మద్రాస్, బొంబాయి రాష్ట్రాలలో కాటకం వచి&చయనపుడు మూడు కోట్ల నలభై లక్షల మంది క్షామ బాధకు గురి కావడం జరిగింది. వెంటనే ప్రభుత్వం తనకు చేతనయిన సహాయం చేసింది. 1900లో క్షామ నివారణను పరిశీలించడానికి సర్ ఆంథోని మాక్‌డోనెల్ అధ్యక్షతన కొత్త సంఘం నియమితమయి స్ట్రాచీ సంఘం చేసిన సూచనలను ఆమోదించడమేగాక కొన్ని కొత&త సూచనలు చేసింది. ఈ సూచనలు అమలులోకి వచ్చిన తరవాత -పజలు ఎప్పుడో తప్ప క్షామం వల్ల పూర్వం పడినంత కష్టం పడటానికి అవకాశం తప్పిపోయిందని చెప్పవచ్చు. 1919లో మాంటేగు చెమ్స్ ఫర్డ్ సంస్కరణలు క్షామ నివారణకు కొన్ని సూచనలు చేసింది. ఈ సూచనల్లో భాగంగా క్షామ నివారణ నిధి ఏర్పాటయింది.

## 6.8.3 కరువు కాటకాల ప్రభావం :-

కరువు కాలకాలు సంభవించినా 18వ శతాబ్దం వరకు ప్రజలకు కొరత లేకుండా నడచింది. ఆహారధాన్యాల ధరలు తక్కువగా ఉండడం వల్ల, ఉత్పత్తి సమృద్ధిగా ఉండటం వల్ల సామాన్యులు కూడా సుఖ జీవనం చేసినారు. బ్రిటీష్ పాలనకు ముందు రైతుల పరిస్థితి బాగుందని ఈశ్వరీ ప్రసాద్, మజుందార్‌లు అభిప్రాయపడినారు. బ్రిటీష& పాలనా కాలంలోక్షామం వల్ల అనేక మంది రైతులు తమ భూములను కోల్పోయినారు. కొందరు చాలా స్వల్ప మొత్తానికి తమ ఆస్తులను అమ్ముకొన్నారు. తండ్రులు పిల్లలను పెంచలేక వారిని రోడ్ల మీద వదలి వెళ్ళిపోయేవారు. స్త్రీలు పిల్లల కోసం తమ మానాలను కూడా అమ్ముకొనేవారు. ఇంత అన్యాయం జరుగుచున్నా ఆంగ్ల ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదు. ఆలస్యంగా ప్రభుత్వం ప్రజలకు ఆహారధాన్యాలు

సరఫరా చేసేది. అప్పుడైనా ఇన్ని అనర్ధాలకు కారకులైన జమిందార్లను గాని, వ్యాపారస్థులను గాని శిక్షించలేదు. వారి దగ్గర నుంచి ధనాన్ని ఆహార ధాన్యలను రాబట్టలేదు. భారతీయులు ఆంగ్లేయులపై తిరుగుబాటు చేసిన తరవాత ఆంగ్లేయులు పూర్వం వలె రైతుల పై కనికరం చూపలేకపోయినారు.

## 6.9 సారాంశము :-

ఆంధ్రదేశంలో అత్యధిక ప్రజలకు ప్రధాన జీవనోపాధి వ్యవసాయ రంగము. వీరిలో ఎక్కువ మంది వ్యవసాయదారుల పేదవారు. 18వ శతాబ్దం వరకు ప్రజలకు కొరత లేకుండా నడచింది. ఆహార ధాన్యాల ధరలు తక్కువగా ఉండడం వల్ల, ఉత్పత్తి సమృద్ధిగా ఉండటం వల్ల సామాన్యులు కూడా సుఖజీవనం చేసినారు. కంపెనీ పాలనకు ముందు పన్నుల భారం ఎక్కువైనా రూపాయికి విలువ ఇప&పటికన్నా అప్పుడు ఎన్నో రెట్ల ఎక్కువ కాబట్టి రైతు స్థితి బాగుందని ఈశ్వరీ ప్రసాద్ అభిప్రాయబడినాడు. పన్ను శాశ్వతముగా నిర్ణయమై ఉంది కాబట్టి, పన్నుకట్టక పోతే రైతును భూమి నించి వెళ్ళగొట్టే ఆచారం లేదు కాబట్టి, భూమిలో ఏ ధాన్యం సాగుబడి అయితే ఆ ధాన్యంలేనే శిస్తును కట్టేవారు కాబట్టి కంపెనీ పాలనకు ముందు రైతు స్థితి బాగుందని మజుందార్ పేర్కొన్నాడు.

కంపెనీ పాలనా కాలంలో వ్యవసాయాభివృద్ధికి కంపెనీ ఎటువంటి శ్రద్ధ తీసుకొనలేదు. నీటి పారుదల వసతులు కల్పించుటకు కంపెనీ ప్రభుత్వం సుముఖత చూపలేదు. అధిక భూమిశిస్తు, శిస్తు వసూళ్ళలో కాఠిన్యము రైతులను కృంగదీసినాయి. అంతేగాక ఆహార పంటల కన్నా వాణిజ్య పంటలకు కంపెనీ ప్రాధాన్యత ఇచ్చుట వలన ప్రజలు ఆహారధాన్యల సమస్యను ఎదుర్కోవలసి వచ్చెను. అనేక మంది రైతులు రైతు కూలీలుగా మారవలసి వచ్చింది. కరువు కాటక సమయాలలో కంపెనీ ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టక పోవడంతో రైతుల పరిస్థితి అత&యంత దారుణంగా నుండెను. కంపెనీ ప్రభుత్వం అనుసరించిన విధానాల వలన వ్యవసాయ రంగం అధోగతి పాలయ్యెను. సార్వభౌముని కాలములో కూడా ఈ పరిస్థితులే కొనసాగినవి. రైత్వారీ విధానం అమలులో నున్న ప్రాంతాలలో కూడా రైతుల పరిస్థితి మెరుగుగా లేదు. ఈ ప్రాంతాలలో 1885 నాటికి భూములను సర్వే చేసి, శిస్తు నిర్ణయం జరిగినప్పటికీ, అక్కడ శిస్తు విధించడంలో భూసారం, దిగుబడి ఖర్చులు మొదలగు విషయాలు పరిగణలోనికి తీసుకొనబడలేదు. రైతులపై పడిన అధిక పన్నుల భారాన్ని విమర్శిస్తూ 1875లో 'లోక రంజని' అనే తెలుగు పత్రిక రైతుల పరిస్థితి సామ్రాజ్య పాలనలో కన్నా కంపెనీ పాలనలో మెరుగుగా వుండేదని పేర్కొనెను. కంపెనీ కాలములోనే గాక సార్వభౌముని పాలనా కాలంలో కూడా ఆంధ్రదేశపు రైతులు పలు బాధలకు గురి అయినారు.

## మాదిరి ప్రశ్నలు :-

1. కంపెనీ పాలనలో ఆంధ్రదేశంలోఅనుసరించిన భూమి శిస్తు విదానములను వివరింపుము.

2. సర్‌థామస్ మన్రో ఆంధ్రులకు చేసిన సేవలను గణుతి చేయుము.

3. కంపెనీ పాలనలో ఆంధ్ర దేశంలో వ్యవసాయం, రైతుల స్థితిగతులెట్లున్నవో వివరించండి.

4. ఆంగ్లేయుల పాలనలోఆంధ్రదేశంలో సంభవించిన క్షామాలు గురించి తెలియజేయండి.

**ఉపయుక్త గ్రంథాలు:**


| | | |
|---|---|---|
| 1) P.E. Roberts | - | History of British India |
| 2) A. Vaidehi | - | History of Modern India |
| 3) P.R.Rao | - | History of Modern Andhra |
| 4) Triveni | - | History of Modern Andhra |
| 5) Nilamani Mukherjee | - | Ryotwari System in Madras |
| 6) Sir Arthur Cotton | - | Public Works in India |
| 7) R.C. Dutt | - | Famines in India |
| 8) S.C. Roy | - | Economic Causes of Indian Families |
| 9) B.S.L. Hanumantha Rao | - | Andhrula Charitra (Tel) |


**K. SURYA PRAKASH REDDY**

**పాఠం - 7**

# ఆసఫ్ జాహీల చరిత్ర

## 7.0 లక్ష్యం :

ఆసఫ్ జాహీల రాజకీయ చరిత్ర, సాలార్‌జంగ్‌సంస్కరణలను గురించి వివరించి, తెలంగాణా పరిస్థితులను గురించి తెలియజేయడమే ఈ పాఠం లక్ష్యం.

## విషయక్రమం :

7.1 పరిచయం

7.2 ఆసఫ్‌జాహీ పాలకులు - వారి పాలనా కాలం

7.2.1 నిజాం ఉల్ ముల్క్

7.2.2 నాసర్ జంగ్

7.2.3 ముజఫర్ జంగ్

7.2.4 సలాబత్ జంగ్

7.2.5 నిజాం ఆలీఖాన్

7.2.6 సికిందర్‌జా

7.2.7 నాసిరుద్దౌలా

7.2.8 అఫ్జల్ ఉద్దౌలా

7.2.9 మహబూబ్ ఆలీఖాన్

7.2.10 ఉస్మాన్ ఆలీఖాన్

7.3 సాలార్‌జంగ్ సంస్కరణలు

7.3.1 పరిచయం

7.3.2 ప్రధానిగా సాలార్‌జంగ్

7.3.3 సాలార్‌జంగ్ సంస్కరణలు

7.3.3.1 పరిపాలనా సంస్కరణలు

7.3.3.2 ఆర్థిక సంస్కరణలు

7.3.3.3 రెవెన్యూ సంస్కరణలు

7.3.3.4 న్యాయ సంస్కరణలు

7.3.3.5 విద్యా సంస్కరణలు

7.3.3.6 పోలీస్ సంస్కరణలు

7.3.3.7 రవాణా సంస్కరణలు

7.3.3.8 కరెన్సీ సంస్కరణలు

7.3.3.9 ఇతర సంస్కరణలు

7.3.4 ముల్కీ ఉద్యమము

7.3.5 సిపాయిల తిరుగుబాటు

7.3.6 ఆంగ్లేయులతో సంబంధాలు

7.3.7 ఘనత

7.4 ఆసఫ్ జాహీ పాలనలో తెలంగాణా పరిస్థితులు - పరిచయం

7.4.1 పాలనా వ్యవస్థ

7.4.2 సాంఘిక స్థితిగతులు

7.4.3 ఆర్థిక పరిస్థితి

7.4.4 పరిశ్రమలు

7.4.5 రవాణా సౌకర్యాలు

7.4.6 మత పరిస్థితులుస

7.4.7 భాషా పోషణ

7.4.8 ముగింపు

## 7.1 పరిచయం :

మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ 1687లో గోల్కొండ రాజ్యాన్ని జయించి తన సామ్రాజ్యంలోవిలీనం చేశాడు.నాటి నుండి ఆంధ్రదేశం 1724 వరకు మొగలుల ప్రత్యక్ష పాలనలోఉన్నది. 1707లో ఔరంగజేబ్ మరణం నాటికి దక్కన్ ఆరు సుబాలుగా విబజింపబడింది. అవి (1) ఖాందేశ్, (2) బీరార్, (3) హైదరాబాద్, (4) మచిలీపట్నం, (5) బీజాపూర్, (6) ఔరంగాబాద్. ఈ విభజన వల్ల ఆంధ్రదేశంలోని తూర్పుభాగం మచిలీపట్నం సుబాలో, పశ్చిమ భాగం హైదరాబాద్ సుబాలోను చేరింది. ఈ సుబాలకు చాలా వరకు సైనికోద్యోగులే పాలకులుగా ఉన్నారు. బిజాపూర్, హైదరాబాద్ సుబాలు మాత్రం కొంత కాలం మొగల్ రాకుమారడైన కామబక్ష పాలనలోఉన్నవి. ఔరంగజేబ్ మరణానంతరం ఢిల్లీని పాలించిన మొగల్ చక్రవర్తులు అసమర్థులు. 1708-1712 సంవత్సరాల మధ్య కాలంలో దక్కన్‌లో అరాచకం ప్రబలింది. ఈ పరిస్థితులలో 1713లోఫరూక్ షియార్ ఢిల్లీ పాలకుడయినాడు. ఇతడు 'మీర్ ఖమ్రుద్దీన్ ఖాన్' అనే పేరు గల 'చిన్ కిలిబ్ ఖాన్'ను (మొదటి అసఫ్జా) 'నిజాం ఉల్ ముల్క్' అనే బిరుదుతో దక్కన్ రాజప్రతినిధిగా పంపాడు. నిజాం ఉల్ ముల్క్ ఔరంగాబాద్‌కు వచ్చి తన పదవిని సుస్థిరం చేసుకొని, ఈప్రాంతంలో

శాంతి భద్రతలను స్థాపించాడు. 1717లో మొగల్ చక్రవర్తి ఇతనిని ఢిల్లీకి రప్పించాడు. నాటికి మొగల్ దర్బార్ అంతఃపుర కుట్రలతో సతమతమవుతూ ఉంది. 1719లో ఫరూక్ షియార్ మరణించాడు. నిజాం ఉల్ ముల్క్ ఢిల్లీ రాజకీయాలలో విసుగు చెంది ఔరంగాబాద్ చేరినాడు. అయితే మొగల్ చక్రవరి&త వల్ల రహస&యంగా ప్రేరేపితుడైన ముజారిజ్ ఖాన్ అనే హైదరాబాద్ సుబేదార్ కూడా దక్కన్ సుబేదార్ పదవి ఆశించి దండెత్తి రాగా అతనిని నిజాం ఉల్ ముల్క్ ఔరంగాబాద్ సమీపాన గల శక్కర్ ఖేడ్ వద్ద 1724లో చిత్తు ఓడించాడు. ఈ వాస్తవాన్ని మొగల్ చక్రవర్తి మహమ్మద్ సా అంగీకరించక తప్పలేదు. ఉదారంగా నిజాం ఉల్ ముల్క్ అధికారాన్ని గుర్తిస్తూ, అతనికి కానులకను 'అసఫ్జా' అనే బిరుదును ప్రసాదించాడు. ఆనాటి నుంచి నిజాం ఉల్ ముల్క్ వారసులు 'అసఫ్జాహీ' వంశస్థులుగా వ్యవహారంలోకి వచ్చినారు. దక్కన్ సుబేదార్ పదవిని నిజాం ఉల్ ముల్క్ స్వయం ప్రతిభలో సాధించినా మొగల్ చక్రవర్తి సార్వభౌమాధికారాన్ని అతడు అంగీకరించినాడు. ఈ అధికారం నామ మాత్రమే. మొగల్ సామ్రాజ్యం నామ మాత్రా వశిష్టం అయ్యేవరకు అసఫ్జాహీ వంశస్థులు మొగల్ చక్రవర్తుల సుబేదారులుగా వ్యవహరించబడుతూనే వచ్చినారు. ఆ తరవాత అసఫ్జాహీ వంశీయులు ఫ్రెంచి ఈస్టిండియా పలుకుబడిలో, ఆ తరవాత బ్రిటీష్ ఈస్టిండియా ంకపెనీ చెప్పు చేతలలో ముసలినారు.

## 7.2 ఆసఫ్జాహీ పాలకులు - వారి పాలనా కాలం :

1. నిజాం ఉల్ ముల్క్ (1724-1748)

2. నాసర్ జంగ్ (1748-1751)

3. ముజఫర్ జంగ్ (1751)

4. సలాబత్ జంగ్ (1751-1761)

5. నిజాం ఆలీఖాన్ (1761-1803)

6. సికిందర్జా (1803-1829)

7జ నాసిరుద్దౌలా (1829-1857)

8. అఫ్జల్ ఉద్దౌలా (1857-1869)

9. మహబూబ్ ఆలీఖాన్ (1869-1911)

10. ఉస్మాన్ ఆలీకాన్ (1911-1948)

## 7.2.1 నిజాం ఉల్ ముల్క్ (1724-1748) :-

ఆసఫ్జాహీ వంశస్థాపకుడైన ఆసఫ్జా నిజాం-ఉల్-ముల్క్ అసలు పేరు మీర్ ఖమ్రుద్దీన్ ఖాన్. ఇతనికి చిన్-కిలిచ్ ఖాన్ అనే మరోపేరు కూడా ఉన్నది. ఇతని పూర్తికులు టర్కీ దేశస్థులు. వీరు మహమ్మద్ ప్రవక్త శిష్యులలో ఒకడైన అబూబకర్

వంశానికి చెందినవారు. ఆసఫ్‌జా తాత, తండ్రి మొగల్ చక్రవర్తులైన షాజహాన్, ఔరంగజేబ్‌ల కాలంలో ఉన్నత పదవులను అలంకరించారు. 1687లో జరిగిన గోల్కొండ ముట్టడిలోనిజాం-ఉల్-ముల్క్ తాత కిలిచ్‌ఖాన్ ప్రధాన పాత్ర వహించాడు. 19 ఏండ్ల వయస్సు వచ్చే నాటికి మీర్ ఖమ్రుద్దీన్ విద్యావివేక సంపన్నుడుగా, రాజనీతి కుశలునిగా పేరు పొందాడు. ఇతని రాజకీయ జీవితం 1690లో4 వేల సేనకు మన్సబ్ దారేనిగా, సర్కారు పాలకునిగా ఔరంగజేబ్ చే నియమింపబడటంతో ప్రారంభమైంది. సర్కారు పాలకునిగా ఇతడు ప్రదర్శించిక శక్తి సామర్థ్యాలకు సంతసించిన ఔరంగజేబ్ ఇతనిని 5 వేల సేనకు మున్సబ్‌దారుని చేసి, కర్ణాటక ఫౌజ్‌దారేని చేసి 'చిన్ కిలిచ్ ఖాన్' అనే బిరుదును ప్రదానం చేశాడు. ఔరంగజేబ్ వారసుడైన బహదూర్‌షా కాలంలో చిన్‌కిలిబ్ ఖాన్ అయోధ్య సుబేదారు అయ్యాడు. ఆ తరవాత ఫరూక్ షియార్ కాలంలో ఏడు వేల సేనకు మున్సబ్‌దారై దక్కన్ సుబేదార్‌గా నియమింపబడి 'ఫతేజంగ్', 'నిజాం ఉల్ ముల్క్' అనే బిరుదులను పొందాడు. సయ&ఒయద్‌సోదరుల పతనంలో ప్రధాన పాత్రనిర్వహించి మహమ్మద్‌షా కాలంలో (1719-1748) ప్రధాన మంత్రిగా నియమింపబడినాడు. క్షీణ దశలో నున్న మొగల్ సామ్రాజ్యానికి తాను అందించే సేవలు ఏమీ లేవని గ్రహించిన నిజాం ఉల్ ముల్క్ దక్కన్‌లో నెలకొన్న నాటి పరిస్థితుల దృష్ట్యాతనకు స్వతంత్ర ప్రతిపత్తిఅవసరమని నిజాం-ఉల్-ముల్క్ చేసిన విజ్ఞప్తిని మొగల్ చక్రవర్తి మహమ్మద్‌షా అంగీకరించి 8 వేల మన్సబ్‌దారీని, 'ఆసఫ్‌జా' బిరుదును ప్రదానం చేశాడు. ఈవిధంగా నిజాం ఉల్ ముల్క్ 1724 నుండి మొగల్ చక్రవర్తి నామమాత్రఅధికారానికి లోబడి స్వతంత్రంగా వ్యవహరించి ఆసఫ్‌జాహీ వంశపాలనకు పునాదులు వేసినాడు.

దక్కన్ సుబేదార్ పదవిని ఆశించి దండెత్తి వచ్చిన ముబారిజ్ ఖాన్‌ను 1724లో శక్కర్‌ఖేడ్ వద్ద చిత్తుగా ఓడించిన నిజాం ఉల్ ముల్క్, తన సుబేదార్‌పదవిని సుస్థిరం చేసుకొనే కార్యక్రమంలో దక్కన్ ప్రాంతాన్ని అంతటినీ ఒకే ఒక సుబాగా వ్యవస్థీకరించాడు. తాను ఢిల్లీ నుంచి, మాళ్వా నుంచి తీసుకొని వచ్చిన ముస్లింలను, హిందువులను ఉద్యోగాలలో నియమించాడు. ఆనాటి నుంచి దక్కన్ ప్రభుత్వోద్యోగాలలో ఉత్తర భారతీయుల ప్రవేశం మొదలైంది. దక్కన్ సుబేదారుగా నిజాం ఉల్ ముల్క్ ఆర్కాటు, కర్నూలు, రాజమండ్రి, చాకాకోల్ నవాడులపై అధికారాన్ని చెలాయించేవాడు.

నిజాం ఉల్ ముల్క్ దక్కన్‌లో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించిన తరవాత మహారాష్ట్రుల రాజ్య విస్తరణను అరికట్టడానికి ప్రయత్నించాడుద. అయితే పాల్ఖేడ వద్ద పీష్వా బాజీరావు చేతిలోఓడి 1728లో ముషిగాం సంధికి అంగీకరించినాడు. ఈ సంధి ప్రకారం నిజాం మహారాష్ట్రులకు 'చౌత్', 'సర్దేశ్ ముఖ్' అను పన్నులను చెల్లించడానికి అంగీకరించి దానికి హామీగా కొన్ని దుర్గాలను పీష్వా ఆధినంలో ఉంచాడు. మరోసారి నిజాం ఉల్ ముల్క్ మహారాష్ట్ర రాజ్య వ్యవహారకాలలోజోక్యం కల్పించుకొని మహారాష్ట్ర సేనాధిపతియైన త్రియంబక్ రావును పీష్వాపైకి ఉసి కొల్పాడు. అయితే త్రియంబక్‌రావు యుద్ధంలో మరణించగా నిజాం పీష్వాతో 1731లో వార్నా సంధి చేసుకొన్నాడు. ఈ సంధి ప్రకారం ఉత్తర హిందూస్థానంలో మహారాష్ట్రులు, దక్షణ హిందూ స్థానంలో నిజాం తమతమ ప్రాబల్యాలను పెంచుకోవడానికి అంగాకారం కుదిరింది. మొగల్ చక్రవర్తి మహమ్మద్‌షా ఆదేశంపై 1738లో నిజాం ఉల్ ముల్క్ మరోసారి మహారాష్ట్రులపై దండెత్తినాడు. అయితే భోపాల్ యుద్ధంలో పూర్తి ఓడిమహారాష్ట్రులతో సంధి చేసకొన్నాడు. 1738లో దురారీ సరాయి వద్ద జరిగిన సంధి ప్రకారం మాళ్వా రాష్ట్రమును, చంబల్-నర్మదా నదుల మధ్య ప్రదేశమును మహారాష్ట్రుల పరం చేయడానికి, యుద్ధ నష్ట పరిహారంగాను లక్షల రూపాయలు మహారాష్ట్రులకు ఇవ్వటానికి అంగీకరించాడు.

మొగల్ చక్రవర్తి 1737లో నిజాం ఉల్ ముల్క్‌ను ఢిల్లీ దర్బారుకు రమ్మని ఆహ్వానించాడు. కాని నాదిర్షా దండ యాత్రల తరవాత మొగల్ సామ్రాజ్యాన్ని కాపాడటం దుర్లభమని భావించి 1744లో దక్కన్ చేరినాడు. అన్వరుద్దీన్‌ను ఆర్కాటు నవాబుగా నియమించినాడు. ఆంగ్లేయులతో సంత్సంబంధాలను నెలకొల్పాడు. 1748లో బుర్హాన్‌పూర్ వద్ద నిజాం ఉల్ ముల్క్ మరణించాడు.

నిజాం ఉల్ ముల్క్ తన రాజ్యమును ఉత్తరాన తపతీ నది నుండి దక్షణాన తిరుచునాపల్లి వరకు, పశ్చిమాన హైదరాబాద్

నుండి తూర్పు బంగాళా ఖాతం వరకు విస్తరింపజేసినాడు.

నిజాం ఉల్ ముల్క్ గొప్ప రాజనీతిజ్ఞుడు. పరిపాలనా దక్షుడు. ప్రజల యోగక్షేమాలను పెంపొందించడానికి కృషి చేయాలని తన మరణ శాసనంలో పేర్కొన్నాడు. ఆసఫ్‌జా కవి పండిత పోషకుడు. రాజధానియైన ఔరంగాబాద్ కవిపండితులకు నియమై ఉండేది. నిజాం ఉల్ ముల్క్ నిరాడంబరుడు. వితరణశీలి. "18వ శతాబ్దంలో ప్రథమార్ధంలో తన రాజకీయ లక్ష్యాలను సఫలీకృతం చేసుకొన్న రాజనీతుజ్ఞుడు ఇతడు ఒక్కడే. ఇతడు జన్మత: నాయక లక్షణాలు కలిగిన గొప్ప యోధుడు, పరిపాలనా దక్షుడు" అని యూసవ్ హుస్సేన్ ఖాన్ ప్రశంసించినాడు. నిజాం ఉల్ ముల్క్ గొప్ప సామ్రాజ్య నిర్మాతయే గాక సుస్థిరకుడు అని హెచ్.కె. షర్వాని పేర్కొన్నాడు.

## 7.2.2. నాసర్ జంగ్ (1748-51) :-

నిజాం ఉల్ ముల్క్‌కు ఆరుగురు కుమారులున్నారు. వారిలో ఘాజీ ఉద్దీన్ పెద్దవాడు. ఇతడు మొగల్ ఆస్థానంలో తన తండ్రికి ప్రతినిధియై ఢిల్లీలో నివసించేవాడు. రెండో కుమారుడు నాసర్ జంగ్. ఇతడు దక్కన్ సుబానాయకత్వం వహించటానికి మొగల్ చక్రవర్తి ఆమోదాన్ని పొంది 'నిజాం ఉద్దౌలా' అను బిరుదును పొందాడు. అయితే నిజాం ఉల్ ముల్క్ దౌహిత్రుడు, నాసర్ జంగ్ మేనల్లుడు ఐన ముజఫర్ జంగ్ దక్కన్‌కు తాను నిజమైన రాజప్రతినిధినని ప్రకటించుకొనినాడు. వీరి తగాదా అతనుగా భావించి అటు ఫ్రెంచి వారు, ఇటు ఇంగ్లీషువారు సుబేదార్ పదవికి ముజఫర్ జంగ్‌ను, నసీర్ జంగ్‌ను సమర్థించసాగినారు. నాసర్‌జంగ్ ఆంగ్లేయుల సహాయంతో సైన్యాన్ని సమకూర్చుకొని కర్ణాటక పరిస్థితులను అదుపులో ఉంచటానికి బయలు రేదినాడు. ముజఫర్‌జంగ్‌కు ఫ్రెంచివారు సాయం చేసినా లాభం లేకపోయింది. ఇతడు ఓడిపోయి నాసర్ జంగ్‌కు లొంగిపోయినాడు. నాసర్ జంగ్ విజయం ఆంగ్లేయుల విజృంభణకు తోడ్పడగలదని భావించిన ఫ్రెంచివారు కుట్రపన్నినారు. దాని ఫలితంగా నాసర్‌జంగ్‌ను కర్నూలు నవాబు హిమ్మత్ ఖాన్ హత్య చేసినాడు. ఈ హత్య జరిగిన వెంటనే నాసర్ జంగ్ సోదరులు ఖాళ్కి పాలకుడయిన రామచంద్రుని దగ్గరకు వెళ్ళి రక్షణ పొందినారు.

నాసర్ జంగ్ ధైర్యశాలి, కరుణార్ద్ర హృదయుడు, సంగీత సాహిత్య చిత్రలేఖనాలలో ఆసక్తి కలవాడు. కాని ఫ్రెంచి వారి కుట్రల వలన ఇతని జీవితం అర్ధాంతరంగా ముగిసింది.

## 7.2.3 ముజఫర్ జంగ్ (1751) :-

ముజఫర్‌జంగ్ ఆసఫ్‌జా మంశీయుడు కాడు. నాసర్‌జంగ్ మత్యు తరవాత ఫ్రెంచి గవర్నర్ డూప్లే ముజఫర్ జంగ్‌ను బంధ విముక్తుని చేసి దక్కన్ సుబేదార్‌గా చేశాడు. ఇతడు డూప్లేకు పెక్కు బిరుదులను ప్రదానం చేసినాడు. కృష్ణానదికి దక్షిణంగా కన్యాకుమారి అగ్రవరకు ఉన్న ప్రదేశానికి నవాబుగా నియమించాడు డూప్లే. ముజఫర్ జంగ్‌ను హైదరాబాద్ సంహాసనంపై ఎక్కించడానికి బుస్సీ సేనాని నాయకత్వంలో ఒక ఫ్రెంచి సేనాదళాన్ని పంపాడు. కాని తాము చేసిన సహాయానికి తగిన ప్రతిఫలం లభించలేదని భావించి కడప, కర్నూలు, నవనూర్ నవాబుల కుట్ర పన్ని మార్గమధ్యంలో కడపకు దక్షిణంగా ఉన్న లక్కిరెడ్డిపల్లి వద్ద 1751లో ముజఫర్‌ను హత్య చేశారు.

## 7.2.4 సలాబత్ జంగ్ (1751-1761) :-

ముజఫర్ జంగ్ మత్యు తరవాత ఫ్రెంచి సేనాని బుస్సీ నాసర్‌జంగ్ తమ్ముడైన సలాబత్ జంగ్‌ను దక్కన్ సుబేదారుగా ప్రకటించాడు. అనుకోకుండా పదవి లభించినందుకు మహానందభరితుడైన సలాబత్‌జంగ్ ఫ్రెంచి వారికి అనేక కానుకలను

సమర్పించుకొన్నాడు. సలాబత్ దివానైన సయ్యద్ లస్కర్‌ఖాన్ దక్కన్ నుంచి ఫ్రెంచి సేనలను తరిమివేయడానికి కుట్ర పన్నాడు. దీనిని పసిగట్టి బుస్సీ 1754లో ఉత్తర సర్కారులైన శ్రీకాకుళం, ఏలూరు, రాజమహేంద్రవరం, ముస్తఫానగర్‌లను సొంత జాగీర్‌గా సలాబత్ జంగ్‌చే వ్రాయించుకొన్నాడు. సారవంతమైన ఉత్తర సర్కారులు ఫ్రెంచి వారి ఆధీనంలోకి పోవటం వల్ల హైదరాబాద్ రాజ్య ఆర్థిక పరిస్థితి విచ్ఛిన్నమైనది. సలాబత్ జంగ్ ప్రజల అభిమానం కోల్పోయాడు. ఈ సమయంలోనే మూడో కర్ణాటక యుద్ధంలోఆంగ్లేయులు ఫ్రెంచి వారిని ఓడించి మచిలీపట్నం స్వాధీనం చేసుకొన్నారు. 1759లో సలాబత్ జంగ్ ఆంగ్లేయులలో సంధి చేసుకొని గుంటూరు మినహా ఉత్తర సర్కారులన్నింటినీ ఆంగ్లేయుల పరం చేశాడు. ఈ పరిస్థితులలో 1761లో మొదటి ఆసఫ్‌జా నల్గవ కుమారుడైన నిజాం ఆలీఖాన్ రెండో ఆసఫ్‌జా బిరుదములో నిజాం అయ్యాడు. ఇతని కాలం నుండే ఆసఫ్‌జాహీ ప్రభువులు నిజాం ప్రభువులుగా ప్రసిద్ధి చెందారు.

## 7.2.5 నిజాం ఆలీఖాన్ (1761-1803) :-

నిజాం ఆలీఖాన్ రాజ్యానికి వచ్చేనాటికి పరిపాలనలోనూ, దక్కన్ రాజకీయాలలోను అనుభవం గడించాడు. ఈతని కాలంలోనే 1770లో రాజధాని ఔరంగాబాద్ నుండి హైదరాబాద్‌కు మారింది ఇతని పాలనా కాలంలోనే బ్రిటీష్ తూర్పు ఇండియా నిజాంపై తన పట్టు సాధించి ఆరు ఒప్పందాలను చేసుకొన్నది. ఈ ఒప్పందాల ఉత్తర సర్కారులు, దత్త మండలాలైన కడప, కర్నూలు, అనంతపురం, బళ్ళారి జిల్లాలు బ్రిటీష్ కంపెనీ పరమైనవి.

ఆంగ్లేయులు 1766లో నిజాం ఆలీఖాన్‌లో ఒక ఒప్పందం చేసుకొన్నారు. దీని ప్రకారం సర్కారు జిల్లాలన్నీ ఆంగ్ల కంపెనీ వశమైంది. గుంటూరు సర్కారు మాత్రం నిజాం సోదరుడైన బసాలత్ జంగ్ మరణించే వరకు అతని ఆధీనంలో ఉండేటట్లు ఆ తరవాత ఆంగ్లేయుల పరమయ్యేటట్లు ఒప్పందం జరిగింది. 1782లో బసాలత్ జంగ్ మరణించినప్పటికే నిజాం ఆలీఖాన్ గుంటూరును ఆంగ్లేయులకు అప్పగించలేదు. సుదీర్ఘమైన చర్చల తరవాత కారణ& వాలీస్ కాలంలో 1787లో గుంటూరు సర్కారును నిజాం ఆంగ్లేయుల పరం చేశాడు. 1790లో ఆంగ్లేయులు నిజాంలో ఒక కొత్త ఒప్పందం చేసుకొన్నారు. దీని ప్రకారం నిజాం రాజ్య రక్షణ కోసం రెండు ఆంగ్ల సిపాయిల పటాలాలు సిద్ధంగా ఉంచేటట్లు, ఆ పటాలాలకు అయ్యే ఖర్చు నిజాం భరించేటట్లు ఏర్పాట్లు చేయబడింది.

మహారాష్ట్రులకు నిజాంకు మధ్య 1796లో ఖుర్దా వద్ద జరిగిన యుద్ధంలో ఆంగ్ల సైన్యం నిజాంకు సహకారం అందిచలేదు. అందువల్ల నిజాం ఓడిపోయాడు. ఈ పరిస్థితులలో నిజాం ఆంగ్లేయ పటాలాలను తొలగించి ఫ్రెంచి సేనాని అయిన రేమండ్ సాయంలో తన సైన్యాన్ని పటిష్టం చేసుకొన్నాడు. ఈ రేమండ్ కొంతకాలం టిప్పు సుల్తాన్ కొలువులోను, 1783లో బుస్సీకి అంగ రక్షకుడుగానూ ఉన్నాడు. రేమండ్ నెలకొల్పిన తుపాకుల కర్మాగారం లవశేషాలు నేటికి హైదరాబాద్‌లోని గన్ ఫౌండ్రీలో కన్పిస్తాయి. 1789లో రేమండ్ మరణించినప్పటికీ హైదరాబాద్‌లోని మలఖ్పేటలోని రేమండ్ సమాధి దగ్గర ప్రతి సంవత్సరం ఉత్సవం జరుపుతారు. ముసారాం అనేపేరుతో ఇతడు సుప్రసిద్ధుడైనాడు.

వెల్లస్లీ 1798లో ఇండియాకు గవర్నర్ జనరల్‌గా వచ్చాడు. ఈ సమయంలో హైదరాబాద్‌లో రెసిడెంటుగా కిర్క్ ప్యాట్రిక్ ఉండేవాడు. వెలస్లీ ప్రవేశపెట్టిన సైన్య సహకార పద్ధతికి నిజాం 1800లో అంగీకరించాడు. బ్రిటీష్ సైన్యానికి అయ్యే ఖర్చుల కోసం నిజాం దత్త మండలాలను (కడప, కర్నూల్, అనంతపురం, బళ్ళారి) బ్రిటీష్ వారి పరం చేశాడు.

నిజాం ఆలాఖాన్ 1803లె మరణించాడు. ఆంధ్రదేశ చరిత్రలో నిజాం ఆలీఖాన్ సుదీర్ఘమైన పాలనా కాలానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. నిజాం ఆలీ తన రాజధానియైన హైదరాబాద్‌ను సుందరతరం చేశాడు. ఇతని కాలంలోనే మోతీమహల్, గుల్షన్

మహల్, రోసన్ బంగ్లా వంటి సుప్రసిద్ధ భవనాల నిర్మాణం జరిగింది.

## 7.2.6 సికందర్ జా (1803-1829) :-

నిజాం ఆలీఖాన్ మరణానంతరం అతని కుమారుడైన సికిందర్‌జా మూడో ఆసఫ్‌జా బిరుదుతో రాజ్యానికి వచ్చినాడు. ఇతని పేరు మీదనే సికింరాబాద్ నిర్మించబడింది. ఇతడు రాజ్యానికి వచ్చిన కొంతకాలానికి రెండో మహారాష్ట్ర యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో నిజాం ఆంగ్లేయులకు సహాయపడి. బైత్ పన్ను నుండి మినహాయింపు పొందాడు. 1804లో అప్పటి వరకు దివాన్‌గా ఉన్న అజీం ఉల్ ఉమర్ మరణించాడు. దీనితో నిజాం హైదరాబాద్‌లోని ఆంగ్ల ప్రతినిధి అభీష్టానికి అనుగుణంగా మీర్ ఆలంను దివానుగా నియమించవలసి వచ్చింది. హైదరాబాద్‌లోని మీర్ ఆలం చెరువు ఇతని పేరుమీద నిర్మించబడినదే. 1808లో మీర్ ఆలం మరణించాడు. దీనివల్ల దివాన్ నిమామకంలో నిజాంకు, ఆంగ్ల ప్రతినిధికి మధ్య వివాదం చెలరేగింది. చివరకు మీర్ ఆలం అల్లుడైన మునీర్-ఉల్-ముల్క్‌ను దివానుగా నియమించబడినప&పటికీ పేష్కరుగా నియమింపబడిన, బ్రిటీష్ కంపెనీకి విశ్వాసపాత్రుడైన చందూలాల్ నిజమైన అధికారాలను చెలాయించేవాడు.

హైదరాబాద్‌లో 1811లో బ్రిటీష్ రెసిడెంట్‌గా నియమింపబడిన హెన్రీ రస్సెల్ రాజ్యంలోని శాంతి భద్రతలను కాపాడటానికి 'రస్సెల్ దళం'ను తయారు చేశాడు. ఈ రస్సెల్ దళమే తరవాత కాలంలో హైదరాబాద్ సైన్యంగా ప్రసిద్ధి కెక్కింది. 1817లో జరిగిన పిండారీ యుద్ధంలోనూ, 1818లో జరిగిన మహారాష్ట్ర యుద్ధంలోను ఈ సైన్యం పాల్గొన్నది. అయితే ఈ రస్సెల్ దళంపై ఖర్చు విపరీతంగా పెరిగిపోయింది. అందువల్ల నిజాం ప్రభుత్వం 'పామర్ అండ్ కంపెనీ' దగ్గర వడ్డీకి డబ్బు తీసుకోవలసి వచ్చింది. 1814లో విలియం పామర్ 'పామర్ అండ్ కంపెనీ'ని హైదరాబాద్‌లో స్థాపించాడు. ఈ సంస్థలో మద్రాస్ గవర్నర్ కుమారుడైన సర్ విలియం రంబోల్డు వాటాదారునిగా చేరాడు. ఈ రంబోల్డు నాటి గవర్నర్ జనరల్ హేస్టింగ్స్‌కు అల్లుడు కూడా కావడం వలల& 'పామర్ అండ్ కంపెనీ'కి ప్రాముఖ్యత పెరిగింది. ఈ సంస్థ నెలకు రెండు లక్షల రూపాయలు అప్పు మంజూరు చేసింది. దీనికి బదులుగా నైజాం ప్రభుత్వం సంవత్సరానికి 30 లక్షల ఆదాయాన్ని ఇచ్చే బీరారు జిల్లాను అప్పు తీర్చే వరకు 'పామర అండ్ ంకపెనీ' ఆధీనం చేసింది. ఈ విధంగా పామర్‌సంస్థ సంవత్సరానికి ఆరు లక్షల రూపాయలను సంపాదించింది. ఇంతే కాకుండా నెలకు 80వేల రూపాయలు పామర్ కుటుంబ సభ్యులకు పెన్షన్ కింద ప్రభుత్వ ఖజానా నుండి అందేవి.

1820లో హైదరాబాద్‌లో బ్రిటీష్ రెసిడెంట్‌గా వచ్చిన సర్ చార్లెస్ మెట్ కాఫ్‌కు 'పామర్ అండ్ కంపెనీ' చేస్తున్న దోపిడీ నచ్చలేదు. కలకత్తాలోని ఒక సంస్థ వద్ద ఆరు శాతం వడ్డీకి అప్పు తెచ్చి 'పామర్ అండ్ కంపెనీ' అప్పు తీర్చి వేయాలని ప్రయత్నించాడు. కాని ఆ ప్రయత్నాన్ని గవర్నర్ జనరల్ లార్డ్ హేస్టింగ్స్ సాగనివ్వలేదు. 1823లో హేస్టింగ్స్ భారతదేశాన్ని వదలి పోయిన తరువాత తాత్కాలిక గరవ్నర్ జనరల్ అయిన జాన్ ఆడమ్ బ్రిటీష్ ప్రభుత్వ ఖజానా నుండి పామర్ కంపెనీకి ఇవ్వవలసిన 80 లక్షల రూపాయల అప్పు తీర్చి వేయమన్నాడు. దీనిలో 'పామర్ అండ్ కంపెనీ' ఒక్క సంత్సరంలోనే దివాలా తీసింది. విలియం పామర్ 1867లో హైదరాబాద్‌లో మరణించినాడు.

1820లో మెట్‌కాఫ్ బ్రిటీష్ రెసిడెంట్ పదవిని చేపట్టేనాటికి నిజాం రాజ్య పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. చందూలాల్ సమర్పించిన ప్రభుత్వ ఆదాయ వ్యయ నివేదిక వల్ల ప్రభుత్వ లోటు సంవత్సరానికి 10 లక్షల రూపాయలు ఉన్నట్లు మెట్ కాఫ్ తెలుసుకొన్నాడు. ఈ లోటును సరి చేయడానికి మెట్‌కాఫ్ అనేక సంస్కరణలను ప్రవేశపెట్టినాడు. కాని ఈ సంస్కరణలను చందూ లాల్ స్వార్ధంతో అడ్డకొన్నాడు. ఇంతలోనే 1825లో మెట్‌కాఫ్ పదవీ విరమణ చేయవలసి వచ్చింది. కొత్త ప్రతినిధిగా మార్టిన్ నియమింపబడినాడు. నిజాం రాజ్య వ్యవహారాలలో కంపెనీ జోక్యం ఎక్కువైందనే సాకుతో చందూలాల్ ఈ సంస్కరణలను

మార్టిన్ చేత ఆపు చేయించాడు. తన సంస్థానంలో ఇన్ని జరుగుచున్నా కేవలం ప్రేక్షకుడిగా మారిన సికిందర్‌జా 1829లో మరణించాడు.

## 7.2.7 నాసిరుద్దౌలా (1829-1857) :-

సికిందర్ జా తరవాత అతని కుమారుడైన నాసిరుద్దౌలా నాల్గో ఆసఫ్‌జా బిరుదుతో రాజ్యానికి వచ్చాడు. ఇతని పాలనాకాలం మొదట్లో వెంకట నరసింహారావు, కాప నరసింహారామ, జగన్నాథరావు వంటి స్థానిక జమిందారులు తిరుగబాటు చేశారు. కాని ఈ తిరుగుబాటులను రస్సెల్స్ సైన్యం అణచి వేసింది. 1843లో హైదరాబాద్ రాజ్య పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. చందూలాల్ ఒక కోటి రూపాయల అప్పుకై బ్రిటీష్ రెసిడెంట్‌కు విజ్ఞప్తి చేశాడు. ఆ విజ్ఞప్తి తిరస్కరించబడడంతో చందూలాల్ 1843లో తన పదవికి రాజీనామా చేశాడు. చందూలాల్ 1845లో మరణించాడు.

సయ్యద్ అహమ్మద్ బరేలీ నాయకత్వంలో యూరోపియన్లకు, శిక్కులకు వ&యతిరేకంగా ఒక ముస్లిం ఉద్యమం ప్రారంభమైంది. దీనినే 'వహాబీ ఉద్యమం' అంటారు. ఈ ఉద్యమానికి హైదరాబాద్‌లో నిజాం సికరందర్ జా మూడో కుమారుడైన ముభారిక్ ఉద్దౌలా నాయకత్వం వహించాడు. బ్రిటీష్ రెసెడెంట్ జనరల్ ప్రాజర్ ముభారిక్ ఉర్దౌలాను అరెస్టు చేయించి గోల్కొండ కోటలో బంధించాడు. 1854లో ముబారిక్ ఉద్దౌలా జైలులోనే మరణించాడు. ఈ ఉద్యమంలో పాల్గొన్న కర్నూలు నవాబు కూడా అరెస్టయి తిరుచునాపల్లి జైలులో జంధింపబడినాడు. ఈ విధంగా సిపాయిల తిరుగుబాటుకు ప్రారంభ సూచక మనదగిన వహాబీ ఉద్యమాన్ని బ్రిటీష్ ప్రభుత్వం సులభంగా అణచి వేసింది.

మెక్‌కాఫ్ సంస్కరణలను ఉపసంహరించిన తరవాత హైదరాబాద్ రాజ్య ఆర్థిక పరిస్థితి మరీ దిగజారింది. దీనికి 5ప్రధాన కారణం రస్సెల్ సైన్య పోషణ భారము. 1848లో గవర్నర్‌గా వచ్చిన డల్‌హౌసీ కాలంనాటికి హైదరాబాద్ అప్పు 67లక్షల రూపాయలకు చేరింది. 1851 నాటికి బ్రిటీష్ కంపెనీకి చెల్లించ వలసిన అప్పును నిజాం సగానికి పైగా తీర్చివేశాడు. 1851 సంవత్సరాంతానికి అప్పుని పూర్తిగా తీర్చివేయగలనని వాగ్దానం చేశాడు. కాని ఈ వాగ్దానాన్ని నిలబెట్టుకోలేక పోయినాడు. అందువల్ల 1853లో బ్రిటీష్ కంపెనీతో బీరార్ ఒడంబడిక చేసుకొన్నాడు. ఈ ఒప్పందం ప్రకారం బీరార్ రాష్ట్రంతో బాటు ఉస్మానాబాద్, రాయచూర్ జిల్లాలను కూడా బ్రిటీష్ కంపెనీకి నైజాం దత్తత చేశాడు. ఈ ఒప్పందం తరవాత రస్సెల్ సైన్యాన్ని హైదరాబాద్ కంటింజెంఉగా వ(ఇ) బ్రిటీష్ ఇండియా సైన్యానికి అనుబంధ దళంగా చేశారు.

నాసిరుద్దౌలా కాలంలో దివాన్‌గా ఉన్న చందూలాల్ 1843లో రాజీనామా చేసినాడు. ఆ తరవాత అనేక మంది దివాన్లు మారారు. బీరార్ ఒప్పంద కాలంలో దివాన్‌గా ఉన్న సిరాజ్ ఉల్ ముల్క్ ఒడంబడిక అయిన ఐదు రోజులకే 1853లో మరణించాడు. సిరాజ్ తరువాత అతని మేనల్లుడు తురాజ్ ఆలీకాన& 1853 మే 31న దివాన్ అయినాడు. ఈతగే సాలార్ జంగ్ బిరుదుతో ప్రసిద్ధుడైనాడు.

## 7.2.8 అఫ్జల్ ఉద్దౌలా (1857-1869) :-

నాసిరద్దౌలా మరణం తరవాత అతని కుమారుడైన అఫ్జల్ ఉద్దౌలా రాజ్యానికి వచ్చినాడు. ఈతని కాలంలో జరిగిన ప్రధాన సంఘటన సిపాయిల తిరుగుబాటు. 1857 మేలో మీరట్ వద్ద సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైంది. ఈ తిరుగుబాటు ప్రభావం ఆంధ్రదేశంలో చాలా తక్కువ. ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న ఔరంగాబాద్, హైదరాబాద్, కడప, కర్నూలు, విశాఖపట్టణం వంటి పట్టణాలలో మాత్రం కొన్ని చిన్న చిన్న సంఘటనలు జరిగినవి. హైదరాబాద్‌లో బ్రిటీష్ రెసెడెన్సీపై దాడి చేసిన తురాబజ్

ఖాన్‌ను బ్రిటీష్‌వారు కాల్చి చంపారు. హైదరాబాద్‌లో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ముస్లిం ప్రజలను రెచ్చగొడుతున్న అల్లా ఉద్దీన్ మైల్వీని బంధించి అండమాన్ దీవులకు పంపారు. ఈ తిరుగుబాటు సమయంలో నిజాం అఫ్జల్ ఉద్దౌలా, అతని దివాన్ మొదటి సాలార్ జంగ్‌లు కంపెనీకి పూర్తి సహకారం అందించి తిరుగుబాటును అణచడానికి తోడ్పడ్డారు. ఈ సహకారానికి తగిన ప్రతిఫలం కూడా పొందారు. బ్రిటీష్‌వారు నిజాంకు 'స్టార్ ఆఫ్ ఇండియా' అనే బిరుదు ఇచ్చి సత్కరించారు. అంతేగాక నిజాం కంపెనీకి చెల్లించవలసిన 50 లక్షల రూపాయలు రద్దు చేశారు. షోలాపూర్‌ను తిరిగి నిజాంకు స్వాధీనం చేసినారు.

అఫ్జల్ ఉద్దౌలా కాలంలోనే సాలార్‌జంగ్ నిజాం రాజ్యంలో అనేక పాలనా సంస్కరణలు ప్రవేశపెట్టినాడు. రాజ్యాన్ని జిల్లాలు, తాలూకాలుగా విభజించి పరిపాలనను క్రమబద్ధం చేసినాడు. భూమిశిస్తు విధానంలో, న్యాయ నిర్వహణలో, విద్యారంగంలో అనేక సంస్కరణలు చేసి గొప్ప పరిపాలనా వేత్తగా పేరు పొందాడు.

## 7.2.9. మహబూబ్ ఆలీఖాన్ (1869-1911) :-

అఫ్జల్ ఉద్దౌలా మరణానంతరం అతని కుమారుడు, మూడు ఏళ్ళ వయస్సుగల మహబూబ్ ఆలీఖాన్ 1869లో ఆరవ ఆసఫ్‌జాగా రాజ్యానికి వచ్చినాడు. ఇతనికి సంరక్షులుగా సాలార్‌జంగ్‌ను, అమీర్-ఏ-కబీర్‌ను బ్రిటీష్ ప్రభుత్వం నియమించింది. పరిపాలనా దక్షుడైన మొదటి సాలార్‌జంగ్ తన పాలనా సంస్కరణలను ఈ నిజాం కాలంలో కొనసాగించి 1883లో మరణించాడు. సాలార్‌జంగ్ మరణంతో రాష్ట్ర పాలనలో తిరిగి అస్తవ్యస్థ పరిస్థితి ఏర్పడింది. ముల్కీ ఉద్యమం తీవ్ర రూపం దాల్చింది. నిజాం ఇంకా మైనర్‌గానే ఉన్నాడు. ఈ పరిస్థితులలో ఆంగ్లేయుల సాలార్‌జంగ్ కుమారుడైన మీర్‌లాయిక్ ఆలీ ఖాన్‌నూ, రాజా నరేంద్ర బహదూర్‌ను రాష్ట్రానికి సంయుక్త పాలకులుగా నియమించి, దివాన్ పదవిని ఖాళీగా ఉంచారు. ఈ సంయుక్త పాలకులకు పరిపాలనలో సహకరించడానికి ప్రభువర్గంలో కూడిన ఒక 'రక్షక సమితి' ని ఏర్పాటు చేశారు. ఈ సంయుక్త పాలకుల మధ్య వివాదాలు తలెత్తటం వల్ల పరిపాలనలో ఒడిదుడుకుల ఏర్పడినవి.

మహబూబ్ ఆలీఖాన్ మేజర్ కాగానే 1884లో బ్రిటీష్ వైస్రాయి లార్డ్ రిప్పన్ స్వయంగా వచ్చి నిజాంకు అధికారం లాంఛనాలను అందచేశాడు. హైదరాబాద్ సంస్థానాన్ని సందర్శించిన లొలి వైస్రాయి రిప్పనే. ఆ తరవాత వైస్రాయిగా వచ్చిన వారు హైదరాబాద్‌ను సందర్శించటం ఒక ఆనవాయితీ అయింది.

మొదటి సాలార్ జంగ్ కుమారుడైన మీర్ లాయిక్ ఆలీఖాన్. 1884లో రెండవ సాలార్‌జంగ్ బిరుదుతో దివాన్‌గా నియమింపబడ్డాడు. ఇతడు తన తండ్రి ప్రారంభించిన సంస్కరణలను కొనసాగించాడు. హైకోర్టు అధికార పరిధిని పెంచాడు. రాజభాషగా పర్షియన్ భాష స్థానంలో ఉర్దూ భాషను ప్రవేశ పెట్టాడు. అయితే అధికార యంత్రాంగంలోని నాన్-ముల్కీ వరగ&ం చేతిలో కీలుబొమ్మగా మారి నిజాం విశ్వాసాన్ని కోల్పోవటం వల్ల రెండో సాలార్‌జంగ్ 1887లో తన పదవికి రాజీనామా చేశాడు. ఇతని తరవాత అస్మాన్‌జా దివాన్‌గా నియమింపబడి 1893 వరకు ఆ పదవిలో కొనసాగాడు.

మహబూబ్ ఆలీఖాన్ పాలనలో జరిగిన ఒక ముఖ్య సంఘటన చాందా రైల్వే ఆందోళన, మహారాష్ట్రలోని చాందా నుండి విజయవాడకు రైలు మార్గం నిర్మించడానికి బ్రిటీష్ ప్రభుత్వం, హైదరాబాద్ ప్రభుత్వం మధ్య 1870లోనే ఒప్పందం కుదిరింది. చాందా రైల్వే నిర్మాణం హైదరాబాద్ రాజ్యానికి నష్టదాయకమనే వదంతి వ్యాపించింది. దీని వల్ల హైదరాబాద్‌లోని మేధావి వరగ&ం ఈ రైల్వే నిర్మాణానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టింది. హైదరాబాద్ కలేజీ ప్రిన్సిపాల్ అఘోరనాథ్ ఛటోపాధ్యాయ, ముల్లా అబ్దుల్ ఖయూమ్‌లు ఈ ఆందోళనకు నాయకత్వం వహించారు. నిజాం ప్రభుత్వం 1883లో అఘోర నాథ్‌ను ఉద్యోగం

నుండి సస్పెండు చేసి రాజ్య బహిష్కృతిని చేసింది. దీనితో ఉద్యమం చల్లబడి చాందా రైల్వే స్కీము అమలు జరిగింది. హైదరాబాద్‌లో ప్రజా చైతన్యానికి చాందా రైల్వే ఆందోళన నాంది అని పండితుల అభిప్రాయం.

కనుంబా ఇ ముబారక్ అనే ఫర్మానా ద్వారా 1893లో కొన్ని పాలనా సంస్కరణలు ప్రవేశపెట్టబడినవి. ఈ సంస్కరణల ఫలితంగా ప్రభుత్వ యంత్రాంగంలో శాసనశాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖ అనే మూడు విభాగాలు ఏర్పడినవి. ప్రభుత్వాధికారులు సభ్యులుగా శాసన శాఖ ఏర&పడింది. దివాన్ అధ్యక్షుడిగా, పేష్కార్ సభ్యునిగా గల మంత్రి మండలిలో కార్యనిర్వాహక శాఖ ఏర్పడింది. సైన్యం, సివిల్ సర్వీసులు పేష్కార్ ఆధీనంలో ఉండేవి. దివాన్ అధికారాలను తగ్గించారే భావం కల్గటంతో అంతవకు దివాన్‌గా ఉన్న అస్మాన్‌జా తన పదవికి రాజీనామా చేశాడు. ఇతని తరవాత నిర్వర్ ఉల్ ఉమరా 1893లో నుండి 1901 వరకు, ఆ తరవాత కిషన్ ప్రసాద్ 1912 వరకు దివాన్ పదవిని నిర్వహించారు.

## 7.2.10 ఉస్మాన్ ఆలీ ఖాన్ (1911-1948) :-

మహబూబ్ ఆలీఖాన్ మరణానంతరం అతని కుమారుడైన ఉస్మాన్ ఆలీఖాన్ 1911లో ఏడవ ఆసఫ్‌జా బిరుదుతో నైజాం పదవిని అలంకరించినాడు. ఇతనే ఆసఫ్‌జాహీ పాలకులలో చివరివాడు. ఇతని కాలంలోనే నైజాం రాజ్యం అస్తమించి భారతదేశంలో విలీనమైంది.

ఉస్మాన్ ఆలీఖాన్ కాలంలో నైజాం రాజ్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడినవి. గండిపేట చెరువు (ఉస్మాన్ సాగర్), నిజాం సాగర్, హిమయత్‌సాగర్ వంటి చెరువులు నిర్మించబడి నీటి పారుదల సౌకర్యాలు కల్పించబడినవి. సిర్పూర్ పేపర్ మిల్స్, బోధన్ చెక్కెర ఫ్యాక్టరీ, అజం జాహీ నూలు మిల్లులు, చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ మొదలైన కర్మాగారాలు నెలకొల్పబడినవి. పురావస్తు శాఖ నెలకొల్పబడి ఎల్లోరా, అజంతా, హనుమకొండ, పాలంపేట వంటి చారిత్రక ప్రదేశాలు సంరక్షింపబడినవి. రైల్వే, తపాలా శాఖలు పునర్నిర్మింపబడినవి. నిజాం స్టేట్‌రైల్వే నెలకొల్పబడింది.

ఈ కాలంలోనే 1919లో ఉస్మానియా విశ్వవిద్యాలయం స్థాపించబడినది. అయితే ఉర్దూ భాష ద్వారా విద్యాబోధన చేయాలనే ప్రభుత్వ నిర్ణయం వల్ల రాజ&యంలో నివసిస్తున్న 88 శాతం హిందువులు మాట్లాడే తెలుగు, మరాఠీ, కన్నడ భాషల అభివృద్ధికి తీవ్ర విఘాతం కల్గింది. తెలుగు భాషలో విద్యాబోధన చేసు&తన్నందున నారాయణగూడలోని ఆంధ్ర బాలికోన్నత పాఠశాలకు గుర్తింపును ఉస్మానియా విశ్వవిద్యాలయం నిరాకరించినది.

ఈ కాలంలో నైజాం రాజ్యన్ని ముస్లిం రాజ&యంగా మార్చే ప్రయత్నం ముమ్మరంగా కొనసాగింది. ప్రభుత్వ ప్రోత్సహంతో మజ్లిస్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ అనే ముస్లిం సంస్థ స్థాపించబడి హిందువులకు ముస్లిం మతంలోకి మార్చే కార్యక్రమం చేపట్టింది. అంతేగాక హైదరాబాద్ రాజ్యంలో హిందూ సంస్కృతికి సమాధి కట్టే ప్రయత్నం జరిగింది. ఈ ప్రయత్నంలో భాగంగానే ప్రభుత్వం ఎలగండల, పాలమూరు, ఇందూరు, మెతుకు వంటి జిల్లాల పేర్లను 1905లో కరీంనగర్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్‌లుగా మార్చింది. మనుకోట, భువనగిరి వంటి పట్టణాల పేర్లను మహబూబాబాద్, భోంగీర్‌లుగా మర్చింది. 'పాడు' లనే మాతో అంతమయ్యే పేర్లను 'పహాడ్' గా మార్చింది. అంతేగాక హైదరాబాద్ రాజ్యాన్ని ఇస్లామిక్ రాజ్యంగా ప్రకటిస్తూ ఒక ప్రకటనను కూడా జారీ చేసింది.

ఉస్మాన్ ఆలీ ఖాన్ నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా స్టేట్ కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు ప్రజా పోరాటాన్ని ప్రారంభించాయి.

ఈ ప్రజా పోరాటాన్ని అణచి వేయడానికి నిజాం ముస్లిం మతోన్మాద సంస్థ ఇత్తేహాదుల్ ముస్లమీన్‌తో చేతులు కలిపాడు. ఈ సంస్థ నాయకుడు భాసింరజ్వీ. ఈ సంస్థ కార్యకర్తలను రజాకుర్లు అనేవారు. వీరి హిందువులపై చెప్పనలవి కాని దౌర్జన్యాలను చేశారు.

భారతదేశం 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సంపాదించిన తరవాత హైదరాబాద్‌ను స్వతంత్ర రాజ్యం చేయటానికి నిజాం ప్రయత్నించాడు. నిజాంతో అనేక సంప్రదింపులు జరిపి విసిగి వేసారిన భారత ప్రభుత్వం చివరకు 1948 సెప్టెంబర్ 13న 'ఆపరేషన్ పోలో' పేరుతో సైనిక చర్య జరిపి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసింది. హైదరాబాద్ నిజాం 'రాజ ప్రముఖ్' గా మారాడు. 1956లో జరిగిన భాషా రాష్ట్ర పునర్వ్యవస్తీకరణం వల్ల నిజాం 'రాజ ప్రముఖ్'పదవి కూడా కోల్పోయి ప్రభుత్వం నుండి భరణాన్ని పొందుతూ 1967లో మరణించాడు.

## 7.3 సాలార్‌జంగ్ సంస్కరణలు :-

### 7.3.1 పరిచయం :-

1853 నుండి 1883 వరకు మూడు దశాబ్దాల పాటు సాలార్‌జంగ్ ముగ్గురు నిజాంల వద్ద ప్రధాన మంత్రిత్వం నెరపి ఆసఫ్‌జాహీల ప్రాబల్యాన్ని అత్యున్నత దశకు తీసుకొని పోయినాడు. బహమనీ సుల్తానులు చరిత్రలో మహమ్మద్ గవాన్ నిర్వహించినటువంటి పాత్రను ఆసఫ్ జాహీల పాలనలో సాలార్‌జంగ్ నిర్వహించాడు. ప్రారంభం నుండి హైదరాబాద్‌నందలి ఆంగ్లేయులతో అత&యంత సన్నిహిత సంబంధాలు కలిగి యుండి వారి సహాయ సహకారాలతో నైజాంల వద్ద తన స్థానాన్ని పటిష్ట పరచుకొన్నాడు. అందువల్ల సాలార్‌జంగ్ వ్యక్తిత్వంపై పలువురు పండితులు భిన్నంగా ఆలోచించిరి. విలియం డిగ్బీ మాటలలో 'సాలార్ జంగ్ నిజాం రాజ్య వ్యవస్థను పునరుజ్జీవింప జేసినాడు.' 'రష్యాలోని పీటర్ ది గ్రేట్ వలె సాలార్ జంగ్ ప్రాజ్ఞ నిరంకుశుడు' అని వహీబ్ ఖాన్ పేర్కొన్నాడు.

### 7.3.2 ప్రధానిగా సాలార్ జంగ్ (1853-1883) :-

హైదరాబాద్ నైజాం నసీరుద్దౌలా పరిపాలనా కాలంలో ప్రధాన మంత్రిగా సేవ చేసిన సిరాజ్ ఉల్ ముల్క్ 1853లో మరణించాడు. అతని స్థానంలో అతని మేనల్లుడు, 24 సంవత్సరాల యువకుడైన సాలార్‌జంగ్ దివాన్‌గా నియమితుడైనాడు. నాటి నుండి 30 సంవత్సరాలు ముగ్గురు నిజాంల వద్ద సాలార్‌జంగ్ దివాన్‌గా పని చేశాడు. దివాన్‌గా నియుక్తుడయ్యేనాటికి సాలార్ జంగ్ ఆంగ్లాధికారి డైటన్ వద్ద పరిపాలనానుభవం గడించినాడు. రాజ్య సంక్షేమానికి ఉన్నతమైన పాలనా విధానం ఎంత ఆవవ్యకమో వారి నుంచి తెలుసుకొనినాడు. అనతికాలంలోనే సాలార్‌జంగ్ తన ప్రతిభా విశేషాలతో అత్యున్నత పాలకునిగా, పరిపాలనా దక్షునిగా పేరు గడించినాడు. నిజాం రాజ్య సర్వతోముఖాభివృద్ధికి సాలార్‌జంగ్ నిర్విరామ కృషి చేసినాడు. సాలార్‌జంగ్ మొదటి నుంచి బ్రిటీష్ ప్రతినిదులతో స్నేహం ఏర్పరచుకొనినాడు. ఈ కారణంగా అతనిపై కొలువులో కుట్రలు జరిగాయి. సాలార్‌జంగ్ పేరు ప్రతిష్టలకు, పెరుగుతున్న పలుకుబడికి అసూయతో బాటు, భయం కూడా పొంది అతనిని పదవి నుంచి తొలగించడానికి 1861, 1867 సంవత్సరాలలో నిజాం ప్రయత్నించాడు. కాని ఆంగ్లేయుల మద్దతు వల్ల సాలార్‌జంగ్ పదవిలో కొనసాగాడు.

### 7.3.3 సాలార్‌జంగ్ సంస్కరణలు :-

సాలార్‌జంగ్ దివాన్‌గా నియమితుడయ్యే నాటికి (1853) నిజాం రాజ్య పరిస్థితుల అస్తవ్యస్తంగా ఉన్నాయి. సారవంతమైన భూములను నిజాం ఆంగ్లేయులకు ఇచ్చివేయడంతో నిజాం రాజ్య ఆర్థిక స్థితి క్లిష్ట దశలో పడింది. బీరారు, రాయచూర్, ఉస్మానాబాద్‌లను ఆంగ్లేయులు ఆక్రమించుకోవడం నిజాం కొలువులోని అధికారులలో, ముస్లిం ప్రజలలో తీవ్ర అంతృప్తికి దారి తీసింది. ఉద్యోగుల జీతాలు చెల్లించలేని స్థితిలో నిజాం తన స్వంత భూములను, వజ్రాలను తాకట్టు పెట్టి రోహితా వర్తకుల నుంచి మూడు కోట్ల రూపాయల వరకు అప్పు చేసినాడు. పాలనా యంత్రాంగము అవినీతితో బంధుప్రీతితో నిండి పోయింది.

ఇటువంటి పరిస్థితులలో సాలార్‌జంగ్ దివాన్ పదవి స్వీకరించి ఆర్థిక పరిస్థితులను చక్కపరచి శాంతి భద్రతలను కాపాడి, న్యాయశాఖను సంస్కరించి అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి నిజాం రాజ్యపాలనలో నిర్మాణాత్మక యుగాన్ని ప్రవేవ పెట్టినాడు.

సాలార్‌జంగ్ సంస్కరణలు మూడు దశలలో జరిగాయి. ప్రథమ దశలో (1857-1864) సంస్కరణలో మందకొండిగా సాగినాయి. రెండో దశలో (1864-1880) సంస్కరణలను కట్టుదిట్టంగా అమలు పరచడం జరిగింది. 1881-1882 సంవత్సరాల కాలం సంస్కరణల మలిదశ. సాలార్‌జంగ్ సంస్కరణలను వివిధ శీర్షికల కింద పొందు పరచడమైంది.

#### 7.3.3.1 పరిపాలనా సంస్కరణలు :-

సాలార్ జంగ్ ప్రథమ దశలో పాలనా యంత్రాంగ మూల వ్యవస్థను ఏర్పరచి, రెండవ దశలో ఈ వ్యవస్థలు సమర్థవంతంగా పని చేసే యంత్రాంగాన్ని రూపొందించినాడు. పూర్వపు అస్తవ్యస్థ పాలనా విభాగాలను రద్దు చేసి నిజాం రాజ్యాన్ని 5 సుబాలుగా, 17 జిల్లాలుగా విభజించినాడు. సుబాకు సుబేదారు అధికారి. జిల్లా అధికారిని తాలుకాదారుగా, తాలూకాధికారిని తహశీల్‌దారుగా వ్యవహరించారు. ఒక్కొక్క జిల్లాలో ఎందరు ఉద్యోగస్థులు ఉండవలెనో కూడా నిర్ణయమయింది. పాలనా యంత్రానికి దివాన్ ప్రధాన అధిపతి. 1868లో 'సదర్ ఉల్ మహమ్' అనే పేరుతో నలుగురు మంత్రులు నియమితులైనారు. వారికి కొత్తగా ఏర్పడిన పోలీసు, న్యాయ, రెవెన్యూ శాఖలు ఇవ్వడం జరిగింది. నాలుగో మంత్రి ప్రజా సంక్షేమం, విద్య, ఆరోగ్య, స్థానిక సంస్థలు నిర్వహిస్తాడు. యువకులైన వారిని సాలార్ జంగ్ మంత్రులుగా నియమించి, వారికి పాలనానుభవాన్ని కల్పించినాడు. ప్రభుత్వ కార్యలు నిర్వహించడానికి 14 కార్యాలయాలు ఏర్పాటు అయినవి.

#### 7.3.3.2 ఆర్థిక సంస్కరణలు :-

సిరాజ్ ఉల్ ముల్క్ ముందు దివాన్‌గా పని చేసిన చందూలాల్ అనుసరించిన దివాళా కోరు ఆర్థిక విధానాల వలన, కంపెనీకి చెల్లించవలసిన బకాయిల వలన నైజాం ఆర్థిక పరిస్థితి అత్యంత సంక్షోభములో నుండెను. నైజాం ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుటకు ముందుగా సాలార్‌జంగ్ కేవలము అలంకార ప్రాయంగా ఉన్నతోద్యోగాలలో ఉండి అఇక మొత్తంలో జీతాలను, ఇతర సౌకర్యాలను అనుభవించుచున్న 1000 మందికి పైగా అనవసర ఉద్యోగులను తొలగించాడు.నిజాంకు ఆనాడు మహారాష్ట్రుల నుంచి, మైసూర్ నుంచి ఇంతకు ముందున్న ప్రమాదాలు లేవు. అందువల్ల సైనికుల సంఖ్యను తగ్గించి సైనిక వ్యయమును పూర్తిగా నియంత్రణ చేసి అనతి కాలంలోనే నైజాం ఆర్థిక వ్యవస్థలో మిగులును చూపాడు. 1857 సిపాయిలు తిరుగుబాటుతో మరల కొంత ఆర్థిక ప్రతిష్టంబన ఏర్పడెను. దీనికి తోడు 1857లోనే నిజాం నాసిరుద్దౌల మరణించి అఫ్జల్ ఉద్దౌల నైజాం అయ్యాడు.

అదృష్టవశాత్తు అఫ్జల్ ఉద్దౌల సైతం సాలార్‌జంగ్‌ను దివాన్‌గా కొనసాగించుటతో సాలార్ జంగ్ తన ఆర్థిక విధానాలను పూర్తిగా అమలు పరచగలిగెను. సాలార్‌జంగ్ కృషి ఫలితం గా సిపాయిల తిరుగుబాటు ధోరణులను హైదరాబాద్ ప్రాంతంలో విజయవంతం గా నిరోధించుట వలన కంపెనీ ప్రభుత్వం కృతజ్ఞతతో నిజాం బకాయి పడిన మొత్తంలో 50 లక్షలను మినహాయింపు ఇచ్చిరి. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడానికి అన్ని చర్యలు తీసుకొన్నాడు. ఈ సంస్కరణల వల్ల నిజాం ఆర్థిక స్థితి మెరుగై తాకట్టు పెట్టిన ఆభరణాలు, భూములు తిరిగి స్వాధీనం అయినాయి.

### 7.3.3.3 రెవెన్యూ సంస్కరణలు :-

చరిత్రలో సాలార్ జంగ్‌నకు గొప్ప ఖ్యాతిని ఆర్జించి పెట&ఇటనది అతడు రూపొందించిన రెవిన్యూ పాలన. ఇతడు రూపొందించిన రెవెన్యూ విధానమే 'బిలా బందీ' విధానముగా ప్రసిద్ధి చెందెను. సాలార్ జంగ్ రెవెన్యూ శాఖలో పెద&ద ఎత్తున మార్పులు తలపెట్టినాడు. ఆనాటి వరకు ప్రభుత్వానికి, పన్ను చెల్లించే రైతులకు మధ్య వేలం పాడిన గుత్తదారులుండేవారు. వారు రైతులను పీడించేవారు. ఈ పద్ధతిని సాలార్‌జంగ్ పూర్తిగా మార్పు చేసినాడు. నిజాం రాజ్యాన్ని 17 రెవెన్యూ జిల్లాలుగా విభజించినాడు. ఈ జిల్లాలను 5 రెవెన్యూ డివిజన్‌లుగా రూపొందించాడు. అవి:

(1) ఉత్తర డివిజన్ - కరీంనగర్, నిజామాబాద్

(2) దక్షిణ డివిజన్ - రాయచూర్, షోలాపూర్, గుల్బర్గా

(3) పశ్చిమ డివిజన్ - బీదర్, నాందేడ్

(4) తూర్పు డివిజన్ - ఖమ్మం, నల్గొండ, వరంగల్

(5) వాయువ్య డివిజన్ - ఔరంగాబాద్

ఒక్కొక్క డివిజన్‌లో ఒక సుబేదార్‌ను నియమించాడు. డివిజన్ నందలి ప్రతి జిల్లాలో తాలూక్దార్ అనెడి రెవెన్యూ అధికారి, తాలూకాలలో తాసిల్దార్‌లు ఉండేవారు. సాలార్ జంగ్ ఆనాటి వరకున్న వేలం వేయు విధానమున రద్దు చేసెను. సేద్యము చేయు రైతులకే భూమిపై హక్కును కల్పించి, ప్రభుత్వానికి, రైతుకు ప్రత్యక్ష సంబంధమును నెలకొల్పి రాయలసీమ ప్రాంతంలో మన్రో ప్రవేశపెట్టిన రైత్వారీ విధానమును నిజాం రాజ్యంలో ప్రవేశపెట్టాడు. సాగుబడిలో గల సేద్యపు భూమినంతటినీ శాస్త్రీయ పద్ధతితో సర్వే చేయించి భూమి స్వరూపమును, పంట దిగుబడిని అనుసరించి భూమి శిస్తును నిర్ణయించారు. రాయలసీమలో మన్రో విధనం వలే కాక రైతు శిస్తు ధన రూపంలోగాని, ధాన్యం రూపంలో గాని చెల్లించ వచ్చును. తాను రూపొందించిన భూమి శిస్తు సంస్కరణల సక్రమ అమలు కొరకు 1875లో నూతనంగా 'భూమి శిస్తు సర్వే శాఖ' ను, 'సెటిల్‌మెంట్' శాఖను ఏర్పాటు చేశాడు.

నిజాం రాజ్యం నందలి రెవెన్యూ పరిపాలనను సమగ్రంగా నిర్వహించడానికి 'రెవెన్యూ బోర్డు'ను సాలార్ జంగ్ ఏర్పరచినాడు. ఇందులో ఒక అధ్యక్షుడు, నలుగురు సభ్యులు ఉంటారు. వారికి వ్యవసాయం, వర్తక వ్యాపారాలు, ఎగుమతి దిగుమతి సుంకాలు, స్టాంపు డ్యూటీ, రహదారులు, స్థానిక సంస్థలకు సంబంధించిన పన్నులన్నింటిపై అజమాయిషీ అధికారం ఇవ్వబడినాయి. 200 రూపాయల వరకు శిస్తు మాఫీ అధికారం కూడా వారికి ఉండేది. రెవెన్యూ బోర్డు వివిధ శాఖలకు సంబంధించిన నిబంధనలను

తయారు చేస్తుంది. ఉద్యోగుల నుంచి నివేదికలను తెప్పించి ప్రభుత్వానికి సమర్పిస్తుంది. 1867లో రెవెన్యూ బోర్డు రద్దు అయింది. దాని సభ్యులు ప్రాంతీయ తాలూక్‌దారులుగా నియమితులైనారు. వారికి రెవెన్యూ, పౌర సంబంధ, నేర విచారణ అధికారాలివ్వబడింది. రెవెన్యూ బోర్డు స్థానంలో 'సదర్ మహాకే-ఇ-మేల్ గుజారి' అను పేరుతో కేంద్ర రెవెన్యూ శాఖ ఏర్పాటు అయింది. ఈ శాఖ ప్రధానాధికారులకు 'ముహతామిమ్', 'రుకున్' అని అంటారు. వీరు వ్యవసాయం, నీటిసాగు, గ్రామ రక్షణ దళం, స్టాంపుల మంజూరీ చూసేవారు. ఇది 1868లో రద్దు అయి మంత్రిత్వ శాఖలు ఏర్పాటు అయినాయి.

ప్రకృతి వైపరీత్యాల వలన పంటలు దెబ్బ తినిన కాలంలో సాలార్ జంగ్ శిస్తును రద్దు చేయించాడు. వ్యవసాయ రంగమును అభివృద్ధి చేయుటకు పాత చెరువులను మరమ్మత్తు చేయించి నూతనంగా కాలువలను, చెరువులను త్రవ్వించాడు.

## 7.3.3.4 న్యాయ సంస్కరణలు :-

సాలార్‌జంగ్ అస్తవ్యస్తముగా నున్న న్యాయ విధానమును పాశ్చాత్యరీతిలో సంస్కరించుటకు అనేక చర్యలు తీసుకొన్నాడు. ప్రతి జిల్లాలోను 'మునిసిఫ్', 'మీర్ అదిల్' అను న్యాయాధికారులను నియమించాడు. వీరు జిల్లాలలో నెలకొల్పిన న్యాయ స్థానాలలో కేసులను పరిష్కరించెడివారు. నగరంలో మూడు న్యాస్థానాలు ఏర్పాటు యినాయి. రాజ&యంలో 'అదాలత్-ఇ-పాదుషాహీ' అనే అత్యున్నత న్యాయస్థానాన్ని నెలకొల్పాడు. ఈ న్యాయస్థానంలో బ్రిటీష్ ఇండియాలో గల న్యాయస్థానాలవలె ఒక ప్రధాన న్యాయమూర్తి నలుగురు సాధారణ న్యాయమూర్తులు ఉండేవారు. వీరికి మరణశిక్ష, జీవిత కారాగార శిక్ష మినహాయించి మిగిలిన క్రిమినల్ నేరాలను విచారించు అధికారం కలదు. 1862లో ప్రధానమంత్రి పర్యవేక్షణలో న్యాయశాఖకు సంబంధించిన సెక్రటరీయేట్ ఏర్పడింది. పాశ్చాత్య ప్రభావ ఫలితంగా సాలార్‌జంగ్ శిక్షాస్మృతిలో అనాగరికమైన కఠిన శిక్షలను వీలైనంగవరకు రద్దు చేశాడు.

## 7.3.3.5 విద్యా సంస్కరణలు :-

విద్యావంతుల కుటుంబం నుండి వచ్చిన సాలార్ జంగ్ రాజ్యపాలన సమర్ధవంతంగా నిర్వహించవలెనంటే విద్యావంతులైన, శిక్షణ పొందిన సిబ్బంది అవసరమని భావించాడు. 1855లో 'సాలార్ దారుల్ ఉల్మ్' అనే ఉన్నత పాఠశాల నెలకొల్పడం, ప్రథమంగా ఆంగ్ల విద్య బిధంచడం జరిగాయి. సిటీ హై స్కూల్, బాదర్ ఘాట్ హైస్కూల్, మదర్సా ఆలియా పాఠశాలలు స్థాపితమైనాయి. రాజకుటుంబీకులకు విద్యను నెరపడానికి ఒక ప్రత్యే విద్యాలయం స్థాపితమయింది. 1870లో సాంకేతిక విద్యను పెంపొందించుటకు గాను హైదరాబాద్‌లో ఒక ఇంజనీరింగ్ కళాశాల స్థాపితమయింది. జిల్లాలలో, తాలూకాలలో విద్యాలయాలు ఏర్పడినాయి. ఆలీఘడ్‌లో ఏర్పాటు చేసిన విద్యా సంస్థలకు కూడా సాలార్ జంగ్ ధన సహాయం చేసినాడు. విద్యా సంస్థల వల్ల చైతన్యవంతమైన మేధావి వర్గం ఏర్పడటం వల్ల, తరవాతి కాలంలో హైదరాబాద్ రాజ&యంలో జాతీయోద్యమానికి దోహదం జరిగింది. విద్యా వ్యాప్తి కొరకు సాలార్‌జంగ్ చేసిన కృషి వల్ల అతనిని హైదరాబాద్ రాజ్యంలో 'ఆంగ్ల విద్యా పితామహుడు' అని కీర్తించిరి.

## 7.3.3.6 పోలీస్ సంస్కరణలు :-

నైజాం రాజ్యంలో శాంతి భద్రతల కొరకు సాలార్ జంగ్ పటిష్టమైన పోలీస్ విధానాన్ని రూపొందించాడు. ఆనాడు నిజాం రాజ్యంలో విచ్చలవిడిగా నున్న దారిదోపిడీలను నిర్మూలించుటకు నూతనముగా ప్రత్యేక పోలీసు దళములను నియమించెను. ప్రతి జిల్లా శాంతి భద్రతను ఒక పోలీస్ సూపరింటెండెంట్‌కు అప్పగించెను. ఈ పోలీస్ శాఖ సాలార్‌జంగ్ కాలంలో తిరుగుబాట్లను, దొంగతనములను పూర్తి విజయవంతముగా అదుపు చేసెను.

### 7.3.3.7 రవాణా సౌకర్యాలు :-

నైజాం రాజ్యంలో సాలార్ జంగ్ గొప&పగా రవాణా సౌకార్యలు అభివృద్ధి చేసెను. నూతన రోడ్డు, రైలు మార్గములను నిర్మించుటలో సాలార్ జంగ్ ఆంగ్లేయుల పూర్తి సహాయ సహకారాలను పొందెను. ఈతని కృషి ఫలితంగా 1868లో మద్రాస్-బింబాయి రైలుమార్గ నిర్మాణం జరిగెను. ఈ నిర్మాణము ద్వారా ఆంధ్రలో అనేక ముఖ్యపట్టణాలను కలుపుచూ రైలు సౌకర్యము అధిక ప్రజలకు అందుబాటులోనికి వచ్చెను. 1878లో హైదరాబాద్ - వాడేల మధ్య రైలు మార్గము వేయబడెను. ఈ చర్యల వలన వర్తక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందెను.

### 7.3.3.8 కరెన్సీ సంస్కరణలు :-

సాలార్ జంగ్ సామర్థ్యమును గుర్తించి నైజాం రాజ&యంలో స్వతంత్ర కరెన్సీని ముద్రించుకొనుటకు బ్రిటీష్ ప్రభుత్వం అనుమతినిచ్చింది. హైదరాబాద్‌లో సాలార్‌జంగ్ ప్రప్రథమముగా ఒక టంకశాలను నెలకొల్పాడు. ప్రతి తాలూకాలోను ఒక సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని జిల్లాలో ట్రెజరీ కార్యలయాలను ఏర్పాటు చేసి ద్రవ్య విదానమును నియంత్రణ చేసెను. 1857లో ఆంగ్ల ప్రభుత్వమునకు వ్యతిరేకంగా జరిగిన సిపాయిల తిరుగుబాటులో మొగల్ చక్రవరి&త పాల్గొననెడి అభియోగం వచ్చిన పిదప సాలార్‌జంగ్ కరెన్సీపై మొగల్ చక్రవరి&త పేరును తొలగించి ఆంగ్లేయులకు మరింత విశ్వాస పాత్రుడయ్యెను.

### 7.3.3.9 ఇతర సంస్కరణలు :-

సాలార్ జంగ్ అధికారమునకు వచ్చిన తరవాత ఉర్దూను రాజ భాషగా చేశాడు. దీని వలన ప్రభుత్వ పాలనలో కీలకమైన ఉద్యోగములన్నియు మహమ్మదీయులే పొందుటకు అవకాశం కలిగెను. దేశం నందలి ఇతర ప్రాంతాలలో వివిధ రంగములందు నిష్ణాతులైన వారిని హైదరాబాద్‌కు రప్పించి ఎక్కువ వేతనాలకు వారిని కొలువులో చేర్చుకొన్నాడు. లంచగొండి పరులు, అవినీతి పరులు, అసమర్థులను పదవుల నుండి తొలగించి, కేవలము శక్తి సామర్థ్యాలను బట్టి ప్రభుత్వము నందలి పదవులను భర్తీ చేసి సమర్థ వంతమైన పాలనను అందించాడు. హిందువులలో గల సతీసహగమన దురాచారాన్ని రూపుమాపుటకు కృషి చేసెను. బాల కార్మికులను, కట్టు బానిసత్వాన్ని నిషేదించాడు.

### 7.3.4 ముల్కీ ఉద్యమము :-

దేశమునందలి ఇతర ప్రాంతాలలోవివిధ రంగాలలో నిష్ణాతులైన వారిని సాలార్ జంగ్ హైదరాబాద్‌కు పిలిపించి ఉద్యోగ అవకాశాలు కల్పించాడు. దీని వలన హైదరాబాద్‌లో ఇతర ప్రాంత ఉద్యోగుల సంఖ్య అధికమై స్థానికులకు ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లెను. అఘోరనాధ చటోపాధ్యాయ, ముల్లా అబ్దుల్ ఖయూమ్, సర్ సయ్యద్ అహమద్ హుసేన్, సయ్యద్ ఆలీ బిల్‌గ్రాని మొదలగు ఇతర ప్రాంతాల వారు హైదరాబాద్‌లో కీలక పదవులను అలంకరించిరి. దీనికి వ&యతిరేకంగా స్థానికులు సాలార్ జంగ్ కాలంలో చేసిన ఉద్యమమే 'ముల్కీ ఉద్యమము'గా ప్రసిద్ధి చెందెను. ఈ ఉద్యమ ప్రారంభంలో స్థానికుల మూలంగా ఇతర ప్రంతాల నుండి వచ్చి స్థిరపడినవారు అనేక ఇబ్బందులకు గురి అయినారు. ఈఉద్యమము ఆనాడు అంత తీవ్ర దశకు చేరుకొనలేదు.

### 7.3.5 సిపాయిల తిరుగుబాటు :-

సాలార్ జంగ్ దివాన్ పదవిలో ఉన్న కాలంలోనే 1857 సిపాయిల తిరుగుబాటు జరిగెను. తిరుగుబాటు ప్రారంభమైన వెంటనే నాటి నైజాం నాసిరుద్దౌలా మరణించాడు. అతని తరవాత నైజాం అయిన అఫ్జల్ ఉద్దౌలా కాలంలో సాలార్ జంగ్ పూర్తి అధికారాన్ని హస్తగతం చేసుకొని ఆంగ్లేయులకు విదేయునిగా సిపాయిల తిరుగుబాటు ప్రభావాన్ని నైజాం రాజ&యంలో విజయవంతంగా నిరోధించాడు. మొగల్ చక్రవర్తి బహదూర్‌షా తిరుగుబాటుకు నాయకత్వం వహించాడనే విషయం తెలిసి హైదరాబాద్‌లోని సాంప్రదాయ మహమ్మదీయులు కొందరు ఆంగ్ల వ్యతిరేక నినాదానాలు చేసిరి. హైదరాబాద్‌లో ముఖ&యంగా మౌత్వ ఇబ్రహీం మౌల్వీ అక్బరులు ఆంగ్ల వ్యతిరేక ధోరణులను రెచ్చగొట్టిరి. వీరి ప్రయత్నాలను ప్రారంభంలోనే సాలార్‌జంగ్ అదుపుచేసి ఉద్యమం తీవ్రస్థాయికి చేరకుండా నిరోధించాడు.

### 7.3.6 ఆంగ్లేయులతో సంబంధాలు :-

సాలార్‌జంగ్ ఆంగ్లేయులకు అత్యంత విశ్వాసపాత్రుడైన స్నేహితుడు. సాలార్‌జంగ్ విదేయతపై ఆంగ్లేయులకు అచంచల విశ్వాసం కలదు. ముఖ్యంగా హైదరాబాద్‌లో సిపాయిల తిరుగుబాటు ధోరణులను పూర్తిగా నిరోధించి సాలార్ జంగ్ ఆంగ్లేయుల మన్ననలు పొందాడు. ఆఫ్జల్ ఉద్దౌలా మరణానంతరం 3 సంవత్సరాల మహబూబ్ ఆలీ ఖాన్‌ను నైజాంను చేసి ఆంగ్లేయులు అతనికి సంరక్షకునిగా సాలార్ జంగ్‌ను నియమించి అతనికి సర్వాధికారాలు అప్పగించారు. సాలార్ జంగ్ ఇంగ్లండ్‌కు కూడా వెళ్ళి మహారాణి విక్టోరియాను సందర్శించాడు. ఇంగ్లండ్ నందలి ఆక్స్ ఫర్డ్ విశ్వవిద్యాలయం సాలార్ జంగ్‌కు గౌరవ పట్టానిచ్చి సత్కరించెను. నానాటికి సాటార్ జంగ్ పేరు ప్రఖ్యాతులు పెరుగుట ఒక దశలో ఆంగ్లేయులకు సైతం ఆందోళన కలిగించి కబీర్, పికార్ అనువారిని నైజాం సంరక్షకులుగా వెలుగులోనికి తెచ్చులకు ప్రయత్నించారు. ఇట్టి చర్యలతో ఆగ్రహించన సాలార్ జంగ్ తనర పదవికి రాజీనామా చేయుటకు కూడా సిద్ధపడి చివరి దశలో ఉపసంహరిచుకొనెను. మహబూబ్ ఆలీ ఖాన్ యుక్త వయస్సు వచ్చే వరకు తానే పదవీ బాధ్యతలను నిర్వహించి 1883లో సాలార్ జంగ్ మరణించాడు.

### 7.3.7 ఘనత :-

నైజాం రాజ్యం అత్యంత క్లిష్ట పరిస్థితులలో నున్న కాలములో ప్రధాన పదవిని అలంకరించి పరిస్థితుల నన్నింటినీ చక్కబరచి ముగ్గురు నిజాంలకు దివాన్‌గా పనిచేసి ఆసఫ్‌జాహీల చరిత్రలో విశిష్ట స్థానాన్ని సాలార్ జంగ్ సంపాదించాడు. వహీద్ ఖాన్ మాటల్లో, "19వ శాతాబ్దంనాటి ఉత్తమ భారతీయ పాలనా వేత్తలలో, రాజనీతిజ్ఞులలో సాలార్ జంగ్ ఒకరు". సాలార్ జంగ్ సంస్కరణల ఫలితంగా నిజాం రాజ్యంలో నవ చైతన్యము, విద్యాభివృద్ధి, ఆధునీకరణ జరిగాయి. పరిపాలనా యంత్రాంగం పటిష్టమయింది. ఆర్థిక స్థితి చక్కబడింది. 1857 తిరుగుబాటు సమయంలోను, ఆ తరవాత అతిక్లిష్ట కాలంలోను రాజ్యాన్ని కాపాడడమేగాక దారాశివ, రాయచూర్‌లు నిజాంకు తిరిగి సంక్రమించేటట్లుగా కృషి చేశాడు. ఇతని తరవాత కాలంలో హైదరాబాద్ రాజ్యంలో రాజకీయ, సాంఘిక చైతన్యం మొగ్గ తొడిగింది.

## 7.4 ఆసఫ్ జాహీల పాలనలో తెలంగాణా పరిస్థితులు - పరిచయం :-

అసఫ్‌జాహీ వంశస్తులు తెలంగానా ప్రాంతాన్ని రెండు శతాబ్దాలకు పైగా పరిపాలించినారు. వీరు కుతుబ్‌షాయీ చక్రవర్తులవలే ప్రజాను రంజకులు కారు. పాలకులలో ఎక్కువ మంది స్వార్ధపరులు, సనాతనులు, నిరాదర్శులు. అందువలనే నైజాము రాజ్యము

చాలా వెనకబడింది. బ్రిటీష్‌వారు పాలించిన బెంగాల్, మద్రాస్, బొంబాయి ప్రెసిడెన్సీలతో పోలిస్తే లేదా తక్కిన స్వదేశీ సంస్థానాలతో పోలిస్తే విద్యా, వైజ్ఞానిక రంగాలలో, ఆర్థిక విషయాలతో ఈ రాజ్యం బాగా వెనకబడి వుంది. సాలార్‌జంగ్ సంస్కరణలు, చివరి నిజాం ఉస్మాన్ అలీఖాన్ కాలంలో జరిగిన విద్యావ్యాప్తి, ఆర్థిక అభివృద్ధి మాత్రమే గణనీయమైన ప్రగతిశీల అంశాలుగా చెప్పవచ్చు.

## 7.4.1. పాలనా వ్యవస్థ :-

1724లో నిజాం ఉల్ ముల్క్‌తో హైదరాబాద్‌లో ప్రారంభమైన అసఫ్‌జాహీల పాలనా 1948 వరకు కొనసాగింది. ప్రథమములో ఆంధ్రదేశము మొత్తాన్ని తమ ఏలుబడిలోనికి తెచ్చుకొన్న నిజాంలు కాలక్రమముగా సర్కారు జిల్లాలను, రాయలసీమ ప్రాంతాలను ఆంగ్లేయులకు కోల్పోయిరి. దీని వలన నిజాంలు ప్రస్తుత తెలంగాణమును, కొన్ని మహారాష్ట్ర కన్నాటక ప్రాంతాలను పరిపాలించిరి. నిజాం రాజ్యం ఐదు సుబాలుగాను, 17 జిల్లాలుగాను, సాలార్ జంగ్ విభజించాడు. సుబాకు సుబేదారు అధికారి జిల్లా అధికారిని తాలుకాదారుగా, తాలూకా అధికారిని తహశీల్‌దారుగా వ్యవహరిస్తారు. పాలనా యంత్రాంగానికి దివాన్ ప్రధాన అధిపతి. 1868లో నలుగురు మంత్రులు నియమితులైనారు. వారికి పోలీసు, న్యాయ రెవెన్యూ విద్యా ఆరోగ్య మొదలగు శాఖలు ఇవ్వడము జరిగింది. ప్రభుత్వం కార్యాలు నిర్వహించడానికి 14 కార్యాలయాలు ఏర్పాటుఐనవి.

హైదరాబాద్ రాజ్యం నందలి 5పజలను నిజాంలు స్వతంత్రముగా పాలించినా వారందరు ఆంగ్లేయుల చేతిలో కీలు బొమ్మలైనందున ఆసఫ్‌జాహీల కాలంలో తెలంగాణాలో సంభవించిన పరిణామములపై ఆంగ్లేయుల ప్రభావము అత్యధికముగా కలదు.పేరుకు పాలనా నిజాంలదే ఐనను ముఖ్యమైన నిర్ణయాలన్నీ బ్రిటీష్ ప్రతినిధి తీసుకొనేవాడు. నాసిరుద్దౌలా, అఫ్జల్ ఉద్దౌలా, మహబూబ్ ఆలీఖాన్‌ల కాలంలో అత్యంత సమర్థవంతుడైన సాలార్‌జంగ్ దివాన్ పదవిని నిర్వహించినా అతడు కూడా ఆంగ్లేయులకు పూర్తి విధేయుడే. అందువల్ల స్థూలముగా అసఫ్‌జాహీల కాలములో ఆంగ్లేయులు తమ ప్రయోజనాలకు అనుకూలముగా మలచుకొన్నారు.

## 7.4.2 సాంఘిక స్థితిగతులు :-

హైదరాబాద్ నైజాం రాజ్యము బహు భాషా ప్రాంతాలతో కూడుకొన్నవి. ఆంధ్రులు, కన్నడగులు, మహారాష్ట్రులు గల ఈ రాజ్యములోఆంధ్రులు సుమారు 50 శాతం మంది వుండేవారు. కానీ వారి మాతృభాషా ఐన తెలుగు ఎటువంటి ఆదరణకు నోచుకోలేదు. అల్ప సంఖ్యాకులైన వారి పారశీక, ఉర్దూ భాషాలను అధికార భాషలుగా నిర్ణయించి విద్యా సంస్థలో ఉర్దూ భాషను బోధనా భాషగా చేసినారు. అంతేగాక నైజాం సంస్థానములో మరాఠా వారికి ప్రాబల్యం అధికముగా ఉండేది. ఉన్నతాధికారులలో ఎక్కువ మంది మరాఠా ప్రాంతమువారే, లేదా ఉత్తర భారతదేశం నుంచి ప్రవాసం వచ్చిన వారే. కర్ణాటక ప్రాంతం, తెలంగాణ ప్రాంతం నిజాం పాలకుల నిరాధరణకు గురి అయినాయి. నిజాం పాలకులు స్థానికులను నిరాధరించి ఉన్నత పదవులలోఎక్కువ మంది ఉత్తరాధి వారిని నియమించడము వల్ల మీర్ మహమ్మద్ ఆలీ కాలంలో ముల్కీ, నాన్ ముల్కీ ఉద్యమము ప్రారంభమై అలజడులకు దారి తీసింది. అందువల్ల చివరి నిజాం ఉస్మాన్ ఆలీఖాన్ ముల్కీలకే (స్థానికులు) పదవులు లభించేటట్లు ఆజ్ఞలు జారి చేశాడు. ఈ ప్రాంతీయ భుదము నేటికి కొనసాగడం గమనార్హము.

నైజాం రాజ్యములో అధిక సంఖ్యాక ప్రజలు హిందువులు. పాలకులు ముస్లింలు. కేవలం 10 శాతం మాత్రమే మహమ్మదీయులలో స్థానికులైనవారు. ఉద్యోగం కొరకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఉండేవారు. నిజాం పాలనలో హిందువులకు మహమ్మదీయులకు మధ్య మతపరమైన విద్వేషాలు కాని, కలహాలు గాని లేవు. చాలా వరకు వారి మధ్య

సుహృద్భావము వుండేది. అంతేగాక నిజాం పాలకులు మతప్రమేయం లేకుండా సమర్ధులైన వారికి ఉన్నత పదవులు ఇచ్చేవారు. చందులాల్, రాజారాంబక్షి, మహీపతీరామ్, మహారాజా కిషన్ ప్రసాద్ మొదలైన వారు ఆనాడు ఉన్నత పదవులను అలంకరించారు.

నైజాం రాజ్యములో మరొక ఆదర్శనీయమైన అంశం మతాంతర వివాహాలు. వివిధ సంస్కృతులు, సాన్నిహిత్యం దీనిలో ప్రతిబింబించగలదు. మహబూబ్ ఆలీఖాన్ దీవానుగా పనిచేసిన మహారాజా కిషన్ ప్రసాద్ ముస్లిం స్త్రీలను వివాహమాడెను. నిజాం ఆలీ కాలములోహైదరాబాద్‌లోని బ్రిటీష్ ప్రతినిధి జేమ్స్ పాట్రిక్ మీర్ ఆలీ వంశానికి చెందిన బైరున్నీసా బేగమును వివాహమాడినాడు.

## 7.4.3 ఆర్థిక పరిస్థితి :-

నిజాం పాలనలో జమీందారీ పద్ధతి బలపడింది. ఆంధ్రా, కర్ణాటక, మరాఠా ప్రాంతాలలోభూములలో సగ భాగం జమిందారుల చేతులలో వుండేది. ఆ ప్రాంతాలకు వారే సర్వాధికారులు, స్థానికి నియంతలు. వారికి పోలీసు, న్యాయ అధికారాలు వుండేవి. వారికి కేంద్రం భయం పెద్దగా వుండేది కాదు. రైతులకు కేవలం కౌలు హక్కులేగాని భూస్వామ్య హక్కులలేవు. జాగీర్‌దారులు విలాసప్రియులు, బోగభాగ్యాలకై రైతులను పీల్చి పిప్పి చేసే వారు. వెట్టి చాకిరి, అధికారుల దైర్జన్య చర్యలు సర్వ సామాన్యమైన విషయాలు.

ఈ కాలములో గ్రామాధికారులైన పటేల్, పట్‌వారీల నుంచి, రాజ్యాధిపతి అయిన నిజాం వరకు రైతులను ఆర్థికముగా దోచుకునేవారు. దీనికి తోడు రోహిల్లాలు తరచు గ్రామాలపై దాడి చేసి కొల్లగొట్టేవారు. వారి దోపిడీల నుంచి రక్షణ కల్పించే శక్తి నిజాంలకు లేదు. రాజ్యములో ఒక ప్రాంతమునుంచి మరో ప్రాంతానికి సంచరించాలంటే భయం వేసేది. సామాన్యులకు రక్షణ లేదు. బలవంతునిదే రాజ్యం. చంపిన అడిగే దిక్కు లేదు, హైదరాబాద్ కంటే ఆంగ్ల సైన్యం వుండే సికింద్రాబాద నివాస యోగ్యముగా ఉంది అని ఏనుగుల వీరాస్వామయ్య హైదరాబాద్‌లోని అరాచక స్థితిని గురించి రాసాడు. దీనికి తోడు జాగీర్‌దారులు, జమిందారుల మధ్య అంత: కలహాలు నాటి స్థితిని మరింత కలుషితం చేసినాయి.

హైదరాబాద్ రాజ్యంలో భూమి సాగుకై సేద్యపు నీటి బృహత్తర నిర్మాణాలు ఏవి పెద్దగా జరగలేదు. మీర్ ఆలం హైదరాబాద్‌లో ఒక తటాకం నిర్మించాడు. ఉస్మాన్ ఆలీఖాన్ గండీపేట చెరువు నిర్మించి మంచి నీటి సరఫరాకు, వ్యవసాయానికి వసతి కల్పించాడు. ఇతడు వ్యవసాయ అభివృద్ధికై ఏడు కోట్ల రూపాయల ఖర్చుతో నిజాం సాగర్ నిర్మించాడు. ఇతడే హిమయత్ సాగరం కూడా నిర్మించాడు. ఈ అభివృద్ధి అంతా రాజధాని, దాని సమీపంలోనే జరిగింది. తక్కిన విస్తృతమైన భూభాగములో ఎటువంటి నీటి పారుదల వసతులు ఏర్పడలేదు.

నిజాంల పాలనలో తెలంగానా భయంకరమైన కరువు కాలకాలకు గురి అయ్యెను. దీని వలల& సామాన్య రైతులు దుర్భరమైన జీవితాన్ని గడిపిరి. నిజాం పాలకులు క్షామ నివారణ చర్యలు గైకొనక నిరంతరం, పదవులను పదిల పరచుట కొరకు ప్రయత్నాలు చేయసాగిరి. ముఖ్యముగా సికిందర్‌జా కాలములో సంభవించిన క్షామము అత్యంత తీవ్రమైనది. మూసీ నదికి వచ్చిన వరదలు అపార నష్టాన్ని కలగచేసినవి. నిజాం పాలనలో గల సారవంతమైన ప్రాంతాలన్నీ క్రమక్రమముగా బకాయిల రూపములో ఆంగ్లేయుల స్వాధీనమైనవి. ఫలితముగా నిస్సారమైన భూములు గల తెలంగాణా ప్రాంతము మాత్రమే నైజాముకు మిగిలింది. దీని వలన ఆహారా ధాన్యాల సమస్య అధికమై ధరలు పెరిగి సామాన్య ప్రజానీకము అనేక బాధలను అనుభవించెను.

వ్యవసాయ అభివృద్ధి కొరకు కుతుబ్‌షాహిల వలే నిజాం పాలకులు చెరువులు, కాలువలు తవ్వించలేదు. నిర్దిష్టమైన భూమిశిస్తు విధానము నైజాంల పాలనలో లేదు. 1/3వ వంతు భూమి జమిందారులు, భూస్వాముల ఆధీనములో వుండెను. ఈ భూములలో పని చేయు రైతుల పరిస్థితి అత్యంత దారుణముగా వుండెను. రైతు కూలీల జీవన విధానము నానాటికి దిగజారుట వలన రైతులలో కలిగిన అసంతృప్తి చివరకు తీవ్ర రూపము దాల్చి 1946 నాటి తెలంగాణా సాయుధ పోరాటమునకు దారి తీసెను.

## 7.4.4 పరిశ్రమలు :-

నిజాం పాలకులు ఆంగ్లేయులకు అత్యంత సన్నిహితముగా ఉండుట వలన క్రమక్రమముగా తెలంగానాలో పారిశ్రామీకీకరణ ప్రారంభమైంది. పరిశ్రమల స్థాపనకు అనుకూలముగా సాలార్ జంగ్ కాలములో రోడ్డు, రైలు మార్గాలతో తెలంగాణ ఆధునకీకరణ చెందెను. 1867లో హైదరాబాద్-షోలాపూర్ రైలు మార్గము, 1868లో ముంబాయి-మద్రాసు రైలు మార్గాలు నిర్మించబడి వర్తక వ్యాపారుల అభివృద్ధికి దోహదపడింది. చివరి నిజాం పాలకుడైన ఉస్మాన్ ఆలీ కాలములో తెలంగాణలో అనేక పరిశ్రమలు నెలకొల్పబడినవి. ఔరంగాబాద్, సిద్ధపేటలలో పరిశ్రమలను ఉస్మాన్ ఆలీ ఖాన్ ప్రోత్సహించాడు. బీదర్, నిర్మల్‌లలో కుటీర పరిశ్రమలు పునరుద్ధరించబడినవి. ఇవి గాక పంచదార, సిమెంట్, కాగితము, సిగరెట్‌లు మొదలగు పరిశ్రమలు స్థాపితమైనాయి. సిర్పూర్‌లో కాగితం పరిశ్రమ బోధన్‌లో చక్కెర కర్మాగారం, చార్మినార్ సిగరెట్ ఫ్యాక్టరీ, వరంగల్‌లో బట్టల మిల్ ప్రసిద్ధమైనవి. హైదరాబాద్‌లో ఉస్మాన్ ఆలీ ఖాన్ టొబాకో కంపెనీని స్థాపించెను. ఈ పరిశ్రమలలో వేలాది మంది కార్మికులకు ఉపాధి లభించెను.

## 7.4.5 రవాణా సౌకర్యాలు :-

నిజాం రాజ్యములో ఉవాణా సౌకర్యాలు చాలా తక్కువ. రహదారుల నిర్మాణం జరగలేదు. సాలార్ జంగ్ హైదరాబాద్‌నుంచి షోలాపూర్ వరకు రాజమార్గం వేయించాడు. ఆంగ్ల సైనికుల ఉపయోగార్థం అనేక రహదారులను నిర్మించవలసి వచ్చింది. హైదరాబాద్ నుంచి వరంగల్, నిజామాబాద్, నాగపూర్, కర్నూల్, మచిలీపట్నాలను కలుపుతూ బ్రిటీష్‌వారు రహదారులు నిర్మించారు. జిల్లా కేంద్రాలను కలుపూతూ 19వ శతాబ్దం ఆఖరి భాగంలో కొన్ని రహదారులు నిర్మితమైనవి. రవాణా సౌకర్యాలు లేకపోవడమే పారిశ్రామిక, వర్తక అభివృద్ధిని కుంటుపరచింది. ఆంగ్లేయులు హైదరాబాద్ సంస్థానము మీదగా బొంబాయి మద్రాస్ రైలు మార్గం నిర్మించారు. దీనిని గుల్‌బర్గా, వాడి మీదుగా నిర్మించారు. సాలార్‌జంగ్ హైదరాబాద్ నుంచి వాడి వరకు రైలు మార్గము నిర్మించాడు. తరువాత కాలములో హైదరాబాద్ విజయవాడా, హైదరాబాద్-చాందా రైలు మార్గాలు కలుపబడినాయి.

## 7.4.6 మత పరిస్థితులు :-

అసఫ్ జాహీలు ఏ ఒక్క మతమునకు ప్రత్యేకతను చూపలేదు. వారు ఇస్లాం మతమునకు చెందిన వారైన వీరిలో మతం మూర్ఖత్వము లేదు. పాలకులు ముస్లింలైన ప్రజలలో ఎక్కువ మంది హిందువులే. హిందువులకు సైతం ఉన్నత ఉద్యోగాలను ఇచ్చి గౌరవించిరి. చందులాల్ దీవాన్ పదవిని అలంకరించాడు. శ్రీశైలం, తిరుపతి, సింహాచలం, అహోబిలం దేవాలయాలను నిజాంలు పోషించారు. మొత్తంమీద అన్ని మతాలవారు నిజాంల పాలనలో స్వేచ్ఛగా తమతమ మతాలను అనుసరించిరి.

### 7.4.7 భాషా పోషణ :-

నిజాంల పాలనలో హైదరాబాద్‌లో తెలుగు, ఉర్దూ, కన్నడ, మరాఠీ భాషలకు చెందిన ప్రజలు నివసించుట వలన అన్ని భాషలు సమానముగా ఆదరించబడినవి.కాని ప్రభుత్వం ఉర్దూను రాజభాషగా చేయుట వలన స్థానికులకు ఉద్యోగ అవకాశాలు తగ్గాయి. నిజాం రాజ్యంలో విద్యావకాశాలను పెంపొందించడానికి సాలార్‌జంగ్ కృషి చేశాడు. ఇతడు అనేక పాఠశాలలను నెలకొల్పాడు. తాను నెలకొల్పిన విద్యాలయాలన్నింటిలో సాంప్రదాయ విద్యా విధానముగాక పాశ్చాత్య విద్యను ప్రవేశపెట్టాడు. ఇతడు సిటీ హైస్కూల్‌ను, ఇంజనీరింగ్ కళాశాలను, ప్రభు కుటుంబానికి ప్రత్యేకముగా ఒక పాఠశాలను స్థాపించాడు. ఈ కృషి మరింత పురోగతి సాధించి హైదరాబాద్‌లో ప్రసిద్ధిగాంచిన నిజాం కళాశాల స్థాపనకు దారి తీసెను.

### 7.4.8 ముగింపు :-

నైజాంల పాలనలో సమాజము నందలి ఉన్నత వర్గాల వారు సంతృప్తికరమైన జీవితమును గడిపినను మెజారిటీ ప్రజలు తీవ్ర ఆర్థిక దుస్థితిని గడిపిరి. నిజాం పాలకులు కొంత వరకు మత సామరస్యమునకు కృషి చేశారు. కొంత మంది పండితుల అభిప్రాయములో నిజాం పాలనలో గల తెలంగాణ ప్రజలు ఆంగ్ల పాలనలో గల ఆంధ్ర ప్రాంత ప్రజల కన్నా దుర్భర జీవిత్నాన్ని గడిపిరి.

### మాదిరి ప్రశ్నలు :-

1. ఆసఫ్‌జాహీల రాజకీయ చరిత్రను క్లుప్తంగా వివరించడం.
2. మొదటి సాలార్‌జంగ్ సంస్కరణలను వివరించండి.
3. ఆసఫ్‌జాహీల రాజవంశ చరిత్రలో సాలార్ జంగ్ నిర్వహించిన పాత్రను విమర్శనాత్మకంగా అంచనా వేయండి.
4. ఆసఫ్ జాహీల పాలనలో తెలంగాణా పరిస్థితులను వివరించండి.

### ఉపయుక్త గ్రంథాలు:


1) P.R. Rao - History of Modern Andhra

2) Triveni - History of Modern Andhra

3) A.V. Koti Reddy - History of Modern Andhra (Tel)

4) K. Satyanarayana - A Study of the History and Culture of Andhras

5) B. Kesavanarayana - Political and Social factors in Modern Andhra

| | | |
|---|---|---|
| 6) Sarojini Regani | - | 1. Nizam - British Relations |
| | | 2. Highlights of Freedom Movement |
| 7) B.S.L. Hanumantha Rao | - | History of Andhras (Tel) |
| 8) K.V. narayana Rao | - | The Emergence of Andhra Pradesh |

**K. SURYA PRAKASH REDDY**

పాఠం - 8

# ఆంధ్రదేశంపై 1857 తిరుగుబాటు ప్రభావం - పారిశ్రామిక విప్లవ ప్రభావం

## 8.0 లక్ష్యం :

1857వ సంవత్సరంలో ఉత్తర భారత దేశంలో చెలరేగిన మహా విప్లవం ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలను ప్రభావితం చేసిన తీరును పరిశీలించి, ఇంగ్లాండ్‌లో జనించిన పారిశ్రామిక విప్లవం ఆంధ్రదేశంలో వివిధ రంగాలను ఏ విధంగా ప్రభావితం చేసిందో అధ్యయనం చేయడమే ఈ పాఠం లక్ష్యం.

## విషయక్రమం :


8.1 ఆంధ్రదేశంపై 1857 తిరుగుబాటు ప్రభావం - పరిచయం

8.2 ఆంధ్రప్రాంతం

8.2.1 కడప

8.2.2 చిత్తూరు

8.2.3 విశాఖపట్నం

8.2.4 రోహిల్లాల, అరబ్బుల దాడులు

8.2.5 సవరల తిరుగుబాటు

8.2.6 కోరుకొండ సుబ్బారెడ్డి తిరుగుబాటు

8.2.7 ఇతర తిరుగుబాట్లు

8.2.8 మద్రాసు (ఆంధ్ర) సైన్య వైఖరి

8.2.9 ప్రజల వైఖరి

8.2.10 ఆంధ్ర ప్రాంతంలో విస్తృతంగా తిరుగుబాటులు జరగపోవుటకు కారణాలు

8.3 తెలంగాణా ప్రాంతం

8.3.1 హైదరాబాద్‌లో బ్రిటీష్ వారిపై వ్యతిరేకతకు కారణాలు

8.3.2 రాజధానిలో తిరుగుబాటులు

8.3.3 ఔరంగాబాద్ తిరుగుబాటు

8.3.4 బుల్డానా

8.3.5 అదిలాబాద్
8.3.6 మహబూబ్ నగర్
8.3.7 రెసిడెన్సీ పై దాడి
8.3.8 తిరుగుబాటు వలన నిజాంకు చేకూరిన ప్రయోజనాలు
8.4 సారాంశము
8.5 ఆంధ్రదేశంపై పారిశ్రామిక విప్లవ ప్రభావం - పరిచయం
8.6 పారిశ్రామిక విప్లవం - ఫలితాలు
8.6.1 సత్ఫలితాలు
8.6.1.1 రవాణా సౌకర్యాలు
8.6.1.2 నీటిపారుదల సౌకర్యాలు - ఆనకట్టల నిర్మాణం
8.6.1.3 జాతీయ భావం
8.6.2 దుష్ఫలితాలు
8.6.2.1 వస్త్ర పరిశ్రమ రంగం
8.6.2.2 ఇతర పరిశ్రమలు
8.6.2.3 ముడి సరుకులు
8.6.2.4 వాణిజ్యరంగం
8.6.2.5 వ్యవసాయ రంగం
8.6.2.6 క్షామాలు
8.6.2.7 భారత సంపద తరలింపు
8.7 సారాంశము

## 8.1 ఆంధ్రదేశంపై 1857 తిరుగుబాటు ప్రభావం - పరిచయం :

ఆధునిక భారతదేశచరిత్రలోసంభవించినప్రధానసంఘటలలో1857లోప్రజర్విల్లిన సిపాయిల తిరుగుబాటుగా వ్యవహరించిబడిన మహావిప్లవమొకటి వ్యాపారార్థం భారతదేశమునకువచ్చిన ఆగ్లేయులు నాటిప్రభువులరాజకీయ అనైక్యతను బలహీనతను అవకాశంగా తీసుకొని రాజ్యాదికారం ప్రత్యక్షంగాగాని పరోక్షంగాగానిభారతుపఖండమంతటావ్యాపించింది.వారి రాజ్యవిస్తరణ మార్గాలు, పరిపాలన, పారిస్రామిక, మత, సైనిక, విధానాల వలన భరతదేశంలోని వివిధ వర్గాల వారిలో తీవ్ర అంసత్రుప్తి ప్రబలింది.ఈ అసంతృప్తి1857లోసిపాయిలతిరుగుబాటుఅనబడుమహావిప్లవరూపంలోబహిర్గతమయింది.దీనినే కొందరుప్రథమమీరట్(ఉత్తర ప్రదేశ్) లోబ్రిటీష్వారిఅధికారాన్నికూలద్రోయటానికి ఆంభమయిన ఈతిరుగుబాటులో సిపాయిలతోపాటురాజ్యాలను,రాజాభరణాలను,బీహరు ప్రాంతాలలోతీవ్రస్తాయిలో వ్యాపించిది. ఈ తిరుగుబాటులో సిపాయిలతోబాటు రాజ్యాలను, జమిందారులు పాల్గొన్నారు. ఝాన్సీరాణి లక్ష్మిబాయి, తాత్యాతోపె అనుమారు

పేరుగలరామచంద్రపాండురంగ్,నానాసాహెబ్,కుక్‌వారుసింగ్ వంటివిప్లవవీరులు ఈ తిరుగుబాటులో పాల్గొని వీరమరణం పొందారు. తొలి దశలో విజయులైన సిపాయిల మెగలాయి ప్రభువులలోచివరి వాడైనరెండవ బహదూర్‌షాను మొగలు చక్రవర్తిగా ప్రకటించినారు. అంత ఉన్నతంగా లేకున్నను ఆ విప్లవ ప్రభావం ఆంధ్రదేశంలోని ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాల మీద గూడా ప్రసరించింది.

## 8.2 ఆంధ్ర ప్రాంతం :

"నాటి ఆంధ్రదేశం మద్రాసు ప్రెసిడెన్సీలో అంతర్భాగంగా ఉండేది. 1857వ సంవత్సరపు విప్లవ ప్రభావమును గూర్చి సురేంద్రనాద్‌సేన్ అను చరిత్ర కారుడు ఈ విధంగారాశాడు: సైన్యంలోకొంత అంసంతృప్తి చోటు చేసుకొన్నప్పటికి ఈ విప్లవ సమయమున మద్రాసు ప్రసిడిన్సిలో ఎలాంటి మార్పులు కలుగలేదు. శాంతి భద్రతలు కోరు విద్యావంతులందరు దీనిని నిర్ధందముగా గర్హించినారు." ("The Presidency of Madras remained unaffected all through some light sign of restlessness was perceived in the army, the educated community universally ranged itself on the side of law and order and condemned the rising in unambiguous terms" - Surendra Nath Sen"). కాని ముస్లీమ్‌లు ఎక్కువగా నున్న కడప,చిత్తూరు, మఛిలీ పట్నం, విశాఖపట్నం, మున్నగు చోట్ల బ్రిటీష్‌వారిని వ్యతిరేకంగా అతజడులు ఆరంభిచిరి. 1857 వ సంవత్సరాలకు ముందే అంటే 1847 లోనే కర్నూలు జిల్లాలో ఉయ్యాలవాడ నరసంహారెడ్డి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా విప్లవబావుటా ఎగురవేసి వాని ఆగ్రహానికి గురియై ఉరితీయబడినాడు.

**8.2.1 కడప:** భారతదేశ చక్రవర్తిగా ప్రకటింపడబడిన బహదూర్‌షా విజయాన్ని కాంక్షిస్తూ కడపలో షేక్ పీర్ సాహెబ్ అను నతడు 1857లో ఆగష్టు 28వ తేదీన బ్రిటీషు వారిపై "జీహాద్" (పవిత్ర యుద్ధం)ను ప్రకటించినాడు. కడపలోని ముస్లింలు మొగలు చక్రవర్తి విజయం కోసం మసీదులలో ప్రార్ధనలు జరిపినారు.

**8.2.2 చిత్తూరు:** చిత్తూరు జిల్లాలోని పాలెగార్లు అనేకులు 1857 లో బ్రిటీష్‌వారిపై తిరుగుబాటుచేశారు. అ జిల్లాలో కల్లూరు ప్రాంతాన్ని పరిపాలిస్తున్న బంగారుపాలెం జమిందారు కుమారుడు వారికి నాయకత్వం వహించాడు. కాని వారి తిరుగుబాటు ప్రయత్నాలు గుడిపాటి జమిందారు ద్వారా బ్రిటీష్ వారికి ముందే తెలియుటచే వారా ప్రతిఘటనను అచిరకాలంలోనే అణచివేయగలిగినారు.

**8.2.3 విశాఖపట్నం:** మొహర్రం పండగ సందర్భంగా ముస్లింలను తిరుగుబాటుకు రెచ్చగొడ్తూ విశాఖపట్నంలో తెలుగు భాష యందొక ప్రకటన వెలువడింది. అందులో విశాఖపట్నాన్ని ధ్వంసము చేసి దాని పేరును మహమ్మదుపట్నంగా మార్చవలెనని సూచింపబడింది. నర్సీపట్నంలో గూడా తిరుగుబాటు జరగవచ్చనే వదంతులు వ్యాపించినాయి. విశాఖపట్నం, నర్సీపట్నాలలో అలజడులు జరుగకుండా ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నది.

## 8.2.4 రోహిల్లాలు అరబ్బుల దాడులు :-

1857లో నిజాము రాజ్యము నందలి రోహిల్లాలు, అరబ్బులు పలుమారులు కర్నూలు, కడప, కృష్ణా జిల్లాలపై దాడులు చేసినారు. వారొక దాడిలో కృష్ణా జిల్లాలోని జగ్గయ్యపేట కోశాగారాన్ని దోచుకున్నారు. దీనికంటే కోయిలకుంట తాలూకాలోని రుద్రవరం మీద వారు జరిపిన దాడి అతి తీవ్రమైనది. ఈ దాడులకు, హైదరాబాద్ రెసిడెన్సీ మీద జరిగిన దాడికి ఉత్తరాది తిరుగుబాటుకు సంబంధం ఉన్నట్లు మద్రాసు ప్రభుత్వం భావించింది.

ముస్లింలు జరిపిన ఈ తిరుగుబాటులే గాక 1857లో మన్నె ప్రాంతములలో అలజడులు చెలరేగినాయి. కానీ ఈ అలజడులకు ఉత్తర హిందూస్థానపు తిరుగుబాటుకు సంబంధాలు లేవే.

### 8.2.5 సవరల తిరుగుబాటు (1857) :-

పర్లాకి మిడి జమిందారీలోని సవర ప్రాంతంలో దండసేనుడను వాడు తిరుగుబాటు చేశాడు. అతడు ప్రభుత్వ చెరసాల నుండి తప్పించుకున్న పాత నేరస్థుడు. అతనికి సవరలలో మంచి పలుకుబడి ఉంది. అతని అనుచరులు గ్రామాలను దోచుకొని తగలపెట్టేవారు. కెప్టెన్ విల్సన్ (Captain Wilson) నాయకత్వంలో ఆంగ్ల సైన్యమొకటి సవర ప్రాంతంలోనికి చొచ్చుకొని పోయి అలజడులను అణచివేసింది. బందీగా పటుట్బడిన దండ సేనుడు ఉరి తీయబడినాడు. బ్రిటీషు సైన్యము తీసుకొన్న కఠిన ప్రతీకార చర్యల వలన ఆ ప్రాంతాలలో అటు పిమ్మట అలజడులు చెలరేగలేదు.

### 8.2.6 కోరుకొండ సుబ్బారెడ్డి తిరుగుబాటు :-

ఈ తిరుగుబాటు గోదావరి ఏజన్సీ ప్రాంతంలో జరిగింది. దీనిని లేవదీసిన వాడు కోరుకొండ సుబ్బారెడ్డి, దీనికి ముఖ్య కారణం ఇరువురు వ్యక్తులకు మధ్య బయలు దేరిన స్పర్థ. సుబ్బారెడ్డి కొరటూరు గ్రామాధికారి. సుంకర స్వామి యనునతడు బుట్టాయగూడెం మున్సబు. ఇతనికి కోయవారి మద్దతు ఉంది. ఈ గ్రామాధికారుల కలహము నాపుటకు రాజమండ్రి మేజిస్ట్రేటు కొంతమంది భటులతో వెళ్ళగా తుపాకులు, ధనుర్బాణాలు ధరించిన సుబ్బారెడ్డి అతని పరివారము అతనిని తరిమి కొట్టినారు. అంతట గోదావరి మండల కలెక్టర్ రెండు సైనిక పటాలాలను పంపగా వారు తిరుగుబాటు దారులను ఓడించి వారి కేంద్రమైన ఎర్నగూడెమునాక్రమించినారు. కాని తురుగుబాటు దారులను అదుపులోకి తీసుకొని రాలేక పంటలను ధ్వంసము చేసి గ్రామాలు తగల బెట్టినారు. విషజ్వరాలకు గురియైన బ్రిటీషు సూన్యం త్వరలోనే తిరోగమించవలసి వచి&చంది. అటు పిమ్మట దండ యాత్రను నిర్వహించిన రెవిన్యూ సిబ్బంది కోరుకొండ సుబ్బారెడ్డిని, ఇతర ముఖ్యనాయకులను పట్టుకొని ఉరి తీసింది. నానాసాహెబ్ ఉత్తర భారతదేశంలో అనేక విజయాలు సాధిస్తూ పురోగమిస్తున్నాడనియు, బ్రిటీషు వారి నెదిరించిన వారి నందరిని అతడు సత్కరిస్తాడనియు విని తాను తిరుగుబాటు చేసినట్లు విచారణ సమయంలో సుబ్బారెడి&డ చెప్పినాడు. ఈ ఒక్క అంశం మినహా సుబ్బారెడ్డి తిరుగుబాటుకు ఉత్తర భారత సిపాయిల తిరుగుబాటుకు మరెట్టి సంబంధము లేదు.

### 8.2.7 ఇతరములు :-

ఈ తిరుగుబాటులే కాక ఉత్తర హిందుస్థానము నుండి వచ్చిన సిపాయిలు దక్షిణ హిందూ దేశములోని సిపాయిలను, సామాన్య ప్రజానీకాన్ని ఎక్కడ పెడమార్గమున పెట్టెదరో యను భయసందేహాలు ప్రభుత్వాన్ని కలవర పెట్టినాయి. స్థానికులు గూడా అలాంటి ఉపద్రవాన్ని కలిగించు అవకాశం ఉంది. మొహరం పండగ సందర్భంగా ముస్లింలు అల్లర్లు లేవదీయుచురేమో యని ప్రభుత్వము వారు భయపడినట్లు ఏ ప్రమాదము జరుగలేదు. అనుమానాస్పదులను విచారించి శిక్షించుటకు కంపెనీ ప్రభుత్వం ఒక ప్రత్యేక శాసనం చేసింది. అలాంటి వారిని రాజమండ్రి, గుంటూరు, కడపలలో శిక్షించినారు.

### 8.2.8 మద్రాసు (ఆంధ్ర) సైన్య వైఖరి :-

1857 తిరుగుబాటుకు ముందు మద్రాసు సైన్యం తిరుగుబాటు చేసి సందర్భాలనేకములున్నాయి. 1857 ఫిబ్రవరి నెలలో గూడా సిపాయి సైన్యం విజయనగరం నుండి కర్నూలు వెళ్లుటకు నిరాకరించింది. కాన విప్లవ సమయమున ఒక్క

సందర్భంలో తప్ప సిపాయిలు బ్రిటీషు ప్రభుత్వము పట్ల విశ్వాసంతో ఉన్నారు. 1857 జూన్‌లో బెంగాల్ వెళ్లుటకు సిద్ధపడిన సిపాయి దళమొకటి తదుపరి మనసు మార్చుకొని పూర్వపు (1833) రేట్ల ప్రకారము వేతనము చెల్లించునట్లు హామీ యిస్తే తప్ప తామచటకు వెళ్లేది లేదని స్పష్టము చేశారు. ఈ ఒక్క సంఘటన మినహా మద్రాసు సైన్య విశ్వసనీయతలో ఎలింటా ఒడుదుడుకులు లేవు. అంతేగాక తిరుగుబాటుదారులను అణచుటకు తమను ఉత్తర హిందూ దేశము పంపవలసినదిగా సైన్యం ప్రభుత్వాన్ని అర్ధించింది. బళ్లారి సైనిక దళం 1857 జూన్ 27వ తేదీన మద్రాసు ప్రభుత్వానికి దాసిన లేఖలో తిండి, బట్ట, హోదా యిచ్చిన బ్రిటీషు ప్రబుత్వ రుణము తీర్చుకొనడానికి, బ్రిటీషు వారి పట్ల తమ విశ్వాసమును ప్రకటించడానికి అది సదవకాశమనియు, తిరుగుబాటు నణచుటకు తమను, ఉత్తర హిందూ స్థానమునకు పంపవలసినదియు వారు ప్రభుత్వాన్ని అర్థించారు. మద్రాసు ప్రభుత్వానికి గూడా తమ సైన్య నిజాయితీలో విశ్వాసముంది. మద్రాసు ప్రెసిడెన్సీ సైనికాధికారి యగు మేజర్ జనరల్ బ్రెస్‌ఫోర్డ్ 1857, జూలై 13వ తేదీన "తిరుగుబాటుదారులను అణచుటకై తాను బెంగాల్ వెళ్లుటకు సిద్ధముగా నున్నట్లు మద్రాసు సైనిక దళం తెలియజేసిన దానిలో శంకించవలసినదేమియు లేద"ని అన్నాడు. మద్రాసు పిసాయి దళంలు తిరుగుబాటులనణచుటకు తరచుగా ఉత్తర భారతానికి పంపబడినాయి. మద్రాసు సైనిక దళంలో తిరుగుబాటులకు సండంధించిన ప్రతికల వార్తలు ఎప&పటికప్పుడు ఖండించుటలోను, అలాంటివి పునరావృతము కాకుండా చూడటంలోను మద్రాసు ప్రభుత్వమువారు తగు జాగ్రత్తలు తీసుకొన్నారు.

### 8.2.9 ప్రజల వైఖరి :-

మద్రాసు (ఆంధ్ర) ప్రెసిడెన్సీ పౌరజనం గూడా 1857 విప్లవము పట్ల సుముఖంగా లేదు. వారికి విప్లవ కారుల పట్ల సానుభూతి లేదు. బ్రిటీషు ప్రభుత్వము పట్ల తమకు గల విశ్వాసమును ప్రకటించుటకు విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు మున్నగు చోట్ల బహిరంగ సభలు జరిగాయి. హిందువులతో పాటు ముస్లిములుగూడా ఆ సభలలో పాల్గొన్నారు. బ్రిటీషు వారి పాలన నుండి తాము పొందిన ప్రయోజనాలను గూర్చి, వారికి పూర్వమున్న ముస్లిం ప్రభువుల దుశ్చర్యలను గూర్చి ఆ సభలలో ప్రసంగాలు జరిగాయి. "సిపాయిల రక్తమాత చర్యలు తమకు విచారం కలిగించాయని, తమ ఆస్తులను, ప్రాణాలను కాపాడి, విద్యాలయాలు నెలకొల్పి తమను విజ్ఞానవంతులుగా చేసి, నిష్పాక్షిక న్యాయాన్ని అందజేసిన బ్రిటీషు ప్రబుత్వము పట్ల తమకెంతో విశ్వాసమున్నదని చిత్తూరు ప్రజలు ప్రకటించారు. ఈ ప్రకటనలు పూర్తిగా ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించు చున్నవనుటకు వీలు లేదు. అదే విధంగా ప్రజలు విప్లవకారుల పట్ల సానుభూతితో ఉన్నట్లు గాని, వారు బ్రిటీషు వారి క్లిష్ట పరిస్థితిని అవకాశంగా తీసుకొని తిరుగుబాటు చేసినట్లుగా గాని చెప్పడానికి తగిన ఆధారాలు లేవు. కనుక 1857 తిరుగుబాటు ప్రభావం ఆంధ్రప్రాంతం మీద చెప్పుకోదగినంతగా లేదని విదితమవుతుంది.

### 8.2.10 ఆంధ్ర ప్రాంతంలో విస్తృతంగా తిరుగుబాటులు జరగకపోవడానికి కారణాలు :-

ఇచటి సిపాయిలు బ్రిటిషు వారి పట్ల విశ్వాసంతో వుండుట అన్నిటి కంటే ప్రధాన కారణమని చెప్పవచ్చు. ఉత్తర భారతంలో వలె ఆంధ్ర ప్రాంతపు సిపాయిలు బ్రిటీషు ప్రభుత్వంపై తిరుగుబాటు చేయలేదు. బ్రిటీషు వారి అధికారాన్ని కూలద్రోసినట్లయిన మంచి రోజులు వస్తాయనే విశ్వాసాన్ని ప్రజలలో నిజాము, ఆర్కాటు నవాబు, మైసూరు సుల్తానులు, మహారాష్ట్రులు కలుగజేయలేకపోయారు. కంపెనీ పాలన వలన ఆర్థికంగా నష్టము కలిగినను ప్రజలు ఆశించు స్థిరమైన ప్రభుత్వము, శాంతి భద్రతలు లభించినాయి. 'నిరంతర యుద్ధాల నుండి, అలజడుల నుండి వారికి విముక్తి లభించింది. సర్ ఆర్థర్ కాటన్ (1803-1899) గోదావరి నదిపై ధవళేశ్వరం వద్ద నిర్మించిన ఆనకట్ట 1852 లోను, కృష్ణా నదిపై విజయవాడ వద్ద నిర్మించిన ఆనకట్ట 1855 లోను పూర్తి అయి ఆయా ప్రాంతాలలో లక్షలాది ఎకరాల భూములు సస్యశ్యామలై పంటలు సుష్కలంగా పండి

ప్రజలు సంతృప్తులైనారు. వారిలో బ్రిటీషు వారి యెడల కృతజ్ఞతా భావం అంకురించి ప్రభుత్వానుకూలురైనారు. ఒకవేళ ప్రజలకు తిరుగుబాటు చేయు ఉద్దేశమున్నప్పటికిని దానికి సారథ్యము వహించు నాయకులు లేరు. వారికి నాయకత్వం వహించగల జమిందారులు అందుకు సిద్ధంగా లేరు. బ్రిటీషు వారు శాశ్వత శిస్తు నిర్ణయ విధానం ద్వారా తమకు కల్పించిన ఆస్తి హక్కుతో వారు సంతృప్తి చెందినారు. తమ స్థానాలు భద్రంగా ఉండాలంటే బ్రిటీషు వారి అధికారం స్థిరంగా ఉండవలె. అందువలన జమిందారులు బ్రిటీషు ప్రభుత్వానికి అండగా నిలిచారు. జమిందారులందరూ ఆంగ్లేయులకు విధేయులైనందున ప్రజలు గూడా తమ ప్రభువులను అనుసరించారు. తరువాత కాలంలో స్వాతంత్ర్యోద్యమమును నడిపిన మేధావి వర్గము నాటికి ఏర్పడి ఉండకపోవుట మరొక కారణం.

## 8.3 తెలంగాణా ప్రాంతం :-

ఆంధ్రదేశంపై కంటె తెలంగాణా ప్రజల మీద నిజాం ప్రభుత్వం మీ 1857 తిరుగుబాటు ప్రభావం ఎక్కువగా కన్పిస్తుంది. 1857 జూన్ 27వ తేదీనాటి "ఇంగ్లీష్ మన్" అనే ప్రతిక నాటి హైదరాబాదు పరిస్థితిని గురించి ఈ విధంగా రాసింది: "హైదరాబాదులో అల్లర్లు చెలరేగే గట్టి సూచనలు ఉన్నాయి. ముఖ్యంగా స్వదేశీ సైనికులలో తీవ్రమైన అశాంతి ప్రబలి ఉంది. ఇక మత గురువుల బ్రిటిషు వారంటేనే సహించలేకపోతున్నారు. వారు సైనికుల్లో, ప్రజలలో బ్రిటీషు వారికి వ్యతిరేకంగా పోరాడుటకు సమాయత్తమవ్వాలని ప్రబోధిస్తున్నారు." ఆ సమయంలో, నిజాం రాజ్యం అత్యంత కీలక పాత్ర వహించి ఉంది. అందుచేతనే బొంబాయి గవర్నరు ఇండియా గవర్నర్ - జనరల్‌కు లేఖ రాస్తూ ఈ విధంగా అన్నాడు : "నిజాం చేజారినచో భారతదేశంలో మన అధికారం అంతరించినట్లే". [§] (If the Nizam goes all goes). ఆంగ్లేయుల అధికారాలనికి ప్రధాన కేంద్రంగా ఉన్న నిజాం రాజ్యంలో విప్లవ ప్రభావం రేశా మాత్రంగానే ఉంది. దీనికి కారణం నిజాము, అతని దర్బారు సభ్యులు. వారు బ్రిటీషు వారి అధికారాన్ని, పరిపాలనలో వారి మితిమీరిన జోక్యాన్ని నిరసించినారేగాని వారి పట్ల ద్వేష భావం చూపలేదు. నిజాం ప్రభువులెవరును ఆంగ్లేయుల ఆధిపత్యాన్ని అంతమొందించడానికి తిరుగుబాటు స్థాయిలో ప్రయత్నించలేదు. వారి వలె మొదటి సాలార్‌జంగ్ వంటి మంత్రులు, అధికారులు గూడా బ్రిటీషు వారికి విధేయులై ఉన్నారు.

### 8.3.1 హైదరాబాద్‌లో బ్రిటీషు వారిపై వ్యతిరేకతకు కారణాలు :-

నిజాము అతని అధికార వర్గం బ్రిటీషు వారికి అనుకూలంగా ఉన్నప్పటికిని ప్రజలలోను, కొందరి అధికారులలోను వారి పట్ల నిరసన భావం లేకపోలేదు. అందుకు అనేక కారణాలు ఉన్నాయి. 1800 సంవత్సరంలో బ్రిటీషు వారికి నిజాముకు మధ్య జరిగినసహాయ సైనిక సంధి (Subsidiary Alliance) ప్రజలకు, కొంత మంది దర్బారు ఉద్యోగులకు ఆమోద యోగ్యంగా లేదు. వారి అసంతృప్తి వాహబీద్యమ రూపంలో ప్రకటితమయింది. వాహబీలు "జీహాద్" ను ప్రకటించి బ్రిటీషు వారి అధికారాన్ని నిర్మూలించడానికి ప్రయత్నించారు. నిజామున సిరుద్దౌలా సోదరుడు ముబారిజ్ ఉద్దౌలా ఈ ఉద్యమము పట్ల సానుభూతి ప్రదర్శించాడు. అందుచేత బ్రిటీషు వారాతనిని 1854లో అతడు మరణించే వరకు గోల్కొండ దుర్గంలో బందీగా ఉంచారు. వాహబీ ఉద్యమము పట్ల సుముఖంగా ఉన్న కర్నూలు నవాబు గులాం రసూల్ ఖాన్‌ను గూడా వారు నిర్బంధించి అతని రాజ్యాన్ని 1858లో కర్నూలు జిల్లాలో విలీనం చేశాడు. 1853లో బ్రిటీషు వారి పట్ల నిజాం రాజ్య ప్రజల నిరసన తీవ్ర తరమయింది. ఆ సంవత్సరంలో హైదరాబాద్‌లో ఉన్న బ్రిటీషు సైనిక పటాలం పోషణ కొరకు నిజాము రాయచూరు, ఉస్మానాబాద్ (దారాసివ్) బీరారులను ఆంగ్లేయులకు ఈయవలసి వచ్చింది. 1857లో ఆంగ్లేయులను పారద్రోలుటకు ఉత్తర హిందూ స్థానంలో సిపాయిల తిరుగుబాటు జరిగినపుడు వారి తొలి విజయాలు హైదరాబాద్ ప్రజలను ఉత్తేజపరిచాయి. అక్కడ బ్రిటిషు వారితో పోరాడుచున్న సోదర ముస్లింలకు సాయపడుటకు నిజాం రాజ్యముస్లింలు కొందరు సన్నద్ధులైనారు. రాజధాని యగు హైదరాబాద్‌లోను, ఔరంగాబాద్

మున్నగు చోట్ల తిరుగుబాటులు జరిగినాయి.

### 8.3.2 రాజధానిలో తిరుగుబాటులు :-

నిజాం రాజ్య రాజధానియగు హైదరాబాద్‌లో వివిద వర్గాల వారు ఆంగ్ల పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాట్లు జరిపినారు.

### 8.3.2.1 ప్రజలు :-

ఢిల్లీలో సిపాయిలు చేసిన తిరుగుబాటు హైదరాబాద్ ప్రజలను ఉత్తేజ పరచింది. మొగలు చక్రవర్తికి అనుకూలంగా తిరుగబాటు జరపవలసినదిగా నిజామును ప్రేరేపిస్తూ మసీదు గోడల మీద ప్రకటన కాగితాలు అంటించబడినాయి. విదేశీయులగు ఆంగ్లేయులను తరిమివేయవలసినదిగా అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేయబడింది. ఆ ప్రకటనలు ఈ విధంగా ఉన్నాయిః "సర్వ శక్తి సంపన్నుడైన భగవంతుని యొక్కయు, ఆయన దూత అయిన మహమ్మదు యొక్కయు ఆశీస్సులు అఫ్జల్ ఉద్దౌలా బహదూర్‌కు ఉన్నాయి. కావున అతడు భీతి చెందనవసరము లేదు. ఒకవేళ అతడు భయపడినట్లయిన గాజులు ధరించి ఇంటిలో ఉండుట మేలు.... ఈ విషయాన్ని చదివిన వారుగాని, విన్నవారుగాని నిజాముకుగాని, అతని దివానుకుగాని తెలియపరచవలెను. లేని యెడల అతడు ముస్లిం అయితే పందిని చంపితిన్నట్లు, హిందువయితే గోవును చంపి తిన్నట్లు" ("The aid of the Almighty and his Prophet. Mohammad - is present with Afzal-ud-daula Bahadur who should not fear and be apprehensive. If fearful he should wear bangles and sit at home..... If after roading this paper or hearing of it a representation is made to the king (Nizam) or his Diwan, the oath of the swine is on him and if in case of a Hindu the death of a cow".)

### 8.3.2.2 మతాధికారులు :-

ఈ తిరుగుబాటు కాలంలో కొంత మంది మత గురువుల బ్రిటీషు వారిపై ప్రజలను రెచ్చగొట్టినారు. మసీదుల వద్ద ఉద్రేకపూరిత ప్రసంగాలు చేయబడినాయి. ఆ మత గురువులలో మౌల్వీ ఇబ్రహీం మౌల్వీ అక్బర్ అనువారు ముఖ్యులు. వారు హైదరాబాద్‌లోని మక్కా మసీదులో ఇచ్చిన ఉపన్యాసాలలో బ్రిటషు ప్రభుత్వాన్ని ఇస్లాంకు ప్రథమ శత్రువుగా వర్ణించారు. సికిందరాబాద్, బొలారంల వద్ద ఉన్న కంపెనీ సైన్య విశ్వాసాన్ని సడలించే ప్రయత్నాలు జరిగాయి. ఒక ఫకీరు సికిందరాబాద్ నగరంలో సంచరిస్తూ కంపెనీ పాలనపై తిరుగుబాట్లు చేయవలసినదిగా ప్రజలను ప్రేరేపిస్తూ అచటి సైనికులు వారితో చురుదురని ఆశ చూపినాడు. దివాన్ సాలార్ జంగ్ ఇబ్రహీంను పిలిపించి మందలించి, అతని విద్రోహ చర్యలను తక్షణమే ఆపి వేయవలసినదిగా హెచ్చరించి పంపినాడు. మక్కా మసీదు వద్ద ప్రజలు సమావేశమైనపుడు ఇస్లాం పతాకాన్ని ఎగురవేసి, బ్రిటీషు వారిపై "జీహాద్" ప్రకటించుటకు మౌల్వీ అక్బర్ ప్రయత్నించగా సాలార్‌జంగ్ అరబ్బు సైనికుల సాయంతో ఆ గుంపును చెదరగొట్టినాడు.

### 8.3.2.3 సహాయక సైన్యం :-

సికిందరాబాద్ వద్ద వున్న సహాయక సైన్యంలోను, ఇతర కేంద్రముల వద్ద వున్న కంటింజెంట్ సైన్యంలోను తీవ్ర అసంతృప్తి నెలకొని ఉంది. ఈ విషయమును గురించి భారత ప్రభుత్వానికి తెలియజేస్తూ హైదరాబాద్‌లోని బ్రిటీషు స్థానికుడు (Resident) కల్నల్ జేవిట్‌సన్ "పశ్చిమోత్తర ప్రాంతాల విప్లవం దక్కనుకు, దక్షిణ హిందూ దేశానికి విస్తరింపకుండా చేసిన అంవాలు, రెండు అవకాశము, నాయకత్వం లేకపోవుట - అని నా విశ్వాసం. మన సిపాయిలు ఏ సమయంలో పోరాడాలో, ఏ సమయంలో పోరాడగూడదో

నిర్ణయించు ధైర్యము గలవారయినారు. అటువంటప్పుడు వారు మంచివారని, విశ్వాసపాత్రులని ఏవిధంగా భావించాలి”? (An oppostunity and a leader - are all that I believe to be wanting to extend north-west revilt to the Deccan and all over south India. Our sepoye have dared to judge in what cause they will fight and in what not. After that how can they be considered good and trust worthy soldiers?"

## 8.3.3 ఔరంగాబాద్ తిరుగుబాటు :-

ఉత్తర హిందూ దేశంలోసిపాయిల తిరుగుబాటు జరిగిన కొద్ది కాలానికే దాని వలన ప్రేరణ పొందిన ఔరంగాబాద్ సిపాయిలు చేసిన తిరుగుబాటు హైదరాబాద్ రాజ్యంలో జరిగిన మొట్టమొదటి ప్రధాన సంఘటన. ఔరంగాబాద్‌లోని రెండు కంటింజెంట్ అశ్విక దళముల సైనికుల తిరుగుబాటులను అణచడానికి నిజాం రాజ్య సరిహద్దులు దాటి పోవడానికి నిరాకరించి “మేము నిజాం రాజ్య సరిహద్దులు దాటి వెళ్లం, స్వమతస్తులతో పోరాడం” అని అన్నాడు. (We will not corss the frontiers of the Nizam's and we will not fight against our own co-religionists). ఔరంగాబాద్‌లో బయలుదేరిన ఈ తిరుగుబాటును జమేదార్ అమీర్‌ఖాన్, దఫేదార్ ఫిదాలీ అనే వారు నిర్వహించారు. కెప్టెన్ అబ్బాట్ (Captain Abbot) సైనికుల సందేహాలను తీర్చడానికి ప్రయత్నించినాడు. కానీ సైనికులు తృప్తి చెందలేదు. బ్రిటీషు అధికారులను, వారి కుటుంబ సభ్యులను హతమార్చుటకు జరుగుచున్న ప్రయత్నాలను గూర్చి విన్న కెప్టెన్ స్పీడ్ స్త్రీలను, పిల్లలను బుర్‌హాన్‌బక్ష్ సహాయంతో సురక్షిత ప్రాంతాలకు చేర్పించాడు. సైనికులు క్రమశిక్షణలను సైతం ధిక్కరించారు. అంతట బ్రిటీషు వారు సైనిక పటాలాలను రప్పించుకొని సరిస్థితిని అదుపులోకి తెచ్చుకున్నారు. ఫిదాలీ పటుట్బడి ఉరి తీయబడినాడు. అమీర్‌ఖాన్ తప్పించుకొని పారిపోయాడు. ఈ తిరుగుబాటు ప్రయత్నంలో ఎందరో సైనికులు, రిసాల్దారులు, జమేదారులు, దఫేదారులు నిర్బంధింపబడినారు. వారిలో శివచరణ్, మాధవదాస్, అనూప్‌సింగ్, కృష్ణదాస్, లాల్‌ఖాన్, ఖాదర్‌ఖాన్ వంటివారు కొందరు. వారిని సాలార్‌జంగ్ క్రిమినల్ న్యాయస్థానానికి పంపాడు. 21 మంది తీవ్రవాదులు కాల్చి చంపబడినారు. ముగ్గురు సిపాయిలను ఫిరంగి మూతులకు కట్టి పేల్చి వేసినారు. ఈ సంఘటనను గురించి కెప్టెన్ అబ్బాట్ ఈ విధంగా రాశాడు. “ఒకడు ఫిరంగిచే పేల్చి వేయబడినాడు. ఇది అతి భయంకర దృశ్యం. అతని శిరస్సు గాలిలో 20 గజాలు లేచింది. అతని చేతులు ఇరువైపులా ఎనిమిది గజాల దూరంలో పడినాయి. తమకు మరణదండన విధింపబడిన విషయం విన్నా గూడా వారు అంత ప్రశాంతంగా ఉండటం నాకు అమితాశ్చర్యాన్ని కలిగించింది”. (One was blown away from a canon - a frightful sight in ded; his head ascended about 20 yards in the air and his arms were thrown about eight yards in either direction! I was astonished to see how crolly they received intelligence that they were to suffer death")

## 8.3.4 బుల్డానా :-

ఔరంగాబాద్ తిరుగుబాటును గూర్చి విని బుల్డానాలోని కంటింజెంట్ సైన్యం తిరుగుబాటు చేసింది. కాని ఆ తిరుగుబాటు అణచివేయబడింది.అనేక మంది నిర్బంధింపబడినారు. బుల్డానాలో తిరుగుబాటు చేయడానికి విఫల ప్రయత్నం చేసి పారిపోయి వచ్చిన చిడ్డా ఖాన్ (Chidda Khan) పదిమంది అనుచరులతో హైదరాబాద్ చేరి ప్రభుత్వ రక్షణ కోరదలచినాడు. కాని నిజాం ప్రభుత్వం చిడ్డాఖాన్‌ను పట్టుకొన్న వారికి ఐదువేల రూపాయల బహుమానం ప్రకటించింది.

## 8.3.5 ఆదాలాబాద్ :-

ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్‌కు సమీపాన గల అడవిలో గోండులు, రోహిలాలు స్థావరం ఏర్పాటు చేసుకుని “హాజీ”

"రాంజీ" అను వారి నాయకత్వంలో ఆంగ్ల సైన్యానికి అపార నష్టం కలిగించారు. వీరికి తాత్యాతోపే నుండి సైనిక సహాయం లభిస్తూ ఉండేదట. తుదకు బ్రిటీషు పటాలమొకటి జరిపిన దాడిలో హాజీ క్షతగాత్రుడు కాగా రాంజీ పట్టుబడి ఉరి తీయబడినాడు.

## 8.3.6 మహబూబ్ నగర్ :-

మహబూబ్ నగర్ జిల్లాలోని పాలమూర్‌కు చెందిన కులకర్ణి నర్సింగరావు నానా సాహెబ్ ప్రేరణచే బ్రిటీషు వారిపై తిరుగుబాటు చేశాడు. వారా తనిని ఓడించి బంధించి వధించి అతని మృత దేహాన్ని ఒక బహిరంగ ప్రదేశంలో వారం రోజుల పాటు వ్రేలాడగట్టినారు. అయినను నిర్సంగరావు తిరుగుబాటు వలన ప్రేరితులైన ప్రజలు బ్రిటీషు వారిని ప్రతిఘటించారు.

## 8.3.7 రెసిడెన్సీపై దాడి (జూలై17, 1857) :-

సాలార్‌జంగ్ తన సాయంకోసం హైదరాబాద్ చేరిప చిద్దా ఖాన్‌ను నిర్బంధించి విచారణకై రెసిడెన్సీకి పంపినాడు. దీని వలన రాజధాని నగరంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. జూలై 17, 1857 తేదీన ముస్లింలు మక్కా మసీదు వద్ద సమావేశమై చిద్దా ఖాన్‌ను అతని అనుచరులను విడుదల చేయించుటకు నలుగురు మౌల్వీలను నిజాం అఫ్జల్ ఉద్దౌలా వద్దకు పంపారు. నిజాం తమ అభ్యర్థనను మన్నించకపోతే వారు రెసిడెన్సీ పైకి దాడి చేయడానికి నిశ్చయించుకొన్నారు.

మక్కా మసీదు వద్ద ముస్లింలు సమావేశమగుటను గూర్చి విన్న సాలార్ జంగ్ అరబ్బు సైనికులను పంపి వారిని చెదరగొట్టి, బ్రిటీషు వారు భయపడవలసిన పనిలేదని రెసిడెన్సీకి కబురు చేశాడు. తదుపరి తుర్రె భాజ్‌ఖాన్, మౌల్వీ అల్లా ఉద్దీన్‌ల నాయకత్వాన 300 రోహిలా సైన్యం రెసిడెన్సీ భవనం వైపు కదలి వెళ్లుచున్నట్లు అదే రోజు సాయంకాలం సాలార్‌జంగ్‌కు వార్త అందింది. వెంటనే అతడు దాడి జరగబోవుచున్నట్లు రెసిడెన్సీకి వర్తమానం పంపిస్తూ తాను సైనికులను పంపు వరకు దానిని కాపాడు కొనవలసినదిగా తెలియజేశాడు. తుర్రెభాజ్‌ఖాన్, మౌల్వీ అల్లా ఉద్దీన్ ఖాన్‌లు రెసిడెన్సీ సమాప భవనములను ఆక్రమించి చిద్దా ఖాన్‌ను, అతని అనుచరులను విడుదల చేయవలసినదిగా బ్రిటీషు వారికి విజ్ఞప్తి చేశారు. H.C. బ్రిగ్స్ నాయకత్వాన ఆంగ్లేయులు రెసిడెన్సీని కాపాడుకొనుటయే గాక రోహిలాలను ఆ ప్రాంతం నుండి తరిమి వేశారు.

బ్రిటీషు వారినమ్మిన బంటైన నిజాం తుర్రె బాజ్‌ఖాన్ మున్నగు తిరుగుబాటు దారులను నిర్బంధించిడానికి ఆజ్ఞలు జారీ చేశాడు. తుర్రెబాజ్‌ఖాన్‌ను సైనికాధికారులు నిర్బంధించి కారాగారంలో ఉంచారు. 1859లో అతడు నిర్బంధం నుండి పారిపోవడానికి ప్రయత్నిస్తూ తూప్రాన్ సమీపంలో సైనికుల కాల్పులకు గురియై ప్రాణాలు కోల్పోయాడు. ఆంగ్లేయులు అతని మృత శరీరాన్ని రాజధానికి తెప్పించి బహిరంగ స్థలంలోదానిని వ్రేలాడదీశారు. మౌల్వీ అల్లా ఉద్దీన్ ఖాన్ హైదరాబాద్ సమీపంలోని మంగలపల్లి వద్ద నిర్బంధింపబడ్డాడు. అతనికి ద్వీపాంతర వాస శిక్ష విధింపబడింది. (జూన్ 18, 1857). అండమాన్ ద్వీపంలో శిక్ష అనుభవిస్తూ అతడు 1884లో మరణించాడు.

1857 తిరుగుబాటు సమయంలో హైదరాబాద్‌లో జరిగిన ప్రముఖ సంఘటన రెసిడెన్సీపై జరిగిన దాడి. ఈ దాడి విఫలమయింది. దీనితో బ్రిటీషు వ్యతిరేక కార్యకలాపాలు ముగిశాయి అనుటకు వీలు లేదు. నాటి ఉద్రిక్త వాతావరణం 1862 వరకు నెలకొని వుంది. నానాసాహెబ్, తాంతియా తోపే, పీష్వారావు సాహెబ్‌ల అనుచరులు నిజాం రాజ్యంలో సంచరిస్తూ ప్రజలను బ్రిటీషు వారపై రెచ్చగొడ్తూ ఉండేవారు. తత్ఫలితంగా షోలాపూర్ (రాజా వెంకటప్పనాయక్)' నిర్మల్ (రోహిలాలు) అజంతా (భిల్లు) ఆదిలాబాద్ (రాంజిగోంగ్) కౌలాస్ (రంగారావు పట్వారి) మున్నగు చోట్ల స్థానికంగా తిరుగుబాట్లు జరిగాయి. హైదరాబాద్‌లో

'రావు సాహెబ్ అనబడు రామారావు పీష్వా నానా సాహెబ్ బంధువునని చెప్పుకుంటూ బ్రిటీషు వారిపై కుట్రలు పన్నసాగాడు. నిజాం ప్రభుత్వం అతనిని నిర్బంధింప ప్రయత్నించగా అతడే తప్పించుకొని పారిపోయాడు. దీనితో 1857 తిరుగుబాటు వలన బ్రిటీషు వారికి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాలు అంతమయ్యాయి.

## 8.3.8 నిజాముకు చేకూరని ప్రయోజనాలు :-

1857 తిరుగుబాటు సమయంలో శక్తి వంచన లేకుండా ఆంగ్లేయులకు సాయపడి ఆ విప్లవ ప్రభావం దక్కనులోను, దక్షిణ హిందుస్థానంలోను లేకుండా చేసిన వాడు నిజాం ప్రభువు. అతని విశ్వాసానికి ప్రతిఫలంగా బ్రిటీషు వారు నిజాముకు "స్టార్ ఆఫ్ ఇండియా" "యారేవఫాదార్" (Faithful Ally) అంటే "విశ్వాసనీయ మిత్రుడు" అనే బిరుదులు ఇచ్చి సత్కరించారు, ఆంగ్ల ప్రభుత్వం అతని నుండి గ్రహించిన రాయచూరు, ఉస్మానాబాద్ (దారాషివ్) ప్రాంతములను తిరిగి అతని కిచ్చారు. 1860 జూలైలో షోలాపూర్ సంస్థానం అహ్మద్ నగర్ జిల్లాలు గూడా అతని పరం చేయబడింది, నిజాం చెల్లింపవలసిన 50 లక్షల రూపాయల బకాయి రద్దు చేయబడింది. నిజాం రాజ్యంలో మొగలు చక్రవర్తి ముద్రగల నాణాలు చలామణి నుండి తొలగింపబడి క్రొత్త నాణాలు ప్రవేశపెట్ట బడ్డాయి. నిజాంకు, అతని అధికారులకు - ముఖ&యంగా మొదటి సాలార్‌జంగ్‌కు - అనేక విలువైన కానుకలు లభించాయి.

## 8.4 సారాంశము :-

సిపాయిల తిరుగుబాటుగా వ్యవహరింపబడిన 1857 నాటి మహా విప్లవం ఉత్తర భారతంలో ఆరంభమయి క్రమక్రమంగా విస్తృతి చెంది తొలి దఖలో 'అనేక విజయాలు సిధించింది. సర్వాధికారాలు కోల్పోయి నామ మాత్రుడుగా మిగిలిపోయిన రెండవ బహదూర్‌షా మొగలు చక్రవర్తిగా ప్రకటింపబడినాడు. సిపాయిలు సాధించిన విజయాలు దాక్షిణాత్య ముస్లింలను ఉత్తేజ పరిచాయి. వారు కడప, విశాఖపట్నాలలో మొగలు చక్రవర్తి విజయసాధనకు ప్రార్థనలు జరిపారు, ఆంగ్లేయులపై "జీహాద్" (పవిత్ర యుద్ధం) ప్రకటించారు. రోహిలాలు, అరబ్బులు, పలుమారులు కడప, కర్నూలు, కృష్ణా జిల్లాలపై దాడులు జరిపారు. మన్య ప్రాంతపు గిరిజనులు దండసేనుని నాయకత్వంలో జరిపిన తిరుగుబాటు, గోదావరి జిల్లాలో కోరుకొండ సుబ్బారెడ్డి తిరుగుబాటు విఫలమైనాయి. మొత్తం మీద సిపాయిల తిరుగుబాటు ప్రభావం ఆంధ్ర ప్రాంతం మీద పెద్దగా లేదని చెప్పవచ్చు. సిపాయిలకు సరియైన నాయకుడు లేకపోవుట, బ్రిటీషు ప్రభుత్వం యెడల వారికి గల విశ్వాసం, స్థిర ప్రభుత్వం, శాంతి భద్రతలు, జల వనరులు కల్పించిన బ్రిటీషు ప్రభుత్వమన్న ఆన్ధ్రప్రజలకు గల మక్కువ మున్నగు అంశాలే అందుకు కారణం.

కాని అందుకు భిన్నంగా ఆంధ్రదేశంలోని తెలంగాణా ప్రాంతంలోను, నిజాం రాజ్యంలోని ఇతర ప్రాంతాలలోను, విప్లవ ప్రభావం అధికంగా కన్పిస్తుంది. బ్రిటీషు వారితో జరిగిన సైన్య సహకార ఒప్పందం నచ్చకపోవుట, వాహబీవ్ బ్రిటీషు వ్యతిరేకత, ఉత్తర హిందుస్థానంలో ఆంగ్లేయులతో పోరాడు ముస్లిం సోదరులకు సాయపడాలనే ఆకాంక్ష మున్నగు అంశాల వలన ప్రజలు, మతాధికారులు, సైనికులు విప్లవానుకూలంగా స్పందించారు. తత్ఫలితంగా ఔరంగాబాద్‌లో అమీర్‌ఖాన్, ఫిదాలీలు, బుల్దానాలో చిడ్డాఖాన& ఆదిలాబాద్‌లో హజీ, రాంజీలు, మహబూబ్‌నగర్‌లో నర్సింగరావు అనేవారు తిరుగుబాట్లు జరిపారు. హైదరాబాద్ నగరంలో మతాధికారుల రెచ్చగొట్టే ధోరణులను ప్రధని సాలార్‌జంగ్ అరబ్బు సైనికుల సాయంతో అణచివేశాడు. అటు పిమ్మట హైదరాబాద్‌లో నిర్బంధింపబడిన చిడ్డాఖాన్ విముక్తికి తుర్రె బాజ్‌ఖాన్, మౌల్వీ అల్లా ఉద్దీన్ ఖాన్‌లు విఫల యత్నాలు చేసి తుదకు వారు గూడా పటుట్బడి తప్పించుకునే ప్రయత్నంలో తుర్రెబాజ్ కాన్ ప్రాణాలు కోల్పోగా మౌల్వీ అల్లా ఉద్దీన్ బందీగా అండమాన్

ద్వీపంలో మరణించాడు. అటు పిమ్మట గూడా 1862 వరకు షోలాపూర్, నిర్మల్, అజంతా, ఆదిలాబాద్, కౌలాస్ మున్నగు చోట్ల ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తిరుగుబాట్లు స్థానికంగా జరుగుతూనే ఉన్నాయి. కానీ వీటి వల్ల వారి అధికారానికి చెప్పుకోదగ్గ నష్టమేదీ సంభవించలేదు. విప్లవ కాలమంతా నిజాం ప్రభువు బ్రిటీషు వారికి అనుకూలుడుగా, విశ్వాసపాత్రునిగా ఉంటూ తన రాజ్యంలో చెలరేగిన తిరుగుబాట్లను అణచి వేసి వారి అభిమానానికి పాత్రుడై అనేక ఆర్థిక ప్రయోజనాలతో పాటు సత్కారాలు గూడా పొందాడు.

## 8.5 ఆంధ్రదేశంపై పారిశ్రామిక విప్లవ ప్రభావం - పరిచయం :-

ఆధునిక ప్రపంచార్థిక రంగంలో విప్లవాత్మక పరిణామాలకు దారి తీసిన ప్రధాన సంఘటన 18వ శతాబ్ది రెండవ అర్ధభాగంలో ఇంగ్లాండ్‌లో జనించిన పారిశ్రామిక విప్లవం. దీని వలన పారిశ్రామిక రంగంలోను, వస్త్ర పరిశ్రమలోను, వస్త్రోత్పత్తిలోను, రవాణా సౌకర్యాలలోను, విప్లవాత్మక మార్పులు సంభవించాయి. దీని ప్రభావం ఐరోపా దేశాలతో పాటు అమెరికా ఆసియా ఖండ దేశాల మీద గూడా కన్పించింది. ఆంగ్లేయుల పాలన వలన ఆంధ్రదేశం గూడా దీని వలన ప్రభావితమయింది. కొద్దిపాటి సత్ఫలితాలు ఉన్నప్పటికిని దీని వలన దుష్ఫలితాలే అధికంఆ అగుపిస్తాయి. పారిశ్రామిక అవసరాలు ప్రధానంగా రెండు విధాలు : ఒకటి - పరిశ్రమలకు అవసరమైన ముడి సరకుల సరఫరా, రెండు - నిర్మిత వస్తువులను అమ్ముటకు తగిన మార్కెట్ సౌకర్యాలు. అందువలన ఆంగ్లేయులు ఆంధ్రదేశ వనరులను తమ ఆర్థిక ప్రయోజనాలకు అనుగుణ&యంగా మలచుకొన్నారు. 'స్వదేశమైన బ్రిటన్‌లోని ప్రజల ప్రయోజనాల దృష్ట్యా భారతదేశాన్ని పాలించడం బ్రిటీషు ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. తత్ఫలితంగా స్వయం సమృద్ధిని సాధించిన గ్రామాలు, పరిశ్రమలకు ఆట పట్టయిన పట్టణాలు తమ పూర్వ వైభవాన్ని కోల్పోయినాయి. లాభసాటియైన విదేశీ వ్యాపారంతో, సిరిసంపదలతో తులదూగు ఆంధ్రదేశం ఆర్థిక దుస్థితి పాలయింది. స్థానిక పరిశ్రమలు వెనుకంజ వేశాయి. వ్యవసాయోత్పత్తులు బ్రిటీషు వారి పరిశ్రమల కనుగుణ&యంగా మార్చబడుట వలన ఆహార కొరత ఏర్పడింది.

## 8.6 పారిశ్రామిక విప్లవం - ఫలితాలు :-

పారిశ్రామిక విప్లవం ఆంధ్రదేశాన్ని రెండు విధాలుగా ప్రభావితం చేసింది. అందులో కొన్ని సత్ఫలితాలు మరికొన్ని దుష్ఫలితాలు ఉన్నాయి.

### 8.6.1 సత్ఫలితాలు :-

ఆంగ్లేయులు తమ పారిశ్రామిక ప్రగతికి ఆంధ్రదేశ ఆర్థిక వనరులను కొల్లగొట్టినప్పటికిని అనేక పారిశ్రామిక విప్లవ ఫలితములను మనకందించినవారు గూడా వారే.

#### 8.6.1.1 రవాణా సౌకర్యాలు :-

వ్యయ ప్రయాసలను, దూరాన్ని తగ్గించి ప్రజల మధ్య సాన్నిహిత్యాన్ని పెంపొందించిన రైల్వేల ఏర్పాటుతో ఆంధ్రదేశంలో ఆధునిక రవాణా సౌకర్యాలు నెలకొల్పబడినాయి. ఈ రైల్వేల నిర్మాణంలో ఆంగ్లేయుల ప్రధానోద్దేశం వారి రాజకీయ, సైనిక, వ్యాపార అవసరాలను తీర్చడం, వారికి పాలనా సౌలభ్యం కలిగించడం అయినప్పటికిని అవి ప్రజల అవసరాలను గూడా తీర్చాయి., ప్రయాణం సులభతరమయింది. "వాణిజ్య పంరగా ఇండియా అందించే అవకాశాలు మన ఊహకు కూడా అందవు. భారతదేశంలో

ఉత్పత్తి అవుతున్న పత్తి కోసం మన నూలు పరిశ్రమ ఆవురావురుమని ఎదురు చూస్తోంది. సుదూర మైదాన ప్రాంతాల నుంచి రేవు పట్టణాలకు రవాణా సదుపాయాలుంటే మరింత పత్తిని దిగుమతి చేసుకోగలం. రవాణా, కమ్యూనికేషన్ సదుపాయాలు పెంపొందించి మార్కెట్ని ఎంతగా అభివృద్ధి చేస్తే అంతగా యూరోపియన్ ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతుంది" అంటూ రైల్వేలు, తపాలా, కమ్యూనికేషన్ సదుపాయాలు పెంపొందించి మార్కెట్ని ఎంతగా అభివృద్ధి చేస్తే అంతగా యూరోపియన్ ఉత్తపత్తులకు గిరాకీ పెరుగుతుంది" అంటూ రైల్వేలు, తపాలా, కమ్యూనికేషన్ సదుపాయాలు కల్పించటం వెనుక రహస్యాన్ని నాటి బ్రిటీష్ ఇండియా గవర్నర్ జనరల్ మరియు ఇండియాలోని రైల్వే మార్గ పితామహుడు అయిన డల్హౌసి ప్రభువు వెలిబుచ్చాడు. రైలు మార్గాల నిర్మాణ నిర్వహణలను గూర్చి ఇతడు రూపొందించిన రైల్వే ప్రణాళిక (Railway Minute, 20th April (1853) భావితారల రైల్వే ప్రాజెక్టుల రూపకల్పనకు మార్గదర్శకమయింది.

బ్రిటీషు వారు ఆశించినట్లు ఎగుమతి దిగుమతులలో గణనీయమైన మార్పు వచ్చింది. ముడి పత్తి ఎగుమతి 1849లో 18 లక్షల పౌండ్లు ఉండగా 1858 సంవత్సరానికి అది 43 లక్షల పౌండ్లకు పెరిగింది. అదే కాలంలో పత్తి, ఉన్ని బట్టల దిగుమతులు 23 లక్షల పౌండ్ల నుండి 50 లక్షల పౌండ్లకు పెరిగాయి.

ఉత్తర సరిహద్దు దక్షణ దృష్ట్యా ఆ ప్రాంతంలో రైలు మార్గాల నిర్మాణం చురుకుగా సాగింది. దక్షిణ దేశంలో ఈ నిర్మాణాలు అంత వేగవంతంగా సాగలేదు. ఆంధ్ర దేశంలో రైలు మార్గాల నిర్మాణం 1862లో ఆరంభమయింది. ఆ సంవత్సరంలో పుత్తూరు-రేణిగుంట రైలు మార్గ నిర్మాణం చేపట్టడం జరిగింది. తదుపరి గుత్తి - రేణిగుంటల మధ్య (1864-69), రేణిగుంట నుండి రెడ్డిపల్లికి (1864) రెడ్డిపల్లి నుండి కడపకు (1865) మద్రాసు నుండి నెల్లూరుకు (1888) విశాఖపట్నం నుండి మద్రాసుకు (1893) సామర్లకోట జంక్షన్ నుండి కాకినాడ పోర్టుకు (1893) సామర్లకోట జంక్షన్నుండికాకినాడపోర్టుకు (1893) రైలు మార్గాలు నిర్మితమైనాయి. ఈ నిర్మాణాలవలన రాకపోకలు వేగవంతము,సౌఖ్యప్రదముఅయ్యాయి. వివిధ ప్రాంతాలమధ్య సాన్నిహిత్యం పెరింగింది. అందువలన "అనువంశిక ప్రభువులు-ఘనచరిత్రగల అక్బరుతోనహా-ఎవరు సాందించలేని జాతినిర్మాణమునుమహత్కార్యమును రైల్వేలు సాదించాయని" సర్ ఎడ్విన్ ఆర్నాల్డ్ 1865లోనడువుటసత్యదూరముకాదు. కార్ల్మార్క్స్" "The Future Results of British Rule in India" అనే తన వ్యాసంలో "భారతదేశరైల్వే వ్యవస్థ ఆదేశా ఆధునీకరణకు మార్గదర్శకమవుతుందని అభిప్రాయపడినట్లుగా రైత్వాలు భారత దేశంలో -ఆంధ్రదేశంలో-నవయుగానికి నాందిపలకియి.

## 8.6.1.2నీటి పారుదల సౌకర్యాలు- ఆనకట్టల నిర్మాణం :

బ్రిటీష్వారు గోదావరి, కృష్ణా ,పన్నానదులకు ఈన కట్టలు నిర్మించి తద్వార వ్యవసాయభూములకు నీటిపారుదల వసతులు కల్పించారు. రాజమండ్రి సమీపములోని ధవళేశ్వరం వద్ద గోదావరినదిపై 1847 లో సర్ ఈర్థర్ కాటన్ నాయకత్వంలో ఈన కట్టనిర్మాణం ఈరంభమై 1852లో 2.3 కోట్ల రూపాయల నిర్మాణ వ్యయంతో పూర్తియింది. ఈ ఆనకట్ట గోరావరీ పరివాహిక ప్రాంతార్థికాభ్యుదయానికి దోహదపడింది. దీని నిర్మాణంతో ఆంధ్రరాదేశంలో ఆధునిక నీటిపారుదల వసతి మొదలయిందని భావించవచ్చు.ఈ మహాశయుడు ఆంధ్రదేశానికి ఇచ్చిన మరొక గొప్పకానుక కృషానదిపై విజయవాడవద్ద నిర్మిపబడిన ఆనకట్ట. ఈ నిర్మాణనపు పనులు 1852 లో మొదలై సమర్ధుడైన కెప్టెన్ ఓర్ పర్యవేక్షణలో2.28కోట్లరూపాయల నిర్మాణవ్యయంతో 1855లో పూర్తిచేయబడింది. ఆర్థికాభ్యుదయానికిదోహదపడిన ఈ నదుల గౌరవార్ధము రాజమండ్రిజిల్లా గోదావరి జిల్లాగాను,మచిలీపంట్నం జిల్లాపేరుకృష్ణాజిల్లాగా మార్చబడినాయి. తరుపరి గోరావరి జల్లా పాలనా సౌలభ్యంకొరకు తూర్పు.పశ్చిమగోదావరీ జల్లాలుగా విభజతమయింది. 1860లో పెన్నానదిపై నెల్లూరువద్ద ఆనకట్ట నిర్మిచబడింది. తరుచుగా

వర్షాభావపరిస్థితులవలన కరువు కాటకాలకు గురియగుచున్న రాయలసీమ ప్రాంతంలో 1861-1872 సంవత్సరామధ్య నిర్మింపబడిన కడప-కర్నూలు కాలువ వలన ఆ ప్రాంతవాసులకు కొంత ఉపశమనం లభించింది.

## 8.6.1.3 జాతీయభావం :

బ్రిటీష్‌వారి జాతి విచక్షణ విధానం, పాలకులఅహంభావపూరిత దుర్వర్తన, వారి ఆర్థిక దోపిడీవిధానాల వలన కలిగిన ఆర్థిక దుస్థితి, రవాణాసౌకర్యాలు, కమ్యూనికేషన్ సౌకర్యాలు నెలకొల్పబడుల వలన సుదూరప్రాంతాల మధ్యగూడా పెంపొందిన సన్నిహిత సంభంధాలు అవగాహన మున్నగు అంశాల వలన ఆంగ్ల వ్యతిరేక ధోరణులుబలపడి దేశప్రజలలో జాతీయతాభావం పెంపొందుట అనునది బ్రిటీష్‌వారి పాలన వలన కలిగిన పరోక్షఫలితం.

## 8.6.2 దుష్ఫలితాలు. :

"పారిశ్రామికీకరణకు పుట్టినిల్లుగా నేడు పేర్కొనబడుదున్న పశ్చిమ యురోప్ లో నాగరికత ఎరుగనితండాలు తిరుగుతున్న రోజుల్లోనే ఇక్కడి కళాకారులు చేతి వృత్తుల వారినైపుణ్యం అత్యుత్తమ స్థాయిలో ఉండేది. యూరోపియన్ యాత్రికులు తొలి అడుపెట్టేనాటికే పారిశ్రామిక రంగంలో ఏ దేశానికి తీసిపోని విధంగా ఇండియా ప్రగతి సాధించింది".అని బ్రిటీష్ ప్రభుత్వం1916-18లో నియమించిన విధానాల ఫలితంగా"పారిశ్రామికంగా అద్భుత అవకాశాలను చేజార్చుకున్న దేశంగా భారత అవకాశాలను చే జర్చుకున్న దేశంగాభారత్ మిగిలిపోయింది. గొప్పపారిశ్రామిక శక్తిగా ఎదగటానికి అవసరమైన అన్నివనరాలూ ఉన్నా ప్రపంచంలోనే అత్యంత వెనకబడిన దేశాల్లో ఒకటిగా కునారిల్లుతుంది.ఇందుకుప్రధానకారణం బ్రిటీష్ పాలనే" అని ప్రఖ్యాత ఆంగ్లపత్రిక 'స్టేట్స్‌మన్' సంనాదంకుడు అయిన సర్ ఆల్ఫ్రెడ్ వాట్సన్ 1933లో రాశాడు.

## 8.6.2.1 వస్త్ర పరిశ్రమ రంగం :-

ఆంధ్రదేశ చేనేత పరిశ్రమ ప్రాచీన కాలం నుండి అంతర్జాతీయ ఖ్యాతి నార్జించింది. ఆంగ్లేయుల పాలనలో వ్యవసాయంతో పాటు వ్యవసాయేతర రంగాలలో అనేక మందికి జీవనోపాధిని కల్పించు చేతి పనులు కూడా క్షీణించాయి. వ్యవసాయం తర్వాత అధిక సంఖ్యాకులకు పని కల్పించేది చేనేత పరిశ్రమ. ఇది గృహాలకే పరిమితమైనట్టిది. అందువలన ఘోషాను పాటించు స్త్రీలు గూడా ఇందులో పాల్గొనవచ్చు. రాయలసీమ ప్రాంతంలో నేత పనివారు తమ ఆదాయం పెంపొందించు కోవడానికి బహు భార్యాత్వం పాటించినట్లు తెలుస్తుంది.

బర్హంపూర్ సిల్కులు, శ్రీకాకుళం సన్నని వస్త్రాలు, (మజ్లిన్‌లు) నారాయణ వరంపంచలు, నెల్లూరు రుమాళ్ళు, తెనాలి, మచిలీపట్నాలలో నేయబడు (Chintz) నాణ్యమైన వస్త్రాలకు ఐరోపాలో మంచి గిరాకీ ఉండేది. కాని పారిశ్రామిక విప్లవం వలన వీటి ఎగుమతులు బాగా తగ్గిపోయాయి. బట్టల మిల్లులలో తయారైన వస్త్రాలు నాణ్యంగా ఉండుటతో పాటు చౌకగా సులభంగా లభించుట వలన దేశీయ ఉత్పత్తులకు ఆదరణ తగ్గింది. స్వదేశీయులకు విదేశీ వస్త్రాలపై మోజు పెరుగుట వలన స్థానిక ఉత్పత్తులకు గిరాకి కొరవడింది. అదియును గాక బ్రిటీషు వారు తమ నౌకలతో దేశీయ వస్త్రాలను పూర్వము వలె ఇతర దేశాలకు ఎగుమతి చేయడం తగ్గించినారు. నీటి ఎగుమతులు విశాఖపట్నంలో 7 లక్షల రూపాయల నుండి 1 లక్ష రూపాయలకు, మచిలీపట్నంలో 30 లక్షల రూపాయల నుండి 2750 రూపాయలకు, నెల్లూరులో 1,80,000 రూపాయల నుండి 360 రూపాయలకు తగ్గిపోయాయి.

చేనేత వస్త్రాలకు విదేశీ మార్కెట్లతోపాటు స్వదేశీ మార్కెట్లలలో గూడా ఆదరణ తగ్గింది. అందుకు కారణం బ్రిటీషు వారి విధానాలే. స్వదేశీ వస్త్రాలపై ఎక్సైజ్ సుంకం విధించుట వలన బట్టల ధరలు పెరుగుట, దిగుమతి సుంకాల తగ్గింపు వంటి ప్రోత్సాహ కాలతో ఇంగ్లాండు నుండి వచ్చే దిగుమతులు చౌకగా లభించుట వలన దేశీయ ఉత్పత్తులకు గిరాకి తగ్గింది. స్థానిక పరిశ్రమలను దెబ్బ తీసి తమ ఉత్పత్తులను గుమ్మరించేందుకు కంపెనీ పాలకులు చట్టబద్ధంగా చేయని అకృత్యాలు లేవు. 1840లో భారతదేశానికి దిగుమతి చేసుకొనే బ్రిటీషు నూలు, ఉన్నిపై 2 నుంచి 3.5 శాతం పన్ను మాత్రమే వసూలు చేసేవారు. భారతదేశం నుంచి బ్రిటన్‌కు ఎగుమతి చేసే వాటిపై మాత్రం 10 నుంచి 30 శాతం వరకు సుంకం విధింపబడేది. తత్ఫలితంగా 1814-1835 మధ్య కాలంలో బ్రిటన్ నుండి ఇండియాకు నూలు ఉత్పత్తుల దిగుమతులు 10 లక్షల గజాల నుంచి 5.1 కోట్లగజాలకు పెరగ్గా భారతదేశ ఎగుమతులు 12.5 లక్షల మూనిట్ల నుంచి 3.06 లక్షలకు దిగజారి పోయాయి. ఎగుమతులు మందగించి దిగుమతులు అధికరించటంతో ఒకప్పుడు తయారీ కేంద్రంగా భాసిల్లిన పట్టణాలు వెలవెల బోయాయి. లక్షల మంది నేత కార్మికులు, చేతవృత్తుల వారు పని లేక తిండిగింజలు లేక గత్యంతరం లేని పరిస్థితులలో గ్రామాలకు తరలి పోయినారు. బాధాకరమగు "మోతుర్ఫా" (Moturpha) అను వృత్తి పన్ను మగ్గాలపై విధించుట వంటి ఇతర కారణముల వలన గూడా చేనేత పనివారు తమ ఉపాధిని కోల్పోయి కొందరు వ్యవసాయ కూలీలుగా మారిపోగా మరికొందరు తమ బ్రతుకు దెరువు కోసం సింహళం, బర్మా, మలయా, మారిషస్ వంటి విదేశాలకు వలస వెళ్లారు. చేతి వృత్తుల వారు తమ ఉపాధిని కోల్పోయి వ్యవసాయ కూలీలుగా మారటం బ్రిటీషు పాలన వలన కలిగిన ప్రధాన దుష్ఫలితం. 1891-1921 మధ్యకాలంలో దేశ జనాభాలో వ్యవసాయంపై ఆధారపడిన వారి సంఖ్య 61 శాతం నుండి 73 శాతానికి పెరిగింది.

### 8.6.2.2 ఇతర పరిశ్రములు :-

చేనేత పరిశ్రమతోపాటు కాగితము, గాజు, ఇనుము మున్నగు ఇతర పరిశ్రమలు గూడా పూర్తిగా నష్టపోయాయి. ఆంధ్ర ప్రాంతంలోని వడ్రంగులు, కమ్మరులు వ్యవసాయానికి, గృహోపయోగాలకు, యుద్ధానికి అవసరమైన ఇనుప పరికరాలను తయారు చేసేవారు. మన ఉక్కుకు ప్రసిద్ధ ఖడ్గాలు తయారు చేసే ఉమాస్కస్‌లో మంచి గిరాకీ ఉండేది. కాని పారిశ్రామిక విప్లవం తర్వాత ఆంగ్లేయులు, యంత్ర సహాయంతో తయారై చౌకగా లభించే ఇనుప వస్తువులను, ఆయుధాలను దిగుమతి చేయుట వలన మన ఇనుప పరిశ్రమ గూడా క్షీణించింది. కంపెనీ పాలన తొలగింపబడి సార్వభౌమ పాలన నెలకొల్పబడిన తర్వాత గూడా స్థానికంగా పరిశ్రమల స్థాపనలో పెద్ద మార్పు లేదు. అదియును గాక ఇంగ్లాండు నుండి దిగుమతి అయ్యే వస్తువులు ఇండియాలోఉత్పత్తి కాకుండా ఎక్సైజు, ఎగుమతి దిగుమతి సుంకాల విధింపు వంటి అనేక కట్టు దిట్టమైన చర్యలు తీసుకున్నారు. రమేష్‌దత్ పేర్కొన్నట్లు ఎక్సైజు సుంకం సమకాలీన నాగరిక ప్రపంచంలో ఎక్కడా లేదు. దీని వలన చైనా, జపాన్ దేశాలతో పోటీ కష్టమయింది. స్థానికుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి తమకు లాభదాయకమైన టీ, కాఫీ తోటల పెంపకాన్ని ప్రోత్సహించారు.

### 8.6.2.3ముడి సరకులు :-

బ్రిటీషు వారు తమ పారిశ్రామిక అవసరాలు తీర్చుకోవడానికి ఆంధ్రదేశాన్ని ముడి సరకుల సరఫరా ప్రదేశంగా వాడుకొన్నారు. ఇచట లభించే నెల్లూరు అభ్రకాన్ని, విజయనగరం మాంగనీసును చకగా తమదేశం తరలించుకపోయారు. అందువలన స్థానికంగా వీటికి సంబంధించిన పరిశ్రమలు వృద్ధి చెందే అవకాశం లేకపోయింది.

### 8.6.2.4 వాణిజ్య రంగం :-

బ్రిటిషు వారి ఆర్థిక విధానాలు ప్రభావం వాణిజ్యం మీద ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. వారి ఆర్థిక విధానాల వలన దేశీయ పరిశ్రమలు క్షీణించుటతో ఆంధ్రదేశ దేశీయ, విదేశీయ వాణిజ్యం దెబ్బ తిన్నది. వారు రాక పూర్వం సుప్రసిద్ధం వ్యాపార కేంద్రాలుగా వెలుగొందిన గంజాం, విశాఖపట్నం, మచిలీపట్నం, కోరంగి, మోటుపల్లి తమ ప్రాభవాన్ని కోల్పోయాయి. వాటి స్థానంలో కర్నాటిక్ తీరంలో బ్రిటిషు వారి ప్రధాన కేంద్రమైన మద్రాసు వృద్ధి చెందింది. రేవు పట్టణాలు నిరాదరణకు గురియై మూతపడుటతో నైకాయానం వృద్ధి చెందలేదు. దేశీయ వాణిజ్యానికి దోహదం చేసే కాలువలు గాని రహదారులుగాని రిక్మంపబడలేదు. గోదావరి నదిపై నౌకా యానాన్ని అభివృద్ధి చేయటానికి సర్ ఆర్థర్ కాటన్ ప్రతిపాదనలు చేసినా కాలువల త్రవ్వకం గాని నైకాయానంగాని జరగలేదు. రహదారుల నిర్మాణంలోగాని, ఇతర రాకపోకల విషయంలోగాని ప్రభుత్వం శ్రద్ధ వహించలేదు. ఉత్తర సర్కారు ప్రాంతమంతా ఎడ్లబండి గూడా సరిగా పోలేని డొంక మార్గాలతో ఉండేది. దత్త మండలాలలో బళ్లారి, మద్రాసు రోడ్డు మినహా ప్రయాణ యోగ్యమైన మార్గమే లేదు. కడప జిల్లాలో సహజ సంపద సమృద్ధిగా ఉన్నప్పటికిని తగిన రవాణా సౌకర్యాలు లేనందున అదంతా సద్వినియోగం కాలేదు. బ్రిటీషు వారు రహదారుల నిర్మాణంలో పెట్టిన ఖర్చు వారి మొత్తం రాబడిలో 5 శాతం మాత్రమే. భారత దేశంలో మొట్టమొదటి రైలు మార్గం 1853 లో నిర్మింపబడినప&పటికిని ఆంధ్రదేశంలోని మొదటి రైలు మార్గం 1862 వరకు ఆరంభం కాలేదు. 1847 వరకు 3110 మైళ్ల నిడివి గల రహదారులు మాత్రమే నాటి మద్రాసు ప్రెసిడెన్సీలో (ఆంధ్రదేశం అందులో భాగమే) నిర్మితమైనాయి. అదియునుగాక ప్రతి 10 మైళ్లకు ఒక చెక్‌పోస్టు ఏర&ఆపటు చేయబడుట వలన దేశీయ వ్యాపారం కుంటు బడింది.

### 8.6.2.5 వ్యవసాయ రంగం :-

ఆంధ్రదేశంలో ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయం. వ్యవసాయదారులలో ఎక్కువ మంది పేదవారు. వీరికి తోడు బ్రిటీషు వారి పరాశ్రామిక ఆర్థిక విధానాల వలన తమ జీవనోపాధిని కోల్పోయిన చేనేత పనివారు ఇతర వృత్తుల వారు గూడా తమ బ్రతుకుదెరువు కొరకు వ్యవసాయం మీదనే ఆధారపడవలసి వచ్చింది. కాని ఈ రంగం గూడా బ్రిటీషు వారి నిర్లక్ష్యానికి గురియై దుస్థితి పాలయింది. అదియును గాక కాలదోషము పట్టిన పాత వ్యవసాయ పద్ధతులు, చిన్న చిన్న భూకమతాలు, స్వార్థపూరిత జమిందారీ వ్యవస్థ, ఆంగ్లేయుల దోపిడీ రెవిన్యూ విధానం మున్నగు అంశాలు ఆంధ్రదేశ వ్యవసాయ రంగాన్ని చిన్నాభిన్నం చేశాయి.

### అధిక శిస్తు రేట్లు :-

ఆంధ్రదేశంలో పంటలో సగం భూమి శిస్తుగా వసూలు చేయబడింది. అదే సమయంలో ఇగ్లాండులో భూమి శిస్తు 5-20 శాతం మధ్య ఉండేది. 1826లో భారతదేశమంతటా - బ్రిటీషు ఇండియాలోను, స్వదేశీ సంస్థానాలలోను - పర్యటించిన బిషప్ హెబర్ "మనం వసూలు చేసేటంత భూమి శిస్తు ఏ స్వదేశీ సంస్థానాధిపతి వసూలు చేయటం లేదు" అని రాశాడు. కల్నల్ బ్రిగ్స్ ఆ అభిప్రాయాన్ని బలపరుస్తూ 1830లో ఈ విధంగా రాశాడు. "భారత దేశంలో నేడు నెలకొని ఉన్న భూమిశిస్తు విధానం వ్యవసాయదారుల ఆదాయం మొత్తాన్ని కబళించే విధంగా ఉంది. ఇటువంటి విధానం ఆసియా, ఐరోపా ఖండ దేశాలలో ఎక్కడా లేదు". "శిస్తు చెల్లింపులు పోను భారతీయ (ఆంధ్ర) రైతుకు మిగిలేది అతి కష్టం మీద తిండి గింజలు మాత్రమే. భూమిశిస్తు విధింపులు చూస్తుంటే భారతీయ రైతు ఈస్టిండియా కంపెనీకి పన్నులు చెల్లించడానికే జన్మించినట్లు కన్పిస్తుంది" అని ఫ్రాన్సిస్

బ్రౌన్ పేర్కొన్నాడు.

## శిస్తు రేట్లలో అస్థిరత్వం :-

భూమిశిస్తు విధానంలో మరొక లోపం స్థిరత్వం లేకపోవుట, శిస్తు రేట్లు తరచుగా మారుతుండేవి. దీని వలన వ్యవసాయం దెబ్బతిన్నది. ఇది పొదుపు చర్యలకు ప్రతిబంధకం. ఇది రైతును నిరుపేదగా మార్చుటయేగాక అతనిని అప్పుల ఊబిలో కూరుకుపోయేటట్లు చేసింది.

## శిస్తు వసూళ్లలో కాఠిన్యం :-

భూమిశిస్తు రేట్లలో అస్థిరత్వం, అధికరేట్లతో పాటు కంపెనీ అధికారులు శిస్తు వసూళ్ల సమయంలో కఠినంగా వ్యవహరించేవారు. మిడతల దండు పంటలను నాశనం చేసినట్లు రెవిన్యూ అధికారులు రైతులను పీడించి ధనమో, ధాన్యమో వసూలు చేసేవారని 1824లో టకర్ (Mr. Tucker) తెల్పినాడు. వరదలు, వర్షాభావ పరిస్థితులు వీటికి తోడై రైతుల పరిస్థితిని పూర్తిగా దిగజార్చాయి. శిస్తులు చెల్లించలేని వారి పరిస్థితి దారుణంగా ఉండేది, అవమానాలు శిక్షలు సర్వసామాన్యం. ఆ బాధలన్నింటిని సహనశీలురైన భారతీయ రైతులు భరించినారు. లేనిచో జాన్ బ్రూస్ నోర్టన్ అన్నట్లు "సహనాన్ని కోల్పోయిన రైతులు ఒక్కొక్కడూ ఒక్కొక్క రాయి వేసినా ఆంగ్లేయుల ఎప్పుడో భారతదేశాన్ని వదలి వెళ్లవలసి వచ్చేది". ఈ పరిస్థితులు చాలా మంది రైతులను రైతు కూలీలుగా మార్చినాయి.

## వ్యాపార పంటలను ప్రోత్సహించుట :-

బ్రిటీషు వారు తమ పారిశ్రామిక అవసరాల దృష్ట్యా తిండి గింజలకు మారుగా పత్తి, పొగాకు వంటి ముడిసరుకుల సాగును ప్రోత్సహించుట వలన ఆహారధాన్యాల కొరత ఏర్పడి దుర్భిక్ష పరిస్థితులను మరింత తీవ్రతరం చేశాయి. అమెరికా అంతర్యుద్ధ కాలంలో (1861-65) ఇంగ్లాండు భారతదేశం నుండి పెద్ద మొత్తాలలో పత్తి దిగుమతి చేసుకోవడం వలన దాని ధర పెరిగింది. రైతులు పత్తి సాగు విస్తీర్ణాన్ని పెంచారు. అంతర్యుద్ధానంతరం ఇంగ్లాండు మరల పత్తిని అమెరికా నుండి దిగుమతి చేసుకోనారంభించింది. తత్ఫలితంగా భారతదేశ పత్తిరేట్లు పడిపోయాయి. రైతులు చాల మంది బికారులయ్యారు. అంతేగాక తీవ్రమైన ఆహార కొరత ఏర్పడింది.

## నీటి పారుదల వసతులు :-

కంపెనీ పాలకులు నీటిపారుదల విషయంలో కొంత జాగ్రత్త వహించి గోదావరి (1852) కృష్ణా (1855) నదులపై ఆనకట్టలు నిర్మించుట వలన ఆయా ప్రాంతాలలో చాల భూమి సాగులోకి వచ్చినప్పటికిని తీర ప్రాంతంలోని ఇతర జిల్లాలలోను దత్త మండలాలలోను పరిస్థితి యథాతథంగానే ఉన్నది. బావులు, చెరువులు మున్నగు ఇతర జల వనరులు వినియోగ విషయంలో ఆంగ్ల ప్రభుత్వం తగిన శ్రద్ధ వహించలేదు.

**గిట్టుబాటు ధరలు :-**

పారిశ్రామిక విప్లవం వలన వ్యవసాయ దారుడు ఉత్పత్తి చేయు వస్తువులకు తగిన గిట్టుబాటు ధరలు లభించలేదు. కాని వారు కొనుగోలు చేయు యంత్ర నిర్మిత వస్తువుల ధరలు పెరిగి అవి చాలా మందికి అందుబాటులో లేకుండా పోయాయి. రైతుల పరిస్థితిని సానుభూతితో అర్థం చేసుకొన్నవారు -సర్ థామస్ మన్రో వంటి వారు మినహా - లేరు.

## 8.6.2.6 క్షామాలు :-

పైన పేర్కొనబడిన అననుకూల పరిస్థితులతో పాటు క్షామాలు గూడా ఆంధ్ర ప్రజలను కడగండ్ల పాలు చేశాయి. అనేక మంది అసువుల బాశారు. ప్రకృతి వైపరీత్యాలతో పాటు మానవ కల్పిత కారణాలయిన నీటి పారుదల వసతులు కల్పించలేకపోవుట, జనాభా పెరుగుదల, అధిక పన్నుల భారం, కొన్ని చోట్ల ఆహార ధాన్యాలకు మారుగా వ్యాపార పంటలకు అధిక ప్రాధాన్యమిచ్చుట, కుటీర పరిశ్రమలకు ఆదరణ తగ్గుట, ప్రజలలో కొనుగోలు శక్తి క్షీణించుట, ప్రభుత్వ అలసత్వ ధోరణులు క్షామ నివారణకు సరియైన మార్గదర్శక సూత్రాలు లేకపోవుట మున్నగు కారణాల వలన ఆంధ్రదేశంలో పలుమార్లు అనేక చోట్ల కరవు పరిస్థితులేర&పడి భారీ మొత్తంలో ప్రాణ నష్టం సంభవించింది.

గంజాం జిల్లాలో 1799-1801, 1861-65 సంవత్సరాలలో తిండి గింజల కొరత వలన తీవ్ర క్షామ పరిస్థితులేర్పడినాయి. వేల కొలది ప్రజలు మరణించినారు. "విశాఖపట్నం జిల్లాలో గూడా కరవు పరిస్థితులేర&పడినాయి. కాని ఈ జిల్లాకు గోదావరి జిల్లా నుండి, జయపూరు, మద్య పరగణాల నుండి భూమార్గాల ద్వారా, బెంగాల్, బర్మాల నుండి జల మార్గాల ద్వారా రవాణా సౌకర్యాలు ఏర&పడి ఉండుట వలన అచటి పరిస్థితి కొంచె మెరుగ్గా ఉంది. 1823-24 సంవత్సరంలో "మచిలీపట్నం ప్రాంతలోరకవు పరిస్థితులు ఏర్పడగా కంపెనీ ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టి బెంగాలునుండి బియ్యం దిగుమతి చేసుకోవడానికి ప్రయత్నించింది. అయినా ఆకలి చావులు ఆగలేదు. 1833లో గుంటూర ప్రాంతంలో సంభవించిన కరవు అన్నిటికంటే ఘోరమైనది. ఆ కరవు వల్ల లక్ష మంది చనిపోయారు. పవు నష్టం అపారం. 1811లో నెల్లూరు ప్రాంతంలో దారుణమైన కరవు సంభవించింది. 1823లో వచ్చిన కరవు వలన ధరలు మిన్నంటినాయి. 1839లో ఆంధ్ర ప్రాంతమంతటా పంటలు దెబ్బ తినుట వలన కరవు ఏర&పడింది. 1877లోసంభవించిన డొక్కల కరవుకు 77 లక్షల మంది ప్రాంణాలు వదిలారు. గుంటూరు ప్రాంతంలో 1833లో భయంకర క్షామమేర్పడినపుడు రాజమండ్రి, నెల్లూరు ప్రాంతాలలోగూడా కరవు వచ్చింది. కాని ఇది గుంటూరుప్రాంతమంత తీవ్రమైంది కాదు.

రాయల సీమ ప్రాంతంలో 1803లోను, 1841-42లోను క్షామ పరిస్థితులు ఏర&పడి 25 వేల మంది చనిపోయారు. కంపెనీ ప్రభుత్వం ఎలాంటి నివారణ చర్యలు తీసుకొనలేదు.

ఈ క్షామ పరిస్థితుల వలన ప్రజలు అనేక ఇక్కట్లకు గురియైనారు. లక్షల సంఖ్యలో ప్రాణ నష్టం సంభవించింది. అసాంఘిక శక్తులు తల లెత్తుట వలన నేదాల సంఖ్య పెరిగింది. ధాన్యపు దోపిడీలు జరిగాయి. వాటిని నివారించడం ప్రభుత్వానికి పెను సవాలుగా మారింది. కరవు సమయాలలో క్రైస్తవ మిషనరీల వారు ఆహార సరఫరా వంటి సహాయక చర్యలు గైకొనుట వలన కడప గుంటూరు జిల్లాలలో క్షామ పీడిత ప్రజలనేకులు క్రైస్తవ మతం వైపు ఆకర్షితులైనారు. కొంత మంది దక్షిణ ఆఫ్రికా, మారిషస్, ఫిజీదీవుల వంటి సుదూర ప్రాంతాలకు వలస వెళ్లారు.

## 8.6.2.7 భారత సంపద తరలింపు :-

ఏ దేశ ప్రభుత్వమైనా ప్రజల ఆదాయ వనరులను పెంచుతూ, వారు భరించగలిగే స్థాయిలో పన్నులు విధిస్తూ, వసూలు చేసిన మొత్తాన్ని వారి కొరకు వినియోగిస్తుంది. కాని కంపెనీ ప్రభుత్వం ప్రజల ఆదాయ వనరులను పెపొందించే ప్రయత్నం చేయకపోవుటయే గాక వారి మీద పన్నుల భారాన్ని పెంచింది. వారి తలసరి ఆదాయం బాగా తగ్గింది. ఆంగ్లేయుల వలస ప్రాంతమైన కెనడాలో తలసరి ఆదాయం 48 పౌండ్లు, ఇంగ్లాండులో 46 పౌండ్లు కాగా భారతదేశంలో అది 2 పౌండ్లు మాత్రమే. అదియును గాక ఒక కవి చమత్కరించి నట్లు "ఏ విధంగా సూర్యుడు భూమి మీద తేమను గ్రహించ అదే తేమను వర్షరూపంలో మరల భూమికందించి దానిని సారవంతం చేస్తాడో అదే విధంగా ప్రభువు తాను ప్రజల నుండి వసూలు చేసిన ధనాన్ని వారి కొరకే వినియోగిస్తాడు". కాని ఆంగ్లేయుల పాలనలో భారతదేశ మేఘాలు ఇంగ్లాండులో వర్షించాయి. అంటే ఆంగ్లేయులు బారతదేశ సంపదను ఇంగ్లాండు తరలించారు. భారతదేశం నుండి బ్రిటీషు వారు అప్పనంగా తరలించుకుపోయే సంపదను గూర్చి ప్రస్తావిస్తూ లార్డ్‌శ్యా లిస్బరీ అనే బ్రిటీషు రాజనీతిజ్ఞుడు "ప్రత్యుపకారం లేకుండా అనుభవించు పరుల సొమ్ము విషతుల్యమైనది. అది జాతిని నిర్వీర్యం చేస్తుంది" అని ఆంగ్లేయులను హెచ్చరించాడు. 19వ శతాబ్దంలో ప్రతిఫలం లేకుండా భారతదేశం నుండి ఇంగ్లాండుకు చేరిన ధనం 608,01,72,021 రూపాయలని అంచాని వేయబడింది. అందువలననే 1700 నాటికి ప్రపంచ ఆదాయంలో 22.6 శాతంగా ఉన్న భారతదేశపు వాటా బ్రిటీషు వారు మన దేశం వదలి పోయేనాటికి 3.8 శాతానికి పడిపోయింది. 1700 నాటి భారతదేశ వాటా (22.6) దాదాపు నాటి ఐరోపా దేశాల మొత్తం వాటాకు సమానమట. రమేష్ దత్ రాసినట్లు బ్రిటీషు వారు "శాంతిని ప్రసాదించారే గాని దేశసౌభాగ్యాన్ని దోచుకున్నారు".

## 8.7 సారాంశము :-

ఆధునిక ప్రపంచ ఆర్థిక రంగంలో సంభవించిన ప్రధాన సంఘటన గ్రేట్ బ్రిటన్‌లో జనించిన పారిశ్రామిక విప్లవం'. ఇది పరిశ్రమలలలోను, వస్తోత్తి లోను, రవాణా సౌకర్యాలలోను విప్లవాత్మక మార్పులకు దారి తీసింది. దీని వలన ప్రపంచ దేశాలన్నీ ప్రభావితమైనాయి. ఆంగ్లేయుల పాలన వలన ఆంధ్రదేశం గూడా దీని ప్రభావానికి లోనయింది. తమ పారిశ్రామిక అవసరాలకు అనుగుణ&యంగ వారు ఆంధ్రదేశాన్ని మలచుకొన్నారు. తత్కారణంగా సిరిసంపదలతో తులదూగు ఆంధ్రదేశం ఆర్థిక దుస్థితి పాలయింది.

పారిశ్రామిక విప్లవం ఆంధ్రదేశానికి కొన్ని సత్ఫలితాలను అందించింది. బ్రిటీషు ఈస్టిండియా కంపెనీ పాలనలో రవాణా సౌకర్యాలు, కమ్యూనికేషన్ వసతులు మెరుగుపడ్డాయి. రైలు మార్గాల నిర్మాణంతో ఎగుమతి దిగుమతులు పెరిగాయి. ప్రయాణం సుకరము సౌఖ్య ప్రదము అయింది. వివిధ ప్రాంత ప్రజల మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొల్పబడినాయి. రైల్వేలు నవయుగానికి నాంది పలికాయి. రైల్వేల నిర్మాణంతో పాటు సాగునీటి సౌకర్యార్థం ఆర్థర్ కాటన్ నాయకత్వం లో గోదావరి (1852) కృష్ణా (1855) పెన్నా (1860) నదులపై ఆనకట్టల నిర్మాణం జరిగింది. లక్షల కొలది ఎకరాలకు సాగునీరు లభించి పంటలు పుష్కలంగా పండాయి. బ్రిటీషు వారి ఆర్థిక దోపిడి, పాలనా విధానాలు ప్రజలలో జాతీయతా భావాన్ని పెంపొందించాయి.

ఆంగ్లేయుల పాలన వలన అనేక దుష్ఫలితాలు గూడా కలిగాయి. అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన ఆంధ్రదేశ చేనేత పరిశ్రమ నిరాదరణకు గురి అయింది. బర్హంపూర్, శ్రీకాకుళం, నారాయణవరం, నెల్లూరు, తెనాలి, మచిలీపట్నాలలో తయారు చేయబడు నాణ్యమైన వస్త్రాలకు ఎగుమతులు తగ్గుటతో పాటు స్థానిక గిరాకీ కూడా కొరవడింది. దేశీయులకు విదేశీ వస్త్రాలపై వస్తువులపై మోజు పెరిగింది. చేనేత పరిశ్రమతో పాటు కాగితము, గాజు, ఇనుము, మున్నగు ఇతర పరిశ్రమలు గూడా క్షీణించాయి.

తమ పారిశ్రామిక అవసరాలు తీర్చుకొనుటకు ఆంగ్లేయులు ఆంధ్రదేశాన్ని ముడిసరకల సరఫరా కేంద్రంగా వాడుకొన్నారు. వారి వాణిజ్య విధానాల వలన వారి రాకకు పూర్వం ప్రసిద్ధ వ్యాపార కేంద్రాలుగా వర్ధిల్లిన విశాఖపట్నం, మచిలీపట్నం, కోరంగి, మోటుపల్లి మున్నగునవి తమ పూర్వపు వైభవాన్ని కోల్పోయాయి. వాటి స్థానం కర్నాటిక్ తీరంలోని ఆంగ్లేయుల ప్రధాన కేంద్రమైన మద్రాసు ఆక్రమించింది.

ప్రజల ప్రధాన వృత్తి అయిన వ్యవసాయం గూడా బ్రిటీషు వారి నిర్లక్ష్యానికి గురియై దుస్థితి పాలయింది. అధిక భూమిశిస్తు రేట్లు, శిస్తు రేట్లలో అస్థిరత్వం, శిస్తు వసూళ్లలో కాఠిన్యం, ఆహార ధాన్యాలకు మారుగా వాణిజ్యపంటలను ప్రోత్సహించుట, తగిన విదంగా నీటిపారుదల వసతులు కల్పించలేకపోవుట, వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేకపోవుట మున్నగు అంశాలు ఆంధ్రదేశ వ్యవసాయ రంగాన్ని ఛిన్నాభిన్నం చేశాయి.

ప్రకృతి వైపరిత్యాలకు మానవ తప్పిదాలు తోడగుట వలన ఆంధ్రదేశంలో అనేక చోట్ల గంజాం, విశాఖపట్నం, రాజమండ్రి, మచిలీపట్నం, గుంటూరు, నెల్లూరు, రాయలసీమ - అనేక సార్లు '1799 నుండి 1877 వరకు) క్షామాలు సంభవించాయి. ప్రజలనేక ఇక్కట్లకు గురియైనారు. అపార జన నష్టం జరిగింది. జీవనోపాధిని వెతుక్కుంటూ కొందరు, క్షామ బాధలు తాళలేక మరి కొందరు బర్మా, మలయా, సింహళం, మారిషస్, దక్షిణ ఆఫ్రికా ఫీజీ దీవుల వంటి దూర ప్రాంతాలకు వలస వెళ్లారు. ఆంగ్లేయులు శాంతి సుస్థిరతలను నెలకొల్పి దేశ సంపదను కొల్లగొట్టినారు.

## మాదిరి ప్రశ్నలు :-

## వ్యాసరూప ప్రశ్నలు :-

1. 1857 తిరుగుబాటు వలన ఆంధ్రప్రాంతంపై కలిగిన ప్రభావాన్ని వివరించండి.

2. తెలంగాణా ప్రాంతంలో 1857లో జరిగిన విప్లవం వలన కలిగిన పరిణామాలేవి?

3. 1857వ సంవత్సరపు విప్లవం వలన ఉత్తర భారతదేశంలో కలిగిన తీవ్ర పరిణామాలు ఆంధ్రదేశంలో కనుపించకపోవుటకు గల కారణాలేవి.

4. పారిశ్రామిక విప్లవం ఆంధ్రదేశాన్ని ఏ విధంగా ప్రభావితం చేసింది?

(లేక)

పారిశ్రామిక విప్లవం వలన ఆంధ్రదేశంలో కలిగిన సత్ఫలితాలను, దుష్ఫలితాలను వివరించండి.

## సంగ్రహ ప్రశ్నలు :-

1. 1857 వ సంవత్సరపు తిరుగుబాటు ఆంధ్రప్రాంతంలో విస్తృతంగా జరగకపోవుటకు కారణాలేవి?

2. 1857 విప్లవ సమయంలో హైదరాబాద్ నిజాం రాజ్యంలో మతాధికారుల కార్యకలాపాలను తెల్పండి.

3. పారిశ్రామిక విప్లవం ఆంధ్రదేశ వ్యవసాయాన్ని ఏ విధంగా ప్రభావితం చేసింది.

4. ఆంధ్రదేశంలో వస్త్ర పరిశ్రమ పారిశ్రామిక విప్లవం వలన ప్రభావితమైన తీరును వివరించండి.

5. ఆంధ్రదేశ వాణిజ్య రంగంపై పారిశ్రామిక విప్లవ ప్రభావమెట్టిది?

## లఘుటీకలు :-

1. కోరుకొండ సుబ్బారెడ్డి తిరుగుబాటు

2. ఔరంగాబాదు తిరుగుబాటు

3. రెసిడెన్సీ పై రోహిల్లా సైన్య దాడి

4. రవాణా సౌకర్యాల ఏర్పాటుకు కంపెనీ పాలకులు తీసుకున్న చర్యలు

5. కంపెనీ పాలకులు కల్పించిన నీటి పారుదల సౌకర్యాలు

6. కంపెనీ పాలనాకాలంలో ఏర్పడిన క్షామ పరిస్థితులు

## ఉపయుక్త గ్రంథాలుః


1. వెంకట రంగయ్య : మామిడి పూడి & ఇన్నయ్య, యన్ః ఆంధ్రలో స్వాతంత్ర్య సమరముహైదరాబాద్, 1972.

2. వెంకట రంగయ్య మామిడిపూడిః భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర, సికింద్రాబాద్, 1976

3. రమేష్, కాటం : ఆంధ్రప్రదేశ& స్వాతంత్ర్యోద్యమ చరిత్ర, హైదరాబాద్, 1992.

4. వీరభద్రరావు, మాదల : జాతీయ స్వాతంత్ర్య సమరంలో ఆంధ్రుల ఉజ్జ్వల పాత్ర, హైదరాబాద్, 1986

5. సోమశేఖరశర్మ, మల్లంపల్లి (సం)ః విజ్ఞాన సర్వస్వము, మూడవ సంపుటము - తెలుగు సంస్కృతి, మద్రాసు,1959.

6. Sarojini, Regani : 1) High Lights of the Freedom Movement in Andhra Pradesh, Hyderabad, 1972.

2) Nizam - British Relations (1724-1857), New Delhi, 1988.

7. Setu Madhava Rao (Ed): The Freedom Struggle in Hyderabad, 1956.

8. Venkata Rangaiah M. (Ed.) : The Freedom Struggle in Andhra Pradesh (Andhra) Vol. I (1800-1905), Hyderabad, 1965.

9. Surendranath Sen, Eighteen Fifty Seven, new Delhi, 1957.

10. Rajendra Prasad : The Asif Jahs of Hyderabad, Their Rise and Decline, new Delhi, 1984.

11. Rao P.R. : History of Modern Andhra, Newl Delhi, 1997.

12. Dutt Romesh : The Economic History of India, 2 Vols. New Delhi, 1989

13. Singh V.B. (Ed) : Economic History of India 1857-1956, New Delhi, 1987

14. Randhawa M.S. : A History of Agriculture in India, New Delhi, 1983.

**Dr. O. SAMBAIAH (Rtd.)**

పాఠం - 9

# 19వ శతాబ్దంలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో పరిపాలనా విధానం

## 9.0 లక్ష్యం :

19వ శతాబ్ది కాలంనాటి ఆంధ్రదేశాన్ని ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ వారు, ఆంగ్ల సార్వభౌములు పరిపాలించిన రీతిని, ఆసఫ్ జాహీ వంశీయుల పాలనలో తెలంగాణా స్థితిగతులను తెలుసుకోవడం ఈ పాఠం లక్ష్యం.

## విషయక్రమం :


9.1 పరిచయం

9.2 కంపెనీ పాలనలో ఆంధ్రదేశం (1801-1857)

9.2.1 పరిపాలన

8.2.1.1 కలెక్టరు

7.2.1.2 స్పెషల్ కమీషనర్లు

9.2.2 న్యాయ పాలన

9.2.3 సైనిక నిర్వహణ

9.2.4 భూమిశిస్తు విధానం

9.2.4.1 జమిందారీ విధానం

9.2.4.2 రైతువారీ విధానం

9.2.4.3 గ్రామవారీ విధానం

9.2.5 క్షామాలు

9.2.6 చేతి పరిశ్రమలు

9.2.7 రవాణా సౌకర్యాలు

9.2.8 విద్యాభివృద్ధి

9.3 సార్వభౌముని పాలనలో ఆంధ్రదేశం (1858-1900)

9.3.1 విక్టోరియా రాణి ప్రకటన

9.3.2 పరిపాలనా విధానం

9.3.2.1 పాలనా యంత్రాంగం

9.3.2.2 న్యాయ పాలన

9.3.2.3 సైనిక నిర్వహణ

9.3.2.4 రెవిన్యూ విధానం

9.3.3 కరవు కాటకాలు

9.3.4 చేతి పరిశ్రమలు

9.3.5 రవాణా సౌకర్యాలు

9.3.6 విద్యాభివృద్ధి

9.4 ఆసఫ్‌జాహీ వంశీయుల పాలనలో ఆంధ్రదేశం లేక తెలంగాణా ప్రాంతం (1801-1900)

9.4.1 ప్రభువులు

9.4.2 ప్రజలు

9.4.3 రైతులు

9.4.4 రవాణా సౌకర్యాలు

9.4.5 ఉపశమన చర్యలు

9.5 సారాంశము

## 9.1 పరిచయం :

వ్యాపారార్థం తూర్పు దేశాలకు వచ్చిన ఆంగ్లేయులు స్థానిక పరిస్థితులు అనుకూలించగా భారతదేశంలో రాజ్యస్థాపన చేయగలిగానారు. రాజ్యపాలకులుగా మారినను వారి ప్రధాన ధ్యేయం - వర్తకుల మాదిరిగా - ధన సంపాదనే వారి వైఖరిలో పెద్దగా మార్పు లేదు. వారి పరిపాలనా విధానం గూడా దానికి అనుగుణ&యంగానే కొనసాగింది. ఇంగ్లాండు ప్రజల ప్రయోజనాల దృష్ట్యా భారతదేశాన్ని పాలించడం వారి ప్రధాన లక్ష్యమైంది. పరిపాలనా సంస్థలు తగు విధంగా రూపొందింపబడినాయి. 19వ శతాబ్దం నాటి ఆంధ్రదేశాన్ని రెండు భాగాలుగా విభజింపబచ్చును. మద్రాసు ప్రెసిడెన్సీలో చేరి ఉన్న సర్కారు జిల్లాలు, దత్త మండలాలు అందులో ఒక భాగం. రెండోది బ్రిటీషు వారి నీడలో జీవిస్తున్న ఆసఫ్‌జాహీల అధీనంలోని తెలంగాణాంధ్రం. ఈ శతాబ్దపు ఆంధ్రదేశంలోని ఆంగ్ల పాలనను మూడు ఘట్టాలుగా విభజించి పరిశీలించాలి. అవిః (1) 1801 నుండి 1857 వరకు కొనసాగిన ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ పాలన (2) 1858 నుండి శతాబ్దాంతము వరకు అంటే 1900 సం॥ వరకు నెలకొని ఉన్న ఆంగ్ల సార్వభౌమ పాలన (3) ఆసఫ్ జామీల పాలన 1801 నుండి 1900 సం॥ వరకు

## 9.2 కంపెనీ పాలనలో ఆంధ్రదేశం (1801-1857) :

భారతదేశంలోని ఆంగ్ల పాలకుల ప్రధాన లక్ష్యం ధనార్జన. అందువలన వారి పరిపాలనా విధానం గూడా దానికనుగుణంగా రూపొందిపబడింది. శాంతి భద్రతలు నెలకొల్పి ఆదాయ మార్గాలను పెంచి వీలైనంత అధిక మొత్తాన్ని వసూలు చేయటానికి వారు ప్రయత్నించారు. అట్టి ధోరణుల వలన వారు స్థానిక ప్రజల యోగక్షేమాలను నిర్లక్ష్యం చేశారు.

## 9.2.1 పరిపాలన :-

పాలనా సౌలభ్యం కోసం తీరప్రాంతం, రాయలసీమ ప్రాంతం 8 జిల్లాలుగా విభజింపబడినాయి. అవి: (1) గంజాం 92) విశాఖపట్నం (3) గోదావరి (రాజమండ్రి) (4) కృష్ణా (మచిలీపట్నం) (5) నెల్లూరు (6) బళ్లారి (7) కడప (8) కర్నూలు. గంజాం జిల్లాలో నేటి ఒరిస్సా రాష్ట్రంలోని గంజాం జిల్లా ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా చేరి ఉండేవి. భౌగోళికంగా దీనిని మైదాన ప్రాంతం కొండ ప్రాంతం అను రెండు భాగాలుగా విభజింపవచ్చును. కొండ ప్రాంతాన్ని ఏజన్సీ (మన్యం) అని పిలిచేవారు. విశాఖపట్నం, గోదావరి జిల్లాలలో గూడా ఏజన్సీ ప్రాంతాలు ఉన్నాయి. 1802లో కాకినాడ రాజమండ్రి ప్రాంతాలు ఏకం చేయబడి రాజమండ్రి జిల్లాగా వ్యవహరింపబడినాయి. సార్వభౌమ పాలనా కాలంలో రాజమండ్రి, మచిలీపట్నం జిల్లాలు గోదావరి, కృష్ణా జిల్లాలుగా రూపొందినాయి. 1874లో మధ్య పరగణాలలో చేరి ఉన్న భద్రాచలం తాలూకాను గోదావరి జిల్లాకు కలిపినారు. 1800 సం॥లో రాయలసీమ ప్రాంతం అనంతపురం కేంద్రంగా ఒకే జిల్లాగా ఉండేది. ఆ జిల్లాకు థామస్ మన్రో ప్రధాన కలెక్టరుగా నియమింపబడినాడు. ఆయనకు హర్పనహల్లి, ఆదోని, కడప, కంభంలలో నలుగురు సబ్ కలెక్టర్లు సహాయకులుగా ఉండేవారు. 1808లో అనంతపురం జిల్లా, బళ్లారి, కడప జిల్లాలుగా విభజితమైంది. తరువరి కర్నూలు (1858) అనంతపురం (1882) చిత్తూరు (1911) జిల్లాలు ఏర్పడినాయి.

### 9.2.1.1 కలెక్టరు :-

కలెక్టరు జిల్లా పాలనా యంత్రాంగానికి ముఖ్య అధికారి. పన్నులు వసూలు చేయుట, శాంతి భద్రతలను పరిరక్షించుట అతని ప్రధాన విధి. కంపెనీ పాలనలో ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ మార్గం భూమిశిస్తు. అందువలన భూమి శిస్తు వసూలు చేసే కలెక్టరుకు శాంతి భద్రతలు నెలకొల్పే మేజిస్ట్రేటు, పోలీసు అధికారాలు కూడా ఇవ్వబడినాయి. ఈ అశాకారాలు ఉంటే గాని భూమి శిస్తు మొదలగు పన్నులు వసూలు చేయుట సాధ్యము కాదని కంపెనీ అధికారులు భావించారు. గవర్నర్ జనరల్ లార్డ్ కారన్‌వాలీస్ పాలనా కాలంలో కలెక్టర్ అధికారం తగ్గించబడింది. రెండు అధికారాలు ఒకే వ్యక్తి చేతిలో ఉంటే అది నిరంకుశత్వానికి దారి తీస్తుందని అతడు కలెక్టర్లకు అప్పటి వరకు ఉన్న మేజిస్ట్రేటు, పోలీసు అధికారాలను తొలగించయి వాటిని జిల్లా జడ్జి పరం చేశాడు. కాని అనంతర కాలంలో మద్రాసు ప్రెసిడెన్సీలో ప్రవేశ పెట్టబడిన రైతువారీ విధానం వలన 1816లో కలెలక్టర్లకు ఈ అధికారాలు పునరుద్ధరింపబడినాయి. సివిల్ న్యాయపాలన, క్రిమినల్‌న్యాయవ్యవహారాలకు సంబంధించిన కొన్ని అధికారాలను జిల్లా జడ్జికి సంక్రమింప జేసినారు. అప్పటి నుండి జిల్లా కలెక్టరు జిల్లా పాలనలో కీలక వ్యక్తిగా చెలామణి అయినాడు.నాడు ఉన్నతోద్యోగాలలో నియమింపబడు వారందరు ఆంగ్లేయులే. కావున కలెక్టర్లు అందరూ ఆంగ్లేయులే. కాని వారికి (థామస్ మన్రో సి.ఊ. బ్రౌన్ మినహా) తెలుగు రాదు. అందువలన వారు తమ విధి నిర్వహణలో అసమర్థులు, అవినీతిపరులు అగు 'దుబాసీలు' అను ఉద్యోగులపై ఆధారపడేవారు.

### 9.2.1.2 స్పెషల్ కమీషనర్లు :-

శాంతి భద్రతల సమశ్య తలెత్తినపుడు ఆయా ప్రాంతాలలో ప్రశాంతతను నెలకొల్పుటకు స్పెషల్ కమీషనర్లు నియమింపబడేవారు. వారికి కలెలక్టర్ల కంటె అదనపు అధికారాలు ఉండేవి.ఉత్తర సర్కారులలోని కొండ ప్రాంతాలలో (ఏజెన్సీ లేక మన్య ప్రాంతాలు) ఏర్పడిన ఆసాధారణ పరిస్థితులను అదుపులోఉంచుటకు జార్జ్ రస్సెల్ స్పెషల్ కమీషనరుగా నియమింపబడినాడు. అటు పిమ్మట కూడా ఏజన్సీ ప్రాంతాలలో నియమింపబడిన కలెక్టర్లకు విశేష అధికారాలు ఉండేవి.

### 9.2.2 న్యాయ పాలన :-

న్యాయ నిర్వహణ విషయంలో బ్రిటీషు వారు తొలుత భారతీయ సాంప్రదాయాలను అనుసరించినా 1818 నాటికి బ్రిటీష్ సాంప్రదాయాలు ప్రవేశపెట్టబడినాయి. న్యాపాలనకు ప్రతి జిల్లాలో ఒక జడ్జిని నియమింపబడినాడు. ఇతని తీర్పులపై అప్పీలు చేసుకోవడానికి రాష్ట్ర స్థాయిలో (ప్రావిన్షియల్) న్యాయస్థానాలుండేవి. అవిః సివిల్ వ్యవహారాలు పరిష్కరించే 'సదర్ దివానీ అదాలత్' క్రిమినల్ వ్యవహారాలను పరిష్కరించే 'సదర్ ఫౌజుదారీ అదాలత్' అనునవి, స్వల్ప వివాదాలను పరిష్కరించటానికి జిల్లా జడ్జికి దిగువ స్థాయిలో 'సదర్ అమీన్ కోర్టులు' 'జిల్లా మున్సిఫ్ కోర్టులు' గ్రామాధికారుల కోర్టులు నెలకొల్పబడినాయి. 1834 తరువాత ప్రావిన్షియల్ కోర్టులు రద్దయినాయి. వాటి స్థానంలో మద్రాసులో ఒక హైకోర్టు స్థాపింపబడింది. ఆంధ్రదేశమునకు అంతటికీ ఇది అప్పీలు కోర్టుగా వ్యవహరించింది. ఇదే సమయాన జిల్లా కోర్టుల అధికారం కొంత పెరిగింది.

న్యాయ నిర్వహణలో కొన్ని లోపాలు ఉన్నాయి. న్యాయశాస్త్రంలో ప్రావీణ్యత లేని వారు కూడా న్యాయాధికారులుగా నియమింపబడేవారు. రెవిన్యూ శాఖలో పనికిరాని వారందరికి న్యాయశాఖ పునరావాస కేంద్రంగా మారింది. అచట అవినీతి, లంచగొండితనం రాజ్యమేలాయి. కాని 1840, 1861 సంవత్సరాలలో జరిగిన సంస్కరణల వలన న్యాయపాలనా వ్యవస్థ సమర్థవంతంగాను, పటిష్టంగాను రూపొందింపబడింది.

### 9.2.3 సైనిక నిర్వహణ :-

మౌలికంగా వ్యాపార్థాం భారతదేశంలో ప్రవేశించిన ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ వారికి రాజ్య సంపాదన తరువాత సైనికావశ్యకత పెరిగింది. మొత్తం సైనికులను ఇంగ్లాండు నుండి గాని, ఇతర ఐరోపా దేశాలనుండి గాని ఇక్కడకు రప్పించడం వ్యయ ప్రయాసలతో కూడినది. అందువలన వారు తక్కువ వేతనంపై అభించు స్థానికులను సిపాయిలుగా సైన్యంలో చేర్చుకొని ఆధునిక పద్ధతులలో వారికి సైనిక శిక్షణ ఇప్పించింది. ఈ శిక్షణా పద్ధతుల వలన కంపెనీ సైన్యంలోని స్వదేశీ సిపాయిలు స్వతేశీ ప్రభువుల సైన్యంలోని స్థానిక సైనికుల కంటె యుద్ధం విద్యలో నైపుణ్యం సంపాదించారు. అదియునుగాక కంపెనీ వారు సిపాయిలకు సకాలంలో జీతభత్యాలు చెల్లించుట వలన వారు సంతృపి&త చెందుటయేగాక బ్రిటీషు వారి యెడల కృతజ్ఞతా భావంతో సంచరించేవారు. తుపాకులు, ఫిరంగుల వంటి ఆదునిక యుద్ధ పరికారాలను సమకూర్చుకొని కంపెనీ వారు స్వదేశీ రాజుల సైన్యం కంటె తమ సైన్యాన్ని శక్తి వంతమైనదిగా, సమర్థవంతమైనదిగా తయారు చుసుకున్నారు.

లార్డ్ వెల్లస్లీ విజయవంతంగా ప్రవేశ పెట్టిన సైన్య సహకార పద్ధతి (Subsidiary Alliance System) వలన పైసా ఖర్చు లేకుండా ఆంగ్లేయులకు ఎక్కువ సైన్యం మీద ఆధిపత్యం చెలాయించే అవకాశం లభించింది. దీనిలో గల విశేషమేమిటంటే ఎవరి సొమ్ముతో పోషింపబడుతుందో ఆ సైన్యమే అవసరమైతే బ్రిటీషు వారికి అనుకూలంగా వ్యవహరిస్తూ ఆ స్వదేశీ ప్రభువునే అణచి వేస్తుంది.

### 9.2.4 భూమిశిస్తు విధానం :-

ఆంధ్రుల ప్రధాన వృత్తి వ్యవసాయం. అందువలన కంపెనీ వారు భూమిశిస్తు ద్వారా సాధ్యమైనంత అధిక ఆదాయాన్ని రాబట్టుకొనుటకు యత్నించారు. ఆ కార్య సాదనలో వారు అనేక ప్రయోగాలు చేసి శిస్తు వసూలుకు వివిధ పద్ధతులను అనుసరించారు. అవి వ్యవసాయ రంగాన్ని అస్తవ్యసత&ం చేశాయి. వారికి స్థానిక పరిస్థితులు సరిగా తెలియకపోవుట వలన, రైతుల యెడల

నిర్లక్ష్యంగా వ్యవహరించుట వలన రైతులు, అనేక ఇబ్బందులకు గురియైనారు. భూమి శిస్తు వసూలు విషయంలో కంపెనీ వారు మూడు పద్ధతులుద అనుసరించినారు. అవిః (1) జమిందారీ విధానం (2) రైతువారీ విధానం (3) గ్రామ వారీ విధానం. సర్కారు జిల్లాలలో జమిందారీ విధానం, రాయలసీమ ప్రాంతంలో రైతువారీ విధానం, రెండు ప్రాంతాలలో అక్కడక్కడా గ్రామవారీ పద్ధతి అమలులో ఉండేది.

## 9.2.4.1జమిందారీ విధానం :-

ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ కాలంలో గవర్నర్ జనరల్ లార్డ్ కారన్ వాలీస్ 1793లో బెంగాల్ రాష్ట్రంలో శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతిని ప్రవేశ పెట్టడంతో జమిందారీ వర్గం ఏర్పడింది. ఈ విధానం 1802లో సర్కారు జిల్లాలలో ప్రవేశ పెట్టబడింది. ఈ విధానంలోజమిందారు కంపెనీ ప్రభుత్వానికి చెల్లించు సొమ్ము స్థిరంగా ఉంటుంది. ఆ సొమ్మును "పేష్కస్" అంటారు. జమిందారులు ఆ మొత్తాన్ని సక్రమంగా కంపెనీకి చెల్లించునంత కాలం అతని ఉనికికి ఎలాంటి ప్రమాదము ఉండదు. ఇందులోప్రభుత్వానికి రైతులకు మధ్య ప్రత్యక్ష సంబంధాలు ఉండవు. వారి మధ్య జమిందారులు అనే దళారీ వర్గం ఉంటుంది. ప్రభుత్వము నుండి భూములు పొందిన జమిందారులు తమ స్వాధీనం లోని భూములనురైతులకు కేటాయించి వారు చెల్లించవలసిన భూమి శిస్తును నిర్ణయిస్తారు. రైతుల నుండి తాము వసూలు చేయు శిస్తుకు ఎలాంటి పరిమితి లేకపోవుట వలన జమిందారులు తమ అవసరాలను బట్టి భూమి శిస్తును మారుస్తూ ఉండేవారు. జమిందారులు రైతుల నుండి భూమిశిస్తు వసూలు చేసి ప్రభుత్వానికి చెల్లింపవలసిన 'పేష్కస్'ను చెలిల&ంచి మిగిలిన దానిని తమ శ్రమకు ప్రతిఫలంగా అనుభవించేవారు. జమిందారులు తమ జమిందారీలలో సంపూర్ణమైన హక్కులు అధికారాలు కలిగి రైతుల నుండి యదేచ్ఛగా భూమిశిస్తు వసూలు చేసేవారు. ఈ విధానంలో ఎక్కువగా లాభపడిన వారు జమిందారులే. ఇందులోరైతులు జమిందారుల దయాదాక్షిణ్యాల మీద బ్రతికేవారు. వారికి రక్షణ కరువై, ఆర్థిక దుస్థితికి గురియైనారు. అయినను కొందరు జమిందారుల పరిస్థితి గూడా సంతృప్తికరంగా లేదు. వారు కంపెనీకి చెల్లింపవలసిన పేష్కస్‌ను సరిగా చెలిల&ంపలేక బకాయి పడసాగారు. బకాయి అను నెపంతో కంపెనీ వారు జమిందారుల భూములను జపు&త చేసేవారు. ఈ విధంగా రైతులే గాక జమిందారులు గూడా ఆర్థిక దుస్థితికి లోనైనారు. అందువలననే కొంత మంది జమిందారులు కంపెనీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. 1830లో విజయనగరం మహారాజా విజయరామరాజు, 1832లో అనకాపల్లి జమిందారైన జగన్నాథరాజు, పాలకొండ పోలవరం జమిందార్లు, 1834లో పర్లాకిమిడి జమిందారు నారాయణదేవ్ చేసిన తిరుగుబాటులను బ్రిటీషువారు అణచి వేశారు.

## 9.2.4.2 రైతువారీ విధానం :-

రైతువారీ విధానంలో రైతులకు ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబందాలు ఉంటాయి. ఇందులో రైతే భూమికి మజమాని. పొలము విస్తర్ణమును నిర్ణయించి భూసారమును బట్టి శిస్తు నిర్ణయించి ప్రభుత్వ ఉద్యోగులే రైతుల నుండి భూమిశిస్తు వసూలు చేస్తారు. థామస్ మన్రో రాయలసీమ ప్రాంతానికి ప్రధాన కలెక్టరుగా వ్యవహరిస్తూ 1802-5 సంవత్సరాల మధ్య అచటి పొలాల్ని సర్వే చేయించి భూమిశిస్తు నిర్ణయించాడు. ఈ పద్ధతి వలన రైతులకు పొలములపై ఎక్కువ అభిమానం ఉంటుందని దానివలన వ్యవసాయం క్రమేపి వృద్ధి చెందుతుందని మన్రో భావించినాడు. కాని అతడు నిర్ణయించిన శిస్తు రేట్లు రైతుల శక్తికి మించి ఉన్నాయి. "నేనింత వరకు చూసిన ప్రదేశాలన్నీ దిక్కుమాలిన స్థితిలోఉన్నాయి" అని వ్రాసిన మన్రో అచటి పంటలో 50 శాతం భూమిశిస్తుగా నిర్ణయించినాడు. ("There is nothing but desolation wherever I have been yet") వర్షం మీద ఆధారపడి ఉన్న రాయలసీమ ప్రాంతపు వ్యవసాయం జూదము వంటిది. పండుట ఎండుట దైవాధీనం. "ఉరి శిక్షకు గురియైన వానికి ఉరిత్రాడు ఎంతఅవసరమో రైతుకు ఋణము అంత ఆధారమని వ్రెంచి నానుడి. (Credit supports the farmers as the

hangman's rope supports the hanged) రాయలసీమ ప్రాంతపు రైతుల పరిస్థితి అలాంటిదే. తదుపరి బూమి శిస్తు భారము తగ్గించుటకు మన్రో చేసిన ప్రయత్నాలు కంపెనీ అధికారుల ప్రతికూలత వలన ఫలించలేదు. భూములు సర్వే చేయకుండా ఆంగ్ల ఉద్యోగులు హెచ్చు అంచనాలు వేసి భూమిశిస్తు నిర్ణయించుట, ఋణ బాధలు, సరియైన నీటిపారుదల వసతులు లేకపోవుట, నగదు రూపంలోశిస్తు చెలిల&ంపవలసి వచ్చుట, తరచుగా సంబవించు క్షామాలు, ప్రకృతి వైపరిత్యాలు సంభవించినపడు రాయితీలు లేకపోవుట, పేదరికము, రెవిన్యూఉద్యోగుల నిర్దాక్షిణ్యపు వసూల్లు, అంతులేని దుబాసీల దురాగతాలు మున్నగు ఇబ్బందులను ఈ విధానంలో గూడా రైతులు ఎదుర్కోవలసి వచ్చింది. అయినను భూమిశిస్తు విధానాలలో రైతుకు భూమి మీ యాజమీన్యపు హక్కును కల్పించు రైతువారీ విధానాలమే ఉత్తమమైనదిగా కన్పిస్తుంది.

### 9.2.4.3గ్రామవారీ విధానం :-

ఈ విధానంలో గూడా ప్రభుత్వానికే రైతుకు మధ్య ప్రత్యక్ష సంబంధాలు ఉండవు. గ్రామవారీ విధానంలో కంపెనీ వారు గ్రామమంతటిఇ ఒక మొత్తాన్ని భూమిశిస్తుగా నిర్ణయించి దాన్ని వసూలు చేయు అధికారం గ్రామాధికారులకు ఇస్తారు. గ్రామాధికారులు (రెడ్డి, కరణం, మునసబు) ఒక్కొక్క రైతు చెల్లింపవలసిన భూమిశిస్తును నిర్ణయిస్తారు. ఈ విధానంలో రైతులు గ్రామాధికారుల దయాదాక్షిణా&యల మీద ఆధారపడి ఉండేవారు. ఇందులో రైతుకు గ్రామాధికారులకు ఉన్న సంబంధాన్ని బట్టి భూమి శిస్తు మారుతూ ఉండేది. ఈ పద్ధతి 1804 నుండి 15 సంవత్సరాల పాటు రాయలసీమ, నెల్లూరుతో సహా సర్కారు జిల్లాలలోని అనేక ప్రాంతాలలో అమలులో ఉండేది. పేష్కస్‌లు బాకయి పడిన జమిందారులు భూములను కంపెనీ వారు స్వీధీనం చేసుకొని గ్రామవారీ పద్ధతిని ప్రవేశపెట్టినారు. ఈ పద్ధతి రైతులకు ముఖ్యంగా సన్నకారు రైతులకు నష్టదాయకమని ఋజువు కావటం వలన దీని స్థానంలో రైతువారీ విధానం ప్రవేశ పెట్టబడింది.

### 9.2.5 క్షామాలు :-

అనావృష్టి వంటి ప్రకృతి వైపరిత్యాలు, నీటి పారుదల సౌకర్యాలు రవాణా సౌకర్యాలు సరిగా లేకపోవుట, మితిమీరిన పన్నుల భారం, యుద్ధాలు, అకాచక పరిస్థితులు, బ్రిటీషు వారి యాంత్రిక ఉత్పాదకముల వలన గ్రామీణ పరిశ్రమలు క్షీణించి అధిక సంఖ్యాకులు వ్యవసాయం మీద ఆధారపడవలసి వచ్చుట, ఆంగ్లేయులు ప్రజా సంక్షేమము యెడల తగు శ్రద్ధ వహింపకపోవుట, ప్రజావరసాల దృష్ట్యా స్వదేశీ ప్రభువులు త్రవ్వించిన బావులు, చెరువులు మరమ్మతులు లేక నిరుపయోగమగుట, క్రొత్త వాటిని ఏర్పరచుటలో కంపెనీ ప్రభుత్వం శ్రద్ధాసక్తులు చూపకపోవుట మున్నగు కారణాల వలన తరచుగా 19వ శతాబ్దం నాటి కంపెనీ పాలనా కాలంలో కరవు కాటకాలేర&పడి ప్రజలు నానా ఇబ్బందులకు అపార నష్టినికి గురియైనారు.

1805-7 సంవత్సరాలలో అనావృష్టి ఫలితంగా ధాన్యపు కొరత ఏర&పడింది. మద్రాసులో అన్నదాన సత్రం ఏర్పాటు చేయబడగా సమీప ప్రాంతాల నుండి ప్రజలుతండోపతంగాలుగా అచటకు చేరుకున్నారు. క్షామ పీడితులకు, పని కల్పించుటకు ప్రజాహిత కార్యక్రమాలు ఆరంభింప బడ్డాయి. పశుగ్రాస కొరత వలన పశువులు ఎక్కువగా మరణించుటచే లోతట్టు ప్రాంతాలకు ధాన్యం సరఫరా చేయటం కష్టమయింది. 1811లో నెల్లూరు ప్రాంతంలో దారుణమైన కరవు సంభవించింది. 1823-24 సంవత్సరంలో మచిలీప్టనం ప్రాంతంలో క్షామ పరిస్థితి ఏర్పడింది. ఆ పరిస్థితిని అధిగమించుటకు అధికారులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అనేకులు అసువులు బాశారు. ధాన్యపు దోపిడీలను ఆపుటకు సైన్య సహాయము అవసరమయింది. 1832 నాటి తుఫాను వలన సంటలకు అపార నష్టం కలిగి రాజమండ్రి ప్రాంతంలో కరవు సరిస్థితి ఏర&పడింది. అనేక మంది తమ పిల్లా పాపలతో మద్రాసు చేరినారు. కొందరు తమ పిల్లలను అమ్ముకొని కడుపు నింపుకొన్నారు. రహదారులు స్మశానాలయ్యాయి. సైనికుల సాయం

లేకుండా ధాన్యం రవాణా చేయటం అసాధ్యమయింది. అన్నిటి కంటే ఘోరమైనది. 1833 నాటి గుంటూరు క్షామం. 38,000 చ॥మైళ్ళ విస్తర్ణంలో 50 లక్షల మంది కరవు కోరల్లో చిక్కుకొని విలవిల్లాడారు. ఇచటి పశువుల నష్టం అపారం. రైతులు చాల మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. మరణాలు ఎక్కువై అంటువ్యాధులు ప్రబలినాయి. దైర్జన్యాలు, దోపిడీలు ఎక్కువయ్యాయి. ఈ కరవు కాలాన సుమారు రెండు లక్షల మంది మరణించినట్లు అంచనా వేయబడింది. ఇదే సమయాన మచిలీపట్నం నెల్లూరు ప్రాంతాలలో కూడా కరవు పరిస్థితి ఏర్పడింది. 1839లో ఆంధ్రప్రాంతమంతా కరవు కోరల్లో చిక్కుకున్నది.

దత్త మండలాలలో 1803లో వర్షా భావము వలన క్షామము సంభవించింది. అధిక సంఖ్యలో పశువులు మరణించాయి. చెదురు మదురుగా తప్ప ప్రజాహిత కార్యాలు చేపట్టబడలేదు. రూపాయికి 25 శేర్ల నుండి 30 శేర్ల వరకు లభించే బియ్యం 8 లేక 9 శేర్లు మాత్రమే లభించేవని మన్రో తెల్పినాడు. క్షామ కాలాన 1805, 1806, 1807 సంవత్సరాలలో 25,334 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తుంది. 1854లో బళ్లారి ప్రాంతంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితి ఏర&పడి పశునష్టం, జననష్టం సంభవించింది. జనాభా పలచనయింది.

క్షామ నివారణకు కంపెనీ ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికపై నిర్ధిష్ట నివారణ చర్యలు గైకొనలేదు. ఆర్థర్ కాటన్ కృషి వలన కంపెనీ పాలనా కాలంలో 1852లో గోదావరి నదిమీద ధవళేశ్వరం వద్ద, 1855లో విజయవాడ వద్ద కృష్ణా నది మీద ఆనకట్టలు నిర్మించబడినాయి. కాని ఈ నిర్మాణ ఫలితాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందే నాటికి కంపెనీ పాలన తొలగి పోయింది. అదియునుగాక ఆంధ్రదేశంలోని ఇతర ప్రాంతాలలో నీటి పారుదల సౌకర్యాలు కల్పించటంలో కంపెనీ పాలకులు శ్రద్ధ వహించలేదు.

## 9.2.6 చేతి పరిశ్రములు :-

1853 నుండి 1883 వరకు మూడు దశాబ్దాల పాటు సాలార్‌జంగ్ ముగ్గురు నిజాంల వద్ద ప్రధాన మంత్రిత్వం నెరపి ఆసఫ్‌జాహీల ప్రాబల్యాన్ని అత్యున్నత దశకు తీసుకొని పోయినాడు. బహమనీ సుల్తానులు చరిత్రలో మహమ్మద్ గవాన్ నిర్వహించినటువంటి పాత్రను ఆసఫ్ జాహీల పాలనలో సాలార్‌జంగ్ నిర్వహించాడు. ప్రారంభం నుండి హైదరాబాద్‌నందలి ఆంగ్లేయులతో అత&యంత సన్నిహిత సంబంధాలు కలిగి యుండి వారి సహాయ సహకారాలతో నైజాంల వద్ద తన స్థానాన్ని పటిష్ట పరచుకొన్నాడు. అందువల్ల సాలార్‌జంగ్ వ్యక్తిత్వంపై పలువురు పండితులు భిన్నంగా ఆలోచించిరి. విలియం డిగ్బీ మాటలలో 'సాలార్ జంగ్ నిజాం రాజ్య వ్యవస్థను పునరుజ్జీవింప జేసినాడు.' 'రష్యాలోని పీటర్ ది గ్రేట్ వలె సాలార్ జంగ్ ప్రాజ్ఞ నిరంకుశుడు' అని వహీబ్ ఖాన్ పేర్కొన్నాడు.

దత్త మండలాలలో 1803లో వర్షా భావము వలన క్షామము సంభవించింది. అధిక సంఖ్యలో పశువులు మరణించాయి. చెదురు మదురుగా తప్ప ప్రజాహిత కార్యాలు చేపట్టబడలేదు. రూపాయికి 25 శేర్ల నుండి 30 శేర్ల వరకు లభించే బియ్యం 8 లేక 9 శేర్లు మాత్రమే అభించేవని మన్రో తెల్పినాడు. క్షామ కాలాన 1805, 1806, 1807 సంవత్సరాలలో 25, 334 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తుంది. 1854లో బళ్లారి ప్రాంతంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితి ఏర&పడి పశునష్టం, జననష్టం సంభవించింది. జనాభా పలచనయింది.

క్షామ నివారరణకు కంపెనీ ప్రభుత్వం శావ్వత ప్రాతిపదికపై నిర్ధిష్ట నివారణ చర్యలు గైకొనలేదు. ఆర్థర్ కాటన్ కృషి వలన కంపెనీ పాలనాకాలంలో 1852లో గోదావరి నది మీద ధవళేశ్వరం వద్ద, 1855లో విజయవాడ వద్ద కృష్ణా నది మీద ఆనకట్టలు నిర్మించబడినాయి. కాని ఈ నిర్మాణ ఫలితాలు పూర్తి స్థాయిలో ప్రజలకు అందే నాటికి కంపెనీ పాలన తొలగి

పోయింది. అదియును గాక ఆంధ్రదేశంలోని ఇతర ప్రాంతాలలో నీఇ పారుదల సౌకర్యాలు కల్పించటంలో కంపెనీ పాలకులు శ్రద్ధ వహించలేదు.

## 9.2.6 చేతి పరిశ్రమలు :-

పారిశ్రామిక విప్లవ ఫలితంగా ఆంధ్రదేశ చేనేత పరిశ్రమ బాగా నష్టపోయింది. ఒకప్పుడు విదేశీ మార్కెట్లలో వినియోగదారుల దృష్టిని ఆకర్షించి పేరు ప్రఖ్యాతులు పొందిన బర్హంపూరి సిల్కు, శ్రీకాకుళం మజ్లిన్‌లు, ఏలూరు తివాచీలు, తెనాలి మచిలీపట్నాల కలంకారీ వస్త్రాలు, నెల్లూరు రుమాళ్ళు మున్నగునవి ఇంగ్లాండు నుండి దిగుమతియై చౌకగా లభించు నాణ్యమైన యాంత్రిక వస్త్రముల పోటీకి తట్టుకోలేక క్షీణించి పోయాయి. దీనికి తోడు కంపెనీ వారు "మోతుర్ఫా" (Moturpha) అను వృత్తి పన్నును విధించుట వలన వృత్తి పన్నుల వారనేకులు వంశపారంపర్యంగా వచ్చు చేతి పనులను వదలి వ్యవసాయకూలీలుగా మారినారు. ప్రతి పది మైళ్లకు ఒక చెక్‌పోస్టు ఏర్పాటు చేయటం వలన దేశీయ వాణిజ్యం పూర్తిగా దెబ్బ తిన్నది. దేశీయ నౌకా నిర్మాణ పరిశ్రమ నిరాదరణకు గురియగుట వలన గంజాం, విశాఖపట్నం, మచిలీపట్నం, కోరంగి, మోటుపల్లి రేవులు తమ పూర్వపు ప్రాభవాన్ని కోల్పోయినాయి. ఆంధ్రదేశ అపార ఖనిజ సంపద - నెల్లూరు అభ్రకం, విజయనగరం మారంగనీసు - ఇంగ్లాండుకు తరలింపబడింది. ఇటువంటి పరిస్థితులలో ఆర్థిక దుస్థితికి గురియైన వృత్తి పనివారు అనేకులు జీవనోపాధిని వెతుక్కుంటూ బర్మా, మలయా, శ్రీలంక, మారిషస్ మున్నగు విదేశాలకు వలస వెళ్లారు. రాయలసీమ ప్రాంతంలో దొంగతనాలు, దోపిడీలు ఎక్కువైనాయి. అచట శాంతి నెలకొల్పుటకు కంపెనీ వారికి చాలా కాలం పట్టింది.

## 9.2.7 రవాణా సౌకర్యాలు :-

కంపెనీ పాలనాంతము వరకు రవాణా సౌకర్యాల విషయంలో ఆంగ్లేయులు శ్రద్ధాసక్తులు కనపర్చలేదు. భారతదేశంలో మొట్టమొదటి రైలు మార్గం 1853లో నిర్మింపబడినప్పటికిని ఆంధ్రదేశంలో 1862 వరకు రైలు మార్గం చేపట్టబడలేదు. జల మార్గాలను వృద్ధి చేయుటకు ఆర్థర్ కాటన్ చేసిన ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు. సర్కారు జిల్లాలోని డొంక మార్గాలు ఎడ్ల బండ్లు గూడా సరిగా పోలేని దుస్థితిలో ఉన్నాయి. రాయలసీమ ప్రాంతంలో బళ్లారి - మద్రాసు రహదారి మినహా చెప్పుకోదగ్గ మరే ఇతర రహదారి మార్గం లేదు. 1847 నాటికి ఆంధ్రదేశంతో కూడి ఉన్న మద్రాసు ప్రెసిడెన్సీలో నిర్మింపబడిన రహదారుల నిడివి 3110 మైళ్లు మాత్రమే!

## 9.2.8 విద్యాభివృద్ధి :-

కంపెనీ అధికారులు భారతదేశంలో ఆంధ్రదేశంలో - విద్యా వికాసానికి తగిన చర్యలు గైకొనలేదు. భారతదేశంలో విద్యా వ్యాప్తికి సాలీనా లక్ష రూపాయలకు తక్కువ కాకుండా ఖర్చు చేయాలని 1813 కంపెనీ చట్టంలో సూచింపబడింది. ప్రభుత్వ ఆదాయంలో కొంత మొత్తాన్ని విద్యకు కేటాయించడం అప్పటి నుండే ఆరంభమయింది. కాని ఆంధ్రప్రాంతంలోవిద్యాభివృద్ధికి కంపెనీ వారు ఎటువంటి ఆసక్తిని కనపర్చలేదు. పైగా ఆంగ్ల విద్యాభివృద్ధికే ప్రభుత్వనిధులు కేటాయింపబడునని గవర్నర్ జనరల్ లార్డ్ బెంటింక్ చేసిన ప్రకటన ప్రాంతీయ విద్యాభివృద్ధికి గొడ్డలి పెట్టయింది. థామస్ మన్రో మద్రాసు గవర్నర్‌గా ఉన్నపుడు విద్యా విషయకంగా ఒక పథకం రూపొందించినాడు. దాని ప్రకారం మద్రాసు ప్రెసిడెన్సీలో 40 కలెక్టరేట్ పాఠశాలలు, 300 తహసిల్‌దారీ పాఠశాలలు నెలకొల్పబడాలి. కాని ఆ పథకం కర్యారూపం దరించలేదు.

మద్రాసులో 1841లో 'సెంట్రల్ కొలిజీయేట్ ఇన్‌స్టిట్యూషన్' అనే కళాశాల తప్ప మద్రాసు ప్రెసిడెన్సీలో మరే విద్యా సంస్థ లేదు. ప్రజల నుండి లభించిన విరాళాల ద్వారా, విద్యార్థుల నుండి వసూలు చేయబడిన ఫీజుల ద్వారా ఈ కళాశాల నిర్వహింపబడేది. సగటున ఈ కళాశాల విద్యార్థుల సంఖ్య సంవత్సరానికి 160 మంది. ప్రైవేటు రంగంలో రాజమండ్రిలో ఒక పాఠశాల, నరసాపూర్‌లో ఒక పాఠశాల నెలకొల్పబడినాయి. ఇవి కాక క్రైస్తవ మిషనరీలు కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలో మరికొన్ని పాఠశాలలు నెలకొల్పినారు. దేశీయులను క్రైస్తవులుగా మార్చు ప్రధాన ఉద్దేశంతో క్రైస్తవ మిషనరీలు స్థాపించిన ఈ పాఠశాలలు క్రైస్తవ మత వ్యాప్తికి, ఆంగ్ల విద్యా వికాసానికి దోహదం చేశాయి. కాని అవి ఆంధ్రుల విజ్ఞాన వికాసానికి దోహదపడునట్టివి కావు.

ఆంగ్లంలో విద్యా బోధన జరగాలని మెకాలే ప్రభువు ప్రతిపాదించుట వలన 1832లో ఆంగ్లాన్ని న్యాయస్థాన భాషగా చేయటం వలన 1844 నాటికి ప్రభుత్వంలోని ఉన్నతోద్యోగాలలో భారతీయులకు ప్రవేశం కల్పింబడుట వలన ఆంగ్ల విద్యకు మంచి ప్రోత్సాహం లభించింది. దేశీయ విద్యలకు ప్రభుత్వ ఆదరణ కరువై క్షీణించ సాగాయి.

ఈ విధంగా కంపెనీ పాలనలో ఆంధ్రదేశం అన్ని రంగాలలో అధోతి పాలయింది. అటువంటి పరిస్థితులతో తమ ఇబ్బందులను, సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చుటకు 1852లో 'మద్రాసు నేటివ్ అసోసియేషన్' అను సభ ఏర్పడింది. ఈ సభ 1859, 1861 సంవత్సరాలలో రెండు విజ్ఞాపన పత్రాలను ప్రభుత్వానికి సమర్పించి ప్రజా సమస్యలను ప్రభుత్వదృష్టికి తీసుకొని వచ్చింది.

## 9.3 సర్వాభౌముని పాలనలో ఆంధ్రదేశం (1858-1900) :-

### 9.3.1. విక్టోరియా రాణి ప్రకటన :-

1857 తిరుగుబాటు వలన ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ పాలన రద్దయి 1858లో ఆంగ్ల సార్వభౌమ పాలన ఆరంభమయింది. నాటి బ్రిటీష్ రాణి విక్టోరియా 1858 నవంబరు 1వ తేదీన తన ప్రకటనను వెలువరించింది. దాని ప్రకారం విక్టోరియా మహారాణి భారతదేశ చక్రవర్తిగా ప్రకటింపబడింది. ఆ ప్రకటనలోని ప్రధానాంశము లేవనః

ఎ) భారతీయులను అన్ని రంగాలలో తెల్లవారితో సమానంగా - కుల మత భుదాలతో నిమిత్తం లేకుండా ఆదరించడం.

బి) కుల, మత, జాతి విచక్షణతో నిమిత&ం లేకుండా విద్య, నేర్పు, నిజాయితీ గల భారతీయులకు తెల్లవారితో సమానంగా అన్ని ఉన్నతోద్యోగాలలో ప్రవేశం కలి&పంచడం

సి) ప్రజల మత విషయాల్లో జోక్యం కలిగించుకోకుండా ఉండటం

డి) ప్రజల ఆర్థికాభ్యుదయానికి, సంక్షేమానికి అన్నివిధాలా పాటుపడటం.

"భారతీయుల అభ్యుదయమే మా బలం. వారి తృప్తే మా భద్రత. వారి కృతజ్ఞతే మా పారితోషికం" అనే వాక్యాలతో విక్టోరియా మహారాణి ప్రకటన ముగుస్తుంది. ఈ వాగ్దానాలను గాంచి సార్వభౌమ పానలో ప్రజల స్థితిగతులు మెరుగు పడగలవని భారతీయులు ఆశించినారు. కాని ఇందులో చేయబడిన వాగ్దానాలన్నీ వాగ్దానాలుగానే మిగిలి పోయాయి. అవి ఏవీ క్రియా రూపం ధరించలేదు. ప్రజల పరిస్థితి మరింత దుర్భరమైంది. ఎట్లనగాః

ఎ) భారతీయులు తెల్లవారితో సమానంగా చూడబడుటకు మారుగా వారు నల్ల వారని, హీనజాతి వారని, ప్రతిభ లేని వారని ఈసడింపబడినారు. రైళ్లలో తెల్ల వారికి ప్రత్యేక బోగీలు ఏర&ఆపటు చేయబడినాయి. న్యాయ విషయంలో వారికి ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయబడినాయి. వారు ఎలాంటి అనుమతి లేకుండా ఆయుధాలు ధరించి సంచరించవచ్చు. ఎంతటి అల్పుడైనా తెల్లవాడైతే ఆయుధాలు ధరించి సంచారం చేయవచ్చు. కాని భారతీయుడు ఎంత గొప్పవాడైనా నిరాయుధుడుగా ఉండవలసిందే.

బి) ఉన్నతోద్యోగాలలో ప్రవేశించే వాగ్దానమునకు సంతసించిన భారతీయులు చాల మంది ఆంగ్ల విద్యనభ్యసించి పట్టభద్రులైనారు. కాని పోటీ పరీక్షలు ( ) ఇంగ్లాండులో మాత్రమే జరుపుట వలనను, ప్రవేశ పరీక్షలకు హాజరగు వయో పరిమితి 18 సంవత్సరాలకు తగ్గించుట వలనను భారతీయులు ఉన్నతోద్యోగాలలో చేరు అవకాశాలు సన్నగిల్లినాయి.

సి) మత విషయక వాగ్దానము గూడా మాటలకే పరిమితమై పోయింది. బారతదేశంలో క్రైస్తవ మిషనరీలు ప్రాబల్యం పెరిగింది. ఆంగ్ల ప్రభుత్వం వారికి అనేక విధాలుగా సహాయం అందించినారు. ప్రభుత్వ గ్రాంట్ల సహాయంతో నడపబడే మిషనరీ పాఠశాలలో బైబిలు బోధన నిరాటంకంగా సాగింది. మద్రాసు నేటివ్ అసోసియేషన్ ఇలాంటి గ్రాంట్లకు అభ్యంతరం తెల్పింది. లండన్ మిషన్ తన కార్యకలాపాలను విశాఖపట్నంలో (1805) ప్రారంభించింది. క్రమంగా అవి కడపకు (1822) వ్యాపించాయి. చర్చి మిషనరీ సొసైటీ వారు నోబెల్ దొర ఆధ్వర్యాన మచిలీపట్నంలో బ్రాహ్మణులతో సహ అనేక మందిని (1841) క్రైస్తవులుగా మార్చినారు. కాద్‌లిక్కులు, అమెరికన్ మిషనరీలు గుంటూరులోను, అమెరికన్ బాప్టిస్టు మిషన్‌వారు ఒంగోలులోను (1866) అనేక మంది హిందువులను క్రైస్తవులుగా మార్చినారు.

డి) ప్రజల ఆర్థికాభ్యుదయానికి, సంక్షేమానికి పాటుపడే విషయంలో ఎలాంటి గణనీయమైన కృషి జరుగలేదు.

ఈ విధంగా వాగ్దానాలేవీ కార్యరూపం దాల్చలేదు. అందువలన 1858-1885 మధ్య గల 27 సంవత్సరాల కాలాన్ని 'చెల్లింపని వాగ్దానాల కాలం' అని చెప్పవచ్చు.

## 9.3.2 పరిపాలనా విధానం :-

కంపెనీ కాలంలో వలె బ్రిటీష్ సార్వభౌమ పాలనా కాలంలో గూడా కోస్తా ప్రాంతం, దత్త మండలాలు మద్రాసు గవర్నర్ పాలనలోను, తెలంగాణా ప్రాంతం హైదరాబాదు సంస్థానంలోను ఉండేవి. మద్రాసు గవర్నర్ బ్రిటీష్ ఇండియా గవర్నర్ జనరల్‌కు, హైదరాబాదు నవాబు బ్రిటీష్ సార్వభౌమాధికారానికి లోబడి పరిపాలించేవారు.

### 9.3.2.1. పాలనా యంత్రాంగం :-

సార్వభౌమ పాలనలో అధికార యంత్రాంగం విస్తరింపబడింది. ప్రభుత్వ పాలనా యంత్రాంగంలో క్రొత్త శాఖలు ఏర&పడినాయి. రెవిన్యూ శాఖతోపాటు పోలీసు శాఖ, ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, వ్యవసాయశాఖ, అటవీశాఖ, సహకారశాఖ మున్నగు క్రొత్త శాఖలు ఏర్పాటు చేయబడినాయి. అందువలన ప్రభుత్యోద్యోగాల కోసం విద్యావంతులైన భారతీయుల మధ్య ఏర&పడిన పోటీని అవకాశంగా తీసుకొని ఆంగ్లేయులు స్థానికుల మధ్య కులమత విద్వేషాలను రగుల్కొల్పి వాటిని తమ స్వప్రయోజనాలకు వాడుకున్నారు. భారతీయులకు ప్రధానంగా దిగువస్థాయికి చెందిన గుమస్తా ఉద్యోగాలు లభించేవి. బ్రిటీషు వారి విద్యా విధానం

ఇందుకు బాగా ఉపయోగపడింది. ఉన్నత పదవులన్నీ ఆంగ్లేయులే ఆక్రమించారు. అధికారం యంత్రాంగంలో కీలక పదవుల నిర్వహణకు అవసరమైన ఇండియన్ సివిల్ సర్వీస్ పోటీ పరీక్షల ( )లో భారతీయుల ప్రవేశం గగన కుసుమమైంది.

### 9.3.2.2. న్యాయపాలన :-

ఇతర శాఖల వలె న్యాయశాఖ కూడా 1858 తర్వాత కొన్ని మార్పులకు లోనయింది. దేశం మొత్తం మీద ఒకే విధమైన న్యాయ విధానం ప్రవేశపెట్టబడింది. సదర్ దివానీ అదాలత్, సదర్ నిజామత్ అదాలత్ కోర్టులు రద్దు చేయబడినాయి. మద్రాసులో హైకోర్టు నెలకొల్పబడింది. యావదాంధ్ర దేశానికి అది ఉన్నత అప్పీల్ కోర్టుగా వ్యవహరించింది. మున్సబ్‌కోర్టులు, జిల్లా కోర్టులు దీని అధికారం పరిధిలోకి తీసుకొని రాబడినాయి. ఈ న్యాయస్థానాల్లో చట్ట స్వామ్య సూత్రం (Rule of Law) ప్రవేశపెట్టబడింది. కాని వాస్తవానికి అది సార్వజనీనమైనట్లు కన్పించదు.

### 9.3.2.3 సైనిక నిర్వహణ :-

జనాభా దృష్ట్యా ఆర్థిక కారణాల వలన ఆంగ్ల ప్రభుత్వం భారతీయులను అధిక సంఖ్యలో తమ సైన్యంలో సిపాయిలుగా చేర్చుకుని పాశ్చాత్య పద్ధతులలో వారికి సైనిక శిక్షణ ఇచ్చారు. బ్రిటీషు సైన్యంలో భారతీయులే ఎక్కువగా ఉన్నప్పటికీ మొదటి ప్రపంచ యుద్ధకాలం వరకు వారి పదవి సుబేదార్ పదవిని మించలేదు. ఉన్నత పదవులలో ఆంగ్లేయులే నియమింపబడేవారు. 1857 తిరుగుబాటు తరువాత సైన్యంలో ఆంగ్లేయుల సంఖ్యపెంచబడింది. శతఘ్ని దళాన్ని పూర్తిగా బ్రిటీషు వారి ఆధిపత్యంలోనే ఉంచారు. సైనికదళాలలో ఒకే ప్రాంతానికి, మతానికి చెందిన వారు లేకుండా జాగ్రత్త వహించారు. ప్రధాన స్థావరాల్లో బ్రిటీషు వారి సైనిక బలాన్ని పెంచారు.

### 9.3.2.4 రెవిన్యూ విధానం :-

భూమిశిస్తు వసూలులో ఆంగ్లేయులు అనుసరించిన పద్ధతుల వల్ల రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. నాటి ఆంధ్రదేశపు సాగుభూమిలో మూడో వంతు జమిందారుల అధీనంలో ఉండేది. జమిందారుల భూములను సాగు చేయు రైతులు అష్టకష్టాలకు గురియైనారు. పంటలో సగభాగం వారు భూమిశిస్తుగా జమిందారులకు చెల్లించవలసి ఉండేది. వారి కాళ్ల విషయంలోగాని, వారి స్థితిగతులను మెరుగుపరిచే విషయంలోగాని, వారి రక్షణకు గాని ప్రబుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

రైతువారీ విధానం అమలులో ఉన్న చోట్ల గూడా రైతుల పరిస్థితి ఏమంత మెరుగ్గా లేడు. భూములు సర్వే చేయబడినను వారు ప్రభుత&ఆవనికి చెల్లించు పన్నుల భారం తగ్గింపబడలేదు. పంట దిగుబడితోను, ధరలతోను నిమిత్తం లేకుండా 30 సంవత్సరాలకు ఒకసారి శిస్తు పెంచుట ఆనవాయితీ అయింది. పన్నుల భారం అధికాంగా ఉండేది. పన్ను చెల్లించని రైతులను నానా విధాలుగా హింసించేవారు. పన్నులు చెల్లింపలేని రైతుల వ్యవసాయ పనిముట్లను జపు&త చేసేవారు. అందువలన రైతుల పరిస్థితి అత&యంత దయనీయంగా ఉండేది. జీవితంలో ఎక్కువ భాగం వారు ఋణగ్రస్తులుగా జీవింపవలసి వచ్చేది. సార్వభౌమ పాలనలో కంటె కంపెనీ పాలనలోనే రైతుల స్థితిగతులు మెరుగ్గా ఉన&ఆనయిన 1875లో "లోకరంజని" అను తెలుగు పత్రిక వ్రాసింది.

ఆంగ్లేయుల రైతులనే గాక ఏజన్సీ ప్రాంతపు గిరిజనులను గూడా తమ పన్నుపోటుతో బాధించారు. పుల్లరి, చిగురు పన్ను, మొదలు పన్ను మున్నగు పన్నులు గిరిజనులపై విధించడం జరిగింది. కట్టెలు కొట్టుకోడానికి, పశువులను మేపుకోవడానికి వారికి పూర్వము ఉన్న స్వేచ్ఛను బ్రిటీషు వారు హరించినారు. తత్ఫలితంగా వారిలో తీవ్ర అసంతృప్తి రగుల్కొని 1879-80 సం॥లో పులికంటి సాంబయ్య, చంద్రయ్య, తమ్మన్న దొరల నాయకత్వంలో గోదావరి జిల్లాలోని రంపగ్రామం వద్దను, అంబుల రెడ్డి నాయకత్వంలో అదే జిల్లాలోని రేకాపల్లి గ్రామంలోను తిరుగుబాట్లు చెలరేగినాయి. ఆంగ్లేయులు వాటిని అణచివేసినారు.

## 9.3.3 కరవు కాటకాలు :-

సార్వభౌమ పాలనా కాలంలో 1860లో పెన్నా నది మీద నిర్మింపబడిన ఆనకట్ట, 1872లో పూర్తి చేయబడిన కడప-కర్నేలు కాలువ త్రవ్వకం మినహా వ్యవసాయ భూములకు సాగునీరు అందించు జలవనరులు అభివృద్ధి చేయటానికి బ్రిటీషు వారు ఎట్టిప్రయత్నాలు చేయలేదు. అందువలన ఆంధ్రదేశం తరచుగా దుర్భిక్ష పరిస్థితులకు గురి అయింది. 19వ శతాబ్దపు ఉత్తరార్థము లోని సార్వభౌమ పాలనలో 11 క్షామాలు సంభవించాయి. వాటిలో 1865-66లో గంజాం కరవు, 77 లక్షల మంది ప్రాణాలు హరించిన 1877 నాటి డొక్కల కరవు ముఖ్యమైనవి. కడప, కర్నూలు జిల్లాలలో వేలాదిప్రజలు రోడ్ల ప్రక్కనే మరణించారు. ఈ కరవులలో ధాన్యపు దొంగతనాలు ఎక్కువైనాయి. అంతేగాక క్షామ పరిస్థితులు అవకాశంగా తీసుకొని కరవు సహాయ కేంద్రాలను నెలకొల్పిన క్రైస్తవ మిషనరీలు అనేక మందిని క్రైస్తవులుగా మార్చినారు. లక్షలాది మంది బర్మా, మలయా, శ్రీలంక, మారిషస్, ఫిజీవంటి దూర ప్రాంతాలకు వలస వెళ్లారు.

## 9.3.4 చేతి పరిశ్రమలు :-

పారిశ్రామిక విప్లవ ఫలితంగా ఆంధ్రదేశంలో చాల మంది వృత్తి పనివారు తమ ఉపాధిని కోల్పోయారు. బ్రిటీషు వారు వలస దేశాలలో తమ యంత్రోత్పత్తులను అమ్ముకొనుటకు అనేక రాయితీలు కల్పించినారు. కాని విదేశాల్లో తయారైన వస్తువుల దిగుమతి మీద ఆంక్షలను, అధిక సుంకాలను విధించి వర్తక వాణిజ్యాలలో తమ గుత్తాధిపత్యాన్ని నెలకొల్పుకున్నారు. బ్రిటన్‌లో తయారైన వస్తువులకు భారతదేశంలో అనేక పన్ను రాయితీలు కల్పించి వాటిని చౌకగా దేశం నలుమూలలా చేరవేయటం వల్ల దేశీయ పరిశ్రమలు దెబ్బతిన్నాయి. మిల్లు గుడ్డల దిగుమతి వల్ల అనేక వేల నేత కుటుంబాల వారు ఉపాధిని కోల్పోయారు. వీరికి ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు బ్రిటీషు వారు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కొందరు వృత్తి పనివారు వ్యవసాయ కూలీలుగా మారిపోగా మరికొందరు విదేశాలకు వలస వెళ్లారు.

## 9.3.5 రవాణా సౌకర్యాలు :-

ఆంగ్లేయులు తమ వాణిజ్య అవసరాలను, అధికార భద్రతను దృష్టిలో ఉంచుకొని రవాణా సౌకర్యాలను పెంపొందించినారు. రహదారుల కంటె రైలు మార్గాలకు వారు ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చారు. ఆంధ్రదేశంలో మొట్టమొదటి రైలు మార్గం 1862లో పుత్తూరు - రేణిగుంటల మధ్య నిర్మింపబడింది. 1871 నాటికి ఆంధ్రదేశ రైలు మార్గాలు నిడివి 308 మైళ్లకు పెరిగింది. అప&పటి నుండి 1900 సం॥ వరకు తొమ్మిది రైలు మార్గాలు ఏర్పాటు చేయబడినాయి. నెల్లూరు-కృష్ణా కెనాల్ జంక్షన్ (1898) రాజమండ్రి-వాల్తేరు (1893) బెజవాడ-కొవ్వూరు (1893) రైలుమార్గాలు వాటిలో ముఖ్యమైనవి. 1900 సం॥లో గోదావరిపై రైలు వంతెన నిర్మింపబడటంతో విశాఖపట్నం - విజయవాడ - మద్రాసులకు నేరుగా రైలుమార్గసౌకర్యం ఏర&పడింది. 1900 నాటికి ఆంధ్రదేశంలో 7000 మైళ్ల నిడివిగల రైలు మార్గాలు నిర్మింపబడినాయి.

### 9.3.6 విద్యాభివృద్ధి :-

బ్రిటీషు సార్వభౌముని పాలనా కాలంలో ఆంగ్ల విద్యను ప్రోత్సహించుటకు కొన్ని పాఠశాలలు, కళాశాలలు వాటిపై పర్యవేక్షణాధికారం గల విశ్వవిద్యాలయం స్థాపింపబడినాయి. మెకాలే ప్రభువు రూపొందిచిన ఆంగ్ల విద్యా ప్రణాళికకు నాటి ఇండియా గవర్నర్ - జనరల్ బెంటింక్ ప్రభువు 1835లో ఆమోద ముద్ర వేయుటతో భారతదేశ విద్యా విధానంలో నూతన శకం ఆరంభమయింది. 1854లో వెలువడిన "వుడ్స్ విద్యా విషయక నివేదిక" (Woods Educational Despatch) లోని సూచనలకు అనుగుణంగా అన్ని ప్రెసిడెన్సీలలో ప్రభుత్వ విద్యాశాఖలు (Departments of Public Instruction) ఏర్పాటు చేయబడినాయి. అదే విధంగా అన్ని రాష్ట్ర రాజధానులలో లండన్ విశ్వవిద్యాలయ నమూనా పై పరీక్షా నిర్వహణాధికారం గల విశ్వవిద్యాలయాలు నెలకొల్పబడినాయి. ప్రైవేటు పాఠశాలలకు, కళాశాలలకు గ్రాంట్లు ఇచ్చే పద్ధతి ప్రవేశపెట్టబడింది. ఈ విద్యా సంస్థలు ఆంగ్ల విద్యా వ్యాప్తికి దోహదం చేశాయి.

1842లో గుంటూరులో నెలకొల్పబడిన ఆంగ్లో-వర్నాక్యులర్ స్కూల్ (నేటి ఎ.సి. కాలేజి) 1852లోమచిలీపట్నంలో స్థాపింపబడిన ఆంగ్లో-వర్నాక్యులర్ స్కూల్ (నేటి నోబుల్ కాలేజీ) అదే సంవత్సరంలో కాకినాడలో ప్రారంభింపబడిన ఆంగ్లో-వర్నాక్యులర్ మిడిల్ స్కూల్ (నేటి పి.ఆర్. ప్రభుత్వ కళాశాల) 1856లో మచిలీపట్నంలో ఏర్పాటైన ఆంగ్లో-వర్నాక్యులర్ స్కూల్ (నేటి హిందూ కళాశాల) 1857లోవిజయనగరంలో స్థాపించబడిన మిడిల్ స్కూల్ (నేటి మహారాజా కళాశాల) మున్నగునవి క్రమక్రమంగా ఉన్నత విద్యా సంస్థలుగా రూపొందినాయి. వీటితో పాటు 1873లోరాజమండ్రిలోను,ర 1878లో బరంపురంలోను, ప్రభుత్వం నెలకొల్పిన కళాశాలలు 1878లో విశాఖపట్నంలో ఏర్పాటైన హిందూ కళాశాల (నేటి Mrs. ఎ.వి.యన్ కళాశాల) ఆంధ్రదేశంలో పాశ్చాత్య విద్యా వ్యాప్తికి దోహదం చేశాయి. ఈ కళాశాలలన్నీ 1857లో స్థాపించబడిన మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పనిచేసేవి.

## 9.4. ఆసఫ్‌జాహీ వంశీయుల పాలనలో ఆంధ్రదేశం - తెలంగాణా ప్రాంతం (1801ı1900) :-

### 9.4.1. ప్రభువులు :-

ఆసఫ్‌జాహీలు ఆంధ్రదేశంలోని తెలంగాణా ప్రాంతాన్ని రెండు శతాబ్దాలకు పైగా (1724-1948) పరిపాలించారు. 19వ శతాబ్దంలో రాజ్యమేలిన ఆసఫ్ జాహి ప్రభువులు నిజాం ఆలీఖాన్ (1761-1803) సికిందర్‌జా (1803-1826) నాసిరుద్దౌలా (1826-1857) అఫ్జలుద్దౌలా (1857-1969) మహబూబ్ ఆలీఖాన్ (1869-1911) అనువారు. ఈ వంశ ప్రభువులు తొమ్మిది మందిలో ఎక్కువ మంది సనాతనులు, స్వార్థ పరులు, నిరంకుశులు, మతోన్మాదులు. అందువలన వీరి కాలంలో తెలంగాణం చాల వెనుకబడి పోయింది. టూకీగా చెప్పాలంటే ఆంగ్ల పాలనలోని ఆంధ్రప్రజలకంటె ఆసఫ్‌జాహీల పాలనలోని తెలంగానా ప్రాంతపు తెలుగు ప్రజలు ఏబది సంవత్సరాలు వెనుకబడి ఉన్నారనుట సత్యదూరము కాదు. విద్యా వైజ్ఞానిక రంగాలలో, ఆర్థిక విషయాలలో ఈ ప్రాంతం చాల వెనుకబడి ఉంది.

### 9.4.2 ప్రజలు :-

నిజాం రాజ&యంలో తెలుగువారు సుమారు సగం మంది ఉండేవారు. కాని వారి మాతృభాష తెలుగు ఎలాంటి ఆదరణకు నోచుకోలేదు. ఉర్దూ అధికారం భాషగా ఉండేది. ఆంగ్ల పాలనలోని ఆంధ్రప్రాంతంలో ప్రజలకు కొంత వ్యక్తి స్వాతంత్ర్యము

కొన్ని హక్కులు ఉండగా తెలంగాణా ప్రాంతపు తెలుగుబారు వెట్టి చాకిరి చేస్తూ బానిస బ్రతుకు బ్రతికకారు. ప్రజలలో అధిక సంఖ్యాకులు నిరుపేదలు. ప్రజల దుస్థితిని తొలగించు నాథుడు లేదు. వారు తమ ఇక్కట్లను విన్నవించుటకు అవకాశము లేదు. సామాన్య ప్రజలకు రక్షణ లేదు. బలవంతునిదే రాజ్యం. నాటి అరాచక పరిస్థితులను గూర్చి 1830లో ఏనుగుల వీరాస్వామి ఈ విధంగా వ్రాశాడు. "చంపినా అడిగే దిక్కు లేదు. హైదరాబాదు కంటె ఆంగ్లేయుల దండు ఉండే సికింద్రాబాద్ వాసయోగ్యంగా ఉంది".

## 9.4.3. రైతుల దుస్థితి :-

సేద్య యోగ్యమైన భూమి మొత్తం జాగీరుదార్ల, జమిందార్ల అధీనంలో ఉండేది. ఆ భూములలో పని చేసే రైతుల పరిస్తితి ఎంతో దయనీయంగా ఉండేది. వారు పన్ను గుత్తదారుల చేత అనేక విధాలుగా పీడింపబడేవారు. పటేల్, పట్వారీల వంటి గ్రామాధికారుల నుండి నిజాము వరకు వారి మధ్యనున్న జాగీర్‌దార్లు, జమిందారులు, దేశపాండేలు, దేశముఖ్‌లతో సహా రైతులను పీల్చి పిప్పి చేసేవారు. దీనికి తోడు రోహిలాల దాడులు వారి పరిస్థితిని మరింత దిగజార్చాయి.

## 9.4.4 రవాణా సౌకర్యాలు :-

తెలంగాణా ప్రాంతంలో రవాణా సౌకర్యాలు చాల తక్కువ. అందువలన పరిశ్రమలు, వర్తకం పెద్దగా వృద్ధి చెందలేదు. కాని బ్రిటీషు సైనికుల ఉపయోగార్థం మాత్రం అనేక రహదారులు నిర్మించవలసి వచ్చింది. 19వ శతాబ్దపు చివరి భాగంలో రాజధానిని మచిలీపట్నం, కర్నూలు, వరంగల్, నిజామాబాద్ వంటి జిల్లా కేంద్రాలతో కలుపుతూ రహదార్లు నిర్మింపబడినాయి. సాలార్‌జంగ్ 1878లో హైదరాబాదు నుండి వాడి వరకు రైలు మార్గము నిర్మించినాడు.

## 9.4.5 ఉపశమన చర్యలు :-

1857-1883 సం॥ల మధ్య నిజాము రాజ్య ప్రధానిగా వ్యవహరించిన సాలార్‌జంగ్ దేశంలో శాంతి సుస్థిరతలు నెలకొల్పటానికి కృషి చేసినాడు. 1878-80 సం॥లో గోదావరీ ఏజన్సీలో జనించిన రంప విప్లవం ఖమ్మం, నల్గొండ జిల్లాలకు వ్యాపించగా అతడు ఆ తిరుగుబాటులను అణచినాడు. సాలార్‌జంగ్ ఆర్థిక, న్యాయ, విద్యా విషయక సంస్కరణలు చూపట్టినను అధిక సంఖ్యాక ప్రజలు లేమితో అజ్ఞానాందకారంలో మ్రగ్గినారు.

నిజాం ప్రభువుల నిరంకుశపాలన, జాగీర్దార్ల దోపిడీ విధానాలు, మతోన్మాదుల చిత్రహింసలు, రోహిలాల దోపిడీ దాడులు ప్రజలకు ప్రశాంతత లేకుండా చేశాయి.

## 9.5 సారాంశము :-

19వ శతాబ్దంలో ఆంధ్రదేశంలోని ఆంగ్లపాలనను మూడు శీర్షికలుగా విభజించి పరిశీలించాలి. శతాబ్దారంభం నుండి 1857 వరకు ఆంధ్రదేశం కంపెనీ పాలనలో ఉన్నది. 1858 నుండి శతాబ్దాంతము వరకు బ్రిటీషు సార్వభౌములు ఆంధ్రను ఏలినారు. ఆంధ్రదేశంలో భాగమైన తెలంగాణా ప్రాంతాన్ని 19వ శతాబ్దంలో హైదరాబాదు కేంద్రంగా ఆసఫ్‌జాహీ వంశ ముస్లింలు పాలించినారు.

లాభార్జన దృష్టి గల ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ పాలనలో ఆంధ్రులు అనేక ఇబ్బందులకు గురియైనారు. జిల్లాలో సర్వాధికారాలు గల కలెక్టర్లు మైదాన ప్రాంతాలను, స్పెషల్ కమీషనర్లు ఏజన్సీ ప్రాంతాలను పాలించినారు. స్థానిక భాషలతో పరిచయంలేని వారి పాలనలో సామాన్య ప్రజలు నష్టపోయారు. న్యాయశాఖలో అవినీతి, బంధుప్రీతి, లంచగొండితనం పెరిగిపోయాయి. స్థానికులను సైన్యంలో చేర్చుకుని సమకాలీన యుద్ధ పద్ధతులలో శిక్షణ ఇవ్వటం ద్వారా కంపెనీకి సుశిక్షతమైన, సమర్థవంతమైన సైన్యం ఏర్పడింది. సైన్య సహకార పద్దతి ద్వారా ఎలాంటి ఖర్చు లేకుండా కంపెనీ సైన్యం రెట్టింపయింది. భూమిశిస్తు విధానంలో కంపెనీ వారు అనేక ప్రయోగాలు చేసి తుదకు జమిందారీ విధానం రైతువారీ విధానం, గ్రామవారీ విధానం అను మూడు పద్ధతులను శిస్తు వసూలులో అమలు పరచినారు. మూడింటిలోను రైతుల పరిస్థితి దయనీయంగానే ఉంది. వాటిలో భూమిపై యాజమాన్యపు హక్కు కలిగించు రైతువారీ పద్ధతి తక్కిన వాటికంటె మేలైనదిగా భావింపబడింది. ప్రకృతి వైపరీత్యాలు, పాలకుల ఉదాసీనత క్షామ పరిస్థితులకు దారి తీశాయి. **1805, 1806, 1807, 1854** సంవత్సరాలలో రాయలసీమ ప్రాంతంలోను కరవులు సంభవించాయి. లక్షల సంఖ్యలో ప్రాణనష్టం జరిగింది. కంపెనీ పాలనలో చేతి పరిశ్రమలు క్షీణించాయి. ఒకప్పుడు విదేశీ మార్కెట్లను ఆకట్టుకున్న ఆంధ్రదేశ వస్త్రాలు పారిశ్రామిక విప్లవ ఫలితంగా ప్రజాదరణను కోల్పోయాయి. కంపెనీ విధానాల వలన ఉపాధి కోల్పోయిన వృత్తి పనులవారు వ్యవసాయ కూలీలుగా కొందరు మారి పోగా మరికొందరు విదేశాలకు వలస వెళ్లారు. తమ సైనిక, వాణిజ్య అవసరా దృష్ట్యా తప్ప ప్రజా సంక్షేమము కొరకు ఏర్పాటు చేసిన రవాణా సౌకర్యాలు తక్కువ. వారి విద్యా విధానం కూడా తమ పాలనావసరాలను తీర్చు గుమస్తాలను తయారు చేయునట్టిదే.

**1857** తిరుగుబాటు వలన కంపెనీ పాలన అంతమై **1858**లో ఆంగ్ల సార్వభౌమ పాలన ఆరంభమయింది. విక్టోరియా మహారాణి ప్రకటనలోని జాతి సమానత, ప్రతిభకు గుర్తింపు మతస్వేచ్ఛ, ఆర్థికాభ్యుదయ సాధన, ప్రజా సంక్షేమ పెంపుదల మున్నగు వాగ్దానాలన్నీ నీటి మీద వ్రాలైనాయి. ఈ కాలంలో అధికార యంత్రాంగం విస్తరింపబడి క్రొత్త శాఖలు ఏర్పాటు చేయబడినాయి. స్వార్థ బుద్ధితో నిర్వహింపబడిన పోటీ పరీక్షలు ఆంగ్లేయులకు అనుకూలించి పాలనా యంత్రాంగంలో ఉన్నత పదవులన్నీ ఆంగ్లేయుల పరం కాగా గుమస్తాల వంటి చిన్న ఉద్యోగాలుస్థానికులకు దక్కాయి. న్యాయ విషయాల్లో చట్ట స్వామ్య సూత్రం ప్రవేశ పెట్టబడినను విష్పాక్షిక న్యాయం స్థానికులకు అందుబాటులో లేదు. సైన్యంలో కూడా సమర్ధతకు, సేవకు గుర్తింపు లేదు. ప్రధాన పదవులన్నీ ఆంగ్లేయుల అధీనంలోనే ఉండేవి. పాలకులు మారినా కర్షకుల పరిస్థితిలో మార్పు లేదు. కంపెనీ పాలనలోనే వారి పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నట్లు కన్పిస్తుంది. పన్నుల భారం మోయలేక ఏజన్సీ ప్రాంతపు గిరిజనులు గూడా ఆంగ్లేయులపై తిరగబడ్డారు. ప్రజా సంక్షేమానికి పాటు పడుతామన్న సార్వ భౌముల పాలనలో గూడా **11** క్షామాలు సంభవించి లక్షల కొలది ప్రాణాలను బలి తీసుకున్నాయి. వృత్తి పనుల వారి పరిస్థితిలోను మార్పు లేదు. ఆంగ్లేయుల వాణిజ్య విధానాలు వారి జీవన పరిస్థితులను దుర్భరం చేసి వలసలకు దారి తీశాయి. రైలు మార్గాలకు అధిక ప్రాధాన్యమిచ్చిన సార్వభౌమ పాలకులు **1900** నాటికి **7000** మైళ్ల రైలు మార్గాలను నిర్మించారు. ప్రభుత్వము, క్రైస్తవ మిషనరీలు గుంటూరు, మచిలీపట్నం, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, బరంపురాలలో ప్రారంభించిన పాఠశాలలు క్రమక్రమంగా ఉన్నత విద్యా సంస్థలుగా రూపొంది మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉండేవి.

తెలంగాణా ప్రాంతం సానతనులు, స్వార్థపరులు, నిరంకుశులు అయిన ఆసఫ్‌జాహీ వంశ ముస్లింల పాలనలో ఉండేది. ఈ ప్రాంతం అన్ని రంగాలలో ఆంధ్రప్రాంతం కంటె వెనుకబడి ఉండేది. అచటి తెలుగు వారికి తగిన ఆదరణ లేదు. వారు వెట్టిచాకిరి చేస్తూ బానిస బ్రతుకు బ్రతికినారు. జాగీర్‌దార్ల దౌర్జన్యాలు, దేశముఖ్‌ల, పటేళ్ల పీడనలు రోహిలాల దోపిడీలు రైతుల పరిస్థితిని దుర్భరం చేశాయి. సామాన్య ప్రజలకు రక్షణ లేదు. బలవంతునిదే రాజ్యం. ప్రజలకు శాంతి భద్రతలు లేవు. అరాచక పరిస్థితులు నెలకొని ఉన్నాయి.

**మాదిరి ప్రశ్నలు :-**

1. ఇంగ్లీష్ ఈస్టిండియా కంపెనీ పాలనా కాలంలో ఆంధ్రదేశ పాలనా విశేషాలు వివరించండి.

(లేదా)

19వ శతాబ్దం నాటి ఆంధ్రదేశంలో కంపెనీ పరిపాలనలోని ప్రధానాంశములేవి?

2. సార్వభౌమ పాలనలో 19వ శతాబ్దము నాటి ఆంధ్రదేశ పరిస్థితులు ఎట్లున్నాయి?

(లేదా)

19వ శతాబ్దపు ద్వితీయర్థ భాగంలో ఆంధ్రదేశ పాలనా విశేషాలను తెల్పండి.

**సంగ్రహ వ్యాస ప్రశ్నలు :-**

1. ఆసఫ్‌జాహీల పాలనలో 19వ శతాబ్దం నాటి తెలంగాణా పరిస్థితులెట్లున్నాయి?

2. కంపెనీ కాలం నాటి భూమి శిస్తు విధానాన్ని వివరించండి.

(లేదా)

కంపెనీ వారు భూమి శిస్తు విధానంలో చేసి ప్రయోగాలేవి?

3. విక్టోరియా మహారాణి ప్రకటనలోని ప్రధానాంశములను విమర్శనాత్మకంగా పరిశీలించండి.

4. ఆంధ్రదేశంలో విద్యాభివృద్ధికి కంపెనీ వారు తీసుకొన్న చర్యలేవి?

**లఘుటీకలు :-**

1. పాలనా యంత్రాంగంలో కలెక్టరు పాత్ర

2. కంపెనీ కాలం నాటి క్షామాలు

3. సార్వభౌమ పాలనా కాలంలో న్యాయ నిర్వహణ

4. రైతువారీ విధానం

5. సార్వభౌమ పాలనలో చేతి పరిశ్రమల దుస్థితి

**ఉపయుక్త గ్రంథాలుః**


1. వెంకట రంగయ్య, యమ్; భారతస్వాతంత్ర్యోద్యమ చరిత్ర, రెండవ భాగము, సికింద్రాబాద్, 1976.
2. వెంకట రంగయ్య, యమ్ & ఇన్నయ్య, యన్; ఆంధ్రలో స్వాతంత్ర్య సమరము, హైదరాబాద్, 1972.
3. సోమశేఖర శర్మ, యమ్ (సం) విజ్ఞాన సర్వస్వము మూడవ సంపుటము -తెలుగు సంస్కృతి, మద్రాసు, 1959.
4. Rao, P.R., History of Modern Andhra, New Delhi, 1997.
5. Dutt romesh, The Economic Historyof India, New Delhi, 1989.
6. Randhawa M.S., A History of Agriculture in India, New Delhi, 1983.
7. Roberts P.E., History of British India under the Company and Crown, Madras, 1958.
8. Rajendra Prasad, The Asif Jahs of Hyderabad - their Rise and Decline, New Delhi, 1984.
9. Tara Chand., History of the Freedom Movement in India, Vol I & II, New Delhi, 1974.


**Dr. O. SAMBAIAH (Rtd.)**

పాఠం - 10

# ఆంధ్రదేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం -జాతీయతాభావ ఆవిర్భావం

## 10.0 లక్ష్యం :

ఆంధ్రదేశంలో 19వ శతాబ్దిలో జరిగిన సంఘసంస్కరణోద్యమాలు ప్రజలలో సామాజిక, సాంస్కృతిక చైతన్యాన్ని ఎలా పెంపొందిచామో వివరించి, జాతీయ చైతన్యం ఉద్భవించడానికి గల కారణాలను తెలియజేయడం ఈ పాఠం లక్ష్యం.

## విషయక్రమం :

10.1.0 సాంస్కృతిక పునరుజ్జీవనానికి గల కారణాలు - పరిచయం

10.1.1. పాశ్చాత్య విద్యా విధానం

10.1.2 రవాణా సౌకర్యాలు

10.1.3 పత్రికల ప్రభావం

10.1.4 క్రైస్తవ మిషనరీలు

10.1.5 సంస్కరణోద్యమాల ప్రభావం

10.2.0 సంఘ సంస్కరణోద్యమాలు

10.2.1 కందుకూరి వీరేశలింగం పూర్వయుగం

10.2.2 వీరేశలింగం యుగం

10.2.3 వీరేశలింగం అనంతర యుగం

10.3.0 ఆంధ్రదేశంలోజాతీయతాభావం లేక రాజకీయ చైతన్యం ఆవిర్భవించడానికి గల కారణాలు -పరిచయం

10.3.1 సంఘ సంస్కరణోద్యమాలు

10.3.2 పాశ్చాత్య విద్యా విధాన ప్రభావం

10.3.3 ప్రజాభిప్రాయ సంఘాలు

10.3.4 పత్రికలు నిర్వహించిన పాత్ర

10.3.5 రవాణా సౌకర్యాల అభివృద్ధి

10.3.6 సారాంశము

## 10.1 సాంస్కృతిక పునరుజ్జీవనానికి గల కారణాలు - పరిచయం :

ఈ పాఠంలో 19వ శతాబ్దంలో ఆంధ్రదేశంలో జరిగిన సంఘసంస్కరణోద్యమాలు, పునరుజ్జీవనోద్యమాలు గురించి, ఆ ఉద్యమాలు జరగటానికి గల కారణాల గురించి వివరించబడినది. ఈ ఉద్యమాలలో ప్రముఖ పాత్ర వహించి సామాజిక, సాంస్కృతిక చైతన్యానికి కారకులైన కందుకూరి వీరేశలింగం, రఘుపతి వెంకట రత్నం నాయుడు, గురజారు అప్పారావు, కొమర్రాజు వెంకట లక్ష్మణరావు, చిలకమర్తి లక్ష్మీనరసింహం, గిడుగు వెంకట రామమూర్తి మొదలైన సంఘసంస్కర్తలు, సాహితీమూర్తుల గురించి వివరించబడినది.

క్రీ.శ 19వ శతాబ్దంలో భారతదేశంలో సంఘసంస్కరణోద్యమాలు ప్రారంభమైనాయి. రాజారామమోహనరాయ్, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, కేశవ్ చంద్రసేన్ మొదలగువారు ఈ ఉద్యమాలలో ప్రధాన పాత్ర వహించారు. భారతదేశంలో పాటు ఆంధ్రదేశము కూడా సాంస్కృతిక, సంస్కరణల ఉద్యమాల ప్రభావానికి గురయినది. సంఘసంస్కరణలు దురాచారాలతోను, మూఢనమ్మకాలతోను, నిరక్షరాజ్యతతోను వున్న ప్రజలను చైత్యవంతుల్ని చేయటానికి దోహదపడ్డాయి. ఆంధ్రదేశంలో సంఘసంస్కరణలకు, సాంస్కృతిక పునరుజ్జీవనానికి దిగువ కారణాలు దోహదపడ్డాయి.

### 10.1.1 పాశ్చాత్య విద్యా విధానం :

19వ శతాబ్దంలో ప్రారంభమైన సంస్కరణలపై పాశ్చాత్య విద్యా ప్రభావం గణనీయమైనది. విలియం బెంటిక్ గవర్నర్ జనలర్‌గా వున్న కాలంలో భారతదేశంలో పాశ్చాత్య విద్యను, ఆంగ్ల భాషను ప్రవేశపెట్టారు. 1857లో కలకత్తా, బొంబాయి, మద్రాసులలోవిశ్వవిద్యాలయాలు ప్రారంభమైనాయి. వీటి ప్రభావంతో 19వ శతాబ్దం పూర్తయే నాటికి ఆంధ్రదేశంలోఅనేక విద్యా సంస్థలు ప్రారంభమైనాయి. కాకినాడ, రాజమండ్రి, మచిలీపట్నం, గుంటూరు మొదలగు పట్టణాలలో విద్యా సంస్థలను స్థాపించారు. ఆంధ్రులు మానవీయ శాస్త్రములను, భౌతిక శాస్త్రములను అద్యయనము చేసారు. వీరిలో కొంతమంది మేధావులు తమ సాటి ప్రజలు అజ్ఞానంలో ఉండటము చూసి, వారిని సంస్కరించి చైతన్యపరచాలని నిశ్చయించుకున్నారు.

### 10.1.2 రవాణా సౌకర్యాలు :-

ఆంగ్లేయులు రైలు, రోడ్డు, మార్గాలను నిర్మించుట వలన సుదూర ప్రాంతాలలో వున్న ప్రజలు కలుసుకోవటానికి, జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవటానిన అభిప్రాయాలను తెలుసుకోవడానికి అవకాశం ఏర&పడినది. అభివృద్ధి చెందిన రవాణా సౌకర్యాలు సమాజంలో గొప్ప మార్పులు తెచ్చాయి. 19వ శతాబ్దంలో ఆంధ్రాలో సంఘసంస్కరణోద్యమంలకు రవాణా సౌకర్యాలు కూడా దోహదపడ్డాయి.

### 10.1.3 ప్రతికల ప్రభావం :-

19వ శతాబ్దం ప్రారంభం నుండి ఆంధ్రదేశంలో ప్రజలను చైతన్యవంతులను చేయడంలో పత్రికలు ప్రముఖ పాత్ర వహించాయి. నూతన సిద్ధాంతాల వ్యాప్తికి అవి దోహదం చేసాయి. ప్రజలలో సంఘసంస్కరణలకు కావలసిన వాతావరణాన్ని సృష్టించడంలో గణనీయమైన పాత్ర నిర్వహించాయి. తెలుగులో బళ్ళారిలో క్రైస్తవమిషనరీ ప్రారంభించిన 'సత్యదూత' తొలి పత్రిక (1835) మద్రాసు నుండి గాజుల లక్ష్మీనరసుశెట్టి 'క్రిసెంట్' అనుపత్రికను ప్రారంభించెను. ఇవికాక "సుజన రంజనీ", "ఆంధ్రభాషా సంజీవని" 'సత్య సంవర్థిని', 'హిందూ రిఫార్మర్', 'ఆంధ్రప్రకాశిక', 'జనాన', 'అమృతబోధిని' మొదలగు పత్రికలు నూతన సామాజిక

సిద్ధాంతాలను ప్రచారం చేసాయి. సంఘసంస్కర్తలు తమ ఆదర్శాలను పత్రికల ద్వారానే ప్రచారం చేసారు. కందుకూరి వీరేశలింగం ప్రారంభించిన 'వివేక వర్ధిని' ఈ కోవకు చెందుతుంది.

### 10.1.4 క్రైస్తవ మిషనరీలు :-

19వ శతాబ్దంలో ఆంధ్రదేశంలో పాశ్చాత్య విద్యావ్యాప్తికి క్రైస్తవ మిషనరీలు కృషి చేసాయి. మత వ్యాప్తిలో భాగంగా విద్యాలయాలను, సేవాసంస్థలను నెలకొల్పారు. క్రైస్తవ మతమునందలి మానవ, సోదర భావం సమాజంపై గొప్ప ప్రభావం చూపినది. క్రైస్తవ మిషనరీల ఆధ్వర్యంలో గల పాఠశాలలు సమాంలో అట్టడుగు వర్గాల వారిని విద్యావంతులను చేయడంలో ప్రధాన పాత్ర వహించాయి. ఈ విద్యా సంస్థలు మద్యతరగతి కుటుంబాల నుండి కూడా విద్యార్థులను ఆకర్షించాయి. ఈ విద్యాలయాలలో చదువుకున్న రఘుపతి వెంకటరత్నం నాయుడు, ముట్నూరి కృష్ణారావు మొదలగువారు సంస్కరణ దృక్పథాన్ని అలవరచుకుని సంస్కరణోద్యమాలకు నాయకత్వం వహించారు.

### 10.1.5 సంఘసంస్కరణోద్యమాలు :-

భారతదేశంలో గల బెంగాల్ మరియు ఇతర ప్రాంతాలలో జన్మించి అనేక సంఘసంస్కరణ సంస్థలను స్థాపించిన సంస్కర్తల ప్రభావం ఆంధ్రులపై పడినది. నవయుగ వైతాళికునిగా, బ్రమ్మ సమాజ స్థాపకునిగా ప్రసిద్ధిచెందిన రాజారామమోహనరాయ్ ఆంధ్రదేశంలోని తొలి సంఘసంస్కర్తలైన కందుకూరి వీరేశలింగం, రఘుపతి వెంకటరత్నం నాయుడు, దేశిరాజు పెదబాపయ్య మొదలగు వారందరికీ ఆదర్శప్రాయుడు. ఆంధ్రదేశంలో బ్రహ్మ సమాజం ఎంతగానో ఆదరణపొంది రాజమండ్రి, మచలీపట్నం, కాకినాడ, బాపట్ల, గుంటూరు మొదలగు చోట్ల దాని శాకలు స్థాపితమైనాయి. బ్రహ్మ సమాజ సిద్ధాంతాలు విద్యార్థులను, యువకులను ఆకర్షించాయి. బ్రహ్మ సమాజంతో పాటు కొన్ని ప్రాంతాలలో ఆర్య సమాజం, దివ్యజ్ఞాన సమాజం శాఖలు కూడా స్థాపించబడి సంఘసంస్కరణల కోసం కృషి చేసాయి.

## 10.2 సంఘసంస్కరణోద్యమాలు :-

ఆంధ్రాలో జరిగినసంస్కరణోద్యమ చరిత్రను స్థూలంగా మూడు భాగాలుగా పేర్కొనవచ్చు. అవి వీరేశలింగం పూర్వయుగం, వీరేశలింగం యుగం, వీరేశలింగం తదనంతర యుగం.

### 10.2.1 కందుకూరి వీరేశలింగం పూర్వ యుగం :-

19వ శతాబ్దం ప్రారంభం నుండే పలువురు సంస్కర్తలు ఆంధ్రలో సాంఘిక దురాచారాలను వ్యతిరేకిస్తూ ఉద్యమాలు ప్రారంభించారు. ఏనుగుల వీరాస్వామి, కోమలేశ పురం శ్రీనివాస పిళ్ళై స్త్రీ విద్యా వ్యాప్తికి కృషి చేసారు. గాజుల లక్ష్మీ నరసుశెట్టి మద్రాసులో 'మద్రాస్ నేటివ్ అసోసియేషన్' నెలకొల్పి సంస్కరణల కోసం కృషి చేసాడు. సామినేని ముద్ద నరసింమం అనే సంస్కర్త అంటరానితనం, వేశ్యావృత్తి, స్త్రీల పట్ల అలక్ష్యం మొదలైన సాంఘిక దురాచారాలను వ్యతిరేకించాడు. పై వారితో పాటు ఆత్మూరి లక్ష్మీ నరసింహం, ముత్తు నరసింహయ్య నాయుడు, పి. అనంతరామశాస్త్రి, పరవస్తు రంగాచారి మొదలైన వారు సంఘసంస్కరణల కోసం కృషి చేసారు.

## 10.2.2 వీరేశలింగం యుగం :-

ఆంధ్రదేశ పునరుజ్జీవనంలో కందుకూరి వీరేశలింగం అసామాన్యమైన పాత్రను నిర్వహించారు. సంస్కరణ యుగ ప్రారంభదశలో జన్మించిన వీరేశలింగం ఆంధ్రసమాజములోనూతన చైతన్యమును, ఆలోచనా సరళిని సృష్టించి 'పునర్వికాస పితామముడిగా' ప్రసిద్ధి చెందాడు. వీరేశలింగం 1848 ఏప్రియల్ 16న రాజమండ్రిలో జన్మించి, అక్కడే విద్యను పూరి&త చేసి, ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించాడు. కొంత కాలం రాజమండ్రిప్రభుత్వ కళాశాలలోతెలుగుఅధ్యాపకునిగా పని చేసాడు. అతడికి బాల్యము నుండి మూఢ నమ్మకాలపై, శకులనములపై విశ్వాసము లేదు. ఇంటిలోని పెద్దల మాటను కాతరు చేయక అమావాస్య రోజున వృత్తిలో చేరాడు. అతడి ఆలోచనలపై బ్రహ్మ సమాజం యొక్క ప్రభావము అధికముగా ఉన్నది. బ్రహ్మ సమాజ సిద్ధాంతాలుఅతడిలో సంఘసంస్కరణల అభిలాషను పెంచాయి.

## సంస్కర్తగా వీరేవలింగం :-

సమకాలిక సమాజంలో స్త్రీ స్థానం వీరేశలింగంను ఎంతోకదిలించినది. సాంప్రదాయాల పేరుతో తరతరాలుగా స్త్రీలకు జరుగుతున్న అన్యాయమును ఖండించాడు. బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలను రూపుమాపాలని నిర్ణయించుకున్నాడు. వితంతు స్త్రీల పరిస్థితి సమాజంలోఅత్యంత దయనీయంగా ఉండేది. వీటన్నిటినీ స్త్రీ విద్యను ప్రోత్సహించడం ద్వారా రూపుమాపాలని నిర్ణయించుకున్నాడు. 1887లో రాజమండ్రిలో సంఘసంస్కరణ జమాజాన్ని స్థాపించాడు.

## వితంతు పునర్వివాహములు :-

దుర్భరముగా వున్న వితంతువుల జీవన పరిస్థితులను మెరుగు పర్చటానికి వీరేశలింగం వితంతు వివాహాలను ప్రోత్సహించెను. 1879 ఆగష్టు 3వ తేదీన వితంతు వివాహం శాస్త్ర సమ్మతమేనని రాజమండ్రిలో వీరేశలింగం బహిరంగంగా ప్రకటించారు. దీనితో వాదోపవాదాలు జరిగి వీరేశలింగంపై ఎన్నో అభియోగాలు, విమర్శలు వచ్చాయి. 1881 డిశంబరు 11న రాజమండ్రిలో వీరేశలింగం జరిపించిన ప్రథమ వితంతు పునర్వివాహం సంచలనం సృష్టించినది. దీనిని నిరోధించుటకు పలువురు సాంప్రదాయ వాదులు తీవ్రంగా ప్రయత్నించారు. వీరేశలింగం ఆధ్వర్యంలో 1905 నాటికి దాదాపు 60 వితంతు పునర్వివాహాలు జరిగాయి.

## స్త్రీ విద్య - కృషి :-

వీరేశలింగం స్త్రీ విద్య కోసం ప్రత్యేకమైన కృషి చేసారు. 1874లో ధవళేశ్వరంలో స్త్రీలలో విద్యావ్యాప్తికి బాలికల పాఠశాలను ప్రారంభించారు. ఇది ఆంధ్రాలో తొలి బాలికల పాఠశాల. వీరేశలింగం ప్రారంభించిన స్త్రీ విద్యా వ్యాప్తి ప్రభావం ఆంధ్ర మహిళలపై పడినది. ఫలితంగా 1902లో బండారు అచ్చమాంబ 'బృందావనపురం స్త్రీ సమాజమును స్థాపించెను. 1905లో విశాఖపట్టణంలో 'శ్రీ భారతి సమాజం', 1909లో అనంతపురంలో 'శారదా మందిరం', 1910లో గుంటూరులో 'అఖాలాంధ్ర మహిళా సభ' స్త్రీ విద్య కోసం అవతరించాయి.

## వీరేశలింగం - పత్రికలు :-

కందుకూరి వీరేశలింగం 1875లో 'వివేకవర్థిని' పత్రికను ప్రారంభించి స్త్రీ విద్య ఆవశ్యకతను చాటాడు. 1876లో 'హాస్య సంజీవని', 1883లో 'సతీహితబోధిని', 1891లో 'సత్య సంవర్థిని', 1904లో 'తెలుగు జనానా', 1905లో 'సత్యవాదిని' మొదలగు

పత్రికలను నడిపి వాటి ద్వారా సాంఘిక పునరుజ్జీవమునకు వీరేశలింగం బలమైన పునాదులు వేశారు.

## వీరేశలింగం రచనలు :-

కందుకూరి రచయితగా కూడా ఆంధ్రులకు చిరస్మరణీయుడైనాడు. ఆయన దాదాపు 100కు పైగారచనలు చేసెను. ఆయన వ్రాసిన 'రాజశేఖర చరిత్ర' తెలుగులో మొదటి నవలగా ప్రశంస పొందినది. అనేక ఆంగ్ల నాటకాలను తెలుగులోకి అనువదించారు. చిన్న పిల్లల కోసం 'సత్యరాజా పూర్వదేశ యాత్రలు' రచించారు. ఎందరో దేశ నాయకుల చరిత్రలు, కవుల చరిత్రలు, మత గ్రంథాలు రచించి 'గద్య తిక్కన', 'యుగకర్త' మొదలగు బిరుదులు పొందారు.

## వీరేశ లింగం ఘనత :-

వీరేశలింగం 1919 మే 27న మరణించారు. తాను సంపాదించిన మొత్తం ఆస్థిని హితకారిణి సమాజానికి దానం చూస్తూ వీలునామా వ్రాసారు. కందుకూరి వీరేశలింగంను సంస్కర్తగా, యుగపురుషునిగా ఆంధ్రజాతి పునర్వికాస పితగా ఆంధ్రదేవం గుర్తించినది. ఆచార్య వి. రామకృష్ణ అభిప్రాయంలో వీరేశలింగం "సంఘ సంస్కరణలకు ఉద్యమ వక్తిని సమకూర్చి ఆంధ్రదేశపు ప్రజాజీవితంలో పద నిర్మాత అయినాడు. అనేక మంది పేర్కొన్నట్లు వీరేశలింగం 'ఒక వ్యక్తి కాదు, ఒక గొప్ప సంస్థ'.

## రఘుపతి వెంకట రత్నం నాయుడు :-

కందుకూరి వీరేశలింగం పంతులుతో సహకరించిన ప్రముఖులలో రఘుపతి వెంకటరత్నం ముఖ్యులు. 1862లో మచిలీపట్నంలో జన్మించి మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో విద్యాభ్యాసాన్ని చేసారు. 1885లో బ్రహ్మ సమాజంలో చేరి అనేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. 1894లో మచిలీపట్నం నోబుల్ కళాశాలలో ప్రొఫెసర్‌ఆ చేరి సంఘసంస్కరణోద్యమాలలో పాల్గొన్నారు. 1895లో విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ మొదలైన పట్టణాలలో బ్రహ్మ సమాజ ఉద్యమం, సిద్ధాంతాలపై అనేక ఉపన్యాసాలు చేసారు.

వీరేశలింగం మరణించిన తరువాత విద్య, సామాజిక సంస్కరణలను రఘుపతి వెంకటరత్నం చేపట్టారు. అంటరానితనం నివారణ, బాల్యవివాహాలకు నిరసన, వితంతు పునర్వివాహ ప్రోత్సాహం, అనధ శివు సంరక్షణ, దేవదాసి విమోచన మొలగు సంస్కరణల కోసం కృషి చేసారు. సమాజంలో బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేయటమే కాక కులాంతర వివాహాలను ప్రోత్సహించారు. 1891లో ఆయన "సాంఘిక శుద్ధి సంఘం" (Social Purity Association) స్థాపించారు. ఈ సంఘం ద్వారా సభ్యుల నీతి నిజాయితీలు, ఆచరణ పెంపొందించటానికి కృషి జరిగినది.

విద్యారంగంలో పిఠాపురం రాజా కళాశాల ప్రిన్సిపల్‌గా పనిచేస్తూ విద్యార్థులను ఎకు&కవగా ప్రభావితం చేసారు. పిఠాపురం రాజా ఆర్థిక సహాయంతో కాకినాడలో "ఆంధ్ర బ్రహ్మోపాసన మందిరాన్ని" నెలకొల్పారు. జీవితాంతం సంఘసంస్కరణలకు కృషి చేసిన రఘుపతి వెంకటరత్నం నాయుడును 'బ్రహ్మర్షి', 'రావు బహదూర్', 'సర్' మొదలైన బిరుదులతో సత్కరించారు. ఆయన 1939లో మరణించారు. దేశిరాజు పెదబాపయ్య, చిలకమరి&త లక్ష్మీ నరసింహం, బసవరాజు గవర్రాజు మొదలగు వారు వీదేశలింగం యుగంలోగల ఇతర సంస్కర్తలు.

## 10.2.3 వీరేశలింగం అనంతర యుగం :-

ఆంధ్రాలో ప్రారంభమైన సంఘసంస్కరణోద్యమాన్ని వీరేశలింగం మరణానంతరం కూడా అనేక మంది భిన్న రూపాలలో కొనసాగించినారు. గురజాడ అప్పారావు కొమర్రాజు వెంకట లక్ష్మణరావు, ఇడుగు వెంకట రామమూర్తి, కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరి, గోరా, బసవరాజు అప్పారావు మొదలైన వారు వీరిలో ప్రముఖులు. వీరి కార్యకలాపాలు ఆంధ్రలో సంస్కరణలతో పాటు సాంస్కృతిక పునరుజ్జీవనానికి దారి తీసాయి.

## గురజాడ అప్పారావు :-

తెలుగుజాతిని జాగృతం చేసిన ప్రజాకవి, దేశభక్తుడు గురజాడ అప్పారావు. 1861 నవంబరు 30 వ తేదీన జన్మించిన గురజాడ అప్పారావు విజయనగరం మహారాజా కళాశాలలో విద్య నభ్యసించి ఆ పట్టణములోనే అనేక ఉద్యోగాలను చేసారు. కవిత్వం సమాజశ్రేయస్సుకు ఉపయోగపడవలెనని విశ్వసించి సామాజిక దృక్పథంలో తన ఉచనలు చేసారు.

## గురజాడ రచనలు :-

గురజాడ అప్పారావు తెలుగు సాహిత&యంలో నూతన ఒరవడులు సృష్టించారు. సాహిత్య ద్వారా దేశభక్తి, మానవతా వాదం, హేతువాదం, సంఘసంస్కరణలు ప్రభోదించారు. ఆయన రచించిన ముత్యాల సరాలు, కన్యాశుల్కం, పూర్ణమ్మ సమకాలీన సమాజ పరిస్థితులను ప్రతిబింబించాయి. 1896లో ఆయన రచించిన కన్యాశుల్కం నాటకం 19వ శతాబ్ది ఆంధ్ర సమాజానికి అద్దం పట్టింది. ఆనాటి సాంఘిక దురాచారాలలో 'కన్యాశుల్కం' ఒకటి. ఈ దురాచారాన్ని వివరించటానికి సునిశితమైన హాస్యంతో 'కన్యాశుల్కం' నాటిక రచన చేసాడు. ఈ నాటకంలో బుచ్చమ్మ, మధురవాణి, గిరీశం, రామప్ప పంతులు, అగ్నిహోత్రావధానులు మొదలైన పాత్రలన్నీ సజీవమైనవి.

బాల్య వివాహాలను నిరసిస్తూ 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ' రచించాడు. 1910లో రచించిన 'ముత్యాల సరాలు'లో దేశబక్తిని ప్రేరేపిస్తూ ఆయన వ్రాసిన గేయాలు ఎంతో ప్రసిద్ధి చెందాయి.

## దేశ భక్తునిగా గురజాడ :-

జాతీయోద్యమ ప్రభావం గురజాడపై కూడా ప్రసరించింది. 1887లో ఆయన కాంగ్రెస్ సబలకు హాజరయినాడు. 1910లో ముత్యాలసరాలలో దేశబక్తిని ప్రేరేపిస్తూ వ్రాసిన దేశబక్తి గీతం ఈ విధముగా ఉన్నది.

"దేశమును ప్రేమించుమన్నా

మంచి అన్నది పెంచుమన్నా

వొట్టిమాటలు కట్టిపెట్టోయ్

గట్టిమేలు తలపెట్టవోయ్

సొంత లాభం కొంత మానుకు

పొరుగు వాడికి తోడు పడవోయ్

దేశమంటే మట్టి కాదోయ్

దేశమంటే మనుషులోయ్"

సమాజంలో మంచీ, చెడూ అనేరెండే రెండు కులములు కలవని 'మంచి అన్నది మాల అయితే మాలనేనుగదున్' అని నాటి కులవ్యవస్థపై గురజాడ ధ్వజమెత్తాడు. మూఢాచారాల మీద, గుడ్డి నమ్మకాల మీద, కన్యాశుల్కం మీద, దగాకోరుల మీద గురజాడ ధ్వజమెత్తాడు. ఆనాటి సమాజంలోని కుళ్లను కడిగివేయటానికి ప్రయత్నించాడు.

గొప్ప కవిగా, విమర్శకునిగా, సంస్కర్తగా, హేతువాదిగా, మానవతావాదిగా గురజాడ అప్పారావు తెలుగు ప్రజలను చైతన్యవంతం చేసాడు. కన్యాశుల్కాన్ని రచించి సంస్కరణోద్యమాన్ని శక్తివంతం చేసాడు.

## కొమర్రాజు వెంకట లక్ష్మణరావు :-

రచయితగా, విద్యావేత్తగా, పత్రికా సంపాదకునిగా, గ్రంథాలయోద్యమ సారథిగా ఆంధ్రదేశ చరిత్రలో కొమర్రాజు వెంకట లక్ష్మణరావు విశిష్టమైన స్థానాన్ని పొందారు. 1877 మే 18న కృష్ణాజిల్లా నందిగామ తాలూకాలోగల పెనుగంచిప్రోలు గ్రామము నందు జన్మించెను. నాగపూరులో చదువుకొనే రోజులలో మరాఠ భాషతో పరిచయమేర&పడి 'కేసరి', 'మహారాష్ట్ర' పత్రికలలోవ్యాసాలు వ్రాసారు. నాగపూర్‌లో వున్నప్పుడే తెలుగులో చరిత్ర గ్రంథాలు లేకపోవటం గమనించారు.

వంశపారంపర్యంగా సంక్రమించిన దివాన్ పదవిని మునగాల ఎస్టేట్‌లో చూపట్టిన తర్వాత మునగాల రాజా వెంకట రంగారావు ప్రోత్సాహంతో 1901లో హైదరాబాదులో ప్రపథమంగా 'శ్రీకృష్ణ దేవ రాయాంధ్ర భాషా నిలయము' అనే గ్రంథాలయమును ప్రారంభించెను. తెలంగాణాలో తెలుగు భాషా స్థితిని మెరుగుపర్చటమే ఈ గ్రంథాలయ స్థాపన ప్రధాన ఉద్దేశ్యము. ఇది తెలుగులో గ్రంథాలయోద్యమానికి ప్రారంభమని చెప్పవచ్చు. 1905లో హనుమకొండలో 'శ్రీరాజరాజ నరేంద్ర ఆంధ్ర భాషా నిలయము' అనే గ్రంథాలయమును ప్రారంభించెను.

## విజ్ఞాన చంద్రికా మండలి :-

కొమర్రాజు వెంకట లక్ష్మణారావు అభిప్రాయంలో ఆధునిక విజ్ఞాన శాస్త్రంలో భారతదేశం అభివృద్ధి సాధించాలి. దీనికోసం అతడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యదేవర కాళేశ్వరరావు, నాయని వెంకట రంగారావులతో కలసి 1906లో విజ్ఞాన చంద్రికా వ్రమండలి స్థాపించారు. దేశ చరిత్రలు, రసాయన, జీవ, వృక్ష శాస్త్రాదులకు సంబంధించిన అనేక గ్రంథాలను విజ్ఞాన చంద్రికా మండలి ప్రచురించినది. గాడిచర్ల హరి సర్వోత్తమరావు రచించిన 'అబ్రహాం లింకన్ చరిత్ర', కట్టమంచి రామలింగారెడ్డి వ్రాసిన 'అర్ధశాస్త్రం', పేలాల సుబ్బారావు రచించిన 'రాణి సంయుక్త' మొదలైన గ్రంథాలను విజ్ఞాన చంద్రికా మండలి ప్రచరించినది. ఈ మండలిని హైదరాబాదులో ప్రారంభించినప్పటికి నైజాం పాలనలో ఎదురైన సమస్యల దృష్ట్యా మద్రాసుకు మార్చారు. 1906-11 ల మధ్య ఈ మండలి 30 పుస్తకాలను ప్రచురించడం విశేషం.

## ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము :-

కొమిర్రాజు లక్ష్మణరావు జీవితంలో మూడవ ప్రధాన ఘట్టం ఆంధ్ర విజ్ఞాన సర్వస్వ నిర్మాణము. ఇంగ్లీషులోని 'బ్రిటీష్ ఎన్‌సైక్లోపీడియా' పద్ధతిలో ఈ ప్రయత్నం ప్రారంభించారు. ఇది మూడు భాగాలుగా 2000 పేజీలతో వెలువడినది. భారతీయ భాషలలోఇదే మొదటి విజ్ఞన సర్వస్వము. ఆయన జీవితం చలా భాగం విజ్ఞన సర్వస్వం రూపొందించడంలో గడచిపోయినది. పరిచిత ఆర్థిక వనరులతో, ఉబ్బసం వ్యాధితో బాధపడుతూ ఆయన మూడు సంపుటాలను పూర్తి చేయగలిగాడు.

గ్రంథాలయ ఉద్యమం ద్వారా కొమర్రాజు వెంకట లక్ష్మణరావు తెలుగుజాతిలో గొప్ప చైతన్యం సృష్టించాడు. 1906లో కలకత్తా కాంగ్రెస్ సభలకు హాజరై దేశభక్తిని చాటుకున్నాడు. సంఘ సంస్కరణలను బలపరచాడు. 1923లో 46 ఏళ్ళ వయసులో మరణించాడు.

## చిలకమర్తి లక్ష్మీ నరసింహం :-

క్రీ.శ. 19, 20 శతాబ్దాలలో తెలుగుజాతి చైతన్యం కోసం కృషి చేసిన కవులు, సంస్కర్తలలోచిలకమరి&త లక్ష్మీ నరసింహం అత్యంత ప్రముఖులు. లక్ష్మీ నరసింహం అత్యంత వ్యవంగ&యంగా, హాప్యరస ప్రధానంగా సమకాలీన సమాజములోని సమస్యలను వివరించేవాడు. కులవ్యవస్థలోని కఠినత్వాన్ని, తీవ్రంగా వ్యతిరేకించాడు. హరిజనేల అభివృద్ధికి కృషి జరిపాడు. రాజారామమోహనరాయ్ పేరిట హరిజనులకు సాయంత్రం పాఠశాలలను నెలకొల్పి హరిజనులలో నిరక్షరాస్యతను తగ్గించటానికి ప్రయత్నించాడు.

చిలకమర్తికి తెలుగు, సంస్కృత, ఆంగ్ల భాషలలో అపార పాండిత్యము కలదు. తాను వివరించవలసిన విషయమును అత్యంత సూక్ష్మంగా జనబాహుళ్యమునకు అర్ధమయ్యే దీతిలో వ్రాసేవాడు. బ్రిటీష్ పాలన యందు భారతీయులకు జరుగుచున్న ఆర్థిక దోపిడీని చిలకమర్తి చిన్నపద్యములో స్పష్టముగా వివరించెను.

భరతఖండంబు చక్కని పాడియావు

హిందువులు లేగదూడలై యేడ్చుచుండ

తెల్లవారను గడుసరి గొల్లవారు

పిదుకుచున్నారు మూతులు బిగియకట్టి

బ్రహ్మ సమాజ నాయకుడైన కేశవచంద్రసేన్, ప్రార్థనా సమాజ నాయకుడైన మహదేవ గోవింద రనడేలు చిలకమర్తికి ఆదర్శప్రాయులు. వారి బోధనలకు ప్రభావితుడై జీవితాంతం సంఘసంస్కరణల కోసం కృషి చేసాడు. అనేక నాటికలను రచించాడు. ఈ రచనలు వీరేశలింగం ప్రశంసలు పొందాయి. ఇతడి రచనలలో 'గయోపాఖ్యానం', 'ప్రసన్న యాదవం', 'గణపతి' బహుళ ప్రజాదరణ పొందాయి.

చిలకమర్తి రచయితగా మాత్రమే గాక పత్రికారంగంలో కూడా కృషి చేసాడు. సరస్వతి అను పత్రికకు సంపాదకుడిగా వ్యవహరించాడు. అతడు స్వయంగా మనోహర' అను మాస పత్రికను 'దేశమాత' అను వారపత్రికను ప్రారంభించాడు. తన 42వ ఏట కన్నులు దెబ్బతిని, దృష్టిని కోల్పోయి తదనంతరం 'అంధకవి' గా పేర్గాంచాడు. 1907లో ప్రసిద్ధ బెంగాల్ నాయకుడు బిపిన్

చంద్రపాల్ ఆంధ్రాలో పర్యటనకు వచ్చిన సందర్భములో ఆయన ఉపన్యాసములను తెలుగులోకి అనువదించి తెలుగువారి అభిమానమును పొందాడు.

**గిడుగు వెంకట రామమూర్తి :-**

వ్యావహారిక భాషా ఉద్యమ పితామహునిగా ప్రసిద్ధిచెందిన గిడుగు వెంకట రామమూర్తి ఆంధ్రదేశ సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమంలో ముఖ్యపాత్ర వహించాడు. చిన్నయసూరి తర్వాత మరుగున పడిపోయిన వ్యవహారిక భాష కోసం తన జీవితాంతం కృషి చేసాడు. 1862లో నేటి ఒరిస్సాలోని గంజాం జిల్లాలోజన్మించి, విజయనగరంలో విద్యనభ్యసించి ఉపాధ్యాయవృత్తిని స్వీకరించాడు. పర్లాకిమిడి ప్రాంతంలో 'సవరుల జాతి' నివసించేది. వారి భాషకు లిపి లేదు. రామమూర్తి సవర భాషనే కాక, ఆ ప్రజల ఆచార వ్యవహారాలు పరిశీలించి గ్రంథాలను రచించి తెలుగు లిపిలో ప్రచురించాడు.

తెలుగు నేర్చుకోవటానికి గ్రంధిక భాష ఆటంకముగా వున్నదని అతడు భావించాడు. భాష వ్యాప్తి చెందాలంటే వ్యావహారిక భాషలో రచనలు జరగాలని ప్రచారం చేసాడు. 'తెలుగు' అనే పత్రికను స్థాపించి గ్రాంధిక భాషా వాదుల వాదాన్ని సద్దతులను ఖండించాడు. "పండిత భిషక్కుల భాషా భేషజం" అనే వ్యాసములో శుష్కపదం రుంబరాలను దుయ్యబట్టాడు. 1925లో తణుకులోజరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తులో గిడుగు వ్యవహారిక భాషను సమర్థిస్తూ ఉపన్యసించాడు. వివిధ కళాశాలలను సందర్శించి వ్యవహారికి భాష గొప్పదనాన్ని చాటి చెప్పాడు. గిడుగు భావనలు నచ్చని అనేక మంది పండితులు గిడుగుపై ధ్వజమెత్తినారు.

జీవితాంతం వ్యవహారిక భాష స్థాపనకు కృషి చేసి "గిడుగు పిడుగు"గా ప్రశంసలు పొందారు. గిడుగు ప్రయత్నాలకు గురజాడ అప్పారావు మద్దతు ఇచ్చారు. ప్రముఖ కవి పురిపండ అప్పలస్వామి అభిప్రాయంలో "గిడుగు, గురజాడల కలయిక అపూర్వమైనది, చారిత్రాత్మకమైనది". వారి కలయిక వాడుక భాషోద్యమానికి పునాదులు వేసినది". జీవితాంతం వ్యవహారికి భాషాభివృద్ధికి కృషి చేసిన రామమూర్తిగారు 1940 జనవరి 24న మరణించారు.

## 10.3 ఆంధ్రదేశంలో జాతీయతాభావం లేక రాజకీయ చైతన్యం ఆవిర్భవించడానికి కారణాలు-పరిచయం:-

19వ శతాబ్దం చివరి భాగం నాటికి భారత ప్రజలలో జాతీయతా భావాలు పెరిగి 1885 డిశంబరు 28న జాతీయ కాంగ్రెస్ స్థాపనకు దారి తీసినది. భారతదేశంలో మిగిలిన ప్రాంతాలలోజాతీయతా భావానికి దోహదపడిన పాశ్చాత్య విద్య, పత్రికలు, రవాణా సౌకర్యాలు, సాంస్కృతిక పునరుజ్జీవనం మొదలైన అంశాలు ఆంధ్రదేశంలో కూడా జాతీయతా భావానికి కారణమయ్యాయి. ఈ పాఠంలో ఆ అంశాలు వివరించబడినాయి.

19వశతాబ్దం చివరి భాగం నాటికి భారతదేశంలో జతీయతా భావం ప్రారంభమైనది. ఆంగ్ల విద్యా విధానం, ఆధునిక రవాణా సౌకర్యాలు, వార్తా పత్రికలు జాతీయతా భావ పెరుగుదలలో ప్రముఖ పాత్ర వహించాయి. పాశ్చాత్య హేతువాద భావాలు చదువుకున్న భారతీయులపై ప్రభావాన్ని చూపాయి. వీటన్నిటి ఫలితంగా చదువుకున్న మధ్యతరగతి వర్గం ఏర్పడింది. 1876లో సురేంద్రనాథ్ బెనర్జీ 'ఇండియన్ అసోసియేషన్' స్థాపించి మధ్యతరగతి ప్రజలలో రాజకీయ చైతన్యం కలిగించటానికి ప్రయత్నించాడు. ఇల్బర్టుబిల్ వివాదం కూడా భారత మధ్యతరగతిలో రాజీకీయ చైతన్యాన్ని పెంచినది. భారతదేశంలో 19వ శతాబ్దం మధ్య భాగం నుండి జరిగిన సంఘసంస్కరణలు ప్రజలలో సామాజిక చైతన్యాన్ని, తద్వారా రాజకీయ చైతన్యాన్ని పెంచాయి. పైన తెలిపిన అన్ని సంఘటనల సమాహారంగా 1885 డిశంబర్ 28న 'భారతీయ జాతీయ కాంగ్రెస్' స్థాపించబడినది.

ఆంగ్లేయులకు వ్యతిరేకంగా మిగిలిన భారతదేశంతో పాటు ఆంధ్రదేశంలో కూడా జాతీయతా భావాలు వ్యాప్తి చెందాయి. 19వ శతాబ్ది ప్రారంభంలో సాంఘికంగా, రాజకీయంగా చాలా వెనుకబడియున్న ఆంధ్రులు 19వ శతాబ్దం చివరి నాటికి జాతీయతా భావాలతో చైతన్యవంతులైనారు. ఫలితంగానే 1885లో బొంబాయిలో జరిగిన ప్రథమ జాతీయ కాంగ్రెస్ సమావేశానికి అనేక మంది ఆంధ్రులు ప్రతినిధులుగా వెళ్ళినారు. 1886లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలకు ఆంధ్రదేశం నండిడి 21 మంది సభ్యులు పాల్గొన్నారు. 1891లో నాగపూర్‌లో జరిగిన కాంగ్రెస్ మహాసభలకు ఆంధ్రాకు చెందిన ఆనందాచార్యులు అధ్యక్షత వహించారు. జాతీయతా భావాలు ఆంధ్రులలో వ్యాప్తి చెంది అనేక మంది ఆంద్రులు జాతీయ కాంగ్రెస్‌లో, జాతీయోద్యమంలో ప్రముఖ పాత్ర వహించడానికి అనేక అంవాలు దోహదపడ్డాయి.

## 10.3.1 సంఘ సంస్కరణోద్యమాలు :-

19వ శతాబ్దిలో ఆంధ్రదేశంలో పలువురు మేధావులు, ఆలోచనాపరులు, తాత్వికులు, కవులు, సంస్కర్తలు అవతరించి, వారి సిద్ధాంతాలు, రచనలు,సంస్కరణలు, సంస్థల ద్వారా ఆంధ్రులలో రాజకీయ, సామాజిక చైతన్యానికి కారకులైనారు. వీరిలో గాజుల లక్ష్మీనరసుశెట్టి, కందుకూరి వీరేశలింగం, రఘుపతి వెంకట రత్నం నాయుడు, దేశిరాజు పెదబాపయ్య, పైడా రామకృష్ణయ్య, చిలకమర్తి లక్ష్మీనరసింహం, గురజాడ అప్పారావు మొదలగు వారు ప్రముఖులు. వీరందరి కృషి ఫలితంగా ఆంధ్రులలోహేతువాదం, మానవతావాదం, ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ మొదలగు సిద్ధాంతాలు వ్యాప్తి చెంది సాంఘిక, సాంస్కృతిక చైతన్యాన్ని ప్రజలలో కలిగించాయి.

## 10.3.2 పాశ్చాత్య విద్య :-

ఆంగ్లేయులు ప్రవేశపెట్టిన పాశ్చాత్య విద్య ఆంధ్రులను స్వాతంత్ర్య సమరం వైపుమరల్చటంలోను, జాతీయతా భావాలవ్యాప్తిలోను కీలకపాత్ర వహించినది. ఆంధ్రదేశంలో కూడా క్రైస్తవ మిషనరీలుగుంటూరు, మచిలీపట్నం మొదలైన ప్రాంతాలలోఅనేక ఆంగ్ల పాఠశాలలను, కళాశాలలను, నెలకొల్పి ఆంగ్ల విద్యా బోధనను ప్రారంభించాయి. బందరులో నోబుల్ కళాశాల, రాజమండ్రిలో ప్రభుత్వ కళాశాల, 1885లో ఆంధ్ర క్రైస్తవ కళాశాలను గుంటూరులో ప్రారంభింపబడినాయి. ఆంగ్ల విద్య ఫలితంగా ఉదారవాదర భావాలతో కూడిన మధ్య తరగతి వర్గం అభివృద్ధి చెందినది. స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం మొదలగు భావాలను తెలుసుకోవటానికి అవకాశమేర&పడినది. ఈ విద్యనభ్యసించిన అనేక మంది మధ్యతరతి మేధావులలోజాతీయతా భావాలు అభివృద్ధి చెందాయి.

## 10.3.3 ప్రజాభిప్రాయ సంఘాలు :-

ఆంగ్ల విద్యను అభ్యసించిన అనేక మంది ఆంధ్రులు ఆంగ్లేయుల పాలనలో ప్రజలు అనుభవించుచున్న బాదలను గమనించి ప్రజల ఇబ్బందులను ప్రభుత్వమునకు తెలియటానికి కొన్ని సంఘాలను నెలకొల్పి రాజకీయ చైతన్యానికి నాంది పలికారు. అట్టి వాటిలో 1852లో గాజుల లక్ష్మీనరసు శెట్టి మద్రాసులో స్థాపించిన 'మద్రాస్ నేటివ్ అసోసియేషన్' భారతదేశంలోనే ప్రముఖమైనది. 1884లో పి. రంగయ్యా నాయుడు 'మద్రాస్ మహాజనసభ' నెలకొల్పెను. కాకినాడ సాహిత్య సంఘం, చెన్నపట్నం స్వదేశీ సంస్థ మొదలగునవి ఈ కోవకు చెందినవి. ఇట్టి సంస్థలు ఆయా ప్రాంతాలలో ప్రజలలో రాజకీయ చైతన్యము కలిగించుటలో ముఖ్యపాత్ర వహించాయి.

### 10.3.4 :-

ప్రజలలో చైతన్యాన్ని కలిగించుటలో 19వ శతాబ్దంలో పత్రికలు ప్రధాన పాత్ర వహించాయి. 'సత్యదూత', 'తత్వబోధిని', 'వేదసమాడ్' మొదలైనవి. తొలి దశలో వెలువడిన పత్రికలు. తెలుగులో తొలి రాజకీయ పత్రిక 'ఆంధ్ర ప్రకాశిక' ను 1885లో ఎ.పి. పార్థసారధినాయుడు ప్రారంభించెను. మద్రాసు నుండి గాజుల లక్ష్మీనరసుశెట్టి 'క్రిసెంట్' అను పత్రికను ప్రారంభించెను. స్వాతంత్ర్య సమరంలో అతి కీలకపాత్ర నిర్వహించిన 'కృష్ణా పత్రికను', 1902లో కొండా వెకటప్పయ్య ప్రారంభించారు. వీటితో పాటు 'గౌతమి', 'లోరంజని', 'దేశాభిమాని', 'సుజన', 'వివేకవర్థిని' మొదలగు పత్రికలు సామాజిక, రాజకీయ చైతన్యంలో ముఖ్యపాత్ర వహించాయి.

### 10.3.5 రవాణా సౌకర్యాలు :-

ఆంగ్లేయుల పాలనా కాలంలో అభివృద్ధి చెందిన రవాణా సౌకర్యాలు కూడాఆంధ్రులలో రాజకీయ చైతన్యానికి దోహదపడ్డాయి. నూతన రైలు మార్గాల నిర్మాణం ఈ కాలంలో జరిగినది. వీటిలో 1868లో జరిగిన మద్రాస్ - బొంబాయి రైలు మార్గ నిర్మాణము అత్యంత ప్రధానమైనది. అనేక రాష్ట్ర మరియు జాతీయ రహదారుల నిర్మాణము కూడా జరిగినది. ఈ రవాణా మార్గముల వలన ఒక ప్రాంతంలోజరుగుతున్న విషయాలను ఇతర ప్రాంతాల వారు తెలుసుకోవటానికి, ప్రజల మధ్య పరస్పర సంబంధాలు ఏర్పడటానికి, నాయకులు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతంలో పర్యటించటానికి దోహదపడ్డాయి.

బ్రిటీష్ వారు అనుకరించిన సామ్రాజ్య వాదము, ఆర్థికా దోపిడీ విధానము, వాణిజ్య విధానము ఆంధ్రులలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించినాయి. భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పాటు, వాటి సమావేశాలలో ఆంధ్రులు పాల్గొనడం మొదలైన అంశాలు ఆంధ్రులు జిల్లా కాంగ్రెస్ సంస్థలను ఏర్పాటు చేసి వాటి సమావేశాల ద్వారా ప్రజలలో రాజకీయ చైతన్యం కలుగజేసారు.

### 10.3.6 సారాంశము :-

ఆంధ్రదేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి కందుకూరి వీరేశలింగం, రఘుపతి వెంకటరత్నం నాయుడు, గురజాడ అప్పారావు, కొమర్రాజు వెంకట లక్ష్మణరావు, గిడుగు రామమూర్తి వంటి వారే గాక ఎందరో ప్రముఖులు నిస్వార్థ బుద్ధితో సంఘ సంస్కరణలకు సమాజ శ్రేయస్సుకు కృషి చేసారు. దేశిరాజు పెదబాపయ్య సర్వమానవ సోదర భావాన్ని ప్రబోధించి నమ్మిన విశ్వాసాల కోసం కృషి చేసాడు. బసవరాజు అప్పారావు హరిజనుల పట్ల జరుగుతున్న అత్యాచారాలను గర్హిస్తూ గేయాలు వ్రాసాడు. తరువాత కాలంలో ఉన్నవ లక్ష్మి నారాయణ, త్రిపురనేని రామస్వామి, గోరా అరిగె రామస్వామి మొదలైన వారందరూ సంఘ సంస్కరణల కోసం, సామాజిక చైతన్యం కోసం కృషి చేసారు. ఆంధ్రదేశంలో ఆంగ్లేయులు ప్రవేశ పెట్టిన ఆంగ్ల విద్యా విధానం, వార్తా పత్రికలు, రవాణా సౌకర్యాలు ప్రజలలో జాతీయతా భావాన్ని పెంపొందించినాయి. ముఖ&యంగా కోస్తా జిల్లాలలో వారు నిర్మించిన ప్రాజెక్టులు, రైల్వే లైనులు,స్థాపించిన ఆంగ్ల విద్యాలయాలు ప్రజలలో ఉదార భావాలు, హేతువాద దృక్పథం పెంచడానికి తోడ్పడి ఆ భావనలు సామాజిక, రాజకీయ చైతన్యానికి ప్రాతిపదికలు అయినాయి.

### మాదిరి ప్రశ్నలు :-

1. 19వ శతాబ్దంలో ఆంధ్రదేశంలో సంభవించిన సాంస్కృతిక పునరుజ్జీవనానికి గల కారణాలను తెలియజేయండి.

2. ఆంధ్రదేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనం, సంఘ సంస్కరణోద్యమంలో కందుకూరి వీరేశలింగం గారి పాత్రను వివరించండి.

3. 18వ శతాబ్ది ఆంధ్రదేశంలో జరిగిన సంఘ సంస్కరణోద్యమాలను గురించి ఒక వ్యాసం వ్రాయండి.

4. 19వ శతాబ్ది ఆంధ్రదేశంలో జాతీయతా భావం జనించడానికి దారి తీసిన కారణాలను వివరించండి.

## ఉపయుక్త గ్రంథాలుః


1. Sarojini Regani - Highlights of Freedom Movement in Andhra
2. P. Raghunadha Rao - History of Modern Andrha
3. Triveni - History of Modern Andhra
4. A.V. Koti Reddy - History of Modern Andhra (Tel)
5. J. Durga Prasad - History of andhras (Tel)
6. B.S.L. Hanumantha Rao- History of andhras (Tel)


**M. VIJAYA KUMARI**

# పాఠం –11
# నూతన సాహిత్య ఉద్యమాలు

**లక్ష్యాలు :**

- 19 వ మరియు 20 వ శతాబ్దాలలో ఆంధ్రదేశంలో వచ్చిన నూతన సాహిత్య ఉద్యమాల గురించి విశ్లేషించటం.
- ఆంధ్రదేశంలో ప్రాచీన మూఢనమ్మకాలు, మత విశ్వాసాలు మరియు అంటరానితనం మొదలగు వానికి వ్యతిరేకంగా గుర్రం జాషువా, బోయి భీమన్న, శ్రీశ్రీ రచనలు ఏ విధమైన ప్రభావితం చూపాయో విశదీకరించడం.
- నూతన సాహిత్య ధోరణికి విశ్వనాధ సత్యనారాయణ, రాయప్రోలు సుబ్బారావు మరియు శ్రీశ్రీ లు చేసిన కృషిని అంచనావేయడం.

**పాఠ్యాంశ విషయ నిర్మాణ క్రమం :**


11.1 ఉపోద్ఘాతం

11.2 రాయప్రోలు సుబ్బారావు

11.3 విశ్వనాధ సత్యనారాయణ

    11.3.1 వేయి పడగలు

11.4 గుర్రం జాషువా

    11.4.1 గబ్బిలం

    11.4.2 ఫిరదౌసి

11.5 బోయి భీమన్న

    11.5.1 పాలేరు నాటకం

11.6 శ్రీరంగం శ్రీనివాసరావు (శ్రీశ్రీ)

    11.6.1 మహాప్రస్థానం

11.7 సారాంశం

11.8 ముఖ్య పదకోశం

11.9 నమూనా ప్రశ్నలు

11.10 ఉపయుక్త గ్రంధాలు

## 11.1 ఉపోద్ఘాతం :

ఆంధ్రదేశంలో 19వ మరియు 20వ శతాబ్దాలలో జరిగిన సాంఘిక, మత సంస్కరణ ఉద్యమాల గురించి ముందు పాఠ్యాంశలలో చర్చించుకోవడం జరిగింది. ఈ సంస్కరణ ఉద్యమంలో భాగంగా సాహిత్య పరంగా కొంతమంది సాహితీవేత్తలు 19వ శతాబ్దంలో తమ రచనలు మరియు సాహిత్యం ద్వారా ప్రజలలో చైతన్య ఒరవడి తీసుకు వచ్చారు. వీరిలో రాయప్రోలు సుబ్బారావు, విశ్వనాధ సత్యనారాయణ, గుర్రం జాషువా, బోయి భీమన్న మరియు శ్రీ శ్రీలు గొప్ప కవులుగా ప్రసిద్ధి పొంది తమ రచనల ద్వారా ప్రజా గుర్తింపు పొందారు.

## 11.2 రాయప్రోలు సుబ్బారావు :

రాయప్రోలు సుబ్బారావు 1892 మార్చి 17న గుంటూరు జిల్లా గార్లాపాడులో జన్మించారు. ఈయన పాఠశాల విద్యనుంచే కవితలు పద్యాలు రాయడం ప్రారంభించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లెక్చరర్ గా, రీడర్ గా మరియు ప్రొఫెసర్ గా సేవలు అందించి అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. ఈయన భావ కవితా పితామహుడిగా, నవ్య కవితా పితామహుడిగా పేరు పొందారు. ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము అను తెలుగు గ్రంధమునకు సహాయ సంపాదకుడిగా వ్యవహరించారు. తెలుగు సాహిత్యం పట్ల అభిమానంతో మూడేళ్ల పాటు రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రారంభించిన శాంతినికేతన్ విద్యాలయంలో ఉండి సాహిత్య సాధన చేశారు.రాయప్రోలు సుబ్బారావు ఆధునిక తెలుగు సాహిత్యానికి మార్గదర్శకులు. పాశ్చాత్య సాహిత్య ఉద్యమం నుండి ప్రేరణ పొంది మరియు సంస్కృత సాహిత్యం యెక్క సంప్రాదాయ అనువాదాలను విడిచిపెట్టి సాహిత్యంలో రోమాంటిజమ్ ను తీసుకువచ్చారు. ఆధునిక తెలుగు సాహిత్య మార్గదర్శకులు మరియు అభినవ నన్నయ్య గా పేరు పొందారు.

రాయప్రోలు సుబ్బారావు సాహిత్యం, భారతీయ తెలుగు సంస్కృతి మరియు పాశ్చాత్య ఆలోచనల మిశ్రమ శైలిగా ఉంటుంది. ఈయన ముందుగా సాంప్రదాయ సంస్కృత మరియు తెలుగు మీటర్ ను అనుసరించారు. ముఖ్యంగా ఈయన సాహిత్యంలో ఆధ్యాత్మికత, దేశభక్తి, సామాజిక సంస్కరణలు వంటి అంశాలు పొందుపరచబడ్డాయి. నాడు ఆ నాటి సమజానికి అనుగుణంగా భావ కవితను రూపొందించిన వ్యక్తి. ఈయన రచనలలో ముఖ్యమైనవి 'తృణ కంకణము', 'ఆంధ్రావళి,' 'మిశ్రమంజరి, 'తెలుగు తేట', 'మాధురీ దర్శనం' మొ॥. అనువాదాలలో ముఖ్యంగా 'భజగోవిందము', 'సౌందర్యలహరి', 'లలిత', 'మధు కలశము' ప్రాచుర్యం పొందాయి. తన కవిత్వంలో 'మన వంటి ధీరు లింకెందునూ లేరని' అభిప్రాయం వ్యక్తంచేశారు.

రాయప్రోలు సుబ్బారావు గొప్ప జాతీయతా వాది మరియు తెలుగు బాషాభీమాని. ఈయన తన సాహిత్యంలో సామాజిక అంశాలను ఓడించి దేశ మరియు జాతి అభిమానాన్ని ప్రజలలకి తీసుకొచ్చారు.

ఏదేశమేగినా ఎందుకాలిడినా
ఏ పీఠ మెక్కినా ఎవ్వరేమనినా
పొగడరా నీతల్లి భూమి భారతిని
నిలుపరా నీజతి నిండు గౌరవము

– ముఖ్యమైన ఉదాహరణగా చెప్పవచ్చును.

రాయప్రోలు సుబ్బారావు గారు మరియు గురజాడ అప్పారావు తెలుగు తమ రచనలలో సాహిత్యంలో రెండు ప్రధాన కోణాలలో తమ రచనల ద్వారా ప్రజల అభిమానాన్ని పొందారు. గురజాడ అప్పారావు గారు ప్రాచీన ఆచార వ్యవహారాలు, మత వ్యవహారాల అస్పష్టతపై తమ రచనలను సాగించారు. అయితే రాయప్రోలు సుబ్బారావు గారు నైతిక విలువలను సమాజంలో గుర్తించేలాగా చేశారు. ప్రకృతి చిత్రణ, యువత యొక్క తేజస్సు కోరికలు మరియు ఆంక్షలు తన రచనలలో చూడవచ్చు. రాయప్రోలు ఖండకావ్యాలు, అనువాదాలు కళాఖండాలుగా కీర్తించబడ్డాయి. అంతేకాకుండా ఈయన రాసిన 'జడ కుచ్చులు', 'తెనుగు తోట', 'వానబాల' పాటలు ఆయన బహుముఖ కవితా వైభవానికి నిదర్శనం అని చెప్పవచ్చు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ యొక్క ప్రభావం ఎంతైనా ఉందని చెప్పవచ్చు. వీటికి ఉదాహరణలుగా 'అభ్యర్థన', 'ఊర్వసి' మరియు 'వసంతం' చెప్పవచ్చు. కాళిదాసు మరియు భవభూతి యొక్క గొప్ప రచనలను పరిశీలించారు. వాటి అర్థాలను స్పష్టంగా వివరించారు. 'మేఘసందేశం' యొక్క అద్భుతమైన వైభవాన్ని పునః సృష్టించాడు. అందువలన రాయప్రోలు సుబ్బారావు గారిని అభినవ నన్నయ్యగా పరిగణించబడ్డారు.

రాయప్రోలు సుబ్బారావుగారు నవ్య సాహిత్య పరిషత్ అధ్యక్షునిగా, ఆంధ్ర పండిత పరిషత్ అధ్యక్షునిగా, కేంద్ర మరియు రాష్ట్ర సాహిత్యా అకాడమి సలహాదారునిగా వివిధ హోదా నిర్వహించారు. ఈయనకు 1965లో కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు లభించింది. సాహితీ లోకంలో భావ కవితా యుగ కర్తగా కీర్తించబడ్డ రాయప్రోలు సుబ్బారావు గారు 1984 జూన్ 30 న సికింద్రాబాద్ లో మరణించారు. ఈయన సాహితీ రచనలు నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తూ మరియు నూతన స్ఫూర్తిని ఇస్తాయి.

## 11.3 విశ్వనాథ సత్యనారాయణ :

విశ్వనాథ సత్యనారాయణ 1895, సెప్టెంబర్ 10న కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలంలోని నందమూరు గ్రామంలో జన్మించారు. ఈయన బాల్య జీవితం చాలా సుఖ సంతోషాలతో నిండి ఉంది. విశ్వనాథ సత్యనారాయణ కళాశాల విద్యను అభ్యసించే సమయంలో అనగా 1921 లో మహాత్మ గాంధీ పిలుపుమేరకు కళాశాలను వదలి సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నారు. 1921 నుండి 1926 వరకు ఆంధ్ర జాతీయ కళాశాల మచిలీపట్నంలో అధ్యాపకునికి పనిచేశారు. అంతేకాకుండా కవిగా, పండితునిగా పేరుపొందారు. తరువాత

బందరు నేటి మచిలీపట్నం నేషనల్ కాలేజీ మరియు గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కాలేజిలో స్వల్పకాలం పనిచేశారు. తన రచనలు, ప్రసంగాల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకొచ్చారు. ఆర్థిక దుస్థి ఎదుర్కొన్న సమయంలో కూడా విశ్వనాధ సత్యనారాయణ మంచి కవిగా పేరుపొందారు.

విశ్వనాధ సత్యనారాయణ 1916 లో రచించిన 'విశ్వేశ్వర శతకము' తో తన సాహితీ శైలిని ప్రారంభించారు, తరువాత "ఆంధ్ర పౌరుషము" అనే రచన జాతీయోద్యను స్ఫూర్తితో వ్రాయబడింది. ఈ రచన ప్రజలలో గొప్పచైతన్యాన్ని తీసుకువచ్చింది. ఇతని రచనలలో పాత్ర చిత్రణ, చారిత్రిక అవగాహనా ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. స్వయం వ్యక్తిత్వం గల పాత్రలపై తన రచనల కొనసాగించారు. 'రామాయణ కల్పవృక్షము', 'వేయి పడగలు', 'కిన్నెరసాని పాటలు' ముఖ్యమైనవి. ఈ రచనలలో వేయి పడగలు అత్యంత ప్రసిద్ధమైన నవలగా ప్రజాదారణ పొందింది. ఈ నవల విశ్వనాధ సత్యనారాయణ స్వీయ అనుభవ సారాంశం అని కొందరు సాహితీ వేత్తల అభిప్రాయం.

## 11.3.1 వేయి పడగలు :

ఈ వేయి పడగలు కథను విశ్వదాధ సత్యనారాయణ తన తమ్ముడైన వెంకటేశ్వరరావు చేత వ్రాయించారు. ఇందులోని పాత్రలు తన కుటుంబం మరియు అప్పటి సామాజిక పరిస్థితుల వివరణలతో ముడిపడి వుంటాయి. ఈ నవల ముఖ్యంగా కుల వ్యవస్థ, దేవాలయాలు, కుటుంబవ్యవస్థ సామాజిక అంశాలలో వచ్చిన మార్పులను వివరిస్తుంది. ఈ నవల 1934 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన పోటీలలో బహుమతి సాధించింది. అంతేకాకుండా 1937-38 లో ఆంధ్ర పత్రికలో ధారావాహికంగా కూడా ప్రచురితమైనది. ఈ నవల ప్రారంభం ఒక వినూత్న పద్ధతిలో ఉంటుంది. కాని కథల మధ్య వ్యత్యాసం కనపడుతుంటుంది.

ఉదాహరణకు : ఒక గొల్లవాడు దగ్గర ఒక ఆవు తనకు ఇచ్చే పాలను అమ్మి జీవనం సాగిస్తుంటాడు. కొన్ని రోజుల తరువాత ఆవు సాయంకాలం పాలు ఇవ్వడం మానేస్తుంది. ఒకరోజ ఆ గొల్లవాడు ఆ ఆవును అనుసరించి వెళ్ళాడు. గోవు ఒక పుట్ట దగ్గరకు వచ్చి ఆగడం, అందులో నుండి ఒక తెల్లని సర్పం వచ్చి గోవు పొదుగునుండి పాలు తాగడం గమనించి, తను చూస్తున్నది నిజమా కాదా అని ఆలోచిస్తాడు. ఆ సర్పమునకు అనేక తలలు ఉండటం గమనించి ఆశ్చర్యపోతాడు. ఆదే రోజు రాత్రి ఆ సర్పం అతని కలలో కనపడి అక్కడ దేవాలయం నిర్మించవలసిందిగా చెప్పి మాయమవుతుంది. ఆ తరువాత అక్కడ ఒక గ్రామం వెలసి తదనంతరం అది ఎలా శిధిలమౌతుంది అనే కథ ఆధారంగా కొన్ని పాత్రలు, ఆనాటి సమాజ స్థితిగతులు, సాంఘిక పరిస్థితులలో వస్తున్న మార్పులు చూపించబడతాయి. అంతే కాకుండా ఈ కథలో విశ్వనాధ సత్యనారాయణ సందర్భాన్ని అనసరించి, సాహిత్య విశేషాలు, ధార్మిక విషయాలు, సమాజం గురించి వివరణ చేసారు. ఈ పుస్తకంలో రచయిత ఎన్నో విషయాలు చర్చించారు. కళలు ఆచారాలు, సంప్రదాయాలు, కులాలు, మతాలు, విద్యా విధానాలు తాత్వికత వీటన్నిటి గురించి ఆయన చేసిన వ్యాఖ్యానాలు, గొప్ప సాహితీ ప్రేరణ కలిగిస్తాయి.

మరియొక ఉదాహరణ :

"..... సంఘములో కాని, మతములలో కాని, మరొకదానిలో కాని, మీరెన్ని మార్పులైన తేవచ్చును. ఇంద్రియ నిగ్రహము, మనో నిగ్రహము, తద్వారా భక్తియో జ్ఞానమో కలుగుటకు వీలుండెలా మీరు తెచ్చిన మార్పు శిరోగ్రాహ్యము".

ఈ వాక్యం రచయిత భావాలను అనుసరించి ఈ పుస్తకం అర్థం చేసుకోవడం కాదు మన జీవితంలో ఎదురయ్యే మార్పులని అర్థం చేసుకోవడానికి, అంగీకరించడానికి కూడా ఉపయోగించుకోగల మంచి పుస్తకం అని సాహితీ ప్రియుల అభిప్రాయం. ఇలాంటి ఎన్నో విషయాలు మనం ఈ వేయి పడగలు నవలలో చూడవచ్చు.

ఈ నవలలో అరుంధతీ, ధర్మారావులు నాయకీనాయకులు, ఇందులో కొన్ని పాత్రలు మానుష ప్రపంచాన్ని దాటి పోతాయి. కథాస్థలమైన సుబ్బన పేట ఒక గ్రామం. అది కాలక్రమంలో పాశ్చాత్యలోకపు పెను ప్రభావాలు, ఆధునిక నాగరికతా పోకడలకు పోయి; పలు దుష్పరిణామములకు లోనైంది, అనేది ఇతి వృత్తాంతంగా చెప్పవచ్చు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, భారతదేశ ప్రధానమంత్రి అయి, గొప్ప పదవులు అధిరోహించిన శ్రీ. పి.వి. నరసింహరావు గారు, 1968లో ఈ నవలను హిందీలోకి అనువదించారు. ఆ అనువాదానికి కేంద్ర, సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. తరువాత ఈ నవల వివిధ భాషలలోకి అనువదించబడింది. విశ్వనాథ సత్యనారయణ గారికి డాక్టరేట్లు మరియ కళాప్రపూర్ణ వంటి బిరుదులు ఇచ్చి సత్కరించడం జరిగింది. ఈయన రచించిన శ్రీమద్రామాయణ కల్పవృక్ష మహాకావ్యానికి1970లో జ్ఞానపీఠ పురస్కారం లభించింది. 1976 అక్టోబర్ 18న విశ్వనాథ సత్యనారాయణ మరణించారు. 1996లో ఈయన జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ విజయవాడలో విశ్వనాథ సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరించారు.

## 11.4 గుర్రం జాషువా :

గుర్రం జాషువా సెప్టెంబర్ 28, 1895 న గుంటూరు జిల్లా వినుకొండలో జన్మించారు. ఈయన తండ్రి యాదవ కులానికి చెందినవారు, ఈయన మరియమ్మను కులాంతర వివాహం చేసుకొన్నారు. ఆ నాటి సమాజంలో కులాంతర వివాహ విమర్శలు ఎక్కువగా ఉండేవి. అందుకని ఆయన బాల్యం కష్టంగా జరిగింది. తెలుగు సాహితీ లోకంలో ఒక దిగ్గజ కవి అయి నాటి సమాజంలో ఉన్న లోపాలపై ప్రతిఘటించారు. ఈయన తన అపారమైన జ్ఞానంతో మరియు కుల ఆధారిత వివక్ష కారణంగా అతను ఎదుర్కొన్న పోరాటం ద్వారా, తన సాహిత్యాన్ని విశ్వవ్యాప్త విధానంతో వ్రాసారు. ఈయనును 'మిలీనియం కవి' అని కొనియాడారు. ఈయన రచనలు ముఖ్యంగా సాధారణ ఇతివృత్తాలతో వివరించబడి ఉంటాయి. ఈయన భావ కవిత్వ ధోరణి నుండి బయటకు వచ్చి సామజిక ప్రయోజనం కోసం తమ రచనలను తీసుకువచ్చారు.

గుర్రం జాషువా చిన్న తనంలో అనేక అవమానాలు ఎదుకొన్నారు. అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని ఆనాటి సమాజంలో మూఢచారాల పై తనదైన శైలిలో రచనలు చేసి ప్రశంసలు పొందారు. గుర్రం జాషువా ముందుగా మిషనరీ పాఠశాలలో నెలకు మూడు రూపాయల జీతం పై పనిచేశారు. అటుపిమ్మట1915లో రాజమండ్రిలో సినిమా వాచకుడిగా కొంతకాలం పనిచేసి, తరువాత గుంటూరు లూథరన్ చర్చి నడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయుడిగా 10 సం॥రాలు పని చేశారు. గుంటూరు ఉన్నత పాఠశాలలో తెలుగు పండితతుడిగాను మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమ నిర్మాతగాను పని చేశారు. ఈవిధంగా వివిధ హోదాలలో తన జీవితాన్ని సాగించారు.

ఒకసారి ఒక అవధాన సభలో ఆయన పద్యాలు చదువుతుండగా కొంతమంది ఆయనను తక్కువ కులం అని సభ లోనికి ఎందుకు రానిచ్చారు అని అవమానించారు. దీనితో సమాజంలో ఉన్న మతవిశ్వాసాలను, మూఢ విశ్వాసాలను ప్రతిఘటించాలని నిర్ణయించుకున్నారు.అందువలన ఈయన రచనలు సాహిత్య పరంగా కన్నా కూడా సమాజంలో ఉండే అసమానతలపై జరిగిన రచనలు అని అభిప్రాయ పడతారు.

చిన్నతనం నుండి గుర్రం జాషువాలో సృజనాత్మక శక్తి ఉండేది. బొమ్మలు గీయడం, పాటలు పాడటం చేసేవారు. ఈయనకు తన స్నేహితుడైన దీపాల పిచ్చయ్య శాస్త్రి సహవాసంతో కవిత్వం పై ఆసక్తి పెరిగింది. జూపూడి హనుమచ్ఛాస్త్రి వద్ద 'మేఘసందేశం', 'రఘువంశం', 'కుమార సంభవం' నేర్చుకున్నారు. గుర్రం జాషువా 30 కు పైగా గ్రంధాలు కవితా ఖండికలు వ్రాశారు. వాటిలో ముఖ్యమైనవి 'గబ్బిలం', 'ఫిరదౌసి', 'బాపూజి', 'క్రీస్తు చరిత్ర', 'ఆంధ్ర భోజుడు', 'కొత్తలోకం', 'స్వయంవరం' మొదలైనవి. ఈయన చిన్న తనం నుండి సామాజిక వివక్షకు గురియై తన జీవితాన్ని, శాశ్వత సత్యాలను మనోవికాసం చెపే దిశగా తన రచనలు సాగించాడు.

గుర్రం జాషువా తొలి తెలుగు దళిత కవి. ఈయన కవిత్వంలో ముఖ్యమైనది 'గబ్బిలం'. ఇది ఒక పద్య కావ్యం. ఈ కావ్యం రచించే సమయానికి మనకు ఇంకా స్వాతంత్యం రాలేదు. ముఢవిశ్వాసాలు, కుల వివక్షత ఎక్కువగా ఉండేది. ఈ సమయంలో తన అనుభవాలు ఎలా ఉండేవి అనేది చక్కగా విపులీకరించిన కావ్యం గబ్బిలం.

### 11.4.1 గబ్బిలం :

గుర్తం జాషువా రచనలలో ఈ కావ్యం ఉన్నతమైనది. కాళిదాసు యెక్క మేఘసందేశం తరహాలో ఇది సాగుతుంది. అయితే ఇందులో సందేశాన్ని పంపేది యక్షుడు కాదు. ఒక అంటరాని కులానికి చెందిన కథానాయకుడు తన బాధను కాశీ విశ్వనాధునికి చేరవేయమని గబ్బిలంతో సందేశం పంపడం ముఖ్య కథాంశంగా ఉంటుంది.

ఈయనకు 'కవితా విశారద', 'విప్లకవి', 'కవి సామ్రాట్' బిరుదులు కలవు. అంటరాని తనంలోని అవమానాన్ని, దరిద్రంలోని బాధను తాను స్వయంగా అనుభవించి, రోజు కూలీలుగా పనిచేస్తున్న వారి గాథలను, బాధలను స్వయంగా చూసి రచించిన కావ్యమే గబ్బిలంగా పరిగణించబడింది.

**కావ్యంలోని కొన్ని ఉదాహరణలు :**

"ప్రతిమల పెండ్లి చేయుటకు వందలు వేలు వ్యయించు గాని దుఃఖీత మతులైన పేదల ఫకీరుల శూన్యములైన పాత్రలన్ మెతుకు విదల్పధీ భరతమేదిని ముప్పది మూడు కోట్ల దేవత తెగవడ్డ దేశమున భాగ్యవిహీనుల క్షుత్తులాటుదే".

**సారాంశం :**

దేవుళ్ళకు కళ్యాణం చేయడానికి వందలు వేలు ఖర్చు చేస్తారు కానీ ఆకాలితో భాదపడుతున్న పేదలకు గాని, ఫకీరులకు గాని వాళ్ళ పాత్రలలో అన్నం విదిలించరు. ఈ భారతదేశంలో ముక్కోటి దేవతలు ఉన్నా ఆకలిలో అలమటించే వారికి మాత్రం వాళ్ళ ఆకలి బాధలు తీర్చేవారు లేరు అని సమాజంలో జరుగుతున్న విషయాలను పాఠకులకు వివరిస్తారు.

"ఆలయంబున నీవు వ్రేలాడు వేళ
శివుని చెవి నీకు గొంతు చేరువుగ నుండు
మౌని ఖగరాజ్ఞ! పూజరి లేని వేళ
విన్న వింపుము నాదు జీవిత చరిత్ర!"

దేవుడు కరుణించిన పూజారి వరమియ్యడనేది పాత బడ్డ సామెత. అమ్మా, గబ్బిలమా, శివుడికి పంచముల ఆక్రందనలు విన్నవించే సమయంలో పూజారి గనక విన్నాడంటే నీకు ప్రాయశ్చిత్తం తప్పదు. అంతెందుకు పూజారికి పరమశివుడు కూడా భయపడతాడు. నీవు వివరించే విషయం పూజారికి తెలిసిందని ఆ దేవదేవుడికి అతను కూడా నీమీద కోపగిస్తాడమ్మా! కాబట్టి పూజారి విషయం జాగ్రత్తగా చూసుకో అని హెచ్చరిస్తాడు.

ఇలా ప్రతీ పద్యంలో జాషువా తనదైన శైలిలో ప్రజల కళ్ళముందు ప్రత్యక్షమవుతాడు. ఇక్కడ కథానాయకుడు వర్తించిన తీరు హృదయాలను కదిలించివేస్తుంది. ఎందుకంటే ఆ రోజులలో గుడిలోనికి దళితులకు ప్రవేశం లేదు.

### 11.4.2 ఫిరదౌసి :

1932 లో వచ్చిన ఫిరదౌసి మరియొక ప్రధానమైన రచన. పర్షియన్ చక్రవర్తి అయిన ఘజనీ మహమ్మద్ ఆస్థానంలో ఉన్న ఒక కవి ఫిరదౌసి. ఈ కవికి రాజుగారు మాటకి ఒక బంగారు నాణెం ఇస్తానని చెప్పగా ఆ కవి

పది సంవత్సరాలు కష్టపడి ఒక మహా కావ్యాన్ని రాశాడు. చివరకు అసూయాపరుల మాటలు విని రాజు తన మాట తప్పుతాడు. ఆకవి ఆ వేదనతో ఆత్మహత్య చేసుకుంటాడు. ఈ వృత్తాంతాన్ని జాషువా అద్భుతంగా వర్ణించాడు.

ఇందులో ప్రతి పద్యం ఒక ముత్యం వంటిదని, ఈ కావ్యాన్ని గుర్రం జాషువా మూడు అశ్వాసాలుగా వ్రాశాడు. ఇందు ప్రథమాశ్వాసము, గజనీ మహమ్మద్ భారతదేశంపై వివిధ సమయాలలో దండయాత్ర సాగించడం, తన వంశచరిత్ర మరియు తన విజయ చరిత్రను గ్రంధ రూపంలో వ్రాయమని అడగడం పద్యానికి ఒక బంగారు రూక ఇస్తానని చెప్పడం, రాజు మాట తప్పి వెండి రూకలు ఇవ్వగా ఫిరదౌసి నొచ్చుకొని ధన్నాన్ని తిరస్కరించి నిందిస్తూ లేఖ వ్రాస్తాడు. అపుడు సుల్తాన్ కోపించి ఫిరదౌసినీ వధించమని భటులను పంపడం జరుగుతుంది.

ద్వితీయాశ్వాసములో ఫిరదౌసి భార్య, పుత్రికా సమేతంగా రహస్యంగా నగరం విడిచిపెట్టి అర్ధరాత్రివేళ అడవిలో భయంగా ప్రయణం సాగించడం, తన దురదృష్టానికి చింతించడం. తృతీయాశ్వాసములో భార్య, కుమార్తెలతో దట్టమైన అడవి మధ్యలో చిక్కుకున్న ఫిరదౌసి ఆకలి దప్పులతో అల్లాడుచు ఎటు వెళ్ళాలో తెలియక అయోమయ స్థితిలో ఉండటం, ఇంతలో ఒక బోయవాడు అటుగా వచ్చి ధైర్యం చెప్పడం. గజనీ మహమ్మద్ తన తప్పును తెలుసుకొని 60 వేల బంగారు నాణాలను గా పంపడం, అప్పటికి ఫిరదౌసి మరణించడం, తన తండ్రి మరణానికి కారణమైన ధనాన్ని పుత్రక త్రిప్పి పంపడం జరుగుతుంది. చేసిన తప్పుకు పశ్చాత్తాపంగా సుల్తాను, ఫిరదౌసి నివసించే తూసి నగరంలో కవి పేరు మీద ఒక సత్రాని  నిర్మిస్తాడు. దీంతో కావ్యం ముగిస్తుంది.

గుర్రం జాషువా రచనలలో ముఖ్యమైనవి. రుక్మిణీ కళ్యాణం (1914)  కోకిల (1924), ధృవ విజయం (1925) ఆంధ్ర భోజుడు (1934), బాపూజీ మరియు నేతాజీ (1948), స్వయంవరం (1950), క్రీస్తు చరిత్ర, (1958).

నవయుగ కవి, చక్రవర్తి జాషువా గారికి 1964లో ' క్రీస్తు చరిత్ర'కు  కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, 1970 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం కళా ప్రపూర్ణ బిరుదు లభించాయి. అంతేకాకుండా 1970 లోనే భారతదేశ ప్రతిష్ఠాత్మకమైన పద్మభూషణ్ అవార్డును దక్కించుకున్నారు. ఇంకా ఈయనకు మధుర శ్రీనాధ, శ్రీ కవి కోకిల బిరుదులు కలవు. దళిత చైతన్య కవితా దీప్తిగా గుర్రం జాషువా పేరుపొందారు. వడగాల్పులు ఆయన జీవితం అయితే వెన్నెల నా కవిత్వం అని చెప్తారు. గుర్రం జాషువా గారి రచనలు సమాజంలో నేటికి ప్రముఖ స్థానాన్ని సంతరించుకున్నాయి. 1971 జులై 24న ఈయన గుంటూరు లో మరణించారు.

తన సాహిత్య కాలంలో వస్తున్న సాహిత్యానికి భిన్నంగా, ప్రత్యామ్నాయంగా తనదైన శైలిలో రాసి మెప్పించిన కవి గుర్రం జాషువా. తన సాహితీ ప్రస్థానంలో ఎన్ని అడ్డంకులు ఎదుర్కొన్నారో అన్ని నీరాజనాలు పొందారు. తన సాహిత్య సమయంలో ప్రధానంగా మూడు ధోరణులు కనిపిస్తాయి. అవి భావకవిత్వం, దీనిలో

ప్రముఖులు కృష్ణశాస్త్రి మరియు రాయప్రోలు సుబ్బారావు, రెండవది విశ్వనాధ సత్యనారాయణ గారి సనాతన సాంప్రదాయ కవిత్వం మరియు మూడవది శ్రీశ్రీ అభ్యుదయ కవిత్వం. ఈ మూడింటికి భిన్నంగా ప్రత్యామ్నయ కవిత్వాన్ని గుర్రం జాషువా సృష్టించారు. అంతేకాకుండా కుల, మత వాస్తవికతను, అంటరాని తనాన్ని, పేదరికాన్ని, దోపిడీలను శక్తివంతమైన కవిత్వంగా మలిచారు. అతి సామాన్యమైన మాటలు, చిన్న పదాలు, నిత్యం జనం వాడుకలో ఉపయోగించి అనుసరించే ఆధునిక కవితా సాహిత్య వ్యూహాలను ప్రదర్శించి, గుర్తింపు పొందారు.

## 11.5 బోయి భీమన్న :

బోయి భీమన్న సాహిత్య, సామాజిక చైతన్యాన్ని ఆశించి రచనలు చేసి సాంఘిక దురాచారాలను పోగొట్టారు. బోయి భీమన్న 1911 సెప్టెంబర్ 19న తూర్పుగోదావరి జిల్లా మామిడికదురు గ్రామంలో ఒక హరిజన కుటుంబంలో జన్మించారు. పుల్లయ్య మరియు నాగమ్మ వీరి తల్లిదండ్రులు. పుల్లయ్యకు ఐదుగురు మగపిల్లలు, ఒక ఆడపిల్ల. వీరికి భీమన్న రెండవ సంతానము. బోయి భీమన్న పేదరికంతో పాటు అంటరానితనం వంటి సాంఘిక దురాచారాలను చిన్నప్పటి నుండి అనుభవించాడు.

బోయి భీమన్న గొప్ప రచయిత. ఈయన సుమారు 70 పుస్తకాలు వ్రాశారు. పద్య, గేయ, వచన రచనలతో పాటు నాటకాలను కూడా వ్రాశారు. 1935లో B.A. పూర్తి చేసి1937 లో B.Ed. పూర్తి చేశారు. ఈయనకు విద్యతో పాటు సాహిత్యం పై మక్కువ ఎక్కువ. అంతే కాకుండా Dr. B.R. అంబేద్కర్ వ్రాసిన కొన్ని రచల్ని తెలుగులోకి అనువదించడంతో పాటు బోయి భీమన్న వ్రాసిన 'జయ జయ జయ అంబేద్కర'! దళితులకు జాతీయ గీతమై నేటికి ప్రాధాన్యతను సంతరించు కున్నది అని డా. దార్ల వెంకటేశ్వరరావు వ్యాఖ్యానించారు.

బోయి భీమన్న రచనలతో కుల, మత ప్రస్థావన ఎక్కువగా మానవతా విలువలను పెంపొందించిన జాతీయవాది. దేశభక్తికి అనుగుణంగా ఉంటూ ఆత్మగౌరవంతో జీవించాలని ఆకాంక్షించారు. పురాణ, ఇతిహాసాలు, సాంప్రదాయ సాహిత్యల పేరుతో నేటికి సాహిత్యరచనలు సాగుతున్నాయి. అందువలన ప్రజలంతా సామాజిక సాహిత్యం వైపు మొగ్గు చూపాలని అప్పుడే Dr.B.R. అంబేద్కర్ ఆశించిన సామజిక వ్యవస్థలో ఉండే లోపాలు తెలుస్తాయని గట్టిగా నమ్మిన వ్యక్తి. ఈయన పద్యాలు, గేయాలు నేటి సమాజంలో ఎక్కువ ప్రాచుర్యం పొందాయి.

బోయి భీమన్న కవితలలో ముఖ్యమైనవి, "అనాది కొన నుంచి అనంత తత్వాలకి", "గుడిసెలు కూలిపోతునై", "భీమన్న ఉగాదులు", "మోక్షం నా జన్మహక్కు ", "కూలీ శతకం", "రాగోదయం", "మధుబాల" మరియు "మధుగీత". ఈయన నాటకాలలో ముఖ్యమైనవి, 'ఎలేరు నాటకం – 1938, 'అసూయ ప్రగతి', ' పడిపోతున్న గోడలు', 'వేద వ్యాసుడు', 'ధర్మవాధ్యుడు', 'రాగ వాసిష్టం'. ఈయన వచన రచలలో 'ఏక పద్య

వాఖ్యనం', 'జన్మాంతరవైరం', 'ధర్మంకోసం పోరాటం', 'అంబేద్కరిజం', 'జానపదుని జాబులు' ముఖ్యమైనవిగా పరిగణింపబడ్డాయి.

బోయి భీమన్న చిన్నతనంలోనే అమానుష భావాలతో కూడిన సామాజిక వర్గ దోపిడిని అతి దగ్గర నుండి చూసి సమాజం యొక్క ఔన్నత్యం అనేది మానసిక వికాసంతోనే ఉంటుంది అని గట్టిగా నమ్మిన వ్యక్తి– కవిత్వంలో మానవీయతా కోణాన్ని చూపించడం బోయి భీమన్న రచనలలో ప్రత్యేకత. సమాజంలోని అసమానతలను గుర్తించిన బోయి భీమన్న మనవ సంబంధాల మెరుగుకై ఆరాటపడ్డారు. "తనకు సంఘానికి సామరస్యం కుదిరేదాకా కవిచేసి అంతర్భషిం యుద్దారవమే కవిత్వం" అని తెలిపారు. సోషలిజం లాంటి మాటలు వర్ణించడానికి తప్ప వాటి వల్ల ఉపయోగం లేదంటు – వారందరూ మిలియనీర్లగా మారుతున్న దృశ్యాన్ని, దృక్పధాన్ని కళ్ళకు కట్టినట్లు వివరించారు. సాంఘిక అసమానతలపై ఈయన తన సాహిత్యంలో వివరించడం జరుగుతుంది. ఈయన సాహిత్యంలో నిమ్నవర్గాల సముద్దరణ ఎక్కువగా జరిగిందని సాహితీ వేత్తల అభిప్రాయం.

“ఎంత ప్రజ్ఞ ఉన్నా,
ఎంత ప్రతిభ ఉన్నా
పైరవీలు లేకుండా
పదవులు రావన్న”

అన్న భీమన్న మాటలు సమకాలీన సమాజంపై సంధించిన అక్షరాలు!

మానవత్వం పై తన రచనలలో చెప్పసాగారు, సాటి మనిషి పట్ల ప్రేమానురాగాలు తగ్గిపోయాయి. జీవితం కృతిమంగా తయారైందని మానవత్వం అనేది అత్యంత ప్రధానమైనదని, ఎన్ని పదవులు అలంకరించిన, మానవత లేనప్పుడు, మానవత్వం లేనివాడు మనిషి కాదన్నా! అంటూ ఆ విభిన్న కోణాలలో తన కవిత్వం ద్వారా చెప్పడం జరిగింది.

**పాలేరు నాటకం :**

బోయి భీమన్న రచించిన నాటకాలలో ముఖ్యమైనది. ఇది ఒక సాంఘిక నాటకం. ఈ నాటకంలోని ప్రధాన కథాంశం ఉన్నత కులం నుండి వచ్చిన వనబాల, అవమానాలకు గురి అవుతున్న వెంకన్న పరస్పరం ప్రేమించుకుంటారు. పాలేరుగా ఉన్న వెంకన్న ఉన్నత కులంలో పుట్టిన అమ్మాయిని ప్రేమించే సమయంలో మరి ఎన్ని బాధలను ఎదుర్కొనవలసి వస్తుంది అనేది కళ్ళకు కట్టినట్లు చూపించిన శైలి చాలా గొప్పది. ఇంతే కాకుండా వెంకన్న ఉపకారి అనే మాష్టారు సహాయంతో చదువు నేర్చుకొని, వెంకటేశ్వరరావుగా పేరుపొంది డిప్యూటీ కలెక్టర్ గా ఉన్నత ఉద్యోగం సాధిస్తాడు.

వెంకటేశ్వరరావు తన స్వగ్రామానికి వచ్చి భూస్వాముల దురాగతాలకు అడ్డుకుంటాడు. దళితుల హక్కులను కాపాడాలని అంబేద్కర్ ఆశయాన్ని సాధించాలని రచయిత భావించి సమాజంలో ఉన్న అస్పృశ్యతను, అంటరాని తనాన్ని సాంఘిక దురాచారాలను వెలుగులో తీసుకువచ్చారు. ఈ నాటకంలో వనబాల కూడా ఉన్నత కుటుంబం నుండి వచ్చిన తీరు మూర్ఖ మూఢనమ్మకాలవల్ల ఎన్ని భాదలు పడవలసి వస్తుంది అనేది తెలుస్తుంది. ఈ నాటకం ఆ నాటి సమాజంలో ఉండే వర్ణవ్యవస్థ మరియు భూస్వామ్య వ్యవస్థ వంటివి ఎలా ఉండేవి అనేవి కూడా ప్రధాన అంశాలుగా చెప్పబడ్డాయి.

అంతేకాకుండా "గుడిసెలు కాలిపోతున్నై" అనే కావ్యంలో దళితుల సామాజిక చైతన్యం గురించి, ఓట్ల కోసం వచ్చేవారిని నిలదీయవలసిన భాద్యత ఉందని విశ్లేషించడం జరిగింది. చీమలను శ్రామిక దళితులతో పోల్చి పాములను దోపిడీదారులకు ప్రతీకలుగా చూపించి వర్ణించారు.

'కూలీరాజు' నాటకంలో వర్ణవ్యవస్థతతోపాటు ఆర్థిక అంశాలను చూపించారు. ధర్మం కోసం పోరాటం అనే నాటకంలో దళితులంతా రాజ్యాధికార దిశగా పయనించడానికి తగు సూచనలు చేశారు. అంతేకాకుండా ప్రాచీన సాహిత్యాలు వ్రాసిన వేదవ్యాసుడు, వాల్మీకి మొదలగు వారు దళితులేనని వారు వ్రాసిన గ్రంథాలు కూడా ఆనాటి సమాజ వర్ణనను తెలియచేస్తాయని తాను చెప్పడంలో, అర్థం ఉందని చెప్పడం జరిగింది.

బోయి భీమన్న రచయిత, కవి, విద్యా సంపన్నుడు మరియు పాత్రికేయుడు. ఈయన రచనలు క్రిందిస్థాయి వర్గాలకు సంబంధించిన అంశాలను ప్రతిభింభిస్తాయి. ఈయన ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యుడిగా కూడా వ్యవహరించారు, రాష్ట్ర అనువాద విభాగానికి కొంతకాలం డైరెక్టర్ గా పనిచేశారు. ఇంగ్లీషులో కూడా తన సంకలనాలను ప్రచురించాడు. ఆంగ్ల కవితా సంకలనమైన సెవెన్త్ సీజన్ (severth season) కు మంచి ఆదరణ లభించింది. ఈయన 16 డిసెంబర్ 2005లో మరణించారు. ఈయన పేరుతో "బోయి భీమన్న సాహిత్య పీఠం " అనేది పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం ద్వారా నిర్వహించబడుతుంది. ఈయన పేరుతో జీవన సాఫల్య పురస్కరం, పద్యకవితా పురస్కారం, నాటక పురస్కారం మొదలగు ప్రముఖ సాహితీ వేత్తలకు ఇవ్వడం జరిగింది.

బోయి భీమన్న రచనలపై అనేకమంది పరిశోధనలు చేశారు. వీటిలో ముఖ్యమైనది హైమవతిగారు వ్రాసిన "పాలేరు నుండి పద్మశ్రీ వరకు బోయి భీమన్న". ఈ గంథ్రం పరిశోధన విశ్లేషణ విషయాలలో ప్రేరణ కలిగిస్తుంది. సామజిక చైత్యమే లక్ష్యంగా నైతిక విలువలతో కూడిన సమాజం లక్ష్యంగా, ధ్యేయంగా తన రచనలు సాగినాయి అని పలువురు సాహితీ వేత్తల అభిప్రాయం.

## 11.6 శ్రీరంగం శ్రీనివాసరావు [శ్రీశ్రీ] :

శ్రీశ్రీ గా పిలిచే శ్రీరంగం శ్రీనివాసరావు ఒక అభ్యుదయ కవి. ఈయన 1910 ఏప్రియల్ 30 న విశాఖపట్నంలో జన్మించారు. తలిదండ్రులు పి. వెంకటరమణయ్య మరియు ఆటప్పకొండ. అయితే శ్రీరంగం

సూర్యనారాయణ ఈయనను దత్తత తీసుకున్నారు. పాఠశాల విద్యను విశాఖపట్నంలో అభ్యసించి, మద్రాసు క్రిస్టియన్ కాలేజీలో 1931 B.A. పాస్ అయ్యారు. 1935 లో విశాఖపట్నంలోని SVS కళాశాలలో ప్రదర్శనాకారుడిగా వృత్తి ప్రారంభించారు. ఈయన తెలుగు సాహిత్యం, చలన చిత్రాలలో తన రచనల ద్వారా ప్రసిద్ధి పొందిన కవి మరియు గేయ రచయిత.

శ్రీశ్రీగారు సాహిత్యంలో ఉపయోగించిన శైలి, సామాన్యుడి జీవిత విశేషాలను, ప్రజల సమస్యలను ప్రతిబింబిస్తాయి. ప్రాచీన సాంప్రదాయ ఇతివృత్తాలనుండి సమకాలీన సమస్యలు ప్రతిబింబించేలా తన కవిత్వాన్ని ముందుకు తీసుకు వెళ్లారు. వెంకట రమణయ్య గారి మిత్రుడైన అబ్బూరి రామకృష్ణారావు ఆంధ్రా యూనివర్సిటీలో గ్రంథాలయ అధికారిగా ఉండేవారు. వీరి ప్రోత్సాహం వల్ల శ్రీనివాసరావు అనేక పుస్తకాలను చదివి, రచనలు చేయడం మొదలు పెట్టారు. శ్రీనివాసరావు "విశ్వరూప సందర్శనం" అనే గీతమాలికను 1925లో వ్రాసారు. దీనిని ప్రచురణార్ధము స్వశక్తి కార్యాలయానికి వెళ్ళారు. అక్కడ పరిపండా అప్పుల స్వామి ఆ గీతమాలికను, చూసి చాలా బాగుందని మెచ్చుకొని ఇంత చిన్న వయసులో ఇంత గొప్పగా రాశావు, నీవు భవిష్యత్తులో గొప్ప కవి అవుతావు అని చెప్పి పంపుతారు. శ్రీశ్రీ వ్యక్తిత్వంలో ఎన్నో విరుద్ధమైన భావాలు, విచిత్రమైన సంఘర్షణలు కనిపిస్తాయి. ఈయన రచనలలో 'మహా ప్రస్థానం', 'జగన్నాధుని రథ చక్రాలు', 'గర్జించు రష్యా' వంటివి ముఖ్యమైనవి. తెలుగు సాహిత్యానికి మహా ప్రస్థానం ఒక గొప్ప సాహిత్యపు రచనగా అభివర్ణిస్తారు. 1947లో మద్రాసు వచ్చి తన రచనా వ్యాసాలను కొనసాగిస్తు ఎన్నో గొప్ప రచనలను వ్రాశా .

### 11.6.1 మహాప్రస్థానం :

ఆధునిక తెలుగు సాహిత్యంలో శ్రీశ్రీ మహాప్రస్థానానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఆధునిక సాహిత్యంలో కొత్తదనాన్ని, అభ్యుదయ భావాలను శ్రీరంగం శ్రీనివాసరావుగారు కొత్తగా విశ్లేషించారు. ఈ మహాప్రస్థానంలో మొత్తం నలభై కవితలు ఉంటాయి. ఇవి కార్మిక, కర్షక మరియు శ్రామిక వర్గాలను ఉత్తేజ పరిచేవిగా ఉంటాయి; ఈ కవితా సంకలనం 1934 మరియు 1940 మధ్య జరిగింది. అయితే ఈ దశకంలో అనగా 1930 లో ప్రపంచంలో ఆర్థిక మాంద్యం ఏర్పడి చాలామంది నిరుద్యోగులుగాను మరియు వివిధ వర్గాలుగా విభజించబడి, చేయడానికి వృత్తలేక నిరాశ్రయులయ్యారు. అందువలన ఈ దశకాన్ని 'హంగ్రీ– త్రస్టీ' గా అభివర్ణిస్తారు. ఈయన సాహిత్య శైలి ముఖ్యంగా సామాజిక అంశాలతో, సాంఘిక పరిణామాలలో వివరించబడింది. ఈ మహాప్రస్థానంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, చారిత్రక అంశాలు, దోపిడీదారుల వ్యవస్థలు గురించి విపులంగా రాశారు.

మరో ప్రపంచం, ప్రపంచం,
మరో ప్రపంచం పిలిచింది,
పదండి ముందుకు,
పదండి తోసుకు !

పోదాం పోదాం పైపైకి!
కదం త్రొక్కుతూ,
పదం పాడుతూ,
హృదయాంతరాళం గర్జిస్తూ –
పదండి పోదాం,
వినబడలేదా
మరో ప్రపంచపు జలపాతం ?
దారి పొడవునా గుండె నెత్తురులు
తర్పణ చేస్తూ పదండి ముందుకు !

హరోం! హరోం హర! హరోం! హరోం! హరోం హర! హరోం! అంటూ యుద్ధ నినాదం చేస్తూ కదలమన్నారు శ్రీశ్రీ. ఈ గేయంలో తాను స్మరిస్తే పద్యం, అరిస్తే వాద్యం అని చెప్పుకున్నారు.

జయభేరి అనే కవితలో నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిస్తాను అంటూ సాగే ఈ గేయంలో తన వల్ల అయ్యేది తాను చేయగలగడం ముఖ్యమని వివరించారు.

అంతేకాకుండా ఈ మహాప్రస్థానం పుస్తకానికి 1940లో చలం రాసిన పీఠికను తెలుగు సాహిత్యంలో వచ్చిన పీఠికలలో గొప్పది అని చెప్పసాగారు. ఈ పుస్తకం ఎలా చదవాలో ఎవరు చదవాలో ఎందుకు చదవాలో ఈ పీఠిక నిర్ణయిస్తుంది. ఈ మహాప్రస్థానం కవితకు గొప్ప ప్రాచుర్యం ఏర్పడింది . కవిసామ్రాట్ విశ్వనాధ సత్యనారాయణ, శ్రీశ్రీకి అభిమానపాత్రుడు. 1950లో మహాప్రస్థానం మొట్ట మొదటిగా నళినీ మోహన్, ఆర్థిక సహాయం వల్ల ప్రచురణ పొందింది . ఈ నళినీ మోహన్ పూర్తిపేరు ఉండవల్లి సత్యనారాయణ. ఈ పుస్తకాన్ని 1938 లో అకాల మరణం పొందిన శ్రీశ్రీ సన్నిహితుడు అయిన కొంపెల్ల జనార్దనరావుకు అంకితం ఇచ్చారు.

కష్టజీవికి ఇరువైపులా నిల్చునేవాడే కవి అని కొత్త నిర్వచనం ఇచ్చిన ప్రజాకవి శ్రీరంగం శ్రీనివాసరావు. "ఏదేశ చరిత్ర చూచినా ఏమున్నది గర్వకారణం, నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయణత్వం" అని కొత్తగా సంచలనం సృష్టించిన మహాకవి. భావ కవిత్వం పై జెండా ఎగురవేసి, అభ్యుదయ కవితా ప్రస్థానాన్ని శ్రీకారం చుట్టాడు.

శ్రీశ్రీ కవిత్వంలో చాలా సామజిక అంశాలు పొందు పరచబడ్డాయి.

పడిపోయినప్పుడు ఆగిపోకూడదు .....
తిరిగి పరిగెత్తడం నేర్చుకోవాలి.....
కోల్పోయినపుడు భాదపడకూడదు .....

మళ్ళీ కష్టపడి సాధించుకోవాలి
ఓటమి అంటే జీవితం ‘అంతం’ కాదు
అది గెలుపుకి అసలైన ఆరంభం

ఇలా చైతన్యాన్ని నింపే కవితలు రాసిన అభ్యుదయ కవిగా అందరి మన్నలను శ్రీశ్రీ పొందారు.

మరియెక ఉదాహరణ :

రాని రాని వస్తే రాని !
కష్టాల్, నష్టాల్, కోపాల్,
తాపాల్ శాపాల్ రాని!
వస్తే రాని తిట్లు, ఆటు,
పోట్లు రాని! రాని, రాని!

ఇవి ఆనాటి సమాజంలో ఉన్న సాంఘిక అసమానతలు పారద్రోలి ప్రజలలో స్ఫూర్తిని కలిగించాయి. కవిత్వాన్ని జీవితానికి చేరువగా తీసుకువచ్చిన అభ్యుదయ కవిత్వ భగీరథుడు శ్రీరంగం శ్రీనివాసరావు. ఆంధ్ర సాహిత్యంలో ఉత్తేజం నింపిన మూలవిరాట్ శ్రీశ్రీ. శ్రామిక జీవులలో తిరుగుబాటుకు ఊపిరి పోశాడు. తన కవిత్వాన్ని, వారికోసమే సృష్టిస్థానని ప్రతిజ్ఞ చేశాడు. ' శ్రమైక జీవన సౌందర్యానికి ' సమానమైనది లేదని చెప్పారు. శ్రీశ్రీ మహాప్రస్థానం, మరో ప్రస్థానం, ఖడ్గ సృష్టి అనే కవితా సంకలనాలను నవతరం కవులు పాటించి తాము కవితారంగంలో ప్రవేశించారు. అభ్యుదయ ధోరణిని కళాత్మకంగా వ్యక్తీకరించడం వల్లనే శ్రీశ్రీ కవిత్వం ఈనాడు పత్రికలలో, సినిమాలలో, సుస్థిర స్థానం పొందింది. ఈ విధంగా ' అనితర సాధ్యం నా మార్గం ' అనే మాటను నిలబెట్టుకున్నారు.

శ్రీశ్రీ సినీ గీతాలకు కొత్త వరవడులు సృష్టించారు. మాధుర్యాన్ని గర్జనలకు, హాస్యాన్ని తొణికించారు. ఉత్తేజాన్ని నింపే దేశభక్తి పాటలు రాశారు. 1940లో విడుదలైన కాలచక్రంలో శ్రీశ్రీ మహాప్రస్థానం గీతం కొన్ని మార్పులతో ఉపయోగించారు. అయితే 1950లో వచ్చిన ఆహుతి డబ్బింగ్ చిత్రంలోనే శ్రీశ్రీ సినీ వ్యాసంగం ప్రారంభం అయింది. హిందీ చిత్రాలకు డబ్బింగ్ పాటలు కూడా రాశారు. " ప్రేమయే జనన మరణ లీల" అనేది తన ప్రథమ గీతమని చెప్పుకున్నారు. అంతేకాకుండా తెలుగు సినిమాలలో ఎక్కువ దేశభక్తి గీతాలను రచించిన ఖ్యాతి కూడా ఆయనకే దక్కుతుంది. ఆకలి రాజ్యం, మహానది సినిమాలలో పాటలు ఎంతో ఖ్యాతిని తెచ్చిపెట్టాయి. అల్లూరి సీతారామ రాజు చిత్రంలోని ' తెలుగు వీర లేవర..' కు 1974 లో జాతీయ పురస్కారం దక్కింది. ఆయన చివరి దశలో వ్రాసిన నేటిభారతంలోని 'అర్ధరాత్రి స్వతంత్రం అంధకార బంధురం' అనే విప్లవ గీతానికి 1983లో నంది పురస్కారం లభించింది. ఈయన పెన్ ఇండియా, సాహిత్య అకాడమి, సోల్ ఇండియన్ ఫిల్మ్ రైటర్స్ అసోసియేషన్, ఆంధ్ర విప్లవ రచయితల సంఘం అధ్యక్షులుగా వివిధ హోదాలలో గుర్తింపు పొందారు. ఈయన

15 జూన్ 1983 లో మరణించారు. ఈయన కేంద్ర సాహిత్య అకాడమి అవార్డును 1972లో స్వీకరించారు. ఆయన సాహిత్య రచనలకు కేంద్రప్రభుత్వం ఇచ్చిన గొప్ప గుర్తింపు అని సాహితీ ప్రియులు అభిప్రాయపడ్డారు.

## 11.7 సారాంశము :

19 మరియు 20వ శతాబ్దాలలో ఎందరో సాహితీ వేత్తలు తమ రచనల ద్వారా ప్రజలలో ఉన్న మూఢ విశ్వాసాలను, మత విపక్షలను, అంటరానితనాన్ని రూపుమాపడానికి పూనుకున్నారు. వీరిలో రాయప్రోలు సుబ్బారావు, విశ్వనాధ సత్యనారాయణ, గుఱ్ఱం జాషువా, బోయి భీమన్న మరియు శ్రీశ్రీలు తమదైన శైలిలో సాహిత్యానికి నూతన ఒరవడులు సృష్టించారు. వీరు తమ రచనల ద్వారా ప్రజలలో చైతన్య స్ఫూర్తిని కలిగించి నాటి సమాజంలో ఉన్న రుగ్మతలను తొలగించారు. రాయప్రోలు సుబ్బారావు గారు భావ కవితా పితామహుడిగా దేశభక్తి సామజిక అంశాలపై దృష్టిసారించారు. విశ్వనాధ సత్యనారాయణగారు స్వతంత్ర్య ఉద్యమంలో పాల్గొని కూడా సాహితీవేత్తగా పేరు సంపాదించారు. వీరు నాటి సాంఘిక వ్యవస్థ యొక్క మార్పులపై రచనలు సాగించారు. గుఱ్ఱం జాషువా మరియు బోయి భీమన్న సామాన్య ఇతి వృత్తాంతాలతో సాహిత్యాన్ని రూపొందించి ప్రజలకు అర్ధమయ్యే సరళ శైలిని ఉపయోగించి అంటరానితనం, పేదరికం, దోపిడీదారుల నుండి విముక్తి అనేవి ప్రధాన అంశాలుగా సాహిత్య సేవలను వెలుగులోకి తీసుకువచ్చారు. బోయి భీమన్న సాహిత్యం నిమ్న వర్గాల సముద్దరణకు సంబందించినది అని మానసిక ఔన్నత్యం వలన సమాజ ఉద్దరణ జరుగుతుందని భావించారు. శ్రీశ్రీ సాహిత్య శైలి ఎక్కువగా కార్మిక, కర్షక మరియు శ్రామిక వర్గాల ఉత్తేజానికి సంబంధించి ఉంటుంది. అది విపులంగా కవిత్వంలో చూడవచ్చు. శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేదు అని చెప్పారు. ఈ విధంగా తెలుగు సాహిత్యరచలు చారిత్రక పరంగా సమాజంలో ఉండే అసమానతలను తగ్గించి ప్రజలు ఐకమత్యంతో జీవించే విధంగా రచింపబడ్డాయి. వీరు సాహిత్య అంశాలతో పాటు చారిత్రక అంశాలు కూడా పరిగణనలోనికి తీసుకొని కవిత్వాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చడం మనం గమనించవచ్చు.

## 11.8 ముఖ్య పదకోశం :

ఆధ్యాత్మికత : Spirituality-ఆధ్యాత్మికత అంటే కొన్ని సార్వతిక ఇతివృత్తాలైన ప్రేమ, కరుణ, పరోపకారం, జ్ఞానం, సత్యం గురించి అర్ధంచేసుకోవడం మరియు వివరించడం.

సామాజిక సంస్కరణలు : సమాజంలోని సామాజిక అసమానతలైన మూఢవిశ్వాసాలు, అంటరానితనం తొలగించడానికి మేధావులు, సంఘ సంస్కర్తలు చేపట్టే కార్యక్రమాలు.

వాచకుడు : అనువాదం చేసేవాడు.

అశ్వాసం : ఒక గ్రంథం లేక పుస్తకం యొక్క ముఖ్య వివరణలను అంశాల రూపంలో చెప్పడం

పురాణం : ప్రాచీన కాలంలో జీవించినవారి ఇతి వృత్తాలు – 18 పురాణాలు

ఇతిహాసం : వేదాలలో చెప్పిన విషయాలకు అనుబంధ గ్రంథాల కథల శ్రేణిని సూచిస్తుంది.

ఉదా: రామాయణం, మహా భారతం.

అస్పృశ్యత : సంస్కృత పదం, తాకడానికి లేదు అంటడానికి వీలు లేనటువంటిది . మూఢవిశ్వాసం కు సంబంధించింది.

పీఠిక : ఒక గ్రంథం యొక్క రచయితను మరియు గ్రంథ నేపథ్యాన్ని పరిచయం చేసే వివరణ.

## 11.9 నమూనా ప్రశ్నలు :

1. 19 వ మరియు 20 వ శతాబ్దంలో తెలుగు సాహిత్య రచనలలో విప్లవాత్మక మార్పులపై ఒక వ్యాసం వ్రాయండి?
2. విశ్వనాథ సత్యనారాయణ గారి వేయిపడగలు నవల సారాంశాన్ని వివరించండి?
3. గుర్రం జాషువా సాహిత్య విశేషాలను క్లుప్తంగా వివరించండి.
4. నూతన తెలుగు సాహిత్య శతకంలో బోయి భీమన్న పాత్రను విశదీకరించుము.
5. నేటి సమూచానికి శ్రీశ్రీ రచనల ఆవశ్యకతను కార్మిక, కర్షక రంగాలపై వాటి ప్రభావంను నీవు ఎట్లు వివరిస్తావు?

## 11.10 ఉపయుక్త గ్రంథాలు :


1. తెలుగు సాహిత్య చరిత్ర, ప్రతిభ పబ్లికేషన్స్, హైదరాబాద్, 2004. : Dr. D.N. శాస్త్రి
2. తెలుగులో కవితా విప్లవాల స్వరూపం, విశాలాంధ్ర ప్రచురుణాలయం, 2010 : V. నారాయణ రావు
3. జాషువా, విశాలాంధ్ర పబ్లికేషింగ్ హౌస్, 2013 : J. హనుమచ్చాస్త్రి .
4. సాహితీ భీముడు, ఆంధ్రభూమి 16, డిసెంబర్ 2016 : Ch. అనంత పద్మనాభస్వామి
5. భారతీయ, సాహిత్య నిర్మాతలు, మహాకవి శ్రీశ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు జీవితం, రచనలు), సాహిత్య అకాడమీ, 1999 : B. రాధాకృష్ణ.


**ఆచార్య ఎల్. ఉదయ్ కుమార్**

పాఠం - 12

# ఆంధ్రదేశంలో జాతీయోద్యమం (1885 - 1919)

## 12.0 లక్ష్యం :

1885 నుండి 1919 వరకు ఆంధ్రదేశంలో జరిగిన జాతీయోద్యమ ప్రధాన సంఘటనలను వివరించటం ఈ పాఠం యొక్క లక్ష్యం.

## విషయసూచిక :


12.1 పరిచయం

12.2 ఆంధ్రాలో వందేమాతర ఉద్యమం

- 12.2.1 వందేమాతర ఉద్యమ కాలమునాటి ఆంధ్ర
- 12.2.2 ఆంధ్రలో బిపిన్ చంద్రపాల్ పర్యటన
- 12.2.3 రాజమండ్రి కళాశాల సంఘటన
- 12.2.4 కాకినాడ దొమ్మీ కేసు
- 12.2.5 కోటప్పకొండ సంఘటన
- 12.2.6 తెనాలి బాంబు కేసు

12.3 ఉద్యమ నిర్మాణాత్మక కార్యక్రమాలు - స్వదేశీ ఉద్యమం

12.4 ఆంధ్రాలో హోమ్‌రూల్ ఉద్యమం - పరిచయం

- 12.4.1 హోమ్‌రూల్ ఉద్యమ ప్రభావం
- 12.4.2 ఆంగ్లేయుల వైఖరి
- 12.4.3 ఉద్యమం ముగింపు

12.5 సారాంశము

12.6 నమూనా ప్రశ్నలు

12.7 చదువదగిన గ్రంథాలు


## 12.1 పరిచయం

1885 లో భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన తరువాత మితవాదులు ప్రముఖ పాత్ర వహించారు. 1905 లో లార్డ్ కర్జన్ బెంగాల్ విభజన చేయటంతో అతివాదులు వందేమాతర ఉద్యమాన్ని ప్రారంభించారు. ఆంధ్రదేశంలో ఈ ఉద్యమం ఎంతో ప్రభావాన్ని చూపి అనేక సంఘటనలు జరిగాయి. 1917లో తిలక్, అనిబిసెంట్ ఆధ్వర్యంలో జరిగిన హోంరూల్ ఉద్యమం కూడా ఆంధ్రదేశంలో ప్రభావాన్ని చూపింది.

## 12.2 ఆంధ్రాలో వందేమాతర ఉద్యమం :

భారత స్వాంతంత్రోద్యమ చరిత్రలో 1905వ సంవత్సరం ఒక గొప్ప మలుపు. అప్పటి బ్రిటిష్ రాజ ప్రతినిధి లార్డ్ కర్జన్ 'విభజించు పాలించు' విధానంలో భాగంగా చైతన్యానికి, జాతీయతా భావానికి పుట్టినిల్లు అయిన బెంగాల్‌ను రెండుగా విభజించాడు. కేవలము పరిపాలనా సౌలభ్యం కొరకే బెంగాల్ విభజన జరిగినదని ఆంగ్లేయులు పేర్కొన్నప్పటికీ ఇది స్పష్టంగా హిందూ ముస్లింలను వేరు చేసి స్వాతంత్ర్య సమరాన్ని బలహీనపరచుటకు ఆంగ్లేయులు పన్నిన పన్నాగమే. బెంగాల్ విభజన దేశంలో తీవ్ర సంచలనం కలిగించినది. విభజనకు వ్యతిరేకముగా అతివాద ధోరణులలో ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని కాంగ్రెస్‌లో బాల గంగాధర తిలక్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్ మొదలగు నాయకులు వాదించగా, మితవాదులైన గోపాలకృష్ణ గోఖలే, ఫిరోజ్‌షా మెహతా వంటివారు రాజ్యాంగ బద్ధమైన పోరాటాన్నే బలపరచారు. చివరకు ఈ సిద్ధాంతపరమైన వైరుధ్యాలు 1907లో సూరత్ సమావేశం నాటికి కాంగ్రెస్ అతివాద, మితవాద వర్గాలుగా చీలుటకు దారితీసినవి. కాంగ్రెస్ నందలి అతివాదులు లాల్, బాల్, పాల్ నాయకత్వంలో బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా తీవ్ర పోరాటము చేయుటకు నిశ్చయించినారు.

**12.2.1 . వందేమాతర ఉద్యమకాలం నాటి ఆంధ్ర :** 1885లో భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన జరిగిన నాటి నుండి పలువురు విద్యావంతులైన ఆంధ్రులు కాంగ్రెస్ సమావేశాలకు హాజరైనారు. 1891లో కాంగ్రెస్ నాగపూర్ సమావేశానికి ఆంధ్రుడైన పి. ఆనందాచార్యులు అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ ఉద్యమము జాతీయ స్థాయిలో 1885 నుండి 1905 వరకు విద్యావంతులతో కూడి మితవాద ధోరణిలో సాగినది. ఆంధ్రలో సైతం కాంగ్రెస్ ఉద్యమము చాలా వరకు నామమాత్రంగా ఉండి జాతీయ పోరాటంలో సామాన్య ప్రజల ప్రాతినిధ్యము ఉండేదికాదు. భారత స్వాతంత్ర సంగ్రామము వాస్తవమైన ప్రజా ఉద్యమంగా రూపు దాల్చినది వందేమాతర ఉద్యమంతోనే. ఉత్తర భారతదేశంలో అతివాద నాయకుల నాయకత్వంలో 'వందేమాతరం' ఉద్యమం ద్వారా బ్రిటిష్ పరిపాలన స్తంభించినది. ఆంధ్రలో ప్రారంభము నందు ఈ ఉద్యమ ప్రభావం అంతగాలేదు. అటువంటి పరిస్థితులలో 'వందేమాతరం' ఉద్యమాన్ని ఆంధ్రలో ప్రజా ఉద్యమంగా మార్చుటకు, ఆంధ్రకు ప్రేరణ కల్పించటానికి 'కృష్ణా' పత్రిక సంపాదకుడు శ్రీ ముట్నూరు కృష్ణారావుగారు చేసిన కృషి ఫలితంగా 1907లో బిపిన్ చంద్రపాల్ ఆంధ్రను పర్యటించటంతో ఆంధ్రలో వందేమాతర ఉద్యమం ఒక నూతన మలుపు తిరిగింది.

**12.2.2 .. ఆంధ్రలో బిపిన్ చంద్రపాల్ పర్యటన (1907) :** అతివాద నాయకులలో గొప్ప ఉపన్యాసకునిగా ఖ్యాతిగాంచిన బిపిన్ చంద్రపాల్ పర్యటనను ఆంధ్రలో ఏర్పాటు చేయటంలో ముట్నూరు కృష్ణారావుగారికి రాజమండ్రికి చెందిన గాడిచర్ల హరిసర్వోత్తమరావు, మునగాల రాజా మొదలైన వారు సహకరించారు. వీరి కృషి ఫలితంగా బిపిన్ చంద్రపాల్, ఆంధ్రలో 1907లో పర్యటించి పలు ప్రాంతాలలో బహిరంగ సభలలో ప్రసంగించారు. తొలుత పాల్ కాకినాడలో ఉపన్యసించుటకు వి. పూర్ణయ్య ఏర్పాట్లు చేసాడు. పిమ్మట భూపతిరాజు వెంకటపతిరాజు అధ్యక్షతన విశాఖపట్నంలో పాల్ బహిరంగ సభ జరిగింది. ఏప్రియల్ 19, 20, 23 తేదీలలో పాల్ రాజమండ్రిలో బ్రహ్మాండమైన బహిరంగసభలలో ప్రసింగించారు. రాజమండ్రిలో పాల్ పర్యటన గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఆధ్వర్యంలో జరిగింది. 1907 ఏప్రియల్ 24న మునగాల రాజా, కోపెల్ల హనుమంతరావు మొదలగు వారి ఆధ్వర్యంలో పాల్ విజయవాడలో ప్రసంగించారు. చివరగా 26, 27, 28 తేదీలలో రామదాసు నాయుడు ఆధ్వర్యాన మచిలీపట్నంలో పలు బహిరంగ సభలలో పాల్ ప్రసంగించారు. ఉద్వేగ పూరితమైన పాల్ ప్రసంగాలు ఆంధ్రులను ఎంతో ఉత్తేజపరచినవి. పాల్ ప్రసంగాలన్నింటిని నాటి ప్రజాకవి చిలకమర్తి లక్ష్మీనరసింహం తెలుగులోకి తర్జుమా చేసారు.

పాల్ పర్యటన ఆంధ్రులకు ఒక నూతన శక్తిని కలిగించి, వందేమాతర ఉద్యమం తీవ్రతరమగుటకు దోహదపడింది. దానికితోడు నాడు చిలకమర్తి లక్ష్మీనరసింహంగారి రచనలు సైతం ఆంధ్రులను కదలించినవి. ఆయన రచించిన ఈ క్రింది పద్యము అత్యంత ప్రచారంలోనికి వచ్చింది.

" భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై యేడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పిదుకుచున్నారు మూతులు బిగియగట్టి"

వందేమాతర ఉద్యమము 1911 వరకు కొనసాగినది. ఈ ఉద్యమ కాలంలో ఆంధ్రలో బెంగాల్‌లో జరిగిన రీతిలో పెద్దఎత్తున బంద్‌లు, హర్తాళ్‌లు, ప్రదర్శనలు జరుగకపోయినా కొన్ని ప్రముఖ సంఘటనలు జరిగి ఆంగ్లేయులను ఆందోళన పరచినవి. ఆ సంఘటనలు రాజమండ్రి కళాశాల సంఘటన, కాకినాడ దొమ్మీ, కోటప్పకొండ సంఘటన, తెనాలి బాంబ్ కేసు మొదలైనవి.

**12.2.3 రాజమండ్రి కళాశాల సంఘటన :** వందేమాతరం ఉద్యమ కాలంలో నేరుగా ఆ ఉద్యమంతో సంబంధము కలిగిన సంఘటన ఒకటి రాజమండ్రి టీచర్ ట్రైనింగ్ కళాశాలలో 1907 లో జరిగింది. రాజమండ్రి కళాశాలకు అప్పుడు అమిత జాత్యహంకారి, తెల్లజాతి వాడయిన 'హంటర్' ప్రిన్సిపాల్‌గా ఉండేవాడు. అతనికి 'వందేమాతరం' ఉద్యమమన్న ఏవగింపు. దీనికితోడు ఈ ఉద్యమ కాలంలో విద్యార్థులందరు 'వందేమాతరం' నినాదం కల బ్యాడ్జీలు ధరించేవారు. ఒకరికొకరు ఎదురైనప్పుడు 'వందేమాతరం' అని నినాదం చేసుకునేవారు. ఇటువంటి విధానాలు నచ్చని హంటర్ కళాశాల ప్రాంగణంలో ఎవరూ వందేమాతరం నినాదం గల బ్యాడ్జీలు ధరించరాదని, నినాదాన్ని ఉచ్ఛరించరాదని నోటీసు జారీ చేసాడు. 1907 ఏప్రియల్ 24న కళాశాలలో అర్థ సంవత్సర పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు హాజరైన విద్యార్థులలో పలువురు వందేమాతరం బ్యాడ్జీలు ధరించి వచ్చారు. ప్రిన్సిపాల్ హంటర్ పరీక్ష జరుగుతున్న గదులలో తనిఖీ చేయుటకు వచ్చి ఈ విషయము గమనించి విద్యార్థులందరిని వందేమాతరం బ్యాడ్జీలను తొలగించవలసిందిగా ఆదేశించాడు. ప్రారంభంలో కొందరు విద్యార్థులు ప్రిన్సిపాల్ ఆజ్ఞను మన్నించి బ్యాడ్జీలను తొలగించారు. కానీ అదే కళాశాలలో టీచర్ ట్రైనింగ్‌లోనున్న గాడిచర్ల హరిసర్వోత్తమరావు అందులకు నిరాకరించి గట్టిగా 'వందేమాతరం' అని నినాదం చేసారు. వెంటనే పరీక్ష జరుగుతున్న అన్ని గదులలో విద్యార్థులు తిరిగి బ్యాడ్జీలు ధరించి కళాశాల దద్దరిల్లేట్లుగా వందేమాతరం నినాదాలు చేసారు. ఈ సంఘటనతో ఆగ్రహించిన హంటర్ మొత్తము 222 మంది విద్యార్థులలో 138 మందిని కళాశాల నుండి బహిష్కరించాడు. వీరిలో చాలామంది తల్లిదండ్రులు ప్రిన్సిపాల్‌కు క్షమాపణ తెలియచేసిన పిదప వారిని మరల కళాశాలలో చేర్చుకోవడం జరిగింది. కాని గాడిచర్ల సర్వోత్తమరావును మాత్రం శాశ్వతంగా కళాశాల నుండి బహిష్కరించటం జరిగింది. ఈ సంఘటనే వందేమాతరం ఉద్యమ కాలంలో 'రాజమండ్రి కళాశాల' సంఘటనగా ప్రసిద్ధి చెందినది.

**12.2.4 . కాకినాడ దొమ్మీకేసు :** 1907 మే నెలలో కాకినాడలో ఒక సంఘటన జరిగింది. నాటి కాకినాడ మెడికల్ ఆఫీసర్ అయిన కెప్టెన్ కేంప్ తన నివాసము నుండి కార్యాలయానికి వెళుతుండగా మార్గమధ్యంలో కొందరు చిన్న పిల్లలు అతనిని చూసి 'వందేమాతరం' అని గేలిచేసారు. దీనిని అవమానంగా భావించిన కేంప్ కృష్ణారావు అను బాలుని పట్టుకొని తీవ్రంగా కొట్టాడు. ఈ సంఘటన కాకినాడ పౌరులకు తీవ్ర ఆగ్రహం కలుగచేసినది. రెచ్చిపోయిన పౌరులు ఆనాటి సాయంత్రం కాకినాడలో గల యూరోపియన్ క్లబ్‌పై దాడిచేసి అపార నష్టం కలుగచేసారు. వెంటనే జె.ఎ. కుమ్మింగ్స్ ప్రత్యేక పోలీసు దళంతో ఆ ప్రాంతాన్ని చేరి పరిస్థితిని అదుపు చేసాడు. కేంప్‌ను వెంటనే మద్రాస్‌కు పంపివేసారు. ఈ దొమ్మీ కేసులో 20 మందిని అరెస్ట్ చేసి వారిలో అరిపిరాల లక్ష్మి నరసింహారావు, చిన పేరయ్యా, పెద పేరయ్యలను ప్రధాన నిందితులుగా అభియోగం మోపారు. న్యాయస్థానము విచారణ చేసి క్లబ్‌కు జరిగిన నష్టాన్ని నిందితుల నుండి జరిమానా రూపంలో వసూలుచేసి చిన్న బాలుని అన్యాయంగా కొట్టినందుకు కృష్ణారావు కుటుంబానికి కేంప్ 300 రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలని తీర్పు చెప్పింది. వందేమాతర ఉద్యమంలో ఈ సంఘటన ఆంధ్రులను విశేషంగా స్పందింపచేసినది.

**12.2.5 . కోటప్పకొండ సంఘటన :** వందేమాతరం ఉద్యమకాలంలో ఆంధ్రలో తీవ్ర సంచలనం కలిగించిన సంఘటనలలో కోటప్పకొండ సంఘటన ప్రధానమైనది. కోటప్పకొండ గుంటూరు జిల్లా నరసరావుపేట సమీపాన ఉన్నది. ఇక్కడ ప్రతి శివరాత్రి రోజున లక్షలాది మంది ప్రజలు ఉత్సవంలో పాల్గొనే సందర్భంగా ప్రజలు అనేక ప్రభలను కట్టి దూర ప్రాంతాల నుండి తీసుకొని వచ్చేవారు. ఎడ్ల పందెములను కూడా నిర్వహించేవారు. 1909 ఫిబ్రవరి 8 శివరాత్రినాడు గుంటూరు జిల్లా చేబ్రోలు సమీపాన గల రెడ్డిపాలెంకు చెందిన

చిన్నపరెడ్డి అను యువకుడు తన ఎడ్లతో కోటప్పకొండ చేరాడు. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణలలో పోలీసులు లాఠీచార్జి చేయగా చిన్నపరెడ్డి ఎడ్లలో ఒకటి గాయపడింది. దీనితో ఆగ్రహించిన చిన్నపరెడ్డి తన ఎద్దును గాయపరచిన కానిస్టేబుల్‌ను చితకబాదాడు. దీనితో పోలీసులు చిన్నపరెడ్డిని దగ్గరలో ఏర్పాటు చేసిన తాత్కాలిక పోలీసు ఠాణాలో నిర్బంధించారు. ఈ సంఘటనతో రెచ్చిపోయిన ప్రజలు ఠాణా మీద దాడిచేసి దౌర్జన్యానికి పాల్పడ్డారు. పరిస్థితిని అదుపు చేయటానికి ప్రయత్నించిన పోలీస్ సూపరింటెండెంట్‌పై ప్రజలు రాళ్ళు విసరడంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయము తెలిసిన నరస్సరావుపేటలో ఉన్న సబ్ కలెక్టర్ 'కేర్ హోప్స్' అదనపు దళాలతో కోటప్పకొండకు వెళ్ళి పరిస్థితిని అదుపు చేసాడు. మొత్తంపై ఈ సంఘటనలో **45** మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీటిలో **21** మందికి కఠిన కారాగార శిక్షలు మొత్తము సంఘటనకు బాధ్యుడైన చిన్నపరెడ్డికి మరణశిక్ష విధించారు. ఈ విధంగా కోటప్పకొండ సంఘటన ద్వారా వీర మరణము పొందిన చిన్నపరెడ్డి స్థానిక ప్రజల హృదయాలలో గొప్ప నాయకుడిగా మిగిలాడు.

**12.2.6** **తెనాలి బాంబ్ కేస్ :** వందేమాతరం ఉద్యమ కాలంలో గుంటూరు జిల్లా తెనాలి సమీపాన ఉన్న కంచర్లపాలెం వద్ద ఒక నాటు బాంబు ప్రేలి చెన్నుగాడు అను హరిజనుడు చనిపోయాడు. వెంటనే పోలీసులు ఈ విషయాన్ని విచారణ చేసి బాంబులు తయారుచేసి దేశ ద్రోహానికి పాల్పడుతున్నారనే నెపంతో చుక్కపల్లి రామయ్య, కోటంరాజు, వెంకట్రాయుడు, లక్కరాజు బసవయ్యలను అరెస్ట్ చేసారు. వీరు ముగ్గురిని మద్రాస్ హైకోర్టులో విచారణ చేసారు. మద్రాస్ హైకోర్టునందు ప్రసిద్ధి చెందిన న్యాయవాది టంగుటూరి ప్రకాశం నిందుతుల తరపున వాదించినప్పటికీ న్యాయస్థానం వారిని దోషులుగా నిర్ధారణ చేసి కఠిన కారాగార శిక్షలు విధించింది.

ఈ విధంగా **1907** నుండి **1911** వరకు సాగిన వందేమాతరం ఉద్యమ కాలంలో ఆంధ్రలో జరిగిన సంఘటనలు జాతీయ స్థాయిలో విశేష ప్రాముఖ్యతను సంతరించుకొనక పోయినప్పటికి ఆంధ్రులలో రాజకీయ చైతన్యాన్ని కలిగించి తరువాత కాలంలో జరిగిన ప్రజా ఉద్యమాలలో ప్రధానపాత్ర నిర్వహించడానికి దోహదపడ్డాయి.

## 12.3 ఉద్యమ నిర్మాణాత్మక కార్యక్రమాలు - స్వదేశీ ఉద్యమం :

వందేమాతర ఉద్యమకాలంలో అనేక నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపట్టినారు. వాటిలో స్వదేశీ ఉద్యమం జాతీయ విద్యాలయాల స్థాపన ముఖ్యమైనవి. బెంగాల్ విభజన రద్దుకు, స్వరాజ్య సాధనలో ప్రజలను సమాయత్తం చేయుటకు 'స్వదేశీ' ఒక సాధనముగా జాతీయ కాంగ్రెస్ ఉపయోగించెను. **1906**లో కలకత్తా కాంగ్రెస్ సమావేశంలో "స్వదేశీ" ఉద్యమ పిలుపునిచ్చింది. దీనికి ఆంధ్రులు స్పందించి వందేమాతర ఉద్యమకాలంలో స్వదేశీ ఉద్యమాన్ని సాగించినారు.

ఆంధ్రులు గ్రంధాల ద్వారా నాటకాల ద్వారా గేయాల ద్వారా ప్రచారాల ద్వారా "స్వదేశీ" భావనను ఆంధ్రదేశంలో విస్తృతంగా ప్రచారం చేసినారు. బందరులో గాడిచర్ల, విజయవాడలో అయ్యదేవర కాళేశ్వరరావు, గుంటూరులో వింజమూరి భావనాచార్యులు, కొండా వెంకటప్పయ్య, రాజమండ్రిలో గున్నేశ్వరరావు, విశాఖ, విజయనగరాలలో సి.వై. చింతామణి మొదలగువారు "స్వదేశీ' భావాన్ని, ఉద్యమాన్ని ప్రచారం చేసినారు. శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు రచించిన "భరత ఖండంబు చక్కని పాడియావు" అనే గేయం ఆంధ్రులను మేల్కొల్పినది. సి.ఎస్. వెంకట్రామయ్య రచించిన "ప్రస్తుత పరిస్థితులు" శ్రీ అత్తిలి సూర్యనారాయణరావు రచించిన "హిందూ దారిద్ర్యము" మొదలగు గ్రంధాలు ప్రజలను జాగృతం చేసాయి." వందేమాతరం "కృష్ణా పత్రిక"లు స్వదేశీ ఉద్యమానికి మంచి ప్రచారాన్ని ఇచ్చాయి. స్వదేశీ ఉద్యమం సక్రమంగా నిర్వహించుటకు ఆంధ్రదేశంలో అనేక సంస్థలు ఏర్పడినాయి. **1906**లో మద్రాసు మహాజనసభ సమావేశం జరిగింది. జిల్లా కేంద్రాలలో చేనేత శిక్షణాలయాలను స్థాపించాలని నిర్ణయం తీసుకొన్నది. మద్రాసులో ఏర్పడిన "స్వదేశీ లీగ్" రాజమండ్రిలో ఏర్పడిన 'బాల భారతి సమితి', విశాఖ పట్టణంలో గల "మహిళా భారత సంఘం" బందరులోని యంగ్‌మన్ స్వరాజ్య సమితి మొదలగునవి స్వదేశీ ఉద్యమ నిర్వహణలో ప్రముఖపాత్ర వహించినాయి.

"స్వదేశీ" ఉద్యమ లక్ష్యం ప్రకారం ఆంధ్రదేశంలో విదేశీ వస్తు బహిష్కరణ, స్వదేశీ పరిశ్రమల స్థాపన, స్వదేశీ స్టోర్సు స్థాపన, జాతీయ విద్యా సంస్థల స్థాపన విశేషంగా జరిగినాయి.

**ఉద్యమం జరిగిన తీరు :**

1. విజయనగరం, విశాఖపట్టణం, కాకినాడ, రాజమండ్రి, మచిలీపట్టణం, చీరాల, విజయవాడ, గుంటూరు, తిరుపతి అనంతపూర్లలో అనేక మంది విదేశీ వస్త్రాలను తగుల బెట్టినారు. కోపెల్ల హనుమంతరావులాంటి జాతీయాభిమానులు ఆంగ్లేయులు తనకిచ్చిన లాయరు సర్టిఫికెటును చించివేసారు. అనేక జిల్లా కేంద్రాలలో న్యాయవాదులు న్యాయస్థానాలను బహిష్కరించారు. ప్రముఖ వర్తకులు స్వదేశీ వస్తువులనే విక్రయించగలమని వాగ్దానం చేసారు.

2. స్వదేశీ పరిశ్రమల స్థాపనకు గాను సాంకేతిక పరిజ్ఞానాన్ని గడించేందుకు ఆంధ్ర యువకులను జపాన్ మొదలగు దేశాలకు పంపవలెనని ప్రతిపాదించారు. గుంటూరుకు చెందిన వింజమూరి భావనాచారిగారు చందాలు వసూలు చేసి యువకులను జపాన్ పంపే కార్యక్రమాన్ని చేపట్టినారు. కడప, నెల్లూరు నగరాలలో స్వదేశీ సంఘాలు ఏర్పడినాయి.

3. స్వదేశీ పరిశ్రమలలో ఉత్పత్తి అయిన సరుకులను సరసమైన ధరలలో ప్రజలకు అందించడానికి రాజమండ్రి, కాకినాడ, మచిలీపట్నం మొదలగు ప్రాంతాలలో స్వదేశీ స్టోర్సులు స్థాపించినారు.

4. జాతీయతా భావ పెంపుకు, ఆంగ్ల విద్యాలయాల నుండి బహిష్కృతులైన లేదా స్వచ్ఛందంగా వదలి వచ్చిన విద్యార్థులకు జాతీయ పాఠశాలలు నెలకొల్పినారు. రాజమండ్రి పరిసరాలలో స్థాపితమైన విద్యాలయాలకు కరణం గున్నేశ్వరరావుగారు చాలా ఆర్థిక సహాయం చేసినారు. రాజమండ్రిలో "వందేమాతరం" రాత్రి పాఠశాల, జాతీయోన్నత పాఠశాల నెలకొల్పబడినవి. మచిలీపట్టణంలో జాతీయ కళాశాల స్థాపితమైంది. ఇంకా రామచంద్రాపురం, మండపేట, ఒంగోలు, కడప మొదలగు ప్రదేశాలలో జాతీయ పాఠశాలలు నెలకొల్పబడినాయి.

**ఉద్యమ ప్రాధాన్యత :** వందేమాతర, స్వదేశీ ఉద్యమాలు ఆంధ్రులలో రాజకీయ పరిజ్ఞానాన్ని, స్వదేశీ అభిమానాన్ని పెంపొందించి ఆంధ్ర దేశంలో జాతీయ శక్తులను బలీయం చేసినవి. రాబోయే ఉద్యమాలకు మంచి ప్రాతిపదికను ఏర్పరచినాయి. ఈ కాలంలోనే మరొక వర్గంవారు తీవ్రవాదులై విప్లవ సంఘాలను ఏర్పాటు చేసినారు. దర్శి చెంచయ్య "గదర్" అనే రహస్య సంఘ సభ్యుడు. ఈ విధంగా 1907 నుండి 1911 వరకు సాగిన వందేమాతరం ఉద్యమ కాలంలో ఆంధ్రులు చురుకుగా పాల్గొని రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకొన్నారు.

## 12.4 ఆంధ్రలో హోమ్‌రూల్ ఉద్యమం - పరిచయం :

1911లో రెండవ హార్డింజ్ ప్రభువు బెంగాల్ విభజనను రద్దు చేయడంతో వందేమాతరం ఉద్యమం విజయవంతంగా ముగిసింది. ఈ ఉద్యమం విజయానంతరం జాతీయోద్యమంలో కొంత కాలం నిర్లిప్తత చోటు చేసుకుంది. జాతీయ స్థాయిలో తిలక్, అరవింద ఘోష్ మొదలగు నాయకులు దీర్ఘకాలం కారాగార శిక్షను అనుభవించటం, అరవింద ఘోష్ క్రియాశీల రాజకీయాల నుండి వైదొలగటం, ప్రజలలో మిత వాదుల పట్ల ఏర్పడిన నిరాశ దీనికి కారణాలు. అయితే 1914లో ప్రథమ ప్రపంచ సంగ్రామము ప్రారంభమవటంతో మరల జాతీయ పోరాటంలో నూతన చైతన్యం వచ్చింది. దీనికి హోమ్‌రూల్ ఉద్యమం తిరిగి జీవం పోసింది. ముఖ్యంగా 1915లో అనిబిసెంట్ రాజకీయాలలో ప్రవేశించి హిందూ-ముస్లిం ఐక్యతకు కృషి చేసారు. ఈమె ఐర్లండ్‌లో ఆంగ్లేయులకు వ్యతిరేకంగా జరిగిన హోమ్‌రూల్ ఉద్యమంలో చురుకుగా పాల్గొని విజయానికి తోడ్పడినారు. 1916లో లక్నో వద్ద జరిగిన ఒడంబడికలో మితవాదులు, అతివాదులు, ముస్లింలీగ్‌లు కలిసి పనిచేయుటకు నిర్ణయించారు.

ప్రపంచ యుద్ధ కాలంలో కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఏకమై 'హోమ్‌రూల్' ఉద్యమానికి రూపకల్పన చేసారు. 'హోమ్‌రూల్' అనగా స్వాతంత్ర్యము అని అర్థం కాదు. బాధ్యతాయుతమైన పాలన కొరకు సాగిన ఉద్యమమే హోమ్‌రూల్ ఉద్యమం. స్థానిక ప్రజలకు ప్రాతినిధ్యం లేని ఆంగ్ల పాలనను అనిబిసెంట్ తీవ్రంగా వ్యతిరేకించింది. తిలక్ అభిప్రాయంలో ఈ ఉద్యమం ద్వారా "ఆంగ్లేయులు లేని ఆంగ్లపాలన" సాధించాలి. అంటే ఆంగ్లేయ సార్వభౌమాధికారానికి లోబడి భారతదేశానికి స్వయం పాలన కల్పించడం ఈ ఉద్యమ తీర్మానమును కాంగ్రెస్ ఆమోదించిన పిదప హోమ్‌రూల్ లీగ్‌ను బొంబాయిలో తిలక్, మద్రాసులో అనిబిసెంట్ ప్రారంభించారు. దక్షిణ భారతదేశంలో

హోమ్‌రూల్ ఉద్యమాన్ని విస్తృతంగా ప్రచారం చేయటంలో అనిబిసెంట్ అత్యంత శ్లాఘనీయమైన పాత్రను నిర్వహించారు. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి అభిప్రాయంలో "దేశపు దీనస్థితి ఆలకించుటకు సుముఖత బ్రిటిష్ వారిలో ఎచ్చటను కనబడలేదు. దేశానికి తగిన నాయకుడు ఎవ్వరూ అప్పటికి వెలికిరాలేదు. ఆ సమయంలో శ్రీమతి అనిబిసెంట్ రంగంలో అడుగుపెట్టింది. అట్లు అడుగుపెట్టుటలో మతము నుండి రాజకీయాలలోనికి, దివ్యజ్ఞానమునుండి హోంరూల్‌నకు ఆమె మార్పు చెందినది."

**12.4.1 ఆంధ్రలో హోమ్‌రూల్ ఉద్యమ ప్రభావము :** ఆంధ్రలో హోంరూల్ బాధ్యతను కాంగ్రెస్ గాడిచర్ల హరిసర్వోత్తమరావునకు అప్పగించినది. ఆంధ్రలో హోమ్‌రూల్‌లీగ్ కార్యదర్శిగా హరి సర్వోత్తమరావు నియమించబడి, ఉద్యమ కాలంలో విస్తృతముగా పర్యటనలు చేస్తూ హోమ్‌రూల్ ఉద్యమ ఆవశ్యకతను ప్రజలకు బోధించారు. "భారతదేశపు రాజకీయ పురోగతికి స్వయం పరిపాలనా విధానమే ప్రాతిపదికగా చేసి తద్వారా బ్రిటిష్ సామ్రాజ్యానికి బలం చేకూర్చటం అనేవి హోమ్‌రూల్ లీగ్ యొక్క లక్ష్యములు" అని గాడిచర్ల హరిసర్వోత్తమరావు చాటారు. ప్రజలందరినీ హోమ్‌రూల్ ఉద్యమాన్ని బలపరచవలసిందిగా కోరుతూ పలు కరపత్రాలు విడుదల చేసారు. అంతేకాక ప్రజలను మరింత చైతన్యవంతుల్ని చేయటానికి శ్రీమతి సరోజినీ నాయుడు ఆంగ్లంలో రచించిన (Awake Mother) అను గేయాన్ని 'నూతన హైందవ మాతృగీతము' అను పేరుతో తెలుగులో ప్రచురించారు. స్థానిక ప్రజల ప్రమేయం లేకుండా ఎంతో గొప్ప ప్రభుత్వమైనా పరిపాలనకు యోగ్యము కాదని హరిసర్వోత్తమరావు ప్రజలకు చాటారు.

చిలకమర్తి లక్ష్మీనరసింహం సంపాదకత్వాన వెలువడుతున్న 'దేశమాత' పత్రిక కూడా హోమ్‌రూల్ ఉద్యమకాలంలో ఉద్యమ తీవ్రతను పెంపొందించటానికి కృషి చేసింది. 1916లో హోమ్‌రూల్ నాయకురాలగు అనిబిసెంట్ కూడా ఆంధ్రలో పలు ప్రాంతాలలో విస్తృత పర్యటనలు చేసారు. ఆంధ్ర పర్యటనలలో ఆవిడ "తన దేశంలో తాను విదేశీయుడై, ప్రజా జీవితంలోఉన్నత స్థానములను పొందు అవకాశము లేకుండా జీవితమును సాగించుటకు స్వాభిమానం కలిగిన ఏ మానవుడు అంగీకరించి ఊరుకొనడు. స్వతంత్రత లేకుండా బ్రతుకుట అనునది దినదినము మరణించుట వంటిది" అని ప్రబోధము చేసినది. అంతేకాక భారతీయసంస్కృతిలోని విశిష్టతను ప్రజలకు గుర్తుచేసి ఆంగ్లేయ పాలనలో భారతీయులకు జరుగుతున్న అన్యాయాలను అర్థమయ్యే రీతిలో ప్రజలకు వివరించారు. హోమ్‌రూల్ ఉద్యమాన్ని ప్రచారం చేయడంలో అనిబిసెంట్ ప్రారంభించిన "The new India, Common wheel" అను పత్రికలు అత్యంత శక్తివంతమైన సాధనాలుగా పనిచేసాయి.

**12.4.2 ఆంగ్లేయుల వైఖరి :** మొదటి ప్రపంచ యుద్ధంలో తీవ్ర పరిస్థితులను ఎదుర్కొంటూ వున్న ఆంగ్లేయులకు హోమ్‌రూల్ ఉద్యమము పెద్ద సమస్యగా పరిణమించింది. భారతీయుల నుండి ఏ విధమైన సహాయము రాలేదు. యుద్ధ ఋణములను సేకరించటానికి ప్రయత్నం చేయబోగా కాంగ్రెస్ తీర్మానాలకు అనుకూలమైన సంస్కరణలు చేసే వరకు ప్రభుత్వానికి ఋణాలు ఇవ్వవద్దని రామచంద్రాపురానికి చెందిన న్యాయవాదులు బహిరంగంగానే ప్రకటించారు. ఈ పరిస్థితులలో ఆంగ్ల ప్రభుత్వము 'విభజించు పాలించు' అన్ని సిద్ధాంతము ద్వారా హోమ్‌రూల్ ఉద్యమాన్ని బలహీనపరచుటకు సిద్ధపడింది. దానిలో భాగంగా దక్షిణ భారతదేశంలో జరుగుతున్న బ్రహ్మణ వ్యతిరేకోద్యమానికి ప్రభుత్వము చేయూతను ఇచ్చినది. మద్రాస్ ప్రాంతంలో పలువురు కాంగ్రెస్ వాదులు బ్రాహ్మణ వ్యతిరేకోద్యమంలో పాల్గొని తుదకు వారు జస్టిస్ పార్టీ అనే రాజకీయ పక్షంగా అవతరించారు. కాని ఆంధ్రలో మాత్రము గుత్తి కేశవపిళ్లై వంటి బ్రాహ్మణేతర నాయకులు కాంగ్రెస్‌నే బలపరచి హోమ్ రూల్ ఉద్యమమును నడిపారు. దీనితో ఉద్యమమును బలహీన పరచుటకు ప్రభుత్వము అనిబిసెంట్‌ను నిర్బంధించినది. కాని అనిబిసెంట్ అరెస్ట్‌తో ఉద్యమము మరింత తీవ్రమయినది. ఉద్యమ నిర్వహణ కొరకు 'బిసెంట్ నిధి'ని నెలకొల్పారు. ప్రభుత్వము దమన నీతికి దిగి ఉద్యమకారులపై అనేక నిషేధపు ఆజ్ఞలను జారీ చేసినది.

**12.4.3 ఉద్యమం ముగింపు :** 1917 నాటికి ప్రపంచ యుద్ధం తీవ్రరూపం దాల్చడంతో భారతీయుల సహాయ సహకారాలు ఆంగ్లేయులకు అనివార్యమైంది. ఆ పరిస్థితులలో భారతీయ నాయకులతో సంప్రదించి ఉద్యమాన్ని విరమించి వారి సహాయ సహకారాలను సంపాదించు బాధ్యతను ఆంగ్ల ప్రభుత్వము నాటి భారత వ్యవహారముల కార్యదర్శి అయిన మాంటేగ్ ప్రభువునకు అప్పగించినది. మాంటేగ్ 1917 ఆగస్ట్‌లో భారతదేశానికి వచ్చి నాయకులతో చర్చించి, యుద్ధానంతరము అంచలవారీగా భారతదేశానికి "అధినివేశ ప్రతిపత్తి (Dominion Status) ని ఇచ్చుటయే తమ ప్రభుత్వ ముఖ్య ఆశయము" అని ప్రకటించాడు. మాంటేగ్ ప్రకటన భారతదేశంలో హోమ్‌రూల్ ఉద్యమ

ఉపసంహరణకు ప్రధానంగా దోహదకారి అయినది. అనేకమంది నాయకులు ఉద్యమము ఉపసంహరించి ఆంగ్లేయులకు యుద్ధములో అన్ని విధములుగా సహకరించవలసినదిగా ప్రజలు కోరారు. దీనితో 1917 నాటికే హోమ్‌రూల్ ఉద్యమము అర్థంతరంగా ముగిసింది. యుద్ధము 1918లో ముగిసి 1919లో మాంటేగ్ ప్రకటనకు కట్టుబడి ఆంగ్ల ప్రభుత్వము మాంటేగ్ ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణములను రూపొందించింది. కాని ఇవి ఎంతమాత్రము భారతీయులను తృప్తిపరచలేదు. అంతేకాక 1919లో జరిగిన పలు సంఘటనలు, 1920లో తిలక్ మరణము, గాంధీ నూతనముగా నాయకత్వము చేపట్టడంతో స్వాతంత్ర్య సమరం ఒక కొత్త మలుపు తిరిగింది.

## 12.5 సారాంశము :

ఆంధ్రదేశంలో 1905-1911 ల మధ్య వందేమాతర ఉద్యమంలో భాగంగా అనేక సంఘటనలు జరిగాయి. బిపిన్ చంద్రపాల్ చేసిన పర్యటన ఆంధ్రాలో జాతీయోద్యమానికి నూతన ఉత్తేజాన్ని కలిగించినది. కాకినాడ, తెనాలి, రాజమండ్రి, మొదలైన పట్టణాలలో జరిగిన సంఘటనలు ఉదాహరణలుగా చెప్పవచ్చు. హోంరూల్ ఉద్యమము కూడా ఆంధ్ర ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపి తరువాత జరిగిన సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొనటానికి దోహదపడినది.

## 12.6 నమూనా ప్రశ్నలు :

### 1) వ్యాసరూప ప్రశ్నలు

1. ఆంధ్రాలో జరిగిన వందేమాతర ఉద్యమాన్ని వివరించుము
2. వందేమాతర ఉద్యమంలో గాడిచర్ల హరిసర్వోత్తమరావు పాత్రను తెల్పుము
3. ఆంధ్రదేశంపై హోంరూల్ ఉద్యమ ప్రభావాన్ని వివరించుము

### 2) సంక్షిప్త ప్రశ్నలు

1) బిపిన్ చంద్రపాల్ పర్యటన
2) కోటప్పకొండ సంఘటన
3) తెనాలి బాంబు కేసు
4) కాకినాడ దొమ్మీ కేసు
5) హోంరూల్ ఉద్యమం - అనీబిసెంట్ పాత్ర

## 12.7 చదువదగిన గ్రంథాలు :


1. ఆధునిక ఆంధ్రదేశ చరిత్ర - ఎ.వి. కోటిరెడ్డి - తెలుగు అకాడమీ
2. ఆధునిక ఆంధ్రదేశ చరిత్ర - పి.ఆర్. రావు
3. ఆంధ్రాలో స్వాతంత్రోద్యమ చరిత్ర - సరోజినీ రేగాని - తెలుగు అకాడమీ


- యం. విజయ కుమారి.

పాఠం - 13

# ఆంధ్రదేశంలో జాతీయోద్యమం (1914-1947)

## 13.0 లక్ష్యం :

1919 నుండి 1947 వరకు భారత జాతీయోద్యమంలో భాగంగా ఆంధ్రదేశంలో జరిగిన సంఘటనలను వివరించడం ఈ పాఠం యొక్క లక్ష్యం.

## విషయసూచిక :


13.1 పరిచయము

13.2 ఆంధ్రాలో సహాయ నిరాకరణోద్యమం

13.3 మన్యం పోరాటం - అల్లూరి సీతారామరాజు

13.4 ఆంధ్రాలో సైమన్ కమిషన్ వ్యతిరేకోద్యమం

13.5 ఆంధ్రాలో శాసనోల్లంఘన ఉద్యమం

13.6 1937 - 41 మధ్య జరిగిన సంఘటనలు

13.7 క్విట్ ఇండియా తీర్మానం - ఉద్యమం

13.8 సారాంశము

13.9 నమూనా ప్రశ్నలు

13.10 చదువదగిన గ్రంథాలు


## 13.1 పరిచయము

1920 - 1947 ల మధ్య మహాత్మాగాంధీ నాయకత్వంలో జాతీయ కాంగ్రెస్ సహాయ నిరాకరణోద్యమం, సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం మొదలైన వాటిని నిర్వహించినది. వీటన్నిటి ప్రభావం వలన ఆంధ్రదేశంలో కూడా ప్రజలు పెద్ద ఎత్తున ఈ ఉద్యమాలలో పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు వంటి విప్లవకారులు కూడా ప్రముఖ పాత్ర వహించారు.

## 13.2 ఆంధ్రాలో సహాయ నిరాకరణోద్యమము

భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో గాంధీ నాయకత్వాన 1920 నుండి 1922 వరకు జరిగిన సహాయ నిరాకరణోద్యమము ప్రప్రథమంగా భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్య పునాదులను కదిలించింది. 1917లో మాంటేగ్ ప్రకటనను విశ్వసించిన భారతీయులు హోమ్‌రూల్ ఉద్యమమును ఉపసంహరించి మొదటి ప్రపంచ యుద్ధంలో ఆంగ్లేయుల విజయానికి తమశక్తి వంచన లేకుండా కృషి చేసారు. 1918లో యుద్ధము ముగిసిన పిమ్మట ఆంగ్ల ప్రభుత్వము 1919లో 'మాంటేగ్ ఛేమ్స్‌ఫర్డ్' సంస్కరణములను ప్రవేశపెట్టి రాష్ట్రాలలో ద్వంద్వ ప్రభుత్వాన్ని ప్రవేశపెట్టింది. ఈ చట్టము భారతీయులను ఎంత మాత్రము తృప్తిపరచకపోగా, దేశవ్యాప్తంగా ఆంగ్లేయ వ్యతిరేకతను ప్రజ్వరిల్లచేసింది. దీనిని అదుపు చేయుటకు 1919లోనే ప్రభుత్వము రౌలట్ చట్టం ప్రవేశపెట్టింది. ఈ చట్టం దేశంలో వ్యక్తి స్వేచ్ఛను పూర్తిగా హరించినది.

ఇటువంటి పరిస్థితులలో గాంధీ జాతీయ స్థాయిలో ఉద్యమానికి నాయకత్వం వహించి రౌలట్ చట్టమును ధిక్కరించవలసిందిగా ప్రజలు పిలుపునిచ్చాడు. ఈ సందర్భంగా పంజాబ్ నందలి అమృత్‌సర్‌లోగల జలియన్‌వాలాబాగ్ నందు జరిగిన దారుణ మారణకాండతో దేశమంతా అట్టుడికిపోయింది. దీనికితోడు 1920లో తిలక్ మరణించడంతో, స్వాతంత్ర్యోద్యమ సారధ్యాన్ని పూర్తిగా గాంధీ తన చేతులలోకి తీసికొని, దేశ వ్యాప్తంగా 'సహాయ నిరాకరణోద్యమము'నకు పిలుపు ఇచ్చాడు. జాతీయ కాంగ్రెస్ నాగపూర్‌లో జరిగిన సమావేశంలో సహాయ నిరాకరణోద్యమ తీర్మానాన్ని ఆమోదించినది.

**ఆంధ్రాలో గాంధీ పర్యటన :** సహాయ నిరాకరణోద్యమము ప్రారంభించకముందే గాంధీ దేశ ప్రజల అభిప్రాయ సేకరణ కొరకు నలుమూలలా విస్తృతంగా పర్యటనలు చేసాడు. ఈ పర్యటనలో భాగంగా 1919లో గాంధీ ఆంధ్రను దర్శించి సికింద్రాబాద్, విజయవాడలలో ప్రసంగించారు. విజయవాడలో రామమోహన గ్రంధాలయము వద్ద జరిగిన బహిరంగ సభలో గాంధీ చేసిన ప్రసంగమును స్థానిక నాయకుడగు అయ్యదేవర కాళేశ్వరరావు తెలుగులోకి తర్జుమా చేసారు. అనంతరము మద్రాసు కూడా సందర్శించారు. ఈ పర్యటన ద్వారా గాంధీ టంగుటూరి ప్రకాశం, అయ్యదేవర కాళేశ్వరరావు, సరోజినీ నాయుడు, పట్టాభి సీతారామయ్య వంటి నాయకులను వెలుగులోనికి తీసుకువచ్చారు. దీని ఫలితంగా 1920లో గాంధీ ప్రారంభించిన సహాయ నిరాకరణోద్యమం ఆంధ్రలో జాతీయ స్థాయిలో ఏ మాత్రం తీసిపోని రీతిలో జరిగినది. యావత్ ఆంధ్ర జాతిని స్వాతంత్ర్య సమరంలో ప్రాతినిధ్యము వహించునట్లు చేసి స్వాతంత్ర్య సమరమును నిజమైన ప్రజా ఉద్యమంగా మలచిన ఘనత గాంధీదే. గాంధీ ఆదేశానుసారం మద్రాస్ శాసనసభకు పోటీ చేయుటకు సిద్ధపడిన కాళేశ్వరరావు తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. కొండా వెంకటప్పయ్యగారు మద్రాస్ శాసన సభ్యత్వానికి రాజీనామా చేసారు. మొహియుద్దీన్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ పదవికి రాజీనామా చేసారు. 1920లో మద్రాస్ శాసనసభకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులందరూ ఉపసంహరించుకోవడంతో ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని జస్టిస్ పార్టీ మద్రాస్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నది.

సహాయ నిరాకరణోద్యమ కాలంలో ఆంధ్రలో అత్యంత ముఖ్యమైన సంఘటనలు జరిగాయి. వాటిలో ముఖ్యమైనవి విజయవాడలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశము, చీరాల-పేరాల ఉద్యమం, పెదనందిపాడు పన్నుల నిరాకరణ ఉద్యమం, పల్నాడు పుల్లరి ఉద్యమం, న్యాయస్థానములు, బిరుదులు, విద్యాలయాల బహిష్కరణ మొదలైనవి.

**విజయవాడలో కాంగ్రెస్ కమిటీ సమావేశం :** సహాయ నిరాకరణోద్యమ కాలంలో భారత జాతీయ కాంగ్రెస్ కార్యవర్గం విజయవాడలో సమావేశమైంది. ఈ సమావేశం 1921 మార్చి 31, ఏప్రియల్ 1వ తేదీలలో జరిగింది. ఈ సమావేశానికి గాంధీ, చిత్తరంజన్ దాస్, మోతీలాల్ నెహ్రూ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, మహదేవదేశాయ్, అబ్దుల్ కలాం అజాద్, ఆలీ సోదరులు, హకీం అజ్మత్ ఖాన్ మొదలగు జాతీయ నాయకులందరూ వచ్చారు. ఆంధ్రదేశము నలుమూలల నుండి లక్షలాది ప్రజానీకము ఈ సమావేశాలకు హాజరయ్యారు. విజయవాడలో ఈ సమావేశం జరిగిన ప్రాంతాన్నే నేడు 'గాంధీ నగర్'గా వ్యవహరిస్తున్నారు. ఈ సమావేశంలోనే నాటి జాతీయ కవి గరిమెళ్ళ సత్యన్నారాయణ 'మా కొద్దీ తెల్ల దొరతనము' అనెడి ప్రసిద్ధ గేయాన్ని వ్రాయగా ఆరునెలల శిక్షననుభవించవలసి వచ్చింది. ఈ సమావేశానికి వచ్చిన ప్రజలకు సేవ చేయటానికి గోపాలకృష్ణయ్యగారు చీరాల నుండి 500 మంది 'రామదండు' అనెడి స్వచ్ఛంద దళంతో వచ్చి గాంధీ ప్రశంసలనందుకున్నారు.

విజయవాడలో జరిగిన కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ముఖ్యంగా ఒక కోటి రూపాయలను 'తిలక్ నిధి' పేరిట వసూలు చేయవలెనని నిర్ణయించారు. ఈ నిధితో 20 లక్షల రాట్నములను కొనుగోలు చేసి ఉచితంగా పంపిణీ చేయుటకు నిర్ణయించారు. సమావేశమునకు హాజరైన ప్రజలు తమ ఆభరణములు సైతం 'తిలక్ నిధికి' విరాళంగా ఇచ్చారు. వీరిలో మాగంటి అన్నపూర్ణమ్మ తనకు గల ఆభరణాలన్నిటిని నిధికి సమర్పించినది. 'యామినీ పూర్ణ తిలకం' అనెడి దేవదాసి తన యావత్సంపదను నిధికి సమర్పించి నాటి నుండి గాంధేయ మార్గంలో అనేక ఉద్యమాలలో పాల్గొన్నది. ఈ సమావేశంలోనే ఆంధ్రుడైన పింగళి వెంకయ్యగారు భారత జాతీయ పతాకానికి రూపుదిద్ది కాంగ్రెస్‌కు సమర్పించారు. ఈ పతాకమును కొద్ది మార్పులతో గాంధీ అంగీకరించారు. విజయవాడ సమావేశము ముగిసిన పిదప గాంధీ కాకినాడ, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, గుంటూరు, వేటపాలెం, బాపట్ల, చీరాల, నెల్లూరులను సందర్శించారు. కాంగ్రెస్ సమావేశము, గాంధీ పర్యటన ఆంధ్రపై విశేష ప్రభావాన్ని చూపి సహాయనిరాకరణోద్యమము తీవ్ర రూపం దాల్చుటకు దోహదమయింది.

**చీరాల - పేరాల ఉద్యమం :** ఆంధ్రదేశంలోనేగాక జాతీయస్థాయిలోనే విశేష ప్రాముఖ్యతను సంతరించుకున్న చీరాల-పేరాల ఉద్యమం దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారి సారధ్యంలో జరిగినది. ఆ రోజులలో చీరాల, పేరాల, జాండ్రపేట, వీరరాఘవపేట అను గ్రామములు ఒక రెవిన్యూ యూనిట్‌గా ఉండేవి. ఈ నాలుగు ప్రాంతములనుండి సంవత్సరమునకు 4000 రూపాయలు పన్నుల రూపంలో ప్రభుత్వానికి లభించేది. కాని 1919లో మద్రాస్ గవర్నమెంట్ ఈ నాలుగు ప్రాంతాలలో చీరాల - పేరాలను కలిపి మున్సిపాలిటీగా చేయుటకు నిర్ణయించినారు. దీనివలన ఆ ప్రాంత ప్రజలపై 30,000 రూపాయల పన్నుల భారం పడుతుంది. అందువలన ఈ నిర్ణయాన్ని ఉపసంహరించు కోవలసిందిగా స్థానిక ప్రజలు మద్రాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకున్నారు. కానీ ప్రజల విజ్ఞప్తిని నిర్లక్ష్యము చేసిన ప్రభుత్వం 1920 జనవరి 11న ఒక డివిజనల్ రెవిన్యూ ఆఫీసర్, 11 మంది సభ్యులతో చీరాల-పేరాలను మున్సిపాలిటీగా ప్రకటించింది. 1921లో నాటి మద్రాస్ జస్టిస్ పార్టీ ముఖ్యమంత్రి రాజరామరాయనింగారు చీరాలను సందర్శించి కూడా ప్రజల కోరికను వినుటకు కూడా అంగీకరించలేదు.

ఇటువంటి పరిస్థితులలో ఈ ప్రాంత ప్రజల పక్షాన దుగ్గిరాల గోపాల కృష్ణయ్యగారు నాయకత్వం వహించి పోరాటము సాగించారు. విజయవాడలో జరిగిన కాంగ్రెస్ కమిటీ సమావేశం అనంతరం గోపాల కృష్ణయ్యగారు చీరాల వచ్చి ప్రజలను సమీకరించి తన పోరాటం ప్రారంభించారు. ఈ ఉద్యమంలో ఆయన రూపొందించిన 'రామదండు' నిర్వహించిన పాత్ర అత్యంత సాహసోపేతమైనది. చీరాల-పేరాల గ్రామాలలో నివసిస్తున్న ప్రజానీకాన్ని పూర్తిగా గ్రామములు వదలి ఊరి బయటకు రావలసినదిగా గోపాల కృష్ణయ్యగారు పిలుపునిచ్చారు. ప్రజల కొరకు ఊరిబయట రామదండు సహాయంతో 'రామ్‌నగర్' అనే పేరుతో పర్ణశాలలు నిర్మించారు. ఆయనపై విశ్వాసంతో మొత్తము 15,326 మంది జనాభాలో 13,572 మంది తమ నివాసాలను వదలి ఊరి బయటి పర్ణశాలలో 11 నెలలు నివసించారు. తీవ్రమైన ఎండలకు, వర్షాలకు తట్టుకొని ఇంత మంది ప్రజలు ఇంత సుదీర్ఘకాలం చేసిన ఈ పోరాటము దేశాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తినది. గోపాలకృష్ణయ్య 'ఆంధ్రరత్న'గా ప్రశంసలందుకున్నారు. 1921 సెప్టెంబరులో గోపాలకృష్ణయ్య నిషేధపు ఆజ్ఞలను ధిక్కరించి బర్హంపురం వెళ్ళి అక్కడ ఆంధ్ర మహాసభ సమావేశంలో పాల్గొని ఉపన్యసించడంతో ప్రభుత్వం నిర్బంధించినది. దీనితో చీరాల-పేరాల ఉద్యమము నాయకుడు లేక నీరుగారిపోయింది. అంతేగాక 1922 ఫిబ్రవరి 5న జాతీయ స్థాయిలో గాంధీ సహాయనిరాకరణోద్యమాన్ని నిలిపి వేయడంతో, తీవ్రంగా అసంతృప్తి చెందిన ప్రజలు తమ ఉద్యమాన్ని అసంపూర్తిగా ఉపసంహరించవలసి వచ్చింది. చీరాల-పేరాల ఉద్యమము అసంపూర్ణంగా నిలిపినప్పటికీ, స్వాతంత్ర్య సమరంలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన అధ్యాయమనుటలో సంశయము లేదు.

**పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమము :** సహాయ నిరాకరణోద్యమ కాలంలో ఒక అడుగు ముందుకు పోయి పన్నుల నిరాకరణోద్యమమును దిగ్విజయంగా నడిపిన ఖ్యాతి పెదనందిపాడుకు చెందిన పర్వతనేని వీరయ్యచౌదరిదే. పెదనందిపాడు గుంటూరు జిల్లాలో గల ఒక రెవిన్యూ ఫిర్కా. ఈ ప్రాంతంలో 4000 మంది అనుచరులతో 'శాంతిసేన' ను నెలకొల్పి పన్నుల నిరాకరణోద్యమము నడిపారు. 1921వ సంవత్సరంలో యావత్ భారతదేశంలో ఒక్కపైసా కూడా శిస్తు వసూలు కాని ఏకైక రెవిన్యూ మండలం పెదనందిపాడు. సహాయ నిరాకరణోద్యమ కాలంలో పెదనందిపాడు ఫిర్కా నందలి మొత్తము గ్రామాలలో కల కరణములు, మున్సబ్‌లు మూకుమ్మడిగా రాజీనామా చేసి సంచలనం సృష్టించారు. ఈ ప్రాంతంలో ఉద్యమాన్ని పరిశీలించుటకు కొండా వెంకటప్పయ్య ఉన్నవ లక్ష్మీనారాయణ మొదలగు నాయకులు సైతం పెదనందిపాడు సందర్శించారు. పెదనందిపాడు ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో ప్రభుత్వం ఆందోళన చెంది, దానిని అదుపు చేసే బాధ్యతను నాటి గుంటూరు కలెక్టర్ రూథర్‌ఫర్డ్‌కు అప్పగించినది. రూథర్‌ఫర్డ్ పరిస్థితిని అంచనా వేయుటకు పెదనందిపాడు సందర్శించగా ఆయనను పలకరించువారు కూడా లేక వెనుదిరిగి వచ్చాడు. ఈ ఉద్యమ తీవ్రతను (Board of Revenue) సభ్యుడు హారిసన్ ఇట్లు వర్ణించాడు. "ఈ ఉద్యమాన్ని సహాయ నిరాకరణోద్యమమని, శాసనోల్లంఘనోద్యమమని అందరూ వ్యవహరించారు. కాని వాస్తవానికి ఇది ఒక గొప్ప విప్లవానికి జరిగిన ప్రయత్నమనుట సమంజసము. ఉద్యమము అదుపు చేయటంలో భాగంగా ప్రభుత్వం ఉద్యమానికి సహకరిస్తున్నారనే నెపంతో అనేక మంది నాయకులను అరెస్ట్ చేసింది.

**ఉద్యమం ముగింపు :** పెదనందిపాడులో పన్నుల నిరాకరణోద్యమము పరాకాష్ఠ దశకు చేరిన కాలంలో దురదృష్టవశాత్తు గాంధీ చౌరీచౌరాలో జరిగిన హింసాత్మక సంఘటనకు నిరసనగా దేశ వ్యాప్తంగా జరుపుతున్న సహాయ నిరాకరణోద్యమాన్ని నిలిపివేసాడు. గాంధీ ఆదేశానుసారం పెదనందిపాడులో కూడా ఉద్యమాన్ని నిలిపి వేయాల్సిందిగా వీరయ్యచౌదరిని కొండా వెంకటప్పయ్య కోరాడు. సహాయ

నిరాకరణోద్యమము ఉపసంహరించిన విషయము వీరయ్య చౌదరిని తీవ్ర నిరాశకు గురి చేసింది. అదే సమయంలో వీరయ్య చౌదరిని అంతం చేయుటకు ప్రభుత్వము నిశ్చయించినదనే వదంతులు కూడా వ్యాపించడంతో, విసిగిపోయిన వీరయ్య ప్రభుత్వానికి ఒక క్షమాపణ పత్రమును వ్రాసి ఇచ్చి తన ఉద్యమమును ఉపసంహరించారు. గాంధీ సహాయనిరాకరణోద్యమమును ఏకపక్ష నిర్ణయంగా ఉపసంహరించటం వలన "ఆంధ్ర శివాజీ"గా పేరుపొందిన అత్యంత శక్తివంతుడైన ఒక నాయకునిగా ఎదగటానికి అవకాశంగల పర్వతనేని వీరయ్య ఆ స్థానాన్ని పొందలేకపోయాడని కొందరు చరిత్రకారుల అభిప్రాయం.

**పల్నాడు పుల్లరి సత్యాగ్రహము :** పుల్లరి సత్యాగ్రహం గుంటూరుజిల్లా పల్నాడు ప్రాంతంలో విజయవాడ పరిసర ప్రాంతాలలో జరిగింది. ముఖ్యంగా గుంటూరుజిల్లా పల్నాడు ప్రాంతం బాగా వెనుకబడి ఎక్కువమంది పశుపోషణ జీవనాధారంగా చేసుకున్నారు. వారు తమ పశువులను సమీపమున గల అడవులను తీసుకొని పోయి మేపుకొనేవారు. మేపుకున్నందుకుగాను కంపెనీ ప్రభుత్వ కాలం నుండి వారు పుల్లరి పన్ను కట్టవలసి వుండేది. అయితే 1920-21 మధ్య కాలంలో ఈ ప్రాంతంలో క్షామము రావడంతో స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని కొన్ని రాయితీలు కోరినారు. ప్రజల విజ్ఞాపనలను అధికారులు పెడచెవిన పెట్టడంతో పాటు అనేక ఇబ్బందులను గురిచేసేవారు. ఇదే కాలంలో సహాయనిరాకరణోద్యమం ప్రారంభమైనది. దీనితో ప్రజలు స్థానిక అధికారులకు సహకరించక శిస్తు చెల్లించక పశువులను మేపసాగారు. అట్లు శాసనములను ఉల్లంఘించిన వారి పశువులను ప్రభుత్వము బందెల దొడ్డికి తోలుట ప్రారంభించినది. పశువుల కాపర్లు బందెలదొడ్డిపై దాడిచేసి తమ పశువులను తోలుకుపోవటం మొదలుపెట్టారు. క్రమంగా ఈ ఉద్యమము పల్నాడు ప్రాంతంలో వెల్దుర్తి, జట్టిపాలెం, శ్రీగిరిపాడు, రెండచింతల మొదలగు గ్రామాలకు వ్యాపించినది. పల్నాడు ప్రాంతంలో ప్రభుత్వ పాలన స్తంభించిపోయింది. ఈ ప్రాంతంలో గల ప్రభుత్వాధికారులకు చాకలివాళ్ళు, మంగలివాళ్ళు కూడా సహకరించలేదు. ప్రభుత్వ ఉత్తర్వులను దండోరా వేయుటకు తప్పెట కూడా లేదని దండోరా వేయువారు కలెక్టరుకు సమాధానమిచ్చారు.

ఇటువంటి పరిస్థితులలో ఉద్యమము సమీక్షించటానికి గుంటూరు వచ్చిన నాయకులు ఉన్నవ లక్ష్మీనారాయణ, వేదాంతం నరసింహాచార్యులను కలెక్టరు తన సమక్షమునకు రావలసిందని ఆదేశించగా వారిని తప్పెటలు వాయించుతూ కలెక్టరు సుముఖమునకు తీసికొని పోయినారు. ఈ సంఘటనతో ఆగ్రహించిన కలెక్టరు నాయకులను వ్యక్తిగత పూచీలను కోరగా వారు తిరస్కరించారు. దానితో ఇరువురికి ఒక సంవత్సరం కారాగారశిక్ష విధించాడు. ఈ చర్యతో పల్నాడు ప్రాంతంలో ఉద్యమం మరింత తీవ్రతరమైంది.

**కన్నెగంటి హనుమంతు మరణం :** పన్నులు చెల్లించక పశువులను మేపు ఉద్యమానికి పల్నాడులోని మించాలపాడులో హనుమంతు నాయకత్వం వహించాడు. వారిని అదుపుచేయటానికి 1921 సెప్టెంబరు 23న రిజర్వు పోలీసులు వీరిపై దాడిచేసి 300 పశువులను తోలుకొని పోయిరి. వీరితో హనుమంతు అతని అనుచరులు ఘర్షణకు దిగి రాళ్ళ వర్షము కురిపించిన సందర్భంలో పోలీసులు కాల్పులు జరుపగా కన్నెగంటి హనుమంతు వీరమరణం పొందినాడు.

**న్యాయస్థానములు, బిరుదులు, విద్యాలయాల బహిష్కరణ :** సహాయ నిరాకరణోద్యమ కాలంలో నాయకులేకాక ఆంధ్రలో సామాన్య ప్రజానీకము సైతం అనేక త్యాగాలకు సిద్ధాపడినారు. అనేక మంది న్యాయవాద వృత్తిని స్వస్తిపలికారు. మద్రాసు హైకోర్టునందు న్యాయవాదియైన టంగుటూరి ప్రకాశం పంతులను ఆదర్శంగా తీసికొని ఆంధ్రదేశంలో ప్రసిద్ధి చెందిన న్యాయవాదులైన అయ్యదేవర కాళేశ్వరరావు, పోలసెట్టి హనుమంతయ్య, మాడభూషి నరసింహాచార్యులు, ఉన్నవ లక్ష్మీనారాయణ, నడింపల్లి నరసింహారావు, శిష్టా పురుషోత్తం, సూర్య నరసింహము, ఓరుగంటి వెంకట సుబ్బయ్య, దాసు మధుసూదనరావు,రాజగోపాలరావు మొదలగువారందరూ తమ వృత్తులను విడిచిపెట్టినారు.

సహాయ నిరాకరణోద్యమ కాలంలో ఆంగ్లేయులు ఇచ్చిన 'షమ్స్-ఉల్-ఉలేమా' బిరుదును మోల్వీ జహీద్ హుస్సేన్ ఖాన్ సాహితాబ్ బిరుదును జమాల్ మెయినుద్దీన్ త్యజించారు. అనేకులు మేజిస్ట్రేట్ పదవులకు రాజీనామాలిచ్చినారు. ప్రభుత్వ సహాయంతో నడచుచున్న పాఠశాలలు, కళాశాలలో విద్యనభ్యసించుటకు విద్యార్థులు వ్యతిరేకించినారు. అనేకమంది విద్యార్థులు ఆంగ్ల కళాశాలలను బహిష్కరించినారు. వారిలో అమలాపురానికి చెందిన కళా వెంకట్రావు, నెల్లూరుకు చెందిన బొమ్మ శేషిరెడ్డి, వెన్నెలకంటి రాఘవయ్య మొదలగువారు ముఖ్యులు. అలాగే కొండాలి ఆంజనేయులు, గడియారం సాంబయ్య మొదలగువారు ఉపాధ్యాయ వృత్తికి స్వస్తి పలికారు.

ఈ కాలంలో విద్యా బోధ చేయుటకు ఆంధ్రలో దాదాపు 44 జాతీయ పాఠశాలలు నెలకొల్పబడినవి.

1921 నవంబర్ 17న బ్రిటిష్ యువరాజు భారతదేశ సందర్శనకు నిరసనగా ఆంధ్రలో అనేక ప్రాంతాలలో విజయవంతంగా హర్తాళ్ జరిగినది.

గాంధేయ సిద్ధాంతములపై, నాయకత్వముపైన అచంచల విశ్వాసంతో మద్యపానమునకు వ్యతిరేకంగా కల్లు దుకాణముల వద్ద గాంధేయవాదులు పికెటింగ్‌లు చేసారు. ఇందులో అధిక సంఖ్యలో మహిళలు కూడా పాల్గొన్నారు. గాంధీ టోపి, ఖద్దరు వస్త్రములు ధరించటం ప్రారంభించారు.

అయితే దురదృష్టవశాత్తు చౌరీచౌరా అను గ్రామం వద్ద ప్రజలు హింసకు పాల్పడినందుకు నిరసనగా 1922 ఫిబ్రవరి 5న గాంధీ ఉద్యమాన్ని ఉపసంహరించారు. యావత్ భారత జాతితో పాటు ఆంధ్రులు సైతం ఈ చర్యతో తీవ్ర నిరాశ, నిస్పృహలకు లోనైనారు. ఆ తరువాత 1928 వరకు భారతదేశంలోను, ఆంధ్రలోను కూడా నీరవ స్థితిలోనే ఉంది.

## 13.3 మన్యం పోరాటం - అల్లూరి సీతారామరాజు :

1920-47 సంవత్సరముల మధ్య కాలమును గాంధీ యుగంగా పలువురు చరిత్రకారులు అభివర్ణించినప్పటికీ, ఈ మధ్యకాలంలో గాంధేయ వాదమునకు వ్యతిరేకంగా హింసాయుత మార్గం ద్వారా ఆంగ్ల పాలనను దేశంలో అంతము చేయుటకు కొందరు విప్లవకారులు ప్రయత్నించి, చివరకు తమ ప్రాణములను సైతం త్యాగం చేసారు. అట్టివారిలో ఆంధ్రలో సహాయనిరాకరణోద్యమ కాలంలో గోదావరి జిల్లాలోని రంప ప్రాంతములో అల్లూరి సీతారామరాజు నాయకత్వాన జరిగిన మన్యం ప్రజల పోరాటం జాతీయ స్థాయిలోనే ప్రముఖమైనది. గోదావరి విశాఖపట్నం ఏజన్సీ ప్రాంతాలలో 1922 జనవరి నుంచి 1924 మే వరకు బ్రిటిష్ వారిని గడగడలాడించిన విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజు.

**బాల్యము :** సీతారామరాజు 1897 లో పశ్చిమగోదావరి జిల్లా మొగల్లులో క్షత్రియ కుటుంబంలో జన్మించినాడు. బ్రిటిష్ వారి అభిప్రాయం ప్రకారం రాజు బాల్యం నుంచి విప్లవ భావాలు కలిగి ఉన్నాడు. 1921 జూలైలో సీతారామరాజు చిటగాంగ్ ప్రాంతానికి వెళ్ళి అచట విప్లవకారుల వద్ద శిక్షణ పొందాడని రీసెల్ అను ఆంగ్ల అధికారి తన పై అధికారులకు తెలియచేసిన పత్రాలలో పేర్కొన్నాడు. ఇతను ఉన్నత విద్యనభ్యసించలేదు. అయితే బాల్యము నుండి గుర్రపు స్వారీ, జ్యోతిష్యము, ఆయుర్వేదము మొదలగు విషయాల పట్ల శ్రద్ధ కలిగి ఉండేవాడు.

సీతారామరాజు ప్రధాన ధ్యేయము భారతదేశము నుండి ఆంగ్ల పాలనను అంతం చేయడమే. దీనికి సాయుధ పోరాటమే మార్గమని విశ్వసించినాడు. చిటగాంగ్ ప్రాంతము నుండి వచ్చిన పిమ్మట పెదవలస, అంతాడ మొదలగు గ్రామాలను సందర్శించి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడవలసినదిగా ప్రజలను రెచ్చగొట్టాడు. ప్రారంభంలోనే ఆంగ్లేయులు అతనిపై పలు ఆంక్షలు విధించగా, తీర్థ యాత్రల పేరిట నేపాల్ పోవుటకు అనుమతి పొంది ఏజన్సీ ప్రాంతానికి వెళ్ళి అచ్చట గల గిరిజనుల సహాయంతో తన పోరాటాన్ని ప్రారంభించాడు.

**ఉద్యమ స్వభావము :** సీతారామరాజు నడిపిన ఉద్యమ స్వభావము అంచనా వేయడంలో చరిత్రకారులలో ఏకాభిప్రాయం లేదు. నాడు గోదావరి జిల్లాలలో డిప్యూటీ తాసిల్దార్ అయిన బాస్టియన్, ఓవర్ సీర్ అయిన సంతానం పిళ్ళెలు చేయుచున్న దురాగతాలకు వ్యతిరేకంగా రాజు పోరాడాడు కానీ ఈయనలో జాతీయ దృక్పదము లేదని కొందరు అభిప్రాయపడిరి. కాని మరికొందరు ఈయన ఛత్రపతి శివాజీ, రాణా ప్రతాప్ సింగ్ వంటి గొప్ప జాతీయ నాయకునిగా కీర్తించారు. ఆచార్య సరోజినీ రేగాని గారి అభిప్రాయంలో 'సీతారామరాజు నడిపిన పోరాటము చరిత్రలో సముచితమైన స్థానాన్ని పొందలేకపోయింది. ఈ పోరాటము చెప్పుకోతగిన ఘనతను సాధించలేకపోయింది.''

**ఉద్యమ గమనము :** 1922-24 సంవత్సరముల మధ్య కాలంలో జరిగిన సీతారామరాజు పోరాటంలో ఎక్కువ భాగం మన్యంలోని గిరిజనులే అతనికి బాసటగా నిలచారు. మల్లుదొర, గాము గంటందొర, యెండు పడాల్, అగ్గిరాజు మొదలగువారు తిరుగుబాటులో

ప్రముఖపాత్ర వహించిన అతని అనుచరులు. సీతారామరాజు ఎంచుకొన్న మార్గం సాయుధ పోరాటమయినందున తగిన ఆయుధముల కొరకు పోలీస్‌స్టేషన్‌లపై దాడులు ప్రారంభించినాడు. 1922 ఆగస్టు 22వ తేదీన ప్రథమంగా చింతపల్లి పోలీస్ స్టేషన్‌పై దాడిచేసి 11 తుపాకులు, 1390 మందుగుండ్లు, 5 కత్తులు, 14 బాయ్‌నెట్లు వశం చేసుకున్నాడు. ఆ మరుసటి రోజే హెచ్చరికచేసి కృష్ణదేవి పేట పోలీస్‌స్టేషన్ దోచుకున్నాడు. మరుదినం రాజాఒమంగి పోలీసుతాణాపై దాడిలో కొంత ప్రతిఘటన నెదుర్కొన్నా చివరకు కొన్ని ఆయుధాలు వశం చేసుకున్నాడు. అక్కడినుంచి గూడెం, తరువాత గంగరాజు మడుగుల చేరినాడు. నర్సీపట్నం, అడ్డతీగల మొదలగు పోలీస్‌స్టేషన్‌లను కొల్లగొట్టినారు. మాడుగోలు వద్ద పోలీసులతో జరిగిన పోరాటంలో ట్రూమెన్ హేర్ అను ఆంగ్ల అధికారి తీవ్రంగా గాయపడటంతో, ఉద్యమాన్ని నిర్లక్ష్యం చేసిన ఆంగ్లేయులు ఈ సంఘటనతో తిరుగుబాటును అణచుటకు సిద్ధమైనారు.

సీతారామరాజు తిరుగుబాటును అణచివేయుటకు ప్రభుత్వం ప్రత్యేక వ్యూహములు పన్నినది. కెప్టెన్ కేమ్నా, జనరల్ డాసన్, సాండర్స్, స్కాట్ కవర్డ్, హైటర్ మొదలగు ఆంగ్ల అధికారులను నర్సీపట్టణము, అడ్డతీగెల, కృష్ణదేవిపేట, చింతపల్లిలో నియమించారు. రామరాజు చేసిన దాడులన్నింటిలోను 1923 ఏప్రియల్ 23న అన్నవరం పోలీస్‌స్టేషన్‌పై దాడి ఆంగ్లేయులను తీవ్రంగా కలవరపరచింది. ఈ దాడిని ముందుగానే గ్రహించిన స్కాట్ కవర్ట్, హైటర్‌లు సైనిక పటాలంతో బయలుదేరారు. అయితే వీరి రాకను సహచరుల ద్వారా ముందుగానే గ్రహించిన రామరాజు మార్గంలో దమనపల్లి వద్ద మందుపాతరలు ఏర్పాటు చేసాడు. ఈ దాడిలో కవర్ట్, హైటర్ లిరువురూ దుర్మరణం చెందారు. రామరాజు ఉద్యమము అత్యంత ప్రమాదకర దశకు చేరుకోవడంతో ప్రభుత్వము తిరుగుబాటు అణచడానికి అత్యాధునిక సదుపాయములు, అరణ్యప్రాంతంలో పోరాటంలో శిక్షణ కలిగిన మలబొరు పోలీసు పటాలాన్ని రప్పించింది. రూథర్‌ఫర్డ్ అను అధికారిని స్పెషల్ కమీషనర్ ఇన్‌ఛార్జిగా నియమించినది.

**తిరుగుబాటు విఫలం :** మలబార్ పటాలములు రావడంతో రామరాజు తిరుగుబాటు క్షీణించడం ప్రారంభమైనది. 1923 డిశంబర్ 6న పెదగడ్డపాలెం వద్ద రామరాజు అనుచరులకు, మలబార్ పటాలమునకు జరిగిన ఘర్షణలో ప్రప్రథమంగా రామరాజు పరాజయం పొందాడు. రామరాజును బంధించిన వారికి ప్రభుత్వం 1500 రూపాయలు బహుమతి కూడా ప్రకటించింది. 1923-24 సంవత్సరముల మధ్యకాలంలో రామరాజు అన్నవరం, కొండ కంచేరు, కొయ్యూరు, మల్కనగిరి పోలీస్‌స్టేషన్‌లపై దాడి చేసాడు. నడింపల్లి ముట్టడిలో మల్లగాందొర ఆంగ్లేయులకు పట్టుబడ్డాడు. 1924 మే 6 మద్దేరు వద్ద పోరులో రామరాజు ముఖ్య అనుచరుడైన అగ్గిరాజును ఉపేంద్రనాయక్ అనే పోలీసు అధికారి నిర్బంధించాడు. 1924 మే 7వ తేదీన ఈస్ట్‌కోస్ట్ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌కు చెందిన జమేదార్ కంచుమీనన్ రామరాజు ఉన్న స్థావరంపై దాడిచేసి బంధించి, కొయ్యూరులో గల మేజర్ గుడాల్‌కు అప్పగించాడు. అచ్చటి నుంచి రామరాజు పారిపోవుటకు ప్రయత్నించగా గుడాల్ రామరాజును కాల్చి చంపాడు.

అయితే సీతారామరాజు మరణంపై నేటి ఆధునిక చరిత్రకారులు కొన్ని భిన్నాభిప్రాయాలను వెలిబుచ్చారు. గుడాల్ చేతిలో మరణించిన వ్యక్తి రామరాజు కాదని ఆంగ్లేయులకే అనుమానమున్నదని, అందుకే వారు శవమును అనేక ప్రాంతములలో ఊరేగించి కృష్ణదేవి పేటలో సమాధి చేసారని కొందరి అభిప్రాయం. ఆ తరువాత కాలంలో కూడా కొంతమందిని సీతారామరాజుగా నమ్మి నిర్బంధించారు. కొందరు రామరాజు అనుచరుల అభిప్రాయము ప్రకారం అనుచరులను కోల్పోయిన రామరాజు చిటగాంగ్ ప్రాంతాలకు వెళ్ళి అచటనే అజ్ఞాతంతో మరణించాడని భావించారు. రామరాజు కాల్చబడిన తరవాతి, జీవించి ఉన్నప్పటి ఫోటోలు రెండూ ఒకరివి కావని స్కాట్‌లాండ్ యార్డ్ నందలి నిపుణులు అభిప్రాయపడ్డారు. దీని వలన సీతారామరాజు మరణము స్వాతంత్ర్య సంగ్రామంలో సుభాష్ చంద్రబోస్ మరణము వలెనే నిగూఢ రహస్యంగా ఉండి పోయింది.

సీతారామరాజు సాయుధ పోరాటము విఫలమైనప్పటికీ, ఆయన అహింసా పద్ధతులను కాంగ్రెస్ ఆమోదించకపోయినా, ఆయన త్యాగాన్ని, దేశభక్తిని అభినందించినది. అతని ధైర్యసాహసాలు ఆంధ్రుల హృదయాలలో అతనికి శాశ్వత స్థానాన్ని సముపార్జించి పెట్టినవి.

## 13.4 ఆంధ్రలో సైమన్ కమిషన్ వ్యతిరేకోద్యమము :

గాంధీగారు సహాయ నిరాకరణోద్యమాన్ని అకస్మాత్తుగా నిలిపి వేయడం, అల్లూరి సీతారామరాజు తిరుగుబాటు అణగారి పోవడంతో కొన్నేళ్ళపాటు ఆంధ్రదేశ రాజకీయాలలో స్తబ్దత, గందరగోళం ఏర్పడ్డాయి. అటువంటి పరిస్థితులలో ఆంగ్ల ప్రభుత్వం భారతదేశానికి ఒక స్టాట్యుటరి కమీషన్‌ను పంపుటకు 1927లో నిర్ణయించినది. సర్ జాన్ సైమన్ అధ్యక్షతన గల ఏడుగురు సభ్యులు గల ఈ కమిషన్‌లోని సభ్యులు తెల్లజాతి వారయినందుకు కమిషన్‌ను వ్యతిరేకించవలసిందిగా కాంగ్రెస్ దేశ ప్రజలకు పిలుపు ఇచ్చినది. సైమన్ కమిషన్ 1928 ఫిబ్రవరిలో బొంబాయి చేరినది. కాంగ్రెస్ కార్యకర్తలు వ్యతిరేకంగా ప్రదర్శనలు చేయగా పోలీసులు కాల్పులు జరిపారు. తరువాత సైమన్ పంజాబ్‌కు వెళ్ళిన సందర్భంలో లాహోర్‌లో లాలాలజపతిరాయ్ నాయకత్వాన సైమన్ వ్యతిరేకోద్యమము జరిగినది. స్థానిక పోలీసు అధికారి సాండర్స్‌చే లాఠీదెబ్బలకు గురై లజపతిరాయ్ మరణించారు. వృద్ధ జాతీయనాయకుడైన లజపతిరాయ్ మరణంతో ఉద్యమము మరింత తీవ్రమైనది. ఇటువంటి పరిస్థితులలో సైమన్ ఆంధ్రను సందర్శించాడు.

**ఆంధ్రలో సైమన్ పర్యటన :** సైమన్ కమిషన్ భారతదేశంలో అడుగుపెట్టినరోజే మద్రాసులో జరిగిన సభకు కాశీనాధుని నాగేశ్వరరావుగారు అధ్యక్షత వహించి, భారతీయుల బానిసత్వాన్ని కొనసాగించటానికే కమిషన్ వస్తున్నది కనుక బహిష్కరణోద్యమంలో పాల్గొనవలసినదిగా ప్రజలను కోరినాడు. ఆంధ్రలో సైమన్ వ్యతిరేక కమిటీకి యస్. సత్యమూర్తి అధ్యక్షునిగా నియమించబడ్డారు. దేశంలో కాంగ్రెస్ మాట చెల్లుబడి అగుననెడి వాస్తవమును ఈ ఉద్యమము ద్వారా ఆంగ్ల ప్రభుత్వమునకు తెలియచేయవలెనని, అందుకొరకు సైమన్ ఆంధ్రకు వచ్చినపుడు ప్రభుత్వ కార్యాలయములు, న్యాయస్థానములు పూర్తిగా బంద్ జరిపి పరిపాలనను స్తంభింపచేయవలెనని నాయకులు నిశ్చయించినారు.

ఆంధ్రాలో కొండా వెంకటప్పయ్య, నడింపల్లి నరసింహారావు, బులుసు సాంబమూర్తి మొదలగు నాయకులు పలు ప్రాంతాలలో ముందుగానే పర్యటించి సైమన్ కమిషన్‌ను ఎట్లు వ్యతిరేకించవలెనో ప్రజలకు విశదపరచి రంగము సిద్ధము చేసారు. ముందుగానే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నాడను నెపం మీద బులుసు సాంబమూర్తిని పోలీసులు కాకినాడలో అరెస్టు చేసారు.

**మద్రాస్‌కు సైమన్ రాక :** సైమన్ కమిషన్ మద్రాసులో అడుగుపెట్టిన రోజు ప్రకాశంగారి నాయకత్వాన నగరంలో పూర్తి హర్తాళ్ జరిగింది. ప్రజానీకము నల్లజండాలతో 'సైమన్ గో బ్యాక్' అను నినాదము గల అట్టలు చేతబట్టుకొని సైమన్ వ్యతిరేక ప్రదర్శనను చేసారు. ఈ ప్రదర్శనలో ప్రకాశం గారితోపాటు కాశీనాధుని నాగేశ్వరరావు, పున్నయ్య శాస్త్రి, శ్రీనివాస అయ్యంగార్, యామినీ పూర్ణ తిలకం మొదలగువారు పాల్గొన్నారు. ఈ సందర్భంలో పోలీసులకు, ఉద్యమకారులకు జరిగిన ఘర్షణలో ఒక యువకుడు మృతి చెందాడు. మృతుడైన వ్యక్తిని చూడవలెనని ప్రకాశంగారు పట్టుపట్టగా కదిలితే కాలుస్తామని పోలీసులు బెదిరించారు. ధైర్యం ఉంటే కాల్చండి అని చొక్కా విప్పి, ఛాతీ చూపుతూ ముందు కురికిన ప్రకాశంగారు 'ఆంధ్ర కేసరి'గా కీర్తించబడ్డారు. ప్రకాశం ధైర్యం ఆంధ్రులను ఉత్తేజపరచినది. మద్రాస్‌లో తీవ్ర వ్యతిరేకతను చవిచూసిన సైమన్ అచటి నుండి ఆంధ్రలో ఇతర ప్రాంతాలను సందర్శించడానికి బయలుదేరాడు.

మద్రాస్ వ్యతిరేక ప్రదర్శన జరిగిన వెంటనే ఆంధ్రనందలి అనేక జిల్లాలలో మున్సిపాలిటీలు సైమన్ వ్యతిరేక తీర్మానములను ఆమోదించినవి. సైమన్ మద్రాస్ నుండి తెనాలి చేరగానే అచ్చట పున్నయ్యశాస్త్రి నాయకత్వాన జరిగిన వ్యతిరేకోద్యమంలో పలువురు నాయకులు జైలుకు వెళ్ళారు. తరువాత గుంటూరును సందర్శించగా నడింపల్లి నరసింహారావుగారి ఆధ్వర్యమున విజయవంతంగా సైమన్ వ్యతిరేక ఉద్యమము సాగినది. ఇదే రీతిలో ఒంగోలు నందు కూడా ఉద్యమము తీవ్రంగా జరిగినది. చివరగా సైమన్ రైలు మార్గంలో విజయవాడ చేరగా, అక్కడ నాటి విజయవాడ మున్సిపల్ చైర్మన్ అయ్యదేవర కాళేశ్వరరావు తన జవాను ద్వారా ఒక సీలు వేసిన కవరును సైమన్‌కు పంపారు. సైమన్ ఆ కవరును చింపి చూడగా అందులోగల కాగితంపై 'Simon go back' అని వ్రాసి ఉంది. విజయవాడలో జరిగిన పరాభవము తరువాత సైమన్ ఆంధ్ర నుండి వెనుదిరిగి ఢిల్లీకి వెళ్ళి అచ్చటినుండి మాతృదేశానికి మరలిపోయాడు.

**ప్రభావము :** సైమన్ కమీషన్ పర్యటన ద్వారా ఆంధ్రలో మరల స్వాతంత్రోద్యమము నూతనోత్సాహంతో సాగింది. నూతన రాజకీయ చైతన్యంతో ఆంధ్రులు 1930లో ఉప్పు సత్యాగ్రహమును దిగ్విజయంగా నడిపారు.

## 13.5 ఆంధ్రాలో శాసనోల్లంఘన ఉద్యమము - 1930

1922లో గాంధీ సహాయ నిరాకరణోద్యమం నిలిపిన పిమ్మట, 1928 వరకు స్వాతంత్రోద్యమము నీరుకారిపోయినది. 1928లో మాంటేగ్ ఛెమ్స్‌ఫర్డ్ రాజ్యాంగ సంస్కరణల పనితీరును పరిశీలించుటకు ఒక స్టాట్యుటరీ కమిషన్‌ను బ్రిటిష్ ప్రభుత్వము సర్ జాన్ సైమన్ నాయకత్వాన ఏడుగురు తెల్లజాతి సభ్యులతో నియమించడంతో, దీనికి వ్యతిరేకంగా ఆంధ్రతో సహా పలు ప్రాంతాలలో సైమన్ వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి. సైమన్ మాతృదేశానికి వెళ్ళిన పిదప 1929 డిశంబర్ 31న జాతీయ కాంగ్రెస్ లాహోర్‌లో రావినదీతీరాన జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షతన సమావేశమై 'సంపూర్ణ స్వరాజ్' తీర్మానాన్ని ఆమోదించినది. 1930 జనవరి 26న దేశ ప్రజలను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకొనవలసినదిగా పిలుపు ఇచ్చారు. 1930 జనవరి 26న ఆంధ్రాలోని అన్ని పట్టణాలలో స్థానిక నాయకులు జాతీయ పతాకమును ఎగురవేసి స్వాతంత్ర్య వేడుకలను జరుపుకున్నారు. 1930 మార్చి 12న గాంధీ స్వయంగా శాసనోల్లంఘనోద్యమాన్ని ప్రారంభించారు.

1930 జనవరి 26 నుండి భారతదేశమునకు ఆంగ్లేయులు పాలకులు కారనీ, వారు చేసిన శాసనములను భారతీయులు గౌరవించరాదనీ, శిస్తులు చెల్లించరాదనీ గాంధీ ప్రజలను కోరారు. ముఖ్యంగా ఉప్పుపై వేసిన అదనపు పన్ను ఈ ఉద్యమ కాలంలో ప్రధాన అంశంగా మారింది. అందువలన పన్ను చెల్లించకుండా ఉప్పు తయారుచేసి శాసనమును అతిక్రమించవలసినదిగా గాంధీ పిలుపునిచ్చాడు. 1930 మార్చి 12న గుజరాత్ నందలి సబర్మతి నుండి 78 మంది అనుచరులతో 500 గ్రామముల గుండా 200 మైళ్ళ దూరములో గల దండి అను గ్రామమునకు పాదయాత్రతో వెళ్ళి ఏప్రియల్ 24న దండి సముద్ర తీరాన ఉప్పు తయారుచేసి గాంధీజీ అరెస్ట్ అయ్యారు. వెంటనే ఈ ఉద్యమము దక్షిణ భారతదేశంలో అనేక ప్రాంతాలకు వ్యాపించినది. సముద్ర తీరం ఎక్కువగా ఉండటాన, ముఖ్యంగా ఆంధ్రలో ఈ ఉద్యమము మిగిలిన ప్రాంతాల కంటే ఎక్కువగా జరిగినది.

**ఆంధ్రాలో ఉప్పు సత్యాగ్రహం :** ఆంధ్రలో ఇంచుమించు విశాఖపట్నం నుండి నెల్లూరు వరకు సముద్ర తీరాన గల అన్ని ముఖ్య పట్టణాలలో సత్యాగ్రహము తీవ్ర స్థాయిలో జరిగినది. ఆంధ్రలో సత్యాగ్రహము నిర్వహించు బాధ్యతను కాంగ్రెస్ పార్టీ కొండా వెంకటప్పయ్య గారికి అప్పగించినది. ఈ కాలములో వెంకటప్పయ్య ఉప్పుసత్యాగ్రహపు 'డిక్టేటరు'గా (సర్వాధికారి) వ్యవహరించారు. ఉద్యమము విజయవంతం చేయుటలో డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య తీవ్ర కృషి చేసారు. ఈ ఉద్యమ కాలంలో ఆంధ్రులు ప్రధానంగా కొన్ని కార్యక్రమాలను చేపట్టినారు. అవి శిస్తు చెల్లించకుండా ఉప్పు తయారు చేయటం, ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, కోర్టులు బహిష్కరించటం, మద్యపానం, నల్లమందు, విదేశీ వస్తువులు విక్రయించు దుకాణములను పికెటింగ్ చేయటం, విదేశీ వస్తువులను దహనం చేయటం, వటువంటి పన్నులూ ప్రభుత్వానికి చెల్లించకుండా ఉండటం, ఏ కార్యక్రమాలలోను ప్రభుత్వానికి సహకరించకపోవడం మొదలైన అంశాలు ధ్యేయంగా తీసికొని ఆంధ్రలో ఉద్యమాలు జరిగాయి. ఆంధ్రలో ఉప్పు సత్యాగ్రహము క్రింది ప్రాంతాలలో విజయవంతంగా జరిగింది.

**మచిలీపట్నం :** కృష్ణాజిల్లా మచిలీపట్నంలో ఆంధ్రలో ప్రథమంగా ఉప్పు సత్యాగ్రహం జరిగింది. డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఇక్కడ సత్యాగ్రహమునకు నాయకత్వం వహించినారు. 1930 ఏప్రియల్ 9న బందరులో సముద్రతీరాన శాసనమును అతిక్రమించి ఉప్పు తయారుచేసి ఆ ఉప్పును బందర్ నందలి తిలక్ చౌక్ వద్ద వేలం వేయగా స్థానిక ప్రముఖుడు పురాణం సూరిశాస్త్రి ఒక బంగారు సవరును చెల్లించి కొనుగోలు చేసారు. తరువాతి రోజు సీతారామయ్యగారు వెంకటప్పయ్యతో కలిసి చిన్నాపురం వద్ద ఉప్పు సత్యాగ్రహం చేసారు. త్వరలోనే సత్యాగ్రహం ఇతర ప్రాంతాలకు వ్యాపించింది.

**గుంటూరు :** ఉప్పు సత్యాగ్రహం విజయవంతంగా నిర్వహించిన ప్రాంతాలలో ఆంధ్రలో గుంటూరు ప్రధాన నగరం. 9వ తేదీనే గుంటూరు జిల్లాలో సత్యాగ్రహం జరిగింది. రాష్ట్రానికంతటికీ ఉప్పు సత్యాగ్రహ 'డిక్టేటర్' అయిన కొండా వెంకటప్పయ్యగారి ప్రాంతమైన గుంటూరులో, బ్రాడీపేటలో ఆయన స్వగృహంనందు చీరాల నుండి తెచ్చిన సముద్రజలాన్ని ఉపయోగించి ఉప్పును తయారుచేసారు. సత్యాగ్రహంలో వెంకటప్పయ్యతో పాటు ఉన్నవ లక్ష్మీనారాయణ, శరణు రామస్వామి చౌదరి, గుంటూరు కేసరి నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు మొదలగు నాయకులు, శ్రీమతి ఉన్నవ లక్ష్మీ బాయమ్మ, శ్రీమతి రుక్మిణీ లక్ష్మీపతిగార్లు నాయకత్వంలో ఎందరో మహిళలు కూడా పాల్గొన్నారు. చీరాల వాడరేవు వద్ద స్థానిక నాయకులైన టి. కామేశ్వరరావు, కాశీ విశ్వనాధంలు ఉప్పు తయారుచేసి జైలుకు వెళ్ళారు.

**ఇతర ప్రాంతాలు :** ఏప్రియల్ 6న తూర్పుగోదావరి జిల్లాలో సత్యాగ్రహము శ్రీ బులుసు సాంబమూర్తి, సత్యనారాయణ, డాక్టర్ బ్రహ్మజోస్యుల సుబ్రమణ్యంల నాయకత్వంలో చొల్లంగి గ్రామం వద్ద సముద్రతీరాన ఉప్పు తయారుచేసారు. ఉద్యమ కాలంలో సీతానగరం నందలి ఆశ్రమం ప్రధాన కేంద్రమయింది. 11న పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు ప్రధాన కేంద్రంగా దండు నారాయణరాజు, ఆత్మకూరు గోవిందాచార్యుల నాయకత్వంలో మట్టపాలెం వద్ద విజయవంతంగా సత్యాగ్రహము నిర్వహించారు. ఏప్రియల్ 13వ తేదీన విశాఖపట్నంలో జరిగిన సత్యాగ్రహానికి తెన్నేటి విశ్వనాథంగారు నాయకత్వం వహించారు.

ఉప్పు సత్యాగ్రహ కాలంలో ఆంధ్రలో జరిగిన ఉద్యమాలన్నింటిలో అత్యంత ప్రసిద్ధి చెందినది నెల్లూరు జిల్లాలో జరిగిన సత్యాగ్రహం. నెల్లూరు జిల్లాలో మైపాడు రేవు వద్ద ఏప్రిల్ 11న జరిగిన ఉప్పు చట్టాల ఉల్లంఘనలో బెజవాడ గోపాలరెడ్డి, యన్. ఫకీర్, పి. బలరామరెడ్డి, టి. రామలింగం, డి. సుబ్బరామిరెడ్డి, సి.హెచ్. వెంకటరాఘవయ్య పాల్గొన్నారు.

మద్రాసులో కాశీనాథుని నాగేశ్వరరావు, శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్, శ్రీమతి రుక్మిణి లక్ష్మీపతి మొదలగువారు సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. దుర్గాబాయ్ మద్రాస్ హైకోర్టు ఎదురుగా ఉప్పు తయారుచేసి అరెస్ట్ అయ్యారు. కాశీనాథుని నాగేశ్వరరావుని కూడా ఆంగ్లేయులు నిర్బంధించారు. సముద్ర తీరానికి దూరంగా కల రాయలసీమలోఉప్పు తయారుచేయనప్పటికి, ఈ ఉద్యమమునందలి మిగిలిన అంశాలకు అనుకూలంగా శాసనోల్లంఘనము జరిగింది. 'రాయలసీమ పితామహుడు'గా పేరుగాంచిన కల్లూరి సుబ్బారావు ఈ ఉద్యమ కాలంలో రాయలసీమలో ప్రధాన పాత్ర వహించారు.

**ఉద్యమ సమీక్ష :** శాసనోల్లంఘనోద్యమము రెండు దశలలో నడచింది. 1930-31 మధ్య నడచిన దశలో అనేక ప్రాంతాలలో నాయకులు ఉప్పు తయారుచేసి కారాగారమునకు వెళ్ళారు. ఆంధ్రలో పట్టాభి, బులుసు సాంబమూర్తి వంటి అగ్రనాయకులు అరెస్ట్ అయ్యారు. గాంధీజీని 1930 ఏప్రియల్ 24న దండిలో అరెస్ట్ చేసినపుడు ఆంధ్రాలో అనేక ప్రాంతాలలో హర్తాళ్ జరిగినది. కాశీనాథుని నాగేశ్వరరావు అరెస్ట్ అయినపుడు మద్రాస్‌లో బంద్ దిగ్విజయంగా జరిగింది. తూర్పుగోదావరి జిల్లాలో పోలీసులు దమనకాండకు వ్యతిరేకంగా కొల్విడి లింగరాజు ఉద్యమాన్ని తీవ్రం చేసారు.

**ప్రభుత్వ వైఖరి :** ప్రభుత్వము ప్రారంభ దశలో ఉదాసీనంగా వ్యవహరించి, ఉద్యమం తీవ్రరూపు దాల్చటంతో అణచి వేయటానికి ప్రయత్నించినది. ఉద్యమ ప్రధాన నాయకులను అరెస్ట్ చేసినది. లాఠీ ఛార్జీలు సర్వసాధారణమైనది. తూర్పు గోదావరి జిల్లా చాల్లంగి గ్రామంలోగల ఆశ్రమం ధ్వంసం చేసారు. శిస్తులు చెల్లించని ఎడల ఆస్తులు జప్తు చేసారు. అయినప్పటికీ ఉద్యమము మరింత తీవ్రమైనది.

**ఉద్యమ కాలంలో సహాయ నిరాకరణం :** 1930-31 మధ్య కాలంలో శాసనోల్లంఘన ఉద్యమ ప్రథమ దశలో భాగంగా ఆంగ్ల పాలన స్తంభింప చేయుటకు సహాయ నిరాకరణం కూడా పాటించారు. అనేక గ్రామాలలో కరణములు, మున్సబులు, వెట్టివారు సైతం తమ తమ విధులకు గైరు హాజరైనారు. విదేశీ వస్త్ర బహిష్కరణము కూడా చురుకుగా సాగింది. గాంధీ ఆశయాల మేరకు కల్లు దుకాణాలను పికెటింగ్ చేసారు. దీనిలో ఉన్నత కుటుంబాల మహిళలు కూడా పాల్గొన్నారు. మద్యపాన నిషేధ కార్యక్రమానికి ప్రధానంగా గుంటూరులో గొల్లపూడి సీతారామశాస్త్రి నాయకత్వం వహించారు. అనేక ప్రాంతాలలో తాటిచెట్లు, ఈత చెట్లు నరకివేసారు. అనేక గ్రామాలలో సామన్య ప్రజానీకం పన్నులు వసూలు చేయు అధికారులను గ్రామాలలోనికి ప్రవేశించనివ్వక జాతీయ పతాకము ఎగురవేసి ఉద్యమంలో పాల్గొన్నారు. ఉద్యమ కాలంలో గాడిచర్ల, డి. కామేశ్వరరావు, ఆంజనేయులు మొదలగువారు మద్రాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యత్వానికి, ప్రకాశం, జోగయ్య మొదలగువారు శాసనసభ సభ్యత్వానికి రాజీనామాలు చేసారు.

**తొలిదశ ముగింపు :** 1930లో గాంధీ ప్రారంభించిన శాసనోల్లంఘనోద్యమము దేశ వ్యాప్తంగా తీవ్ర స్థాయిలో జరిగినది. 1930లో బ్రిటిష్ ప్రధాని రామ్‌సే మెక్ డొనాల్డ్ లండన్‌లో మొదటి రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి భారతీయ నాయకులను ఆహ్వానించాడు. గాంధీ లండన్ వెళ్ళ నిరాకరించడంతో కాంగ్రెస్ ప్రాతినిధ్యం లేని ఆ సమావేశం విఫలమైనది. 1931 రెండవ రౌండ్ టేబుల్ సమావేశానికి ఇర్విన్‌తో ఒక ఒడంబడిక కుదుర్చుకున్న గాంధీ శాసనోల్లంఘనోద్యమాన్ని ఉపసంహరించి ఇంగ్లండ్ వెళ్ళడానికి సిద్ధపడ్డారు. అయితే ఈ

సమావేశంలో గాంధీ, జిన్నాల మధ్య అనేక విషయాలలో ఏకాభిప్రాయం కుదరక పోవటతో విఫలమై భారతదేశానికి వచ్చిన గాంధీ 1932లో శాసనోల్లంఘన రెండవ దశను ప్రారంభించారు. వెంటనే ఆంగ్ల ప్రభుత్వము గాంధీని అరెస్ట్ చేసినది.

**ఆంధ్రలో శాసనోల్లంఘన ఉద్యమ రెండవ దశ :** ఆపివేసిన ఉద్యమాన్ని గాంధీ 1932లో పునఃప్రారంభించగా ప్రభుత్వం ఉద్యమాన్ని మరింత కఠినంగా అణచుటకు ప్రయత్నాలు చేయసాగింది. కోస్తా ప్రాంతాలలో అనేక ఆశ్రమాలు నేలమట్టం చేసి సత్యాగ్రహులను దారుణంగా హింసించింది. అన్నింటికన్నా దారుణమైన సంఘటన తూర్పు గోదావరి జిల్లా సీతానగర ఆశ్రమంలో జరిగింది. డాక్టర్ బ్రహ్మజోస్యుల సుబ్రమణ్యంను ఒక పోలీస్ అధికారి లాఠీతో కొట్టగా వెన్నెముక దెబ్బతిని దుర్భర జీవితాన్ని గడిపి తుదకు ఆయన 1936లో మరణించారు. శాసనోల్లంఘన ఉద్యమ రెండవ దశలో ప్రతి నగరంలోను 144వ సెక్షన్ విధించి అనేక ఆంక్షలు విధించారు. పత్రికలు స్వేచ్ఛను పూర్తిగా హరించారు. 1932 సంవత్సరపు శాసనోల్లంఘనంలో వేల సంఖ్యలో మహిళలు పాల్గొనడం విశిష్ట లక్షణం. గుడివాడలో 144వ సెక్షన్ అమల్లో ఉన్నప్పటికీ వల్లభనేని సీతామహలక్ష్మమ్మ తన సహచరులైన దిగుమర్తి జానకమ్మ, చుక్కమ్మ, వాసిరెడ్డి హనుమాయమ్మ, కంభంపాటి మాణిక్యంబ మొదలగు అనేక మందితో పికెటింగ్ నిర్వహించినది. 1932 ఉద్యమ కాలంలో ప్రముఖ పాత్ర వహించిన మరొక మహిళ భారతీదేవి రంగా రేపల్లె, తెనాలి తాలూకాలలోను, కొవ్వూరు, పెద్దపల్లి, మంతెనవారిపాలెం పరిసరాలలోను ఉద్యమ ప్రచారం సాగించి జైలు శిక్షననుభవించింది.

**శాసనోల్లంఘన ఉద్యమ రెండవ ఘట్టం ముగింపు :** 1932లో ఆంగ్ల ప్రభుత్వము భారతదేశంలో హరిజనులకు ఎన్నికలలో ప్రత్యేక స్థానాలను కేటాయిస్తూ కమ్యూనల్ అవార్డ్‌ను ప్రకటించడమూ, హిందూ-ముస్లిం అనైక్యత అధికం కావడంతో గాంధీ మనస్తాపం చెంది, మనలో గల ఇటువంటి సంకుచిత భావాలను పారదోలడానికి కృషి చేయకుండా ఆంగ్లేయులపై పోరాడటం అర్థం లేనిదని భావించి 1933 జూలై 14న శాసనోల్లంఘనోద్యమాన్ని పూర్తిగా ఉపసంహరించారు.

**ఉద్యమ ప్రభావము :** ఈ ఉద్యమంలో ఆంధ్రులు అనేక త్యాగాలకు సిద్ధపడి పోరు సలిపారు. శాంతియుతంగా జరిగిన ఉద్యమం ఎడల ప్రభుత్వం దమన నీతిని ప్రయోగించడంతో పలువురు కాంగ్రెస్ వాదులు కూడా తరువాతి కాలంలో దౌర్జన్యకాండకు దిగారు. రెండవ పర్యాయము గాంధీ దేశవ్యాప్తంగా జరుగుతున్న ప్రజా ఉద్యమాన్ని సరయిన కారణం లేకుండా ఉపసంహరించడంతో పలువురి నాయకులలో గాంధీ నాయకత్వంపై విశ్వాసం పోయి ఆంధ్రలో వామపక్ష భావాలకు ఆదరణ పెరిగింది. ఈ కాలంలోనే పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు, యన్.జి. రంగా, మొదలగు నాయకులు కమ్యూనిస్టు సిద్ధాంతాలను ప్రచారంలోనికి తెచ్చారు. తరువాతి కాలంలో ఆంధ్ర భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాలకు ప్రధాన కేంద్రమవటానికి చాలావరకు ఈ పరిస్థితులే దోహదం చేసినవి.

## 13.6 1937-41 మధ్య జరిగిన సంఘటనలు :

1933లో గాంధీ శాసనోల్లంఘనోద్యమమును ఉపసంహరించిన తరువాత ఆంధ్రలో కొంత వరకు కాంగ్రెస్ ప్రభంజనము తగ్గింది. 1933 తరువాత ఆంధ్రలో ఉగ్రవాద కార్యకలాపాలు, సోషలిస్ట్, కమ్యూనిస్ట్ ఉద్యమాలు ఊపందుకున్నాయి. చిరకాలం నుండి కాంగ్రెస్ వాదులైన నాయకులనేకులు వామ పక్షసిద్ధాంతాల పట్ల ఆకర్షితులైనారు. 1935లో గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు కాంగ్రెస్ నుండి వైదొలగి వి. రమాదాసు పంతులు గారితోకలసి 'ఆంధ్ర స్వరాజ్య' పార్టీని స్థాపించారు. 1934లోనే ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు, మద్దుకూరి చంద్రశేఖరరావు మొదలగువారు ప్రారంభించినప్పటికీ అనేక ప్రభుత్వ ఆంక్షలుండటం వలన వారందరూ యన్.జి. రంగా స్థాపించిన 'ఆంధ్ర సోషలిస్టు' పార్టీలో సభ్యులుగా కొనసాగారు. ఈ విధంగా ఆంధ్ర రాజకీయాలు 1933 తరువాత నూతన మార్పులకు గురి అయినది. దీనికి తోడు 1937 ఎన్నికలలో కాంగ్రెస్ మద్రాసు రాష్ట్రంలో ప్రభుత్వము ఏర్పాటు చేసింది. 1937 జూలై 14న రాజగోపాలాచారి ముఖ్యమంత్రిగా మద్రాసులో ప్రపథమ కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పడినది. ప్రకాశం, వి.వి.గిరి, బెజవాడ గోపాలరెడ్డిగార్లు ఆంధ్ర ప్రాంతం నుంచి మంత్రులు, బులుసు సాంబమూర్తి శాసనసభ అధ్యక్షులు, అయ్యదేవర, బి.ఎస్. మూర్తి, మాగంటి బాపినీడు, వరదాచారి పార్లమెంటరీ కార్యదర్శులు, ఈ మంత్రి వర్గం 1939 అక్టోబర్ 29 వరకు అధికారంలో కొనసాగింది. 1939లో రెండవ ప్రపంచ యుద్ధము ప్రారంభమైనది. నాటి భారత రాజ ప్రతినిధి లిన్‌లిత్‌గో భారతదేశాన్ని జర్మనీ శత్రుదేశంగా ప్రకటించడంతో,

అందుకు నిరసనగా కాంగ్రెస్ అధికారంలోగల రాష్ట్ర మంత్రి వర్గాలు రాజీనామా చేసాయి. అనంతరం గాంధీ 1940లో వ్యక్తిగత సత్యాగ్రహోద్యమం ప్రారంభించారు.

**ఆంధ్రలో వ్యక్తిగత సత్యాగ్రహ ఉద్యమం :** గాంధీ వ్యక్తిగత సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించి, ప్రథమ సత్యాగ్రహిగా వినోభాను ఎన్నిక చేసారు. ప్రప్రథమంగా 'వ్యక్తిగత' సత్యాగ్రహం చేసిన వినోభాబావే అరెస్ట్ అయ్యారు. వెంటనే ఈ ఉద్యమం ఆంధ్రలో కూడా పుంజుకొనినది. 1940 నవంబర్‌లో జరిగిన ఈ సత్యాగ్రహోద్యమంలో ఆంధ్రలో 882 మంది నిర్బంధితులైనారు. వ్యక్తిగత సత్యాగ్రహోద్యమంలో జైలుకు వెళ్ళినవారిలో వావిలాల గోపాలకృష్ణయ్య, రుక్మిణీ లక్ష్మీపతి, కంభంపాటి సత్యన్నారాయణ, క్రొవ్విడి లింగరాజు, మద్దూరి అన్నపూర్ణయ్య, బెజవాడ గోపాలరెడ్డి, కడప కోటిరెడ్డి, యన్.జి. రంగా మొదలగువారు ఉన్నారు. 1941లో గాంధీ ఉద్యమాన్ని విరమించారు.

**క్రిప్స్ రాయబారము :** 1941 నాటికి ద్వితీయ ప్రపంచ సంగ్రామము భీకరరూపం దాల్చింది. 'పూర్ణ స్వరాజ్యం' ప్రకటించనిదే ఆంగ్ల ప్రభుత్వ యుద్ధ నిర్వహణలో తోడ్పడేది లేదని కాంగ్రెస్ ఉద్ఘాటించినది. ఆ సమయంలో కాంగ్రెస్ వారిని సంతృప్తి పర్చటానికి బ్రిటిష్ ప్రభుత్వం 1942లో సర్‌స్టాఫర్డ్ క్రిప్స్‌ను రాయబారిగా భారతదేశానికి పంపినది. క్రిప్స్ జాతీయ నాయకులతో సంప్రదించి భారత జాతీయ సమగ్రతకు భంగకరమైన కొన్ని ప్రతిపాదనలు చేసాడు. ఆ ప్రతిపాదనలను గాంధీ 'దివాళ తీసిన బ్యాంక్‌పై ఇచ్చిన చెక్కు వంటిదని' త్రోసిపుచ్చాడు.

## 13.7 క్విట్ ఇండియా తీర్మానం :

క్రిప్స్ రాయబార ప్రతిపాదనతో విసుగు చెందిన గాంధీజీ ఆంగ్లేయులను భారత దేశం నుంచి తరిమి వేయుటయే ప్రధాన ధ్యేయంగా దేశ వ్యాప్తంగా ఒక నూతన ఉద్యమాన్ని ప్రారంభించ సంకల్పించారు. ఈ మేరకు జాతీయ కాంగ్రెస్ ప్రత్యేక సమావేశం 1942 ఆగష్ట్ 8న బొంబాయిలో జరిగి 'క్విట్ ఇండియా' ఉద్యమ తీర్మానం ఆమోదించడం జరిగింది. భారతదేశం నుండి ఆంగ్లేయులు వెంటనే వైదొలగుటయే కాంగ్రెస్ డిమాండ్ అని, దాని కొరకు భారతీయులు అందరూ తమ శక్తివంచన లేకుండా ప్రయత్నం చేయమని, లేక ఆ ప్రయత్నంలో చావమని గాంధీ పిలుపు నిచ్చాడు. (Do or Die) ఈ ఉద్యమాన్ని బొంబాయిలో భారత త్రివర్ణ పతాకమును ఎగురవేసి శ్రీమతి అరుణా అసఫాలి అధికారికంగా ప్రారంభించారు.

**ఆంధ్రలో క్విట్ ఇండియా ఉద్యమము :** 1942 ఆగస్ట్‌లో జాతీయ కాంగ్రెస్ క్విట్ ఇండియా ఉద్యమ తీర్మానమును ఆమోదించుటకు ముందే 1942 ఏప్రియల్ 6, మే 1వ తేదీలలో జపాన్ ఆంధ్రలోని విశాఖపట్నం, కాకినాడలపై బాంబు వేసింది. ఈ సంఘటనలు ఆంధ్రులను తీవ్ర ఆందోళనకు గురిచేసాయి. ఈ పరిస్థితులలో ఆంగ్లేయులను పారద్రోలుట మాత్రమే తమ సమస్యకు పరిష్కారమని తలచి గాంధీజీ ప్రారంభించిన 'క్విట్ ఇండియా' ఉద్యమంలో ఉత్సాహంతో అధిక సంఖ్యలో పాల్గొని గాంధీ నాయకత్వంపై తమకు గల విశ్వాసాన్ని ప్రదర్శించారు.

**కర్నూల్ సర్క్యులర్ :** 'క్విట్ ఇండియా' ఉద్యమ తీర్మానం ఆమోదించకముందే, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘం జూలై నెలలో జిల్లా సంఘాలకు ఒక రహస్య సర్క్యులర్ పంపింది. దీనిని రూపొందించడంలో కళా వెంకట్రావు ప్రధాన పాత్ర వహించారు. ఈ సర్క్యులర్ నందు ఉద్యమంలో కాంగ్రెస్ యొక్క వ్యూహాములు వివరింపబడినవి. ఈ వ్యూహములకు జాతీయ కాంగ్రెస్ ఆమోదం కూడా లభించినది. కాని ఉద్యమం ప్రారంభమైన వెంటనే పోలీసులు ఆంధ్రలోని అనేక జిల్లాల్లో గల కాంగ్రెస్ కార్యాలయాలను జప్తు చేసారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఈ సర్క్యులర్ బయటపడినది. అందువలనే ఇది క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో 'కర్నూల్ సర్క్యులర్'గా ప్రసిద్ధి చెందినది.

**ఉద్యమ గమనము :** క్విట్ ఇండియా ఉద్యమానికి పిలుపు ఇచ్చిన వెంటనే ప్రభుత్వము గాంధీజీతో సహా ప్రముఖ జాతీయ నాయకులందరిని 1942 ఆగష్టు 9వ తేదీన అరెస్ట్ చేసినది. నాయకత్వం లోపించిన ప్రజా సమూహాలు ఆంగ్లేయ వ్యతిరేక ప్రదర్శనలలో అనేక చోట్ల హింసాకాండకు తలపడినాయి. ఆంధ్రలో ఈ ఉద్యమ కాలంలో న్యాయవాదులు న్యాయస్థానములను, విద్యార్థులు పాఠశాలలను బహిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి, దహనకాండలు, లూటీలు, లాఠీఛార్జీలు, కాల్పులు సర్వ సాధారణమయినాయి.

ముఖ్యంగా ఆంధ్రలో జరిగిన దౌర్జన్య సంఘటనలలో విద్యార్థి నాయకులు ప్రధాన పాత్ర నిర్వహించినారు. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో ఆంధ్రలో జరిగిన సంఘటనలలో ముఖ్యమైనవి.

**తెనాలి రైల్వే స్టేషన్ దహనము :** ఆంధ్రలో తెనాలి రైల్వే స్టేషన్ దహణము దేశంలోనే సంచలనం కలిగించినది. 1942 ఆగస్ట్ 11న తెనాలిలో బహిరంగ సభ జరిగింది. కొంత మంది విద్యార్థులను కళాశాలల నుండి బహిష్కరించారు. దీనికి నిరసనగా 12వ తేదీన బంద్ జరిగింది. బంద్ జరుగుతున్న రోజున తెనాలి రైల్వేస్టేషన్ నందలి ఫలహార శాలలు తెరచి ఉన్నవని విషయము తెలిసి విద్యార్థులు స్టేషన్‌పై దాడి చేసారు. దాడిని నిరోధించుటకు స్థానిక అధికారులు ప్రయత్నించగా ఉద్యమకారులు రెచ్చిపోయి రైల్వేస్టేషన్‌ను తగులబెట్టినారు. దీనితో గుంటూరు నుండి ప్రత్యేక పోలీసులు తెనాలి చేరి ఉద్యమకారులపై కాల్పులు జరుపగా ఆరుగురు మరణించినారు. వందలాది మంది అరెస్ట్ అయినారు. దాదాపు 3 లక్షల రూపాయల అస్తి నష్టం జరిగింది.

**చీరాల స్టేషన్ ధ్వంసం :** తెనాలి స్టేషన్‌ను దహనం చేస్తున్నారనే వార్త తెలిసి చీరాలలోని విద్యార్థులు రెచ్చిపోయి స్థానిక మేజిస్ట్రేట్ కోర్టు మూయించి, సేల్స్‌టాక్స్ ఆఫీసుపై దాడిచేసి, అటునుండి రైల్వే స్టేషన్‌పై ముట్టడి చేసి సిగ్నల్ తీగలను, టెలిఫోన్ తీగలను నాశనము చేసి స్టేషన్‌లో కొంత భాగానికి నిప్పుపెట్టారు. తెనాలి నుండి పోలీసు బలగం చీరాల చేరగానే ఉద్యమకారులు కన్పించకుండా పారిపోయారు.

గుంటూరులో క్విట్ ఇండియా ఉద్యమం : 1942 ఆగస్ట్ 13న గాంధీపార్కులో పోలీసులు కాల్పులు జరుపగా ఇద్దరు విద్యార్థులు మరణించారు. హిందూ కళాశాల అవరణలో విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జీలో అనేకమంది గాయపడ్డారు. విద్యా సంస్థలన్నీ మూతబడినాయి.

**భీమవరంలో :** భీమవరంలో రెండు వేలమంది మేజిస్ట్రేటు కోర్టును మూయించి, డిప్యూటీ కలెక్టరుగారి చేతికి కాంగ్రెస్ పతాకాన్ని ఇచ్చి నడిపించినారు. ప్రభుత్వ కార్యాలయాలు తగులబెట్టినారు. కాల్పులలో ముగ్గురు చనిపోగా, ఉద్రిక్తులైన ప్రజలు పోలీసుల ఇళ్ళకు నిప్పంటించినారు.

పైన పేర్కొన్నటువంటి దౌర్జన్యకర సంఘటనలు ఆంధ్రలో క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో పాలకొండ, ఆకివీడు, అత్తిలి, ఒంగోలు, నిడుబ్రోలు, దెందులూరు, ఉప్పులూరు మొదలగు ప్రాంతాలలో కూడా జరిగెను. ఈ ప్రాంతాల రైల్వే స్టేషన్‌లు ఉద్యమ కాలంలో తీవ్రంగా నష్టపోయినవి. కేవలము రైల్వేస్టేషన్‌లే కాక పోలీస్‌స్టేషన్‌లకు, పోస్టాఫీసులు కూడా ధ్వంసం చేయబడినవి.

**ప్రభుత్వ వైఖరి :** ఉద్యమకారులు దౌర్జన్య సంఘటనలకు దిగటంతో ప్రభుత్వం సైతం అణచివేయుటకు కఠినంగా ప్రవర్తించినది. లాఠిఛార్జీలు, కాల్పులు సర్వసాధారణమయ్యాయి. రెండు ప్రత్యేక ఆర్డినెన్సులు జారీచేసి వేలాది మందిని అకారణంగా నిర్బంధించినది. ఉద్యమ కాలంలో లక్షలాది రూపాయలు పన్నుల రూపంలో ప్రజల నుండి అకారణంగా వసూలు చేసింది.

**ఉద్యమ ముగింపు :** 1942లో ప్రారంభమైన క్విట్ ఇండియా ఉద్యమము 1945 వరకు తీవ్రస్థాయిలో జరిగినది. 1945లో స్వాతంత్ర్య సంగ్రామంలో జరిగిన పరిణామాలు ఈ ఉద్యమ క్షీణతకు దారి తీసాయి. ఉద్యమానికి ఒక నిర్దిష్టమైన ముగింపు లేదు.

1945 నాటి ద్వితీయ ప్రపంచ సంగ్రామం ముగిసినది. బ్రిటిన్‌లో కన్సర్వేటివ్ పార్టీ ఓడిపోయి లేబర్ పార్టీ అధికారానికి వచ్చినది. క్లిమెట్ అట్లీ బ్రిటన్ ప్రధాని అయి భారతదేశానికి స్వాతంత్ర్యము ఇచ్చుటకు సుముఖత వ్యక్తం చేయడంతో క్విట్ ఇండియా ఉద్యమం దానంతట అదే అదృశ్యమై దాని స్థానంలో హిందూ-ముస్లిం ఘర్షణలు చోటు చేసుకున్నాయి. హిందూ-ముస్లిం మధ్య రాజీ కుదర్చుటకు వైస్రాయ్ వేవెల్ సిమ్లా సమావేశం ఏర్పాటు చేసి విఫలమయ్యాడు.

## 13.8 సారాంశము :

ఆంధ్రదేశంలో సహాయ నిరాకరణోద్యమంలో భాగంగా చీరాల-పేరాల ఉద్యమం, పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమం, పల్నాడు పుల్లరి పోరాటం మొదలైన వాటిలో లక్షలాది మంది పాల్గొన్నారు. ఇదే కాలంలో మన్యం ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు నాయకత్వాన పోరాటం జరిగింది. సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు నాయకత్వాన

ఉద్యమం జరిగినది. ఉప్పు సత్యాగ్రహం, వ్యక్తి సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలు కూడా ఆంధ్ర దేశంలో పెద్ద ఎత్తున జరిగి 1947 నాటికి స్వాతంత్ర్యం రావటానికి ఆంధ్ర ప్రజలు కూడా తమ వంతు పాత్ర నిర్వహించారు.

## 13.9 నమూనా ప్రశ్నలు :

### 1) వ్యాసరూప ప్రశ్నలు

1. సహాయ నిరాకరణోద్యము కాలంలో ఆంధ్ర దేశంలో జరిగిన సంఘటనలు వివరించుము
2. మన్యం పోరాటం ద్వారా అల్లూరి సీతారామరాజు పాత్రను తెల్పుము
3. ఆంధ్రాలో ఉప్పు సత్యాగ్రహం జరిగిన తీరును వివరించుము
4. ఆంధ్రాలో క్విట్ ఇండియా ఉద్యమం జరిగిన సందర్భంగా జరిగిన సంఘటనలు తెల్పుము.
5. సహాయ నిరాకరణోద్యమ కాలంలో జరిగిన చీరాల-పేరాల ఉద్యమాన్ని వివరించుము.

### 2) సంక్షిప్త ప్రశ్నలు

1) పెదనందిపాడు పన్నుల నిరాకరణోద్యమం

2) పల్నాడు పుల్లరి పోరాటం

3) దుగ్గిరాల గోపాల కృష్ణయ్య

4) సైమన్ కమీషన్ వ్యతిరేకోద్యమం

5) టంగుటూరి ప్రకాశం పంతులు

6) వ్యక్తిగత సత్యాగ్రహ ఉద్యమం

7) క్విట్ ఇండియా ఉద్యమం - తెనాలి సంఘటనలు

## 13.10 చదువదగిన గ్రంథాలు :


1. ఆధునిక ఆంధ్రదేశ చరిత్ర - ఎ.వి. కోటిరెడ్డి - తెలుగు అకాడమీ
2. ఆధునిక ఆంధ్రదేశ చరిత్ర - పి.ఆర్. రావు
3. ఆంధ్రాలో స్వాతంత్రోద్యమ చరిత్ర - సరోజినీ రేగాని - తెలుగు అకాడమీ


- యం. విజయ కుమారి.

పాఠం - 14

# ఆంధ్రోద్యమం - ఆంధ్ర రాష్ట్ర అవతరణ

## 14.0 లక్ష్యం :

బ్రిటీష్ పాలనా కాలంలో ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలోని తెలుగు భాష మాట్లాడే ప్రజలందరూ ఒకే పాలన క్రిందకు రావాలనే భావంతో ప్రారంభమయిన ఆంధ్రోద్యమం 1903 నుండి 1947 వరకు దశల వారీగా ఎలా నడిచిందో తెలియజేసి, 1953లో ఆంధ్ర రాష్ట్రం అవిర్భవించడానికి దారి తీసిన పరిస్థితులను వివరించడమే ఈ పాఠం లక్ష్యం.

## విషయసూచిక :


14.1 పరిచయం

14.2 ఆంధ్రోద్యమ ఆవిర్భావం

14.3 మద్రాసు రాష్ట్రంలో ఆంధ్రుల స్థితి

14.4 ఆంధ్రోద్యమం - వివిధ దశలు - భావనా దశ (1903 - 12)

14.5 ప్రచార దశ (1913-1920)

14.6 1920 - 1935 మధ్య ఆంధ్రోద్యమ చరిత్ర

14.7 1935-1947 మధ్య ఆంధ్రోద్యమ చరిత్ర

14.8 ఆంధ్ర రాష్ట్ర అవతరణ - 1953 - పరిచయం

- 14.8.1 థార్ కమీషన్ ఏర్పాటు
- 14.8.2 జె.వి.పి. రిపోర్ట్
- 14.8.3 పార్టిషన్ కమిటీ ఏర్పాటు
- 14.8.4 స్వామీ సీతారం నిరాహార దీక్ష
- 14.8.5 శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మాహుతి
- 14.8.6 ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు

14.9 సారాంశము

14.10 నమూనా ప్రశ్నలు

14.11 చదువదగిన గ్రంథాలు

## 14.1 పరిచయం

భారతదేశంలో ఎక్కువ మంది ప్రజలు మాట్లాడే రెండవ భాష తెలుగు. తెలుగువారు నివశించే ప్రాంతమును మొదట త్రిలింగదేశమని తరువాత ఆంధ్రదేశమని పిలిచిరి. ఆంధ్రులు సుమారు 3000 సంవత్సరాల చరిత్ర కల్గినప్పటికీ కేవలం కొద్ది కాలం మాత్రమే ఏకపాలన కిందకు రావడము విశేషము. మొదటిగా శాతవాహనుల పాలనలో, తదుపరి కాకతీయుల ఏలుబడిలో, తుదకు గోల్కొండ కుతుబ్‌షాహీల ఏకపాలనలోకి వచ్చిరి. తదుపరి దత్త మండలాలు, సర్కారు జిల్లాలు ఉమ్మడి మద్రాసు రాష్ట్ర పాలనలోకి వెళ్ళగా తెలంగాణా ఆసఫ్‌జాహీల పాలనలోకి వెళ్ళింది.

## 14.2 ఆంధ్రోద్యమ ఆవిర్భావము :

19వ శతాబ్దంలో ఆంధ్రదేశంలో సాంఘీక సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమాలు ప్రారంభమయి తెలుగు జాతి జాగృతమయింది. జాతీయోద్యమం తెలుగు రాజకీయ చైతన్యాన్ని మేలుకొలిపింది. పాశ్చాత్య విద్య ప్రభావం, వందేమాతర, స్వదేశీ ఉద్యమాలు, ఆధునిక తెలుగు సాహిత్యం సమకాలీన సమస్యల పట్ల తెలుగు పత్రికలు చూపిన శ్రద్ధ ఆంధ్రులలో నూతన భావాలకు ఉత్సాహానికి దోహదం చేసినాయి. 1910లో విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి ప్రచురించిన "ఆంధ్రుల చరిత్ర"లోని తొలిపలుకులో తెలుగువారి గతవైభవ సంస్మరణ కనిపిస్తుంది. ఇంకను ఆంధ్రోద్యమ ప్రారంభంలో ఆంధ్రమాతను గురించి కవులు తమ రచనలలో ప్రస్తుతించుట జరిగింది.

ఆంధ్రులకు మహోన్నత గత చరిత్ర ఉందని భారతదేశంలోని ప్రజలలో ఎవరికీ తీసిపోని రాజ్య వైభవం, సంస్కృతి, మేధస్సు తెలుగువారికి ఉండేవని ఈ గ్రంథంలో ఆధారాలతోసహా నిరూపించడమైనది. ప్రాచీన వైభవమును సంస్మరించుకుంటున్న ఆంధ్రులకు, వారి సమకాలీన బలహీనత, మద్రాసు రాష్ట్రంలో వారికి జరుగుతున్న అన్యాయాలు, అవమానాలు, నిరాదరణ భరింపశక్యం కానివయినాయి. తత్ఫలింగా ఆంధ్రోద్యమం ప్రారంభమయింది. తమ ప్రయోజనములను సాధించడానికి సంస్కృతిని పరిరక్షించుకోవడానికి ఆంధ్రోద్యమం కృషి చేసింది. "ఇది జాతీయ ఉద్యమానికి శాఖ అయిన ఉప జాతీయోద్యమము అని శ్రీ పట్టాభి సీతారామయ్య నుడివడెను". శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు నుడివిడినట్లు "విశాలాంధ్రావని విభిన్నాంధ్రావళి" అయినది. స్వతంత్ర ప్రతిపత్తితోనే ఆంధ్రదేశ ప్రగతి సంస్కృతి, తెలుగుభాషాభివృద్ధి జరగగలదని భావనతో జనించినదే ఆంధ్రోద్యమము.

## 14.3 మద్రాసు రాష్ట్రంలో ఆంధ్రుల స్థితి :

మద్రాసు రాష్ట్రంలో ఆంధ్ర ప్రాంతం 58% విస్తీరణము ఉన్నది. తెలుగువారి జనాభా రెండుకోట్లు. రాష్ట్ర జనాభాలో 40% దేశంలోనే భాషాపరంగా ఆలోచిస్తే తెలుగువారు మూడో స్థానంను అలంకరిస్తారు. కానీ బెంగలీలు, గుజరాతీలు, తమిళులతో పోలిస్తే ఆంధ్రులు చాలా వెనుకబడి ఉన్నారు. ఆంధ్రులకు ప్రత్యేకమైన గుర్తింపు ఉండేదికాదు. వారిని 'మద్రాసీలు' గానే ఇతర భారత ప్రజలు వ్యవహరించేవారు. ఉద్యోగాలలో, విద్యలో, వ్యవసాయంలో, పరిశ్రమలలో, సైన్యంలో ఆంధ్రల పట్ల నిరాదరణ ప్రదర్శితమయినది.

1910లో మద్రాసు రాష్ట్రంలో ఉద్యోగ విషయంలోని గణాంకాలు తెలుగువారు ఎంత వెనుకబడి ఉన్నారో విదితము చేయగలవు.

| ఉద్యోగము | తెలుగువారు | ఆంధ్రేతరులు |
|---|---|---|
| సబ్ కలెక్టర్లు | 1 | 3 |
| డిప్యూటీ కలెక్టర్లు | 21 | 39 |
| జిల్లా జడ్జీలు | 0 | 19 |
| డిస్ట్రిక్ట్ మున్సిఫ్‌లు | 30 | 93 |

| | | |
|---|---|---|
| జిల్లా రిజిస్ట్రార్లు | 2 | 17 |
| విద్యాశాఖలో ఉన్నతోద్యోగాలు | 5 | 28 |
| రాష్ట్ర ఉన్నతోద్యోగాలు | 8 | 56 |

పైగా ఆంధ్రదేశంలో గుంటూరు, మచిలీపట్నం, బాపట్ల, రాజమండ్రి, విశాఖపట్నం తదితర ప్రాంతాలలోని కళాశాలలకు ఉన్నత పాఠశాలలకు ప్రిన్స్‌పల్స్‌గా, హెడ్ మాస్టర్లుగా ఆంధ్రేతరులు పనిచేసేవారు. ఆంధ్రదేశంలో ప్రభుత్వ పాఠశాలల సంఖ్య చాలా తక్కువ. ఇంకనూ రాష్ట్రములోని 31 కళాశాలలలో కేవలము 8 మాత్రమే ఆంధ్రదేశములో స్థాపితమయినవి. 583 సెకండరీ పాఠశాలలు తక్కిన ప్రాంతములలోఉండగా, ఆంధ్రలో 163 మాత్రమే ఉండేవి. ఇంజనీరింగ్, మెడికల్, లా కళాశాలలలో ఒక్కటి కూడా ఆంధ్రదేశములో లేవు. పారిశ్రామిక పాఠశాలలు రాష్ట్రములో 3800 ఉండగా, ఆంధ్రదేశములో కేవలము 400 మాత్రమే స్థాపితమయినాయి.

రాష్ట్ర రాజధాని అయిన మద్రాసులోనే అన్ని కళాశాలలు, పరిశ్రమలు స్థాపితమయినాయి. ఈ కారణము వలన ఆంధ్రులు ఆర్థికముగా విద్యా విషయకముగా బాగా వెనుకబడి పోయారు. కాబట్టి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రములోనే తమకు న్యాయము జరగగలదని, అటువంటి పాలనలోనే తమ భాష, సంస్కృతి పరిరక్షితము కాగలవని తెలుగువారు భావించడము వలన ఆంధ్రోద్యమము, ప్రారంభమైనది. ఆంధ్రోద్యమములో ప్రథమ దశను 'భావనా దశగా' రెండవ దశను 'ప్రచార దశగా' మాదాల వీరభద్రరావుగారు అభివర్ణించారు.

## 14.4 ఆంధ్రోద్యమం - వివిధ దశలు - భావన దశ (1903 - 12) :

ఆంధ్ర రాష్ట్ర భావాంకురములు జనించిన ఘనత గుంటూరు పట్టణమునకు దక్కినది. 1903-04లో గుంటూరు "యంగ్‌మెన్ లిటరరీ అసోసియేషన్" స్థాపితమయినది. జొన్నవిత్తుల గుర్నాధంగారు అందులో ప్రముఖ సభ్యులు. ఈయన గుంటూరు క్రైస్తవ కళాశాలలో ఉపన్యాసకులుగా, కురుపాం రాజాగారి కార్యదర్శిగా పనిచేసి కేంద్ర శాసన మండలి సభ్యులుగా నియమితులయినారు. ఈయన 'హిందూ' పత్రికలో తెలుగువారి బడుగుతనముపై అనేక వ్యాసాలు వ్రాసి ఆంధ్రోద్యమ భావమునకు అంకురార్పణ చేసినారు. చల్లా శేషగిరిరావు, గొల్లపూడి సీతారామశాస్త్రి, ఉన్నవ లక్ష్మీనారాయణ, దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు ఈ సంఘములో ప్రముఖ సభ్యులు.

1905 లో ప్రారంభమైన వందేమాతరం ఉద్యమము ఆంధ్రదేశములో రాజకీయ చైతన్యానికి నాంది పలికినది. ఈ కాలములోనే ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర భావన మొలకెత్తినది. ఆంధ్రదేశములోని పత్రికలు ఆంధ్ర పత్రిక, కృష్ణా పత్రిక దేశాభిమాని, దేశమాత దర్బారు మొదలైనవి ఉద్యమాన్ని బలపరస్తూ వ్యాసాలు ప్రచురించినవి. 1911లో బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమము ఫలించి, బెంగాల్ విభజన రద్దు కావటము ఆంధ్రులలో నూతనోత్సాహాన్ని కల్పించింది. ఈ విజయము తెలుగువారికి ఆదర్శప్రాయమై 1911లో ఉన్నవ లక్ష్మీనారాయణ, జొన్నవిత్తుల గుర్నాధంగార్లు మద్రాసు రాష్ట్రంలోను, నిజాం రాజ్యంలోను మైసూరు సెంట్రల్ ప్రావిన్స్‌లోను ఉన్న తెలుగు ప్రజలు నివసించు మొత్తము ప్రాంతాన్ని ఒకే చిత్ర పటంగా రూపొందించినారు. కొండా వెంకటయ్య పంతులుగారు 'ఆంధ్రరాష్ట్రం' అనే గ్రంధాన్ని రచించారు. దీనికి తోడు బెంగాలీలు బీహారీల వలే మద్రాసు రాష్ట్రములో నిరాదరణకు గురైన తెలుగువారు కూడా ఒక ప్రత్యేక పాలనా విభాగంగా రూపొందవలెనన్న కోరిక ప్రథమంగా 1911 డిసెంబర్ 18వ తేదీన జరిగిన ఢిల్లీ దర్బారులో వ్యక్త అయినది. "తెలుగువారిని ఏకీకృతము చేసి వారికి ప్రత్యేక రాష్ట్రాన్ని, గవర్నర్‌ను, శాసన మండలిని ఏర్పాటు చేయడము ఆంగ్ల పాలకుల ధర్మమని" ఆంధ్రకేసరి పత్రిక ఉద్ఘాటించినది. ఈ ఢిల్లీ దర్బారులోనే భాషా ప్రయుక్త రాష్ట్రాల భావనకు బీజం నాటడం జరిగినది. "బీహారీల వలె తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక ప్రభుత్వము ఇవ్వవలె, తెలుగు ప్రతిభ పూర్తిగా అంతరించకుండా కాపాడటము ప్రభుత్వం విధి. ప్రత్యేక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే తప్ప తెలుగు ప్రజల సంస్కృతికి రక్షణ లేదు" అని దేశాభిమాని పత్రిక అభిప్రాయపడినది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర స్థాపనకై ప్రతినిధి వర్గాన్ని పంపవలెననే ఆలోచన కూడా వచ్చినది.

1912 మే నెలలో నిడదవోలులో 21వ క్రిష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల సంయుక్త సమావేశాలు జరగవలెనని నిశ్చయమైనది. ఈ సమావేశముతోపాటు సాంఘిక సంస్కరణ సభ, ఆంధ్ర సాహిత్య సమావేశం కూడా జరుపవలెనని భావించినారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర

ఏర్పాటును సమావేశ చర్చనీయాంశములలో చేర్చవలెనని గుంటూరు జిల్లా సమావేశము అభిప్రాయపడినది. వేమవరపు రామదాసు పంతులు గారు అధ్యక్షత వహించిన ఈ సంయుక్త సమావేశంలో గుంటూరు ప్రతినిధులు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ప్రస్తావన తీసుకొచ్చినారు. గోదావరి జిల్లా ప్రతినిధులు ఈ అభిప్రాయాన్ని ప్రారంభంలో అవహేళన చేసినా, చివరకు ప్రత్యేక రాష్ట్ర వాదన బలాన్ని గుర్తించక తప్పలేదు. ఈ విషయమును కూలంకషముగా చర్చించటానికి అఖిలాంధ్ర సమావేశాన్ని ఏర్పరచవలెనని నిర్ణయించడము జరిగినది. "ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు" తీర్మానాన్ని సూర్యనారాయణగారు ప్రతిపాదించగా తీర్మానాన్ని వాయిదా వేయాలని సాంబశివరావుగారు కోరిరి. అత్యధికులు సాంబశివరావుగారిని సమర్థించిరి.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర తీర్మానము నెగ్గక పోయినా గుంటూరు ప్రతినిధులు నిరుత్సాహ పడక నిడదవోలు నుండి తిరిగి రాగానే ఉన్నవ లక్ష్మీనారాయణ, గురునాథం, చల్లా శేషగిరిరావు, కొండా వెంకటప్పయ్య, వింజమూరి భావనాచారిగార్లు కలసి అఖిలాంధ్ర సమావేశం ఏర్పాటు చేయడానికి ఒక స్థాయీ సంఘాన్ని నియమించినారు. దీనికి ప్రచారము జరుపవలెనని నిశ్చయించి 'ఆంధ్రోద్యమ పితామహుని'గా పేర్కొనబడిన శ్రీ కొండా వెంకటప్పయ్యగారిని స్థాయీ సంఘానికి కార్యదర్శిగా నియమించినారు. వారు గురునాథంగారితో కలసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఆవశ్యకతను వివరిస్తూ ఆంగ్ల తెలుగు భాషలలో ఒక చిన్న పుస్తకమును ప్రచురించిరి. మరియు క్రిష్ణా పత్రిక అను ఒక వార పత్రికను ప్రచురించి ప్రథమ ఆంధ్ర మహాసభ 1913లో బాపట్లలో జరుపవలెనని నిశ్చయించినారు. ప్రత్యేక రాష్ట్ర నిర్మాణము గురించి పత్రికలలో వాద వివాదాలు జరుపవలెనని నిశ్చయించిరి. "ఇప్పటికే విభజన గోడలు ఎన్నో ఉండి సమైక్యం కష్టమైంది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం వలన మరో అడ్డంకి ఏర్పడుతుంది." అని హిందూ పత్రిక వ్రాసినది.

ఉద్యోగాల కోసం ఆంధ్రులు ఉద్యమము ప్రారంభించారని కొందరు విమర్శించారు. ప్రత్యేక రాష్ట్రం అడగడం కన్నా తమ స్థితిని మెరుగుపరచుకోవడానికి ఆంధ్రులు ప్రయత్నించడము ఉచితమని అవహేళన చేసినారు. తెలుగువారయిన న్యాపతి సుబ్బారావు కూడా ప్రత్యేకాంధ్ర కోరికను వ్యతిరేకించినారు. పట్టాభిగారు న్యాపతివారి వాదనను తిరస్కరించారు. ఈ విషయముపై హిందూస్థాన్ రివ్యూ, మోడరన్‌రివ్యూ, రివ్యూ ఆఫ్ రివ్యూస్, ఇండియన్ పేట్రియాట్, దేశమాత, కృష్ణా పత్రికలు భిన్నభిప్రాయాలను వ్యక్తము చేసినాయి.

## 14.5 ప్రచార దశ (1913 - 1920)

**1913 బాపట్ల ప్రథమాంధ్ర మహాసభ :** ప్రథమాంధ్ర మహాసభలు గుంటూరు జిల్లా బాపట్లలో మే 20వ తేదీన ప్రారంభమైనాయి. సమావేశ స్థలము 22 ద్వారాలతో అలంకృతమైనది. ప్రతీ ద్వారానికి ఆంధ్రదేశములోని మహాపురుషుని పేరో, మహిళ పేరో, కవి పేరో పెట్టినారు. మద్రాస్ రాష్ట్రములోని తెలుగు జిల్లాల నుండి 800 మంది ప్రతినిధులు నాగపూర్, వరంగల్, హైదరాబాద్‌ల నుండి పరిశీలకులు వచ్చినారు. మొత్తం రెండువేల మంది సభ్యులు ఈ సభలకు హాజరైనారు. సమావేశమైన ప్రజలందరూ ముక్త కంఠంతో వందేమాతర గీతం పాడినారు. తెలుగులో సమావేశ కార్యక్రమాలు నిర్వహించినారు. మద్రాసు శాసన మండలి సభ్యులు ఈ సభలకు హాజరైనారు. సమావేశ సభలకు శ్రీ బి.ఎన్. శర్మ అధ్యక్షత వహించాడు. అధ్యక్షోపన్యాసంలో శర్మగారు, ఆంధ్రులు ఆంగ్లేయ ప్రభుత్వము పట్ల విధేయత చూపవలయునని, సమిష్టిగా ఆంధ్రుల ఉన్నతికి పాటు పడవలెనని ఉద్బోధిస్తూ "ప్రథమంగా మనము భారతీయులము ఆ తరువాతనే ఆంధ్రులము" అని పలికినారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం గురించి ప్రస్తావిస్తూ, ఈ ఆలోచన వలన నేడు లాభము కంటే నష్టము ఎక్కువని అభిప్రాయపడినారు. ఈ విషయముపై విస్తృత చర్చలు జరగవలనని ప్రకటించారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర తీర్మానముపై, విషయ నిర్ణయ సంఘములోనూ, సాధారణ సమావేశములో తీవ్ర వివాదాలు జరిగినాయి. బహిరంగ సమావేశములో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర తీర్మానమును మద్రాసుకు చెందిన వేమవరపు రామదాసు పంతులు ప్రతిపాదించినారు. "ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం లక్ష్యముగా లేని ఆంధ్రోద్యమము అర్థరహితం" అని వీరు అభిప్రాయపడినారు. ఈ తీర్మానమును న్యాపతి సుబ్బారావు, మోచర్ల రామచంద్రరావు, గంటి వెంకట రామయ్య వంటి ప్రముఖులు వ్యతిరేకించారు. భారతదేశములో ఇతర భాషా విభాగాల అభిప్రాయాలు తెలుసుకోవడమే అవసరమని, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రమనే కోరిక ఆనాటి పరిస్థితుల్లో అనుచితమని వారు భావించారు. 3 గంటల సేపు చర్చలు జరిగిన తరువాత కృష్ణరావుగారు ప్రతిపాదించిన సవరణ తీర్మానము పెద్ద మెజారిటీతో నెగ్గింది. ప్రత్యేకాంధ్ర విషయం వచ్చే సమావేశములో నిర్ణయించవచ్చునని, ఈ విషయముపై ప్రజాభిప్రాయము సేకరించవలెనని నిర్ణయమైనది.

ఆంధ్రులలో సమకాలీన సమస్యల పట్ల ఆసక్తి, వారు తమ ప్రగతికై సమైక్యముగా నిలవబడవలెననే లక్ష్యము, బాపట్ల సమావేశములో వ్యక్తమయ్యాయి. బాపట్ల సమావేశము ప్రత్యేకాంధ్రోద్యమానికి నారుపోసింది. బాపట్ల సమావేశానంతరము ప్రత్యేకాంధ్ర విషయము వివిధ జిల్లా సమావేశాల్లో చర్చకు వచ్చినది. భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. గుంటూరు, గోదావరి, విజయవాడ సమావేశాల్లో ప్రత్యేకాంధ్రకు అనుకూలంగా తీర్మానాలు చేసినాయి. విశాఖపట్నం సమావేశము కూడా వాటిని అనుసరించింది. గంజాం జిల్లా సమావేశములో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. నెల్లూరు జిల్లా సమావేశములో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సమయం ఆసన్నం కలేదని తీర్మానించడం జరిగినది. దత్త మండలాలలో ఈ ఉద్యమము పట్ల పెద్దగా ఆసక్తి కనిపించలేదు. కాన కొండా వెంకటప్పయ్యగారి అధ్యక్షతన ఒక ప్రతనిధి వర్గము వివిధ ప్రాంతాలను సందర్శించి ప్రత్యేకాంధ్ర ఆవశ్యకతను వివరించింది. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర కోరికను కృష్ణా పత్రిక, ఆంధ్ర పత్రికలు సమర్థించాయి. పట్టాభి సీతారామయ్యగారు ప్రత్యేకాంధ్ర ఉద్యమమును గురించి ప్రస్తావిస్తూ ప్రత్యేక రాష్ట్ర కోరిక ఏరీతిగాను దేశభక్తికి ఆటంకంకాదని 'హిందూ పత్రిక'కు వ్యాసాలు వ్రాసినారు. భాషా ప్రయుక్త రాష్ట్ర విభాగాలతో భారతదేశ సమ్మేళన రాజ్యాంగాన్ని ఆయన ఆనాడే సూచించారు.

**ద్వితీయ ఆంధ్ర మహాసభా సమావేశము :** రెండవ ఆంధ్ర మహాసభ సమావేశాలు విజయవాడలో 1914 ఏప్రిల్ నెలలో జరిగాయి. దీనికి న్యాపతి సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు. ఆయన ఉపన్యాసము ప్రతినిధులకు నచ్చలేదు. మంధా సూర్యనారాయణగారు ప్రత్యేకాంధ్ర రాష్ట్ర తీర్మానమును ప్రతిపాదించగా వేమవరపు రామదాసు పంతులుగారు బలపరిచినారు. నెల్లూరు, కడప ప్రతినిధులు తీర్మానాన్ని వ్యతిరేకించారు. అయినా అత్యధిక సంఖ్యా బలముతో తీర్మానము నెగ్గినది. ప్రత్యేక ఆంధ్రోద్యమము పటిష్టమైంది.

**తృతీయ ఆంధ్ర మహాసభా సమావేశము :** మూడవ ఆంధ్ర మహాసభ 1915 మే నెలలో విశాఖపట్నంలో పానగల్‌రాజా, పానుగంటి రామరాయణింగారి అధ్యక్షతన జరిగినది. ఆనాటి వరకు పానగల్ రాజాగారు ప్రత్యేకాంధ్ర తీర్మానమునకు వ్యతిరేకులు. కానీ సభలో ఆయన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోరికను సమర్థిస్తూ ప్రసంగించడము ఆంధ్రోద్యమానికి బలం చేకూర్చినది. "పదకొండు తెలుగు జిల్లాలను ప్రత్యేకంగా రూపొందించడం న్యాయము, ఆవశ్యకము" అని తీర్మానించడమైనది. సెకండరీ పాఠశాలలో తెలుగు బోధక భాషగా ఉండవలెనని సమావేశ చర్చలు తెలుగులోనే జరపవలెనని తీర్మానాలు చేసినారు. "రాజకీయ నాయకత్వముపై ప్రజాభిప్రాయము విజయము సాధించినదని" పలువురు భావించారు.

**నాల్గవ ఆంధ్ర మహాసభ :** నాలుగో ఆంధ్ర మహాసభ 1916 మే నెలలో కాకినాడలో జరిగాయి. ఆహ్వాన సంఘ అధ్యక్షులు కృష్ణారావుగారు, సమావేశ అధ్యక్షులు మోచర్ల రామచంద్రరావుగారు ప్రత్యేకాంధ్ర ఏర్పాటును సమర్థిస్తూ ప్రసంగించడం గమనార్హం. ఈ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారు కూడా ప్రత్యేకాంధ్ర ఆవశ్యకాన్ని గుర్తించడం మొదలు పెట్టినారు. ఈ సభలో ఆంధ్రోద్యమ లక్ష్యాలు వివరించబడినాయి. ఆంధ్ర ప్రాంతాలన్నింటినీ ప్రత్యేక రాష్ట్రముగా ఏర్పరచడము న్యాయము, ఆవశ్యకము కాబట్టి యుద్ధానంతరము సాధ్యమైనంత త్వరలో రాష్ట్ర ఏర్పాటు చేయవలెనని ప్రభుత్వాన్ని ప్రార్థించడమైంది. నెల్లూరు, అనంతపురం ప్రతినిధులు తీర్మానాన్ని వ్యతిరేకించినారు.

**ఐదవ ఆంధ్ర మహాసభ :** 1917 ఏప్రిల్ నెలలో ఆంధ్ర రాజకీయ సమితి బి.యన్. శర్మగారి అధ్యక్షతన ఏర్పడినది. 1917 జూన్ 1న నెల్లూరులో జరిగిన ఐదో ఆంధ్ర మహాసభలు వివాదాత్మకముగా పరిణమించాయి. సర్కారు, రాయలసీమ జిల్లాల మధ్య గల అభిప్రాయ భేదాలను బహిర్గతము చేసినాయి. సభకు కొండా వెంకటప్పయ్యగారు అధ్యక్షత వహించారు. మొదటి నుండి నెల్లూరు రాయలసీయ ప్రతినిధులలో అధిక సంఖ్యాకులు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రమునకు సముఖులు కారు. నెల్లూరు వారికి మద్రాసు నగరముపై మోజు, రాయలసీమలో రాజకీయ నాయకత్వము తమిళుల చేతులలోఉండేది. తమిళ దేశం నుండి ప్రవాసము వచ్చిన కేశవ పిళ్ళే (అనంతపురం జిల్లాలోని గుత్తి), ఏకాంబర్ అయ్యార్ (కర్నూల్ జిల్లాలో నంద్యాల) ప్రముఖులు. కానీ రాయలసీమకు చెందిన గాడిచర్ల హరిసర్వోత్తమరావు వంటి ఆంధ్ర నాయకులు ఉద్యమానికి అనుకూలురే. సాధారణ సమావేశమునకు హాజరైన 740 మందిలో ప్రత్యేకాంధ్ర తీర్మానమును ఓడించడానికి ఒక్క నెల్లూరు జిల్లా నుంచే 480 మంది ప్రతినిధులు వచ్చినారు. ఓటింగ్ జిల్లా వారిగా జరగవలెనని, ప్రతి జిల్లాకు ఒక ఓటు ఇవ్వవలెనని హరిసర్వోత్తమరావు ప్రతిపాదించినారు. ఇంతలో సర్కారుజిల్లాలనుండి మరికొందరు ప్రతినిధులు రావడముతో ఈ తీర్మానము నెగ్గినది. తమప్రయత్నాలు విఫలం కావడముతో ప్రత్యేకాంధ్ర వ్యతిరేకులు ప్రత్యేక సమావేశం జరిపి, మద్రాసునగరముతో కూడిన ఆంధ్ర రాష్ట్రమే

తమకు సమ్మతమని తీర్మానించారు. బి.ఎన్. శర్మగారు మధ్యవర్తిత్వం జరిపి ఈ అసమ్మతి వర్గాన్ని మరుసటిరోజు సభలకు హాజరయ్యేటట్లుగా కృషి చేసినారు. ఈ సమావేశంలో ప్రత్యేకాంధ్ర తీర్మానము నెగ్గింది.

ఈ సమావేశాలనంతరం దేశ రాజకీయాలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. హోంరూల్ ఉద్యమము, కాంగ్రెస్, ముస్లింలీగ్‌ల మధ్య సహాయ సహకారాలు జాతీయోద్యమమును బలపరిచినాయి. 1917లో మాంటేగ్ రాజ్యాంగ సంస్కరణలను గురించి పరిశీలించడానికి భారతదేశము వచ్చినాడు. ఆనాటికి ప్రత్యేకాంధ్ర ఏర్పాటుపై ఆంధ్రులలో చాలా వరకు ఏకాభిప్రాయము ఏర్పడినది. ప్రత్యేకాంధ్ర ఆవశ్యకాన్ని వివరించడానికి ప్రతినిధి వర్గం ఒకటి మాంటేగ్‌ను కలువవలెనని 1917 అక్టోబర్ నెలలో విజయవాడలో జరిగిన ప్రత్యేకాంధ్ర మహాసభ నిర్ణయించినది. దీనికి మద్రాసు ప్రభుత్వము ప్రథమంలో అనుమతించలేదు. కేంద్ర శాసనసభ సభ్యుల పట్టుదల వలన చివరకు వారు మాంటేగ్‌ను కలియడానికి అనుమతి లభించింది. 1917 డిసెంబర్ 17వ తేదీన న్యాపతి సుబ్బారావుగారి నాయకత్వములో 27 మందిగల ప్రతినిధి వర్గము మాంటేంగ్‌ను కలిసి తక్షణ ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఆవశ్యకతను వివరించింది. 1. కొండా వెంకటప్పయ్య, 2. కాశీనాధుని నాగేశ్వరరావు, 3. పట్టాభి సీతారామయ్య, 4. గాడిచర్ల హరిసర్వోత్తమరావు, 5. ఓరుగంటి వెంకట రంగయ్య, 6. సి. పట్టాభిరామిరెడ్డి, 7. మోచర్ల రామచంద్రరావు, 8. ఆర్.వి. కృష్ణారావు, 9. బి.యన్. శర్మ, 10. వి. సూర్యనారాయణ, 11. కోపల్లె హనుమంతరావు, 12. భోగరాజు పట్టాభి సీతారామయ్య, 13. వి.యస్. నరసింహ రాజు, 14. యం. ఉమర్ ఆలీషా, 15. గాదె రాఘవరావు, 16. హెచ్. లచ్చారావు, 17. నెమలి పట్టాభిరామయ్య, 18. సి.యస్. శేషయ్య, 19. టి. చెంచయ్య, 20. పిచ్చయ్య, 21. హెచ్. శంకరరావు, 22. యస్. వెంకట సుబ్బయ్య, 23. యన్.వి. నరసింహరాజు, 24. పి. బుస్సారెడ్డి, 25. భాస్కరరెడ్డి, 26. బి. రామన్న, 27. అప్పయ్య ఈ ప్రతినిధి వర్గ సభ్యులు ప్రతినిధి వర్గములో అన్ని జిల్లాలకు ప్రాముఖ్యత ఇవ్వడము జరిగింది.

1918 ఫిబ్రవరి నెలలో కేంద్ర శాసన సభలో బి.యన్ శర్మ ఒక తీర్మానము ప్రవేశపెట్టినారు. రాష్ట్రాలను వీలైనంత వరకు భాషా ప్రయుక్తంగా పునర్విభజించవలెనని ప్రతిపాదించినారు. సభ్యులలో ఎక్కువమంది ఈ తీర్మానమును వ్యతిరేకించినారు. జిన్నా, శ్రీనివాస శాస్త్రి వంటి ప్రముఖులు కూడా వ్యతిరేకముగా మాట్లాడినారు. భాషా ప్రయుక్త రాష్ట్రాలకు సమయం ఆసన్నం కాలేదని సురేంద్రనాథ్ బెనర్జీ అభిప్రాయ పడగా, తీర్మానము ఒక్క ఆంధ్ర రాష్ట్రానికే పరిమితమైతే సమర్థించి ఉండే వాడినని తేజ్ బహదూర్ సప్రూ అన్నారు. బి.యన్. శర్మగారి తీర్మానము వీగిపోయింది. ఆంధ్రులు నిరుత్సాహపడినారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఉద్యమము తీవ్రతరం చేయవలెనని క్రిష్ణా, విశాఖపట్నం జిల్లా సంఘాలు నిర్ణయించినాయి. విశాఖపట్నం జిల్లా సమావేశమునకు అధ్యక్షత వహించిన జయపూర్ మహారాజ విక్రమ దేవవర్మ తాను పుట్టుకతో ఆంధ్రుడు కాకపోయిన ఆంధ్రోద్యమము పట్ల తమకు అపారమైన సానుభూతి ఉందని పేర్కొనినారు. 1918 కడపజిల్లా సమావేశమునకు అధ్యక్షత వహించి పట్టాభి రామారావు తన పాత అభిప్రాయాలను మార్చుకుని ప్రత్యేకాంధ్రోద్యమాన్ని బలపరిచారు.

**ప్రత్యేకాంధ్ర కాంగ్రెస్ సర్కిల్ ఏర్పాటు :** భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన నుంచి ఆంధ్రులు జాతీయోద్యమములో ఉత్సాహముగా పాల్గొన్నారు. 1891లో ఆనందాచార్యులు కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైనారు. న్యాపతి సుబ్బారావు జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కొన్నాళ్ళు పనిచేశారు. ఆంధ్ర నాయకులు అనేక మంది జాతీయ కాంగ్రెస్ కార్యకలాపాలలోఉత్సాహంగా పాల్గొనినారు. 1914లో జరిగిన మద్రాసు కాంగ్రెస్ సభలలో ఆంధ్ర నుండి 256 మంది ప్రతినిధులు పాల్గొనినారు. కానీ వారికి సరైన ప్రాతినిధ్యం ఇవ్వడానికి, ప్రత్యేకాంధ్ర రాష్ట్ర తీర్మానము ప్రవేశపెట్టడానికి తమిళులు అడ్డుపడినారు. తమకు ప్రత్యేక కాంగ్రెస్ విభాగం ఏర్పాటు కావలెనని, ఆంధ్రులు అభిప్రాయపడినారు. బీహారు, ఒరిస్సాలలో ఇటువంటి ప్రత్యేక కాంగ్రెస్ విభాగాలున్నాయి. 1916 లక్నోలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఈ విషయం పరిశీలించింది. కాని నిర్ణయం తీసుకోలేదు. పట్టాభి సీతారామయ్య కొండా వెంకటప్పయ్యల కృషి వలన తిలక్ జోక్యంతో 1918 జనవరి 22వ తేదీ నుండి మద్రాస్‌లోని తెలుగు మాట్లాడే జిల్లాలతో ప్రత్యేక ఆంధ్ర కాంగ్రెస్‌ను విభాగము ఏర్పడినది. న్యాపతి సుబ్బారావు, కొండా వెంకటప్పయ్యగార్లు దీని ప్రథమ అధ్యక్ష కార్యదర్శులు ఆంధ్రోద్యమ నాయకులకు ఇది ప్రథమ విజయముగా చెప్పవచ్చు.

మాంటేంగు, చేమ్స్‌ఫర్డ్ సంస్కరణలు 1918 జూలై నెలలో ప్రకటితమైనాయి. కాశీనాధుని నాగేశ్వరరావు అధ్యక్షతన ఆంధ్ర మహాసభ ప్రత్యేక సమావేశాలు 1916 ఆగస్టు 17వ తేదీన గుంటూరులో జరిగినాయి. ప్రముఖ ఆంధ్ర నాయకులందరు ఈ సభకు వచ్చినారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ప్రస్తావన నూతన రాజ్యాంగ సంస్కరణలలో లేకపోవడము ఆంధ్రులకు నిర్సాహము కల్గించింది. డాక్టరు పట్టాభి సీతారామయ్య అఖిల భారత భాషా ప్రయుక్త రాష్ట్రాల సమావేశమును ఏర్పాటు చేయవలెనని ప్రతిపాదించినారు. కానీ కాంగ్రెస్‌నాయకులు అంగీకరించలేదు. ఆంధ్ర సంఘం తరపున మోచర్ల రామ చంద్రరావు రాష్ట్రాల పునర్విభజన, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుపై ఒక వినతి పత్రాన్ని లండన్‌లో ఆంగ్ల ప్రభుత్వానికి సమర్పించిన వెంకటపతిరాజు మద్రాస్ శాసనమండలిలో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టినారు. మద్రాస్ రాష్ట్రములోని తెలుగు ప్రాంతాలలో స్వయం పాలనకు అవసరమ్యే రీతిలో సంస్థలను, శాఖలను కార్యాలయాలను ఏర్పరచి వారి అధికారాలను ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ఇది దోహదకారి కాగలదని ఆ తీర్మానములో వివరించడము జరిగినది. ఈ తీర్మానాన్ని శాసనమండలి ఆమోదించింది.

## 14.6 1920-1935 మధ్య ఆంధ్రోద్యమ చరిత్ర :

1920లో మహాత్మాగాంధీ నాయకత్వమున సహాయ నిరాకరణోద్యమము ప్రారంభమైంది. ఆనాటి నుండి ప్రత్యేకాంధ్ర ఉద్యమము మరుగున పడింది. ఆంధ్రదేశ నాయకులు జాతీయోద్యమములో నిమగ్నులైనారు. వారు సత్యాగ్రహంలో పాల్గొని కారాగార శిక్షలకు పాత్రులైనారు. ఆంధ్ర మహాసభలు ఈ కాలంలో నిర్వహించడానికి వీలులేకపోయింది. "స్వరాజ్యంతోనే స్వరాష్ట్రమనే" భావన వారిలో కలగడం వల్ల ప్రత్యేకాంధ్రోద్యమము చాలా వరకు విస్మరింపబడింది. 1920లో నాగపూర్ కాంగ్రెస్ సమావేశాలలో భాషా ప్రయుక్త కాంగ్రెస్ విభాగాల ఏర్పాటు ఆమోదితమైంది. 1922లో రామయ్య పంతులు కేంద్ర శాసన మండలిలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రమును గురించి తీర్మానం ప్రవేశపెట్టినారు. ఈ విషయమును పరిశీలించడానికి సమయము రాలేదని, మద్రాసు శాసన మండలిలోని ఆంధ్ర సభ్యులు యావత్తు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరితే ప్రభుత్వము పరిశీలించగలదని హోంశాఖ సభ్యులు సమాధానమివ్వగా తీర్మానం ఉపసంహరింపబడింది.

**జస్టిస్ పార్టీ అవతరణ :** మద్రాసు రాష్ట్రములో ఉద్యోగాలలోను, పదవులలోను బ్రాహ్మణులు అధికముగా ఉండేవారు. అంతేగాక జాతీయ కాంగ్రెస్‌నాయకులలోను, ప్రత్యేకాంధ్రోద్యమ నాయకులలోను బ్రాహ్మణులే ఎక్కువ ఉండేవారు. బ్రాహ్మణేతరులకు అన్యాయం జరుగుతుందని వారిని రాజకీయముగా వైజ్ఞానికముగా పైకి రానివ్వకుండా కొన్ని శక్తులు అడ్డుకుంటున్నాయని వారి వారి సమస్యలను ప్రభుత్వానికి విన్నవించుకోవడానికి "దక్షిణ భారత ప్రజల సంఘం" అనే బ్రాహ్మణేతర సంఘం 1916 నవంబరు నెలలో మద్రాసులో ఏర్పడింది. పి. త్యాగరాయ చెట్టి ఈ సంఘం ఏర్పాటుకు మూల పురుషుడు. ఆయన ఆంగ్లం, తెలుగు, తమిళం భాషలలో బ్రాహ్మణేతరుల సమస్యలను చర్చించడానికి పత్రికలు నడపవలెనని నిర్ణయించినారు. ఆయన ఆంగ్లంలో ప్రచురించిన వార్తా పత్రికకు 'జస్టిస్' అనే పేరు పెట్టినారు. బ్రాహ్మణేతరులు ఒక రాజకీయపార్టీగా ఏర్పడటమే ఉచితమని భావించి వారు జస్టిస్ పార్టీని స్థాపించారు. 1917లో మాంటేంగ్ రాజ్యాంగ సంస్కరణల ప్రతిపాదన చేయగానే, జస్టిస్ పార్టీ తన ప్రతినిధులను 'జాయింట్ సెలక్ట్ కమిటి' ముందు సాక్ష్యమివ్వడానికి లండన్ పంపినది. వారిలో ఏలూరుకు చెందిన కె.వి. రెడ్డి నాయుడు, బర్హంపూర్ వాస్తవ్యులు కోకా అప్పారావు నాయుడు, ప్యాగల్ రాజా ప్రముఖులు. జస్టిస్ పార్టీ ఆంగ్లేయ పాలనను మొదటి నుండి సమర్థించింది.

1919లో మాంటేంగ్, చేమ్స్‌ఫర్డ్ సంస్కరణలు ప్రవేశపెట్టడము జరిగినది. 1920లో జరిగిన మద్రాసు రాష్ట్ర ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పాల్గొనలేదు. ఎన్నికలలో పాల్గొనిన జస్టిస్ పార్టీ మద్రాసు రాష్ట్ర మంత్రివర్గ మేర్పరిచింది. 1921 నుండి అధికారంలో ఉన్న జస్టిస్ పార్టీలో ఎందరో ప్రముఖాంధ్రులు కలరు. అయినా ఆ పార్టీ ఏనాడు ప్రత్యేకాంధ్రోద్యమును బలపరచలేరు. 1929-30 మధ్య మద్రాసు రాష్ట్ర రాజకీయాలలో ఆంధ్ర-తమిళుల విభేధాలే కాక, బ్రాహ్మణేతరుల వివాదాలు కూడా ప్రముఖంగా చోటు చేసుకున్నాయి.

1925లో కొత్తగా ఏర్పడిన రెండవ 'కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్' సభలో మద్రాసుకు చెందిన డాక్టర్ రామారావు ప్రత్యేక కన్నడ రాష్ట్ర ఏర్పాటుకు కావలసిన అంశాలను పరిశీలించవలసిందిగా తీర్మానము ప్రవేశపెట్టినారు. రామదాసు పంతులు దీనికి మరో తీర్మానం ప్రవేశపెట్టినారు. ఈ తీర్మానాలన్ని వీగిపోయినాయి.

**ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు (1926) ఆంధ్ర-రాయలసీయ మధ్య అపోహలు :** జస్టిస్ పార్టీ మంత్రివర్గ కాలంలో ఆంధ్రులు సాధించిన ఏకైక విజయము ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాపన మాత్రమే. కానీ విశ్వవిద్యాలయ స్థాపన అనేక వాద వివాదాలకు ఆంధ్రుల మధ్య అపోహలకు దారితీసినది.

1913 బాపట్ల ప్రథమాంధ్ర మహాసభలో ప్రత్యేక ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆవశ్యకాన్ని గురించి చర్చించడము జరిగినది. మద్రాసు విశ్వవిద్యాలయములో తెలుగు భాషకు సరైన పరిగణన లేదని తెలుగు పాఠ్య పుస్తకాలను పరిశీలించే సంఘ సభ్యులకు, పరీక్ష పేపర్లు దిద్దే వారికి కూడా సరిగా భాష రాదని, మద్రాసు విశ్వవిద్యాలయంలో తెలుగువారి ప్రవేశం కష్టసాధ్యమని అనేక మంది సభ్యులు పేర్కొనినారు. తెలుగు వారి విద్యాభివృద్ధికై తెలుగు భాషాభివృద్ధికై ప్రత్యేక ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయవలెనని, ఇది ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపనకు దారి తీయగలదని వారు భావించినారు. భాష ప్రయుక్తంగా విశ్వవిద్యాలయాలు ఏర్పాటు కావలెనని వారు కోరినారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు వీలుకాదని మద్రాసు ప్రభుత్వం సమాధానం చెప్పింది.

1917 ఫిబ్రవరిలో వెంకటపతిరాజు మద్రాసు శాసనసభలో ఒక తీర్మానము ప్రతిపాదిస్తూ యుద్ధానంతరము తెలుగు జిల్లాలకు ఒక ప్రత్యేక విశ్వవిద్యాలయం ఏర్పరచవలెనని, ఈ లోపుగా ఆంధ్రదేశములో మరికొన్ని పాఠశాలలు స్థాపించవలెనని కోరినారు. 1919 - 20 లో ఇటువంటి అభ్యర్థనలే వచ్చినాయి.

1920 అక్టోబర్ 15వ తేదీన మద్రాసు విశ్వవిద్యాలయ సెనెట్ రాష్ట్రములో మరికొన్ని విశ్వవిద్యాలయాలు భాషా ప్రయుక్తంగా ఉండవలెనని తీర్మానించింది. ప్రత్యేకాంధ్ర విశ్వవిద్యాలయము ను స్థాపించవలెనని కోరుతూ విశాఖపట్నం సభ్యుడు సూర్యనారాయణ శాసన మండలిలో తీర్మానము ప్రతిపాదించినారు. కొందరు తమిళ సభ్యులు తీర్మానమును వ్యతిరేకించినా, మరికొందరు సమర్థించారు. చివరకు తీర్మానం 1921 సెప్టెంబర్ 2వ తేదీన శాసన మండలి ఆమోదం పొందింది. కానీ విద్యామంత్రి ఎ.వి. పాత్రో మద్రాసు విశ్వవిద్యాలయ పునర్వ్యవస్థీకరణకు బిల్లు ప్రవేశపెట్టినారు. ఇది ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పరచకుండా పన్నిన ఎత్తుగా తెలుగువారు భావించారు. వారు ప్రభుత్వముపై ఒత్తిడి తీసుకునివచ్చారు.

నాలుగేళ్ళ కాల వ్యవధి తరువాత చిట్టచివరకు ఆంధ్ర విశ్వవిద్యాలయము ఏర్పాటుకు సంబంధించిన బిల్లు శాసన మండలిలో ప్రవేశపెట్టి సెలక్ట్ కమిటికి నివేదించడం జరిగింది. ఈ కమిటీలోని రాయలసీమ సభ్యులు తమప్రాంతాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయ అధికార పరిధి నుండి తొలగించవలెనని కోరినారు. బళ్ళారి జిల్లాను మినహాయించమని సత్యమూర్తి కోరినారు. ఈ సవరణలన్నియు వీగిపోయినాయి. కె.వి. రెడ్డి నాయుడు ఆంధ్ర విశ్వవిద్యాలయానికి బదులుగా తెలుగు విశ్వవిద్యాలయమని వ్యవహరించవలెనని సవరణ ప్రతిపాదించగా, అది కూడా రెండు - ఓట్ల తేడాతో వీగిపోయింది. చివరకు ఆంధ్ర విశ్వవిద్యాలయము 1926 ఏప్రిల్ 26వ తేదీన విజయవాడలో ప్రారంభమైంది. మద్రాసు రాష్ట్రములోని తెలుగు జిల్లాలకు ప్రాతినిధ్యం వహించే ఈ విశ్వవిద్యాలయానికి కట్టమంచి రామలింగారెడ్డి ప్రథమ వైస్ ఛాన్సలర్‌గా నియమితులైనారు. భాషాపరంగా పేరుపెట్టిన భారతదేశపు ప్రథమ విశ్వవిద్యాలయం ఇదే. అంతేగాక తెలుగు, కన్నడ, ఒరియా మొదలయిన ప్రాంతీయ భాషలలో బోధన, పరీక్షల నిర్వహణ అనుమతించిన మొదటి విశ్వవిద్యాలయము కూడా ఇదే.

ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాపన ఆంధ్రులకు హర్షదాయకమైంది. కానీ విశ్వవిద్యాలయ కేంద్రం ఎంపికపై ఏర్పడిన వివాదము దురదృష్టవశాత్తు ఆంధ్ర రాయలసీయ ప్రజల మధ్య అనేక వివాదాలకు, అనుమానాలకు దారితీసినది.

**విశ్వవిద్యాలయ కేంద్ర వివాదము :** ఆంధ్ర విశ్వవిద్యాలయ చట్టంలో విశ్వవిద్యాలయ పాలనా విభాగాలు విజయవాడలో ఏర్పరచవలెనని, రాజమండ్రిలో బోధనా శాఖలు ప్రారంభించవలెనని నిర్ణయమైంది. కానీ ఈ వికేంద్రీకరణ అనుచితమని గమనించిన ప్రభుత్వము బోధన శాఖలను కూడా విజయవాడకు మార్చడం ఉచితమని విశ్వవిద్యాలయ సెనెట్‌కు సిఫారసు చేసింది. దీనితో బ్రహ్మాండమైన వివాదం ఏర్పడింది. విశ్వవిద్యాలయ కేంద్రం గురించి అనేక తీర్మానాలు ప్రతిపాదించబడ్డాయి. రాయలసీమ సభ్యులు విశ్వవిద్యాలయ కేంద్రం తమ ప్రాంతంలో ఉండవలెనని పట్టుబట్టినారు. వారి అభిప్రాయాన్ని మన్నించి ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెట్ అనంతపురం విశ్వవిద్యాలయ కేంద్రంగా 35-20 ఓట్ల మెజారిటీతో ఆమోదించింది. మద్రాస్ శాసనమండలి సెలక్ట్ కమిటీ దీనిని అంగీకరించింది.

వివాదం ముగిసినట్లే కనిపించింది. కానీ ముఖ్యమంత్రి డాక్టర్ సుబ్బరాయన్ విశ్వవిద్యాలయ కేంద్రంగా రాజమండ్రి తగిన ప్రదేశమని ప్రతిపాదించి వివాదాన్ని తిరిగి లేవనెత్తారు. ప్రాంతీయ బేధాలు తలెత్తడము వలన విజయవాడ, రాజమండ్రి విశాఖపట్నం మొదలైన ప్రదేశాలు విశ్వవిద్యాలయ కేంద్రంగా అనేక మంది అనేక ప్రతిపాదనలు చేసినారు. డా॥ సుబ్బరాయన్ విశాఖపట్నాన్ని విశ్వవిద్యాలయ కేంద్రంగా ఏర్పరిచి దానిని కేవలం బోధన విశ్వవిద్యాలయంగా ఉంచవలెనని మరో ప్రతిపాదన చేసినారు. అంటే ఈ విశ్వవిద్యాలయ పరిధిలోని కళాశాలలు తిరిగి మద్రాసు విశ్వవిద్యాలయ పరిధిలోకి వస్తాయన్నమాట. చిత్తూరుకు చెందిన మునుస్వామి నాయుడు రాయలసీమ ప్రాంతాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిధి నుండి తొలగించమని సవరణ తీర్మానమును ప్రతిపాదించగా అది ఆమోదించబడినది. చివరకు ఆంధ్ర విశ్వవిద్యాలయము విశాఖపట్నంలో స్థాపితమైంది. రాయలసీమ జిల్లాలను తిరిగి మద్రాసు విశ్వవిద్యాలయ పరిధిలోనే ఉంచడం జరిగింది.

దీనితో రాయలసీయ ప్రజలకు సర్కారు జిల్లాల పట్ల ఆగ్రహం కలగడం సహజమే. వెనుకబడిన తమ ప్రాంతాలకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రములో కూడా ఎటువంటి ప్రయోజనాలు చేకూరవని పైగా సర్కారువారు తమపై రాజకీయాధికారాన్ని నెరపగలరని వారు భయపడినారు. ఈ అభిప్రాయ బేధాలు ఆంధ్ర రాష్ట్ర అవతరణను కొన్నేళ్ళపాటు వాయిదా వేయించినాయి. డాక్టర్ సుబ్బరాయన్ కావలనే ఈ విబేధాలు సృష్టించాడని అనేకమంది అభిప్రాయము. 1927లో వారిపైన పేర్కొన్న విశ్వాసరహిత తీర్మానానికి అనుకూలంగా ఆంధ్ర సభ్యులలో అత్యధికులు ఓటు వేయడంలో విడ్డూరం ఏమీ లేదు.

1927 మార్చి నెలలో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఏర్పాటును గురించి మద్రాస్ శాసన మండలిలో 55 తీర్మానాలకు నోటీసు ఇవ్వడం జరిగింది. 1927 మార్చి 14వ తేదీన ప్రత్యేకాంధ్ర తీర్మానము 40-32 ఓట్లతో నెగ్గింది. తీర్మానము యథాతథంగా మద్రాసు ప్రభ్వుము కేంద్రానికి విన్నవించింది. సైమన్ కమీషన్ భారతదేశం వచ్చేసరికి భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు తీర్మానాన్ని సూత్రప్రాయంగా జాతీయ కాంగ్రెస్ ఆమోదించింది. కానీ మద్రాసు ప్రభుత్వము సైమన్ కమీషన్‌కు నివేదించిన పత్రంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటను వ్యతిరేకించింది.

1930-31 మధ్య రౌండ్ టేబుల్ సమావేశాలు జరిగాయి. గాంధీజీ రెండో రౌండ్ టేబుల్ సమావేశానికి లండన్ వెళుతున్న సందర్భముగా ఆయనను పట్టాభి సీతారామయ్య, అయ్యదేవర కాళేశ్వరరావు కలసి ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటును గురించి ప్రస్తావించారు. భారతదేశ స్వాతంత్ర్యానంతరము ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పాటును గాంధీజీకి చెప్పినారు. ఆంధ్ర నాయకులైన వి.వి.గిరి, మోచర్ల రామచంద్రరావు, బొబ్బిలి రాజా, ఎ.పి. పాత్రో, ఇండియా అండర్ సెక్రటరీ ఆఫ్ స్టేట్‌ను కలిసి ప్రత్యేకాంధ్రను నూతన రాష్ట్రాల ఏర్పాటుతో చేర్చమని కోరినారు. కొత్తగా ఒరిస్సా రాష్ట్రం ఏర్పడింది. కానీ ఆంధ్ర రాష్ట్ర విషయంలో ఎటువంటి చర్య తీసుకోవడం జరగలేదు. 1932లో తిరిగి శాసనోల్లంఘన ఉద్యమం దేశ వ్యాప్తంగా ప్రారంభమైనది. ఆంధ్ర నాయకులు జాతీయోద్యమములో విరివిగా పాల్గొనడంలో ప్రత్యేక రాష్ట్రోద్యమం మరోసారి మరుగున పడింది.

1932లో బొబ్బిలి రాజా మద్రాస్ ముఖ్యమంత్రి అయిననాడు ఆంధ్ర ఏర్పాటు తక్షణమే జరగవలెనని గాడిచెర్ల హరిసర్వోత్తమరావు శాసన మండలిలో తీర్మానము ప్రతిపాదించారు. కానీ అంతవరకు ప్రత్యేకాంధ్రోద్యమమును బలపరిచిన బొబ్బిలిరాజా ముఖ్యమంత్రి కాగానే ఉద్యమ వ్యతిరేకి అయినాడు. ఆగ్రహం చెందిన ఆంధ్ర సభ్యులు అనేక ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర తీర్మానాలను ప్రతిపాదించారు. 1933 నవంబర్‌లో శాసనమండలి ఈ తీర్మానాన్ని ఆమోదించింది. తెలుగుదేశం నుండి కేవలం ఒక్క సభ్యుడే తీర్మానాన్ని వ్యతిరేకించాడు. ఆరేళ్ళ క్రితం చేసిన ప్రత్యేకాంధ్ర తీర్మానము మరొకసారి ధ్రువపడింది. మద్రాస్ ప్రభుత్వము తన సహజ ధోరణిలో తీర్మాన ప్రతిని ఎటువంటి సిఫారస్ లేకుండా కేంద్రానికి విన్నవించింది.

ఆంధ్రా కాంగ్రెస్ నాయకులు జాతీయోద్యమంలో పాల్గొంటూ, ప్రత్యేకాంధ్రోద్యమమును విస్మరిస్తున్నారని కొందరు ఆంధ్ర నాయకులు అభిప్రాయపడినారు. సింధీలు, బరియాలు తమ ప్రత్యేక రాష్ట్రాలను సాధించుకోగా ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రం సాధించలేకపోవడంతో వారు స్వరాజ్య పార్టీ స్థాపించారు. ఆంధ్ర రాష్ట్ర స్థాపన వారి ధ్యేయము. జి.వి. సుబ్బారావుగారు ఈ పార్టీ కార్యదర్శి ఆంధ్ర మహాసభను ఆనాటి రాజకీయాల నుంచి, రాజకీయ నాయకుల నుంచి వేరుపరచవలెనని వారు భావించినారు. ఒక ఏడాదిలో ఆంధ్రరాష్ట్రం ఏర్పడటానికి కావలసిన కార్యక్రమం చేపట్టవలెనని వారు భావించినారు. కాని వారి అభిప్రాయాలను మన్నించిన సహచరులు లేకపోయినారు.

1934లో శాసనోల్లంఘనోద్యమము ఆగిపోగా, ఆంధ్రోద్యమము తిరిగి తెలుగువారి ప్రధాన కార్యక్రమమైంది. 1934 డిసెంబర్‌లో విశాఖపట్నంలో ఆంధ్ర మహాసభ సమావేశము జరిగింది. ఆంధ్ర కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి అయిన కాళేశ్వరరావు ఆంధ్ర రాష్ట్రము స్థాపన జీవన్మరణ సమస్యగా పరిగణించవలెనని కోరినారు. 'ఆంధ్ర నిధి' ఏర్పాటు చేయవలెనని నిర్ణయించడమైంది. ఒరిస్సా సరిహద్దును పునర్విమర్శ చేయడానికి, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ఆంగ్లేయ ప్రభుత్వానికి నచ్చచెప్పడానికిగాను లండన్‌కు ఆంధ్ర ప్రతినిధి వర్గం పంపబడినది. 1935 మార్చినెలలో లండన్ చేరిన ఆంధ్ర ప్రతినిధుల కృషి వలన కెప్టెన్‌షా బ్రిటీష్ పార్లమెంట్‌లో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఏర్పాటుకై వాదించాడు. కానీ ఆంగ్ల ప్రభుత్వము ఎటువంటి హామీ ఇవ్వలేదు. సమయం వచ్చినపుడు దీనిని గురించి ఆలోచించగలమని మాత్రం సమాధానమిచ్చింది.

## 14.7 1935-1947 మధ్య ఆంధ్రోద్యమ చరిత్ర :

**సర్కారు - రాయలసీమ విభేదాలు :** 1937లో జరిగిన 'శ్రీబాగ్' ఒప్పందం తెలుసుకునే ముందు ఆంధ్ర రాయలసీమ ప్రాంతాల మధ్య ఏర్పడిన వివాదాలను వాటి కారణాలను క్లుప్తంగా పరిశీలించవలెను.

బాపట్ల ఆంధ్ర మహాసభకు ముందుగా 1913 ఏప్రిల్ నెలలో కర్నూల్ జిల్లాలోని మహానందివద్ద రాయలసీమ జిల్లాల మహాసభ జరిగింది. సభకు రెండువందల మంది ప్రతినిధులు హాజరైనారు. గుత్తికి చెందిన కేశవపిళ్ళె అనే ప్లీడర్ అధ్యక్షత వహించారు. ఆంధ్రోద్యమానికి ఒకవైపున మద్దత్తు ప్రకటిస్తూనే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు ఆచారణ యోగ్యం కాదని వారు ప్రకటించారు. బాపట్ల సభకు ఈ జిల్లాల నుండి కొద్ది మంది ప్రతినిధులు వచ్చినారు. ఆంధ్ర మహాసభలలో ప్రత్యేకాంధ్రోద్యమాన్ని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటును సభ్యుల్లో అధికులు సమర్థించారు. కేశవపిళ్ళె ఆంధ్ర రాష్ట్ర ఉద్యమమును బ్రాహ్మణ ఉద్యమంగా చిత్రీకరించారు. రాయలసీమ జిల్లాలో ఆంధ్రోద్యమం పై వివాదాలు ప్రారంభమైనాయి. ఈ ప్రాంత ప్రజల అనుమానాలు తొలగించడానికి ఆంధ్ర మహాసభ నాయకులు విస్తృతంగా రాయలసీమ జిల్లాలో పర్యటించగా అక్కడ అనుకూల వాతావరణము ఏర్పడింది. 1915లో జరిగిన రెండో కర్నూలు జిల్లా మహాసభ, 1916లో జరిగిన కడపజిల్లా మహాసభ ఆంధ్రోద్యమాన్ని బలపరచగా, 1916లో జరిగిన మూడో కర్నూలు జిల్లా మహాసభ, మదనపల్లి మహాసభలు ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఏర్పాటును సమర్థించినాయి. కానీ రాయలసీమకు ప్రవాసంగా వచ్చి ప్రముఖ పౌరులుగా స్థిరపడిన తమిళులు ఆంధ్రోద్యమును వ్యతిరేకించారు. "ఈ పిళ్ళెలు, అయ్యరీలు ఎప్పుడు ఆంధ్రోద్యమాన్ని బలపరచరు. వారు ఆంధ్రదేశాన్ని డబ్బు చేసుకోవడం కోసం వచ్చారు. తమిళుల నుండి తెలుగువారు విడిపోవడం దేశ ఐక్యతకు ఏకరీతిగా భంగకరం కాదు.." అని "ఆంధ్రపత్రిక'లో ఒక విలేఖరి వ్రాసినాడు.

1917లో నెల్లూరులో జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఎన్నికలలో రాయలసీమకు చెందిన గాడిచర్ల హరిసర్వోత్తమరావును అధ్యక్షునిగా ప్రతిపాదించగా సర్కారు ప్రతినిధులు ఆ ప్రతిపాదనను ఓడించినారు. దీనితో అభిప్రాయ బేధాలు మొదలైనాయి. రాయలసీమ జిల్లాకు ప్రత్యేక కాంగ్రెస్ విభాగం కావలెనని కోరిక వ్యక్తమయింది. 1926-27లో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పాటుపై జరిగిన వాద వివాదాలు ఈ బేధాలను తీవ్రతరం చేసినాయి. రాయలసీమ ప్రజలకు సర్కారు జిల్లా నాయకులపై నమ్మకం సడలింది.

1931లో ఈ విబేధాలు మరింత తీవ్ర రూపం దాల్చినాయి. 1931 అక్టోబర్ నెలలో ఆంధ్ర మహాసభ ప్రత్యేక సమావేశము మద్రాసులో జరిగినది. రాయలసీమకు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు కడప కోటిరెడ్డి అధ్యక్షత వహించాడు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర శాసనసభలో రాయలసీమకు ప్రత్యేక ప్రాతినిధ్యం ఇవ్వవలెనని కల్లూరి సుబ్బారావు రాయలసీమకు ప్రత్యేక రాష్ట్రాల ఏర్పరచవలెనని మరో రాయలసీమ ప్రతినిధి సుబ్రమణ్యాం సవరణలు ప్రతిపాదించారు. సర్కారు జిల్లాల పట్ల రాయలసీమ జిల్లాల ప్రతినిధులకు ఏర్పడిన అపనమ్మకానికి ఈ తీర్మానాలు నిదర్శనము.

**రాయలసీమ మహాసభలు :** 1933-34 నాటికి మద్రాసు శాసనసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర తీర్మానాలు రెండుసార్లు ఆమోదింపబడినాయి. 1933లో జరిగిన చర్చ సందర్భముగా ఆంధ్రరాష్ట్రమునకు మద్రాసు రాజధానిగా ఉండవలెనని కడప కోటిరెడ్డి ప్రతిపాదించారు. 1934లో తూర్పు గోదావరికి చెందిన నరసింహస్వామి రాయలసీమ ప్రాంతాలను ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిధిలోకి తీసుకురావలెనని శాసనసభలో ప్రైవేటు బిల్లునొకదానిని ప్రతిపాదించారు. ఇది రాయలసీమ ప్రజలకు నచ్చలేదు. 1934లో రాయలసీమ మహాసభ స్థాపితమైంది.

రాయలసీమ మహాసభల ప్రథమ మహాసభ సమావేశం 1934 జనవరి 23వ తేదీన యన్. పట్టాభి రామారావు అధ్యక్షతన జరిగినది. సత్యమూర్తి సభలను ప్రారంభిస్తూ రాయలసీమ ప్రాంతము, ఆంధ్రరాష్ట్రంలో చేరవలెనా లేదా అనే విషయం రాయలసీమ ప్రజలకు వదలి వేయవలెనని పేర్కొన్నారు. రాయలసీమ ప్రాంతాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిధిలో చేర్చడాన్ని సభ వ్యతిరేకించింది. తిరుపతిలో ప్రత్యేక విశ్వవిద్యాలయం స్థాపించవలెనని వారు కోరినారు. ఆంధ్ర రాష్ట్ర తీర్మనముపై ఎటువంటి తీర్మానము చేయలేదు. రెండో రాయలసీమ మహాసభలు కడపలో 1935 సెప్టెంబర్‌లో జరిగాయి. రాయలసీమ ప్రముఖ నాయకులు కడప కోటిరెడ్డి, పప్పూరి రామాచారి, గాడిచెర్ల మొదలగు వారు ఈ సభలకు హాజరుకాలేదు. ఈ సభలో ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పాటును వ్యతిరేకించవలెనని తీర్మానించడం జరిగింది.

1937లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పాల్గొన్నది. ఈ ఎన్నికలలో రాయలసీమ మహాసభ ప్రతినిధులు ఆంధ్ర రాష్ట్ర స్థాపన వ్యతిరేకులైన సి.ఆర్. నరసింహారెడ్డి, కె. సుబ్రహ్మణ్యం ప్రభృతులు కాంగ్రెసు పార్టీ ప్రతినిధుల చేతిలో ఓడిపోయారు. 1937 జూలై నెలలో శ్రీ రాజగోపాలాచారి ముఖ్యమంత్రిగా కాంగ్రెసు మంత్రివర్గము మద్రాసులో అధికారం స్వీకరించింది. ఆంధ్ర రాష్ట్ర స్థాపనకు తీవ్ర ప్రయత్నాలు ప్రారంభమైనాయి. పట్టాభి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైనారు. "వివాదాస్పదమైన భారత రాజ్యాంగ సమ్మేళన రాజ్యాంగం" అమలుకు ముందే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడవలెనని శాసనసభ స్పీకర్ బులుసు సాంబమూర్తి ప్రకటించారు. పట్టాభి రాష్ట్రమంతా విస్తృతంగా పర్యటించి ఆంధ్రోద్యమానికి ప్రజల సహకారం అర్థించాడు.

రాజగోపాలాచారి మంత్రి వర్గంలో 10 మంది క్యాబినెట్ మంత్రులలోను ఆంధ్రులు ముగ్గురు మాత్రమే. ప్రకాశం, బెజవాడ గోపాలరెడ్డి, వి.వి. గిరి, రాయలసీమ జిల్లాలకు ఎటువంటి ప్రాతినిధ్యం ఇవ్వడం జరగలేదు. రాజగోపాలాచారి ఆంధ్రోద్యమాన్ని దెబ్బతీయడానికే రాయలసీమకు ప్రాతినిధ్యం ఇవ్వలేదని కొందరి అభిప్రాయము. రాయలసీమ ప్రతినిధులు సర్కారు నాయకులు తమను మోసగించారని భావించడములో తప్పులేదు. వీరి మధ్య ఏర్పడిన విబేధాలను పురస్కరించుకుని రాజగోపాలాచారి, రాజన్ మొదలైన తమిళనాయకులు ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు వ్యతిరేకముగా ప్రకటనలు చేసినారు. "మనకు తమిళ మంత్రులు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చే ముందే ఆంగ్లేయులు మన దేశానికి స్వాతంత్ర్యం ఇవ్వగలరని" పట్టాభి ఆనాడు చేసిన వ్యాఖ్య నిజమయింది.

**శ్రీబాగ్ ఒప్పందము (1937) :** 1937లో ఆంధ్ర మహాసభ రజతోత్సవాలు విజయవాడలో ప్రారంభమైనాయి. 300 మంది ప్రతినిధులు హాజరైనారు. ఆనాటికి ఆంధ్ర, రాయలసీమ ప్రజల మధ్య విభేదాలు పరాకాష్టకు చేరుకున్నాయి. ఆంధ్ర రాష్ట్ర సత్వర స్థాపనకై ఈ ప్రాంతాల ప్రజల మధ్య ఉన్న అభిప్రాయ బేధాలను పూర్తిగా తొలగించవలెనని, రెండు ప్రాంతాల నాయకులు కృతనిశ్చయులైనారు. సభను హలహర్వి సీతారామిరెడ్డి ప్రారంభించగా, కడప కోటిరెడ్డి అధ్యక్షత వహించారు. వీరిద్దరూ రాయలసీమ వారే. వారు తమ ఉపన్యాసాలలో రాయలసీమ ప్రజలకు ఉన్న అనుమానాలను వ్యక్తీకరించి వీటిని తొలగించవలసిన బాధ్యత సర్కారునాయకులపై ఉన్నదని ఉద్ఘాటించినారు. రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక రక్షణ కల్పించవలెనని, ఈ రక్షణలు మంత్రి వర్గం, నీటి పారుదల, రాజధాని విషయాలలో స్పష్టంగా ఉండవలెనని వారు కోరినారు. వీరి న్యాయమైన కోర్కెలు పరిశీలించి అంగీకరిస్తే కానీ, ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు సాధ్యం కాదని నాయకులు గుర్తించారు. రెండు ప్రాంతాల సమైక్యం ఆవశ్యకమని భావించడం జరిగింది.

ఈ రక్షణల హామీల విషయం పరిశీలించడానికి ఒక సంఘాన్ని నియమించవలెనని ఆ సంఘం చేసిన సిఫారసులను మరుసటి సంవత్సరం రాయలసీమలో జరిగే ఆంధ్ర మహాసభలలో ఆమోదించవలెనని నిర్ణయించడం జరిగినది. ఈ సంఘములో కడప కోటిరెడ్డి, రామకృష్ణారెడ్డి, కొండా వెంకటప్పయ్య, మహబూబ్ ఆలీబేగ్, దేశిరాజు హనుమంతరావు, హలహర్వి సీతారామిరెడ్డి, కల్లూరి సుబ్బారావు, దేశపాండే సుబ్బారావు, వరద్వారి రామాచారి, గాడిచెర్ల, సుబ్బిరామిరెడ్డి, పట్టాభి సభ్యులు. పట్టాభి ఆంధ్రోద్యమాన్ని నడిపించవలెనని సభ్యులు కోరినారు. కొద్ది రోజుల తరువాత జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సమావేశములో ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటును గురించి 82 అనధికార తీర్మానాలకు నోటీసు ఇవ్వడము జరిగినది. ఆంధ్రరాష్ట్ర ఏర్పాటును జాతీయ కాంగ్రెస్ ఆమోదించింది. 1937 దీపావళి పండుగను ఆంధ్రులు, ఆంధ్రరాష్ట్ర దినోత్సవముగా జరుపుకున్నారు.

1937 నవంబర్ 16వ తేదీన బెజవాడ సమావేశములో నియమితులైన సంఘ సభ్యులు మద్రాస్‌లో కాశీనాథుని నాగేశ్వరరావు నివాస గృహమైన 'శ్రీబాగ్'లో సమావేశమై వివిధ విషయాలు చర్చించి ఒక అంగీకారానికి వచ్చినారు. దీనిని 'శ్రీబాగ్ ఒప్పందము' అని వ్యవహరిస్తారు.

ఒప్పంద విషయాలు :

1. విశ్వవిద్యాలయము : ఆంధ్ర విశ్వవిద్యాలయము పర్యవేక్షణలో రెండు కేంద్రాలు వాల్తేరు, అనంతపురంలో అభివృద్ధి కావలె. ఆంధ్రుల మధ్య సాంఘీక, సాంస్కృతిక సమన్వయం సాధించవలె. అందుకుగానూ కళాశాలలు స్థాపించవలె.

2. నీటి పారుదల : రాయలసీమ ప్రజల వ్యవసాయ, ఆర్థిక ప్రయోజనాలను, పరిరక్షించడానికి, వారు కోస్తా జిల్లాల వారితో సమానం కావడానికి పదేళ్ళపాటు లేదా అంతకుమించి పారుదల విషయాలలో వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించవలె. తుంగభద్రా, కృష్ణ,పెన్నా నదీ జలాల వినియోగంలో అక్కడ నిర్మించే బృహత్తరమైన ఆనకట్టల విషయములో పదేళ్ళపాటు రాయలసీమకు పూర్తిగా ప్రాధాన్యం ఇవ్వవలె.

3. శాసనసభ : శాసనసభ స్థానాల విషయంలో జిల్లాలన్నింటికి వీలైనంత సమాన ప్రాతినిధ్యం ఉండవలె. విశ్వవిద్యాలయాన్ని ఉన్నచోటనే కొనసాగించి రాజధాని హైకోర్ట్‌లను రాయలసీమ, సర్కారు జిల్లాలో వేరు వేరు చోట్ల స్థాపించవలె. ఈ విషయంలో వారికేది కావలెనో కోరుకునే హక్కు రాయలసీమకు ఇవ్వబడింది.

ఈ ఒప్పందం షరతులను ఇరు ప్రాంతాల వారి అంగీకారంతో మార్పులు చేయవచ్చు. రాయలసీమ ప్రతినిధులు కోరిన హామీలు, రాయితీలు ఈ ఒప్పందంలో పూర్తిగా అంగీకరించడం జరిగింది. 'శ్రీబాగ్ ఒప్పందం' కుదిరిన వెంటనే ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు తీర్మానం ప్రతిపాదించమని ఆంధ్ర ప్రతినిధులు రాజగోపాలాచారిని కోరినారు. ఆంధ్ర, తమిళ, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు ఏర్పాటు చేయవలెననే తీర్మానం ప్రవేశపెట్టడము ద్వారా రాజగోపాలాచారి ఆంధ్ర రాష్ట్ర స్థాపన ప్రాధాన్యాన్ని తగ్గించారు. ఈ తీర్మానాన్ని ఆంగ్ల ప్రభుత్వానికి నివేదించడం జరిగినది. ప్రస్తుతతానికి భారతదేశంలో ఎటువంటి నూతన రాష్ట్రాలు ఏర్పాటు చేయడానికి వీలు కాదని 1938 మే నెలలో ఆంగ్ల ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటన ఆంధ్రోద్యమానికి ఆశనిపాతమైంది. దీనికి నిరసనగా బులుసు సాంబమూర్తి తన స్పీకర్ పదవికి రాజీనామా చేయ నిశ్చయించగా, కాంగ్రెస్ అధిష్టాన వర్గం అంగీకరించలేదు. 1939లో రెండో ప్రపంచయుద్ధం ప్రారంభమైంది. ఆంధ్ర రాష్ట్రోద్యమము తిరిగి మరుగున పడింది.

ఆంధ్రోద్యమానికి నాయకత్వము కాంగ్రెసు వారి చేతులలో ఉన్నందున ఆంధ్ర రాష్ట్ర స్థాపనలో విలంబన జరుగుతున్నదని, కాబట్టి నాయకత్వాన్ని మార్చవలెనని అనేకమంది భావించారు. 1941 నవంబర్‌లో ఆంధ్ర మహాసభలు విశాఖపట్నంలో జరిగినాయి. విజయనగరానికి చెందిన శ్రీ విజయ అధ్యక్షత వహించారు. శ్రీ విజయ ఏ పార్టీకి చెందిన వ్యక్తికాదు. యావద్భారతదేశ ప్రజలకు ఆయన తెలిసిన వ్యక్తి, ఆయన నాయకత్వంలో ఆంధ్ర మహాసభ ఉత్సాహంగా పనిచేసింది. రాయలసీమలో కరువురాగా, ఆంధ్ర మహాసభ లక్ష రూపాయల నిధి వసూలు చేసి సహాయ కార్యక్రమాలు చేపట్టింది. 1942లో క్రిప్స్ రాయబార వర్గము భారతదేశం వచ్చినపుడు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర స్థాపన కోరుతూ విజ్ఞాన పత్రం సమర్పించడం జరిగింది. 1943లో ఆంధ్ర మహాసభ బళ్ళారిలో జరిగింది. ఎన్నికలలోఆంధ్ర మహాసభ సభ్యులను నిలబెట్టవలెనని శ్రీ విజయ ప్రతిపాదించినారు. 1946లో శ్రీ విజయ ఆంధ్ర మహాసభ అధ్యక్షులుగా రాజీనామా చేసినారు.

1945లో రెండో ప్రపంచ యుద్ధం ముగిసింది. 1947లో స్వతంత్ర భారతదేశానికి నెహ్రూ ప్రధాని అయినారు. ఆయన 1947 నవంబర్‌లో ఒక ప్రకటన చేస్తూ "భాషా సాంస్కృతిక ప్రాతిపదికలపై భాషా ప్రయుక్త రాష్ట్ర సూత్రాన్ని భారత ప్రభుత్వం ఆమోదించింది. ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము అత్యంత సమంజసమైన కోర్కె. దీనిని అంగీకరిస్తున్నాము. నూతన రాజ్యాంగంలో ఈ విషయాన్ని చేర్చవచ్చు." అని హామీ ఇచ్చినారు. అయినా మరో ఏడెళ్లకు కానీ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడలేదు. అది కూడా పొట్టి శ్రీరాములు ఆత్మాహుతి తరువాతనే జరిగింది.

## 14.8 ఆంధ్ర రాష్ట్ర అవతరణ (1953) - పరిచయం :

ఆగష్ట్ 15, 1947 భారతదేశ చరిత్రలో సువర్ణ అక్షరములతో లిఖింపదగినటువంటి పర్వదినము. ఆనాడు ఉద్యమ ముహూర్తమున కమలాకరము వలె భారత జాతి వికసిత ముఖారవిందమై విజయ పతాకములను ఎగురవేసి విజ దుందిబిని జయ శంఖములను పూరించినది.

పరదేశీయుల దాస్యశృంఖలముల నుండి విముక్తి పొందిన భరతమాత ముద్దు బిడ్డలుగా ఆనందోత్సవములు జరుపుకొనుటయేగాక, ఆంధ్రుల చిరకాల వాంఛ అయిన 'స్వరాజ్యములోనే స్వరాష్ట్రము' అన్న భావనకు పునాదులు నిర్మించుటయే గాక, ఆంధ్ర రాష్ట్రమనే నిర్మాణమునకు కూడా శ్రీకారము చుట్టినారు. ఈ విధముగా మన దేశమున భాషా ప్రయుక్త రాష్ట్రములకు నాంది పలికిన వారిగా ఆంధ్రులకే అగ్ర తాంబూలం చెందాల్సి ఉంటుంది. ఒకే సంస్కృతి, ఒకే భాషగల ప్రజలు ఒకే రాష్ట్రముగా ఏర్పడుట శ్రేయస్కరమని, ప్రగతికి సుగమమయిన మార్గమని భావించి 1900 సంవత్సరములో ఆంధ్రోద్యమునకు నాంది పలికినారు. ఈ ఉద్యమమే కాల ప్రవాహములో ఆంధ్ర రాష్ట్ర అవతరణకు దోహదము చేసినదనుటలో అతిశయోక్తి లేదు. భారత రాజ్యాంగ ముసాయిదా ప్రతి 1948 ఫిబ్రవరి నెలలో ప్రకటితమయినది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రమును అందులో ప్రకటించకపోవడము గమనార్హము. ముందు రాష్ట్ర మేర్పడితేగానీ రాజ్యాంగపు షెడ్యూల్‌లో చేర్చడానికి వీలుకాదని రాజ్యాంగ పరిషత్ ప్రకటించడముతో ఆంధ్రులు నిరాశ చెందినారు.

ఆంధ్ర రాష్ట్ర నిర్మాణమునకు స్వాతంత్ర్య సముపార్జనకు పూర్వము జరిగిన సంఘటనలు కూడా దోహదము చేసాయి. ఆంధ్ర రాష్ట్ర భావాంకురములు జనించిన ఘనత గుంటూరు పట్టణమునకు దక్కినది. 1903వ సంవత్సరములో గుంటూరు యువజన సాహితీ సమితి చర్చల సందర్భముగా ప్రప్రథమంగా ఆంధ్ర రాష్ట్ర వాంఛ బీజాలు జనించాయి. ఈ భావనకు 1913లో ఏర్పడిన ఆంధ్ర మహాసభ ఒక నిర్దిష్ట రూపమును ఇచ్చెను. 1916 కాకినాడ నాల్గవ ఆంధ్ర మహాసభ ఆంధ్ర రాష్ట్ర వాంఛ తీర్మానమును ఆమోదించెను. ఆ తదుపరి ఈ భాషా ప్రయుక్త రాష్ట్ర సూత్రమును 1917లో కలకత్తా జాతీయ కాంగ్రెస్ 1928లో మోతీలాల్ నెహ్రూ కమిటీ ఆమోదించింది. తదుపరి 1936 నుండి ఆంధ్ర నాయకులు స్వాతంత్ర్య ఉద్యమమునందు చురుకుగా పాల్గొని స్వరాజ్యములోనే స్వరాష్ట్రమను భావనను కల్గియుండెను. కనుకనే ఆంధ్ర రాష్ట్రము కొరకు వారు పరప్రభుత్వమును యాచించలేదు. అయినను ఆంధ్ర రాష్ట్రోద్యమమును వారు విస్మరించలేదు. అయితే 1926లో ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాపన, 1937లో మద్రాస్‌లో ఏర్పడిన కాంగ్రెస్ మంత్రి వర్గమున రాయలసీమ వాసులకు ప్రాతినిధ్యము లేకపోవడంచే రాయలసీమ వాసులు ఆంధ్ర రాష్ట్రోద్యమమును ప్రతిఘటించిరి. అంతట వారిని 1937లో శ్రీబాగ్ ఒడంబడిక ద్వారా సమన్వయ పరచిరి. 1938లో దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు ప్రతిపాదించిన ఆంధ్రరాష్ట్ర తీర్మానము మద్రాస్ రాష్ట్ర శాసనసభ ఆమోదించెను. నాడు కేంద్ర శాసనసభ కూడా అట్టి తీర్మానమును ఆమోదించెను. 1938లో మద్రాస్‌లో డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన సమావేశమయిన ఆంధ్ర మహాసభ నూతన ఆంధ్ర రాష్ట్రమునకు మద్రాస్ నగరము రాజధానిగా నుండవలయునని తీర్మానించెను. ఇట్లు 1947 వరకు ఆంధ్రోద్యమమును యావద్భారతము గుర్తించెను. ఇవియే గాక స్వాతంత్ర్య సముపార్జన తరువాత కూడా కొన్ని పరిస్థితులు ఆంధ్ర రాష్ట్ర అవతరణకు దోహదం చేసినాయి. 1946వ సంవత్సరములో విడుదల చేసిన కమ్యూనిస్ట్ మానిఫెస్టోలో ఒకే భాష, ఒకే సంస్కృతి గల ప్రజలకు ప్రత్యేక రాష్ట్రములను ఏర్పరచగలమని ప్రకటించడంతో ఆంధ్రలో పలువురు నాయకులు నాటి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను కలిసి నూతన రాజ్యాంగము ఆవిర్భవించక పూర్వమే ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము జరగవలయునని కోరినారు. ఎట్టకేలకు శ్రీ నెహ్రూ నవంబర్ 27, 1947న ఒక ప్రకటన గావించినారు. ఆ ప్రకటన ఏమనగా "భాషా సాంస్కృతిక ప్రాతిపదికలపై భాషా రాష్ట్ర సూత్రమును భారత ప్రభుత్వము ఆమోదించినది. ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము అత్యంత సమంజసమయిన కోర్కె, దీనినంగీకరిస్తున్నాము, నూతన రాజ్యాంగములో ఆమోదింపవచ్చు." కానీ ముందు రాష్ట్రము ఏర్పడితేగానీ రాజ్యాంగములో చేర్చుటకు వీలుకాదని రాజ్యాంగ పరిషత్ ప్రకటించడముతో ఆంధ్రులు నిరాశచెందినారు. ఇదే సమయమున శ్రీ నెహ్రూ 1948 మార్చి 31న విశాఖపట్నం వచ్చినపుడు కాంగ్రెసేతర పక్షములన్ని రాష్ట్ర కోరికకు గగ్గోలు చేసిరి. అంతట వీరిని సంతృప్తి పరచుటకు భాషా ప్రయుక్త రాష్ట్ర నిర్మాణము అను సూత్రమును నిశితముగా పరిశీలించుటకు ఒక కమీషన్ నియమించెను. అదియే థార్ కమీషన్.

**14.8.1** **థార్ కమీషన్ ఏర్పాటు :** 1948 మార్చి నెలలో విశాఖపట్నం సందర్శించినారు. కాంగ్రెసేతర పక్షములన్నీ ప్రదర్శనలు జరిపినాయి. ఏప్రిల్ నెలలో ఆంధ్ర రాష్ట్ర విషయము స్థూలంగా పరిశీలించుటకు గానూ థార్ కమీషన్‌ను నియమించడమయినది. ఆంధ్ర రాష్ట్రముతో పాటు తమ రాష్ట్రములను గూడా స్వరాష్ట్రములుగా ఏర్పరుచుకునే నేపథ్యములో కన్నడీగులు, మహారాష్ట్రులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చారు. దీనితో ఎన్నో జాతీయ అంతర్జాతీయ సమస్యలతో సతమతమవుతున్న కేంద్ర ప్రభుత్వము ఈ విషయమును వాయిదా వేయవలెనని నిశ్చయించినది. కానీ చివరకు ప్రజాభిప్రాయమును మన్నించి రాజ్యాంగ సభ 1948 జూన్ 17వ తేదీన భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు పరిశీలించమని అలహాబాద్ హైకోర్ట్‌లో పదవీ విరమణ చేసిన న్యాయమూర్తి యస్.కె. థార్ అధ్యక్షులుగా

పన్నాలాల్, జగత్ నారాయణ్‌లాల్ సభ్యులుగా ఒక సంఘమును నియమించినది. థార్ సంఘము క్రొత్త రాష్ట్రముల ఏర్పాటు వాటి సరిహద్దుల నిర్ణయము, అని ఆర్థికముగా, పాలనా పరముగా, రాజకీయముగా ఎటువంటి ఫలితాలకు దారి తీస్తాయనే విషయాలు తెలియజేయవలె. క్రొత్త రాష్ట్రముల ఏర్పాటు మంత్రివర్గం మాత్రమే నిర్ణయిస్తుంది. అంటే ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు తదితర రాష్ట్రాల పునర్విభజనతో ముడిబడి ఉందన్నమాట.

థార్‌కమీషన్ 1948 సెప్టెంబర్ నెలలో మద్రాస్ వచ్చింది. తెలుగు మాట్లాడే ప్రాంతములన్నింటిలో ప్రత్యేకాంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయవలసిందిగా ఆంధ్ర మహాసభ విజ్ఞాపన సమర్పించినది. 20 మంది రాజకీయ ప్రతినిధుల తరపున సంజీవరెడ్డి భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును వాయిదా వేయవలసినదిగాను కోరినారు. దీనికి కారణము లేకపోలేదు. 1946లో జరిగిన ఎన్నికలలో సర్కారు రాయలసీమ నుండి కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువగా గెలుపొందినారు. రాయలసీమ సభ్యులందరు ప్రకాశం గారికి పార్టీ నాయకునిగా ఓటు వేయగా, ఆయన గెలిచి ముఖ్యమంత్రి అయినారు. కానీ రాయలసీమకు ఒకేఒక మంత్రి పదవి లభించింది. ఇది వారికి అవమానకరమయింది. 1947 అక్టోబర్ నెలలో నంద్యాలలో జరిగిన రాయలసీమ మహాసభలో సంజీవరెడ్డి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడితే రాయలసీమకు తగు రక్షణలు ఇస్తే గానీ దానిని రాష్ట్రములో చేర్చడము యుక్తము కాదని భావించినారు. ప్రతి జిల్లాకు మంత్రివర్గములో సమాన ప్రాతినిధ్యం ఉండవలయునని విద్యాసంస్థల స్థాపనలో శాసనసభలలో, ఉద్యోగాలలో, ఆసుపత్రులు, రేడియోస్టేషన్‌లు మొదలైన వాటిలో రాయలసీమకు ప్రాతినిధ్యం ఉండవలయునని వారు ఉద్ఘాటించినారు. 1948 జూన్ నెలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎన్నికలలో పట్టాభి వర్గము సంజీవరెడ్డిని బలపరచగా, రంగాను ప్రకాశం వర్గం బలపరిచినది. సంజీవరెడ్డి ఓడిపోయినారు. రంగా తెలివిగా రాయలసీమకు చెందిన పెద్దిరెడ్డిని, తిమ్మారెడ్డిని, కందుల ఓబుల రెడ్డిని ఆంధ్ర కాంగ్రెస్ నాయకులుగా నియమించి సంజీవరెడ్డి బలం తగ్గించడానికి యత్నించారు. అంటే 1948 నాటికి కాంగ్రెస్ పార్టీలోని ముఠా తగాదాలు కొంతవరకు ఆంధ్రరాష్ట్ర ఉద్యమముపై తమ ప్రభావమును చూపినాయని గుర్తించక తప్పదు. రాయలసీమ ప్రతినిధులలో మరికొందరు ప్రత్యేకాంధ్ర రాష్ట్రమును పూర్తిగా వ్యతిరేకించినారు. రాయలసీమ ప్రజల భయాలను థార్ కమీషన్ గుర్తించింది. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ రాయలసీమ ప్రజలను తృప్తి పరచడానికే రాయలసీమ మహాసభ సభను ఏర్పాటు చేసినది. శ్రీబాగ్ ఒప్పందమునకు రాజ్యాంగ రక్షణ ఇవ్వవలసినదిగా కోరినారు.

థార్ కమీషన్ వేయి విజ్ఞాపన పత్రాలను అందుకున్నది. ఎందరో సాక్షులను విచారించినది. థార్ కమీషన్ తన రిపోర్ట్‌ను 1948 డిసెంబర్ 10వ తేదీన సమర్పించినది. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు దేశ సమైక్యానికి, శ్రేయస్సుకు భంగకరంగా పరిణమించగలదని కొంతకాలం తరువాత పాలనా సౌలభ్యం ప్రాతిపదికగా మాత్రమే రాష్ట్రములను పునర్విభజించవలెనని సంఘం అభిప్రాయపడింది.

**14.8.2** **జె.వి.పి. రిపోర్ట్ :** థార్ కమీషన్ నివేదిక ఆంధ్రులకు తృప్తినివ్వలేదు. అనేక చోట్ల నివేదికకు నిరసనగా ప్రకటనలు, ప్రదర్శనలు జరిగాయి. 1948 డిసెంబర్‌లో జయపూర్‌లో జరిగిన కాంగ్రెస్ మహాసభలలో ప్రజాభిప్రాయము మేరకు భాషా ప్రయుక్త రాష్ట్రాలను గురించి పునర్విచారణ జరపవలయునని నిశ్చయించడం జరిగినది. దీనికై ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ఉపప్రధాని వల్లభాయ్ పటేల్, కాంగ్రెస్ అధ్యక్షుడు పట్టాభి సీతారామయ్యతో ఒక సంఘం ఏర్పరచినారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు వలన ఉత్పన్నమయ్యే సమస్యలను థార్ కమీషన్ నివేదికలను పరిశీలించడానికి ఏర్పడిన ఈ సంఘం తన నివేదికను 1949 ఏప్రిల్‌లో ప్రకటించింది. ఈ నివేదికను సంఘ సభ్యుల పేర్లలోని మొదటి అక్షరాలతో జె.వి.పి. రిపోర్ట్ అని వ్యవహరించారు. జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయ్ పటేల్, పట్టాభి సీతారామయ్య దీనిలో సభ్యులు.

భాషా ప్రయుక్త రాష్ట్రముల నిర్మాణ కార్యక్రమమును కొన్నేళ్ళపాటు వాయిదా వేయవలసినదిగా జె.వి.పి. రిపోర్ట్ సంఘము అభిప్రాయ పడినది. కానీ ఆంధ్ర విషయములో మాత్రం మద్రాస్ నగరమును వారు వదులుకుంటే రాష్ట్ర నిర్మాణము చేయవచ్చునని సంఘం భావించింది. ఈ రాష్ట్ర నిర్మాణమునకు పొరుగు రాష్ట్రముల సమ్మతి అవసరమని కేబినేట్ మంత్రి టి.టి. కృష్ణమాచారి అడ్డంకి కల్పించే ప్రయత్నం చేసినారు. సంఘ నివేదికను ప్రభుత్వము 1949 ఏప్రియల్ 4వ తేదీన అంగీకరించినది. ఈ నివేదికలో తిరిగి ప్రాంతీయ భేదాలు తలెత్తినాయి. మద్రాసు లేకుండా ఆంధ్ర రాష్ట్రమును రాయలసీమ ప్రజలు అంగీకరించకపోవచ్చు. మద్రాస్‌పై హక్కులు వదులుకోవడానికి ప్రకాశంగారు అంగీకరించలేదు. ఏది ఏమయినను ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ మద్రాసు నగరములో సగ భాగముతో ఆంధ్ర రాష్ట్రమును కోరగా, ఆంధ్ర మహాసభ 1950 జనవరి 26వ తేదీలోగా ఆంధ్ర రాష్ట్రమును నిర్మింపవలసినదిగా కోరెను.

**14.8.3 పార్టిషన్ కమిటీ ఏర్పాటు :** మద్రాస్ ప్రభుత్వము ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకై "ఆస్తుల విభజన" లేదా పార్టీషన్ సంఘమును నియమించినది. 1950 జనవరి 26వ తేదీలోపుగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడగలదని అందరూ భావించినారు. ఈ సంఘ సభ్యులు ప్రకాశం, బెజవాడ గోపాల రెడ్డి, నీలం సంజీవరెడ్డి, కళా వెంకట్రావు, యం. భక్తవత్సలం, టి.టి. కృష్ణమాచారి, మాధవన్. ముఖ్యమంత్రి కుమారస్వామి రాజా సంఘ అధ్యక్షులు. ఈ సంఘ సభ్యులలో మద్రాస్ నగర విషయములో అభిప్రాయ బేధాలు వచ్చినాయి. ఆంధ్ర రాష్ట్రములో నూతన రాజధాని ఏర్పడే వరకు ఆంధ్రలోనే తాత్కాలిక రాజధాని ఉండవలయునని ఆంధ్ర శాసనసభ సమావేశములు, మంత్రి వర్గ ప్రమాణ స్వీకారము సెక్రటేరియేట్‌లో ముఖ్య భాగము ఆంధ్ర ప్రాంతమునకు తరలించవలయునని ఎక్కువ మంది అభిప్రాయ పడినారు. ఆస్తుల పంపకం విషయములో కూడా ప్రకాశం మెజారిటీ సభ్యుల వాదనను నిరాకరించినారు. ప్రకాశం తన అసమ్మతిని లిఖిత పూర్వకముగా తెలియజేసినారు. ఈ అసమ్మతిని సాకుగా తీసుకుని ఆంధ్ర రాష్ట్ర స్థాపనను, కేంద్ర ప్రభుత్వము వాయిదా వేసింది. కాంగ్రెస్ పార్టీలోని నాటి ముఠా రాజకీయాలు కూడా ఆంధ్ర రాష్ట్ర స్థాపనను వాయిదా వేయడానికి తోడ్పడినాయనుట వాస్తవమే. 1950 జనవరి 26 లోపుగా రాష్ట్ర స్థాపన అసాధ్యమని నెహ్రూ ప్రకటించారు.

**14.8.4 స్వామి సీతారం నిరాహార దీక్ష :** 1950 నుండి ఆంధ్ర రాజకీయాలలో ముఠా తగాదాలు మరింతగా పెరిగినాయి. 1951 ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో ఇవి పరాకాష్టనందుకున్నాయి. పట్టాభి తన అభ్యర్థిగా సంజీవరెడ్డిని నిలబెట్టగా ప్రకాశం రంగాను నిలబెట్టినారు. రంగా ఓడిపోయినారు. ప్రకాశం, రంగా కాంగ్రెస్ పార్టీని వదిలి 'కిసాన్ మజ్దూర్' పార్టీని స్థాపించినారు. ఈ కాంగ్రెసు రాజకీయాలతో ప్రత్యేక రాష్ట్రోద్యమము మరుగున పడిపోయినదని, జాతీయ కాంగ్రెస్ నాయకులు విరుద్దమయిన ప్రకటనలు చేస్తున్నారని ఆంధ్ర రాష్ట్ర స్థాపనకు గాంధేయ మార్గమొక్కటే శరణ్యమని సర్వోదయ నాయకులయిన గొల్లపూడి సీతారామశాస్త్రి భావించినారు.

స్వామీ సీతారం తన అమరణ నిరాహార దీక్షను 1951 ఆగస్ట్ 15వ తేదీన ప్రారంభించినారు. అక్టోబర్ 2వ తేదీలోపుగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడవలయునని మద్రాస్ నగర భవితవ్యము ఆ తరువాత మూడేళ్ళలోపుగా నిర్ణయించవలయునని, అంతవరకు నగరముపై అధికారమును ఆంధ్రులు కానీ, తమిళులు కానీ కోరకూడదని సీతారాం ప్రకటించినారు. ఆయన ప్రకటనను అఖిలపక్ష కమిటీ సమర్థించినది. నెహ్రూ నిరాహార దీక్ష నిర్ణయమును విమర్శించారు. ఆంధ్ర దేశములో ఉద్రికత్త పెరిగినది. తాను రాజకీయ వాస్తవాలను గమనిస్తానే కాని నిరాహార దీక్షలకు బెదరనని శాంతియుత వాతావరణములో సీతారం కోర్కెను పరిశీలించగలమని నెహ్రూ పేర్కొన్నారు. వినోభాభావే ఆదేశం మేరకు స్వామి సీతారం 35 రోజుల తరువాత నిరాహార దీక్ష విరమించినారు. ఆంధ్రదేశములో నిరాశ, అంసతృప్తి అలముకున్నాయి.

ఆంధ్రప్రజలలో అలముకున్న అసంతృప్తి 1952లో జరిగిన జనరల్ ఎన్నికలలో ప్రతిబింబించింది. ఆంధ్రదేశములో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయము పొందింది. కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, గోపాలరెడ్డి, వెంకటరావులు ఓటమి చెందారు. కమ్యూనిష్టులు ఆంధ్ర ప్రాంతములో 40 సీట్లకు పైగా గెల్చుకున్నారు. వారితో 'కిసాన్ మజుదూర్' పార్టీ కలసి 'యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్'గా ఏర్పడినది. ప్రకాశంగారు ఈ పార్టీ నాయకులు. యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్‌కు మద్రాస్ శాసనసభలో అత్యధిక బలం ఉన్నా గవర్నర్, కాంగ్రెస్ నాయకుడు రాజగోపాలాచారి గారిని మంత్రి వర్గం ఏర్పాటు చేయమని కోరినారు. రాజాజి ముఖ్యమంత్రి అయిన పిమ్మట మద్రాస్ తమిళులదని ప్రకటించి, కృష్ణ పెన్నా ప్రాజెక్టులను తలపెట్టి కృష్ణానదీ జలాలను మద్రాస్‌కు తరలించుటకు నిశ్చయించుకున్నారు. అయితే కేంద్రము నియమించిన భోస్లా సంఘము, కృష్ణ పెన్న ప్రాజెక్ట్ సాంకేతికముగా ఉచితమయినది కాదని, దాని స్థానే నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మించవలయునని అభిప్రాయ పడింది.

**14.8.5 శ్రీ పొట్టి శ్రీరాములు ఆత్మాహుతి :** ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్రములో, ఆంధ్రులకు తీరని అన్యాయము జరగగలదని, రాష్ట్ర సాధనకు నిరాహార దీక్ష తప్ప మరో మార్గం కనిపించలేదని శ్రీ పొట్టి శ్రీరాములు భావించినారు. కనుక 1952, అక్టోబర్ 19వ తేదీన మద్రాస్‌లో బులుసు సాంబమూర్తిగారి ఇంట నిరాహారదీక్ష బూనెను. ఆంధ్ర రాష్ట్ర సత్వర స్థాపన, ఆంధ్ర నాయకులలో సమైక్యము వారి దీక్ష ఆశయాలు. ఈ నిరాహార దీక్షను కేంద్ర ప్రభుత్వము ప్రథమములో పట్టించుకోలేదు. శ్రీరాములు గారి ఆరోగ్యం క్షీణించసాగింది. ఆంధ్ర నాయకులు కలవరపడినారు. "ఆంధ్ర రాష్ట్ర సమస్యను పరిశీలించగలమని" నెహ్రూ పేర్కొన్నారు. అటువంటి ప్రకటనలు ఎన్నో

జరిగినా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడలేదు. కనుక నెహ్రూ హామీని శ్రీరాములు నమ్మలేదు. నిరాహారదీక్ష 50వ రోజున కూడా నెహ్రూ దీక్షను విమర్శిస్తూ మాట్లాడినారు. 58 రోజుల నిరాహార దీక్షానంతరము పొట్టి శ్రీరాములు 1952 డిసెంబర్ 15వ తేదీ రాత్రి స్వర్గస్తులైనారు. ఆంధ్రుల పాలిట అమరజీవులయినారు.

శ్రీరాములుగారి ఆత్మాహుతి ఆంధ్రులలో ఉద్రేక, ఉద్వేగాలు కట్టలు తెంచుకుని పరవళ్ళు త్రొక్కినాయి. మూడు రోజుల పాటు కనివిని ఎరుగని పద్ధతిలో ఆంధ్రదేశమంతటా ప్రదర్శనలు, హర్తాళ్, దౌర్జన్యకాండలు జరిగినాయి. రైల్వే స్టేషన్‌లు, పోస్టాఫీసులు, ప్రభుత్వ కార్యాలయాలు విధ్వంసమయ్యాయి. అనేక చోట్ల పోలీసులు కాల్పులు జరిపినారు. కాల్పుల్లో 7గురు మరణించినారు. ఎందరో క్షతగాత్రులయినారు. అప్పటికిగానీ కేంద్రమునకు కనువిప్పు కలగలేదు. వివాదాస్పదము కాని తెలుగు ప్రాంతములతో ఆంధ్రరాష్ట్రం వెంటనే ఏర్పాటు కాగలదని 1952 డిసెంబర్ 19వ తేదీన నెహ్రూ లోక్‌సభలో ప్రకటన చేయడముతో ఆంధ్రదేశములో మామూలు పరిస్థితులు ఏర్పడినాయి.

**14.8.6 ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు :** పార్లమెంటులో చేసిన ప్రకటనకు అనుగుణముగా ఆంధ్ర రాష్ట్ర నిర్మాణమునకు సంబంధించిన అన్నీ విషయాలను పరిశీలించి నివేదిక సమర్పించవలసినదిగా రాజస్థాన్ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి కైలాస్ నాథ్ వాంఛూను కేంద్ర ప్రభుత్వం నియమించినది. ఆయన ఆంధ్రదేశములో విస్తృతముగా పర్యటించి ఆయన నివేదికను 1953 మార్చి 23వ తేదీన సమర్పించారు. నివేదికను అనుసరించి శ్రీకాకుళం, విశాఖపట్నం, ఉభయ గోదావరులు, కృష్ణ, గుంటూరు, చిత్తూరు, కడప, అనంతపురం కర్నూలు జిల్లాలు బళ్ళారిలోని ఆలూరు, ఆదోని, రాయదుర్గ తాలూకాలతో ఆంధ్రరాష్ట్రం ఏర్పడగలదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటన అనంతరము, రాయలసీమ ప్రతినిధులు ఆంధ్రరాష్ట్ర రాజధానిని 'శ్రీబాగ్' ఒప్పందం ప్రకారం రాయలసీమలో ఏర్పరచవలయునని కోరినారు. ఈ ఒప్పందములో భాగస్వాములు కాని కమ్యూనిస్ఠులు విజయవాడ రాజధానిగా ఉండవలయునని పట్టుబట్టినారు. దీనితో తిరిగి సర్కారు, రాయలసీమ జిల్లాల మధ్య బేధాభిప్రాయాలు తలెత్తినాయి. రాజధాని నిర్ణయముపై వాగ్వివాదములు చెలరేగినాయి. ఆంధ్ర కాంగ్రెస్ పార్టీ నాయకునిగా ఎన్నికయిన సంజీవరెడ్డి, ప్రకాశం, రంగాగార్ల సహాయము కోరినారు. ఆనాటికి కిసాన్ మజ్దూర్ పార్టీ సగంగా చీలిపోయి, ప్రకాశం నాయకత్వంలో ప్రజా సోషలిస్ట్ పార్టీ, రంగా నాయకత్వములో కృషికార్ లోక్ పార్టీగా విడిపోయింది. కమ్యూనిస్టుల పలుకుబడికి వెరచిన వీరు కాంగ్రెసుతో చేతులు కలపడానికి నిశ్చయించినారు.

ఆంధ్ర రాజధాని నిర్ణయమునకై ఆంధ్ర శాసనసభ సభ్యులు మద్రాసులో సమావేశమయినారు. కాంగ్రెస్, ప్రకాశం ప్రజా సోషలిస్ట్ పార్టీ, రంగా కృషికార్ లోక్ పార్టీ కర్నూలు రాజధానిగా అంగీకరించినాయి. కానీ మద్రాస్ శాసనసభ సమావేశాలలో కృషీకార్ లోక్ పార్టీ మనసు మార్చుకుని తిరుపతి రాజధాని కావాలని కోరింది. కమ్యూనిస్ఠులు గుంటూరు, విజయవాడల మధ్య రాజధాని ఉండవలయునని సవరణ ప్రతిపాదించగా ఒక్క ఓటు తేడాతో అది ఓడిపోయింది. ఈ ఓటింగ్‌లో ఆంధ్రేతరులు పాల్గొనవద్దని రాజగోపాలాచారి సలహా ఇచ్చినా ఐదురుగు ఆంధ్రేతరులు కర్నూలుకు అనుగుణముగా ఓటు చేసినారు. కర్నూలు రాజధాని అయినది. హైకోర్ట్ గుంటూరులో ఏర్పరచవలెనని ఆంధ్ర శాసనసభ 1954లో తీర్మానించినది. ఈ విధముగా 1953 అక్టోబర్ 1వ తేదీన ఆంధ్ర రాష్ట్రమవతరించెను. ఇట్టి నూతన రాష్ట్రమునకు తొలి ముఖ్యమంత్రి ప్రకాశం, గవర్నర్ శ్రీ సి.యం. త్రివేది, ఆంధ్రరాష్ట్ర అవతరణ శ్రీ నెహ్రూచే ప్రారంభము చేయబడుట మరియొక విశేషము. ఇట్లు ఏర్పడిన ఆంధ్రరాష్ట్రము నందు 11 జిల్లాలు కలవు. అవి ఏమనగా

1. శ్రీకాకుళం, 2. విశాఖపట్నం, 3. తూర్పు గోదావరి, 4. పశ్చిమ గోదావరి, 5. కృష్ణా, 6. గుంటూరు, 7. నెల్లూరు, 8. చిత్తూరు, 9. అనంతపురం, 10. కర్నూలు, 11. కడప.

ఇవిగాక బళ్ళారి తాలూకాలోని ఆలూరు, ఆదోని, కర్నూలు జిల్లాలనందు చేర్చబడగా రాయదుర్గం, అనంతపురం జిల్లా నందు చేర్చబడినది. న్యాయమూర్తియగు యల్.యస్. మిశ్రా సిఫారసుల మేరకు బళ్ళారి తాలూకా మైసూరు రాష్ట్రమున కలుపబడెను. ఎట్టకేలకు 50 సంవత్సరములు పోరాటముల అనంతరము శ్రీ పొట్టి శ్రీరాములుగారి ఆత్మ బలిదానముతో ఆంధ్ర రాష్ట్రం సిద్ధించెను. ఇట్టి నూతన రాష్ట్రమునకు నెహ్రూ ప్రారంభోత్సవము చేసినారు. ఆంధ్రుల చిరకాల వాంఛ నెరవేరింది. కానీ మద్రాస్ నగరముపై హక్కుతో పాటు కొన్ని తెలుగు ప్రాంతములను కూడా పోగొట్టుకోవడము జరిగింది.

ఇట్లు సూత్ర బద్ధమయిన భాషా ప్రయుక్త రాష్ట్రముల పునర్విభజనకు దేశమున మార్గదర్శకులైనవారు ఆంధ్రులు.

## 14.9 సారాంశము :

మద్రాసు రాష్ట్రంలో నివసిస్తున్న తెలుగు భాష మాట్లాడే ప్రజలు అన్ని రంగాలలో వెనుకబడి ఉండటం వలన వారిలో తెలుగు భాష మాట్లాడే ప్రజలు ఒకే పాలన క్రిందకు రావాలనే ఆకాంక్ష జనించి ఆంధ్రోద్యమం ప్రారంభమయినది. ఈ ఆంధ్రోద్యమం అనేక దశలలో 1947 వరకు సాగింది. 1947 అనంతరం ఆంధ్రరాష్ట్ర అవతరణకై అనేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలతో, కేంద్ర ప్రభుత్వ వాగ్దానాలు, ఆంధ్ర నాయకుల మధ్య విభేదాలతో విసుగు చెందిన శ్రీ పొట్టి శ్రీరాములుగారు ఆత్మాహుతి చేసుకోవడంతో చివరకు 1953లో కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఆవిర్భవించింది.

## 14.10 నమూనా ప్రశ్నలు :

1. 1947 వరకు జరిగిన ఆంధ్రోద్యమ చరిత్రను సమీక్షించండి ?
2. ఆంధ్రోద్యమం అనగానేమి ? 1947 వరకు సాగిన ఆంధ్రోద్యమంలోని వివిధ దశలను వివరించండి ?
3. 1953లో ఆంధ్రరాష్ట్ర అవతరణకు దారితీసిన పరిస్థితులను వివరించండి ?

## 14.11 చదువదగిన గ్రంథాలు :


| | | | |
|---|---|---|---|
| 1. | K.V. Narayana Rao | - | The Emergence of Andhra Pradesh |
| 2. | P. Raghunadha Rao | - | History of Modern Andhra |
| 3. | A.V. Koti Reddy | - | History of Modern Andhra (Tel) |
| 4. | M. Venkatarangaiah and N. Innaiah | - | ఆంధ్రలో స్వాతంత్ర్య సమరం |
| 5. | G.V. Subba Rao | - | History of Andhra Movement |
| 6. | V. Gopala Krishnaiah | - | విశాలాంధ్రము |
| 7. | Ch. Seshagiri Rao | - | ఆంధ్ర రాష్ట్రోద్యమ చరిత్ర |
| 8. | S. Malleswara Rao | - | ఆంధ్రోద్యమ చరిత్రలో మహాభ్యుదయ కావ్యం |

పాఠం - 15

# ఆంధ్రప్రదేశ్ అవతరణ

## 15.0 లక్ష్యం :

1953లో ఆంధ్రప్రదేశ్ ఆవతరించడానికి దారితీసిన పరిస్థితులను వివరించడమే ఈ పాఠం లక్ష్యం

## విషయసూచిక :


15.1 పరిచయం

15.2 విశాలాంధ్ర ఉద్యమమునకు దోహదం చేసిన అంశములు

15.2.1 కమ్యూనిస్ట్ పార్టీ పాత్ర

15.2.2 ప్రథమ విశాలాంధ్ర మహాసభ

15.2.3 రెండవ విశాలాంధ్ర మహాసభ

15.2.4 ప్రముఖులు, పత్రికలు నిర్వహించిన పాత్ర

15.2.5 ముస్లింల ఆకాంక్ష

15.3 రాష్ట్ర పునర్నిర్మాణ సంఘ నియామకము

15.3.1 రాష్ట్ర పునర్నిర్మాణ సంఘం సిఫారసులు

15.3.2 సంఘ సిఫారసుల అనంతర పరిణామాలు

15.4 శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు నిర్వహించిన పాత్ర

15.5 పెద్ద మనుషుల ఒప్పందం

15.5.1 ఒప్పందములోని ముఖ్య అంశములు

15.6 సమీక్ష

15.7 ఆంధ్రప్రదేశ్ అవతరణ

15.8 నమూనా ప్రశ్నలు

15.9 చదువదగిన గ్రంథాలు


## 15.1 పరిచయం

హైదరాబాద్ రాజ్యములో విస్తీర్ణములోనూ, జనాభాలోను తెలుగు మాట్లాడే ప్రజల తెలంగాణా దేశము సగమునకు పైగా ఉంది. కానీ వారి భాషా సంస్కృతులు ఎటువంటి ఆదరణకు నోచుకోలేదు. తెలంగాణా ప్రజలలో సాంఘీక, రాజకీయ, భాషా చైతన్యము ఏర్పడి తెలుగువారితో కలిసిపోవాలనే ఆసక్తి, ఆకాంక్ష ఏర్పడటములో విచిత్రమేమి లేదు. 1948లో పోలీస్‌చర్య జరిగి హైదరాబాద్ రాజ్యము భారతదేశములో అంతర్భాగము కావడముతో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతముల మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడి, అవి చివరకు రెండు

ప్రాంతాల మధ్య సమైక్యమునకు దారి తీయగా, 1956 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. దీనినే విశాలాంధ్ర అని కూడా వ్యవహరిస్తారు. కావున ఆంధ్రోద్యమము జనించినపుడే విశాలాంధ్రోద్యమము జనించినదని చెప్పవచ్చును. అనగా ఒకే భాష మాట్లాడే ప్రజలు ఒకే రాష్ట్రముగా కలిసియుండాలను భావమే విశాలాంధ్రోద్యమమునకు మూలము. శ్రీ మాడపాటి హనుమంతరావుగారు 1954 విశాలాంధ్ర మహాసభలో నుడివినట్లు ఈ విశాలాంధ్రోద్యమము కొత్తదికాదు, ఈ భావము 50 ఏండ్ల క్రితమే ఏర్పడినది.

## 15.2 విశాలాంధ్రోద్యమమునకు దోహదం చేసిన అంశాలు :

ఇట్టి విశాలాంధ్రోద్యమము నందు కాననగు ముఖ్యఘట్టములను క్రింద వివరించడమయినది. తెలంగాణాతో కూడిన ఆంధ్ర రాష్ట్రము తమ ధ్యేయమని ఆంధ్ర కాంగ్రెస్ స్వరాజ్య పార్టీ ప్రకటించింది. ఆంధ్రులందరూ ఏకమయి, ఒకే పాలనలోకి రావాలనే ఆకాంక్ష ఆంధ్రోద్యమ ప్రారంభము నుండే ఉందని చెప్పవచ్చును. తెలుగు మాట్లాడే ప్రజలందరూ కలిసిపోవడానికి అవకాశము ఉందని ప్రొఫెసర్ మామిడిపూడి వెంకట రంగయ్య 1937లోనే ఊహించాడు. 1940లో కడప కోటిరెడ్డి 1942లో శ్రీవిజయ విశాలాంధ్ర ఏర్పాటు సముచితమని అభిప్రాయపడినారు.

**15.2.1 కమ్యూనిష్ట్ పాత్ర :** ఆంధ్ర రాష్ట్ర అవతరణకు, నిజాం రాజ్య పాలన అంతానికి పూర్వమే కమ్యూనిష్టులు విశాలాంధ్ర ధ్యేయమును ప్రచారము చేసినారు. సమగ్ర భాషా రాష్ట్రములు ఏర్పడవలయునని వారు 1946 నుండే వాదించినారు. పుచ్చలపల్లి సుందరయ్య తన పార్టీ దిన పత్రికకు 'విశాలాంధ్ర' అనే పేరుతో పుస్తకం వ్రాసినారు.

**15.2.2 ప్రథమ విశాలాంధ్ర మహాసభ :** 1948లో 'పోలీస్ చర్య' అనంతరం విశాలాంధ్ర మహాసభలు జరిగినాయి. 1949లో నవంబర్‌నెలలో అయ్యదేవర కాళేశ్వరరావు నాయకత్వములో విశాలాంధ్ర మహాసభ స్థాపితమయినది. ఈ సభ ప్రథమ సమావేశము 1950లో వరంగల్లులో జరిగింది. ఆంధ్ర, తెలంగాణ నాయకులు అనేక మంది పాల్గొన్నారు. హైదరాబాద్ రాజధానిగా విశాలాంధ్ర నిర్మాణము జరగవలయునని తీర్మానింపబడెను. ప్రకాశము గారితో సహా ఉభయ ప్రాంతములలో ఉన్న పలువురు ప్రముఖ నాయకులు ఈ సమావేశమున పాల్గొనుట విశేషము. ఈ విధముగా విశాలాంధ్ర తీర్మనమునకు తెలంగాణమునందే పునాదులు వేయబడినవి. ఈ మహాసభను దిగ్విజయమొనర్చుటకు శ్రీ కోదాటి రాజలింగం, డా॥ మూర్తి, హయగ్రీవాచారి మున్నగువారు కృషి చేసిరి.

1950 నిజామాబాద్‌లో జరిగిన హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ మహాసభ, 1953 జనవరిలో నానల్‌నగర్ (హైదరాబాద్ గోల్కొండ ప్రాంతము)లో జరిగిన అఖిల భారత కాంగ్రెసు మహాసభలో "సంస్థానాన్ని (హైదరాబాద్) తక్షణము విభజించి తెలుగు, కన్నడ, మహారాష్ట్ర భూభాగములను ఆయా పరిసర రాష్ట్రములందు సంలీనము చేయాలని" తీర్మానమును ఏకగ్రీవముగా ఆమోదింపబడినది. ఈ తీర్మానము విశాలాంధ్ర నిర్మాణమునకు ఎక్కువ బలము చేకూర్చినది. 1953 ఆక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రమేర్పడిన తరువాత మహాంధ్ర రాష్ట్ర నిర్మాణమునకు మరింత బలం వచ్చెను.

**15.2.3 రెండవ విశాలాంధ్ర మహాసభ :** 1954 జూన్ 13, 14 తేదీలలో శ్రీశ్రీ అధ్యక్షతన ద్వితీయ విశాలాంధ్ర మహాసభ హైదరాబాద్‌నందు జరిగెను. ఈ సమావేశమునందు కొందరు ప్రత్యేక తెలంగాణా వాదమును లేవదీయగా స్వామి రామానందతీర్థ విశాలాంధ్రను బలపరిచినారు. "ప్రత్యేక తెలంగాణా బలహీన రాష్ట్రమవుతుంది. ప్రజాస్వామిక శక్తులను అణచివేయుటకు స్వప్రయోజన పరులకు అవకాశము కల్పించినట్లవుతుంది. ప్రత్యేక తెలంగాణావాదము కేవలం ఆవేశముతో కూడుకున్నదేకానీ హేతుయుక్తం కాదు" అని ఆయన ఉద్ఘాటించినారు. కనుక వెంటనే విశాలాంధ్ర ఏర్పడితేనే అది భారత రిపబ్లిక్ సమైక్యమునకు తోడ్పడుతుంది. అని పేర్కొన్నారు.

**15.2.4 ప్రముఖులు, పత్రికలు నిర్వహించిన పాత్ర :** విశాలాంధ్ర ఆవశ్యకతను పలువురు నాయకులు పేర్కొన్నారు. దేవులపల్లి రామనుజరావు, పాగా పుల్లారెడ్డి, కోదాటి రాజలింగం, హయగ్రీవాచారి, మొదలైనవారు విశాలాంధ్రవాదమును ప్రచారం చేసినారు. "ఆంధ్ర జనత" 'తెలుగుదేశం", 'కాకతీయ' పత్రికలు విశాలాంధ్ర నిర్మాణమును గూర్చి ప్రత్యేక సంచికలు ప్రచురించెను. తత్ఫలితముగా అంతకు పూర్వము విశాలాంధ్రను వ్యతిరేకించువారిలో కూడా మార్పు వచ్చెను. శ్రీ మెహదీన్ నవాజ్ జంగ్, మందముల నరసింగారావు,

పండిత నరేంద్ర జీ మొదలైనవారు విశాలాంధ్రను ఏర్పరచడమే సంస్థాన ప్రజలకు శ్రేయస్కరమని ప్రకటనలు చేసిరి. ఈ విధముగా విశాలాంధ్రకు కావాలసిన భావ ప్రచారం జరిగినది.

**15.2.5 ముస్లిం ఆకాంక్ష :** నాడు ముస్లిం విద్యావంతులలో కూడా మార్పు వచ్చింది. ముస్లింలందరూ ఒక మహాసభ జరిపి తక్షణము విశాలాంధ్రను ఏర్పరచమని కోరిరి. ముస్లిం నాయకులలో విశాలాంధ్రోద్యమమునకు గణనీయమైన కృషి చేసినవారు మీర్ మహమ్మద్ ఆలీఖాన్ (హైదరాబాద్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్), ముఖ్దూం మొహిద్దీన్ అను ట్రేడ్ యూనియన్ నాయకుడు మొదలైనవారు.

## 15.3 రాష్ట్ర పునర్నిర్మాణ సంఘ నియామకం :

1953 అక్టోబర్ నెలలో ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుతో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోరిక ద్విగుణీకృతమయినది. ప్రజాభిప్రాయమును మన్నించి 1953 డిసెంబర్ 22వ తేదీన రాష్ట్ర పునర్నిర్మాణ సంఘమును నియమిస్తున్నట్లు నెహ్రూ లోక్‌సభలో ఒక ప్రకటన చేసినారు. సయ్యద్ ఫజుల్ ఆలీ ఈ సంఘం అధ్యక్షులు, హెచ్.యన్. కుంజ్రు, కె.యమ్ ఫణిక్కర్ సభ్యులు. ఈ సంఘము తన నివేదికను 1955 జూన్ లోపుగా సమర్పించవలె.

ఈ సంఘ నియామకము ఆంధ్రులకు హర్షదాయకమయినది. నాటికే హైదరాబాద్ రాష్ట్ర ప్రజలు భాషా ప్రయుక్తంగా తెలుగు, కన్నడ, మహారాష్ట్ర ప్రాంతములుగా విడిపోవడానికి ఏకగ్రీవంగా అంగీకరించినారు. అయితే తెలంగాణా ప్రాంతము ప్రత్యేక రాష్ట్రముగా రూపొందవలెనా లేదా ఆంధ్ర రాష్ట్రముతో కలసి విశాలాంధ్రగా మారవలెనా అనే విషయముపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. 1952లో హైదరాబాద్ రాష్ట్రములో ఎన్నికలు జరిగినాయి. అప్పటి కమ్యూనిష్టులు తమ సాయుధ విప్లవ విధానమును విడనాడి ఎన్నికలలో పాల్గొన్నారు. తెలంగాణాలో వారికి ఎక్కువ సీట్లు లభించాయి. కానీ కాంగ్రెస్ పార్టీ కన్నడ, మహారాష్ట్ర విభాగాలలో ఎక్కువగా గెలిచింది. ఆ కారణంగా హైదరాబాద్ శాసన సభలో కాంగ్రెస్‌కు మెజారిటీ వచ్చింది. రాష్ట్రములో తెలుగువారు అధిక సంఖ్యాకులు కాబట్టి కాంగ్రెస్ అధిష్టాన వర్గము బూర్గుల రామకృష్ణారావును ముఖ్యమంత్రిగా ఎన్నిక చేసింది.

రాష్ట్ర పునర్విభజన సంఘ నియామకంతో ప్రత్యేక తెలంగాణా, విశాలాంధ్రవాదులు తమ తమ బలాలను ప్రదర్శించుకోవడానికి సంసిద్ధులైనారు. 1953 అక్టోబర్ నెలలో 'విశాలాంధ్ర' ఉద్యమాన్ని ఆంధ్రుల సామ్రాజ్యవాదంగా నెహ్రూ విమర్శించినారు. నాటి నుండి ప్రత్యేక తెలంగాణోద్యమం బలపడసాగింది. హైదరాబాద్ ప్రజా సోషలిస్ట్ పార్టీ నాయకులు ప్రత్యేక తెలంగాణాను బలపరిచినారు. వారిలో మహదేవ్ సింగ్ ముఖ్యులు. 1953 వరకు కొండా వేంకట రంగారెడ్డి విశాలాంధ్రను కోరినారు. కానీ 1954లో ఆయన హైదరాబాద్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నిక కాగానే తాము ప్రత్యేక తెలంగాణా వాదినని ప్రకటించినారు. 1953 జూన్ నెలలో జరిగిన హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సర్వసభ్య సమావేశంలో హైదరాబాదు రాష్ట్రమును మూడుగా విభజించి విశాలాంధ్ర, సంయుక్త మహారాష్ట్ర, సంయుక్త కర్ణాటక రాష్ట్రములను ఏర్పరచవలయునని తీర్మానం చేయడం జరిగింది. కానీ 1954లో ఈ తీర్మానమును హైదరాబాద్ కాంగ్రెస్ సంఘం తిరస్కరించిరి. ఆయా భాషా రాష్ట్రాల ఏర్పాటును గురించి వారి ప్రతినిధులే సమావేశమై నిర్ణయించవలెనని చెప్పింది. మరఠ్వాడా ప్రతినిధులు మహారాష్ట్రలో చేరడానికి, కర్ణాటక ప్రతినిధులు ఐక్య కర్ణాటక స్థాపించుకోవడానికి నిర్ణయించినారు. తెలంగాణా కమ్యూనిష్టులు కొద్ది మంది, కాంగ్రెస్ వాదులు తదితరులు విశాలాంధ్రే ప్రచారం చేసినారు. ఆంధ్ర ప్రాంతములో మాత్రం విశాలాంధ్ర స్థాపనపట్ల ఏకాభిప్రాయం ఉంది. నిజామును గవర్నర్‌గా నియమిస్తూ విశాలాంధ్ర ఏర్పాటు చేయమని ఆంధ్ర ప్రభుత్వము రాష్ట్ర పునర్విభజన సంఘానికి విజ్ఞాపన సమర్పించింది.

**15.3.1 రాష్ట్ర పునర్నిర్మాణ సంఘ సిఫారసులు :** రాష్ట్ర పునర్విభజన సంఘము 1954 జూన్ నెలలో హైదరాబాద్‌లో వివిధ సంస్థల అభిప్రాయాలు తెలుసుకుంది. 1,50,000 విజ్ఞాపన పత్రాలు అందుకుంది. దాదాపు 10,000 మంది నుండి వాంగ్మూలాలు స్వీకరించి తుదకు 252 పేజీల తన నివేదికను 1955 సెప్టెంబర్ నెలలో సమర్పించింది. ఈ నివేదికలో ముఖ్యాంశాలు.....

1. హైదరాబాద్ రాష్ట్ర విభజనను ప్రజలందరూ ముక్త కంఠంతో కోరుకుంటున్నారు. కాబట్టి రాష్ట్ర విభజన అనివార్యము. కన్నడ ప్రాంతాలను మైసూరు ప్రాంతములతోను, మరఠ్వాడా ప్రాంతాలను బొంబాయి రాష్ట్రముతోనూ సంలీనం చేయవలె.

2. విశాలాంధ్ర ఏర్పాటు వలన ఎన్నో లాభాలున్నాయి. విశాలాంధ్ర ఏర్పాటు వలన కృష్ణ, గోదావరి నదీ జలాలపై ఏకీకృత అధికారము ఏర్పడి అన్నో ఆనకట్టలు నిర్మించడానికి, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి మంచి అవకాశమేర్పడుతుంది. పాలనా పర వ్యయం తగ్గుతుందనే భావనతో హైదరాబాద్ రాష్ట్ర శాసనసభలోని అనేక సభ్యులు విశాలాంధ్రనే కోరినారు.

3. "విశాలాంధ్ర స్థాపన ఆదర్శప్రాయమైంది." అని చెబుతూ ఈ సంఘము ప్రత్యేక తెలంగాణా వారి కోరికను మన్నించడం విచిత్రం. ప్రత్యేక తెలంగాణా వారి వాదనలను త్రోసిపుచ్చడానికి వీలు లేదు. సమైక్యరాష్ట్రములో ఆర్థిక, విద్యారంగాలలో వెనుకబడిన తెలంగాణా ప్రజలకు అన్యాయం జరుగుతుందని కె.వి. రంగారెడ్డి, మర్రి చెన్నారెడ్డి ప్రత్యేక తెలంగాణాను కోరినారు. కాబట్టి 1961లో ఏర్పడబోయే తెలంగాణా శాసనసభలోని మూడింట రెండు వంతుల మంది సభ్యులు విశాలాంధ్రను సమర్థిస్తే తెలంగాణా ప్రాంతమును ఆంధ్ర రాష్ట్రముతో సంలీనం చేయవచ్చునని అప్పటి వరకు తెలంగాణా ప్రత్యేక రాష్ట్రముగా ఉండవలెనని ఈ సంఘం సిఫారసు చేసింది.

ఈ సంఘం నివేదికపై వ్యాఖ్యానిస్తూ, తేన్నేటి విశ్వనాథం వ్యంగ్యంగా ఇట్లా అన్నారు. "కమీషన్ వాదనంతా విశాలాంధ్రకు అనుకూలంగాను, డిక్రీ మాత్రం ప్రత్యేక తెలంగాణాకు అనుకూలంగాను ఉన్నాయి".

**15.3.2 సంఘ సిఫారసుల అనంతర పరిణామాలు :** ఈ నివేదికలోని అంశముల పట్ల తెలంగాణా వాదులు హర్షం వెలిబుచ్చగా, కమ్యూనిస్టులు తమ స్థానాలకు రాజీనామా చేసి విశాలాంధ్ర సమస్యపై తిరిగి పోటీ చేయగలమని ప్రకటించినారు. తెలంగాణాలోని అత్యధిక కాంగ్రెస్‌సభ్యులు కూడా విశాలాంధ్రను కోరినారు. పది జిల్లాల కాంగ్రెసు సంఘాలలో ఏడు విశాలాంధ్ర ఏర్పాటును సమర్థించినాయి. ఈ విషయమును హైదరాబాద్ శాసనసభలో చర్చించినారు. 174 మంది సభ్యులలో 147 మంది తమ అభిప్రాయాలను తెలిపినారు. వారిలో 103 మంది విశాలాంధ్రను కోరగా 29 మంది ప్రత్యేక తెలంగాణాను సమర్థించినారు. 15 మంది తటస్థంగా ఉన్నారు.

## 15.4 శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు నిర్వహించిన పాత్ర :

ఈ నివేదికలోని అంశముల పట్ల ప్రత్యేక తెలంగాణావాదులు సంతసించిరి. హైదరాబాదు శాసనసభ ఈ నివేదికపై చర్చ జరపడంతో 174 మంది సభ్యులు గల శాసన సభలో 147 మంది తమ అభిప్రాయాలను తెలపగా 103 మంది విశాలాంధ్రను కోరుకున్నారన్న విషయము విదితమే. అయితే ఇట్టి సందర్భములో హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు ఢిల్లీ వెళ్ళి కాంగ్రెస్ హై కమాండ్‌ను ప్రభావితము చేసి విశాలాంధ్ర నిర్మాణమునకు సుగమమైన మార్గమును ఏర్పరచుటలో అద్వితీయమయిన విజ్ఞతను, పాత్రను వహించిరి. ఆదిలో ప్రత్యేక తెలంగాణకు మద్దతు ఇస్తానన్న బూర్గుల ఢిల్లీకి (బహుశ గోవింద వల్లబ్ పంత్ కృషి మేరకు) పోయివచ్చి సమైక్య రాష్ట్ర వాదిగా మారిపోయారని రంగారెడ్డి వాదన. ఆంధ్రనాయకులందరూ విశాలాంధ్రను కోరిరి.

## 15.5 పెద్ద మనుషుల ఒప్పందం :

సమైక్య రాష్ట్ర నిర్మాణమును నిర్దేశించిన కాంగ్రెస్ హైకమాండ్ ఉభయ ప్రాంత నాయకుల మధ్య ఏర్పడిన అపోహలను, భయాందోళనలను నివృత్తి చేయుటకు వారిని ఢిల్లీకి రప్పించెను. వీరు ఢిల్లీలోని హైదరాబాద్ అతిథి గృహమందు 1956 ఫిబ్రవరి, 20వ తేదీన సమావేశమై ఒక ఒప్పందమును కుదుర్చుకొనిరి. ఇదియే పెద్ద మనుషుల ఒప్పందము. దీనిపై సంతకమిడిన ఎనిమిదిమంది కాంగ్రెస్‌వారే యగుట ఒక విశేషము. ఈ ఒప్పందముపై సంతకమిడిన నాయకులెవరవగా :

**ఎ) ఆంధ్ర ప్రాంతము :**

1. బెజవాడ గోపాలరెడ్డి
2. నీలం సంజీవరెడ్డి
3. గౌతు లచ్చన్న
4. అల్లూరి సత్యనారాయణ రాజు

బి) తెలంగాణా ప్రాంతము :

1. బూర్గుల రామకృష్ణారావు
2. కె.వి. రంగారెడ్డి
3. మర్రి చెన్నారెడ్డి
4. జె.వి. నరసింగరావు

## 15.5.1 ఒప్పందంలోని ముఖ్య అంశములు :

1. రాష్ట్రమునకు సంబంధించిన కేంద్ర, సాధారణ పాలనా వ్యయమును ఆంధ్రా, తెలంగాణా నిష్పత్తిలో భరించవలె. తెలంగాణా ప్రాంతపు మిగులు నిధులను తెలంగాణా అభివృద్ధికి మాత్రమే వినియోగించవలె. ఈ పద్ధతిని ఐదేళ్ళ తరువాత పునర్విమర్శ చేసి తెలంగాణా ప్రాంతపు శాసనసభ్యులు కోరితే కొనసాగించవలె.

2. తెలంగాణా మద్యపాన నిషేధమును తెలంగాణా ప్రాంతపు శాసన సభ్యుల నిర్ణయానుసారమే అమలు పరచవలె.

3. తెలంగాణాలోని వర్తమాన విద్యా సౌకర్యములన్నీ ఆ ప్రాంతం వారికి లభించవలె. ఇంకా విద్యాభివృద్ధి జరగవలె. తెలంగాణా వారికి మాత్రమే ప్రవేశం ఉండవలె. లేదా రాష్ట్రం మొత్తంలో అన్ని విద్యా సంస్థలలోను వీరికి 1/3వ వంతు సీట్లు కేటాయించవలె. ఈ రెండు పద్ధతులలో ఏది తెలంగాణా ప్రాంతమునకు ఉపయోగకరమో ఆ పద్ధతి అనుసరించవలె.

4. రాష్ట్ర సంలీనం వల్ల ఉద్యోగాలు తగ్గించవలసి వస్తే రెండు ప్రాంతాల నిష్పత్తిలోనే జరగవలెను.

5. భవిష్యత్‌లో రాబోయే ఉద్యోగాలలో ఉభయ ప్రాంతాల జనాభా ప్రాతిపదికపైననే నియమించవలె.

6. తెలంగాణాలో పరిపాలనా, న్యాయశాఖలలో ఉర్దూ భాషకు గల స్థానము ఐదేళ్ళపాటు కొనసాగాలి. ఆ తరువాత ప్రాంతీయ సంఘము దీనిని సమీక్షించును. ఉద్యోగాలలో చేర్చుకునేముందు తెలుగువచ్చి తీరవలెనని నిబంధన ఉండకూడదు. కాని చేరిన రెండేండ్లలో తెలుగు నేర్చుకొనుమని నియమము ఉండవచ్చు.

7. తెలంగాణా ప్రాంతపు ఉద్యోగాలకు అక్కడే 12 ఏళ్ళ స్థిర నివాస యోగ్యత ఉండవలె.

8. తెలంగాణా ప్రాంతములో వ్యవసాయక భూముల అమ్మకము ప్రాంతీయ మండలి పర్యవేక్షణలో ఉండవలె.

9. తెలంగాణా ప్రాంతపు అవసరములకు అనుగుణముగా ఆ ప్రాంతపు సర్వతోముఖాభివృద్ధికి ఒక ప్రాంతీయ సంఘం ఉండవలె.

10. ఈ సంఘంలో 20 మంది సభ్యులుంటారు. వీరెవరనగా

    ఎ) తెలంగాణా తొమ్మిది జిల్లాల నుండి తొమ్మిది మంది శాసన సభ్యులు, వీరు ఆయా జిల్లాల శాసన సభ్యులచే ఎన్నుకొనబడుదురు.

    బి) తెలంగాణా శాసనసభ్యులచే ఎన్నుకోబడిన ఆర్గురు సభ్యులు. వీరు పార్లమెంట్ సభ్యులుగాని లేక రాష్ట్ర శాసన సభ్యులుగానియై ఉండవలయును.

    సి) తెలంగాణా ప్రాంతముల నుండి తెలంగాణా వారిచే ఎన్నుకోబడిన ఐదుగురు సభ్యులు.

11. ఈ ప్రాంతీయ సంఘము చట్టబద్ధమయిన సంస్థ. రాజ్యాంగములోని 371వ నిర్దేశిక సూత్రము ననుసరించి రాష్ట్రపతి ఈ సంఘమును నియమించును. ఈ సంఘము తెలంగాణా ప్రాంతమునకు - ప్రణాళికా రచన, అభివృద్ధి, నీటి పారుదల, పారిశ్రామిక అభివృద్ధి, ఉద్యోగాల విషయములో నిర్ణయాధికారాలు ఉంటాయి. ప్రాంతీయ సంఘమునకు, రాష్ట్ర ప్రభుత్వమునకు అభిప్రాయ భేదము లేర్పడిన అంతిమ నిర్ణయమునకు భారత ప్రభుత్వమునకు నివేదింపవలయును. ఈ ఏర్పాటు మధ్యలో ఎట్టి ఒప్పందము లేని యెడల పది సంవత్సరముల తరువాత సమీక్షించబడును.

12. రాష్ట్ర మంత్రివర్గంలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు 3:2 నిష్పత్తిలో ప్రాతినిధ్యం ఉండవలె. తెలంగాణా మంత్రులలో విధిగా ఒక ముస్లిం ఉండవలె.

13. ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రాంతము వారయితే, ఉప ముఖ్యమంత్రి తెలంగాణా వారై ఉండాలి. ముఖ్యమంత్రి తెలంగాణా వారైతే ఉప ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రాంతము వారై ఉండాలి. హోం, ఫైనాన్స్, రెవిన్యూ, ప్లానింగ్ - డెవలప్‌మెంట్, వాణిజ్య, పరిశ్రమల శాఖలలో కనీసం రెండైనా తెలంగాణా వారికివ్వాలి.

14. హైదారబాద్ కాంగ్రెస్ అధ్యక్షులు 1962వరకు తెలంగాణా ప్రత్యేక ప్రదేశ్ కాంగ్రెస్ ఉండాలని కోరుతున్నారు. దీనికి ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుల అభ్యంతరము లేదు.

## 15.6 సమీక్ష :

ఈ ఒప్పందముపై సంతకము చేయడములో ఆంధ్ర నాయకులు తమ ప్రాంత ప్రజల స్వప్రయోజనములను పణముగా భావోద్రేకమును గురియై సంతకమిడినట్లు ద్యోతకమగుచున్నది. దీనిపై సంతకము చేసిన వారందరూ కాంగ్రెస్ వారగుట వలన ఈ ఒప్పందము కాంగ్రెస్ ఆంతరంగిక ఒప్పందముగానే మిగిలిపోయినది. ఈ ఒప్పందము ఉభయ ప్రాంతములలో సంఘీభావమును పెంపొందించుటకు బదులు ప్రత్యేక తెలంగాణా లేక ప్రత్యేక ఆంధ్ర ఉద్యమములకు దోహదము చేయుట దురదృష్టకరము. తత్ఫలితమే ఆరు సూత్రాల పథకము.

## 15.7 ఆంధ్రప్రదేశ్ అవతరణ :

పెద్ద మనుషుల ఒప్పందము అనంతరం ఆంధ్ర రాష్ట్ర శాసనసభ కర్నూలు రాజధానిలో సమావేశమై సత్వర ఆంధ్ర తెలంగాణల విలీనికరణము (షరతులు మినహా) కోరుతూ ఏకగ్రీవముగా తీర్మానించెను. నాటి ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి బెజవాడ గోపాలరెడ్డి ఆంధ్ర తెలంగాణా ఐక్యమైననాడు మన రాష్ట్ర పరిపాలన మరింత పటిష్టమై భాషా, సాంస్కృతిక రీత్యా కూడా సమైక్యముగా యావదాంధ్ర ప్రజలమైన మనము బహుముఖ ప్రయోజనములు పొందగల్గుతామని" నుడివడెను. ఇట్లు ఉభయ ప్రాంత ప్రజలలోను, నాయకులలోను ఏర్పడిన భావసమైక్యమే ఆంధ్రప్రదేశ్ అవతరణకు దోహదం చేసెను. తుదకు 1956 నవంబరు 1వ తేదీన శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రధమ ముఖ్యమంత్రిగా హైదరాబాదు రాజధానిగా, సి.యం. త్రివేది గవర్నర్‌గా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించెను. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి మాటలలో చెప్పవలెనన్న "భారత రాజకీయ జీవనము ప్రజాస్వామ్యం అయితే దానిని భాషా ప్రతిపదికగల జాతీయ స్వరూపము అనడానికి తగిన పునాదులు వేయుట జరిగింది."

"ఆంధ్ర రాష్ట్రము రాజ చిహ్నముల తోడ
తరలి వచ్చెను కర్నూలు పురము గదలి
భాగ్యనగరికి, ఈ స్థాన బలమదేమొ
తేజరిల్లే మహేంద్ర ప్రదేశమగుచు" - డా॥ పల్లా దుర్గయ్య

ఎన్నినాళ్ళ స్వప్నమిది సత్యమైనది ?
ఎన్ని నోళ్ళ పిలుపుకిది జవాబు ?
నాల్గు కోట్ల వికచనాళీకములు గల
ఆంధ్ర సరసకిది మహా ప్రభాతము ! - దాశరధి

## 15.8 నమూనా ప్రశ్నలు :

1. 1956లో ఆంధ్రప్రదేశ్ అవతరించడానికి దారి తీసిన పరిస్థితులను వివరించండి ?

2. విశాలాంధ్ర ఉద్యమాన్ని గూర్చి ఒక వ్యాసం వ్రాయండి ?

## 15.9 చదువదగిన గ్రంథాలు :


1. ఆంధ్రుల సాంఘిక చరిత్ర - సురవరం ప్రతాపరెడ్డి
2. ఆంధ్రుల చరిత్ర - డా॥ బి.యస్.ఎల్. హనుమంతరావు
3. ఆంధ్రప్రదేశ్ దర్శిని - విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
4. విశాలాంధ్ర - శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య
5. ఆధునిక ఆంధ్రదేశ చరిత్ర - తెలుగు అకాడమి
6. The Emergence of Andhra Pradesh - K.V. Narayana Rao
7. ఆంధ్రుల చరిత్ర సంస్కృతి - ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం & ఖండవల్లి బాలేందు శేఖరం
8. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు - శ్రీ ఎమ్. సత్యన్నారాయణరావు


**- ఎం. రంగారెడ్డి**

పాఠం-16

# కమ్యూనిస్టు ఉద్యమం

## విషయక్రమం


16.1 లక్ష్యం

16.2 పరిచయం

16.3 ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు ఉద్యమదశలు

16.4 తొలిదశ 1932-35

16.5 రెండవ దశ 1936-42

- 16.5.1 కమ్యూనిస్టు పార్టీ ప్రథమసభ
- 16.5.2 సోషలిస్టు పార్టీలో చేరిక
- 16.5.3 రాజకీయ పాఠశాలలు
- 16.5.4 రాష్ట్ర సోషలిస్టు పార్టీ సభలు
- 16.5.5 రంగా రైతుయాత్ర

16.6 కమ్యూనిస్టు పత్రికలు - గ్రంథాలు

16.7 మూడవ దశ 1942 - 1948

- 16.7.1 మూడవ పార్టీ మహాసభ
- 16.7.2 1946 ఎన్నికలు
- 16.7.3 తెలంగాణాలో కమ్యూనిస్టు ఉద్యమం
- 16.7.4 ఆంధ్రా కమ్యూనిస్టు పార్టీతో అనుబంధం

16.8 నాలుగవ దశ 1947 - 64

- 16.8.1 తెలంగాణాలో
- 16.8.2 ఆంధ్రాలో
- 16.8.3 ఎన్నికలలో పాల్గొనుట
- 16.8.4 ఐదవ పార్టీ మహాసభ
- 16.8.5 తెలంగాణా కమ్యూనిస్టు ప్రథమ మహాసభ

16.9 సమీక్ష

16.10 వ్యాసరూప ప్రశ్నలు

16.11 ఉపయుక్త గ్రంథాలు

## 16.1 లక్ష్యం

ఆంధ్రాలోనూ, తెలంగాణాలోనూ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావాన్ని గురించి, ఆ పార్టీ కార్యక్రమాల గురించి, ఆ పార్టీకి చెందిన వివిధ దశల గురించి తెలియజేయడమే ఈ పాఠం లక్ష్యం.

## 16.2 పరిచయం

ప్రపంచాన్ని ప్రభావితం చేసిన సిద్ధాంతాలలో కమ్యూనిస్టు సిద్ధాంతం ప్రముఖమయింది. కారల్ మార్క్స్ ప్రతిపాదించిన ఈ సిద్ధాంతం రష్యాలో 1917లో విజయం సాధించింది. రష్యాలో నవంబరు 1917లో లెనిన్ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాడు. రష్యా విజయం తరువాత కమ్యూనిస్టు సిద్ధాంతం ప్రపంచంలో త్వరితగతిని వ్యాపించింది.

భారతదేశంలో 1920 దశకంలో కమ్యూనిస్టు సిద్ధాంతం ప్రవేశించింది. పెద్ద నగరాలయిన బొంబాయి, కలకత్తా, లాహోరు, మద్రాసులు ముందు ఈ ప్రభానికి గురి అయ్యాయి. కమ్యూనిస్టు సాహిత్యం అందుబాటులోకి వచ్చింది. భావసారూప్యత కలిగిన ప్రజలు 1920 నుండి కమ్యూనిస్టు గ్రూపులను ఏర్పాటు చేశారు. డిసెంబరు 1921 అహమ్మదాబాదులో జరిగిన కాంగ్రెస్ సభలో కార్మిక వర్గ దృక్పథం కలిగిన యువకులు కొందరు అహమ్మదాబాదు కాంగ్రెస్, కమ్యూనిస్టు ప్రణాళిక పేరుతో కరపత్రాలను పంచి పెట్టారు. అప్పటికి ఈ భావాలు యువతను ఆకర్షించసాగాయి. పెషావరు కుట్ర కేసు 1922-24, కాన్పూరు కుట్ర కేసు ఈ సిద్ధాంత ప్రచారానికి మరింత దోహదపడ్డాయి.

ప్రభుత్వం కుట్ర కేసులు పెడుతూనే ఉన్నా దేశంలోని కమ్యూనిస్టులందరూ కలసి డిసెంబరు 26, 1925 వ తేదీన కాన్పూరులో సమావేశమయి అఖిల భారత కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు. గాంధీ అహింసా సిద్ధాంతాన్ని వ్యతిరేకించే వారందరూ ఈ పార్టీలో చేరసాగారు.

నానాటికి బలపడుతున్న కమ్యూనిస్టు పార్టీని జూలై 23, 1934 న బ్రిటిష్ ప్రభుత్వం నిషేధించింది. దానితో రహస్యంగానూ, నూతన వ్యూహాలతోనూ పార్టీని నాయకులు నడుపసాగారు. వలస రాజ్యాలలో జాతీయ విముక్తికి పోరాడే స్థానిక శక్తులతో కలసి పని చేయాలని, దీనితోపాటే వర్గ పోరాటాన్ని కొనసాగించాలని, తద్వారా పార్టీ నిర్మాణం సాగించాలని వ్యూహ రచన చేసారు. దీని ప్రకారం భారతీయ కమ్యూనిస్టులు కాంగ్రెస్ వారితో కలసి స్వాతంత్రోద్యమంలో పాల్గొన్నారు. సోషలిస్ట్ పార్టీ ఏర్పడ్డాక దానిలోనూ చేరసాగారు.

## 16.3 ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు ఉద్యమదశలు

ఆంధ్రదేశంలో కూడా 1930 దశకంలోనే కమ్యూనిస్టు భావాలు వ్యాపించాయి. ఆంధ్ర ప్రాంతంలో కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని స్థూలంగా నాలుగు దశలుగా విభజించవచ్చు. అవి : (1) తొలిదశ 1932-1935 (2) రెండవ దశ - కాంగ్రెస్ - సోషలిస్టు పార్టీ దశ 1936-42 (3) మూడవ దశ 1942-1948 (4) నాల్గవ దశ 1948-1964.

## 16.4 తొలిదశ 1932-1935

ఆంధ్రలో కమ్యూనిస్టుల భావాలు ఏర్పడటం తొలిదశ అని చెప్పవచ్చును. వారిలో భావాంకురాలు మూడు విధాలుగా జరిగాయి: 1932-34 సంవత్సరాల మధ్య ఉప్పు సత్యాగ్రహ కాలంలో ప్రభుత్వం కాంగ్రెసు వారిని విశాఖపట్టణం, రాజమండ్రి, బళ్ళారి, రాయవెల్లూరు, తిరుచ్చినాపల్లి జైళ్ళలో నిర్బంధించారు. ఆ జైళ్ళలో అంతకుముందే నిర్బంధంలో ఉన్న మీరట్, లాహోర్ కుట్ర కేసు ఖైదీలతోను, బెంగాలు విప్లవకారులతోను వారికి పరిచయమైంది. వారితో జరిగిన చర్చలవల్ల వారు సోషలిజంవైపు ఆకర్షితులయ్యారు. అచట వారికి సోషలిస్టు సాహిత్యం లభించింది. మద్దుకూరి చంద్రశేఖర రావు, అల్లూరి సత్యనారాయణ, కృత్తివెంటి కుటుంబరావు, గద్దె లింగయ్య, గారపాటి సత్యనారాయణ, ఉద్దంరాజు రామం, బొమ్మలగడ్డ రామలింగయ్య, చలసాని జగన్నాధరావు, కానూరు బలరామయ్య, తనికెళ్ళ

చలపతి, కొసరాజు శేషయ్య మొదలగు యువకులకు అచట లభించిన వామపక్ష సాహిత్యం చదివి, దాని భావానికి లోనయ్యారు. జైళ్ళు కమ్యూనిస్టులకు శిక్షణాలయాలుగా ఉపయోగపడ్డాయి. జైలునుండి విడుదల కాగానే వారు కమ్యూనిస్టు ఉద్యమంవైపు అడుగులు వేశారు.

అదే కాలంలో అనగా 1930-34 మధ్య కాలంలో ఆంధ్రానుండి బెనారస్ విశ్వ విద్యాలయం, కాశీ విద్యాపీఠంలో విద్యాభ్యాసం చేయడానికి కొందరు విద్యార్థులు వెళ్ళారు. వారు చంద్ర రాజేశ్వరరావు, దర్శి చెంచయ్య, పొన్నం వీర రాఘవయ్య, పోరిపెద్ది నరసింహమూర్తి, నండూరి ప్రసాదరావు, తుమ్మల వెంకట్రామయ్య ముఖ్యులు. అప్పటికే అక్కడున్న కమ్యూనిస్టులతో వారికి పరిచయాలు ఏర్పడ్డాయి. ఆచట లభించిన కమ్యూనిస్టు సాహిత్యాన్ని చదివి కమ్యూనిస్టు భావాలకు లోనయ్యారు. ఫ్రెడరిక్ ఏంగెల్స్ వ్రాసిన గ్రంథాన్ని చదివి చంద్ర రాజేశ్వరరావు ప్రభావితుడయ్యాడు. షేర్ ఉడ్ ఎడ్డి రచించిన 'ది ఛాలెంజ్ ఆఫ్ రష్యా అండ్ రష్యా టుడే' అనే గ్రంథం చదివి కమ్యూనిస్టునయ్యానని దర్శి చెంచయ్య స్వయంగా చెప్పుకున్నాడు. ఆనాటి యువకులపై మాక్సిమ్ గోర్కి, పెరల్ బక్, జాన్ స్ట్రాచీ, మొదలగు వారి రచనలు వామపక్ష భావాలు కలిగించడంలో ప్రముఖ పాత్ర నిర్వహించాయి. చంద్ర రాజేశ్వరరావు 1931లో యంగ్ కమ్యూనిస్టులీగ్‌లో చేరాడు. వీరంతా కలసి మిగతా విద్యార్థులను కూడా కమ్యూనిస్టు ఆశయాలవైపు ఆకర్షించడానికి కృషి చేశారు. బెనారస్ విశ్వ విద్యాలయంలో ఆర్. ఎస్. ఎస్. కు చెందిన విధ్యార్థులు కూడా వుండేవారు. 1925 లో డా॥ హెడ్గెవార్ నాగపూర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అనే సంస్థను స్థాపించాడు. 1930 నాటికి ఈ సంస్థ గూడా ఉత్తర భారత దేశంలో వ్యాపిస్తూ ఉంది. బెనారస్ హిందూ విశ్వ విద్యాలయంలో గూడా ఆర్. ఎస్. ఎస్. ప్రవేశించింది. ఆర్. ఎస్. ఎస్. విద్యార్థులకు, కమ్యూనిస్టు భావాలుగల వారికి చర్చలు, వాదోపవాదాలు జరిగి, సంఘర్షణలు వస్తూ వుండేవి. ఆ ఘర్షణలలో చంద్ర రాజేశ్వరరావు ప్రధాన పాత్ర వహించేవారు. అందువలన 1936 లో విశ్వవిద్యాలయ అధికారులు రాజేశ్వర రావుకి టి.సి. యిచ్చి పంపివేశారు. ఆయన ఆంధ్రాచేరి, కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి పూనుకున్నారు.

1929 లో జరిగిన మీరట్ కుట్ర కేసు ముద్దాయిలలో ఒకరైన అమీర్ హైదర్‌ఖాన్ అరెస్టు కాకుండా తప్పించుకొని ఆ పార్టీ ఆదేశంపై మద్రాసు వచ్చారు. అచట అతడు కమ్యూనిస్టు బీజాలు నాటాడు. కార్మికులలో, విద్యార్థులలో వామపక్ష భావాలు ప్రచారం చేసి వారిని ప్రభావితం చేశాడు. వారి సహకారంతో యంగ్ వర్కర్స్‌లీగ్‌ను స్థాపించారు. అందలి సభ్యులచేత కమ్యూనిస్టు ప్రణాళిక మొదలైన మార్క్సిస్టు గ్రంథాలు చదివించారు. ఈ సంస్థలో క్రమేపి సభ్యులు పెరిగారు. అనేకమంది తెలుగు, తమిళ యువకులు చేరారు. వారిలో పుచ్చలపల్లి సుందరయ్య, కంభంపాటి సత్యనారాయణలు అతి ముఖ్యులు. 1930-32 మధ్యకాలంలో వారు యంగ్ వర్కర్స్ లో సభ్యులైనారు.

ఈ విధంగా మూడు విధాలుగా ఆంధ్ర యువకులు కమ్యూనిస్టు భావాలకు ప్రభావితులయ్యారు. మూడు స్రవంతులుగా కమ్యూనిస్టు భావాలను జీర్ణించుకున్న ఆంధ్రాలో కమ్యూనిస్టు ఉద్యమానికి నడుం కట్టారు.

1920 నుండి గాంధీ నాయకత్వంలో కాంగ్రెసు త్వరితగతిన అభివృద్ధి చెందసాగింది. యువకులంతా స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నవారే, మొదట కాంగ్రెసు వారే అయితే వారు అతివాద భావాలు గల యువకులు. గాంధీ నాయకత్వంలోని బలహీనతల వలన క్రమేపి అతివాద భావాలు గల కొందరు కమ్యూనిస్టు, సోషలిస్టు ఉద్యమాలలోనికి వెళ్ళారు. ఆ విధంగా వెళ్ళినవారే వీరందరూ. 1934 జూలై 23 వ తేదీన భారత ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించింది. అమీర్ హైదర్‌ఖాన్ మద్రాసులో స్థాపించిన యంగ్ వర్కర్స్ లీగ్ కమ్యూనిస్టు భావాలను ప్రచారం చేస్తున్నదని గ్రహించిన మద్రాసు ప్రభుత్వం 1934 సెప్టెంబరు 20 వ తేదీన దానిని గూడా నిషేధించింది. కనుక వారు కాంగ్రెసులోనే కొనసాగుతూ 1930 లో రహస్యంగా ఆంధ్రా కమ్యూనిస్టు పార్టీని స్థాపించుకున్నారు. అయినప్పటికి వారు కాంగ్రెసులోనే వుంటూ వర్గ పోరాటాన్ని కొనసాగించాలని తీర్మానించుకున్నారు.

**కమ్యూనిస్టు పార్టీ స్థాపన 1934 సెప్టెంబరు - విజయవాడ :** మద్రాసు ప్రభుత్వం యంగ్ వర్కర్స్ లీగ్‌ను నిషేధించిన, 1934 సెప్టెంబరు నెలలోనే బెజవాడలోని పడమటలో కాట్రగడ్డ నారాయణరావు తోటలో కమ్యూనిస్టులు రహస్య సమావేశాలు జరిపారు. ఈ సమావేశంలోనే కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటి ఏర్పడింది. ఆ కమిటీకి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

ఆయనతో పాటే ఏడుగురు సభ్యులు గల కార్యవర్గం ఏర్పడింది. ఈ కమిటీ ఏర్పాటే ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ జననం అని చెప్పవచ్చును.

ఈ సమావేశంలో ఆంధ్ర ప్రాంతంలోని వివిధ జిల్లాలలో పార్టీ శాఖలు నిర్మించాలని, అతి భావాలుగల యువకులను, విద్యార్థులను సమీకరించి, చైతన్యపరచి కమ్యూనిస్టు ఉద్యమంలోనికి తీసుకురావాలని, రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు నిర్మించాలని, కార్మికులలో విప్లవ భావాలను ప్రచారం చేయాలని తీర్మానించారు. మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం అప్పటికే యంగ్ వర్కర్స్ లీగ్‌ను నిషేధించింది. కనుక కూలీ రక్షణ సమితులు, కూలీ సంఘాలు అను పేరుతో కార్మిక సంఘాలను ఏర్పాటుచేశారు. గుంటూరు, బెజవాడ, బందరు, ఏలూరు, భీమవరం, తెనాలి, నెల్లూరు, రాజమండ్రి, విశాఖపట్టణాలలో కూలీ రక్షణ సమితులు ఏర్పరచి, వాటిద్వారా పనిచేయసాగారు. కూలీ రక్షణ సమితులు పార్టీకి బహిరంగ వేదికలయ్యాయి. దీనితో మొదటి దశ ముగిసింది. ఈ దశలో కమ్యూనిస్టు పార్టీని స్థాపించడం, కార్మిక సంఘాలు నిర్మాణం చేయడం జరిగింది. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం ఈ విధంగా ప్రారంభం అయింది. ఇవన్నీ కాంగ్రెసు పార్టీలో కొనసాగుతూనే చేశారు. పార్టీకి ఇది ప్రాథమిక దశ.

ఈ సంవత్సరంలోనే (1934) గాడిచెర్ల హరి సర్వోత్తమరావు స్వరాజ్య పార్టీని, ఆచార్య రంగా సోషలిస్టు పార్టీని స్థాపించారు.

## 16.5 రెండవ దశ - 1936-1942

ఈ దశలో కొన్ని ప్రముఖ ఘట్టాలు జరిగి పార్టీ ఆదరణీయమయింది. అవి :

**16.5.1 కమ్యూనిస్టు పార్టీ ప్రథమ సభ, జనవరి 29, 1936 :** 1936 జనవరి 29 వ తేదీన కాకినాడ అన్నదాన సమాజంలో ఆంధ్ర రాష్ట్ర యువజన మహాసభ జరిగింది. ఆ సభలో పాల్గొనటానికి వచ్చిన కమ్యూనిస్టులు, ఆ రాత్రి రహస్యంగా సభను జరుపుతున్నారు. అప్పటికి పార్టీలో 40 మంది సభ్యులున్నారు. ఈ మహాసభకు కేంద్ర కమిటి ప్రతినిధి ఘాట్ హాజరయ్యారు. అప్పటికే రాష్ట్ర కార్యదర్శిగా వున్న కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య పార్టీ విధానంలో వచ్చిన మార్పును గురించి తెలిపారు. దత్తు, బ్రాడ్లీ థీసిస్ ప్రకారం జాతీయ, కాంగ్రెసును, సామ్రాజ్య వాద వ్యతిరేక జాతీయ ఐక్య సంఘటనగా రూపొందించాలన్నదే ఆ మార్పు అని చెప్పారు. అట్లే ఎం.ఎన్. రాయ్ ప్రచారం చేస్తున్న డి-కోలనైజేషన్ సిద్ధాంతం తప్పని సుందరయ్య ఘాట్‌లు ఈ సభలో వివరించారు. ఈ సభలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య మర్లా పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సభ తీర్మానం ప్రకారం కమ్యూనిస్టులు కాంగ్రెసులోను, సోషలిస్టు పార్టీలోను కొనసాగుతూ, పార్టీని అభివృద్ధి చేయాలని తీర్మానించారు. అందువలన ఆంధ్రాలో ఆచార్య రంగా స్థాపించిన సోషలిస్టు పార్టీలో చేరి పని చేయాలని కూడా వారు నిర్ణయించుకున్నారు. ఈ సభ ప్రత్యేకత ఏమిటంటే అంతవరకు కాంగ్రెస్ పట్ల ఎం.ఎన్. రాయ్ ప్రతిపాదించిన సెక్టేరియన్ వైఖరిని అనుసరిస్తూ ఉన్నారు. ఈ సభలో ఆ వైఖరిని విడనాడి కాంగ్రెసును సామ్రాజ్యవాద వ్యతిరేక జాతీయ ఐక్య సంఘటనగా గుర్తించారు. అందువలన అందులో చేరి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. దానితోపాటే ఆంధ్రాలో ఆచార్య రంగా స్థాపించిన సోషలిస్టు పార్టీలో చేరాలని గూడా తీర్మానించుకున్నారు.

**16.5.2 సోషలిస్టు పార్టీలో చేరిక 1936-39 :** రంగా ఏర్పరచిన సోషలిస్టు పార్టీలో చేరినట్లయితే కమ్యూనిస్టు సిద్ధాంతాలను త్వరిత గతిన వ్యాప్తి చేసుకోవచ్చునని తలచి అంతవరకు కాంగ్రెసుతో కలసి పని చేయుచున్న పుచ్చలపల్లి సుందరయ్య, కంభంపాటి సత్యనారాయణ, చండ్ర రాజేశ్వరరావు మొదలగు కమ్యూనిస్టులు సోషలిస్ట్ పార్టీలో చేరారు. రంగాతో కలసి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సోషలిస్టు పార్టీ శాఖలు స్థాపించారు.

**16.5.3 రాజకీయ పాఠశాలలు :** అంతేగాక సోషలిస్టు భావాల గోష్ఠులు నిర్వహించడానికి, కార్యకర్తలకు శిక్షణ యివ్వడానికి రాజకీయ పాఠశాలలు స్థాపించారు. 1936 లో కొత్త పట్నంలోను, 1938-39 సం॥ల మధ్య అన్నాప్రగడ కామేశ్వరరావు ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా తుళ్ళూరు, నిడుబ్రోలు, మంతెనవారి పాలెంలో రాజకీయ పాఠశాలలను నిర్వహించారు.

**16.5.4 రాష్ట్ర సోషలిస్టు పార్టీ సభలు 1936-37 :** 1936 సెప్టెంబరు 26, 27 తేదీలలో రాజమండ్రిలో కమ్యూనిస్టులు, సోషలిస్టులు కలసి సమైక్యంగా ఆంధ్ర రాష్ట్ర సోషలిస్టు పార్టీ రెండవ మహాసభ జరిపారు. రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ అధ్యక్షులుగా మద్దూరి అన్నపూర్ణయ్య, సంయుక్త కార్యదర్శులుగా, క్రొవ్విడి లింగరాజు, బసవరాజు రంగశాయి, పుచ్చలపల్లి సుందరయ్య, కార్యవర్గ సభ్యులుగా పుల్లెల శ్యామసుందర రావు, డా॥ ఎం.వి కృష్ణారావు, దరిశి సుభద్రమ్మ, మహీధర జగన్మోహన రావు, అల్లూరి సత్యనారాయణ, తణికెళ్ళ వెంకట చలపతి, కాశీపట్నం శేషసాయి, ఇంటూరి వెంకటేశ్వర రావు, చలసాని వాసుదేవరావు, దుర్భా కృష్ణమూర్తి, పులుపుల శివయ్య, చుండి జగన్నాధ రావు, పోలిపెద్ది నరసింహామూర్తి ఎన్నికయ్యారు. వీరిలో మద్దూరి అన్నపూర్ణయ్య అంతకుముందే కమ్యూనిస్టు పార్టీ సభ్యుడయ్యారు. ఈ సభ జరిగిన మొదటిరోజు అనగా సెప్టెంబరు 26 వ తేదీ సాయంత్రం శ్రద్ధానంద ఘాట్‌లో జరిగిన బహిరంగ సభలో పుచ్చలపల్లి సుందరయ్య చేసిన ప్రసంగం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నదని అరెస్టు చేసి, కాకినాడ జిల్లా కలెక్టర్ కోర్టులో హాజరు పరచగా రెండు సంవత్సరాల కఠిన కారగార శిక్ష విధించబడింది. అందువలన కమ్యూనిస్టు పార్టీకి ఆయన స్థానంలో పోలిపెద్ది నరసింహామూర్తిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు. రాజమండ్రి సభ తరువాత కమ్యూనిస్టులు రాష్ట్రం మొత్తములో కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకొనగల్గారు. సోషలిస్టులతో కలసి పని చేసినందువలన వారికి ఈ ప్రయోజనం కలిగింది.

నవంబరు 1937లో పాలకొల్లులో రాష్ట్ర సోషలిస్టు పార్టీ మూడవ మహాసభ జరిగింది. ఆనాటికి సుందరయ్యను విడుదల చేశారు. కనుక ఆయనను మరలా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. కార్యవర్గంలో 14 మంది సభ్యులను నియమించారు. వారిలో ఇద్దరు తప్ప మిగిలిన వారంతా కమ్యూనిస్టులే. 1938 జూన్‌లో ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ రెండవ మహాసభను బెజవాడలో జరుపుకున్నారు. ఆ సభ గవర్నరుపేటలోని కొత్తగడ్డ వారి మేడలో అనగా నవశక్తి కార్యాలయంలో జరిగింది. అప్పటికి పార్టీ సభ్యులు రెండు వందలకు పెరిగారు. ఆ సభకు 60 మంది హాజరయ్యారు. కేంద్ర కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధిగా పి.సి. జోషి పాల్గొన్నారు.

**16.5.5 రంగా రైతు యాత్ర 1938-39 :** ఇదే కాలంలో ఆచార్య రంగా ఆంధ్రప్రదేశ్ రైతులను చైతన్య పరచడానికి రైతు యాత్ర జరిపారు. ఈ యాత్ర 1938 జూలైలో శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురంనుండి ప్రారంభమై 1500 మైళ్ళు చుట్టి, 525 గ్రామాలను సందర్శించి, 1939 లో మద్రాసు చేరింది. రంగా యాత్రలో చలసాని వాసుదేవరావు, పుల్లెల శ్యాంసుందర రావు, జొన్నలగడ్డ రామలింగయ్య మొదలగు కమ్యూనిస్టులు పాల్గొన్నారు. ఈ రైతు యాత్ర రంగా సోషలిస్టు భావాలు ప్రచారం కావటానికి బాగా సహకరించాయి. కాని అంతకంటే ఈ రైతు యాత్ర కమ్యూనిస్టులకు యింకా ఎక్కువగా ఉపయోగపడింది. ఈ యాత్రలో వారు అనేక గ్రామాలలో ప్రజలను కలుసుకొని సోషలిస్టు సిద్ధాంతాలతో పాటు తమ కమ్యూనిస్టు సిద్ధాంతాలను గూడా ప్రచారం చేసుకున్నారు. కోస్తా ఆంధ్రా మొత్తంలో కమ్యూనిస్టు భావాలు వ్యాప్తి కావటానికి ఈ యాత్ర బాగా ఉపయోగపడింది. అంతేగాక సోషలిస్టు పార్టీలో దాదాపు అందరిని కమ్యూనిస్టులుగా మార్చగల్గారు. 1939 నాటికి ఆంధ్రా సోషలిస్టు పార్టీ కమ్యూనిస్టు పార్టీగా మారిపోయింది. దానితో కమ్యూనిస్టు పార్టీ బాగా బలపడింది.

## 16.6 కమ్యూనిస్టు పత్రికలు - గ్రంథాలు :

ఇదే సమయంలో కొన్ని కమ్యూనిస్టు పత్రికలు ప్రారంభమయ్యాయి. కమ్యూనిస్టు సాహిత్యం వెలువడింది. దీనివలన కమ్యూనిస్టు భావాలు బాగా వ్యాప్తి చెందాయి. రాజమండ్రి సభ జరిగే నాటికే తూర్పు గోదావరి జిల్లా ముంగొండనుండి మహీధర సోదరులు విశ్వ సాహిత్య మాల అను సంస్థను నెలకొల్పి సోషలిస్టు సాహిత్యాన్ని ప్రచురించటం ప్రారంభించారు. వారు అప్పటి కమ్యూనిస్టు కార్యదర్శి పోలిపెద్ది నరసింహామూర్తితో సంబంధాలు పెట్టుకొన్నారు. మహీధర రామ్మోహన రావు, జగన్మోహన్, క్రిష్ణమోహన్‌లు ఈ గ్రంధమాలను స్థాపించారు. గోర్కి ప్రఖ్యాత నవల అయిన మదర్‌ను క్రొవ్విడి లింగరాజు 1932 లో జైల్లో వుండగానే అనువదించాడు. గద్దె లింగయ్య స్థాపించిన ఆదర్శ గ్రంధ మండలి ఈ నవలను ప్రచురించగా, ప్రభుత్వం నిషేధించింది. ఈ నవల ఆ రోజులలో సోషలిస్టు భావాలను బాగా వ్యాప్తి చేసింది. కాంగ్రెసు సోషలిస్టు పార్టీ వార్తాపత్రిక "నవ శక్తి" రాజమండ్రినుండి 1937 డిశంబరు 15 వ తేదీన ప్రారంభమైంది. ముద్దూరి అన్నపూర్ణయ్య, మద్దుకూరి చంద్రశేఖర రావు, తుమ్మల వెంకట్రామయ్య తదితరులు దానికి సంపాదక వర్గంగా వ్యవహరించారు. ఆ తరువాత నవ శక్తి బెజవాడకు తరలించబడింది. 1939 లో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమయిన తరువాత ఈ పత్రిక ప్రెస్‌తో

సహా అంతర్ధానమయింది. ఇదే కాలంలో మరికొన్ని గ్రంథాలు, వార్తా పత్రికలు గూడా కమ్యూనిస్టు ఉద్యమాన్ని బాగా వ్యాప్తిలోనికి తెచ్చాయి. శ్రీ శ్రీ వ్రాసిన 'మహాప్రస్థానం', గద్దె లింగయ్య 'విప్లవ వీరులు', విద్యాన్ విశ్వం 'పాపం నా హృదయం', నార్ల వెంకటేశ్వరరావు 'నేటి రష్యా', ముల్క్‌రాజ్ 'ఆనంద్ కూలీ', అన్‌టచబుల్ మొదలైన గ్రంథాలు కమ్యూనిస్టు భావాలను ప్రచారం చేసాయి. కాప ధర్మారావు నడిపిన జనవాణి; ఎన్. జి. రంగా ప్రచురించిన చిత్రగుప్త ప్రజాబంధు, వాహిని ; మద్దూరి అన్నపూర్ణయ్య ప్రచురించిన కాంగ్రెసు, కొంపెల్ల జనార్ధనరావు నడిపిన ఉదయని మొదలగు పత్రికలు 30 వ దశాబ్దంలో ఆంధ్రదేశంలో కమ్యూనిస్టు భావాలను బాగా వ్యాప్తి చేశాయి. అట్లే కేంద్ర కమ్యూనిస్టు పార్టీకి చెందినది, రహస్యంగా నడిచిన పత్రిక అయిన కమ్యూనిస్టు ఏజ్ అనే మాస పత్రిక, నేషనల్ ఫ్రంట్ అనే మరియొక పత్రిక గూడా కమ్యూనిస్టు భావాలను ప్రచారం చేశాయి. ఈ పత్రికలు, గ్రంథాలు చదివి యువకులు విరివిగా కమ్యూనిస్టు పార్టీలో చేరారు. అందువలన 1940 నాటికి విస్తరించింది.

## 16.7 మూడవ దశ - 1939-1948 :

1939 లో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమయింది. మొదట కమ్యూనిస్టులు యుద్ధాన్ని సామ్రాజ్యవాదుల యుద్ధం అని, దానిని బహిష్కరించాలని అన్నారు. కాని 1941 జూన్ 1 వ తేదీన హిట్లర్ రష్యాపై దండెత్తాడు. వెంటనే కమ్యూనిస్టులు యుద్ధాన్ని ప్రజా యుద్ధం అని ప్రచారం చేసి మిత్రపక్షాలను బలపరచారు. 1942 లో మహాత్మాగాంధీ క్విట్ ఉద్యమం ప్రారంభించి బ్రిటిష ప్రభుత్వానికి మద్దతు యివ్వరాదన్నారు. కాని కమ్యూనిస్టులు బ్రిటిష ప్రభుత్వానికి మద్దతు యివ్వాలని ప్రకటించారు. వారి ద్వంద్వ వైఖరితో కమ్యూనిస్టులు జాతీయ జీవన స్రవంతికి దూరమయ్యారు. అయితే బ్రిటిషు ప్రభుత్వం 1934 లో వార్షిపై విధించిన నిషేధ ఉత్తర్వును 1942 జూలై 23 వ తేదీన రద్దు చేసింది. అందువలన వారు బాహాటంగా తమ పార్టీ కార్యక్రమాలు నిర్వహించి త్వరలోనే పార్టీని విస్తరించుకున్నారు. జాతీయ కాంగ్రెసు క్విట్ ఇండియా ఉద్యమం నిర్వహించినందువలన బ్రిటిషువారు కమ్యూనిస్టులపై ఆధారపడ్డారు. రేషన్ షాపులు నిర్వహించే కార్యక్రమం వారికే అప్పగించారు. రైళ్ళను కాంగ్రెసువారు ఆపుతారేమోనని కమ్యూనిస్టులను కాపలా కాయమన్నారు. కాంగ్రెసువారి కార్యకలాపాలపై నిఘా పెట్టించి, తమ సి.ఐ.డి/లుగా ఉపయోగించుకున్నారు. అంతవరకు కాంగ్రెసు వారితో కలసి రైళ్ళు, ప్రభుత్వ ఆఫీసులను బహిష్కరించిన కమ్యూనిస్టులు, బ్రిటిషు ప్రభుత్వానికి అండగా నిలబడ్డారు. రైలు పట్టాల దగ్గర కాపలా కాశారు. కాంగ్రెసు వారంతా జైళ్ళలో ఉండగా కమ్యూనిస్టులు బయట వుండి, స్వేచ్ఛగా వారి పార్టీని ప్రచారం చేసుకున్నారు.

**16.7.1 మూడవ పార్టీ మహాసభ - 1943 జూలై 8-15 :** పార్టీమీద నిషేధం తొలగించిన తరువాత కమ్యూనిస్టులు 1943 జూలై 8-15 తేదీల మధ్య విజయవాడలో మూడవ కమ్యూనిస్టు మహాసభను జరుపుకున్నారు. పార్టీ పుట్టిన తరువాత జరిగిన మొట్ట మొదటి బహిరంగ సభ యిదే. 1940 లో 700 మంది సభ్యులు, 450 మంది కాండిడేట్ సభ్యులతో వున్న పార్టీ సభ్యత్వం, 1942 లో 1176 కు 1943 లో తృతీయ పార్టీ మహాసభలు జరిగేనాటికి 3250 మందికి పెరిగింది. పూర్తి కాలం విప్లవోద్యమానికి పనిచేసే కార్యకర్తలు 650 మంది వరకు పెరిగారు. ఈ కాలంలో అనేకమంది పార్టీ ప్రముఖులు, సభ్యులు అభిమానులు తమ యావదాస్తిని అమ్మి, పార్టీకి విరాళంగా యిచ్చి ఎంతో ఆదర్శం చూపారు. 1942 జూన్ 17 వ తేదీన రెండు వేల ప్రతులతో ప్రారంభమైన పార్టీ వార పత్రిక "ప్రజాశక్తి" సర్క్యులేషన్ సంఖ్య 9500కి పెరిగింది. రాష్ట్రంలోని 1900 గ్రామాలకు ఈ పత్రిక వెళ్ళేది. అప్పటివరకు నవశక్తి, స్వతంత్ర భారత్ పత్రికలు రహస్యంగా ప్రచురించేవారు. పార్టీ నిధికి రెండు లక్షల రూపాయలు వసూలయ్యాయి. రాష్ట్రమంతటా ప్రజా సంఘాలు కూడా విపరీతంగా పెరిగాయి. రైతు సంఘంలో 70 వేలమంది చేరారు. వ్యవసాయ కార్మిక సంఘంలో 24000 మంది సభ్యులయ్యారు. రైల్వే కార్మిక సంఘంలో 10,000 మంది ఉండేవారు. యువజన సంఘం బాలల సంఘాలలో 40 వేల మంది ఉండేవారు. పార్టీపై నిషేధం ఎత్తివేసినందువల్ల పార్టీ బహిరంగ ప్రచారం చేసుకున్నందువల్ల ప్రజలలో కమ్యూనిస్టు పార్టీ బాగా వ్యాప్తి చెందింది. కాంగ్రెసు పార్టీకి ప్రత్యామ్నాయంగా ఎదిగింది. ఈ సభలో అప్పటివరకు జరిగిన పార్టీ కార్యక్రమాలు సమీక్షించుకొని ప్రజా సంఘాల విస్తరణ కొరకు అవసరమైన కార్యక్రమాలు రూపొందించుకున్నారు. ఈ సభలో చండ్ర రాజేశ్వరరావు కార్యదర్శిగా, 7గురుతో నూతన రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేశారు. పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవ పున్నయ్య, మద్దుకూరి చంద్రశేఖర రావు, చలసాని వాసుదేవరావు సభ్యులుగా ఎస్. వి. కె. ప్రసాద్, కడియాల గోపాలరావు కాండిడేట్ సభ్యులుగా ఎన్నికయ్యారు.

1943-45 సం॥ల మధ్యకాలంలో పార్టీ నిర్విరామంగా కృషి చేసింది. ప్రపంచ యుద్ధ కాలంలో జపాన్ ఆంధ్రాపై దాడి చేస్తుందేమోనని ప్రజలను కాపాడడానికి ప్రజా రక్షణ దళాలను ఏర్పాటు చేసింది. విమాన దాడులనుండి రక్షణ పొందే శిక్షణను ప్రజలకు యిచ్చింది. మహిళా సంఘాలు ఏర్పాటు చేసి, వారికి రాజకీయ, సామాజిక అంశాలపై శిక్షణ యిచ్చారు. 1945 లో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసింది. తరువాత వారు 1945 లో విశాలాంధ్ర ఉద్యమాన్ని ప్రారంభించి ఆంధ్ర తెలంగాణాలు కలసిపోవాలని ప్రచారం చేశారు. ఇది కూడా వారికి గొప్ప గుర్తింపును తెచ్చింది. తరువాత ఆంధ్ర ప్రాంతంలోని జమీందారీ, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభించారు. తెలంగాణాలో కమ్యూనిస్టులు ప్రారంభించిన సాయుధ పోరాటానికి పూర్తి మద్దతునిచ్చారు.

**16.7.2 1946 ఎన్నికలు :** రెండవ ప్రపంచ యుద్ధం తరువాత 1946 లో కేంద్ర శాసన సభలకు ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలలో కమ్యూనిస్టులు విశాలాంధ్ర నినాదంతో పాల్గొన్నారు. కాని యుద్ధ కాలంలో వారు అనుసరించిన జాతి వ్యతిరేక విధానాన్ని ఏవగించుకున్న ప్రజలు వారిని ఓడించారు. అంతట వారు విప్లవంద్వారా అధికారం సంపాదించాలని హింసాత్మక చర్యలకు దిగారు. పరిశ్రమలలో కార్మికుల సమ్మెలకు మద్దతునిచ్చారు. చిట్టివలస మిల్లు కార్మికుల సమ్మె, కాళహస్తి బీడీ కార్మికుల సమ్మె జరిగాయి. 1947 జనవరిలో ప్రకాశం ముఖ్యమంత్రిగా గల మద్రాసు ప్రభుత్వం ప్రజా ఆర్డినెన్సు జారీ చేసి, కమ్యూనిస్టు పార్టీపై నిర్బంధ విధానాన్ని ప్రవేశపెట్టి, అనేకమంది కమ్యూనిస్టు నాయకులను అరెస్టు చేసి, జైళ్ళకు పంపింది. 1947 జనవరి 20-28 తేదీలలో కమ్యూనిస్టులు కృష్ణాజిల్లాలోని బుద్ధవరంలో నాల్గవ కమ్యూనిస్టు మహాసభలను జరుపుకున్నారు. ఈ సభ తరువాత చాలామంది కమ్యూనిస్టులు జైళ్ళకు వెళ్ళారు. ఇంతలో 1947 ఆగస్టు 15 వ తేదీన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చినందుకు సంతోషంగా జైళ్ళలోని ఖైదీలను విడుదల చేశారు. దానితో జైళ్ళలో నిర్బంధించబడిన కమ్యూనిస్టు నాయకులు తిరిగి విడుదల అయ్యారు. మొత్తం మీద మూడవ దశలో కమ్యూనిస్టు పార్టీ బాగా విస్తరించింది.

1948 సెప్టెంబరు 26 వ తేదీన మద్రాసు ప్రభుత్వం సాయుధ విప్లవానికి పిలుపునిచ్చిన కమ్యూనిస్టు పార్టీని నిషేధించింది. ఆ సమయంలో కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటం పిలుపునివ్వటం యిష్టం లేనందువలన వావిలాల గోపాల కృష్ణయ్య, అల్లూరి సత్యానారాయణ రాజు, ముక్కామల నాగభూషణ రావు, జి.సి. కొండయ్య, కొమ్మరాజు వెంకట రామశాస్త్రి మొదలగు కమ్యూనిస్టు పార్టీ నుండి వైదొలిగారు.

**16.7.3 తెలంగాణాలో కమ్యూనిస్టు ఉద్యమం :** ఆంధ్రాలో కమ్యూనిస్టు పార్టీ స్థాపించిన తరువాత తెలంగాణాలో కూడా కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభం అయింది. సాంస్కృతిక ఉద్యమం, కాంగ్రెస్ కార్యక్రమాలు, ఉస్మానియా విశ్వ విద్యాలయంలోని వందేమాతరం సంఘటనలు తెలంగాణాలోని విద్యార్థులను, యువకులను స్వాతంత్ర్య సమరంవైపు మళ్ళించాయి. యువకులలో తీవ్రవాద భావాలు కల్గినవారు కమ్యూనిజం వైపు ఆకర్షింపబడ్డారు. అందువలన తెలంగాణాలో కూడా కమ్యూనిజం 1930 వ దశాబ్దంలోనే ప్రారంభం అయింది. ఆంధ్ర దేశంలోని కమ్యూనిస్టులు రంగా ఆరంభించిన సోషలిస్టు పార్టీలో చేరి చివరకు దానిని కమ్యూనిస్టు పార్టీ మార్చినట్లు, తెలంగాణాలో కూడా కమ్యూనిస్టు భావాలు కల్గినవారు ఆంధ్ర మహాసభలలో పాల్గొని చివరకు దానిని కమ్యూనిస్టు మహాసభగా మార్చారు. రావి నారాయణ రెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వర రావు, సి. హనుమయ్య, బద్దం ఎల్లారెడ్డి మొదలగువారు నిజాం ఆంధ్ర మహాసభలలో పాల్గొని కమ్యూనిస్టు భావాలు వ్యాప్తి చేశారు. ఆంధ్రాలో కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభం కాగానే తెలంగాణాలో కూడా కమ్యూనిస్టు ఉద్యమం అభివృద్ధి చెందింది. ఉభయులు సంబంధాలు పెట్టుకున్నారు. 1939 లో కంకిపాడులో ఆచార్య రంగా నిర్వహించిన రాజకీయ పాఠశాలలో రావి నారాయణ రెడ్డి, సి. హనుమయ్య, బద్దం ఎల్లారెడ్డి శిక్షణ పొందారు. అదే సంవత్సరంలో తెలంగాణాలోని వివిధ కమ్యూనిస్టు గ్రూపులన్నింటిని కలిపి నిజాం స్టేట్ కమ్యూనిస్టు కమిటీగా ఏర్పాటు చేశారు. హైదరాబాదులోని విద్యార్థులు కమ్యూనిస్టు సాహిత్యం చదివి దాని ప్రభావానికి లోనై ముఖ్దుం మొయినుద్దీన్, రాజా బహద్దూర్ గౌడ్ మొదలగు వారి నాయకత్వంలో 1939 లో కామ్రేడ్స్ అసోసియేషన్ స్థాపించారు. అట్లే వి. దేశ్ పాండే చంద్రగుప్త చౌదరిలతో నిజాం రాజ్యంలోని మహారాష్ట్ర ప్రాంతాలలో కమ్యూనిస్టు పరిషత్తులను నెలకొల్పారు.

రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో యువకులలో పఠనాశక్తి పెరిగింది. ప్రపంచ రాజకీయాలు, ఫాసిజం లాంటి విషయాలు మొదటిసారిగా యువకుల ఆలోచనలలోనికి వచ్చాయి. అంతకుముందు భారత దేశంలో జరిగే జాతీయ ఉద్యమం తెలంగాణా ప్రజలపై

ప్రభావాన్ని చూపి యువకులను చైతన్యపరచింది. వాటితో పాటే రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు బాగా ప్రాచుర్యం పొందిన సోషలిస్టు - కమ్యూనిస్టు భావాలు కూడా యువకుల ఆలోచనా ప్రవంతిలో ప్రవేశించాయి. సోషలిస్టు భావాలు కలిగిన వారికి రష్యాపై అభిమానం పెరగ సాగింది. ఆ విధంగా కమ్యూనిస్టు భావాలు కల్గిన వారిలో ముఖ్యులు మొయిన్ ఉద్దీన్, సయ్యద్ ఆలంఖడి మీర్, జవ్వాది రజ్వీ మీర్జా హైదర్ హుస్సేన్, అసన్ అలీ మీర్జా, సయ్యద్ ఇబ్రహీం, గులాం హైదర్, షానూర్ అలీ వీరు తరచూ ఆబిడ్స్‌లోని ఇండియా కాఫీ హౌస్‌లో కలుసుకుంటూ సోషలిస్టు, కమ్యూనిస్టు సిద్ధాంతాలను చర్చిస్తూ వుండేవారు. క్రమేపి, వారిలో కమ్యూనిస్టు భావాలు బలపడ్డాయి. అట్లా సోషలిస్టు భావాలు ఏర్పడి ఈ యువకులు, మరికొందరు కలిసి కామ్రేడ్స్ అసోసియేషన్ అనే పేరుతో 1939 డిశంబరులో ఒక సంస్థను స్థాపించుకున్నారు. దాని ప్రథమ సమావేశం 1939 డిశంబరు 13 వ తేదీన హుమ్మంత్ గంజ్ లోని మార్వారీ పాఠశాలలో జరిగింది. ఈ సంస్థను స్థాపించినవారు ముఖ్దుం మొయినుద్దీన్, సయ్యద్ ఇబ్రహీం, ఆలంఖుంద్ మీర్, రాజా బహదూర్ గౌడ్ మొదలగువారు. ఈ సంస్థకు బూర్గుల రామకృష్ణారావు ప్రోత్సాహం కూడా ఉండేది. ఇందలి ప్రధాన సభ్యుడైన ముఖ్దూం మంచి రచయిత. హైదరాబాద్‌లో వందేమాతరం ఉద్యమంలో పాల్గొన్నవారిలో గూడా కొందరికి సోషలిస్టు భావాలు వుండేవి. అట్టివారిలో దేవులపల్లి వెంకటేశ్వర రావు, సర్వ దేవభట్ల రామనాథం ముఖ్యులు. ఆంధ్ర మహాసభలో పనిచేసే వారిలో రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల సోదరులు ముఖ్యులు. అట్లే మహారాష్ట్ర పరిషత్తులో పనిచేసే వారిలో ఔరంగాబాదుకు చెందిన చంద్రగుప్త చౌదరి, హబుద్దీన్, వి.డి. దేశ్ పాండే లాంటి యువకులకు సోషలిస్టు భావాలుండేవి.

ఈ నాలుగు గ్రూపులు కలిసి 1939 చివరిలో నిజాం సంస్థాన కమ్యూనిస్టు కమిటీగా అవతరించాయి. ఈ సంస్థ అవతరించడానికి ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ కమిటీ ప్రోత్సాహం ఉన్నది. ఆ రోజులలో మొత్తం భారత దేశంలోనే ఆంధ్రా కమ్యూనిస్టు కమిటీ చాలా బలంగా వుండేది. తెలంగాణాలో వారి చొరవతోనే కమ్యూనిస్టు పార్టీ కమిటి ఏర్పడింది. మొదట ఆంధ్ర కమ్యూనిస్టులే వారి వెనుక నుండి నడిపారు. తెలంగాణా కమ్యూనిస్టు కమిటి ఏర్పడిన తరువాత వారికి మొదటి రాజకీయ తరగతులను చండ్ర రాజేశ్వరరావు నిర్వహించారు. ఈ విధంగా తెలంగాణాలో 1939 లో కమ్యూనిస్టు పార్టీ అవతరించింది.

తెలంగాణాలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడడానికి స్థానిక సమస్యలేగాక జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు గూడా దోహదం చేశాయి. నెహ్రూ పుస్తకాలు చదవడం వల్ల కొందరిలో సోషలిస్టు భావాలు ఏర్పడ్డాయి. అప్పటికే రష్యాలో రెండు పంచవర్ష ప్రణాళికలు అమలు జరిగి రష్యా పారిశ్రామిక అభివృద్ధిని సాధించింది. యూరోపులో 1929-30 సం॥ల మధ్య వచ్చిన ఆర్థిక సంక్షోభం రష్యాపై ఎట్టి ప్రభావం చూపలేదు. రష్యాలో నిరుద్యోగం నిర్మూలన అయింది. ఇవన్నీ ఆనాటి యువకులను ఆకర్షించాయి. యుద్ధం చివరిలో జర్మనీపై రష్యా విజయం సాధించింది. అది గూడా సోషలిస్టు భావాలు గలిగిన యువకులకు గొప్ప ఉత్సాహాన్ని యిచ్చింది. ఇవే కాక తెలంగాణాలో ఆనాడు అనేక సమస్యలు ఉండేవి. వాటిలో ధాన్యపు లెవీ అతి ముఖ్యమైనది. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో పంటలు పండినా, పండకపోయినా రైతులు ఎకరానికి ఇంత అని నిర్బంధ లెవీ యివ్వాలి. పెద్ద భూస్వాములు తప్పుడు లెక్కలు చూపి తప్పించు కునేవారు. కాని పేద రైతువద్ద అధికారులు ఖచ్చితంగా వసూలు చేసేవారు. ఆంధ్ర మహాసభ కార్యకర్తలు గ్రామాలలో పర్యటించి లెవీలలో చిన్న రైతులకు జరిగే అన్యాయాలను ఎదుర్కొనేవారు. అట్లే పట్టణాలలో రేషనింగ్ దుకాణాలవద్ద నిలబడి బీదలకు సక్రమంగా నిత్యావసర వస్తువులు అందేటట్లు చూసేవారు. రైతులవద్ద వారి శక్తికి మించి యుద్ధ వసూళ్ళు చేయకుండా అడ్డుపడేవారు. మునగాల రాజా ఆ రోజులలో తన సంస్థానంలోని రైతులను, ఇతర వర్గాల ప్రజలను అనేక విధాలుగా బాధించేవాడు. అతనికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఉద్యమం నడిపారు. ఈ విధంగా తెలంగాణాలోని పేద వర్గాలకు కమ్యూనిస్టులు ఆపద్బాంధవులుగా కనిపించారు.

ఇదే కాలంలో కామ్రేడ్ మఖ్దూం విద్యార్థులను సమీకరించి విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించాడు. ఓంకార ప్రసాదు, జవ్వాది రజ్వీ లాంటివారు విద్యార్థి సంఘాల నిర్మాణంలో ప్రముఖ పాత్రను నిర్వహించారు. తెలంగాణా విద్యార్థి సంఘాలు అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్‌కు అనుబంధ సంస్థలయ్యాయి. అట్లే ట్రేడ్ యూనియన్ సంఘాలు గూడా నిర్మింపబడ్డాయి. మఖ్దూం 1943 లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి తన పూర్తి కాలాన్ని ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని నిర్మించడానికి అంకితం చేశాడు. పట్టభద్రులైన రాజ్ బహదూర్ గౌడ్, సాంబమూర్తి, గులామ్ హైదర్, శ్రీనివాస లాహోటి, లింగారెడ్డి ట్రేడ్ యూనియన్ రంగం విస్తరించడానికి బాగా కృషి చేశారు. వారంతా తమ పూర్తి కాలాన్ని కార్మిక సంఘాల నిర్మాణానికి అంకితం చేశారు. తెలంగాణాలో ఉద్యమాన్ని అన్ని స్థాయిలలో

నిర్మించటానికి ఆంధ్ర కమిటీ అనుభవజ్ఞులను పంపుతూ ఉండేది. అట్టి వారిలో కామ్రేడ్. ఎస్.కె.వి ప్రసాద్ అతి ముఖ్యులు. ఆయన ఆంధ్ర కమిటి తరపున ఆర్గనైజర్‌గా వచ్చి అచట వుండి తెలంగాణా ఉద్యమాన్ని నిర్మించటానికి చాలా కృషి చేశారు. ఆ రోజులలో ప్రజానాట్య మండలి ద్వారా గూడా కమ్యూనిస్టు భావాలు ప్రచారం చేశారు. అట్టి వాటిలో నాజర్ బుర్రకథ ప్రసిద్ధమయింది. ఇవన్నీ తెలంగాణాలో కమ్యూనిస్టు ఉద్యమం త్వరితగతిన వ్యాప్తి చెందడానికి దోహదం చేశాయి. తెలంగాణా కమ్యూనిస్టు పార్టీని నిర్మించిన నాయకులలో ప్రముఖులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మక్దుం మొయినుద్దీన్, రాజాబహుద్దూర్ గౌడ్ పి.హనుమయ్య, వి.ఆళ్వారుస్వామి, హేమాద్రి డి.హెచ్. దేశాయి దొడ్డా నరసయ్య ముఖ్యులు. ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీకంటే తెలంగాణా కమ్యూనిస్టు పార్టీ అద్భుతాలు చేసి ప్రపంచ ప్రఖ్యాతి గాంచినది. తెలంగాణాలోని సమస్యలయిన నిజాం నిరంకుశ పాలనను, భూస్వాముల దౌర్జన్యాలను వెట్టిచాకిరిని వీరోచితంగా ఎదుర్కొని, విముక్తి పోరాటాన్ని సాగించింది.

**16.7.4 ఆంధ్రా కమ్యూనిస్టు పార్టీతో అనుబంధం :** 1994 నాటికి తెలంగాణా కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రాలోని కమ్యూనిస్టు పార్టీతో గట్టి అనుబంధాన్ని పెంచుకొంది. ఆంధ్ర కమ్యూనిస్టు నాయకుల సహకారంతో 1946 లో సాయుధ పోరాటం నిర్వహించింది. 1946 జూలై 4 వ తేదీన ప్రారంభమైన తెలంగాణా సాయుధ పోరాటం దున్నేవానిదే భూమి అను నినాదంతో తెలంగాణాలో ఒకవైపు భూస్వాములతో, మరియొక వైపు నిజాం పోలీసులతో మరోవైపు రజాకార్లతో సాహసంగా పోరాటం జరిపింది. నిజాం ప్రభుత్వాన్ని ఎదిరించి ప్రజలను కాపాడటానికి గ్రామరక్షణ కమిటీలను ఏర్పరచి, రజాకార్ల దౌర్జన్యాల నుండి తెలంగాణా ప్రజలను కాపాడింది. నల్లగొండ, వరంగల్లు, కరీంనగర్, మెదక్ జిల్లాలకు చెందిన 16000 చదరపు మైళ్ళ విస్తీర్ణంగల 4000 గ్రామాలను ఆక్రమించి 12 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచింది. అందువలన తెలంగాణా ప్రజలలో కమ్యూనిస్టు పార్టీ మంచి పట్టును సంపాదించింది.

## 16.8 విప్లవ దశ - 1947-1964 :

ఇట్టి పరిస్థితులలో 1947 ఆగస్టు 15 వ తేదీన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. స్వాతంత్ర్యానంతరం ఆంధ్రాలోని కమ్యూనిస్టులను జైళ్ళనుండి విడుదల చేశారు. అంతట వారు తమ కార్యక్రమాన్ని నిర్ణయించుకోవటానికి 1948 లో కలకత్తాలో సమావేశమయ్యారు. అందు ఆంధ్ర నాయకుడైన చండ్ర రాజేశ్వరరావు, ఆంధ్రా థీసిస్ అనే పేరుతో తన విధానాన్ని వివరించాడు. ఆ థీసిస్ ప్రకారం మావోసేదుంగ్ పద్ధతి అనుసరించాలని, భారత దేశం కూడా వ్యవసాయక గ్రామీణ దేశం కావున గ్రామాలలో వ్యవసాయక విప్లవం ప్రారంభించి, గ్రామాలపై ఆధిపత్యం సంపాదించి, తరువాత విప్లవాన్ని పట్టణాలకు వ్యాపింప చేయవలెనని తద్వారా దేశ వ్యాప్తంగా మావోసేదుంగ్ ప్రవచించిన నూతన ప్రజాస్వామ్య వ్యవస్థ ఏర్పడుతుందని వివరించాడు. కాని ఆనాటి అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి రణదివె, రాజేశ్వరరావు ఆంధ్రా థీసిస్‌ను తిరస్కరించి తెలంగాణాలో అప్పటికే కొనసాగుచున్న సాయుధ పోరాటాన్ని దేశవ్యాప్తంగా కొనసాగించి అధికారం హస్తగతం చేసుకొనవలెనని తీర్మానించారు. దానితో ఆంధ్ర, తెలంగాణా రెండు ప్రాంతాలలో కమ్యూనిస్టులు సాయుధ పోరాటం ప్రారంభించారు.

**16.8.1 తెలంగాణాలో :** 1948 సెప్టెంబరు 17 వ తేదీన పోలీసు చర్య వలన నిజాం భారతదేశానికి లొంగిపోయాడు. తెలంగాణాలో కమ్యూనిస్టులు ప్రభుత్వాధికారాన్ని గూడా లెక్క చేయకుండా సాయుధ పోరాటాన్ని సాగించారు. పటేల్ వారిని అణచడానికి భారత సైన్యాన్ని ఉపయోగించారు. కమ్యూనిస్టులు గ్రామాలు వదిలి అరణ్యాలలో తలదాచుకున్నారు. తెలంగాణాలో కమ్యూనిస్టు పార్టీని ప్రభుత్వం నిషేధించింది.

**16.8.2 ఆంధ్రాలో:** ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టులు గ్రామాలపై దాడులు చేసి కొందరు భూస్వాములను హత్యలు చేసి, దోపిడీలు చేసి హింసాత్మక చర్యలకు దిగారు. అంతట మద్రాసు ప్రభుత్వం 1949 సెప్టెంబరు 26 వ తేదీన కమ్యూనిస్టు పార్టీని, దాని అనుబంధ సంస్థలుగా పనిచేయుచున్న కార్మిక సంఘాలను నిషేధించింది. అయినప్పటికీ కమ్యూనిస్టులు రహస్యంగా తమ కార్యకలాపాలను కొనసాగించారు. కృష్ణాజిల్లాలోని "చిన ఓగిరాల", వెమలి, వెలమర్రు గ్రామాలను దోచుకున్నారు. ప్రజలు ఎవరికి వారే తమ గ్రామాలు

కాపాడుకోడానికి సంఘాలుగా ఏర్పడి కమ్యూనిస్టులను ఎదిరించారు. మరియొక వైపున ప్రభుత్వం కమ్యూనిస్టుల కొరకు గాలింపు చర్యలు మొదలుపెట్టి కొంతమందిని పట్టుకొని కాల్చి చంపింది. కమ్యూనిస్టులు సాయుధ పోరాటం ద్వారా ప్రజా విరోధులు అవటం తప్ప తాము సాధించేది ఏమిలేదని గ్రహించి, 1951 అక్టోబరు 21 వ తేదీన తమ సాయుధ పోరాటం విరమించారు. అందువలన మద్రాసు రాష్ట్రంలో కమ్యూనిస్టులపై నిషేదం రద్దు అయింది. "రణదీవె" విధానం విఫలం అయింది. 1951 లో చంద్ర రాజేశ్వరరావు భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రధాన కార్యదర్శి అయ్యారు. ఆయన రాజ్యాంగ పద్ధతి ద్వారా అధికారం సాధించాలని తీర్మానించారు.

**16.8.3 ఎన్నికలలో పాల్గొనుట :** ఈ తీర్మానం ప్రకారం 1952 లో జరిగిన ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ పోటీ చేసింది. ఆ ఎన్నికలలో ఆంధ్ర ప్రాంతంలో గల 140 స్థానాలకు పోటీ చేసి 41 స్థానాలు సంపాదించింది. వారు బలపరచిన 8 మంది అభ్యర్థులు గెలిచారు. మొత్తం 21% సీట్లు వారికి లభించాయి. 1953 లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. ప్రకాశంకి కమ్యూనిస్టులు మద్దతు నిచ్చారు. అందువలన ఆయన ఆంధ్రరాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయ్యారు.

తెలంగాణాలో మాత్రం పార్టీపై నిషేదం రద్దు కాలేదు. అందువలన కమ్యూనిస్టులు పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంట్ అనే పేరుతో ఎన్నికలలో పాల్గొన్నారు. ఎన్నికలు జరిగిన 105 స్థానాలలో వారు 42 స్థానాలు సాధించారు.

అదే సంవత్సరంలో కేంద్ర శాసనసభకు జరిగిన ఎన్నికలలో రావి నారాయణరెడ్డికి దేశంలో ఎవరికీ, ఆఖరికి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు గూడా రానంత మెజారిటీ వచ్చింది. జవహర్‌లాల్ నెహ్రు గారికి 2 లక్షల మెజారిటీ రాగా, నారయణరెడ్డికి 3 లక్షల పై చిలుకు మెజారిటీ వచ్చింది. ఆయన పార్లమెంటు సభ్యులు అయ్యారు. తెలంగాణాలో ప్రముఖ నాయకులైన మాడపాటి హనుమంతరావు, జమలాపురం కేశవరావు, సురవరం ప్రతాపరెడ్డి మొదలగు వారంతా కమ్యూనిస్టుల చేతులలో ఘోర పరాజయం పొందారు. అయినప్పటికీ 93 సీట్లు సాధించి కాంగ్రెసు ప్రభుత్వాన్ని నెలకొల్పింది. బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రి అయ్యారు.

ఆంధ్ర రాష్ట్రంలో తిరిగి ఎన్నికలు జరిగితే కాంగ్రెసు పార్టీని ఓడించవచ్చని ప్రకాశం మంత్రి వర్గంపై కమ్యూనిస్టులు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రభుత్వాన్ని పడగొట్టారు. అందువలన 1955 లో తిరిగి ఎన్నికలు జరిగాయి. కాని కమ్యూనిస్టులు ఆశించినట్టు జరగలేదు. ఎన్నికలలో ప్రకాశం, రంగా, కాంగ్రెస్‌లో కలిసిపోయారు. కమ్యూనిస్టులు 196 స్థానాలకు పోటీచేసి చిత్తుగా ఓడిపోయారు. 15 సీట్లు మాత్రమే గెలిచారు.

**16.8.4 ఐదవ పార్టీ మహాసభ, తణుకు - 1953 జూన్ :** పార్టీమీద నిషేదం తొలగించిన తరువాత 1953 జూన్ 3-14 తేదీలలో కమ్యూనిస్టు పార్టీ తణుకులో ఐదవపార్టీ మహాసభ జరుపుకున్నది. ఆ సభలో తెలంగాణా కమ్యూనిస్టు యోధులకు సన్మానం చేశారు. 1948-1951 సం॥లలో పార్టీ చేపట్టిన సాయుధ పోరాటం గురించి ఆత్మవిమర్శ చేసుకున్నారు. 1956 ఫిబ్రవరి 17-23 తేదీలలో గుంటూరు జిల్లాలో రేవేంద్రపాడులో ఆరవ కమ్యూనిస్టు పార్టీ మహాసభ జరిగింది.

**16.8.5 తెలంగాణా కమ్యూనిస్టు ప్రథమ మహాసభ 1954 ఆగస్టు 1-9 :** తెలంగాణా కమ్యూనిస్టు పార్టీ పుట్టిన తరువాత ఒక్కసభ కూడా జరుపుకోలేకపోయినా ఆంధ్ర మహాసభలలో పాల్గొంటూ పార్టీని విస్తరించారు. ప్రత్యేకంగా కమ్యూనిస్టు పార్టీ సభ అంటూ జరుగలేదు. తెలంగాణాలో పార్టీపై నిషేదం ఎత్తివేసిన తరువాత 1954 ఆగస్టు 1-9 తేదీలలో హైదరాబాదులో మొట్టమొదటి మహాసభ జరుపుకున్నారు. ఆంధ్ర కమ్యూనిస్టులు తణుకు సభలో ఆత్మ విమర్శన చేసుకున్నట్లే ఈ మహాసభలో తెలంగాణావారు కూడా తాము చేపట్టిన తెలంగాణా సాయుధ పోరాటాన్ని గురించి ఆత్మ విమర్శన చేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత తెలంగాణా, ఆంధ్రా కమ్యూనిస్టు శాఖలు విలీనమయి, రాష్ట్రానికంతా ఒకే ఒక కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. సోవియట్ రష్యా భారతదేశంలోని నెహ్రూ ప్రభుత్వంతో స్నేహపూర్వకముగా ఉండడంతో కమ్యూనిస్టుపార్టీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగానే ఉండవలసి వచ్చింది. కృశ్చేవ్ 1956 లో చేసిన భారత పర్యటన ఈ సంబంధాలను మరింత పటిష్టపరచింది. పాల్ఘాట్‌లో 1956 లో జరిగిన సి.పి.ఐ. సమావేశం నెహ్రూ ప్రభుత్వం పట్ల స్నేహపూర్వక వైఖరిని ప్రకటించింది.

కాని ఈ వైఖరి అందరికి అంగీకారం కాలేదు. ఆంధ్రా నాయకులగు సుందరయ్య, బసవపున్నయ్య మొదలగువారు కాంగ్రెస్‌తో స్నేహవైఖరిని వ్యతిరేకించారు. కమ్యూనిస్టు పార్టీలో విభేదాలు స్పష్టమయ్యాయి. చైనా కమ్యూనిస్టు రాజ్యంగా ఏర్పడడంతో కొందరికి రష్యాస్థానంలో, చైనా ఆదర్శప్రాయమయింది. విజయవాడలో 1961 లో జరిగిన సి.పి.ఐ. మహాసభలో ఈ విభేదాలు స్పష్టమయ్యాయి. చివరకు 1964 లో కమ్యూనిస్టు పార్టీ సి.పి.ఐ అనీ సి.పి.ఐ.ఎమ్.గా విడిపోయింది. ఆంధ్రాలో కూడా ఈ విభజన ప్రభావాన్ని చూపింది. రాజేశ్వరరావు, రావి నారాయణరెడ్డి సి.పి.ఐ లోనే కొనసాగగా, ఆంధ్రా నేతలగు సుందరయ్య, బసవపున్నయ్యలు సి.పి.ఐ.ఎమ్.లో చేరారు.

తిరిగి 1969 లో కొత్త శాఖ సి.పి.ఐ. (ఎమ్.ఎల్) ఆవిర్భవించింది. దీనిలోని ప్రముఖ సభ్యుడు తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, కొల్లా వెంకయ్య ఇతర ప్రముఖులు.

## 16.9 సమీక్ష :

ఈ విధంగా ఆంధ్రాలో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ యువతనాకర్షించి, చారిత్రాత్మక పాత్రని పోషించింది. ఆంధ్రా ప్రాంతంలో రైతులలో చైతన్యాన్ని తీసికొని వచ్చి, జమీందారీ వ్యతిరేక దిశలో నడపగలిగింది. తెలంగాణాలో నిజాం నిరంకుశ పాలనను, భూస్వాముల కిరాతక చర్యలను ఎదిరించి, స్థానిక ప్రజలను విముక్తి పోరాటంలో నడపగలిగింది. విశాలాంధ్ర నినాదంతో ఆంధ్రప్రదేశ్ ఏర్పడడానికి కృషి చేసింది.

## 16.10 వ్యాసరూప ప్రశ్నలు :

1. ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావాన్ని తెలియజేయండి.
2. కమ్యూనిస్టు పార్టీలో జరిగిన వివిధ దశలను వివరించండి.
3. తెలంగాణాలో కమ్యూనిస్టు పార్టీ ఏ విధంగా ఏర్పడిందో తెలియజేస్తూ, అక్కడ సాధించిన విజయాలను పేర్కొనండి.

## 16.11 ఉపయుక్త గ్రంథాలు :


1. P.R. Rao : History of Modern Andhra Pradesh
2. అళ్వారు స్వామి (సం.) : తెలంగాణా
3. రావి నారాయణరెడ్డి : వీర తెలంగాణా
4. పి. సుందరయ్య : విశాలాంధ్రలో ప్రజారాజ్యం
5. దేవులపల్లి రామానుజరావు : విశాలాంధ్ర వచ్చింది
6. B. Kesava Narayana : Political and Social Factors in Andhra
7. కంభంపాటి సత్యనారాయణ : ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర - Vol. I
8. ఎ.వి. రమణయ్య : భారత జాతీయ విముక్తి పోరాటంలో వామపక్షాల పాత్ర

పాఠం - 17

# 1956 అనంతరం ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, సాంస్కృతిక పురోభివృద్ధి

## 17.0 లక్ష్యం :

స్వంత రాష్ట్రంలో కలసి మెలసి ఉండాలనే ఆశయ సాధనం కోసం ఆంధ్రులు పోరాడి చివరకు 1953 సంవత్సరములో ఆంధ్రరాష్ట్రమును సాధించుకున్నారు. ఆ తరువాత భాషా ప్రాతిపదికపై "రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ" కారణంగా 1956 నవంబరు ఒకటవ తేదీన ఆంధ్రప్రదేశ్ అవతరించి ఆంధ్రులందరినీ సమైక్య పరిచింది. 1956 సంవత్సరము నుండి నేటిదాక ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా, సాంస్కృతికంగా సాధించిన అభివృద్ధిని గురించి వివరించడమే ఈ పాఠం యొక్క లక్ష్యం.

## విషయసూచిక :


17.1 పరిచయము

17.2 ఆధునిక కాలంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన ప్రగతి

- 17.2.1 వ్యవసాయ రంగం
- 17.2.2 పారిశ్రామిక రంగం
- 17.2.3 ఇతర అంశాలు

17.3 ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికాభివృద్ధి

- 17.3.1 విద్య, భాషా సారస్వతాలు
- 17.3.2 కళలు - నాట్యం, సంగీతం, శిల్ప, చిత్రలేఖనాలు
- 17.3.3 ఇతర అంశాలు

17.4 సారాంశము

17.5 నమూనా ప్రశ్నలు

17.6 చదువదగిన గ్రంథాలు


## 17.1 పరిచయము :

ఆంధ్రప్రదేశ్ తూర్పున బంగాళాఖాతం, ఉత్తరాన ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్‌లు, దక్షిణాన తమిళనాడు, పశ్చిమాన కర్ణాటక, మహారాష్ట్రాలు సరిహద్దులుగా కలిగి ఉన్న రాష్ట్రం. దాదాపు 2,75,000 చ.కి.మీ. వైశాల్యము కలిగి ఉండి, 7 1/2 కోట్లకు పైగా జనాభాను కలిగి ఉన్నది. భారతదేశంలో ఒక రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌ను "సంక్షిప్త భారతదేశం" (Mini India) అని పిలవవచ్చు.

ప్రాచీన కాలం నుండి విభిన్న రాజవంశాల ఆధ్వర్యంలో కొనసాగిన ఆంధ్రదేశం ఆధునిక కాలంలో రాష్ట్రావతరణ అనంతరం మంచి అభ్యుదయాన్ని సాధించింది. 1956 అనంతరం ప్రభుత్వాలు ప్రణాళికా బద్ధంగా వనరులను సమీకరించి వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలోనేగాక సాంకేతిక, వైజ్ఞానిక, విద్యా రంగాలలో కూడా విశేషమైన అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం వలన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సాంస్కృతిక రంగాలలో ప్రగతి సాధించింది.

## 17.2 ఆధునిక కాలంలో ఆంధ్రదేశము సాధించిన ఆర్థిక ప్రగతి :

**17.2.1** వ్యవసాయ రంగం : ఆంధ్రప్రదేశ్ ఆర్థిక ప్రగతికి దోహదము చేసే అనేక సహజ సంపదలకు పుట్టినిల్లు. మన రాష్ట్రంలో ముఖ్యముగా వ్యవసాయమునకు ప్రాధాన్యం ఇవ్వబడింది. కాని మనరాష్ట్రమంతటా ఒకేరకమైన భూమి లేదు. 1) మాగాణి భూములు, 2) తీరపు ప్రాంతాలలో ఇసుకతో కూడిన రేగడి భూములు 3) నల్ల రేగడి భూములు 4) ఎర్ర భూములు 5) దుబ్బు నేలలు 6) చౌడు భూములు మొదలైన రకరకాల భూములు మనకు కన్పిస్తాయి. దాదాపు రాష్ట్ర వైశాల్యములో 45% భూములలో రకరకాల పంటలు పండించబడుతున్నాయి. అవి ఆహారపు పంటలేకాక, పప్పు ధాన్యాలు, వాణిజ్యపు పంటలు కూడా. ఈ పంటలలో వరి, జొన్న, సజ్జ, రాగి వేరు శనగ, నువ్వులు, ప్రత్తి, పొగాకు, ఆముదాలు, మిరప, పసుపు మొదలైనవి ముఖ్యమైనవి. కంది, పెసర, మినుము,సెనగ మొదలైన పప్పుధాన్యాలు కూడా విస్తారంగా పండుతాయి.

వ్యవసాయాభివృద్ధికి నీటిపారుదల సౌకర్యాలు తప్పనిసరి. దక్షిణాది ధాన్యాగారముగా పేరు పొందిన ఆంధ్ర రాష్ట్రము నదుల రాష్ట్రమని పేరు పొందింది. కృష్ణా, గోదావరి, వంటి పెద్ద నదులతో పాటు పెన్నా, తుంగభద్ర, వంశధార, నాగావళి, వంటి చిన్న నదులూ ఆంధ్ర దేశమును సస్యశ్యామలము చేస్తున్నాయి. కానీ తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలలో నీటి వనరులు తక్కువ. వ్యవసాయమంతా వర్షాలపై ఆధారపడి ఉంది. సకాలములో వర్షాలు కురవనందున వ్యవసాయరంగంలో తగినంత ప్రగతి లేకుండా అస్థిరత నెలకొన్నది. కోస్తా ప్రాంతాలలో నీటి వనరులున్నప్పటికి అతివృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల, నీటి వినియోగం సక్రమంగా లేకపోవటం వల్ల, రాష్ట్రాల మధ్య నదీ జలాల వినియోగానికి సంబంధించిన సంఘర్షణలు వల్ల, ప్రాజెక్టుల నిర్మాణాలకు అవరోధము, ఆర్థిక వనరులు తగినంత లేనందున ఇటీవల వ్యవసాయ రంగంలో ప్రగతి కొంత కుంటు పడింది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచి వ్యవసాయ రంగాభివృద్ధి కొరకు వచ్చిన ప్రభుత్వాలన్ని నిర్విరామంగా కృషి చేసి అనేక పథకాలు, అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులు, రైతులు సంక్షేమ చర్యలు, వ్యవసాయ పరిజ్ఞానము కలిగించే కార్యక్రమాలు ఎన్నో అమలుచేస్తున్నాయి. పంచవర్ష ప్రణాళికలలో వ్యవసాయానికి వ్యవసాయ ఉత్పత్తులను పెంచడానికి ఎక్కువ సొమ్ము కేటాయించబడుతోంది. అలాగే బడుగు వర్గ రైతులను ఆదుకోవటానికి, వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించే నిమిత్తము సర్వదా పథకాలను చేపడ్తున్నది. ఈ పథకాలు రాష్ట్రములోని అన్ని జిల్లాలకు అనువర్తింపచేసి సన్నకారు రైతులకు వ్యవసాయ నిర్వహణకు ప్రోత్సాహము అందిస్తున్నది. ఆహార ధాన్యాలను హెచ్చుగా ఉత్పత్తి చేయటమే కాక,రైతులకు గిట్టుబాటు ధరలు లభించేందుకు సహకరిస్తోంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వంటి సంస్థలు ఏర్పడి మేలైన విత్తనాల సేకరణలో, రైతులకు అందించటంలో కృషి చేస్తున్నది.

వ్యవసాయరంగ అభివృద్ధిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నీటి వనరులపై, నీటి పారుదలకై ప్రాజెక్టుల నిర్మాణము పైన కూడా అత్యంత శ్రద్ధ వహించినది. ప్రణాళికలలో ప్రాజెక్టుల నిర్మాణానికై కోట్ల రూపాయలు కేటాయించింది. భారీ, మధ్య తరహా నీటి వనరుల ప్రాజెక్టులను నిర్మించి ఆంధ్రదేశ వ్యవసాయ ఉత్పత్తులను గణనీయంగా పెంచింది. ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించబడ్డ ప్రాజెక్టులలో ఈ క్రిందివి ముఖ్యమైనవి.

**1. నాగార్జునసాగర్ ప్రాజెక్టు :** ఆంధ్రదేశములోనే కాక ప్రపంచములోకెల్లా ఎత్తైన డామ్‌గా ప్రసిద్ధి పొందిన బహుళార్థ సాధకమైన ప్రాజెక్టు మన నాగార్జున సాగరము. 125 మీటర్ల ఎత్తున కృష్ణానదిపై నల్గొండ జిల్లా నందికొండ వద్ద ఈ ప్రాజెక్టు నిర్మించబడింది.

**2. తుంగభద్రా ప్రాజెక్టు :** కర్నూలు జిల్లాలో ఇది ఏర్పరచబడింది. 196 కి.మీ ప్రవహించి 60,000 హెక్టార్ల భూమి సాగుదలకు ఉపయోగపడుతోంది.

**3. పోచంపాడు ప్రాజెక్టు :** మన మొదటి ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రుచే ప్రారంభించబడిన ప్రాజెక్టు గోదావరి నదిపై నిర్మంచబడుతోంది. ఇందువలన తెలంగాణ ప్రాంతములోని జిల్లాలకు నీరు అందుతుంది.

**4. సోమశిల ప్రాజెక్టు :** ఆత్మకూరు (నెల్లూరు జిల్లా)లోని సోమశిల అనే చోట పెన్నానదిపై నిర్మించబడుతున్న ప్రాజెక్టు ఇది.

ఇలాగే నిజాంసాగర్, నిజామాబాద్ జిల్లా అచ్చంపేట దగ్గర మంజీరానదిపై నిర్మించబడింది. సింగూరువద్ద ప్రాజెక్టు మరొకటి నిర్మించి హైదరాబాదు నగరానికి మంచినీటి సప్లయ్ జరపాలని నిర్ణయించబడింది. వంశధారప్రాజెక్టు వల్ల శ్రీకాకుళం ప్రాంతానికి లాభం కలుగుతుంది. 15 కోట్ల వ్యయంతో నిర్మించబడే ఈ ప్రాజెక్టు 1.6 లక్షల హెక్టార్ల భూములకు నీరు అందిస్తుంది. ఇటీవల పులిచింతల వద్ద ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వము ప్రారంభించింది. ఇవే కాక మన రాష్ట్ర ప్రభుత్వము గ్రామీణ, వెనుకబడ్డ ప్రాంతాలకు లాభకారిగా ఉండేందుకై చిన్న, మధ్య తరహా నీటిపారుదల పథకాలకు ప్రాధాన్యమిచ్చి ప్రణాళికలలో వాటికై కోట్ల రూపాయలు వినియోగించాలని నిర్ణయించింది. 1978-83 కాలానికి 95 కోట్లు చిన్న తరహా నీటి పారుదల పథకాలకు వినియోగించడం జరిగింది. ఇందువలన 51,000 హెక్టార్ల భూములకు నీటి పారుదల సౌకర్యాలు లభిస్తాయని అంచనా వేయబడింది. (వివరాలు పాతికేళ్ళ ఆంధ్రప్రదేశ్ గ్రంధమునుండి గ్రహింపబడినవి)

మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులలో కొన్ని ముఖ్యమైనవి. కె.సి. కెనాల్ (కడప, కర్నూలు జిల్లాలు), కడెం ప్రాజెక్టు (ఆదిలాబాద్, లక్సెట్టిపేట, ఎగువ పెన్నా ప్రాజెక్టు (అనంతపూర్), నారాయణపురం ఆనకట్ట (శ్రీకాకుళం / పాలకొండ) వేగవతి ఆనకట్ట (శ్రీకాకుళం / సాలూరు), కోయిలసాగర్ ప్రాజెక్టు (మహబూబ్‌నగర్), తాడిపూడి రిజర్వాయర్ (విశాఖ) రామమడుగు ప్రాజెక్టు (నిజమాబాద్), ఈ వివరములు "పాతికేళ్ళ ఆంధ్రప్రదేశ్ గ్రంధము నుండి గ్రహించబడినవి). విత్తనాభివృద్ధి సంస్థ మాదిరిగానే ఆంధ్రప్రభుత్వము నీటి పారుదల సౌకర్యాల పరిశీలనకై 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ (A.P. Irregation Development Corporation) ను 1974 సంవత్సరంలో స్థాపించింది. రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన చోట గొట్టపు బావులను ఏర్పరచటం, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను అమలు చేయడం దీని ప్రధాన బాధ్యతలు. బాధ్యతా నిర్వహణలో ఈ సంస్థ చక్కని చొరవతో పలు గొట్టపు బావులను ఏర్పరచింది. అలాగే చిన్న చిన్న ఇరిగేషన్ పథకాలను అమలు చేయటంలో విజయాన్ని సాధిస్తున్నది.

మన రాష్ట్ర ప్రభుత్వము ఒక వైపు వ్యవసాయ రంగంలో అధికోత్పత్తికి, ఆర్థిక ప్రగతికి అవసరమైన సౌకర్యాలు వ్యవసాయదారులకు అందించటమే కాక మరొక వైపు మేలైన విత్తనాలు ఉత్పత్తి చేయటంలో, భూసారము, సేంద్రియ ఎరువులు, ఆధునాతన పద్ధతులలో వ్యవసాయ నిర్వహణ, వ్యవసాయ విద్యకు ఎక్కువ ప్రాధాన్యమిస్తూ అనేక సంస్థలను ఏర్పరచింది. అంతేకాక కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన జాతీయ సంస్థలతో చక్కని సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకుంది. 1964 వ సంవత్సరం మే 4వ తేదిన హైదరాబాదులోని రాజేంద్రనగర్‌లో 'వ్యవసాయ విశ్వవిద్యాలయం' స్థాపించడమైనది. వ్యవసాయదారులకు అవసరమైన సలహాలనిచ్చే సమర్థులైన నిపుణులను అందించడం దీని ఆశయము. జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ 1965 నవంబర్ 1వ తేది నుండి హైద్రాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఏర్పరచబడింది. ఇది కేంద్ర ప్రభుత్వ సంస్థ. గ్రామీణాభివృద్ధికి ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలోని అంశాలను అధ్యయనం చేయటం, పరిశోధనలు, శిక్షణ, సమావేశాలను నిర్వహిస్తూండటం దీని బాధ్యత. అలాగే జాతీయ వ్యవసాయ పరిశోధనా నిర్వహణ సంస్థ రాజేంద్రనగర్ కేంద్రంగా పని చేస్తున్నది. వ్యవసాయోత్పత్తుల పెంపుదలకు శాస్త్ర విజ్ఞానాన్ని వినియోగించటం దీని లక్ష్యం. దాపు రాష్ట్రములోని ప్రతిజిల్లాలో భూసార పరీక్షా కేంద్రాలను ప్రభుత్వము ఏర్పరచింది. తైల సాంకేతిక పరిశోధనా సంస్థ, నూనె విత్తనాల పరిశోధన డైరెక్టరేట్, మెట్ట సేద్యపు పరిశోధనా సంస్థ, అఖిల భారత బియ్యం మెరుగుదల సమన్వయ ప్రాజెక్టు, కేంద్ర ఆహార సాంకేతిక పరిశోధనా సంస్థ, వలంతారీ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్, ఇక్రిశాట్ (అంతర్జాతీయ పంటల పరిశోధనా సంస్థ మొదలైన ఎన్నో సంస్థలు హైదరాబాదులో నెలకొల్పబడి రాష్ట్ర వ్యవసాయ రంగానికి ఇతోధికమైన సేవ చేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వము ఇలాగే పశు సంపదకు పాడి పరిశ్రమకు ప్రాధాన్యమిస్తూ పశుపోషణ, పశు గణాభివృద్ధికి ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తున్నది. కీలక గ్రామపథకం, సాంద్ర పశుగణాభివృద్ధి పథకం, వీర్య సేకరణ కేంద్రాలు, పశుక్షేత్రాలు, మిశ్రమ దాణా కర్మాగారాల ఏర్పాటుకు నిరంతరం కృషి చేస్తున్నది. ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థను 1974 ఫిబ్రవరి 7వ తారీఖున 5 కోట్ల మూలధనంతో ఏర్పరచింది. పశువులతో పాటు, కోళ్ళు, గొర్రెలు, చేపలు, పందుల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నది.

అధునాతన శాస్త్రీయ పద్ధతుల ద్వారా కోళ్ల పెంపకానికి ప్రాధాన్యమిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ మీట్, పౌల్ట్రీ అభివృద్ధి సంస్థ (A.P. Meat and Poultry Development Corporation) ను 1977 సంవత్సరములో స్థాపించి కోళ్ల పరిశ్రమను ప్రోత్సహిస్తూ ఆర్థిక ప్రగతికి కృషి చేస్తున్నది. ఆంధ్రదేశము మత్స్యసంపదకు పేరెన్నిక గలది. 982 చ.కి.మీ. సుదీర్ఘమైన సముద్ర తీరము మనకున్నది. అంతేకాక మన రాష్ట్రములోని నదులు, ఉపనదులు, చెఱువులు మొదలైన మంచినీటి వసతులున్న చోటుల్లో చేపల పెంపకానికి అవకాశం ఉంది. చేపల అభివృద్ధికి ప్రభుత్వం చేపల విత్తనాలను, చేప పిల్లల పెంపకానికి, శిక్షణా కేంద్రాలను నెలకొల్పటానికి, చేపల వ్యాపారాన్ని ప్రోత్సహించడానికై ఆంధ్రప్రదేశ్ మత్స్య పారిశ్రామిక సంస్థ ఏర్పరచింది. రొయ్యల పెంపకము వ్యాపారము, ఎగుమతులు ఇటీవల కాలములో ప్రాముఖ్యము వహించిన విషయము మన అందరికి తెలిసినదే.

**17.2.2** **పారిశ్రామిక రంగం :** మరొక ఆర్థిక ప్రగతికి దోహదం చేసే అంశం పరిశ్రమలు. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయము తరువాత ప్రాముఖ్యము ఇవ్వబడ్డ రంగం పరిశ్రమలే. ఖనిజ సంపద మనకు చాలా ఉన్నది. అవి.

1. **బొగ్గు :** బొగ్గు నిక్షేపాలకు మన రాష్ట్రము అగ్రస్థానము వహించింది. ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్, ఉభయ గోదావరులలో బొగ్గు నిక్షేపాలున్నాయి. సింగరేణి కాలరీస్ వారు ఈ బొగ్గును వెలికి తీసే బాధ్యతను వహించారు.

2. **సున్నపురాయి :** 1340 కోట్ల టన్నుల సున్నపురాయి మన రాష్ట్రములో లభ్యమవుతున్నది. కర్నూలు, కడప, విశాఖ, వరంగల్ జిల్లాలో ఇది లభ్యమవుతుంది.

3. **ఆస్‌బెస్టాస్ :** మన రాష్ట్రములో ఆస్‌బెస్టాస్ నిక్షేపాలు ఉన్నాయి. 3 లక్షల టన్నులు ఉన్నవి. అవి కడప, అనంతపూర్, మహబూబ్‌నగర్ మొదలైన చోట్ల లభ్యమవుతున్నాయి.

4. **బ్యారైట్లు :** అనంతపూర్, కర్నూలు, ఖమ్మం మొదలైన జిల్లాలలో ఈ ఖనిజము లభ్యమయి విదేశీ మారక ద్రవ్యాన్ని రాష్ట్రానికి సంపాదించిపెడ్తోంది.

5. **మైకా :** మరొక ముఖ్య ఖనిజము మైకా. గూడూరు, తిరువూరు, మధిర మొదలైన చోట్ల ఈ మైకా లభ్యమవుతున్నది.

ఇవికాక క్వార్జ్, రాగి, సీసం, బాక్సైట్, ఇనుము, అపటైట్, జిప్సమ్, బంగారం మొదలైన ఎన్నో ఖనిజాలు మనరాష్ట్రంలో పుష్కలంగా లభ్యమవుతున్నాయి. భూగర్భ పరిశోధన శాఖ ఆధ్వర్యంలో ఖనిజాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టడం, వెలికితీసే కార్యక్రమము, వినియోగము, ఎగుమతి, ఆదాయము మొదలైన అన్ని అంశములు నిర్వహించబడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వము 'ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి కార్పొరేషన్' (A.P. Mineral Development Corporation) స్థాపించి కడపజిల్లాలో ఆస్‌బెస్టాస్ మంగంపేటలో బెరైటీస్ ప్రాజెక్టును, ద్వారకా తిరుమల వద్ద బాల్‌క్లే ప్రాజెక్టను, మైలారంలో రాగి ప్రాజెక్టును కొనసాగించింది. ఖనిజాల వల్ల రాష్ట్రానికి కోట్లలో విదేశీ మారక ద్రవ్యం లభ్యమవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వము ప్రణాళికలలో పారిశ్రామికాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యమిస్తోంది. అధునాతన సాంకేతిక విజ్ఞానముతో, ఖనిజములతో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తోంది. విదేశాలలో నివసించే ఆంధ్రులను కూడా రాష్ట్రములో పెట్టుబడులు పెట్టాలని, పరిశ్రమలు స్థాపించమని ప్రోత్సహిస్తున్నది. 1956 సంవత్సరము నుండి పరిశ్రమల అభివృద్ధిని అంచనా వేస్తే 48 కోట్ల పెట్టుబడితో ప్రారంభమైన భారీ పరిశ్రమలు నేడు 3061 కోట్ల పెట్టుబడికి చేరుకున్నాయి. కేంద్ర ప్రభుత్వము కూడా ఇతోధికంగా పలు రాష్ట్రాలలో ప్రభుత్వరంగ సంస్థలను స్థాపించి రాష్ట్రాల ఆర్థిక ప్రగతికి పారిశ్రామికాభివృద్ధి తోడ్పడుతున్నది.

ఆంధ్ర రాష్ట్రములో కూడా కేంద్ర రంగ పరిశ్రమలు స్థాపించబడ్డాయి. ఇవి దాదాపు 22 ఉన్నాయి. వీటిల్లో కొన్ని హిందుస్తాన్ మెషీన్ టూల్స్ (1964), ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (1967), భారత డైనమిక్స్ లిమిటెడ్ (1970), భారత హెవీ ప్లేట్స్ అండ్ వెసెల్స్ లిమిటెడ్ (1966), ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మొదలైనవి ఇందులో ఉన్నాయి. కాని మిగతా రాష్ట్రాలతో పోల్చి చూసుకుంటే మన రాష్ట్రములో కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు తక్కువే.

మన రాష్ట్ర ప్రభుత్వము పారిశ్రామిక రంగంలో చూపిన చొరవ వల్ల మరికొంత పారిశ్రామికంగా రాష్ట్రము ముందంజ వేసిందని చెప్పవచ్చు. హైదరాబాద్ ఆల్విన్ మెటల్ వర్క్స్ (1942), రిపబ్లిక్ ఫోర్జ్ లిమిటెడ్, హైదరాబాద్ (1957), నిజాం షుగర్ ఫ్యాక్టరీ, షక్కర్ నగర్ (1958) మొదలైనవి ఇందుకు ఉదాహరణలు, ఇవికాక పబ్లిక్, ప్రయివేటు రంగాలలో నిర్వహించబడుతున్న పరిశ్రమలు కొన్ని ఉన్నాయి. వీటిల్లో ప్రధానమైనవి.

**1) పంచదార పరిశ్రమ :** మన రాష్ట్రములో ఎక్కువ ప్రాధాన్యమైనది. ప్రస్తుతం ఉన్న 27 పంచదార ఫ్యాక్టరీలలో అయిదింటిని ప్రభుత్వము నిర్వహిస్తోంది. 9ని ప్రయివేటు యాజమాన్యము నిర్వహిస్తోంది. సహకార రంగంలో 13 ఉన్నాయి. ఖండసారి చక్కెరను కూడా ఉత్పత్తి చేయటంలో రాష్ట్రము ప్రముఖ స్థానం వహించింది.

**2) వస్త్ర పరిశ్రమ :** ఆంధ్రదేశ వస్త్రాలకు ప్రాచీన కాలం నుండి విదేశాలలో మంచి పేరు ఉండేది. విదేశీ మారక ద్రవ్యము కూడా లభించేది. ఇప్పుడు కూడా రాష్ట్రములోని అనేక చోట్ల వస్త్ర పరిశ్రమ కేంద్రాలు ఉన్నాయి. హిందూపూర్, సికింద్రాబాద్, తణుకు, ఎమ్మిగనూర్, ఆదోని, పెదకాకాని మొదలైనవి ఇందులో కొన్ని.

3) జనపనార పరిశ్రమ విశాఖపట్నం, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాల్లో కొనసాగుతున్నది.

**4) బియ్యం మిల్లులు :** ఆంధ్రదేశములోని ప్రతి ప్రాంతములో బియ్యం మిల్లులు ఏర్పడి ఉత్పత్తిని పెంచుతున్నాయి.

**5) కాగితం పరిశ్రమ :** ఆంధ్రలోని సిర్‌పూర్ పేపర్ మిల్లులు, రాయలసీమ పేపరు మిల్లు, రాజమండ్రి పేపర్ మిల్లుల ద్వారా కాగితం ఉత్పత్తిని గణనీయంగా పెంచినాయి.

6) పొగాకు పరిశ్రమకు కూడా మన రాష్ట్రములో పేరెన్నికగన్నది.

భారీ పరిశ్రమల అనంతరము ఆర్థిక ప్రగతికి దోహదము చేసేవి లఘు పరిశ్రమలు. ఈ పరిశ్రమల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వమే కాక వాణిజ్య బ్యాంకులు కూడా అవసరమైన సహకారాన్ని అందిస్తున్నాయి. దాదాపు 22,000కు పైగా సంస్థలు నేడు పని చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మొదలైన సంస్థలు కొత్తగా పరిశ్రమలు స్థాపించేవారికి అవసరమైన సదుపాయాన్ని, సమాచారాన్ని అందిస్తున్నాయి. ప్రభుత్వము జిల్లాల ప్రధాన నగరాలలో పారిశ్రామిక క్షేత్రాలు ఏర్పాటు చేయాటానికి ప్రోత్సహిస్తున్నది.

**17.2.3 ఇతర అంశాలు :** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో వర్తక, వాణిజ్యములు ప్రముఖ పాత్ర వహిస్తాయి. ఇతర రాష్ట్రాలకు లేదా ఇతర దేశాలకు ఎగుమతుల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించవచ్చు. విదేశాలకు మన రాష్ట్రము నుండి పొగాకు, పసుపు, పంచదార, మిరప, జీడిపప్పు, చింత గింజలు, పశుగ్రాసం మొదలైనవి ఎగుమతి చేయబడుతున్నాయి. అభ్రకము, గ్రానైట్, కాగితం, పెయింట్లు మొదలైన ఖనిజాలు, రసాయనాలు, ఇంజనీరింగ్ పరికరాలు, సముద్రపు గవ్వలు, తోళ్ళు, హస్త కళా రూపాలు మొదలైన వస్తువులెన్నో ఎగుమతి చేయబడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ట్రేడింగ్ కార్పరేషన్ ఈ ఎగుమతుల వ్యాపారానికి అవసరమైన ఉత్పత్తులు, వ్యక్తులు, సంస్థలకు వ్యాపార నిర్వహణకు అవసరమైన ప్రోత్సాహము అందిస్తూ విదేశీ మారక ద్రవ్యం సంపాదనకు తీవ్రంగా కృషి చేస్తున్నది. ప్రజలకు వారి వస్తువులు, ఆస్తి, వారి జీవితము భద్రంగా ఉండాలని కోరుకుంటారు, కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధ్వర్యంలో భీమా వ్యాపారం ప్రారంభించబడింది. ఇందువల్ల ఆర్థిక ప్రగతి సాధ్యమవుతున్నది. సాధారణ భీమా సంస్థ (General Insurance Corporation) ఏర్పడి దేశ వ్యాప్తంగా శాఖోప శాఖలై చక్కని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. మన రాష్ట్రంలో కూడా లైఫ్ ఇన్సూరెన్సు సంస్థ తన సేవలను అందిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వము కూడా ప్రభుత్వోద్యోగులకు ప్రభుత్వ భీమా పథకం నెలకొల్పి చక్కగా నిర్వహిస్తున్నది. నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ, న్యూ ఇండియా ఇన్సూరెన్సు కంపెనీ, ఓరియంటల్ ఇన్యూరెన్స్ కంపెనీ వంటి సంస్థలు కూడా ప్రజలకు సహకరిస్తున్నాయి. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీల ద్వారా ఒకవైపు, బ్యాంకుల వాణిజ్య నిర్వహణ ద్వారా మరొక వైపు రాష్ట్ర ప్రభుత్వము ఆర్థిక ప్రగతిని సాధించటానికి నిరంతరం కృషి చేస్తున్నది.

## 17.3 ఆంధ్రప్రదేశ్ సాంస్కృతికాభివృద్ధి

భారతీయ సంస్కృతిలాగే ఆంధ్రుల సంస్కృతి కూడా చాలా విశిష్టమయినది. ఆంధ్ర జాతి విభిన్న జాతుల మిశ్రమము. అంతేకాక భిన్నమైన ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, అలవాట్లు మనం ఆంధ్ర ప్రజలలో స్పష్టంగా చూడవచ్చు. ఆంధ్ర భాషా సంస్కృతం, ప్రాకృతం, దేశీ భాషల కలయికతో ఏర్పడింది. ఆంధ్ర ప్రజలు అందరూ మాట్లాడేది తెలుగు భాష అయినప్పటికీ ప్రాంతాల పరంగా భిన్నమైన మాండలిక పదాలు ఉపయోగించటం, ఉచ్ఛారణ సంభాషణల్లో తేడాలు భాషను మరింత సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాయి.

నాగార్జునకొండ, ఏలేశ్వరం మొదలైన చోట్ల త్రవ్వకాలలో లభించిన అవశేషాలు పాత రాతియుగం నుండే ఆంధ్రదేశంలో మానవులు నివసించే వారని స్పష్టం చేసాయి. అయితే ఆంధ్రుల గురించి మొదటి ప్రసక్తి మనకు ఐతేరేయ బ్రహ్మణంలో కన్పిస్తుంది. దీని ప్రకారము ఆంధ్రులు విశ్వామిత్రుని సంతతి అని, విశ్వామిత్రుని ఆగ్రహ కారణంగా దక్షిణం వెళ్ళారని తెలుస్తున్నది. ఆంధ్ర శాతవాహనాది రాజ వంశాలు ఆంధ్రదేశమును పరిపాలించి ఆంధ్ర సంస్కృతిని సుసంపన్నం చేయటంలో ప్రముఖ పాత్ర వహించినవి.

**17.3.1 విద్యా, భాషా సారస్వతాలు :** విద్యాభివృద్ధికై ఆంధ్రప్రదేశ్‌లో అనేక కార్యక్రమాలు ప్రారంభమైనాయి. 1956-57లో మనకు మూడు విశ్వవిద్యాలయాలు మాత్రమే ఉండగా ఈ నాడు 9 సాధారణ విశ్వవిద్యాలయాలు, వ్యవసాయ విశ్వ విద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఎన్.టి.ఆర్. ఆరోగ్య విశ్వ విద్యాలయం మొదలైనవి ఉన్నాయి. అనేక డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలు స్థాపితమైనాయి. ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యంలో ఎన్నో ఇంజనీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు, స్థాపితమైనాయి. అనేక వైద్య విద్యా కళాశాలలు, సంగీత నాట్య కళాశాలలు మన రాష్ట్రంలో పనిచేస్తున్నాయి. వివిధ రంగాలలో పరిశోధనా కేంద్రాలు నెలకొల్పబడినాయి.

ఆంధ్రభాష చాలా చక్కనైనది. 2,500 సంవత్సరాల సుదీర్ఘమైన కాలంలో మన తెలుగు లిపి స్పష్టమైన నేటి రూపును ఏర్పరచుకుంది. ప్రారంభంలో దేశీ భాష రూపంలో ఉండి కాలక్రమేణా వేంగి చాళుక్యుల కాలంలో లిపిలో మార్పు ప్రారంభమై కాకతీయుల కాలానికి స్థిరరూపం ధరించింది. ఇక తెలుగు సాహిత్యం నన్నయ అనువదించిన 'మహా భారతం' నుండే ప్రారంభమయిందని చెప్పవచ్చు. ఆ తరువాత తిరిగి 12వ శతాబ్ద కాలంలో శైవమతస్థులు తమ మత ప్రచారానికి తెలుగు భాషను ఉపయోగించుకున్నారు. నన్నెబోడుడు చక్కని తేట తెలుగులో కుమార సంభావమనే కావ్యం రచించాడు. దేశీయ ఛందస్సులో సామాన్యులకు సైతం అర్థమయ్యేలా రచన చేసినవాడు పాల్కురి సోమనాథుడు. మనుమ సిద్ధి ఆస్థానంలో ఉన్న తిక్కన హరిహర మతాన్ని ప్రబోధించటమేకాక ఆంధ్ర మహాభారతంలో 15 పర్వాలు రచించాడు. అరణ్య పర్వ శేషాన్ని పూరించినవాడు యర్రాప్రగడ. 14 నుంచి 17 శతాబ్దాల మధ్య కాలములో శ్రీనాథుడు శృంగార నైషథము, భీమ ఖండం, హర విలాసం వంటి రసవత్తర కావ్యాలను రచించి 'కవి సార్వభౌముడని'పించుకున్నాడు. వర్ణనకు, శృంగార రసము, అలంకారాలతో కూడిన రచనలు రావటంతో ప్రబంధాలకు శ్రీకారం చుట్టబడింది. అల్లసాని పెద్దన 'మనుచరిత్ర' తెలుగు సాహిత్యానికే మణిపూస అయింది. దక్షిణాంధ్ర యుగంలో 'మన్నారు దాస విలాసం' వంటి కావ్యాలు వ్రాసిన రంగాజమ్మ వంటి కవయిత్రులు కూడా ఉండేవారు. 16వ శతాబ్దంలో సమాజ ప్రక్షాళన చేస్తూ వేమన వ్రాసిన పద్యాలు తెలుగు దేశములో సుప్రసిద్ధాలు.

ఆధునిక యుగంలో కందుకూరి వీరేశలింగంగారు బహుముఖమైన ప్రక్రియలలో రచనలు చేసి, తెలుగు సాహిత్య చరిత్రలోనే క్రొత్త ఒరవడి సృష్టించాడు. సంఘ సంస్కరణలకై నిర్వహించిన ఉద్యమానికి ప్రచారసాధనముగా రచనలను ఎన్నుకున్నాడు. తిరుపతి వెంకట కవులు ఒక వైపు, గురజాడ అప్పారావుగారు, గిడుగు రామ్మూర్తి పంతులుగారు మరొకవైపు తెలుగు సాహితీ వికాసానికి కారకులైనారు. ఆంగ్ల సాహిత్య ప్రభావము వలన కూడా తెలుగు సాహిత్యము పలు మార్పులకు లోనైంది.

**1. కవిత్వము :** మొట్టమొదటిగా తెలుగు కవిత్వములో నవ్య ధోరణికి నాందిగా భావ ప్రధానమైన కవిత్వం ఏర్పడింది. ఇదీ భావ కవిత్వం. ఆ తరువాత ప్రకృతి కవిత్వం, ప్రణయ కవిత్వం, దేశ భక్తి కవిత్వం, భక్తి కవిత్వం, స్మృతి కావ్యాలు మొదలైన విభిన్న ప్రక్రియలు ఆవిర్భవించాయి. కమ్యూనిజమ్, మావో సిద్ధాంతాలపై ఆధారపడింది అభ్యుదయ కవిత్వము. దీనికి ప్రయోక్త శ్రీశ్రీ. సంప్రదాయ మార్గాలకు అద్దం పట్టిన మహాకవి శ్రీ విశ్వనాథ సత్యనారాయణ. త్రిపురనేని రామస్వామి చౌదరి హేతువాద కవిత్వము ఏర్పరచారు. ఇటీవల దళితుల కవిత్వము, స్త్రీవాద కవిత్వము మొదలైన క్రొత్త రూపాలు తెలుగు కవిత్వములో ఆవిర్భవించాయి.

**2. వచన సాహిత్యము :** 19 శతాబ్ద కాలములో తెలుగు వచన సాహిత్యములో కూడా రకరకాల ప్రక్రియలు ఆవిర్భవించాయి. వీటిల్లో ప్రథమ స్థానము నాటకానిది. చాలా కాలం వరకు తెలుగులో నాటక రచన కాని, ప్రదర్శనలు కాని లేవు. సంస్కృత నాటకాలు చూచుటయే తప్ప అర్థం చేసుకొనే శక్తి సామాన్య ప్రజలకు ఉండేది కాదు. బ్రిటీష్ వారి పరిపాలనా కాలంలో మహారాష్ట్రకు చెందిన నాటక సమాజాలు ఆంధ్రదేశములో పర్యటించి ఆంధ్రులలో నాటకాల పట్ల అభిరుచిని, చైతన్యాన్ని పెంపొందించాయి. వీటిల్లో ధార్వాడ నాటక సమాజము, జంఖండి కంపెనీ, నటేశం కంపెనీ, గుబ్బి వీరన్న థియేటర్ మొదలైనవి ముఖ్యమైనవి. వీరి నాటకాలు హిందీలో ఉన్నప్పటికి, వారి నాటక నిర్వహణ ఆంధ్రులను ఆకర్షించింది. 'మంజరీ మధు కరీయం' అనే నాటకము ప్రప్రథమంగా తెలుగులో కోరాడ రామచంద్ర శాస్త్రి రచించారు. ఆ తరువాత ఆంధ్ర ప్రాంతములోని అన్ని జిల్లాలలో అనేక నాటక సమాజాలు స్థాపించబడ్డాయి. బందరు, రాజమండ్రి, బళ్లారి, గుంటూరు, నెల్లూరు, ఏలూరు మొదలైన నగరాలలో ఎంతో మంది ఔత్సాహిక నాటక కళాకారులు ముందుకు వచ్చి నాటక సమాజాలు స్థాపించారు. అలా తెలుగు నాటక రచన, నాటక రంగం నవ చైతన్యంతో పూర్ణ వికాసం పొందింది. బి.జి. రాఘవచార్యులుగారు, ఇమ్మానేని హనుమంతరావు, సాలూరు హనుమంతరావు, వేదం వెంకట రామశాస్త్రి, కల్లూరు సుందర రామయ్యగారు, పానుగంటి లక్ష్మీ నరసింహారావు, చల్లా ఆంజనేయులు ఇలా ఎందరెందరో నాటక కళను ప్రోత్సహించిన వారిలోఉన్నారు. ఈ నాటకాలన్నీ గ్రాంధిక భాషలో నడిస్తే మొట్టమొదటగా వ్యవహార భాషలో రచించబడి సామాజిక రుగ్మతలను చీల్చి చెండాడిన నాటకము గురజాడ అప్పారావుగారి 'కన్యా శుల్కము' ఆదర్శంగా ఎన్నో సాంఘిక నాటకాలు రచించబడ్డాయి. నాటక రంగానికే అంకితమై నటులు ఎందరో క్రమ శిక్షణతో చక్కని నాటకాలు ప్రదర్శించారు. నిస్వార్థంగా, పట్టుదలగా, ఆదర్శవంతమై నాటక కళా పరిషత్తులు ఎన్నో ఆంధ్ర నాటక రంగాన్ని ఉన్నత శిఖరాలను అధిగమింపచేసాయి. కానీ ఈనాడు సినిమా, టి.విలు రావటంతో నాటక కళకు ఆదరణ తగ్గింది. కళను ఆదరించి ఉన్నత శిఖరాలకు చేర్చ వలసిన బాధ్యత ప్రజలందరిది.

సాహిత్యములో నవలా రచన మరొక ప్రక్రియ. లార్డ్ మేయో 1872 సంవత్సరంలో బెంగాల్ గెజెట్ చేసిన ఓ ప్రకటన తెలుగు నవలావిర్భావానికి సహకరించింది. 'బెంగాలీల జీవన విధానాన్ని చిత్రీకరించే నవల వ్రాసిన వారికి బహుమతి ఇవ్వబడుతుంది.' అన్నదే ఆ ప్రకటన. 1872 సంవత్సరములో నరహరి గోపాలకృష్ణమ్మ చెట్టి ఈ ప్రకటనకు ఆకర్షితుడై 'శ్రీ రంగరాజ చరిత్రము' అనే నవల వ్రాసారు. ఆ తరువాత శ్రీ కందుకూరి వీరేశలింగంగారి 'రాజశేఖర చరిత్ర' తెలుగులో మొదటి నవలగా ప్రశంసలు పొందింది. చిలకమర్తి లక్ష్మీనరసింహం, కేతవరపు వెంకట శాస్త్రి మొదలైనవారు ప్రముఖ నవలా రచయితలుగా ప్రశంసించబడ్డారు. ఉన్నవ లక్ష్మీనారాయణగారి 'మాలపల్లె' సమకాలీన సామాజిక జీవనానికి అద్దం పడ్తుంది. నేటి కాలంలో బహు విధమైన నవలలు రచించబడ్తున్నాయి. కానీ వాటిల్లో నైతిక విలువల ప్రాధాన్యం తగ్గిపోయింది.

తెలుగు పాఠకాలలో కొన్ని అలరించిన ప్రక్రియల్లో కథ ఒకటి. గురజాడ గారి కథలు తెలుగు సాహిత్య లోకానికే మణి కిరీటాలు. రాచకొండ, కొడవటిగంటి మొదలైనవారు కథకులుగా ప్రసిద్ధులు. ఇలా తెలుగు సాహిత్యము రోజురోజుకు అభివృద్ధి చెందుతున్నది. కాని నేడు నైతిక విలువలను పెంపొందించే, సామాజిక శ్రేయస్సుకు సహకించే సాహిత్యము రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## 17.3.2 కళలు - నాట్యం, సంగీతం :

**శిల్ప చిత్రలేఖనాలు :** సంస్కృతిని అద్దం పట్టి చూసే కళ నాట్యం. అభినయ, తాళ, రాగ, లయ బద్దంగా ఒక అంశాన్ని వివరించి చెప్తుంది నాట్యం. నాట్యమే నృత్యమని, నర్తనమని పిలవబడింది. ఇది సుందరమై, సుకుమారమై, లలితమై హృదయానికి ఆనందాన్ని ఇస్తుంది. ఆంధ్రుల సాంస్కృతిక వికాసాన్ని తెలుసుకొనటానికి నాట్య కళ చక్కగా ఉపయోగిస్తున్నది.

భారతదేశములోనూ ఆంధ్రదేశంలోను నాట్యం మొదటి నుండి ఆధ్యాత్మికమైనదిగా కొనసాగింది. మత విస్తరణకు నాట్యమే ఆధారమైనది. ప్రాచీన గ్రంథాల ద్వారా, శిల్పాల ద్వారా నాటి నాట్య రీతులు తెలుసుకొనటానికి వీలవుతున్నది. ముఖ్యంగా ఆంధ్ర దేశములోని అనేక శైవ వైష్ణవ దేవాలయాల్లో నాట్య మండపాలు ఉండటమే కాక వివిధ రకాల నృత్య భంగిమలతో ఉన్న నాట్యకత్తెల శిల్పాలు మనకు దర్శనమిస్తున్నాయి. అలాగే కాకతీయుల నుండి వచ్చిన రాజవంశాలు నృత్యకళను ఆదరించి అభివృద్ధి చేసినవి. జాయపసేనాని రచించిన 'నృత్య రత్నాకరము' భారతముని నాట్య కళారూపాలనే కాక ఆంధ్ర దేశంలో ఉన్న విశిష్టమైన పలు రకాల నాట్యాల గురించి

చక్కగా వివరిస్తుంది. అలాగే క్షేత్రయ్య, 'అభినయము'ను ఒక ప్రత్యేకమైన కళగా తీర్చిదిద్ది ఇతరులకు ఆదర్శమైనాడు. ఈ [illegible]నయమే ఆంధ్ర ప్రాంతములోని నర్తకీ మణులకు పాఠ్యాంశమైంది. నారాయణ తీర్థయతేంద్రులు, సిద్దేంద్ర మహాయోగి [illegible]కొత్త నాట్యరీతు[illegible] కు కారకులయ్యారు.

ప్రస్తుత ఆంధ్రదేశములో రెండు రకాల నాట్యరీతులను మనం చూస్తున్నాము. 1) ఆంధ్ర నాట్యముగా పేరు ప్రతిష్ఠలు పొందిన కూచిపూడి నాట్యం, 2) పేరణి శివతాండవము.

**1) కూచిపూడి నాట్యము :** సిద్దేంద్ర యోగి ఈ కూచిపూడి నాట్యము యొక్క సృష్టికర్త. ఆయన ఇష్టదైవము శ్రీకృష్ణుడు. అనాథగా ఉన్న ఆయన అదృష్టవశాత్తూ ఉడిపి మఠానికి చేరుకొని అక్కడే విద్యాబుద్ధులు నేర్చుకున్నాడు. పరమ భక్తుడైన జయదేవుడు రచించిన అష్టపదులు అభినయిస్తూ భక్తి పారవశ్యముతో మునిగిఉన్న సిద్దేంద్రుడు ఉడిపిలో నాట్యకళను సంపూర్ణంగా అభ్యసించాడు. ఆయన ఆనాడు అమలులో ఉన్న యక్షగాన ప్రక్రియ ప్రధానంగా స్వీకరించాడు. 1) గానం, 2) దరువు, 3) ఇతిహాసాల సంబంధించిన కథా వస్తువు, 4) వివిధ రకాల నాట్య భంగిమలు, ముద్రలు మొదలైన అంశాలతో రూపొందినదే కూచిపూడి నాట్యము. సిద్దేంద్రుడు ఈ నాట్యాన్ని కేవలం బ్రహ్మణ బాలకులకే నేర్పాడు. వారికి సంబంధించిన గ్రామమే కూచిపూడి. అందుకే ఈ నాట్యం 'కూచిపూడి' నాట్యమనే పేరుతో పిలవబడింది. గీతా గోవిందం, నారాయణ తీర్థ తరంగాలు, క్షేత్రయ్య పదాలు, లీలా శుకుని కృష్ణ కర్ణామృతం మొదలైన అంశాలను ఈ కూచిపూడి కళాకారులు అభినయిస్తారు. 'భామా కలాపం', ఉషా అనిరుద్దము వంటి యక్షగానములు కూడా ప్రదర్శించబడుతున్నాయి. వేదాంతం సత్యనారాయణ శర్మ వంటి ప్రముఖులు 'సత్యభామ', ఉష పాత్రలు ధరించి విశేషమైన ప్రశంసలు పొందారు. వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రిగారు నాట్యకారులు ఇత్తడి పళ్ళెం అంచుపై కాళ్ళు పెట్టి నృత్యం చేయడం, తలపైన నీటితోఉన్న చెంబును పెట్టుకొని నృత్యం చేయటం వంటి క్రొత్త అంశాలు ప్రవేశపెట్టారు. యామినీ కృష్ణమూర్తి వంటి నర్తకీమణులు కూచిపూడి నాట్య ప్రచారానికి విశేషమైన కృషి చేశారు. ఆంధ్రుల ప్రత్యేక సంస్కృతిని వివరిస్తూ దేశ విదేశాల్లో ఎంతో ప్రాచుర్యం పొందింది మన కూచిపూడి నాట్యము.

**2) పేరణి శివతాండవము :** పేరళి శైవమతాని సంబంధించిన నృత్యం. కాకతీయుల కాలంలో అత్యంత ప్రసిద్ధి చెందినది. పాల్కురికి సోమనాథుడు, తిక్కన, శ్రీనాధుడు వంటి మహాకవులు 'పేరళి' నాట్యాన్ని గురించి ప్రస్తావించారు. యుద్ధ సమయంలో ప్రతి గ్రామం నుండి కొందరు వీరులు యుద్ధానికి పంపబడేవారు. వారికి అవసరమైన ప్రేరణ కలిగించటానికి వీరులు ప్రదర్శించే వీర నాట్యమే ఈ పేరళి. ప్రతి శివాలయంలో మూల విరాట్‌కు ఎదురుగుండా ఈ వీరుల 'శివ తాండవము' జరిగేది. బలి పీఠం కూడా ప్రతి గుడిలోఉండేది. వీరులు నాట్యమాడుతూ తమ శిరములను ఖండించుకున్నట్లు, వారి పేరుతో వీర శిలలు ఏర్పరచి పూజలు చేసినట్లు శిలలపై చెక్కబడి ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. కాకతీయుల అనంతరం ఈ నాట్యం అంతరించినది. కానీ 700 సంవత్సరాల అనంతరం శ్రీ నటరాజ రామకృష్ణగారు ఈ నాట్యమును వెలికి తీసి తిరిగి జీవం పోసారు. ఇది పురుషులకు మాత్రమే పరిమితం. 60 మంది నర్తకులు పసుపు వస్త్రాలు ధరించి 'మహాదేవ' నామ స్మరణతో భూమి అదిరేట్లు తాండవం చేస్తుంటే ఎంతటి పిరికివాడైనా ఈ నృత్య ప్రేరణతో వీరుడిగా మహాశివుడౌవటం తథ్యం.

**సంగీతం :** సంగీతము సప్త స్వరములతో కూడి సామ వేదము నుండి ఆవిర్భవించినది. సర్వ కాలముల యందు సర్వజనులను ఆనందపరిచి రసాను భూతులను అందించే కళ. వేదములలో 'సంగీతము' గాంధర్వ కళ అని పిలవబడింది. సంగీతాన్ని ఆదరించటంలో ఆంధ్రులు ప్రముఖులు. వాగ్గేయకారులుగాను, గ్రంథకర్తలగానూ కూడా ఆంధ్రులు సంగీత కళకు అమూల్యమైన సేవలు అందించారు. భారతుని నాట్య శాస్త్రములో ఆరు అధ్యాయాలు సంగీతాన్ని, సప్త స్వరములు, రాగముల గురించి వివరించబడింది. అలాగే సంగీతములో మార్గ, దేశీ అనే రెండు రకాలు ఉన్నట్లు తెలుస్తుంది. మొదటిది శాస్త్రీయము, రెండవది సామాన్య ప్రజలు పాడుకొనేది. ఆంధ్ర జాతికి చెందిన మూడు రాగాలు ఆంధ్రులు సంగీతానికి అందించి ధన్య చరితులయ్యారు.

ఆంధ్రదేశ చరిత్రను పరిశీలిస్తే ఎందరో ఆంధ్ర ప్రభువులు సంగీతాన్ని ఆదరించారు. కొందరు ఆంధ్రులు సంగీతం పై గ్రంథాలు వ్రాయగా మరికొందరు వాగ్గేయకారులై దక్షిణ భారతీయులందరికి ఆరాధ్యులైనారు. కాకతీయసేనాని జాయపుడు నృత్య రత్నావళితో పాటు గీత రత్నావళి, వాద్యరత్నావళి అను సంగీత గ్రంథములు రచించాడు. అలాగే పాల్కురికి సోమనాథుడు తన 'పండితారాధ్య

చరిత్రలో' సంగీత శాస్త్రమును వివరిస్తూ వీణెలు ఎన్ని రకాలు ఉన్నాయో వివరించాడు. పెద కోమాటి వేమారెడ్డి 'సంగీత చింతామణి విద్యారణ్యుని సంగీత సారము, గోవింద దీక్షితులు 'సంగీత సుధ' మొదలైన గ్రంథాలు సంగీతము యొక్క లక్షణాలను వివరిస్తున్నాయి.

ప్రప్రథమముగా తెలుగు పదాల మాధుర్యమును లయ బద్ధముగా జోడించి తన శ్రావ్యమైన గానముతో శ్రీ వేంకటేశ్వరుని అర్చించిన ప్రముఖ వాగ్గేయ కారుడు, పద కవితా పితామహుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచర్యులు. ఆ తరువాత మహాకవి క్షేత్రయ్య, కర్ణాటక సంగీతం రాగాలను ఆలంబనగా చేసుకొని 'మువ్వ గోపాలుని పై పదాలను గానం చేసి తరించాడు. కేవలం తన భక్తి కీర్తనల ద్వారా శ్రీరామచంద్రుని ఘనతను కీర్తించిన మహనీయుడు భక్త రామదాసు. నారాయణతీర్థ యతీంద్రులు ఈ కోవకు చెందిన వాగ్గేయకారుడే.

కర్ణాటక సంగీతానికి మూల పురుషులు ప్రముఖ వాగ్గేయకారులు త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు. శాస్త్రీయ సంగీత సాగర నిర్మాతలు. సంప్రదాయము, రాగ, తాళ, లయ బద్ధమైన కీర్తనలు రచించి దాక్షణాత్యులందరికి సంగీత భిక్ష పెట్టారు.

ఆధునిక కాలములో మంగళంపల్లి బాల మురళీకృష్ణ, శ్రీపాద పినాకపాళి, నేదునూరి కృష్ణమూర్తి, ఓలేటి వెంకటేశ్వర్లు, శ్రీరంగం గోపాల రత్నం మొదలైనవారు ప్రముఖ సంగీత విద్వాంసులుగా పేరు పొందటమే కాక శాస్త్రీయ సంగీత వ్యాప్తికి నిర్విరామంగా సహకరించారు. మ్యూజిక్ అకాడమీలు, సంగీత కళాశాలలు, ఆకాశవాణి కేంద్రాలు (విజయవాడ, హైదరాబాద్) కర్ణాటక సంగీత వ్యాప్తికి నిరంతరం కృషి చేస్తున్నాయి. శ్రీ వేంకటేశ్వర ఆలయ నిర్వాహకులు 'అన్నమాచార్య ప్రాజెక్టు' చేపట్టి అన్నమాచార్యుల కీర్తనల ప్రచారము నిర్వహిస్తున్నారు.

కాని ప్రస్తుత కాలములో నవ నాగరికత, సినిమా, రచనలు మొదలైన వాటి ప్రభావము వల్ల శాస్త్రీయ సంగీతమును ఆదరించే వారి సంఖ్య తగ్గిపోతున్నది. త్యాగరాజ కీర్తనలు పాడేవారు ఆంధ్రదేశములో కరువైపోయారు. అన్నింటా ఫాస్ట్‌నెస్ (వేగం) రావటంతో యువతరం రాగ, తాళ, లయ బద్ధమైన సంగీతం పట్ల విముఖత్వం చూపిస్తున్నారు. ఈ పరిస్థితి సంస్కృతీ విస్తరణకు అవరోధమౌతుంది.

**శిల్ప, చిత్ర లేఖనాలు :** ఆంధ్ర సంస్కృతిని ప్రతిబింబించేవి శిల్ప, చిత్రాలు కూడా. ఆంధ్రదేశము శిల్ప సంపదకు నిలయము. ఆంధ్రదేశమంతటా మనకు బౌద్ధ నిర్మాణాలు, శైవ వైష్ణవ దేవాలయాలు, హిందూ-ముస్లిమ్ సమ్మిళిత కట్టడాలు గోచరిస్తాయి. తెలుగు శిల్ప పద్దతులు, తెలుగు శిల్పులు ఇతర ప్రాంతాలకు వెళ్లినట్లు మనకు మహాబలిపురంలో ఆధారాలు లభ్యమౌవుతున్నాయి. కొండవీడు, కొండపల్లి, భువనగిరి, ఎల్లందల వంటి కోటలు, అందలి నిర్మాణాలు నాటి ఆంధ్రుల వైభవానికి చిహ్నాలుగా నిలచి ఉన్నాయి. సంప్రదాయకమైన శిల్ప పద్ధతులతో సజీవమైన, మనోహరమైన, స్పష్టమైన భావాలను ముఖముపై కన్పించేట్లు శిల్పాలను రూపొందించటంలో ఆంధ్ర శిల్పులు ప్రసిద్ధి పొందారు.

శాతవాహనుల కాలంలో, ఇక్ష్వాకుల కాలంలోను భౌద్ధమతం ఉజ్జ్వల స్థితిని అనుభవించినది. అందుకే పలు చోట్ల బౌద్ధ నిర్మాణాలు, బుద్ధ విగ్రహాలు దర్శనమిస్తున్నాయి. శాలి హుండము, గుంటుపల్లి, జగయ్యపేట, భట్టిప్రోలు మొదలైన చోట్లు ఇందుకు ఉదాహరణలు. హీనయాన, మహాయాన బౌద్ధమాలు ఇక్కడ వ్యాప్తి చెందినట్లు మనం శిల్పాల వల్ల గమనించవచ్చు. అమరావతి, విజయపురి, నాగార్జున కొండలలో శిల్పాలు గాంధార శిల్ప శైలితో నిర్మించబడ్డాయని స్పష్టమౌతోంది.

పల్లవుల నుంచి వచ్చిన రాజ వంశాలు హిందూ శిల్ప కళను ఆదరించినవి. ఉండవల్లి గుహలు, మొగల్ రాజపురం గుహలు ప్రసిద్ధములు, తూర్పు చాళుక్యులు కోస్తా ప్రాంతములో అనేక శైవాలయాలు నిర్మించారు. వాటిల్లో పంచారామాలు ప్రసిద్ధి. తెలంగాణాలో కాకతీయ నిర్మాణాలు, శిల్ప సంపదకు అద్భుతాలు. వేయి స్థంభాల గుడి, రామప్ప దేవాలయము మొదలైనవి మన శిల్పుల అద్భుతమైన పనితనానికి చక్కగా అద్దం పడ్తాయి. విజయనగర ప్రభువుల నిర్మాణాలు విశిష్టమైన హోయసాల శిల్ప సంపదకు వారసత్వము తీసుకున్నట్లు కన్పిస్తాయి. తాడిపత్రి, లేపాక్షి దేవాలయాల శిల్ప సంపద సామాన్యులకు వర్ణించటానికి అలవికానంత గొప్పగా ఉంటుంది. ఏకశిలా విగ్రహాలు తయారు చేయడంలోను, ఏకశిలా స్థంభాలు రూపొందించటంలోను విజయనగర కాలం పేరు పొందింది. గణేశుని, లక్ష్మీనరసింహుని విగ్రహాలు, సింహాచలములోని నున్నటి రాతి స్థంభము, హంపీలోని సప్త స్వరములు పలికే రాతి స్థంభాలు చక్కని ఉదాహరణలు. చార్ మీనార్, మక్కా మసీదు వంటి నిర్మాణాలు కుతబ్ షాహీల కాలమునాటి శిల్పశైలికి చక్కని ప్రతిరూపాలు.

ఆధునిక కాలంలో శిల్ప కళకు ఆదరణ లేదు. ప్రాచీన కాలము నాటి శిల్పసంపద నశించిపోతుంటే కాపాడుకొనే పరిస్థితిలో కూడా లేము మనము. అయినప్పటికీ ఇటీవల పెద్ద పెద్ద విగ్రహాలు తయారు చేయించి ప్రతిష్ఠించటం జరుగుతోంది. టాంక్ బండ్ వద్ద బుద్ధ విగ్రహము, పొన్నూరు ఆంజనేయస్వామి, కైలాసగిరిపై విగ్రహాలు, కోటప్పకొండలో విగ్రహాలు ఇందుకు ఉదాహరణలు. మన సంస్కృతికి పట్టుకొమ్మలు శిల్పాలు కట్టడాలు. కాబట్టి వాటిని కాపాడుకొనవలసిన నైతిక భాద్యత మనపై ఉంది.

చిత్రలేఖనము : మానసిక ఆనందం కలిగించే కళ చిత్ర లేఖనము. ఆదిమ మానవుడు సైతం తాను నివసించే కొండ గుహలలో రకరకాల జంతువుల బొమ్మలు రేఖా చిత్రాలుగా వేసుకున్నట్లు మనకు ఆధారాలున్నాయి. కాని మనకు ప్రాచీన కాలము నాటి చిత్ర కళను గురించి తెలుసుకొనటానికి సరియైన ఆధారాలు లేవు. ఆంధ్ర చిత్ర కళా రంగం శూన్యంగా భావించినప్పటికి శిల్ప కళ ఉన్నత స్థితిలో ఉన్నది కాబట్టి చిత్ర కళ కూడా అభివృద్ధి చెందినది భావించవచ్చు. తొలి దశలో చిత్రాలు భాగవత్సాంబంధమై ఉండేవి. వాస్తు కళకు సహకరించేవి. అందుకే ప్రారంభములో గుహలలో 'కుడ్య చిత్రాలు' ఉండేవి. చిత్రకారులు ముందుగా గోడను చదును చేసి ప్రకృతిలో లభించే వస్తువులతో రంగులు తయారు చేసి వాడేవారు. క్రమేణా కాగితాలు,కాన్వాసుల మీద చిత్రాలు వేయబడేవి. పల్లవుల కాలము నాటి చిత్ర కళ మనకు సిత్తన్న వాసల్ గుహలలో లభ్యమౌతుంది.

విజయనగర రాజుల కాలంలోని హంపి, లేపాక్షి మొదలైన చోట్ల అద్భుతమైన వర్ణ చిత్రాలు మనకు దర్శనమిస్తాయి. క్రమేణా చిత్ర కళ జానపద రూపమై వస్త్రాలపై ముద్రించడం, బొమ్మలు తయారు చేయడం, అలంకరణలకే పరిమితమైంది.

19 శతాబ్ద కాలంలో అన్నింట నూతన పరిణామాలు చోటు చేసుకున్నట్లే చిత్ర కళ కూడా క్రొత్త మార్పులు ఏర్పడ్డాయి. అనేక మంది చిత్ర కారులు చిత్ర కళకు జీవం పోసి దాని అభివృద్ధికి కారకులయ్యారు. విశేషమైన అంశము చిత్రకారులు తమ ప్రత్యేకతను తెలుపుకునేందుకు ఒక్కొక్కరు ఒక్కొక్క ప్రత్యేక శైలిని అనుసరించారు. వడ్డాది పాపయశాస్త్రిగారు, బాపూ, సంజీవదేవ్, పట్నాయక్, మారేమండ రామారావు, అడవి బాపిరాజు, దామెర్ల రామారావు నాటి ప్రముఖ చిత్రకారులు. వారి చిత్రాలు అన్ని అంశాలపై ఉండేవి. చిత్ర కళను బోధించే సంస్థలు ఏర్పడ్డాయి. ఇటీవల 'మోడరన్ ఆర్ట్' అనే పేరుతో చిత్రాలు వేయబడుతున్నాయి. అవి సామాన్య జనానికి బోధపడేట్లు లేవు. వ్యంగ్యంగా సామాజిక అంశాలు 'కార్టునుల' రూపంలో పత్రికలలో ప్రచురించటం ప్రస్తుతం కొనసాగుతున్నది. చిత్ర ప్రదర్శన (Art Exhibitions) చిత్రాలకు సంబంధించిన పోటీలు నిర్వహించబడుతున్నాయి.

### 17.3.3 ఇతర అంశాలు :

హస్త కళలు : కళలతో పాటు హస్తకళలకు కూడా ప్రసిద్ధి చెందిన రాష్ట్రము ఆంధ్రప్రదేశ్. అనాది నుంచి మనం తయారు చేసిన వస్తువులు ప్రపంచ ప్రసిద్ధి పొందినవి.

1) **బొమ్మలు తయారు చేయటం :** కొండపల్లి, నిర్మల్, ఏడి కొప్పాక మొదలైన చోట్ల బొమ్మల తయారీ, వారసత్వపు వృత్తిగా కొనసాగిస్తున్నారు అక్కడి ప్రజలు. రకరకాల జంతువులు, పక్షులు, మనుషులు మొదలైన వాటిని చక్కని వర్ణాలతో కొయ్యపై బొమ్మలుగా రూపొందిస్తున్నారు ఆ అక్షరాస్యత లేని కళాకారులు.

2) **వస్త్రాల తయారీ :** పోచంపల్లి, చీరాల, మచిలీపట్నం, ఉప్పాడ, ధర్మవరం మొదలైన చోట్ల తయారు చేయబడే చక్కని రంగు రంగుల డిజైన్ల చీరెలు, ఇతర వస్త్రాలు ఎందరినో ఆకర్షిస్తున్నాయి.

3) **అద్దకపు కళ :** కాళహస్తి, మచిలీపట్నం, అద్దకానికి పేరు పొందాయి. కలంకారీ అద్దకము ఎంతో ప్రసిద్ధి. రకరకాల అద్దకపు డిజైన్లులతో తయారు చేయబడ్డ వస్త్రాలు విదేశాలకు ఎగుమతి చేయబడుతున్నాయి.

4) **తివాచీల తయారు :** హస్త కళలలో ఒకటి తివాచీల తయారీ. ఏలూరు, వరంగల్ మొదలైన చోట్ల తివాచీలు తయారు చేయబడుతున్నాయి.

5) **ఫిలిగ్రీ వెండి వస్తువుల తయారీ :** వెండి తీగెను ఉపయోగించి చక్కని వస్తువులు తయారు చేయటం ఇందలి ప్రత్యేకత. కరీంనగర్ ప్రాంతములో ఈ కళ ప్రసిద్ధి చెందినది. చక్కని పక్షులు, జంతువుల ఆకారంతో అందంగా రూపొందించబడ్డాయి.

6) **దారు చిత్రాలు :** తిరుపతి, కాళహస్తి, కడప మొదలైన చోట్ల గోడలపై తగిలించుకొనే దారు చిత్రాలు తయారు చేయబడుతున్నాయి. ఫర్నిచర్‌ను కూడా తయారు చేస్తున్నారు.

7) **ఇత్తడి వస్తువుల తయారీ :** ఆదిలాబాద్‌లోని ఉషాగాంవ్‌కు చెందిన గిరిజనుల హస్త కళ ఇది. ఇత్తడి లోహాన్ని కరిగించి గంటల రూపంలో, రకరకాల జంతువులు, పక్షుల రూపంలో పోత పోయటం ఇందలి ప్రత్యేకత.

ఇలా ఆంధ్రలోని ప్రతి ప్రాంతములో హస్త కళలతో వస్తువులు తయారు చేయబడుతున్నాయి. ప్రభుత్వము వీటిని ప్రోత్సహిస్తున్నది. వీటికి ప్రజల ఆదరణ కూడా ఉండటము తప్పనిసరి.

## 17.4 సారాంశము :

1956 సంవత్సరము నుండి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధికై కృషి చేస్తూ ఆర్థిక ప్రగతి సాధించటానికి ప్రయత్నిస్తున్నది. కాని అనుకున్నంత ప్రగతి సాధించలేకపోతున్నది. ఇందుకు కారణము అనేక సమస్యలు, సామాజిక, దేశ శ్రేయస్సును గురించి ఆలోచించే వారు కరువయ్యారు. స్వార్థము పెరిగిపోతున్నది, ఇలాంటి పరిస్థితులలో నైతిక విలువలను పెంచుకోవాలి. అలాగే సాంస్కృతిక రంగంలో కూడా భాషా, సాహిత్యము, సంప్రదాయాలు మరుగున పడిపోతున్నాయి. వీటిని పునరుద్ధరించి యువతకు అందించినప్పుడే ఆంధ్రప్రదేశ్ త్వరితగతిన అభివృద్ధి చెందుతుంది.

## 17.5 నమూనా ప్రశ్నలు :

1. వ్యవసాయరంగంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని వివరించుము ?
2. పారిశ్రామిక రంగంలో ఆంధ్ర పరిస్థితిని తెల్పుము ?
3. ఆంధ్ర భాషా సాహిత్యముల గురించి తెల్పండి ?
4. ఆంధ్ర నాటక రంగం గురించి తెల్పండి ?
5. ఆంధ్ర శిల్ప, చిత్ర లేఖనాలను తెల్పండి ?
6. నాట్యకళా విశేషాలను వివరించండి ?

## 17.6 చదువదగిన గ్రంథాలు :


| | | | |
|---|---|---|---|
| 1. | ఆంధ్రప్రదేశ్ దర్శిని | - | హైదరాబాద్ |
| 2. | ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము | - | విజయవాడ |
| 3. | పాతికేళ్ళ ఆంధ్రప్రదేశ్ (1956-1980) | - | తెలుగు అకాడమి, హైదరాబాదు |
| 4. | 45 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ చరిత్ర సంస్కృతి (1956-2001) వరకు | - | కమలా పబ్లికేషన్ హైదరాబాదు |
| 5. | ఆంధ్రలో సంఘ సంస్కరణ ఉద్యమాలు | - | ప్రొ॥ వి. రామకృష్ణ |


**- పి. జయశ్రీ దేవి**